ఆంధ్ర ప్రదేశమంతటా
అందరిని, అన్నిఅభిరుచులవారిని
ఆనంద పరవశుల చేయుచున్న
అపూర్వ జానపద
చిత్రము....



వాహినీ వారి
రాజమకుటం

నిర్మాత · దర్శకుడు
బి. యన్. రెడ్డి

BAKTHA

ఆంధ్రపత్రిక

శార్వరి సంవత్సరాది సంచిక

[ఏబది ఒకటవ సంచిక]

[1960-61]



సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్



వెల: రూ. 2

ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము

ఉగాది శుభాభివందనములు



శ్రీ
నాగార్జున ప్రొడక్షన్స్
సమర్పించు
ప్రథమ చిత్రం
(సాంఘికం)

రచన
D.V. నరసరాజు B.A

పాటలు
కొసరాజు, చిరంజీవి

కెమెరా
పి. యల్. రాయి

సంగీతం
B. గోపాలమ్

ఆర్టు
K.S.N. మూర్తి..

నృత్యాలు
వేణుగోపాల్

డైరెక్టరు
K. కామేశ్వరరావు, B.A.

స్టూడియో.... వీనస్
రికార్డింగు..... భరణి

తారాగణం
జమున
జగ్గయ్య
రమణాచలం
రామకృష్ణ
కె.వి.యస్. శర్మ
చదలవాడ
వై.వి. రాజు
&
పేకేటి

RamDas

నిర్మాతలు... శ్రీ రాజా రామచంద్రరాజు & అబ్బాయిచౌదరి

CHITRALEKHA

సంచిక 51

శార్వరి సంవత్సరాది సంచిక

సంవత్సరము 1960-61

విషయానుక్రమణిక

త్రివర్ణ చిత్రాలు: వసంత శోభ — శ్రీ కేదిసోళ్ళ భాస్కరరావు (ముఖచిత్రం); పారాణి: శ్రీ కల్యాణప్రసాదశర్మ; పల్లెపడుచులు: శ్రీ వర్మ

ADVERTISERS' INDEX

ఓమ్

ప్రస్తావన

వికారి సంవత్సరం ప్రపంచంలో పెక్కు రంగాలలో పలు వికారాలు పుట్టించి విస్మరింపజేసినా, తుదకు నిర్వికారానికి దారులు వేసి నిర్గమించిందనవచ్చు; కదన భీతి కాదంబినిని కదల్చి "యుద్ధం మనకు వద్దు", "పోరు నష్టం, పొందు లాభం" అన్న శాశ్వత హితసూక్తులను వినుచుట్టూ ఇనుప తెరలు దించుకున్న అగ్రరాజ్యాధినేతల అంతరంగాలలో మరొకమారు మినుకు మినుకుమనజేసి మరలిపోయిందనవచ్చు. ఈ మాత్రం మినుకుకు కారణం మారణాయుధాలను సిద్ధపరచి స్వాయత్తం చేసుకొనే పోటీలో ఎవరిదీ పైచేయి కాబోదన్న పరిజ్ఞానం ప్రతిభాసించడమే. ఈ ప్రతిభానానికి మూలం మానవుని విశ్వరహస్య విజిజ్ఞాసవల్ల కలిగిన పరిణామమే; అభివృద్ధి నిరోధక శక్తులను అణచి, అభ్యుదయం సాధించాలనే తీవ్రతర వేదనే.

ఈ విజిజ్ఞాస, వేదన వికారిలో కలిగినంతగా మరెప్పుడూ కలుగలేదేమో! భూభౌతిక విజ్ఞాన పరిశోధన వికారిలో అపూర్వ విజయాలను అందుకొన్నది. దీనితో మానవుని భావనాధార మరొక మార్గానికి మళ్ళింది. ఉపగ్రహాల సర్జన ప్రయత్నం మరొక అంగ ముందుకు సాగింది. సోవియట్ యూనియన్ వైజ్ఞానికులు విళంబి సంవత్సరంలో వదలిన మొదటి గ్రహవేధి "ల్యూనిక్" (రాకెట్) రోదసి కుహరాన్ని భేదించుకొని సూర్యకక్ష్యలోచొచ్చి సూర్యమండలం చుట్టూ ప్రదక్షిణం చేసే గ్రహమైంది. వికారిలో వదలిన మరొక గ్రహవేధి చంద్రమండలం ఆవలివైపు అంచులు చూచి, దాని స్వరూప స్వభావాలను మనకు అందజేసింది. అమెరికా కూడా ఈ కృషిలో వెనుకబడలేదు.

ఈ గ్రహవేధులు వికారిలో అగ్రరాజ్యాధినేతల అహంతను పాతిమార్చి కనువిప్పు కలిగించాయి. ఒక్కశంకన్నా తగ్గడమే తగదని వారు తలపోశారు. సోవియట్ యూనియన్‌కు బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ నిక్సన్ వెళ్ళి రావడం, అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్ సౌహార్దం కనబరుస్తూ వెళ్ళివలచడం—తదుపాంగంగా, తొలిసారిగా భారతం మొదలైన ప్రాచ్యదేశాలలో పర్యటించడం, సోవియట్ అగ్రనాయకులు మికోయన్, కృశ్చేవ్ అమెరికాకు వెళ్లడం, అధినాయక సమావేశ పరంపర జరపాలని నిశ్చయం కావడం—ఇవన్నీ గ్రహవేధి సృష్టించిన ఘటనలే అనవచ్చు.

అగ్రరాజ్యాలే పెక్కు విషయాలలో వెనుకడుగు వేసినా, చైనా - మనతో సహస్రాబ్దుల సంస్కృతి సంబంధానుబంధాలున్న చైనా-మన సరిహద్దులపై తన కబంధ హస్తాలు సాచడం, మనతోనే కాదు; అటు ఇండోనీషియాతో, ఇటు బర్మాతో, మరొకవైపు పాకిస్తాన్‌తో, ఇంకొకవైపు నేపాల్‌తో వివాదాలుపడి సీమోల్లంఘనం చేసి మైత్రి వాతావరణం కలుషితమొనర్చి తన వైదేశిక నీతికూరత్వాన్ని చాటుకోవడం శోచనీయమే అయినా, ఇట్టీవల తన అంతరువు అరసి, మనతో చెలిమితో మెలగడానికి ఒడంబడడం హర్షించదగిందే. దలైలామాకు ఆశ్రయమిచ్చామన్న అక్కసుతో ఈవిధంగా ప్రవర్తించిందనే అపయశస్సు మాత్రమే చైనాకు దక్కింది. జార్ చక్రవర్తుల సామ్రాజ్యంలోని భౌగోళిక పరిస్థితికి భంగం రాకూడదని స్టాలిన్, కృశ్చేవ్‌లు భావించినట్లే, అలనాటి చైనా సామ్రాజ్యం భౌగోళిక పరిస్థితికి ఎంతమాత్రమూ చేటు వాటిల్లకూడదనేదే చౌ ఎన్ లై మత సత్యమని ప్రపంచం గ్రహించకపోలేదు. ఈ క్లిష్టపరిస్థితిలో భారత సంస్కృతికి మూలకందమైన నిగ్రహంతో, క్షమతో మన ప్రధాని

మాహాత్ముల (శ్రీ) నెహ్రూగారు పట్టి చడం పరలోకమాగు మన దేశం ఎత్తుగా నేట్ల చేసింది

ఇక్కడ సరిహద్దు ప్రాంతాలలోనూ" చైనా దుడ్డుకర్ర పద్ధతి" తత్త్వం ఫలమొత్తకపోలేదు. జెనీవాలో జరిగిన అగ్రరాజ్య విదేశమంత్రి సమావేశంలో నిరాయుధీకరణకు సూచనసంస్థ స్థాపించబడినా, నిరాయుధీకరణ కార్యక్రమం అనుసరించే పక్షంలో తమ అణ్వాస్త్రాలన్నిటినీ ధ్వంసం చేయడానికి పదేపదే క్రుశ్చేవ్ సంసిద్ధతను ప్రకటించినా, ఫ్రాన్సు అణ్వస్త్ర పాటవ పరీక్షను మానుకోలేక; అమెరికా యూరపియన్ దేశాలు అణ్వస్త్ర విజ్ఞాన వినిమయానికి ఒడంబడిక చేసుకోకపోలేదు.

ఇటు పాకిస్తాన్‌తో మనకున్న లంకెలంకెలు తొలగి, ఎట్టకేలకు అనుకూల వాతావరణం ఏర్పడడం మొదలైనది. సరిహద్దు దుర్ఘటనలను సమయోపశమయడానికి ఉభయ దేశాలమధ్య సంతృప్తికరమైన సంధి కుదిరింది. పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ ఢిల్లీకి వచ్చి శ్రీ నెహ్రూను కలుసుకొని ఉభయ దేశాల సమస్యలను న్యాయ్యమయిన విధంగా పరిష్కరించుకోవాలని నిర్ణయం చేసుకొన్నారు. సింధు జలాల పంపిణీ కూడా అనుకూలంగా జరిగే సూచనలు గోచరమౌతున్నాయి.

తక్కిన మన ఇరుగు పొరుగు దేశాలలో పెక్కు దుర్ఘటనలు, ఘటనలు జరిగాయి. లంక ప్రధాని భండారనాయకే హత్యకు గురిఅయ్యారు. అప్పటి విద్యాశాఖా మంత్రి దహనాయకే ప్రధానిగా నూతన మంత్రివర్గం ఏర్పడి, అదిన్నీ ఓడిపోవడంవల్ల జరిగిన కొత్తఎన్నికలలో ఎక్కు వస్థానాలు సంపాదించిన యునైటెడ్ నేషనల్ పార్టీ నవ మంత్రివర్గాన్ని డడ్లీ సేనానాయకే ప్రధానిగా స్థాపించింది. నేపాల్‌లో శ్రీ బిశ్వేశ్వర్ ప్రసాద్ కొయిరాలా నాయకుడుగా తొలిసారిగా ఎన్నుకోబడిన మంత్రివర్గం అధికారానికి వచ్చింది. ఇండోనేషియాలో ప్రెసిడెంట్ సోకర్నో మంత్రివర్గం ఉపదిష్ట ప్రజాస్వామ్య విధానంతో పరిపాలనకు పూనుకుంది.

బర్మాలో ఎన్నికలు జరిగి ఊను నాయకత్వాన నూతన ప్రభుత్వం నెలకొన్నది. ఘనా రిపబ్లిక్‌గా రూపొందింది. సింగపూర్ స్వయం ప్రభుత్వం సంపాదించింది.

భారతదేశమూ ఇతర దేశాలతో పాటిగా పెక్కు రంగాలలో ముందుకు ఉరకుతున్నది. ద్వితీయ ప్రణాళిక తన లక్ష్యాలు ఏమాత్రమూ చెక్కుచెదరక కొనసాగుతున్నది. పారిశ్రామికాభివృద్ధి మూడు పూవ్వులారు కాయలుగా సాగిపోతున్నది. భిలాయ్, దుర్గాపూర్, రూర్కేలా, ఉక్కు కార్ఖానాలు మొదటి కొలిమిలను ప్రారంభించాయి. మన పరిశ్రమల ప్రవృద్ధికీ, ప్రాజెక్టుల నిర్మాణానికి విదేశాలు అపార మహామికతో సహాయపడదలుస్తున్నాయి. భారీ పరిశ్రమల నిర్మాణానికి సోవియట్ యూనియన్, రుమేనియా, జెకోస్లొవేకియా వాగ్దానం చేశాయి. కోయనా ప్రాజెక్టు నిర్మాణానికి ప్రపంచ బ్యాంకి రెండున్నర కోట్ల డాలర్లు అప్పు పెట్టింది. జెకోస్లొవేకియా 23 కోట్ల ఋణం ఇవ్వడానికి సమ్మతించింది. మనతోను, ఇతర ప్రాచ్యదేశాలతోను సన్నిహితత్వానికి సోవియట్ యూనియన్ మున్నగు దేశాలు చేయి చాపుతున్నాయి. దీనికి తార్కాణలే క్రుశ్చేవ్, వరోషిలోవ్, ఫిన్ లెండ్ ప్రధాని మున్నగువారు మన దేశానికి రావడమూ, ఇతర ప్రాచ్యదేశాలలో సంచరించడమూను.

రాజకీయంగా విశాల దేశంలోని పెక్కు వికారాలు పోనాడింది. భాషాప్రయుక్తంగా బొంబాయి, గుజరాత్ రాష్ట్రాలు అవతరించడానికి నిర్ణయం జరిగింది. కేరళంలో శాంతిభద్రతలు రక్షించజాలని కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని ఇండియా రాష్ట్రపతి రద్దుచేసి మరల అసెంబ్లీకి ఎన్నికలు జరిపించగా, కమ్యూనిస్టులు పూర్తిగా ఓడిపోయారు. కాంగ్రెస్ తను అత్యధికబలం సంపాదించినా, ప్రజాస్వామ్య శక్తులను ఏకంచేసేదృష్టితో ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ పట్టాం థానుపిళ్ళై ముఖ్యమంత్రిగా నూతన మంత్రివర్గం ఏర్పాటడంలో సహాకరిం

చింది. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 65 వ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయారు. బెంగుళూరులో జరిగిన ఈ కాంగ్రెస్ మహాసభ అగ్రరాజ్యాలమధ్య ప్రచ్ఛన్నయుద్ధం కొంత తగ్గుముఖం పట్టినందుకు హర్షం ప్రకటిస్తూ తీర్మానించింది; దేశాభివృద్ధి ప్రణాళికల ఆచరణలో కాంగ్రెస్‌వాదులు ప్రధాన పాత్ర నిర్వహించాలని హెచ్చరించింది.

ఉద్యోగుల జీతభత్యాల విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు శ్రద్ధ వహించింది; వేతన నిర్ణాయకసంఘం చేసిన సిఫార్సులలో ముఖ్యమైనవాటిని ఆమోదించింది. దీనివల్ల కేంద్రప్రభుత్వానికి ఏటా అదనంగా 16 కోట్ల రూపాయలు వ్యయమౌతుంది.

భారత ప్రభుత్వం రక్షణ విషయంలో స్వయం సమృద్ధం కావడానికి నిశ్చయించింది గనుక, తదనుగుణంగా, ఈసారి బడ్జెటులో రక్షణశాఖకు 272 కోట్ల, 56 లక్షల మొత్తం కేటాయించింది. ఇది నిరుటి వ్యయం కంటె 28 కోట్ల 56 లక్షలు హెచ్చన్నమాట. ఈ దృష్టితోనే రక్షణశాఖామంత్రి శ్రీ కృష్ణమీనన్ ఇచ్‌పూర్ ఆర్డ్‌నెన్స్ డిపోలో ఒక ఉక్కుపోత యంత్రానికి ప్రారంభోత్సవం జరిపారు.

బలమైన ప్రతిపక్షం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యమైనా మనగలిగేదీ, మాట నెగ్గించుకో గలిగేదీని. విమర్శ, ప్రతివిమర్శ, సింహావలోకనం లేకపోతే పరిపాలనలో స్తబ్ధత ముంచుకురావడమూ, ప్రజలలో నైరాశ్యం నెలవుచేసుకోడమూ సహజం. రథం మహాగంభీరంగా, వేగంగా వెళ్లుతున్నప్పుడు పక్కకు తొలగి ప్రమాదాలు కలుగకుండ "సన్నలు" వేస్తున్నట్టు ప్రతిపక్షాల విమర్శలు ప్రజాప్రభుత్వం అప్రమత్తతకు అవసరం. అలాంటి ప్రతిపక్షం మేధావుల నాయకత్వం ఉన్నప్పుడే సాధ్యం. కనుక ఈదృష్టితో శ్రీ రాజగోపాలాచారిగారు 'స్వతంత్రపార్టీ' అనేపేర ప్రతిపక్షం స్థాపించారు. శ్రీ రాజగోపాలాచారి వంటివారే దీనిని స్థాపించడం విశేషం. దేశాభ్యుదయ దృష్టితోనే ఈ పక్షం వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాము.

సాంస్కృతికంగా వికారి పెక్కు విశ్వాసాలను పటాపంచలు చేసిందని చెప్పాలి. కొన్ని ప్రాంతాలలోని రాజవంశాలవారి అపోహలను ఈ సంవత్సరం దూరం చేసింది. జపాన్ యువరాజు రాజవంశ సంప్రదాయాలను తోసిరాజని, మరొక వంశంలోని కన్యను పెండ్లాడడం. అలాగే జపాను రాజకుమారి ఒక బ్యాంకు గుమాస్తా పాణిగ్రహించడం, [illegible], అంతఃపుర కాంతల సంప్రదాయానికి ప్రతికూలంగా [illegible], బ్రిటిష్ రాజకుమారి మార్గరెట్ ఒక సామాన్యుణ్ణి పరిణయం చేసుకోవడం, దీనికి నిదర్శనాలు.

ఇండియా, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లకు కాన్పూరులో జరిగిన రెండవ టెస్ట్ పోటీలో ఇండియా జట్టు ఘన విజయం పొందింది. టెస్ట్ పోటీలలో ఆస్ట్రేలియాను ఇండియా ఓడించడం ఇదే మొదటిసారి.

జెనీవాలో జరిగిన ప్రపంచ చలనచిత్ర ప్రదర్శనలో సత్యజిత్ రాయ్ తీసిన 'పథేర్ పాంచాలి,' 'అపరాజితా' అనే రెండు చిత్రాలు బహూకరించబడ్డాయి.

ఢిల్లీలో జరిగిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం పెక్కు దేశాల కార్మిక కర్షకులను, వ్యవసాయ నిపుణులను సన్నిహితం చేసింది. ఈ ప్రదర్శనానికి మన ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు.

తొలిసారిగా భారతదేశంలో [illegible] నెలకొల్పడం, ట్రాంబేలోని పరమాణుశక్తి పరిశోధన కేంద్రం 'అప్సరా' పూర్తికానుండడం కూడ వైజ్ఞానికంగా పెద్ద విషయాలే.

ఆంధ్రప్రదేశ్ వికారిలో వివిధ రంగాలలో తారస్థాయిని అందుకున్నది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు కావడం, ఆయనపిదప ముఖ్యమంత్రి పదవిని శ్రీ సంజీవయ్యగారు అలంకరించడం, ప్రజాస్వామ్య బద్ధంగా అధికార వికేంద్రీకరణ (పంచాయతీ సమితుల, జిల్లాపరిషత్తుల

స్థాపన) ఆంధ్రప్రదేశ్ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప జేశాయి.

కాని, రాష్ట్రానికి పేరుప్రతిష్ఠలు తెచ్చి, తమ కృషిఫలితాన్ని చూచి ఆనందిస్తున్న పలువురు కురువృద్ధులు పరమపదించడం విచారకరం. రాజనీతి ధురంధరులైన డాక్టర్ పట్టాభి సీతారామయ్య, శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగార్ల అస్తమయం రాజకీయ రంగంలోను, శ్రీ కురుగంటి సీతారామయ్య, శ్రీ సరవస్తు రామానుజస్వామిగార్ల నిర్యాణం సాహిత్యలోకంలోను, శ్రీ దైతా గోపాలం, శ్రీ డి. వి. సుబ్బారావు, డాక్టర్ గోవిందరాజుల వేంకట సుబ్బారావుగార్ల కాలధర్మం నటబృందానికి, శ్రీ హరినాగభూషణం, ద్వారం నరసింగరావుగార్ల కన్నుమూత సంగీత ప్రపంచానికీ తీరని లోటు కలిగించింది.

రాష్ట్రం ఎంత పురోగమిస్తున్నా, పెక్కు సమస్యలింకా అపరిష్కృతంగానే ఉండిపోయాయి. మనకు విడిగా రైల్వేమండలం ఏర్పడవలసిఉంది; ఆహార మండలం నెలకొనవలసిఉంది; భారీ పరిశ్రమలు స్థాపించబడినదే రాష్ట్రం శీఘ్రాభివృద్ధికి దోహదం కలుగుతుంది గనుక భారీ పరిశ్రమలు నెలకొనవలసి ఉంది; గోదావరి నీరును ఇంకా అరికట్టి ఉపయోగించవలసి ఉంది.

భాషారాష్ట్రాలు ఏర్పడినా, ఇరుగు పొరుగు రాష్ట్రాలతో సరిహద్దు వివాదాలింకా తెగనే లేదు. విశాలమైన ఆంధ్రప్రదేశ్ ను అంచులు కొరికి తిందామనే ధోరణే పరిసర రాష్ట్రాలవారిలో ఉన్నట్లు తోస్తున్నది. ఇది శార్వరిలో పరిష్కారమై సరిహద్దు ప్రజలకు, రాష్ట్రప్రజలకూ కూడా మనశ్శాంతి చేకూరగలదని ఆశించవచ్చు.

ఈ విధంగానే అంతర్జాతీయ సమస్యలూ ఎన్నో మిగిలిపోయాయి. జాతి విద్వేషం అణుమాత్రమూ అణగారలేదు. బ్రిటిష్ ప్రధాని దక్షిణాఫ్రికా పార్లమెంటులో జాతివిద్వేష విధానాన్ని తీవ్రంగా ఖండించినా, అమెరికన్ న్యాయస్థానాలు ఎన్ని తీర్పులు చేసినా, శ్వేతజాతులలో ఇది నెలవుచేసుకుంటున్నదే కాని, తొలగిపోవడంలేదు ఇటీవలనే జోహాన్స్‌బర్గ్‌లో శ్వేతజాతుల అహంకారానికి పలువురు ఆఫ్రికనులు గురిఅయి దుర్మరణం చెందారు. ఒకవైపు ఇజ్రాయల్, మరొకవైపు అడినోవర్ ప్రపంచాన్నే లెక్కచేయడంలేదు.

ఈ సమస్యలు శార్వరిలో సర్వాంగసమంగా పరిష్కృతమై పోగలవని, శార్వరి శర్వాణివలె, శారద శర్వరివలె అనుచితాన్ని, అనాగతాన్ని అడుగంట జేసి, ధర్మజ్యోతులు వెలుగొందజేయగలదని ఆశిస్తున్నాము.

వచ్చె శార్వరి సంపద తెచ్చె మనకు!

శ్రీ దామోదరం సంజీవయ్య
(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)

శార్ఙ్గీదేవి మనమీద చల్లనైన
దృష్టి ప్రసరించి ఎల్లర కష్టములను
బాపి బ్రోవుత! మంచు నే ప్రణతు లిడుదు;
తల్లిపిల్లల బ్రోవంగ తరలి వచ్చె.

నీ కంఠము నీ చెంత నిలచియుండ
నిఖిల లోకాల బ్రోచెదు సదా శక్తి
ఇనుమడించె గగనమ్ము ఓ! తెలుగు రాణి
తరలి రావమ్మ హృదయమ్ము తనివి తీర.

వచ్చె శార్వరి సంపద తెచ్చె మనకు
తెలుగు ప్రజలకు క్రొంగ్రొత్త వెలుగు నిచ్చె
కలసి కృషిసల్ప సఖ్యమార్గమ్ము చూపె
తెలుగు వెలుగులు లోకాన వెలయునటుల.

అరుణపల్లవముల మెక్కి హాయి మీర
శుకపికాళులు మంజుల శ్రుతుల తోడ
'కుహూ కుహూ' యంచు తెలుగుల కోరికలను
గాన మొనరించె మోహనగళము లెత్తి.

కవులు పండితుల్ గాయకుల్ కలసి పాడి
తెలుగుదేశపు కీర్తిని తెలియజేయ
కష్టజీవులు కర్షకుల్ కలసి మెలసి
పాడిపంటల నభివృద్ధిపరుప మనకు
కొరత లేకుండ గడుపును క్రొత్తయేడు.

ద్వితీయ దశ



అన్ని రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోను, రెగ్యులేటెడ్ మార్కెట్లలోను మెట్రిక్ తూకాలు 1958 అక్టోబరు 1వ తేదీ నుండి ప్రవేశపెట్టబడ్డాయి. పూర్తిగా అమలుపరచడానికిగాను అప్పట్లో రెండేళ్ల వ్యవధి నిర్ణయింపబడింది.

ఈ రెండేళ్ల వ్యవధి 1960 సెప్టెంబరు 30వ తేదీతో ముగుస్తుంది. ఆ తర్వాత పై చెప్పిన ప్రాంతాలలో మెట్రిక్ తూకాల వినియోగం నిర్బంధమవుతుంది.

ద్వితీయ దశ ప్రారంభించడానికి అప్పుడే ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశంలోని మిగతా ప్రాంతాలకు కూడా ఈ పద్ధతి విస్తరించబడుతుంది. కేరళ రాష్ట్రమంతటా మెట్రిక్ పద్ధతి తూకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇతర రాష్ట్రాలుకూడా త్వరలోనే ఈ పద్ధతిని అవలంబిస్తాయి.

మార్పు మన మంచికే

మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకే పద్ధతి - ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది

DA 55/541

వికారి సంవత్సరంలో సాహిత్య వికాసం

శ్రీ సాళ్వ కృష్ణమూర్తి

ఏటేటా కాయేగా — వచ్చిన సాహిత్యాన్ని వచ్చినట్లే కోసి అందుబాటు చేసుకోవడం ఒక రివాజుగా కలధింక్రియ అంటారనే చెప్పాలి. అయినా అదొక అర్థం మరి!

జరిగిన సంవత్సరం ఈ జరిగినట్లుగా కొత్త కొత్త ధోరణుల్లో సాగి ఉన్నట్లయితే కవి వ్యాసంలో 'జాజెట్రి' (Jazzetry) ని గురించి, 'కోపనోద్యమాన్ని' గురించి విపులంగా ప్రస్తావించి ఉండేది. 'కోపనోద్యమం' స్వాతంత్ర్యం కొంచెం పాతది. జాజెట్రి ఏది కొత్త సాహిత్యమార్గం! మరేం లేదు Jazz + Poetry = Jazzetry అంతే! అంటే పాశ్చాత్య దేశాల్లో ఒకటి రెండు దశాబ్దాలుగా నైద్య మృదు వాద్యాలకొరవతనం అనిపించుకొన్న 'జాజ్' వాద్యానికి అనుగుణమైన కవితారచన జాజెట్రి. దీన్ని గురించి పాశ్చాత్యులెంతో సాహసంగా వ్రాస్తూ వస్తున్నారు. 'కోపనోద్యమం' ఆరంభించిన యువకులు మూడవ తరం ఆ మార్గంలో ప్రయాణిస్తున్నది. ఇంతకూ ఏమిటీ కోపనోద్యమం? సంఘంలో జీవితంలో ఉన్న సాంప్రదాయికమైన 'విలువలు' జారిపోయి ప్రతి నాటిని నిర్మూలం చేసే లోకం, సంఘం, నాగరికత, కట్టుబాట్లు — అన్నిటిని ఎదిరించుకుంటూ ఈ అన్నింటి మీద తిరుగుబాటు చేస్తున్నారు. కాని ఈ తిరుగుబాటు చేసేవారు ఏమీ తెలియని వారనుకోవడానికి వీలేదు. వీరంతా మేధావులు — వీరంగా కూడా మేధావులే Angry Young Men, Beats మొదలైన పేర్లతో వ్యవహరించబడేవారు ఎక్కువ రచయితలు కంటే స్పష్టంగా ప్రతిభావంతులు. అది వీరిలో వచ్చిన చిక్కు. అది ఆ ఉద్యమానికి మూలహేతువు. దానికి అనువైన పరిస్థితులు కల్పించింది ఆధునిక విజ్ఞానశాస్త్రపు శక్తి. పోయిన సంవత్సరం సి. పి. స్నో వ్రాసిన 'విడిపోతున్న రెండు సంస్కృతులు' అన్న వ్యాసం మేధావుల్లో సంచలనాన్ని కలిగించింది. జీవితానికి కళలూ సమ్యక్ దృష్టి కావాలి. విజ్ఞాన శాస్త్రానిది విశ్లేషణామార్గం. ఈ నాటికి విజ్ఞానశాస్త్రమంతా ఏకమైనట్లుగా ఉంది. కళలూ జీవితాన్ని వ్యాఖ్యలుగా చేస్తున్నాయి; [illegible] స్తున్నది. ఫలితంగా రెండు కళల ప్రవృత్తులు వాటిమధ్య అపులించే అఖాతం ఏర్పడింది.

ఈ పరిస్థితి పాశ్చాత్యదేశాలలో ఉన్నంతగా లేకపోయినా అంతప్రాయంగా మన ఈ దేశంలోనూ అంత ఇంతో లేకపోలేదు. దాన్ని గురించి ముందు ముందు కొంత సూచిస్తాను. ప్రపంచంలోని కళల పరిస్థితి అన్ని దేశాల్లోనూ ఒకేవిధంగా ఉంటోందన్నది ఈ సామ్యాన్ని పోల్చుకోడానికి వీలవుతున్నది. తెలుగు సాహిత్యంలో పోయిన సంవత్సరం వచ్చినవన్నీ ఎటువంటివో, దాని తీరుతెన్నులు రుచి రూపులు ఎటువంటివో పరిశీలిద్దాం.

ఈ సంవత్సర కాలంలో వచ్చిన తెలుగు సాహిత్యాన్ని చూచినంత వరకు, తెలిసినంతవరకు మనకు స్పష్టంగా కానవచ్చే మూర్తి నాకు కల్పించిన ముఖ్యాంశాలు ఇవి. సాహిత్యరంగం కొన్ని దశాబ్దులుగా ఉద్యమాలతో ఉగుతులాడింది. ఆ ఉగుతులాటలో చెలరేగిన ఆలోచనలూ ఉగుతులాటగానే ఉండిపోయి. అటు తర్వాత కొన్నాళ్ళు ఒక విచిత్రమైన స్తబ్దత ఏర్పడింది. తర్వాత క్రమంగా ఆ స్తబ్దత, జడత్వం విచ్చిపోతున్నది. అన్ని శాఖల్లోనూ మనమున్న ఆలోచనా భయాలు మాసిపోతున్నవి ఉద్యమాలతో ఒక్క గడవైన సాహిత్యపు ఉద్యానం స్థిమితత్వాన్ని తెచ్చుకుంటున్నది. పండిన ప్రిక పంట ఇంటికొచ్చి కొలుచుకుంటున్నట్లుగా ఉన్నది సంవత్సరం. కవిత్వం, నవలలు, కథలు, నాటకాలు — అన్ని సాహిత్య శాఖల్లోనూ వచ్చిన రాశిరచనలు తక్కువే. క్రమంగా ఆ యా శాఖలను గురించి మాట్లాడుకుంటూ పోదాం.

ముందుగా కావ్యసంపద: ప్రాచీనమైన, సాంప్రదాయికమైన భావాల పునరావర్తనంగా వ్యవస్థాపక ధంగీగా, జడపదిగా అనువాదంగా వ్రాసుకొంటూ ఉన్నది. ప్రాచీనులు మనకు సంక్రమింపజేసిన సాహిత్య సంపద అది. కొద్దికాలం క్రిందట వాల్మీకి రామాయణం, పోయిన సంవత్సరం భాగవతం భాగవతం, నాగినంటి మూల గ్రంథాలతో పండితులు క్రొత్తవాటిని సంతరించుకుంటూ సర్వ్వ ఘనంగా అవతరింపజేసి శ్రీ తరాత సాగించినవి; ఇంకా సాగిపోయి. క్రొత్తదారి కొంతలో కొంత ఆ యాశ మనస్సుకు కలిగించకపోలేదు. కాలవిస్తరణం అడుగునేని ప్రాతకావ్యాల అంద అక్కర కానంలో నిలువ లేముంది గనుక! ఇక సాంప్రదాయికమైన మార్గంలో కొత్తగా వచ్చిన స్వతంత్ర కావ్యాలలో మొట్టమొదట చెప్పుకోవలసింది శ్రీ. శ్రీ. కొడవలూరు రామచంద్ర రాజకవి వ్రాసిన 'మహాశివోదయం'. నాయక ప్రతినాయకుల తీర్పడంలో కావ్యం రామాయణయుద్ధం వంటి దన్నారు కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు ఒకసారి. ఈ దృష్టితో 'మహాశివోదయం' విశ్వనాథ శ్రీమద్రామాయణ కల్పవృక్షానికి సమకాలీనంగా వచ్చిన మహాకావ్యం. స్కాందపురాణంలోని శివరహస్యఖండం ఆధారంగా వ్రాసిన కావ్యమిది. తెలుగులో మునిగొండ బ్రహ్మయ్యలింగా చిత్రాసిన 'శివరహస్య ఖండతత్త్వ ప్రకాశిని' అనే వచన గ్రంథాన్ని ముఖ్యంగా అనుసరించి వ్రాశారు కవి. తాత్త్విక విషయాలను కథారూపంగా ప్రపంచించడం పురాణమైనపంథా. కార్తికేయుని పుట్టుక (కుమారసంభవం) కూరవన్న తారకాసురుని వధించడం, శ్రీవల్లీ కల్యాణం కాశం ఇందులో కథ. అక్కడక్కడ అన్నిరసాలు పోషిస్తూ వస్తువహాజమైన సగర్భం అన్ని అంగాలుబంటిగా నడిపించేది కావ్యం. అయినా అతిహృద్యమైన సంయమం, భాషాచ్ఛందః పాండిత్యం, చిత్రబంధ కవిత్వ సర్వజ్ఞత — అన్నిటికంటె ఎక్కువగా ప్రసన్నత ఈ కావ్యానికి

కొత్తకూర్పు విడుదలాలు. తరువాత చెప్పవలసింది కవిసమ్రాట్టుల 'శ్రీగిరిశతకం'— ఈ సంవత్సరం 'భారతి'లో ప్రచురితమైంది. అలంకార భాషాప్రాగల్భ్యాలు ఇందులో మట్టం. ఆయన చిత్తశుద్ధి ఈ శతకానికి అలంకారం. భక్తిధారాంగంతో తనలోని పంచకోశాలు చించి తెలుగుమాటల్లో శివుని ముందుపోశాడు. ఆయన నిరహంకారిత ఈ కావ్యం చదివినవారి నందరినీ నిరహంకారులుగా చేస్తుందంటే ఇది సర్వజనీనమైన రచన అన్నమాట. ఏ పద్యాన్ని చూచినా చాలును గనుక ప్రత్యేకంగా ఒకపద్యాన్ని ఉదాహరించి అపచారం చెయ్యను. తరువాతిది మోటూరి వేంకటరావుగారి 'చకోరసందేశం'. మేఘసందేశ కావ్యాన్ని 'తూటా త్రిప్పికొట్టుట'గా వ్రాసిన చక్కని కావ్య మిది. ప్రతిపత్రతీవ పరివ్యాప్తంగా అలముకొన్న స్త్రీప్రకృతిలోని ప్రతీక్షా సౌకుమార్యం నిజంగా చదివి అనుభవింపవలసింది. మేఘసందేశమన్నాను గనుక రామప్రోలువారి అనువాదం 'దూతమత్తేభం' సున్నం వీరరాజకవి వ్రాసిన 'యక్షప్రవాసం' అనే కావ్యాలనుగూడ పేర్కొనాలి. 'యక్షప్రవాసం'లో యక్షుడు సందేశ మంపడు. తన ప్రియురాలివిరహాన్ని భరించలేక ఖేదంతో వెళ్ళబోతుంటాడు. మరి బూర్గులవారి పండిత భాషాపాండిత్యం చాటే 'పండితరాజ పంచామృతం' (అనువాదం), ధుండిరాజకవి వ్రాసిన అభినవ కాదంబరికి వేం నం టబృహ్మశాస్త్రిగారు చేసిన తొలి తెలుగనువాదం 'అభినవాంధ్ర కాదంబరి' కీ॥ శే॥ కోమాండూరు కృష్ణమాచార్యులవారి 'కృష్ణలీలా విలాసము' ప్రాచీన మార్గానికి చెందిన మరికొన్ని కావ్యాలు. గటె లక్ష్మీనరసింహంగారి 'గాథాసప్తశతి' అనువాదాన్ని కూడా ఈ పట్టున స్మరించాలి.

'ప్రాతకొత్తల మేలుకలయిక'గా వ్రాసినవారిలో సి. నారాయణరెడ్డి ఒకరు. ఆయన వ్రాసిన 'విశ్వనాథ నాయుడు' చిన్నకావ్యమైనా గుణమైన కావ్యం. రవీంద్రుని 'గీతాంజలి'కి చలంగారు చేసిన భావవ్యక్తి పొంకంగల అనువాదం, తూర్తుసెలో ఉంటూ తెలుగులో ముప్ఫైలో కీర్తనలు వ్రాసిన కేశనపల్లి సీతారామయ్యగారి 'కామధేను గానామృతం' విలక్షణమైన చేర్పులు.

నవ్యకవితామార్గానికి వస్తే మనకు రెండురకాల కవులు కనిపిస్తారు— కాల్పనిక కవితామార్గ చ్ఛాయలలోబడి ఖండికలు వ్రాసినవారు, అభ్యుదయ కవులు. వీరిమధ్య ఈసంవత్సరం పేర్కొనదగ్గ పెద్దమార్పేమీ గొంతు విప్పినట్టు కానరాదు. అభ్యుదయ కవుల రచనలు కూడా తిరుగుబాటు తత్వాన్ని విడిచిపెట్టి సాత్త్వికదృష్టికి, భావప్రమితంగా వ్రాయాలనడానికి మళ్ళాయింది. ఖండికా రచయితల అంశకంటే ఎక్కువగా వీరి సంఖ్యకూ తత్త్వాభిముఖత తిరగపెంలో విశేషం లేదు. ఈయేడు వచ్చిన కవితాసంపుటాల్లో విశ్వదాభాదునుంచి నవ్యసాహితిసమితివారు ప్రచురించిన "నవ్యసాహితి" ఒకటి. కాని అదేమంత చెప్పుకోదగినస్థాయిలో లేదు. విడిగా ప్రచురింపబడిన నవ్యకావ్యాల్లో నారాయణరెడ్డిగారి "దివ్వెల మువ్వలు", కె.వి. రమణారెడ్డిగారి "అంగారవల్లరి", మాదిరాజు రంగారావుగారి "శిశిరం", 'మేల్కొన్న ఆకాశం", కుందుర్తి వ్రాసిన "యుగే యుగే" అనేవి పరిశీలింపదగినవి.

నాట్య సంగీతాలకు కవిత్వాన్ని మళ్ళా జోడించే ప్రయత్నం పాశ్చాత్యదేశాల్లో జరుగుతున్నదని "జాజెట్రీ"ని గురించిన వార్తలు తెలుపుతున్నది. అలనాటి "లిరిక్కు"లు 'లైర్'ను విడిచిపెట్టి దూరమైపోయినాయి కదా! సంగీతానికి కవిత్వాన్ని జోడించిన రోజులవి. నాట్యానికి కవిత్వాన్ని జోడించదలచుకున్న రోజులివి. "సంవాదినో మేధావినాం బుద్ధయః" అంటారుగదా. తెలుగు కవిత్వంలోనూ ఈ ఛాయ కనబడుతుంది—నారాయణరెడ్డిగారి "వెన్నెలవాసి" లోని రచనలు నృత్యనాటికలుగా ప్రదర్శింపబడినవి. దేశంలో వచ్చిన మార్పువల్ల నాట్యసంగీతాలపట్ల అభిరుచి మాటలు పెరుగుతున్నవి. దానికనుగుణమైన రచనలివి. కాని ఈ దేశంలో నాట్యం సమాహారకళగా, అన్నికళలూ అంశగా నిలిచిందే—పాడడానికి కృతులు, అభినయానికి పదాలు, జావళీలు వ్రాశారు. ఇదేమీ క్రొత్త కానవచ్చు. నిజమే. తాత్కాలికంగా ఒక భావానికి వచ్చిన ప్రాధాన్యమే ఇది. ఈవృష్టి ఆధునికుల కవితావ్యాసంగంలోనూ కనబడుతుంది.

ఈ యేడు వచ్చిన కొన్ని ఖండకావ్యాలు, ఆ కవిత్వంలోని పోకడలు ఎట్లావున్నాయో చూద్దాం. పైన చెప్పిన నవ్యకవుల గ్రంథాల్లోనూ ఈ చెప్పబోయే ఖండికల్లోనూ ప్రధానంగా కన్పించేది 'భావచిత్రణ' (Imagery) మీద మోజు. ముకుపటికంటె ఎక్కువగా, సమర్థంగా అలంకారాల బదులు కవులీ 'భావచిత్రణ' చేస్తున్నారు. సౌందర్యసృష్టి దీనికి చోదకశక్తి. కాని ఈ భావచిత్రణ అనన్వితంగా ఉండిపోవడం జరుగుతున్నది. కవిత్వంమీద ఆధునిక చిత్రలేఖన ప్రభావం కూడా కనబడుతున్నది. కోపనోద్యమాంకురచ్ఛాయలు కూడా ఉన్నవి. ఈ నాలుగు విషయాల జ్ఞాపకంతో ఖండకావ్యాలను చూస్తే నా మట్టుకు నాకు పోయిన సంవత్సరం వచ్చిన—అంటే పత్రికల్లో ప్రచురితమైన—వాటిలో మొదట జ్ఞాపకం వచ్చేది 'సుప్రసన్న' వ్రాసిన 'పాపాప్రసమాన్మథము'. పాఠకులు, వెన్నెలలోపకులు వ్రాసిన చంపూపద్యకావ్యాలైన రచనలెన్నైనా వచ్చి ఉండవచ్చు. వానిని పరామర్శింప నక్కరలేదు—'పాపాప్రసమాన్మథము' మాత్రము మేలుజాతి రచన. కావ్యవస్తువు ప్రాచీన—వసంతఋతువులో మన్మథభావ విజృంభణము. సమర్థుడైన కవి ప్రాణిమనఃలోకమును ప్రవృత్తి క్రమించి మన్మథభావం ఎట్లు ఉల్బణమగునో చక్కగా చిత్రించినాడు. ప్రాణుల ప్రవృత్తి వీధుల నభిదర్శించదమే కవిత్వం గదా. మన్మథావిష్టమైన మనసుకు వసంతఋతు దర్శనానికి తెగని లంకె. అది సంగీతము పాడిస్తుంది, ఇంచుక ఉన్మాదపదవికైన ఉల్బణాతిశయత చూపిస్తుంది. ఈ క్రింది పద్యంలో కవి జేబుకొన్న ఆ భావాన్ని ఎలా పట్టినాడో చూడండి:

"వేలై మన్మథు లాక్రమించిన దిశల్ వీణాస్వనత్క్రమ రో
దోలాందళ్యము కూర్చుకో దిశల దింతుల్ సున్నమాబిడ్డగా
నాలో మన్మథ మన్మథమ్ముల దలన్నవ్యాంబుదార్ద్రింబులై
మాలారమ్యములైన డోలల మృదూన్మాదక్రియా హేతువుల,

వన్నము తో ఒడిల్లి, కనివంతని పొంగులువోవు యౌవనో
ద్విగ్న రసైక వాహములు, ప్రిద ఎలుంగని పోగకన్నులన్
అన్నులనవోని కోరికల అంతరమందు జ్వలించు కామ సం
అన్నల మద్విరామగతిర లక్ష్యము లద్భుత లెన్నివందలో."

ఈ రెండవ పద్యంలోని, నగ్నత. పొంగులు పోవుట, ప్రిద ఎలుంగమి, సిమిసిమలాడు కోరికలు, విరహానుభవ తృష్ణ — మన ప్రబంధాలుగా చూచుకుంటే కవి శైల్పి ఎంతటివాడో తెలుస్తుంది. ఈ మృదూన్మాదానికి కారణం వసంతదర్శనం. ఆ దానికి సాధనమైనవి కండ్లు—ఆధునిక చిత్రకారులు చెరడేసి కండ్లు ఒకటిగాని రెండుగాని చిత్రించి భావానికి స్ఫూర్తిముద్ర కూర్పాటించినట్లే ఈయన ఒట్టి కండ్లనుగూర్చి ఉల్లేఖించాడు చూడండి:

"ఎదలో కామము కొల్పుకో దగినదా? ఈ కన్నులన్
కుదంన్ నక్రములట్లు వలలను చిందుల ద్రొక్క నేత్రంబులన్
మదసంప్రసన్నయానంబులన్, భువన సౌమ్యాత్మ్య దర్పాతుముల్
ఆదరి స్వప్నము లంబుసుమ్ములా నవగాన్యానముల్ పెంపగా."

మాటుకు నేనీ ఖండిక చదివి ఆనందించాను. అత్తె బాలగంగాధర తిలక్ వ్రాసిన 'కఠోపనిషత్' భావచిత్రణలో సొగసైన రచన.

'తూలిన తాగుబోతు, కూలిన యింటివాడికుప్ప, ఏకరువు పైలు దారిలో వ్రాలిన మృగ్యముగా ఒక కావ్యము మీద అర్థస్టులు చిత్రిస్తూన్న నిముషాన?—అంటూ పదాలతో బొమ్మకట్టడం తెలంగాణలో కొన్ని అడిగా, మనుష్యులని మృగాలుగా స్ఫురింపజేసే ఈ వాక్యాలు చూడండి:

'నీపల కొండ చిలువలు పెనుఛాయ కుంపెల్లినా ప్రమింగి సంఘపు మ్రొచ్చెట్లను మట్టుకొని మగ్గిగా నిద్రబోయే సమయాన,

'గానవారణ్యంలోని పెద్దపులులు జరిబండూరాలు, దిగువాం కితమైన సువర్ణ పతకాలు ధరించి పిటిలో సభా వేదిమీద కథాకళి నృత్యం చేస్తున్న కాలాన.

'సాయం విహారాగ్ర మరిగే దక్కని చుక్కల మినుకు మినుకు ముచెనెలుకుల్లో బలికామను నే పసిచువాళ్ళ చప్పట్ల చప్పట్లు మ్రోగే సుముహూర్తాన,

'అతగాడు ఒక్కడూ ఉరిపిరాడనిగదిలో జన్ తేనీన తన ముఖాన్ని కన్నీళ్లతో టాయిలెట్ చేసుకుంటున్నాడు.'

ఇట్లాంటి రచన—అంటే భావచిత్రణ—పిలకా గణపతిశాస్త్రిగారుకూడా ఊహాపోహపటువుగా చేశారు 'కలలో పిలుపు' అనే ఖండికలో.

'జాలువా తెరచాప కెరటాల తీరాన
సాగినది సంధ్యాప్రవాళనౌక.
జలధిలో జలతారు వలలోన మీనమై
మిలమిలల మెరసినది నెలవంక.
తెలిమంచు తెరల కావల తరళహాసినమై
వెలిగ ధ్రువతారకా దీపకళిక.
ఎలుగెత్తి ఎవరో అగలితీరమున నిలిచి
పిలిచిరో కలగించె నౌక్కటీక.'

ఏకో కొంచెం 'మిస్టికల్'గా ఉందిగదూ! అవును. అంతర్వాహిముఖమైన మనసులు కావ్యాభిముఖం గాకుండా ఎట్లా ఉంటాయి! 'నాపరిమళం'లో నారాయణరెడ్డి స్పష్టంగా వేదాంతంలో పడి

'ఇంకా కమనీయంగానే
ఈ పంచేంద్రియ బంధిత
మహోర్మ్యుతర ఝంకార
ముల్లు విషాద వికారముల్లో
కన్నెరెగట కివిమ్మారిక
కాంతా కింశుకమ్ముల
చెర్లాపగ మనసులోని
చిగ వాసనలాయపెట్లు!!'

అంటున్నారు. మరి మామూలుగా ప్రాకినస్తును గమ్యత్తుగా ప్రాబంధికమైన భావాలను భావచిత్రణలో జొనిపి వైలక్షణ్యం సాధిస్తున్నాడితను.

'మాట్లాడే స్మృతులు' అనే ఖండికలో—
'నా స్మృతులు వాళ్ళల్ని తోడుక్కొని
నడిరేయి వెన్నెట్లో పలుకుతున్నాయి.
గతమనే మురళిగొట్టును కట్టేసి
నిద్రాగుగా అనుభవాల్ని పిలుస్తున్నాయి.
బొమ్మల దసరా ఒంట బట్టించుకొని
వన్నెటి తుల్యల్లో జలకాలాడుకొని
కమ్మకస్తూరి గిన్నాదం దిద్దుకొని
కలువ పువ్వుల్లో మెయిలండా అద్దుకొని
తెమ్మెర పల్లకీలో పికొల్లు తిరిగిన దినాలు
గమ్మత్తుగా, మత్తుగా కరగిన క్షణాలు
కనిపిస్తున్నాయి పాతచుట్టాల్లాగా
తునిగిపోయిన కలలోని చిత్రాల్లాగా.'

ఇవి ఆహ్లాదంతో పాటు జాలిగూడా కలిగించే స్మృతులు. రెండో రకం స్మృతులు లెట్లున్నాయో చూడండి:

'ఖయాల దుప్పట్లు కప్పుకొని ఇరుగ్గదిలో
చావుకు జీవంపోసే ముసగాళ్ళు
అకల కుంపట్లు పెట్టుకొని ఆకాశం వేపు
చూపుల్ని ముడుపుకట్టిన మునిగాళ్ళు
పచ్చిగడ్డి అనుకొని గోతిలో పడ్డ పసిలేళ్ళు
చిచ్చు కౌగిట్లో వెచ్చగా పడుకొన్న ఊళ్ళు
అబ్బా, ఎంతటి చేదు జ్ఞాపకాలివ్వి
అయస్తున్నాయి పొగగొట్టాల్లా వికవికవవ్వి.'

ఈయన ఇన్నిరకాల కవిత్వాలు కలపడంకంటే ఏదో ఒక మార్గానికి కట్టుబడి నిలిస్తే నాబంటివారు సంతోషించగలరు, అయినా మరి కొంత సాధించనూ గలరు.

'పాషాణ సామ్రాజ్యం' కంటే మరింత సాంప్రదాయిక మార్గంలో రచించిన 'వాంఛానుమితి'లో 'వసంత్కుమార' దక్కని వాక్చిత్రం కట్టాడు. అంటే అలంకారం వేశాడన్నమాట. వస్తువును వర్ణిస్తున్నాడు కవి. మన్మథ ప్రసక్తి వచ్చింది.

'ధనువై సాయమునోక్ష ద్రకము వియద్వ్యాగమ్ము చిత్కారిద
కృసి రేక్కల్ విచలించుచున్ జలజ బలాక్రేకంగా వారిజ్జు



పారాణి

శ్రీ [illegible]

ఘన జల్లల్ విశిఖమ్ములైన మానసస్వామీ! ఇటు నుండి వ
చ్చిన ఈ భాసబరితి వాంఛలను వెచ్చించున్ తద్ధ్వమ్ముగన్.'

ఈ పద్యం చదువుతోంటే నాకు భాస్కర రామాయణంలో అత్యవశ్య సాధ్యంగా వ్రాసిపెట్టిన వర్ష ఋతు వర్ణన—ఆ బుధుల శ్లోకాన్ని శోభను ఒక్క నాలుగు చరణాల్లో అదిమిపెట్టిన రచన జ్ఞాపకం వస్తున్నది:

'ధృతకిక్రౌంచయున, మింద్రగోపము, సమార్ద్రీభూత భూభాగ, మూ
ర్జిత వాఃపూర్ణ సర స్తటాక తటినీ శ్రేణిక, మానంద న
ర్తిత కేకి ప్రకరం, బలక్షిత దిశాదిత్యంబు...'

ఇత్యాదిగా సాగుతుం దాపద్యం. ఇంతకంటే ఇంప్రెషనిస్ట్ కవిత్వం ఉంటుందా? ఏమో మరి! అట్లే 'యమునదంగము, కృష్ణభూమదిల, మభ్రాత్మన్యమవ్యంబు' అనేది ప్రావృట్కాల వర్షసృష్టిని శ్యామాయితంగా వర్ణించే గొప్ప పద్యం—ప్రకృతానికి వస్తాను.

ఇంక అలంకారాల గొడవకు కూడా అట్టేపోకుండా భావాన్ని 'స్ప్రింగ్'గా తయారుచేసి దాన్ని అదిమిపట్టి చిక్కగా పరిశీలించా పద్యం చదివినపిదప పాఠకుడు పైకెగిరి పోయేట్టుగా వ్రాసేవారిలో మల్లంపల్లి శరభయ్యగారు ఒకరు కాదు, నాకు తెలిసినంతవరకు, ఒక్కరే. ఆయన పండితుడు, మనస్వి. మనస్సెప్పుడూ మననశీలమూ, భావాశ్లిష్టమూ. ఎప్పుడో గాని చేసిన రచన బైటపెట్టడు, మునుపొక 'సాగరసు పద్మి'అనే ఖండిక వ్రాశారు. అది ఇతరభాషల్లోకి అనువదింపదగినరచన. ఈ సంవత్సరం ఆయన వ్రాసిన 'పితృతిథి' అనే చిన్న ఖండిక 'జయంతి'లో ప్రచురితమైంది. కేవలం ఆయనకే సంబంధించిన విషయమైనా సర్వజనీనత, భావచిక్కదనం అందులో ఉన్నాయి. పితృతిథినాడు అమావాస్య 'పితృభుక్త' భాజనాలు సముద్రంలో కలపబోయి చీకటిలో సముద్రాన్ని చూచినప్పటి అనుభవం చెప్తాడాయన. చిన్నతనంలో అక్షరాలు దిద్దుకునే వయసులో అది మానివేసి తల్లిని సముద్రమెంత పెద్ద చేయునో చెప్పుమనేవాడట. ఆ జ్ఞాపక మారంభంగా ఖండిక ఈ రెండు పద్యాల్తో ముగుస్తుంది:

'కలిత పావనపథమై ప్రగాఢమోహ
వివశమై తండ్రి! మీ పన్య వీక్షణమ్ము
తప్పి దినయాలు నజ్జీవితమ్ము నందు
వెలిగి యొకనాడు మిము పిలంచినది లేదు.

నేడమావాస్య మున్నీటి నీట గలుప
వచ్చినానను పితృభుక్త భాజనముల
కలిత నభః కటాహాంధకార విలయ
జలధి మీకోప మరపి విద్యాలయమైతి.'

ఇంతగా అంతర్ముఖులైన కవులు లేరీకాలంలో. ఈ కాలంలోకి ఏ ఉద్యమమూ అంత త్వరగా రాలేదు, వచ్చినా పొందుకోలేదు, పొందుకున్నా వెరూనలేదు. ఏది వచ్చినా సందలిందనం నుండ పాతువ్యవహారంలోనే ఉంది. ఏదివచ్చినా 'కార్యారణ్యం గజతిద గజః పంగ్దనాలోకభీతః' అన్నప్పటి ఎంగలితస్థితి ఏర్పడుతుంది. కావ్యనికోన్నయం వచ్చినప్పటి స్థితి ఎట్లా ఉండినదంటే మహార్షి వర్ణించిన ఈ దుర్భర చేష్టితంగా ఉండినది.

'జలధర రథం ప్రుతా ప్రుత్యా మదోద్ధృతిమదృప్తో
విలిఖతి మహీం శృంగాత్రేణాపి దృప్తవృషః ప్రతిదిగ్గత,
స్వ యువతి శృత్తో గోష్ఠా ద్గోష్ఠం ప్రయాతి చ నిర్భయో
వృషభ లలితం చిత్రం వృత్తం కరోతి చ శాద్వలే.'

మరి శ్రీశ్రీ మొదలైన వారితో మరొక కవితోద్యమం వచ్చి దానికి 'ఛాలెంజ్'గా నిలిచింది. అదికూడా ఎట్లున్నదంటే— మహార్షి మాటల్లోనే చెప్తాను:

'ఏష కదాద్రి మస్తక తటే కలాపః పరిష్కృతః
క్రీడతి వృక్షవల్లీ గహనే కుసుమ భరనతే,
మేఘాగమం నిరీక్ష్య ముదితః సకలజనమః
కుంజర వంశపత్రపతితం ప్రవరపి కుధయతే'—

అన్నట్లుగా ఉంది. ఇట్లుండిచెట్లుడుచెట్లే ఓక పాపడై చేసికికచ్చింది.

'ఏషాఽనృన్యావ నిస్వనతుల్యరతః తీబః స్వరూప విలంబకతిః,
ప్రుతాఽఘువగస్తిక మద్రిత టే. ద్రుశాక ప్రతిపాట చుగి ద్విరదః.'

మరి మానారు నవతా కోపనోద్యమంలాంటిది వచ్చే అవకాశ మున్నదా అంటే ఉంది అనవచ్చు. మరి రాకనూ పోవచ్చు. కాని ఒకటి మాత్రం నిజం. మందార వర్గంలో చాలా అసంతృప్తి ఉంది. దాన్ని పోరిగ శివశర్మగారు 'అపశోకుధర్మ'మనే ఖండికలో ఇట్లా వెలిబుచ్చినారు.

'ఇది నేరులా? కావు, ఎవరికే నాకరికి
జానిపత్రము చేయు ప్రబుద్ధులు కారు
ఇదియు గ సిమ్కామా? ఇదియును బుద్ధియా?
అరు గార్భ్రు అమృకైన మన్న
ఇది శరీరమ్ము కానే కాదు. కొన్ని సం
సారములు నీరు పంజరపు నేవ
ఇదియును జీతం వెంకయ్య గారు. నిం
తయుకు ఊటికోరకై త్రచ్చునదని.

ఇందులో నేనటన్న సుగంధు గలదు?
కంద ఒక్కటి పరమ దుఃఖమున్మాత్ర
మాదియు సుఖమానో దుఃఖమో యానో నాకు
తేర్చి చెప్పగలాని ప్రార్థింతు సతము'

పరమార్థమనిత్యం తప్పిపోతుంది. విరక్తి, వైరాగ్యం, ఇదిసుఖమూ దుఃఖమూ ఏదైనా తెలియజెప్పుమనడం— ఇంతకంటే కోపనోద్యమానికేం కావాలని.

'కవితోపనిషత్'లో బాలగంగాధర తిలక్ వ్రాసినదాంట్లో కూడా 'అతగాడు నదీకు నాటికలో ఎంచిన నాటకత గండె వరిక్షించి కొంచెం కొంచెం తివాస్త్రగా తిరుపుతున్నాడు.'

'శష్పాల శాద్వల భయాల పర్వతశిఖరాలపైన నిలచిన కొంచెం నీహారాల ఆశానూగర్లకు ప్రతిఫలింప ఏడురంగుల ఇంద్రధనుస్సు లెక్క లెక్కపెట్టి కోటకోటి జనులు ఎంపమావుల పంచుగలు చేసుకొనే సమయాన—'

'నాలుగుగోడల కూటిలో నిలబడి సౌఖ్య నగరానికి దారి తెలియక హైవేపోస్టుమీద మిథ్యాలిపి డిసైఫర్ చెయ్యలేక తగిలావుల

జిజ్ఞాసువుల ముఖాలు వెలవెలా బోతున్న సమయాన— అతగాడు ఒక్కడూ ఊపిరాడని గదిలో ఉరిపోసుకు చనిపోయాడు.'

ఈ పెంపైన వాక్యాలు ఆ అంకురాలనే సూచిస్తాయి— ఇది మామూలుటి కవిత్వంలోని ఆవేశం కాదు. ఆవేశం లేకపోవడమే ఆలోచించ తగిన విషయం. కాని మన సాధుస్వభావంలోని మరో లక్షణం బహుశః దీన్ని అణిచిపెట్టవచ్చు. ఏదైనా ఒక విషయాన్ని గురించి పొంగుగా ఒక భావం వచ్చినపుడు, దాన్ని ఒక సిద్ధాంతంగా చేసి వేసుకొని ఊరుకోవడం-అంటే దాని 'సాల్యూషన్'ను సిద్ధాంతంగా చెప్పివేయడం-తర్వాత అదివస్తకాల్లో ఉండిపోతుంది; కల్లోలం తప్పుతుంది. క్రమంగా దానికి సద్దుకుంటుంది లోకం. ఈ లక్షణంకూడా వారిది కవికర్మగారి 'అపరాజితాదర్శం'లో కనబడుతుంది.

'కర్మమ్ము కర్మకు క్రమరి కర్మదళ ఫలంబు నిష్ఫ
కార్మి కాయాధరి జెంది ఘనఫలదాయక మగును
కర్మమ్ము ధర్మమ్ము నరియు ధరలోన శాంతియు సౌఖ్యము
దుర్మార్గులకు కలిచెందు దుర్మార్గము కూడ నదియు'

ఆ ఖండికలో వ్రాసినదానికంతటికీ ఉన్న ధార (edge) తీసివేసి సాధువుగా చేసిందీ సత్యం— తాత్కాలికంగా.

మాదిరాజు రంగారావుది ఇంకో మార్గం. రమణారెడ్డి రచనల్లోకూడా ఈ లక్షణం తొంగిచూస్తుంది. రంగారావు కవిత్వాన్ని ఒకవిధంగా వైజ్ఞానిక కవిత్వమనవచ్చు. సోషియాలజీ, ఆంత్రపాలజీ, సైన్సు మొదలైన వాటిని కలిపి వ్రాస్తాడీయన. 'ఇరవై అయిదో శతాబ్దంలో చంద్రుడు' అనే రచనలో సైన్సుగల్ల శాస్త్రీయ స్థితిని అభ్యూహించి చంద్రునితో ఈ మాటలు చెప్పిస్తున్నాడు.

'ప్రతిమనిషీ కాంతిరేఖలా మారి
సూక్ష్మ మస్తిష్కం టెలివిజన్ యంత్రమై
గాలికి కెరటంలా తేలే మనస్సుతో
బంతిలా ఎగిరే శరీరంతో
మీరంతా స్థానం ఆక్రమించి— కళ్ళు
కదలిక ఎరుగనివారై, సాగించి
పరిశోధనలు ఆయుర్దాయం తెచ్చి
కాంతజాతి మంచుమనిషితని నిశ్చయించి
నా ముట్టూరుతులకోసం యంత్రాలు......
వస్తువంతిగా మారుతుంది నా పూర్వరూపం.
కాంతి గోళాల్లా తిరుగుతుంటారు మీరు
ఎవరికి వారే స్వయం వ్యక్తి, సంపూర్ణంగా
టెలివిజన్ మస్తిష్కంతో మనుషులు.
కాలం ముద్రలు - చెల్లిపోయిన
చెల్లని హక్కుల పత్రం 'రిన్యూ' ఔతుందా!
కాంతి చక్రం పరిధిలో బిగుతప్పి
సాగివచ్చినంత మీర తిరిగి చీకటేగా!'

ఇంతంతా క్రాంతిదర్శిత అవలోకనంకంటే 'సైన్సుఫిక్షన్' అవలోకనం బాగుంటుంది. సైన్సు ఇంతంతా సాధించవచ్చు. కాదనను. కాని చివరి 'చీకటి' మాటకేం చెపుతారు? చంద్రమండలాన్నే కాదు సూర్యమండలాన్ని కూడా ఆక్రమిస్తామని వ్రాస్తే కవిత్వంలో కూడా దాన్ని ఒప్పుకోవడం కష్టం. ఈ రకపు రచనకు ప్రయోజనం - ఎటుంగానూ— చాల స్వల్పమనుకుంటాను. కావలిస్తే ఆ శాస్త్రీయ విషయాలు చక్కగా వ్యాసాలు వ్రాసి విజ్ఞాన ప్రచారం చెయ్యవచ్చు.

కాగా, కవిత్వాన్ని గురించి తేలింది దేమంటే ఆలోచనాశీలి ముఖంగా ఉండి తత్త్వస్పష్టమైన రచనలు చేసే చిత్తవృత్తి కవిత్వానికి తత్త్వానికీగల సంబంధాన్ని గుర్తించలేకపోవడం చాలాగా కనబడుతుంది. రచనలో భావచిత్రణ ఎక్కువ - చాలాచోట్ల అది అనావృతం. కోపనోద్యమం రాగల బీజాలున్నప్పటికీ ఇప్పటి 'మూడ్'లో వచ్చే సూచనలేదు. మన స్వభావంకూడా అందుకో కారణం. వచ్చినకవిత్వం రాశిలోకూడా కొంచెం, వచన కవిత్వానికి సంబంధించినంతవరకు. మూర్తి శ్రీ భాస్కరరావు 'మహాశ్వేత' కథను సంభాషణాయుతమైన చిన్న కావ్యంగా నిర్మించడం చూస్తే సరైన పరిస్థితిలో శాశ్వతమైన రచనలు రాగల సూచనలున్నాయి.

కవిత్వం తర్వాత నవలలు : ఈ సంవత్సరం విశ్వనాథవారు వ్రాసిన ఒకటి రెండు నవలలే ప్రధానంగా చెప్పదగినవి. సృష్ట్యాది నుండి జరిగిన చరిత్రను పది పన్నెండు నవలలుగా వ్రాయదానికాయన సంకల్పించినారని తెలుస్తున్నది. ఈ వచ్చిన భగవంతుని పై

లు, శాస్త్రి ధూమకేతు అనే రెండు పుస్తకాలూ ఈ కారణంచేత మన నిర్ణయాలకు పాత్రం చెయ్యకూడదు. తర్వాత సంక్రాంతి సంచికలో ప్రచురితమైన 'అన్వేషణ' హైదరాబాదు జీవితాన్ని ప్రత్యేకంగా అన్వేషించేదిగా ఉంది. సంవిధానం ఎంత బాగున్నా చెప్పే విషయాలు అనుదాత్తంగా సామాన్యంగా ఉండడంచేత పై తరగతి పాఠకులను ఆకర్షించలేకపోతున్నవి. ఆ నవలకు బహుమానం వచ్చింది. నిజమే. చాలా మంది ఇతరుల కంటే రచయిత జిలుగుగా సంఘటనలు కూర్చగలవాడే. కాని మొత్తం కథలోని 'లెవెల్' కొంత ఉదాత్తంగా ఉంటే బాగుండేదేమో!

ఇంక కథలమాట: కథలకేం కథాప్రసంగ వతుగా చాలానే వచ్చినాయి. 'ప్రపంచ కథలు' వంటి అనువాద సంపుటాలు, విడిగా బుచ్చిబాబు 'మూడు కోతులు' వంటి కథల పుస్తకాలు వచ్చాయి. కొన్ని పత్రికల్లో కొన్నాళ్లు ఇంగ్లీషు మొదలగు భాషల్లో నుండి అనువదించి కథలు వేశారు. కేథరీన్ మేన్సు ఫీల్డ్ వ్రాసిన 'ఒక కప్పు టీ' అనే కథ యోహాన్ పీటర్ హెబెల్ అనే జర్మన్ రచయిత వ్రాసిన 'కానిట్ ఫర్ స్టన్' అనే కథా పేర్కొనదగ్గవి. ఈ కథల్లో శిల్పం కన్నా కొనరాదు. అటువంటి గొప్పతనం. కథలో ఉత్కంఠా వ్యవహారం చాలా ప్రాథమిక విషయం. శిల్పం గొప్ప కథల్లో మాటున ఉంటుంది. ప్రతి కథకూ వస్తు వహనమైన ఉన్నత లక్ష్యము ఒకటి ఉంటుంది. సంవిధానం రచయిత చేసేది. రచయిత సమర్థుడైతే ఆ ఉన్నతులనన్నీ మేళగి సంవిధానంగా రూపొందిస్తాడు. కాని నాసి కథకుడు 'టెక్నిక్' కోసం తాపత్రయపడడం జరుగుతుంది. కథ అంతటికీ చేరి ఒక 'పాయింట్' కూడా ఉంది. ఈ రెండూ తెలుసుకొని వ్రాస్తే కథకు రచనా సంబంధమైన ఉదాత్తత వస్తుంది. పైన పేర్కొన్న కథల్లో అటి ఉదాత్తత ఉంది — ఈ సంవత్సరం విడిగా వచ్చిన కథల్లో పేర్కొనదగ్గ మంచి కథలు నేను చదివినంతవరకూ — వచ్చే కథలన్నీ చదవడం కొంచెం మించు మించుగా అసాధ్యమే అనాలి — ఇవున్నాయి. ఆర్. ఎస్. సుదర్శనం వ్రాసిన 'కాలం తెచ్చినమార్పు' గొప్ప కథ. పండిత విమర్శకులుగూడా ఈ కథ ఇతరభాషల్లోకి అనువదింపదగిందన్నారు. 'ఆదర్శాల మేరకు వ్యక్తిత్వాన్ని సాగదీయటంకన్న వ్యక్తిత్వం మేరకు ఆదర్శాలను కుదింపుచెయ్యటమే మంచిదేమోనని నా ఊహ' అంటారు 'విశ్వనాథం' ఇందులో. రాజకీయాలు విరమించిన ఒక కాంగ్రెసువాది చుట్టూ ఈ కథ అల్లబడింది. ఇందులో సంవిధానానికి ప్రాధాన్యంగాని, వైచిత్రిగాని ఏమీ లేదు. ఐనా చాలా పటువైన కథ. కథలో 'స్వరాజ్యం' అని ఒక అమ్మాయి పేరుండడం, ఇంట్లో దొంగతనం చెయ్యబోయిన పిల్లి ఒకటుండడం ఇందలి 'సింబాలిజం'. రెండో కథ కూడా సుదర్శనం వ్రాసిందే 'అమృతుడు'. ఇది మూడు జన్మల కథ. ఈ జన్మకథలో పూర్వజన్మకథ పాదిగ ఉత్తరజన్మకథ సూచించి వదిలాడు రచయిత. కాను క్రితం జన్మలో ఎప్పుడో విజయనగరంలో యోధుడు. పువ్వులాటి కోమలాంగిని ప్రేమించినాడు. ఆమెకోసం తుంగభద్రా తీరానికిపోగా ఇంట్లో తల్లి చనిపోతుంది. తల్లియెడ అపచారం చేశాననుకుంటాడు. సైన్యంలోనుండి యుద్ధాల్లో ఒకసారి తిరిగి వచ్చేసరికి పువ్వులాటిదాను మరొక వైదికుడు పెళ్ళాడినాడు—

ఈ జన్మలో ఆమె అతనికి భార్య. ఆమెకు జాజిపూలంటే ఇష్టం. 'నీకెట్లాంటి [illegible] కావాలన్నా' అని ఆమె మరది అడిగితే అతను నీ అంటివి కావాలంటాడు. మగవాడు ఒక భార్యను కోల్పోయి మరలా మరలా ఏ స్త్రీని భార్యగా చేసుకున్నా మొదటిభార్య అంటివాళ్ళే, అసలు తన తల్లి అంటి రూపురేఖలున్నదాన్నే కోరుకుంటాడని మన మనస్తత్వ శాస్త్రజ్ఞులు చెప్తారు. ఈ చిన్న విషయం జ్ఞాపకం పెట్టుకుంటే ఈ కథ రంజుగా ఉంటుంది. ఈ కథలో సారాంశం ఏమంటే, 'శారీరకంగా వ్యాధిగ్రస్తుల కోరికలు ప్రవృత్తికి విరుద్ధ మార్గం అని మానసికంగా ఏమైనా సరిగమ్యం చేస్తుంటాయి. శారీరకంగా సాధ్యంకాని లేక మనసా ఇబ్బంది వల్లగానీ తీరని చివరకు—అంటే ఎంతకాలంగానో వినిపంగా అనేది వ్యక్తి నిబిడి ఉంటుంది — చివరకు స్వప్నంలో అందాన్ని ప్రవాదం చేస్తుంటాయి. అంతేగాని కోరికని సంపూర్ణం, అణచటం విస్మరించటం యిదంతా లోపల [illegible] కలిగే హాని కాటు! ఈ అభిప్రాయంకల వాడు, పూర్వజన్మలో తల్లిని అశ్రద్ధ చేసి ఈ జన్మలో ఆమెను వంట చేయటానికి తెచ్చి వేశా, అనవసరాన అతిశ్రమ అని మనసా చూడ అనుకోలేక ఇంట్లో ఉన్న [illegible] వాడు దారిద్ర్యానికి బలి చేశాడు. అంతే తిరిగిరాడు పైజన్మలో ఆ బదిన బదులుగా కొడుకుగా పుడతాడు! చర్యాంతరం, ప్రేమ రెండూ ఆ రూపంగా పంచుతాడు. దృఢచిత్తం లేని ఒక వ్యక్తి మనోగతిని చూచి చిత్తవైద్యం నిక్కచ్చిగా కోరి చిత్రించి చిత్రించే మనోగతమంచి కథ. శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి గారు ఇంకొక మంచికథ '[illegible]' అనేది రమణశ్రీ వ్రాసిన కథ. ఒక పల్లెపిల్ల శరీర సౌందర్యమే కాక అపురూపమైన ఆత్మ సౌందర్యాన్ని ఈ కథలో చదువుతే తెలిసాను. కథలో కవిత్వసంపద వంటి మంచి వాక్యాలు, 'భావచిత్రణ' అక్కడక్కడా ఉన్నాయి. వివరద 'సుంజేరు' వ్రాసిన 'పేరులేని మనుషులు' హాస్యరీతి పాటించే చక్కటి కథ. 'కొమ్మ కొమ్మ కోవిల్లు(?)' పూర్వం వచ్చిన శ్రీ కుటుంబరావు 'తీరిపోయిన ముసిషి' అనే కథను జ్ఞాపకంచేసే హాస్యరీతిమైన అలాంటి కథ. శ్రీమతి కల్యాణసుందరి జగన్నాథ రచించిన "ఎండమావులు" కథ ఉత్తమ కోటిది.

నాటకాల్లో ఈయేడు వచ్చిన 'శీదేవి(?)' నాటకాన్ని తొలుత చెప్పాలి. దీనిని కోటూరి వెంకట కృష్ణారావు బహద్దూరుగారు వ్రాసినది. కథ, పాత్రధారణ, రాగ-భావ్రతి, నిర్వహణ చక్కంగా అమర్చారు యింగుతో. ప్రదర్శన యోగ్యంగా వుండడం—నాటకీయ నాటకానికి ప్రశంసింపదగిన మంచి విషయం. గండోది వికెష్ణుడు అగుంపతిని వివాహమైన కథను- కవి కొప్పరపు గారిలోని కథ యిది-లోయి భీమన్న గారు "పౌరాణిక-సాంఘిక" నాటకంగా వ్రాశారు. వ్రాసి చాలా ఏండయినా ఈ సంవత్సరమే యిది బయటకు వచ్చింది.

నాటికలలో చెప్పుకోదగినవేమీ వచ్చినట్లు లేదు. మంగుత్తి వ్రాసిన "అన్నాం గారి అమ్మాయి"లో "టెక్నిక్" బాగుండి గాని [illegible] కథ చెప్పటమున్నది. రేడియో నాటికలు కూడా [illegible] రాలేదు. సాంఘిక నాటకాలు గారి 'ఈయుద్ధం'

మూర్ఖుడు' అనేది తప్ప. ఇందులో రచన, పాత్రచిత్రణ, నిర్వహణ చక్కగా అమరినాయి

ఈయేడు వచ్చిన గొప్ప వచనగ్రంథాల్లో మొట్టమొదట చెప్పవలసింది తెలుగు భాషాసమితి వారి ఆధ్వర్యాన మల్లంపల్లి సోమశేఖర శర్మగారు సంపాదించిన విజ్ఞానసర్వస్వం 8 వ సంపుటం "తెలుగు సంస్కృతి". ఇది 1800 పేజీలకు పైగా ఉన్న బృహద్గ్రంథం. తెలుగు వారికి సంబంధించిన సమస్తవిషయాలు దేశం, ప్రజలు, భాష, చరిత్ర, పరిపాలన విధానం, ఆర్థికచరిత్ర, వర్తకవ్యాపారాలు, మత సంప్రదాయాలు. వాఙ్మయం, సంస్కృతి వాఙ్మయంతో తెలుగు సంబంధం. వాస్తుశిల్ప పరిణామం, చిత్రకళ, సంగీతం, నాట్యకళ— ఇందులో గొప్పగా చిత్రితమైనట్లున్నవి. అనూహ్యమైన విషయాలమీద అధికారులు చెప్పలేకపోయినవారు ఎందరో ఈ సంపుటానికి వ్రాసి విజ్ఞాన ప్రచారానికి తోడ్పడినారు. అందరికంటే ఈ సంపుటాన్ని సంపాదించిన సోమశేఖరశర్మగారి కృషి అమూల్యం. ప్రతిపుటలోనూ ఆయన తీర్పు కనబడుతుంది. శ్రీ॥ శ్రీ॥ శ్రీ దుగ్గిరాల లక్ష్మణరావుగారి ఆశయానికి ఇది. శర్మగారి చరిత్రజ్ఞాన పరిణామానికి సార్థక్యం, ఆంధ్రుల స్వీయసంస్కృతి దర్పణమైన విజ్ఞానకోశం [illegible] గ్రంథంవల్ల యేర్పడినాయి. తెలుగుజాతి శర్మగారికెంతైనా ఋణపడి ఉంది.

వచనగ్రంథాల్లో ఇంక ముఖ్యంగా చెప్పుకోదగినది శ్రీ పోణంగి శ్రీరామ అప్పారావుగారి నాట్యశాస్త్రానువాదం. ఇది నెయి పుటల బృహద్గ్రంథం. [illegible] అయినా సామాన్య పాఠకులకు చాలవరకు నాట్యాన్ని గురించి పరిచయం చేసి తెలియజేస్తుంది. గ్రంథం మూలరామశర్మ, పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి గారలు వ్యాఖ్యానాన్ని అనువదించారు. అయితే అవి కొంత వ్యుత్పన్నులకే అర్థమయ్యేస్థాయిలో ఉంటాయి

కట్టమంచి రామలింగారెడ్డి గారి 'ముసలమ్మ మరణం' పునర్ముద్రణమై వచ్చింది. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడెమీ వారు తెలుగుసామెతల పారిజాతం ప్రకటించారు. భట్టుమూర్తి వసుచరిత్ర మార్గంలో వసుచరిత్రను గురించి ప్రామాణికమైన వేదం వేంకటరాయశాస్త్రి గారి 'వసుచరిత్ర కవిత' అనే గ్రంథము తిమ్మరాజు కోదండరామయ్యగారి 'కవిరాజ శిఖామణి'. అంతేకాక నాగేశ్వరశర్మ వ్రాసిన 'వసుచరిత్ర వైభవం' అనేయాదు గ్రంథాలు వచ్చాయి. కోదండరామయ్యగారు వసుచరిత్రకు విన్నయ తిక్కనలకు మధ్య ఉంటే వెంకటరాయశాస్త్రి గారు తిక్కన కవి అంటారు. ఇంతవరకు చాలా విపులంగా చెప్పినది కష్టమే.

'భారతి'లో 'రాయలనాటి గానవనం' ప్రకటితం కావడమూ దానిమీద చారిత్రకుల తర్జనభర్జనలూ స్మరింపదగినవి.

పత్రికల్లో వ్యాసాలకు వస్తే ఎంకిపాటలు, రాష్ట్రగానం, గిరికమారుః ప్రేమగీతాలు కిన్నెరసాని పాటలు,—శ్రీ కిలాస్న(?) పెళ్ళి, సాధ్యగుని గ్రంథయాత్ర, కవిరాజాదికం మొదలైన కావ్యాలమీద విమర్శనాత్మకమైన విమర్శలు వచ్చాయి. వ్యాకరణ భాషను గురించి, విమర్శను గురించి కొంత చర్చ జరిగింది. మునుపు వచ్చిన కావ్యాలకూ అభిప్రాయాలకూ మరింత స్థాయిగా ప్రయత్నం

జరిగిందనీ, మూలవిమూలలకు చొచ్చి సమాహిత చిత్తంతో ఆలోచించడం జరుగుతున్నదనీ చెప్పవచ్చు.

కవిత్వం కథ్యాభిముఖంగా ఉంటుందనేది మనం గుర్తి యిప్పుడిప్పుడే గమనిస్తున్నాము. దానికి కవిసమ్రాట్టులు వ్రాసిన కావ్యంతిల పాటు [illegible] వ్యాఖ్యానాలు ప్రతీకలవన్నీ ఈ వ్యాఖ్యానాలెంత గంభీరం [illegible] మనదర్శితమైన వ్యాఖ్యానాలూ అట్టివే. కూచిపూడివారి కలాపాల్లో భామాకలాపం శృంగారమని, గొల్లకలాపం భౌతిక అని, గోడిగాని కలాపం 'జోంబీ' అని వ్యాఖ్యానాలు, ఇలాంటివి చెప్పుకున్నాం.

పత్రికల్లో సమీక్షలుకూడా కొంతవరకూ పగ్గాలు దిగ్గట్టి నట్టే ఉదాత్తంగా ఉండడానికి ప్రయత్నిస్తున్నాయి. పాఠకులు కూడా ఏది వ్రాసినా నదికే స్థితిలో లేరు. 'దూరపు స్వర్గం' కావ్య సమీక్షమీద ఆంధ్రపత్రికలో వచ్చిన 'ప్రతి సమీక్ష' ఇందుకు నిదర్శనం. ఇదికూడా సంతోషించదగిన చైతన్యమే.

ఆంధ్రసచిత్ర వారపత్రికలో 'తెలుగు వెలుగు' శీర్షిక క్రింద గొప్పవారనిపించుకొన్నవారిని పరిచయం చెయ్యడం. వారి లోటుపాట్లు కూడా చూపించడం - అన్నిటికంటె ముఖ్యంగా ఆ శీర్షికను వస్తువశీలంగా నిర్వహించడం ఒక విశేషం.

ఏమైనా కేంద్ర సాహిత్య అకాడమీనుండి తెలుగువారి పుస్తకానికి బహుమతి లేకపోవడం విచారింపదగిన సంగతి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారూ, సంగీత నాటక అకాడమీ వారూ చేస్తున్న కృషి ప్రశంసనీయం. సాహిత్య అకాడమీ వెంకటరామశాస్త్రిగారి '[illegible]' [illegible] బహుమతి యిచ్చి ప్రోత్సహించింది. సంగీత నాటక అకాడమీ శ్రీరామ అప్పారావుగారి నాట్యశాస్త్రానికి బహుమతి కూడా యివ్వడం మంజూరు చేసినట్లు విన్నాము.

స్థూలంగా చూసి సంక్షిప్తంగా వ్రాస్తూ పోతే, ఇది వికారి సంవత్సరంలో తెలుగు సాహిత్యవికాసం. నవలలు నాటకాలు [illegible]గా రాలేదు. అలాగని కలవాటుపడినంలో ఈయేడు వచ్చిన ప్రోత్సాహకాలు ఎక్కువైనా ఫలాలేవని నాకు తోస్తున్నది. ఏమంటే మనలో కేవలం రచయితలుగాని, [illegible]గాని లేరు. అన్ని కాలాల్లోనూ చేయితిరిగిన రచయిత లెందరో ఉన్నారు. కథానిక సాహిత్యం. [illegible] సాహిత్యాన్ని గురించి వ్రాసిన [illegible] వంటి బహుభాషా కవులు, ప్రాంతీయ తమిళ సాహిత్యాన్ని గురించి వ్రాసిన డా. రాధాకృష్ణ [illegible] వంటి తమిళభాషా వేత్తలు ఉన్నారు. అనువాదాలు [illegible] పరిచయం చేసుకుంటే తెలుగు సాహిత్యానికి కూడా ఒక [illegible] తేగలదు.

ఈ యేడు వచ్చిన రచనలు కొన్నటిని కింద [illegible] ఎక్కువ లేదు. స్థాయి పెరిగే సమయంలో రాశి కొంచెం తగ్గడం సహజం. గనుక తెలుగు సాహిత్య [illegible] సంవత్సరంలో అన్ని కోణాల పురస్కారాలూ వచ్చాయని సంతోషించవచ్చు, నిజమైన అభ్యుదయాన్ని ఆశించవచ్చు.

"[illegible] పుష్పైః [illegible] పుష్పబృందైః [illegible]! వసుధా ప్రక్షరితాద్యశోభా."

ఛోరణ సంకుర పల్లవ కోరక పుష్పఫల వితతిం గొనగ రమించి మనో
హారములై పారములై యారామము లొప్పె మధువమాసము మెఱసిన
వలి ముగ్గలు విరిపువ్వులు వంశీతమై చూడనొప్పె జంపక మత్స్య
జ్వాలరుచి రేవగ లూరక వలిగెను నుద్దీప దీపవృక్షమువోలెన్.

([illegible] వసంత వర్ణనము)

మంగళ మాఘమ్

శ్రీ రాయప్రోలు సుబ్బారావు

నాంది

మధువునకు లేమావి—మల్లియ
తేనెవిరి— వృష్టికి కదంబము
తమ్మి శరదకి—సీతు శిశిరున
కిచ్చితివె హేమంతమా!

పూర్వరంగం

కోయిలలు రాగాలు తీయగ
తమ్ములను ముద్దాడ తుమ్మెద
క్రొన్నెలతలు నమర్తలాడ—వ
సంతు డరిగెను సుఖముగా.

రావి బంగారాకు లొత్తగ,
వగలబడి నవ్వంగ మాగని,
చందనార్చన నలుప వింహిణి
దీర్ఘ వాసరములు చనెన్.

జడకుచాలవి కురుల పోలిక—
చిదరి చెదరిన నగాపుట్టల—
కొదమ మబ్బులు కులుకగా—పుల
కించె లోకము తొలకరిన్.

ముసురుధారల—వానముంపుల
నిగ్గుపిండగ నిర్ఝరములై
ఈనమోసిన ధేనువులవలె
కనులు తనిపె తటాకముల్.

జొన్నగడ్డల భంగి చుక్కల—
వెన్నెలను పెరుగన్న ముట్టల—
ద్రిమింగె దయ్యములాగు చీకటి
జడలు విడ మిట్టాడుచున్.

వేగిజాములు శేట దేరిను—
బాట లెండెను-పచ్చగేనగి
చెట్లుమోసెను-పసులు మేసెను
తెలిపచ్చిక బీళ్లలోన్.

స్నానమాడిన చాన లాగిన
నీళ్లు పిండి బయళ్ల పఱచిన
చీరలన తెలుపారి మబ్బులు
తేలి యాడె నభంబునన్.

మంచిగుమ్మడిపూలు బంగరు
కంచములవలె మించె గట్లల;
రేయి చుక్కల రీతి కన్నది
దోన నూగరి పిందెలన్.

పాలుపోసిన వయిరు పొట్టల
చేలు శ్యామల మానలమ్ములై
ఈనవచ్చిన పసుచులాయెను
శిశిరు పావానంబునన్.

భోగిపోములు తోచి నెంతలు
పసుపుచీరెల నమిలలాడగ,
పాలపొంగలి పంచిపోయిరి
చలికి శయ్యల దూరగన్.

మిరపతోటల మెఱసినవి పగ
డాల జోలిన పండ్ల గుత్తులు—
బంతిమొక్కల చాల్లు పూచెను
పసుపుముద్దల నత్తెనన్.

వచ్చినావే మాఘమా! శ్లా
ఘాకరంగ రసవసుపోషమా!
ప్రత్యూష స్నానప్రతిచ్ఛాక
భక్తజన తాపాఘమా!

శిశిరశుక్ల నిశీథ కుంకుమ
శౌరి నిద్దుర లేవగా—వై
కుంఠమున వాకిండ్లు తీయగ
వచ్చినావే మాఘమా!

పెండ్లిసంనాహములు-పిలుపులు
ఇండ్లకును సంభ్రమ ప్రతిష్ఠలు—
వంటకోతలు-కుప్పనూరిపి
కొన్ని శుభములె మాఘమా!

ఆత్మదీపము

శ్రీ హారీత శివశర్మ

ఏనన్ నేను శ్రీ యాత్రీ పాఘాశీత బంహీయః శుద్ధాశుల్ల ఘో
రైనఃశక్తి హృదంతర స్ఫురిత దివ్యచ్ఛాంగభావుండనై
ఏనన్ నేను నిరంత రాపరిత సంహీనా స్పృహాదీర్ఘుడై
ఈ నా జీవితమెల్ల నేమగునో యం చేస్తున్ సచ్ఛాత్రాకృతిన్.

లలితహృత్కుహరపల్లు ప్రగల్భంబు గోష్పదనంయుక్ప్రతిసారకలన
చలిత వాంఛామందసానోన్మటస్ఫుటి కామ్యాకర్షా విప్రకర్ష వలన
లలిత నానాభవవళితమ్ము ఊహామ్ము తతమహావరణ వర్షనము కలిమి
గలిత నమోయోగ గలితమానసహంసి ఆనవందవనిషద్వ్యాప్తి చేత

పేశల తనూవికాస ప్రసిద్ధమైన
ప్రకృతికులోపల భావ మట్టాటలాడు
నీయు నధ్యాసొ, భ్రాంతియో, యెరుగరాక
నాకు నాలోన గుడుసుల్లు కాక లేదు.

మాయా మోహన వాహినీ విహృత ర హస్యాంగ హిల్లోలలో
లాయానంబగు జీవితంబున నుశీలాన్యంబు లాశీవిష
శ్రీ యోగంబులు దృప్తదీప్రసర చ్ఛిద్రిష్ఠాగహృపికంబుగన్
ఆయం బో ప్రబతు కంతయున్ అభృతహల్యాతుల్యాపల్యంకమై.

కన్నుల్ జూతును కర్ణరంధ్రములు ప్రముక్కన్ విందు ప్రకేశిన్ నమా
పన్నంబైన సుహృద్వర స్థవిర శశ్వద్విప్రవాక్యంబులన్
ఎన్నంజూడను; ఉత్కలాషుకజిరాన్స్ఫుర్ దభ్రజీవుండనై
ఉన్నిద్రాహతిబాధ చెందుదు శుచ్యుణ్యవ్యాళి సందష్టునన్.

తొలిచదువుల్ ప్రబుద్ధములు ధూర్వహముల్ పరిణద్ధ ధర్మముల్
మలిచదువుల్ విచిత్రములు మానసముల్ ఉతధర్మగర్భముల్
తొలిమలివిద్యలని మనసు తోచదు, తోచినదో అనహ్య ౧
హ్వాలము ఎంతపట్టు తుది పట్టదు బిట్టు మమూవశాశమై.

నాలో నేనయి చూచుకొందిపురుగన్ నాన్యత్ పథప్రాదిని
శ్రీలాలిత్యముకొని వెల్గొకటి తోచితోచనన్లై, యెదో
బాలాహంస్కర గేఖపాలి, గహాగాద్రథమ్మంను మినైగ, దశా
లోలత్తీవ్ర ప్రహేళికాప్రహ్లాదమునై, లోనూగి పైనూగుచున్.

ఆత్మదీపము

ఘనమోహ ఘనపటల్ ఘనవల్లికాజాల్
        గగనవీధీ విహారమును వదలి
నిత్యనితాంతఘూర్ణితసరంధ్యంబోధి
        కీర్తిగానము దక్కిం దేగి
గహనాంధకార నికారదీవ్యద్దీప్త
        దీపవృతశిఖాప్రదీప్తి వెలిగి
అతినిరంతరజావ ద్ధిత సత్యకామునా
        కృతి నాత్మ మనుభూతి గీలకరించి

ఇది యెదో క్రొత్తమధుగోష వదిలివచ్చి
ప్రమిదంగోపరి దీపమ్మునలెను వెల్గు
మనములో భావ వేద్యమింపంగరాని
స్థితిని పొందినదాచు శోధించు నన్ను.

ఈ వెలు గేమొ చిత్రమాయి ఇంతకు ఇంతకు నాగిపోవనా
ఈ వెలుగులో చిత్రమాయి ఇంతస్థితిన్ గని నిల్వనేర్చునా
ఈ వెలు గేమొ నిల్వగ, మరేమిగ నిల్వ దసంగరాదు, తా
నై విలసచ్ఛిఖాపిహ్వృతి నందినయట్లుగ నాత్మదీపమై.

దేహీభావము ప్రబ్బికో దమువు సర్వాంగన్ వ్యథాభిన్నమై
అగ్నిన్ పొందినయట్లుగన్; మరల సత్యాంతంబు నానందసత్
సాధీయః పరిమృష్టమై పొలుచు నద్వైతప్రమాణశక్తిచే
పాపఃప్లావిత ముత్కృష్టము మహోర్వ్యాభ్యాగమానలారంభమై.

అభినవమైన జీవితమునందున సత్యగిరంపనాన్ కనత్
విభవమహాగ్నికుండమును తెరిచి హావ్యముగాగ దుష్టధీ
ప్రభవము నా జవంజవగర పక్రృతిన్ హావనింతు, వీకమున్
అభయశమప్రశస్తపథమందున నిల్చుదు, తెల్వి గొల్చుదున్.

ప్రణమునజేసి దీక్ష నమనర్ధనమున్ పొసరించి దక్షిణా
వితతమహోరుభావపదవి స్థిరచిత్తమునైన తాల్మితో
నతతము శ్రద్ధతో విమల సత్యమునన్ గళుకొత్తు క్రొత్త స
ద్ధతికిని తార్తు జీవితము తాంతిము నాత్మత ప్రశాంతమున్.

అవతలి కోణం

శ్రీమతి తురగా జానకీరాణి

సికిందరాబాదు స్టేషనులో రైలు ఆగి పదినిముషాలైంది. తలుపు దగ్గర నిలబడి ప్లాట్ ఫారం అంతా కలయ చూసి చూసి సీత లోపలికి తిరిగివచ్చింది. సుందరరావు బద్ధకంగా ఆవులించి లేచి కూర్చున్నాడు. "ఏం! రాలేదా మీ వేలువిడిచిన చెల్లాయి?" అన్నాడు.

"ఇక్కడికి రాదు. 'హైదరాబాదు స్టేషనుకి వస్తాను. ఇక్కడ దిగొద్దు' అని రాసింది—లేవండీ యింకా ఏం బద్ధకం చెప్పండి. దానికి ఏమైనా కొంచెం పెద్దరికంగాని అలావల్లి."

సుందరరావు లేచి బట్టలు సరిచేసుకుని, పేపరు మడతపెట్టి, "ఏంకావాలిరా నానిబాబూ!" అని కొడుకుని పలకరించాడు. వాణ్ణి ఎత్తుకుని రైలుదిగి క్రిందికి వెళ్ళాడు.

స్టేషనులో కోలాహలం చూస్తుంటే సీతకి తన చిన్నతనంలో బెజవాడ ప్రయాణం జ్ఞాపకం వచ్చింది—అప్పట్లో సుమిత్రకూడా వుంది. ఎవరిదో పెళ్ళయితే వెళ్ళారు. బెజవాడస్టేషను చూస్తే తనకు మహా ఆశ్చర్య మనిపించింది. అది లోకంలో ఒక భాగంగా కాక, ఒక ప్రత్యేక ప్రపంచంలా కనిపించింది. తను, సుమిత్ర ఒకళ్ళచేతులు ఒకళ్ళు గట్టిగా పట్టుకుని, ఎక్కడ తప్పిపోతామో అన్నట్టుగా నడిచారు. ఆ తర్వాత వాళ్ళు కొన్నాళ్ళుకూడా కలిసిలేరు యిద్దరూ.

సుమిత్ర స్కూల్ ఫైనల్ దాకా అపూర్వంగా చదివింది. అక్కడికి అప్పాచెల్లెళ్ళ పిల్లలే ఐనా సుమిత్ర, తను చిన్నతనం నుంచీ ఒకచోట అనుభవాలు లేకుండా పెరిగారు. ఆ తర్వాత కాలేజి చదువుకి వేరేవూరు వెళ్ళిపోయింది సుమిత్ర. తన పెళ్ళికికూడా వచ్చింది కాదు. ఎమ్. ఏ. ప్యాస్ అయిందనీ, హైదరాబాదులో పెద్ద ఆఫీసరుగా వున్నదనీ తెలిసింది.

చిట్టి ఏడుపుతో ఆలోచనలు చెదిరిపోయాయి సీతకి. దాన్ని ఎత్తుకుని సముదాయించి మళ్ళీ పక్కలో పెట్టింది. ఫ్లాస్కులో వేడినీళ్ళలో తువ్వాలు ముంచి, చిట్టివళ్ళంతా తుడిచింది.

రైలుకి గంట కొట్టారు. సుందరరావు వచ్చి రైలెక్కాడు. నాని చేతుల్లో బిస్కట్లు, చాక్లెట్లు వున్నాయి.

"ఇంక యిరవై నిముషాలు పడుతుంది అక్కడికి చేరడానికి." అన్నాడు సుందరరావు వాచీ చూసుకుని.

సామాను సర్దుకుంటే. పక్క బిగింపుకి పెట్టినట్టుంది కాబోలు చిట్టి కేరింతలాడుతోంది. 'వూ' కబుర్లు చెబుతోంది.

"నువ్వు దిగడం సంగతి సరేగానీ, నేనుకూడా వస్తే ఏం బాగుంటుంది చెప్పు. ఆవిడ ఒక్కత్తే వుంటున్నచోటుకి" అన్నాడు సుందరరావు.

"ఏమీ ఫరవాలేదు. పైగా అది అంతగా రానివ్వడు వెళ్ళక పోతే బాగుండదు. మీ కెందుకు నాకులేని యిది?" చిట్టిని ఎత్తుకుని నాటి తిరుమారు పక్కలో పెట్టి, చిన్నచిన్న వస్తువులన్నీ పెట్టెలో పడేసింది సీత.

"నువ్వు ఆవిణ్ణి చూసి ఎన్నేళ్ళయింది? గుర్తుపడతావా?" అన్నాడతను మళ్ళీ.

సీత నవ్వింది "మంచివారండి! మర్చిపోతా నేమిటి?—ఎంత యిదిగా వుండేవాళ్ళ మనుకున్నారు! స్కూల్ ఫైనల్ వరకు ఒక్కచోట పెరిగాము. ఆ సమానం ఇద్దరం కలిసే వుండేవాళ్ళం. మా అమ్మ నవ్వుతూ వుండేది—వీళ్ళకి పెళ్ళిళ్ళైతే కాపురాలకి వెళ్ళమని పేచీ పెడతారేమోనని. అని దాన్ని నవ్వుతుంది. మా నాన్న నాను చేర్పించలేదు. మళ్ళీ ఏడాదికే నా పెళ్ళి ఐపోయింది." కిటికీలోంచి తొంగిచూసింది సీత. దూరంగా మేడలు, పొగగొట్టాలు కనిపిస్తున్నాయి. ప్రక్కనున్న హుస్సేన్ సాగర్ మీదనుంచి చల్లగాలి వీస్తోంది.

"అది బాగా చదువుకుని పైకి వెళ్ళింది—ఉద్యోగస్తురాలైంది. నేనిలా సంసారంలో పడ్డాను." వెనక్కి తిరిగి సుందరరావువంక చూస్తూ నవ్వింది సీత.

"ఆ సామాన్లు కట్టేయండి. నేను కుస్తీపట్టలేను దాంతో." అన్నది. సుందరరావు లేచాడు.

సామానంతా సర్దుకుని, చిట్టిని ఎత్తుకుని నానీని సవరించి కూర్చొబెట్టేసరికి. నెమ్మదిగా రెండు మధ్యలోంచి వస్తోంది రైలు. "పూలు, పూలు" అంటూ ఎగిరాడు నాని. "అవి పేపర్ ఫ్లవర్సా నాన్నా?" అని అంటున్నాడు వాడు.

రైలు ఆగకుండానే కంపార్టుమెంటులోకి ఇద్దరు కూలీలు ఎక్కారు. కిటికీలోంచి తల బైటికిపెట్టి చూసింది సీత. రైలు ఆగింది. సుమిత్ర ఎక్కడా కనబడలేదు. సామాను అంతా దింపేస్తున్నారు కూలీలు.

సుందరరావు కోటు తీసి భుజాన తగిలించుకుని "కనపించిందా?" అన్నాడు. సీత లేదన్నట్టు తలూపింది

"దిగండి చూద్దాం." అన్నది. అతను క్రిందికి దిగి సామాను లెక్క చూస్తున్నాడు. అతనికి చిట్టిని అందించి తనూ దిగింది సీత.

"సీతా!" ప్రక్కనుంచి మెల్లగా చేయి పడింది సీతభుజాన. సుమిత్ర! సుమిత్రే! ఎంత మారిపోయింది?

"మీ రైలు పదకొండున్నరదాకా రాదని ఎంక్వైరీవాడు చెప్పాడు. ఆఫీసుకి వెళ్ళి, కొంత పని చూసుకుని యిల్లా వచ్చాను. ఎన్నాళ్ళకి చూశాను నిన్ను! పదేళ్ళయిందేమో కదూ!" అన్నది సుమిత్ర. ఆమె నవ్వితే బుగ్గలు దగ్గర సొట్టలు పడుతున్నాయి.

"చాలా మారావు సుమిత్రా నువ్వు-ఇదుగో. ఈయన్ని చూడలేదుగా నువ్వు? పెళ్ళిద్దనీ—"

సుమిత్ర సుందరరావు వైపు తిరిగి "నమస్కారమండి" అన్నది.

సుందరరావు ఒకచేతిలో సిగరెట్టు, భుజాన కోటు, రెండో చేతిలో చిట్టి వుండగా, ఏం చేయాలో తోచక, కంగారుగా నవ్వి "నమస్కారం" అన్నాడు.

సీత కిలకిల నవ్వింది "బాగుందండీ! బావా మరదళ్లు వరుస్తా కాలెట్లు కొ ట్టడం—దాన్నిల్లా ఇవ్వండి అని చిట్టిని తీసుకుంది. బాని, సుమిత్రవంక బెరుగ్గా కొత్తగా చూస్తూ, వాళ్ళవాళ్ళ చేయి పట్టుకున్నాడు.

బయలుదేరవచ్చు. టాక్సీ ఎక్కేవరకే పడకొండు కావస్తూ వుంది "మీరు ఆఫీసుకి వెళ్లారేమో" అన్నాడు సుందర్రావు.

"అక్కర్లేదండీ. రెండు గంటలకి వెడతాను" అన్నది సుమిత్ర.

"ఏం సీతా ఏమీ మాట్లాడకుండా యిలాగ పోతూ వేమిటి?- ఏమండీ, మా సీత యింత నిశ్శబ్దంగా వుంటుందా ఎప్పుడూ - మీరు ఎప్పుడూ దాని వాగ్ధోరణిలో మునిగిపోతుండాలే మీరుని చెవు లదరగొడుతుండేదాన్ని."

సుందర్రావు నవ్వాడు. "లేదండీ నాకూ డా వదలాయే నండీ పెళ్లిమాటలం లేదు-మీదగ్గర కొత్తగా వుంది." అన్నాడు.

సీత మళ్ళీ కిలకిల నవ్వింది. "మరి! ఎలా గైరంటుగా తీసుకుంటే మొదలెట్టాలా గుర్తు లేక మా సుమిత్రతో చెప్పుకోగలిగినవి లక్షా వుంటాయి-అవన్నీ మీరుండగా ఎల్లా?" అని సుమిత్రవంక చూసింది.

సుమిత్ర చాలా అందంగా వుంది. చిన్నప్పుడే అంతా అనుకునేవారు. అప్పుడు బాగా సన్నగా వుండేది, అతి నాజూకు అనిపించేలా. ఇప్పుడు కొంచెం లావుకొచ్చింది, దక్కదనం వచ్చింది. చేతులు మొగలిరేకుల్లా వున్నాయి—మెడ, చెవులు నునుపు. పింతగా కోడలి రింగు వున్నాయి: కాటుక బ్రతిగా కళ్ళు అతిస్వాభావికంగా తెల్లగా వున్నాయి—టాక్సీ యింటికి చేరలోగా సీత గమనిస్తోంది సుమిత్రని.

"అంతగా మారిపోయావా సీతా? అంత తీక్షణంగా చూస్తున్నావు. నువ్వు మాత్రం మారలేదేమిటి—పూర్తిగా గృహిణివై పోయావు!" అన్నది ఆమె—"అంతకీ పిల్లలు లేరేమిటి?" అన్నది.

"వీడు బాని, అది చిట్టి—అసలుపేర్లు చెప్పను నేను—నువ్వే తెలుసుకో మీరు." అన్నాడు సుందర్రావు.

చిన్న యింటిముందు ఆగింది టాక్సీ. గేటుదగ్గర ఒక పని మనిషి కూర్చునివుంది. సుమిత్ర దానికి యింటి తాళంచెవి యిచ్చి, ముందుకువెళ్లి, టాక్సీవాడికి డబ్బిచ్చేసింది "అదేమిటండీ?" అని సుందర్రావు అంటున్నా వినిపించుకోకుండా.

పనిమనిషి తాళంతీసి వచ్చి, సీతచేతుల్లోంచి చిట్టిని తీసుకుంది. ముందుగదిలో పల్లె వోఫా సెట్టు, రేడియో, ఒకమూల బల్లమీద పత్రికలు. అద్దాల బీరువాలో పుస్తకాలు—గదినిండా అక్కడక్కడ పెయింటింగ్సు, పరిశుభ్రం చూపించే అందమైన చిన్న చిన్న వస్తువులున్నాయి సీత యింకా ఒక సారి కలయచూసి, రెండో గదిలోకి వెళ్ళింది. అక్కడ ఒక మంచం, డ్రెస్సింగు టేబిలు అద్దం బీరువా వున్నాయి. ఆ తర్వాత రెండుగదులు - ఒక గది చాలావరకు ఖాళీగానే వుంది. ఒక అలమారలో కంచం, చెంబులు, టిఫిను మాత్రం వున్నాయి. ఆ తరువాత వంటిల్లు.

సామాను లోపల పెట్టించి, సుందర్రావుని కూర్చోమని చెప్పి, సుమిత్ర లోపలికి వెళ్ళింది. "ఏం? వచ్చిందా నా సంసారం?" అన్నది.

సీత అంతా కలయచూసి "చాలా చేశావే, సామాను, ఒంటరిదానికి?" అన్నది.

"ఒకర్తె యినా కావలసినవి అవసరాలు ఒకటే గా. ఏది లేకుండా నడుస్తుంది-కొత్త తరహాగా—బ్రెడ్ వుంది. అది తినలేమంటే యిడ్లీలు తెప్పిస్తాను." అంది సుమిత్ర.

"ఇప్పుడేమీ వద్దు - స్నానంచేసి భోజనంచేస్తాము. వారు అక్కడ యింటివేళకి భోజనం అలవాటు. ఆయన పదింటికి టిఫిను తినివెళ్ళి, ఒంటిగంటన్నరకి భోజనానికి వస్తారు. అందాకా వంట మనిషి అలా అన్నీ వేడిగా వుంచాల్సిందే. పిల్లలకేమో వేరే వంట తొమ్మిదిన్నరకల్లా అవాలు ది. అసలే పిల్ల లేమిటికి. వాడికి ఇక్కడికి ఖారం తినకుండా వాడు! ఆ పని కూరలు వుడికించి, కొంచెం వెజిటబుల్ సూప్ చేసి పెడతాను వాడికి. వాడి వంట మాత్రం నేనే చేస్తాను."

చెప్పుకుంటూ సీత యింటిలోకి వచ్చింది. డ్రాయింగురూముని ఆనుకుని వున్న ఒక గదిలో పెట్టించింది వాళ్ల సామానుని సుమిత్ర.

"ఇక్కడ యింట్లో గది వున్నదేమిటి?—ఖాళీగా వుందేం యీగది?" అన్నది సీత.

"నేను చదువుకోవడం, వ్రాసుకోవడం యీ గదిలో—ఇదికాక వుందేం? మా ఆఫీసు వాళ్లెవరైనా వస్తే మాట్లాడానికి వుంటుంది. దీనిలో కుర్చీలు వేయకుండా వేయించాను."

అందరి స్నానాలు అయ్యేసరికి 12-30 అయింది. సుమిత్ర వడ్డించింది.

"మీరు వంటచేసుకుంటారా?" అన్నాడు సుందర్రావు భోజనానికి కూర్చుంటూ.

"సాధారణంగా చేసుకుంటాను. బద్ధకమనిపిస్తే హోటలునుంచి తెప్పిస్తాను. నా నమ్మకమైన బంటుని చూశారుగా. ఇక్కడే దానిల్లు. ఎప్పుడు కేకేసినా పలుకుతుంది. ఇవ్వాళ్ల నుంచి రోజల్లా యిక్కడే వుండమని చెప్పాను-చాలా మంచిది."

బాని అన్నం తినడానికి పేచీ పెడుతున్నాడు. అది కాదు యిదని, యిది కాదు అదని వాళ్లమ్మని వేధిస్తున్నాడు.

"ఏం? మీవాడికి నచ్చినట్లు నావంట!" అన్నది సుమిత్ర.

సీత వాడిని విసిగిపోయింది. "నం—వాడి చిత్తమొచ్చి తింటాడు అన్నీ—ఆ పెరుగు యిల్లా పెట్టు." అన్నది. చివరికి పెరుగు అన్నం మాత్రమే తిన్నాడు వాడు.

"వాడికి మంత్రం నేను చేస్తాను వాడికి" అన్నది సీత.

సుందర్రావు వంట బాగుందన్నాడు. "వారిక్కడ వుంటారా నండీ ఒంటరిగా ఎల వుంటారు యిల్లా?" అన్నాడతను.

"ఏదు, చింతా లేకుండా హాయిగా వుంది యిక్కడ. ఇక్కడుంటే స్వతంత్రం అక్కడుంటుందా ఏమిటి?" అన్నది సీత.

భోజనాల తర్వాత సుందర్రావు పడుకున్నాడు. బానికూడా పడుకున్నాడు.

సీతకి నిద్రరాలేదు. హోదాలు, పనులు అవి పైన దానా మీద ఎంతేసినవని పంపించింది పలకరిస్తూ సుమిత్ర.

"నువ్వు ఆఫీసుకి వెడతానన్నావుగా—తర్వాత వెడుతుంటావు నువ్వే, చెప్పు ఖబురేమిటి?" అంది సీత — రేడియో త్రిప్పుతూ.

"ఏమున్నాయి? యీ మధ్య మనవూరు వెళ్లివచ్చాను. కిన్నెరా ని నా చిన్నాన్న. నువ్వు సంక్రాంతికి రాలేదని చాలా యిదైనట్లున్నారు-ఏదో అక్కడి ఖబుర్లు నేను చెప్పేదేమిటి?

ఈ రాతలు వ్రాసుకుంటున్నావా? నువ్వు మాతో [illegible] తీరిగ్గా ఈ ఉత్తరాలకేం లేవు నీకు."

సీత నవ్వింది. "ఏమిటి, ఈ ఉత్తరాలు వ్రాసుకునే తీరిక ఎక్కడిది? ఈ పిల్లలతో నే సరిపోతుంది. కలివిడిగా. యింక ఆ రోజులు, పిల్లలే అనుక్షణం — పెళ్ళయినా [illegible] — నువ్వు యిల్లా వున్నావు స్వతంత్రంగా — నీ యిష్టమైన పని చేసుకుంటావు, కావలసినవి కొనుక్కుంటావు — ఒకరి నిర్బంధన ఏమిటి నీకు? — నా అదృష్టం నీది."

సుమిత్ర మాట్లాడలేదు. చిన్నగా నవ్వింది.

"అలాగని నేను నువ్వు సుఖపడిపోతున్నానని అనుకోకు. మీ బావగారు చాలా మంచివారనుకో — కాని ఆ క్షేమం వేరు." అన్నది సీత వంటకి సాగుతున్నట్లుగా.

"నువ్వు చేసేదేమిటి — జాబ్. ఏ. నా?" అడిగింది కొంచెం ఆగి.

"అవును. పైన యింకో డిప్లొమా కోర్సు చదివాను ఒక ఏడాదిపాటు — అది నాకు పనికివచ్చింది. అందుకే తొందరగా ప్రమోషను వచ్చాయి."

"నీకెంత జీతం యిస్తారు యిప్పుడు?" టక్కున అడిగింది సీత.

"నాలుగొందల యాభై వస్తుంది."

సీత కళ్ళు ఆర్పింది. "నెలకి నాలుగొందల యాభై వస్తుంది — ఏం లాభం! అంత ఆ పైనగా ఖర్చు దానికి తగినట్లుంటుంది. ఉదయం అంతా ఆఫీసర్ — వార్డ్రోబ్ పరిపూర్ణంగా వుండాలి. కంపెనీవాళ్ళు కారు యిస్తారనుకో. బంగళా యిస్తారు. పోయ్యేటప్పుడు తిండికి చోటుంటే చాలు. [illegible] కాదు వాళ్ళకి మాటకు వాళ్ళకి వల్ల నిలకడ [illegible] ముసలితనంలో దంపుకుంటాము కాబట్టి గనక. [illegible] పైన యింకో [illegible] పంటనుగుచ్చి. తోటమాలి. డ్రైవరు — వీళ్ళతో పరిచయమవడంతో పరిపాలిస్తుంది ఓపిక. అంతా దానికి సుఖాలు లేవనికాదుగాని, సాగలేక చెబుతున్నాను." అన్నది సీత.

సుమిత్ర లేచి ఒళ్ళు విరుచుకుంది. "ఓను సరి — ఎవరికి తగ్గ ఖర్చులు వాళ్ళకి వుంటాయి — పొద్దెక్కింది, ముఖం కడుక్కుని వస్తాను. ఆఫీసుకు వెళ్ళాల్సిన టైమవుతుంది." అన్నది. ముఖం కడుక్కుని వచ్చి, బొట్టు పెట్టుకుని వెనకకి వెళ్ళి హారన్ మోగింది — కొత్త డ్రైవరు వచ్చి నమస్కారం పెట్టి తలుపుదగ్గర నిలబడ్డాడు.

"ఇదిగో వస్తున్నా." అని ఒక చిన్న ఫైలు డ్రైవరు కందించి "విసుగొస్తే లైబ్రరీలో పుస్తకాలు చదువుకోవచ్చు వుంటుంది. కొత్తవీ అవి కావాలంటే డ్రాయర్లో వున్నాయి. సాయంత్రం గాని టిఫిను వేడిగా తీసుకుందాం. ఇక్కడ [illegible] ప్రయత్నం చేయకు." అని సుమిత్ర వెళ్ళిపోయింది.

సీత సోఫాలో వాలింది. తనకు సుమిత్ర నేను వున్నంత కాలంలో కూడా చెప్పినా అర్థంకాదు. తన దగ్గర వున్న పనే వుంది. తక్కువ తెచ్చిన సామాను అంతా తక్కువ తను మొదట్లో యిష్టపడలేదు. తన తర్వాత వున్న వాళ్ళకు కాలేజీ చదువు, తండ్రి డిపార్ట్‌మెంటు వచ్చాకుండా అదృష్టం వుంది. కంపెనీవాళ్ళ దగ్గరవుండి ఇంట్లో డిప్యూటీ యింటి సుందరరావు ఎవరిమీద [illegible] వచ్చాడు. కంపెనీవాళ్ళకి అతను అధికారి [illegible]. కాని — తనకి, ఆయనకి అర్థంకాని విషయాలేవో తెలుసు సుమిత్రకి.

కళ్ళు మూసుకుంది సీత. ఎందుకో బాధగా వుంది. కళ్ళు మూసినా ఒకే చిత్రం — తన యిష్టం వచ్చినంత ఎత్తుకి, యిష్టం వచ్చినట్లు ఎగిరేలా చేసే గాలిపటం — కనిపిస్తోంది. దారం తెగిన ఆ పటం పుట్టిలాగ ఎక్కడికో విడిపోతూ ఎగరడంలో. సుమిత్ర అలాగ కనిపిస్తోంది. ఆకాశంనుంచి క్రిందకి లాగే త్రాళ్ళు లేవు. తను? గాలిపటంలాంటిది తన జీవితం. క్రిందనుంచి విడిచేదారం పరిమితం — అంతవరకే తన పయనం.

చిటికెలవుతున్నది గుండం మీద. దోమ తెర కత్తిరించి దాన్ని ఎత్తుకుని తెరిచి వచ్చింది సీత.

సుందర్రావు పిలిచాడు "కొంచెం మంచినీళ్ళివ్వు సీతా!" అని. ఒక చేతో మంచినీళ్ళ గ్లాసు పుచ్చుకుని, అతని కిచ్చింది సీత.

"నా చెల్లెలు ఆఫీసుకి వెళ్ళిందా?" అన్నాడు తను మంచి నీళ్ళు త్రాగి.

"ఆ" అని గ్లాసు తీసుకుని లోపలికి వెళ్ళింది ఆమె. అతను పోల్లోకి వచ్చి కూర్చున్నాడు.

"ఈ పూట అంతా రెస్టు అన్నమాట. రేపు నేను తిప్పని పని చూసుకోవటం ప్రారంభిస్తాను. ఇదివరకెప్పుడూ యిల్లా లేదు వాస్తవం. రాగానే టెంపరేచర్‌గా పని చూసుకోవడమే. ఇక్కడో — యీ సంసారంతో నే యిల్లాంటి అవకాశం ఎక్కువైపోయింది." అన్నాడు తను తనలో తను అనుకుంటున్నట్లుగా.

"నేను పిల్లలకి ట్రైనింగ్ మిమ్మల్ని వని చూసుకోవద్దా? ఇల్లంతా మహారాజులా." — చిటికెలు వేయాలని పడుతూ కూర్చున్నది సీత

సుందర్రావు తలెత్తి ఆశ్చర్యపోయినట్లు చూశాడు. పుస్తకాలతో తీసి, పుస్తకం ఒకటి తిరగవేయడం మొదలు పెట్టాడు.

—— పన్నెండున్నర కల్లా వచ్చేలా చేరాలి — టిఫిను. బ్రేక్‌ఫాస్ట్ సాగనిచ్చి తెచ్చి యిచ్చింది సుమిత్ర. వాళ్ళు హాయిగా తిన్నారు. పిల్లలు సుమిత్రనే యిష్టపడింది, సుందర్రావు ఆత్యంతిక పెదవులున్నా విని వినిపించుకోకుండా. "ఇక్కడ వున్నన్నాళ్ళు నా అతిథులు మీరు—" అన్నది.

వాళ్ళు మెట్లు దిగుతోంటే ఒకతను వరండాలోంచి గబగబ వచ్చాడు. సుమిత్రకి నమస్కారం చేసి "నేను జ్ఞాపకమున్నానండీ?" అన్నాడు.

సుమిత్ర ప్రతి నమస్కారం చేసి "నాకు — ఆ [illegible] సంఘం కార్యదర్శి గదూ!" అన్నది. "ఔనండీ" అన్నాడతను.

"మీ సంఘం కార్యక్రమాలు బాగా సాగుతున్నాయా?" అన్నది సుమిత్ర. అతను ఏదో చెప్పాడు.

"వస్తానండీ." అని నమస్కారం పెట్టి వెళ్ళిపోయాడు.

కారులో ఎక్కుతూ వుండగా, కారు డోర్ తెరిచి [illegible] అతనే మళ్ళీ గబగబ వచ్చాడు. అతని చేతిలో ఏదో యిచ్చి [illegible] వున్నాడు.

"క్షమించాలండీ క్షమించాలి. మిమ్మల్ని మళ్ళీ [illegible] ఇందుకు — వీరు కూడా మా సమితి కార్యవర్గ సభ్యులు. [illegible] మీ దగ్గరకు రావాలని —" అన్నాడతను.

వాళ్ళిద్దరూ నమస్కారాలు చేశారు.

"ఆ సాయంత్రం రావాలి అన్నట్టు, మా సమితి తరఫున మా పాఠశాలలో [illegible] వున్నదండీ —" అన్నాడు ఒకతను.

సుమిత్ర నవ్వింది. "ఏంతమాట! అంత పెద్ద సాహసాలు ధరించలేను నేను—ఏదో నా శక్తికి తగిన కృషి. అంతే." అన్నది ఆమె.

ఆమె నోటివెంబడి వచ్చిన మాటలు వాళ్ళు ముగ్ధులై అతి శ్రద్ధగా విన్నారు. "వస్తామండీ—మీ వంటి సుభాగ్యం కలిగినందుకు చాల సంతోషం." అన్నారు. వెళ్ళిపోతూను.

సుమిత్ర చిరునవ్వుతో సీతవంక చూచి అడిగింది "నేను దాన్ని చేస్తాను తెలుసా?" అని.

"తెలుసుకోలే! పేపరులో చూస్తూనే వున్నాం కదా!—నేను చెప్పుకుంటూ వుంటే వాళ్ళు నవ్వుకున్నారు కానూ, అన్నిటితో పాటే అది అల్లాగైపోయింది."

సుమిత్ర ముఖాన నవ్వు పోయింది. చటుక్కున సుందరరావు వంక చూసింది. అతను సీత వంక ఒకసారి చూసి తల తిప్పుకున్నాడు—సుమిత్ర చూపుని ఎదుర్కోలేక అతను.

"ఎక్కడికి వెడదాం యింక!" అన్నది సీత.

"సినిమాకి వెడదామా? పబ్లిక్ గార్డెన్సుకి వెడదామా? అల్లా టాంక్ బండ్ మీద నడుద్దామా?" అన్నది సుమిత్ర.

"వాకింగ్!" అన్నాడు నానీ. సుమిత్రకి నవ్వొచ్చింది. "కాన్వెంటులో కదూ నీవు చదువుతున్నావు—అందుకే యీ యింగ్లీషు మాటలు. ఏరా? తెలుగు మాట్లాడవా నువ్వు?" అన్నది వాడి బుగ్గ గిల్లి.

"నో అయిల్ స్పీక్ ఇన్ ఇంగ్లీష్." అన్నాడు వాడు. సుమిత్ర పకపక నవ్వి, వాణ్ణి దగ్గరకు తీసుకుంది.—

—ఆ తర్వాత నాలుగు రోజులు గడిచాయి.

సుందరరావుపని పూర్తయింది. సుమిత్ర ఒకరోజు సెలవు పెట్టి తెలిసినవాళ్ళ కొంతమందిని తీసుకొచ్చి, యూనివర్సిటీ అన్నీ చూపించింది పిల్లలకి. ఎక్కడికెళ్ళినా ఎవరో ఒకరు సుమిత్రని ఎరిగున్నవాళ్ళు నమస్కరిస్తున్నారు. ఏదో విధంగా ఆమె విద్యని, వ్యక్తిత్వాన్ని పొగుడుతున్నారు. సుందరరావు చెప్పాడు వాళ్ళ కంపెనీ బ్రాంచి మానేజరు కూడా సుమిత్ర చాలా సమర్థురాలైన ఆఫీసరని చెప్పాడని.

ఓ నాడు సినిమాకి వెళ్ళారు అంతా కలిసి. చిట్టి సినిమా ఆరంభించాక నిద్రపోయింది చీచీ లేకుండా. సినిమా చూస్తున్నంత సేపూ సీత మనస్సు ఏమీ బాగుండలేదు. ఏమిటో నిరుత్సాహంగా వుంది. చీకట్లో సుమిత్ర వంక చూసింది. ఆమె ఆమె కళ్ళల్లో మెరుపు కనిపిస్తోంది. ఆమె కూర్చున్న తీరులోనే ఒక హుందాతనం వుంది. ఆమె చూపులో ఒక నిశ్చయం, ప్రతి కదలికలో ఒక చైతన్యం వున్నాయి. ఆమె జీవితంలోని చైతన్యం తొణికిసలాడుతోంది అనుకుంది సీత. తన సంగతిమిటి? దైనందిన కార్యక్రమాలలో ఒక మరబొమ్మలా నడుస్తుంది తన జీవితం. చెరువులో నీరులాగా తన జీవితానికి కదలిక లేదు. సుమిత్ర ఓ సెలయేరులాగ గలగలాడుతూ, క్రొత్తదనాలతో పరవళ్ళు త్రొక్కుతూ వురకలతో పరుగులతో ప్రవహించే సెలయేరు.

సీత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ముత్యాల్లాంటి రెండు కన్నీటి బొట్లు బుగ్గలమీదనుంచి క్రిందికి జారాయి. ప్రక్కకి తిరిగి ఆయన్ని చూసింది. కాలిపోతున్నట్లనిపించింది ఆమెకు అంతరంగం. తనకి యీర్ష్యగా సుమిత్రని చూస్తే ఎందుకో తెలీకి ఏడుపొస్తుంది. తనపై తనకే జాలిగా వుంది.

కాని—కాని—తను జీవితంలో ఓడిపోలేదు. తను వద్దంటేకాని వివాహాలు, అర్థంచేసుకుని అనుకూలమైన వివాహాలూ ఎన్నో వున్నాయి. సుమిత్రవున్న ఆమె వయసుకి. ఆ సంస్కారం స్థాయికి ఎక్కడానికి తనకి అర్హత, అవకాశం లేవు—సీతకి యీ ఆలోచనలు పూర్తిగా తృప్తిపర్చలేదు.

తనని బంధించి, పైకి వెళ్ళనివ్వక, చిన్న తనాన్ని అంతకే అవకాశం లేకుండా చేశాయి యీ పెళ్ళి, యీ పిల్లలు, సంసారం, తనలోని విద్యాతృష్ణకి ఉత్సాహానికి తోవ మార్గం లేదు. ఇక ఈ జీవితానికి పరిధి ఈ గిరిగీతలలోనే అనంతం వరకు మెలగాలి అని నిర్ణయించబడింది.

సీతకి మెలుకువ వచ్చింది సుఖం. చటుక్కున లేచి లైటు వెలిగించబోయి—అక్కడే నిలబడిపోయింది. సుందరరావు లేచి వసారాలో వున్నాడు. గట్టిగా కళ్ళు మూసుకుని చటుక్కున తిరిగేసరికి, అతను ఎదురయ్యాడు.

"పదండి—చిరాకుగా వుంటే యిల్లా వచ్చాను. పడుకుందాం యిప్పుడు." అన్నది ఆమె మెల్లిగా.

ఆ రాత్రి సుమిత్ర త్వరగా నిద్రపోయింది. సీత పాపాయికి కాలకృత్యాలు తీర్చి, పడక వేసి పడుకోబెట్టింది.

సుందరరావు చదువుతున్న పేపరు మడిచి పక్కనబెట్టాడు. "చూడు సీతా!" అన్నాడు.

"చెప్పండి"

"మీ సుమిత్ర పెళ్ళి చేసుకోదా అసలు?" అన్నాడు.

"ఇప్పుడెందుకొచ్చింది ఆ ప్రశ్న మీకు?"

"చేసుకునే ఉద్దేశం వుంటే ఓ సంబంధం చెబుదామని."

"ఎవరేమిటి?" అన్నది సీత కొంచెం నీరసంగా.

"నా కేమో"—సీత మాట్లాడలేదు. ఒక పని చెయ్యండి. కాని అడగకండి. పెళ్ళి, సంసారం, పిల్లలు అంతా అక్కర్లేదు నాకి—హాయిగా వుంది. నీకు, చింతా లేకుండా. పైకి వస్తోంది—కల్పి తెచ్చుకుంటోంది—దాని కెందుకు పెళ్ళి—బంధనం లేకపోతే." అన్నది.

అంతటితో ఆ సంభాషణ ఆగిపోయింది.

—"రేపు వెడతామండీ మేము." అన్నాడు సుందరరావు మర్నాడు ప్రొద్దున్న కాఫీలప్పుడు.

"అప్పుడేనా?" అన్నది సుమిత్ర సీతవంక చూసి.

"మరి వద్దంటారా? ఇప్పటికే వారం దాటింది వచ్చి—సెలవు యీ రోజుతో అయిపోతుంది. ఇంకా వుండమంటావా?" అన్నది సీత.

"మా సీత యిల్లు వాకిలి వదిలి వుండలేదండీ—పాలవాడు, పనివాళ్ళు అంతా కలిసి దోచుకుంటారని దాని భయం." అన్నాడు సుందరరావు నవ్వుతూ.

సీత ఆకస్మికంగా ముసి నవ్వింది. "సుశీ! మీరు లేకపోయినా నాకు చింత లేదు కాని—పాలవాళ్ళ కోసం మాత్రం చింతే. ఏం?" అంది.

"ఎల్లుండి రాత్రి నా ప్రోగ్రాం వుంది యిక్కడ. ఉంటారూ? అవతలెల్లుండి వెళ్ళిపోదురు గాని" అన్నది సుమిత్ర సంకోచిస్తూ.

"మరి చెప్పరేం? తప్పకుండా వుంటామండీ. ఏం సీతా?" అన్నాడు సుందరరావు హుషారుగా

"మా సీత ఎల్లాగూ వుంటుంది. అడిగే దేమిటి?"—అన్నది సుమిత్ర.

* * * *

కారు మంచి స్ప్రింగుమీద మెత్తగా జారిపోతోంది రోడ్డు మీద. సుమిత్రతల్లో మల్లెపూలవాసన గుప్పున వీస్తోంది. చీకట్లో సుమిత్రకంటేనున్న ఆభరణాలన్ని ప్రత్యేకంగా మెరుస్తున్నాయి. తెగిన జుట్టుని సవరించుకుంది సుమిత్ర—చేతినున్న గాజులు గలగలమన్నాయి. ఉంగరాలు, గాజులలోని రాళ్ళు తళుక్కున మెరిశాయి.

"సీతా, ఎన్నాళ్ళుగానో అనుకుంటున్నావు మా సుమిత్ర డాన్సు చూడాలి, చూడాలని—మా రావుగారికి ఎల్లా వుందో చెప్పవేం?" అన్నాడు సుందరరావు.

"నే చెప్పేదేమిటి? అక్కడి జనమంతా చెప్పారు. వీరందరు మెచ్చి అంతా గౌరవించారు. నా అభిప్రాయ మెందుకు?" అన్నది సీత.

సుమిత్ర తనచేయి సీత భుజంమీద వేసింది. "అలా కాదు. నీ అభిప్రాయమే కావాలి నాకు—అందరూ అనే మాటకేం లే." అన్నది.

సీత మాట్లాడలేదు. కారు యింటికి చేరింది. డ్రైవరు మల్లెపూల దండలూ, ఇతర సామానులూ తెచ్చి లోపల పెట్టి సలాం చేసి వెళ్ళాడు.

లోపలికి వెళుతూనే, తన గదిలోకి వెళ్ళి డాన్సు డ్రెస్సు విప్పేసి, చీర కట్టుకుని వచ్చింది సుమిత్ర. తెగిన ముంగురులూ, పచ్చని రంగు, పెద్దగా దిద్దబడిన కళ్ళు, కనుబొమలు, కెంపులా మెరుస్తున్న పెదిమలు—సీత కళ్ళు మరల్చలేనంత అందంగా వుంది సుమిత్ర.

"భోజనం చేదాం పదండి" అన్నది సుమిత్ర. భోజనం చేస్తున్నంతసేపు సుమిత్ర వర్ణనా, మాటా, యేం చేసినా సౌందర్యం తొణికిసలాడుతోంది. ఆమె కంఠం గలగలలాడుతూ, రాగాలు సాగించినట్లుగా శ్రావ్యంగా వుంది. అలనాటి లావణ్యవతి పార్వతి యిల్లాగే వుండేదేమో అనుకుంది సీత.

"రంగు కడిగేసుకోపోతే, ఏమీ కాదా ముఖం!" అన్నది సీత.

"ఏమౌతుంది? ఏం కాదు—అలవాటు లేనివాళ్ళకి తెల్లారేసరికి పొక్కిపోయినట్లు వుంటుంది ముఖం." అన్నది సుమిత్ర.

భోజనాలయ్యాక వాళ్ళు చాలాసేపు కూర్చున్నారు కబుర్లలో. సుమిత్ర తివాచీ పరచబడిన బంగారు నటరాజవిగ్రహాన్ని చూస్తూ నిలబడింది చాలాసేపు.

పన్నెండైనా సుందరరావు లేచి, "నిద్రొస్తుంది. నీకు నిద్ర రావటంలేదా?" అన్నాడు సీతవంక చూసి.

"మీరు పడుకోండి." అన్నది సీత. అతను వెళ్ళిపోయాడు.

కొన్ని క్షణాలు మౌనంగా గడిచాయి. సుమిత్ర నిట్టూర్చింది. "ఇన్నేళ్ళకి ఇప్పుడు కనిపించావు—ఇంకెప్పటికి కనిపిస్తావో మళ్ళా?"

"మేమే రావాలని ఏమిటి! నువ్వు రాకూడదూ? హాయిగా ఒంటిదానివి కదా?—సుమిత్రా, ఎన్నైనా చెప్పు. చదువుకున్న వాళ్ళ దారి వేరు, చదువుకోనివాళ్ళ దారి వేరు—డబ్బు హోదా ఎన్నైనా వుండొచ్చుగాక. ఆ తరహా రాదు." హఠాత్తుగా ఆవేశపూరితమైంది సీత కంఠం.

"అల్లా అంటావేం సీతా? చదువుకుని నేను బావుకున్న దేమిటి—నీకు తక్కువైం దేమిటి?" అన్నది సుమిత్ర చేతులకి, చెవులకి వున్న వస్తువులు తీస్తూ.

"నీ కర్థంకాదు సుమిత్రా, ఎల్లాగూ తప్పదు అనే భావం. అప్పుడు చదువుకోలేదా—అంతే. ఇక ఎప్పుడూ అంతే అంతే—నా అంతట నేనిప్పుడు ఏదైనా నేర్చుకుందామన్నా తగిన అవకాశం లేదు. ఆయనా అంతంతమాత్రం చదువే చదివారు. ఇక యీ జన్మకి కుదరదు. పైకి కళ్ళెత్తి చూడకు—ఈ పెళ్ళి, సంసారం, పిల్లలూ వీటిల్లో పడి ఏమీ తెలియక, ఏమీ పట్టక అవ్యక్తమైపోయాను" సీత కంఠం గద్గదికమైంది.

సుమిత్ర దగ్గరగా జరిగింది సీతకి. "చూడు, నేనేదో సాధిస్తున్నానని, ఆ తృప్తిలో వున్నాననీ అనుకుంటున్నావు నువ్వు—అసలు సంగతి నీకు తెలియడంలేదు సీతా!"

సీత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. "నన్ను ఓదార్చాలని అంటావు—నాక్కూడా మా నాన్న చదువు చెప్పించి, ఏ సంగీతమో, ఏదో చెప్పిస్తే నేనుకూడా పైకి వచ్చేదాన్ని కాదూ?"—సుమిత్ర మాట్లాడలేదు.

సీత అన్నది "చిట్టి దీపం వుంటే లేస్తుంది. ఆర్పేయి అది." అని.

సుమిత్ర లేచి ఆర్పేసి వచ్చింది. సీత చేతులు తన చేతుల్లోకి తీసుకుంది. "పైకి రావటమంటే ఏమిటి సీతా? కొంత పేరు, డబ్బు, హోదా కదూ? ఏమిటో పైకి రావటం, నేనిప్పుడు ఔన్నత్యం పొందానంటావు నువ్వు—నేను సుఖపడుతున్నాననా? కావాలయితే మీరున్నారా, యీ దండలు, విగ్రహం చూడడానికి, నాకు బిరుదు యిచ్చారని సంతోషించడానికి—నా కెవరుంటారు? చీకట్లో, అర్థరాత్రివేళ తలుపు తెరుచుకుని, ఆ దండలు అలా పడేసి, చెవుల్లో ఆ చప్పట్లు మార్మోగుతోంటే ఒంటరిగా వుండడానికి భయంవేసి, యింట్లోని దీపాలన్నీ వేసుకు కూర్చుంటాను."...

కొంచెం ఆగి, "నా అనుకుందుకున్న దూరంలో వున్న అమ్మ, నాన్న నా దగ్గిర వున్నా నాకు శాంతి నివ్వలేదు సీతా—"

ఆమె చేతులు చల్లగా ఐపోయి; వ్రేళ్ళు ఏమీ తోచనట్లు సీత చేతుల్లో కదులుతున్నాయి.

"తోటిదానివి కాబట్టి నీతో చెప్పగలుగుతున్నాను. నన్ను అపార్థం చేసుకోకు. నువ్వు ఆయనవంక చూసి నవ్వితే, ఆయన నీవేపు యిష్టంగా నవ్వుతోంటే—అప్రయత్నంగా యిది గమనిస్తోంటే అర్థమైంది ఆలోటు ఏమిటో. నీకు తెలీదు నీ జీవితంలో ఎంత సంపూర్ణత్వం వుందో, ఆ పిల్లలకోసం కష్టపడటంలో, ఆయనకోసం శ్రమించటంలో నువ్వు చూపే శ్రద్ధ చూస్తోంటే— నీ జీవితమే అందుకు అర్పించేస్తున్నావని తోస్తోంటే — నీలో ఔన్నత్యం కనిపిస్తుంది. నీలోంచి ఒక ప్రేమపూరిత వాహిని, ఒక త్యాగాని వెలుగులో కొన్నంటిని ముంచెత్తివేస్తుం దనిపిస్తుంది... సీతా, నీ కళ్ళల్లో లోతు నీ కర్థం కాదు. అద్దంలో చూసుకుంటే కనపడదు. నీ చిట్టివేపు నువ్వు చూస్తోంటే కనబడుతుంది..."

సీత మెల్లిగా తలెత్తి, సుమిత్ర కళ్ళలోకి చూడ్డానికి ప్రయత్నిస్తోంది. ఏముందో వెతకాలనుకుంది. సుమిత్ర తన అరచేతులు చెంపల కదుముకున్నది.

"నేనేమిటో పైకి వచ్చావంటావు—కానీ నీలాగా పైకి రాలేదు సీతా నేను. నీకు భవిష్యత్తు వుంది. అనంతమైన భవిష్యత్తు వుందనిపిస్తుంది. మూడు జీవితాలని నువ్వు ఆధారం చేసుకుని, నిన్నల్లుకుని వున్నాయి. రెండు జీవితాలు మలచి, వ్యక్తిత్వాలు రూపొందించి—యింకా ఎన్నో చేయాల్సిన భవిష్యత్తుంది. నీ జీవితానికి ఒక అర్థం, ఒక పరిపూర్ణత్వం వున్నాయి. నాకు ప్రాణం విసిగిపోతోంది—ఈ హోదా, జీతాలు, గౌరవాలు—కాని నేను జీవితంలో ఒకభాగాన్ని చూస్తున్నాను. ఆ భాగం యింక యిక్కడికి అంతం చేసి యింకా ఎన్నో చూడాలి అనిపిస్తుంటుంది నాకు. లేకపోతే ఎన్నో అనుభూతులు, మమతలు, నాకు అర్థం కాకుండా వుండిపోతాయి."......సీత కిదంతా అర్థమైంది. కానీ—ఆమె యింతా నిర్ధారణ చేసుకోవా లన్నట్లు సుమిత్ర ముఖంలోకి చూస్తోంది.

"సీతా, నేను స్వేచ్ఛగా వున్నానన్నావు—ప్రశాంతమైన ఎడారిలో విడిచేస్తే మనిషికి కావలసినంత స్వేచ్ఛ వుంటుంది—అల్లాంటిదే నాదీ. ఆ స్వేచ్ఛ భరించటం కష్టం సీతా!......" సుమిత్ర కంఠం వణుకుతోంది. సీతముఖంలోకి వెదుకుతూ, తడిచి తడిచి చూస్తున్న కళ్ళు, చీకట్లోకూడా మిలమిలలాడుతూ కనిపిస్తున్నాయి.

లోపల వాడు కదిలినట్లు అలికిడైంది. సీత చిట్టిని భుజాన వేసుకుని లేచింది "వసం కాలం ఓమాటైనా రాత్రి నిద్రలేగింటాది వాడిచేత. దాహం వేస్తోంది పాపం!" అంటూ లోపలికి వెళ్ళింది. ఐదునిముషాల తర్వాత తిరిగివచ్చింది.

ఒక్కక్షణం ఆగి సుమిత్ర నవ్వింది "చూశావా మరి—అదీ నీకవసరం-మాడు, అన్నీ మర్చిపో. పడుకుని నిద్రపో నిశ్చింతంగా. చిట్టి లేస్తుంటుంది నువ్వు పక్కన లేకపోతే...పద. నాకోరకే యింక" అన్నది.

—మర్నాడు రాత్రి రైలు హైదరాబాదు విడిచిపెట్టి మెల్లిగా నడుస్తోంది. కను మరుగయ్యేదాకా సుమిత్రని చూశారు సీత, సుందరరావు. లోపలికొచ్చి తలుపు వేశా డతను.

సీత అతనివంక చూసి నవ్వింది. అతనుకూడా నవ్వాడు.

"ఎందుకు నవ్వుతున్నావు?" అన్నాడు.

"మీ రెందుకు నవ్వారు?" అంది సీత యింకా చిలిపిగా నవ్వుతూ.

"నువ్వు నవ్విన తర్వాత, నేను నవ్వకపోతే, నువ్వు ఏడుస్తా వేమోనని—" ప్రక్కనవచ్చి కూర్చున్నాడు.

"ఏడవలేకపోయాను లెద్దురూ!" కిలకిల నవ్వింది సీత.

"చూడండి—మన వేణుకి మీరు చెప్పిన సంబంధం చేద్దాం. ఏం?" అన్నది.

సుందరరావు ముఖంలో ఆశ్చర్యం తొంగిచూసింది. ఎల్లా యింకా మనిషిని అర్థంచేసుకోటం అన్నట్టుగా ప్రశ్నార్థకంగాకూడా వచ్చింది. మరుక్షణం నవ్వి "అల్లాగే" అన్నా డతను.

శిశిరవేదన

శ్రీ సి. నారాయణరెడ్డి

సహ మాఘమాస సుందరి వేంచేసినది
బరిగత్తులను పదునుపరచు చూపులతోడ.

నా యెదుట శిశిరకాంత నటించిపోయినది
జలతారు మంచు కుచ్చెలలు దుసికిళ్ళాడ.

చిట్లినది నా అధరపుట మొక్కటే కాదు
మెయిముడతలన్ దాగిన యెడంద సైతమ్ము.

ఘంటు పడినది పేద గుండె యొకటే కాదు
పాలరెక్కల భావనా లలిత మూర్తులును.

అనలేని వియోగ దగ్ధాకృతిని; అందులో
శిశిరనర్తకి చేల చెరగు గాడ్పులాడె.

ఇక నేమి మండిపోయెను గుండెపై క్రొత్త
కుంపటుల్ భుగభుగ రగుల్కొల్పి నటులాయె.

ఐన ఈ బాధ నా కీనాటిదా కాదు;
ప్రతి ఋతువులో ప్రజ్వలితమైనదే కదా!

ఇదిగో వసంతమని యెదపొంగి లేచితిని
అది పికీ కంఠమం దొదిగి కేరింతలిడ.

గ్రీష్మమని యింటిముంగిట నిల్చి చూచితిని.
కనులు రెండింట దుమ్మును గొట్టిపోయె నది.

జలద ఋతువంచు మిన్నంత క్రేవ కేల్సాచ
గ్రుడ్లురిమి పిడుగులు రాల్చి పోయె నది.

ఓహో శరత్తని మధూహాలు పెంచుకొన
అది చకోరికలకే అంకితమ్మైపోయె.

చివరి కొక చలికాపు చిక్కునని ఉప్పొంగ
అది జంట కౌగిళ్ళయందే నలిగిపోయె

మిగిలినది యీ శిశిరమే కదా మరి! ఇదియు
నను దిగంబరునిగా నొనరించ కెటులుండు?

ఇంత కొండంత బాధేతిపోనమ్మ నా
మది దాచి పెనవున్ మల్లికలు పూయింతు.

కొండకోనల నంటుకొను దావాగ్ని కా
దిది; అంతరాల మండెడు బాడబజ్వాల.

ఓ శిశిర విషధర శ్రీకుంతలా! చల
న్మిహికాంటాంచలా! మేను పరిచితి రమ్మ.

నశించిపో నా మొండి యొడలిపై; కాదేని
విడిచిపో ఈ పూలపెండ్లి పందిరిని.

పదేండ్లలో దొరికిన అపూర్వ శాసనాలు

శ్రీ కొల్లూరు హర్షవర్ధన శర్మ

దేశ చరిత్ర నిర్మాణమునకు గల ఆధారము లన్నింటిలో అతి ముఖ్యములు, అతి ప్రామాణికములైనవి శాసనములు మాత్రమే. లభ్యమైన శాసనాధారములను జక్కగా పరిశీలనచేసి తగిన రీతిని చరిత్ర రచన సాగించవలెను. గత దశాబ్దములో కేంద్రప్రభుత్వ [illegible] శాసన పరిశోధకశాఖల కృషి ఫలితముగ మనదేశమున పలు నూతన శాసనములు బయల్పడినవి. అందు ముఖ్యమైనవి కొన్ని శాసనములను గూర్చి ఈ క్రింద వివరింతును.

ప్రప్రథమమున మనదేశమున శాసనములు చెక్కించి 'భారత శాసన కర్త' యని ప్రసిద్ధిగాంచిన మౌర్యవంశరాజగు అశోకుని కాందహారు శాసనము మొదట గమనింపదగినది. 1958 సంవత్సరము ఏప్రిల్ మాసమున కాందహార్ (ఆఫ్ఘనిస్థాన్) వద్ద స్కూలు ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ రె అవ్వ యనువారితడు దీనిని కనుగొనెను. ఇది గ్రీకు, అరమయిక్ భాషలలో కలదు. 'పియోదసస్' అని యుండుటనుబట్టి కొంత గ్రహించి శాసనపరిశోధకులు దీని అశోకుని శిలాశాసనముగ ప్రపంచమంతటికి వార్తాపత్రికలద్వారా అందజేసిరి. శాసనలిపి అందముగను స్ఫుటముగను చెక్కబడినది. భాషలుకూడ స్వచ్ఛముగ నున్నవి. అందలి సారాంశ మిది.

"ప్రియదర్శిరాజు 10 వ రాజ్యవర్షమున దయా, ధర్మగుణము గలవాడై ప్రపంచమునందలి ప్రజలను మిక్కిలి సుఖింప జేయుచుండెను. అధర్మము క్రమముగ నశించుచున్నది. కొద్ది జంతువులు మాత్రము రాజుని ఆహారమునకై చంపబడుచున్నవి. జాలరులు వేటగాండ్రు కూడ జీవహింస మానివేసిరి. తల్లిదండ్రులు వృద్ధులయెడ విధేయులై యుండవలెను. ధర్మవిరతులైనవారి కెట్టి శిక్షయు లేదు. ఇట్టి జీవనము మిక్కిలి సుఖమైనది."

అశోకుని ఇతర ప్రాకృత శాసనములవలె నిదియు ధర్మబోధకమే యయినను అక్షరశః అనువాదము మాత్రము కాదు, మరియు ఇందు బ్రాహ్మణులు, శ్రమణులు విడిచిపెట్టబడిరి. కారణము ఈ శాసనమెవరికై యుద్దేశింపబడెనో ఆ ప్రాంతమున వారు లేకుండుటయే. చారిత్రకముగ నిది మిక్కిలి ముఖ్యమైనది. అశోకుని శాసన మా ప్రాంతములో దొరకుట ఏమంత అసంభవము కాదు. అలెగ్జాండరుచే పూర్వ మా ప్రాంతమున గ్రీకులకై కొన్ని నివాసములు కల్పింపబడెను. తరువాత సెల్యూకస్ నికటార్ చే అవి అశోకుని పితామహుడగు చంద్రగుప్తమౌర్యునకు ఇచ్చివేయబడినవి. ఇట్లా ప్రాంతము అశోకునకు పూర్వమునుండియే మౌర్యులపాలనక్రింద నుండెను. అశోకుని శాసనములలో యవన, కాంభోజులని పేర్కొనబడినవారీ ప్రాంతమువారే. ఈ ప్రాంతములో తన ఏలుబడిక్రిందనున్న యవన, కాంభోజులకై ఈ శాసనము గ్రీకు, అరమయిక్ భాషలలో వేయించబడినది.

కర్నూలుజిల్లా రాజులమందగిరిలోను, వింధ్యప్రదేశ్ ఝాన్సీ వద్ద, గుజర్రాలోను కూడ అశోకుని నూతనముగ క్రొత్త శిలాశాసనములు బయల్పడినవి. రాజులమందగిరి శాసన [illegible] దీని పరిమాణము తెల్పుచున్నది.

శ్రీకాకుళముజిల్లా శాలిహుండమువద్ద చైత్యవిహారములో బ్రాహ్మీలిపిలో చిన్న శాసనముగల శంఖములు కొన్ని దొరికినవి. అందు "సంఘమిత్రా అశోకసిరితో"—అని కలదు. మౌర్యవంశరాజగు అశోకుడు కళింగమును జయించిన సంగతి విదితమేగదా. కాని దీని లిపి క్రీ. శ. రెండవ శతాబ్దమునకు చెందినదగుటచే నందు పేర్కొనబడిన దాత వేరుగా నని పండితాభిప్రాయము గలుగుచున్నది.

గుంటూరుజిల్లా అమరావతిలోని మూడవ మైనరాలని ప్రత్యేకముగా బ్రాహ్మీలిపిలో ఈ క్రింది శాసనముగల ఫలకమొక్కటి బయటపడినది "రాజస మరిగాము సమలిగాము [illegible] ఉష్ణీషం"—సంహాలి రాజకుమారి పరివారములు దానమిచ్చిన దానిని తెల్పుచున్నది. ఈ సంహాలి రాజకుమారి యెవ్వరో విచారింపదగిన .

మధురా వస్తుప్రదర్శనశాలలో శిథిలమైపోయిన ఒక శాసనము కుషాణలిపిలో రెండుపంక్తులలో కలదు. కుడివైపు శాసనాక్షరములు కొన్ని విరిగిపోయినవి. కుషాణ చక్రవర్తులగు కనిష్కుని వారల రాజ్యకాలమున [illegible] ధర్మనందికి [illegible] చెందిన యొకడు చేసిన ప్రతిష్ఠను తెల్పుచున్నది.

1. "సిద్ధం. మహారాజస్య కనిష్కస్య సం 8. హే ౧ ది ౧ ఏతస్య పూర్వాయాం [illegible] ధర్మనందిస్య [illegible] సార్థవాహస్య...
2. ప్రతిష్ఠాపయతి........."

కనిష్కుడు క్రీ. శ. 78 లో సింహాసన మధిష్ఠించుటచే నిది క్రీ. శ. 81-82 నాటిది. మధుర వద్ద కుషాణచక్రవర్తి [illegible] దేవపుత్ర 64 వ రాజ్యకాలమున (క్రీ. శ. 142) హువిష్కుని నాటి ఆలయమొకటి నిర్మించబడి అందు శాక్యముని (బుద్ధుని) విగ్రహము ప్రతిష్ఠింపబడెనని శాసనము కలదు. దీనిని బట్టి కనిష్కునకు హువిష్కునకు గల యంతరము నాల్గు సంవత్సరములు మాత్రమే యని తెలియుచున్నది.

గుంటూరుజిల్లా నాగార్జునకొండలోయ అనతికాలములో కృష్ణానదీజలప్రవాహముచే పూర్తిగ కప్పివేయబడును గాన శాశ్వతమైనవంతకమునకందలి పురాతనశిథిలములను రక్షించవలెనని ఐదారు సంవత్సరములనుండి కేంద్రప్రభుత్వ పురాతత్వ శాఖవారు దీక్షగ యిచ్చట అతిత్వరితముగ పనిచేయుచున్నారు. తత్ఫలితముగ పలు నూతనాంశములు తెలియవచ్చెను. పూర్వ మచ్చట దొరికిన ఆధారములను బట్టి ఇక్ష్వాకురాజుల బౌద్ధమతమును గూర్చియే తెలిసి

నది. కాని ప్రస్తుతము లభ్యమైన సాక్ష్యములచే వారు అశ్వమేధ, యజ్ఞయాగాది కర్మానుష్ఠించిన వైదిక మతావలంబకులని నిర్ధారణగా చెప్పగలము. బౌద్ధమతమునకు సంబంధించిన వారి శాసనములన్నియు ప్రాకృతమునను, వైదిక మతమునకు సంబంధించినవి సంస్కృతమునను గలవు. ఇటీవల దొరికిన మూడు ముఖ్యమైన శాసనములగూర్చి వివరించగలను. నిర్దుష్టమైన చక్కని సంస్కృత శ్లోకములలో ఏహువల చాంతమూలుని ఏకాదశ రాజ్యవత్సరమున నొక శాసనము గలదు. కార్తికేయ భక్తుడు, తలవర శ్రేష్ఠుడు, సేనాపతి అశ్కిహోత్రుడు, గణి పుత్రుడు నగు ఎలి శ్రీ అనువానిచే చక్కని విశాలమైన శివాలయ మొకటి నిర్మించబడినదని కలదు.

“దేవే ఇహువ్వాలిభర్తరి హారీతవహాతివరదే దశకీర్తి కుమారే
హారితీస్వవాపతేయ్యాః స్వమరవిజయినః ఖ్యాతకీర్తి రణేక్కేః,
ప్రాసాదం శ్లిష్టపుత్రి స్వతలవరవరః కార్తికేయప్రసాదాత్
ఎలిశ్రీ శ్రీవిశాలం శుభమతి రకరోత్సర్వ దేవాధివాసం.”

దీనిని రచించిన కవిపేరు తెలియదు. కాని అది ఇక్ష్వాకురాజుల ప్రాపున నుండెననుటకు సందియములేదు. మహాంధ్ర దేశమున మూడవ శతాబ్దమున నిటువంటి చక్కని కవిత్వము చెప్పగల కవులుండుట మన మెంతయు గర్వించదగినది.

ఏహువలచాంతమూలుని 16వ రాజ్యకాలమున మతియొక శాసనము గలదు. మహారాజ కుమారుడు మహాసేనాపతి యగు హారీతిపుత్ర వీరపురుషదత్తుడు శ్రీ పుష్పభద్రస్వామి ఆలయము కట్టించి, ధ్వజ స్తంభము నెత్తించి, ఆలయస్థితికై గ్రామము నొకదానిని దాన మిచ్చెనని యున్నది. వీరపురుషదత్తుని మాతృ పితృ వంశముల మూడు తరములవారిందు పేర్కొనబడిరి. అగ్నిష్టోమ, వాజపేయ, అశ్వమేధ, బహుసువర్ణకాది యాగములు చేసినట్టియు, స్వభుజబల పరాక్రమ లబ్ధరాజ్యశ్రీకుడైన ఇక్ష్వాక వాసిష్ఠీపుత్ర చాంతమూలుని ప్రపౌత్రుడు, సగర దిలీపాంబరీష యుధిష్ఠిర రామాదులతో సరియైన వాసిష్ఠీపుత్ర ఏహువలచాంతమూలుని పుత్రుడుగ చెప్పబడెను. ఏహువల చాంతమూలుని రాణియు వీరపురుషదత్తుని మాత మహాదేవి. కులహకి పుష్యకందీయ శాఖకు చెందిన మహాతలవర స్కందగోపుని పౌత్రి, మహాతలవర ఖంవసాలుని పుత్రికయని గలదు. మరియు నీమె మాతులుడు నీతర మహాతలవరుడట. ఇటీ శాసనము బట్టి ఇక్ష్వాక పుష్యకందీయులకుగల పరస్పర వివాహ సంబంధము తెలియుచున్నది. వీరపురుషదత్తుడు హారీతిపుత్రు డనుటచే ఈ పుష్యకందీయులు హారీతి గోత్రజాలని స్పష్టము. ఈ రెండు శాసనములలో శివాలయములను నిర్మించుట, వానికగ్రహారాదికములు దానమిచ్చుటనుబట్టి ఇక్ష్వాకురాజులు శైవమతస్థులని చెప్పుట కవకాశము గలదు.

వీరరుద్ర పురుషదత్తుని ఏకాదశ రాజ్యకాలమునాటి శాసన మొకటి చక్కని శిల్పము చెక్కబడిన కంబమునకు గలదు. శిల్పము కొంచెము చెరగిపోయినది. ఉన్నతపీఠముపై స్త్రీ యొకతె ఆసీనురాలై తన పాదములను దిగువనొక చిన్నపీటపై నుంచియున్నది. ఆమె దక్షిణహస్తమున దర్పణము, పార్శ్వమున పరిచారిక లిద్దరు గలరు. శాసనములో రాణి వర్మభట్టారిక (వమ్మభటా) ఛాయా స్తంభ మెత్తబడినదని గలదు. సామాన్యముగ నీ ఛాయా స్తంభములు మృతినొందినవారికై వేయించెదరు. కావున పై శిల్పములోని స్త్రీ శాసనములో చెప్పబడిన మృతినొందిన రాణి వర్మభట్టారికయే. ఈమె మహారాజ ఏహువల చాంతమూలుని రాణి, వీరరుద్ర పురుషదత్తుని మాతయని చెప్పబడెను. మరియు నీమె బృహత్ఫలాయన గోత్రజుడగు మహాతిత్రిపుని అడువిష్ణు. పశ్చిమదేశపు మహాక్షత్రప శకరాజులకు ఇక్ష్వాకులకు గల సంబంధ మిదివరకే మనకు తెలియును. మాఠరీపుత్ర వీర పురుషదత్తుని రాణి మహాదేవి రుద్రభట్టారిక ఉజ్జయిని మహారాజ కుమార్తెయని చెప్పబడినది. గుంటూరిజిల్లా పెట్లూరిపాలెములో శకరాజుల నాణెములుకూడ దొరికినవి. నాగార్జున కొండలోని ఇతర సాక్ష్యములనుబట్టి శకమనుష్యులిక్ష్వాక రాజధానిలో నుండినట్లు తెలియుచున్నది. కావున రాణివర్మ భట్టారిక శకరాజపుత్రిక యగుటలో సందియము లేదు. ఈమె తండ్రిపేరు తెలియదు. దీనినిబట్టి పశ్చిమదేశపు శకమహారాజులు బృహత్ఫలాయన గోత్రజులని నూతనముగా తెలియవచ్చినది. రుద్రపురుషదత్తుడు వాసిష్ఠీపుత్రుడని తెల్పుకొనుటచే నీమె అతని సవతితల్లి కావచ్చును. పై రెండుశాసనములనుబట్టి ఏహువల చాంతిమూలునికి ముగ్గురు రాణులు, యిద్దరు కుమారులు గలరని స్పష్టమగుచున్నది.

కొద్ది మాసములక్రిందట దొరికిన నాగార్జున కొండలోని అభీర వసుసేనుని శాసనము ముఖ్యముగా గమనింపదగినది. బ్రాహ్మీలిపిలో సంస్కృతభాషలో చక్కని శిలా ఫలకముపై చెక్కబడియున్నది. దీని లిపి సరిగా ఇక్ష్వాకరాజుల లిపినే పోలియున్నది. మరియు వారి శిథిలములపై గన్పించుటచే ఆకాలమునకే చెందిన దగుటకు నిదర్శనము. వాసిష్ఠీపుత్రుడగు అభీర వసుసేనుని 8వ రాజ్యకాలమున అష్టభుజస్వామి విగ్రహ మొకటి స్థాపింపబడినది. ఆ సందర్భమున మహాగ్రామిక, మహాతలవర, మహాదండనాయక పరివిదేహాకులజాతు కౌశికగోత్రుడగు శివసేనుడు, సంజయపుర యౌవరాజులు, అవన్తీక్షుడగు శకరుద్రదాముడు, వనవాసక విష్ణురుద్రశివలనంద శాతకర్ణి మున్నగు రాజులు పేర్కొనబడిరి.

1. నమో భగవతో దేవ పరమదేవస్య పురాణపురుషస్య నారాయణస్య రాజ్ఞో వాసిష్ఠీపుత్రస్య అభీరస్య వసుసేనస్య సంవత్సరే 8...

2. మహాగ్రామికేన మహాతలవరేణ మహాదండనాయకేన కౌశిక గోత్రేణ పరివిదేహానాం శివసేనేన సంజయపురీతో యౌవరాజభిః.

3. అవన్తికేన శకేన రుద్రదామ్నా వనవాసకస్య విష్ణురుద్రశివలనంద శాతకర్ణినా...అష్టభుజస్వామి.

4. అపృత్య స్థాపితా—

ఇందు పేర్కొనబడిన అభీరవసుసేనుడు స్వతంత్రరాజుగా చెప్పబడుటచేతను దీని లిపి పల్లవుల శాసనలిపికంటె ప్రాచీనమైనదియు సరిగా ఇక్ష్వాకుల శాసనలిపినే పోలియుండుటచేతను, మరియు ఈ శిలాఫలకము అష్టభుజస్వామి విగ్రహము మున్నగు శిథిలములు ఇక్ష్వాక శిథిలములతో కన్పట్టుటనుబట్టియు ఇక్ష్వాకు లాతనిచే జయింపబడిరనుట నిస్సందేహము. నాటినుండి ఇక్ష్వాకు లాభీరులకు సామంతులైరో లేక మరల అతని దండయాత్రానంతరము స్వతంత్రించిరో తెలియదు. ఈ అభీరవసుసేను డెక్కడనుండి దండెత్తివచ్చెనన్నది ప్రశ్న. బొంబాయి రాష్ట్రములోని నాసిక కొండలలో అభీర ఈశ్వర

శిలాశాసన మొకటి కలదు. దానినిబట్టి వారా ప్రాంతమును పాలించుచుండినట్లు తెలియుచున్నది. ఈ ఆభీరవసుసేనుడు బహుశః అవానీక ప్రాంతమునకు చెందిన ఈశ్వరసేనుని సంతతివాడు కావచ్చును. ఈ శాసనములో వాతిని సమకాలికులు బహుశః అతనిచే జయింపబడిన రాజులు కొందరు పేర్కొనబడిరి. మొదట మహాగ్రామిక, మహాతలవర మహాదండనాయక శివవిష్ణు కలడు. ఇతడు కౌశికగోత్రజుడు, వాసిష్ఠ దేవకులజుడుగ వర్ణించబడెను. బహుశః ఇతడు ఇక్ష్వాకుల సామంతుడగు ఆంధ్రరాజేమో యనిపించుచున్నది. రెండు: సంజయపురి యవనరాజులు. వీరుకూడ ఇక్ష్వాకుల సామంతులని చెప్పుటకు వీలుగా నున్నది. మూడవవాడు అగ్నిశ్రీయగుడైన శకరుద్రదాముడు. ఇతడు పశ్చిమదేశపు మహాక్షత్రపస్వామి రుద్రసేనుని తండ్రియగు రెండవ రుద్రదాముడు. ఇంతవరకీతని కుమారుని శాసనమునుబట్టియే తెలియును గాని నిజముగ నీతడు పాలించినట్లు తెలియదు. ప్రస్తుత శాసనమునుబట్టి ఇతడు శ్రీనగరము రాజధానిగా పాలించినట్లు ఆభీరవసుసేనుని సమకాలికుడైనట్లు నిర్ధారణ చేయవచ్చును. పశ్చిమదేశపు మహాక్షత్రపులకు ఇక్ష్వాకు రాజులకు వివాహ సంబంధములు కలవని పైన నిరూపించబడినది. నాల్గవవాడు వనవాసక విష్ణురుద్ర శివలానంద శాతకర్ణి. ప్రస్తుతము మైసూరురాష్ట్రములోని వనవాసియే అది. కదంబులకు పూర్వమచ్చట శాతకర్ణులు పాలించుచుండిరి. ఈ వనవాస రాజులకు ఇక్ష్వాకులకు కూడ సంబంధము కలదు. ఏహువల శాంతమూలుని పోషకి కొడబలిసిరి వనవాసక మహారాజ భార్య. బహుశః ఆభీర వసుసేనుడు ఇక్ష్వాకులపై దండెత్తినప్పుడు తమతమ సంబంధములను పురస్కరించుకొని శకరుద్రదాముడు, వనవాసి శాతకర్ణి మున్నగువారు సాయపడి యుండవలెను. కాని అతనిదాడి కాగలేక యుండలేక ఓడిపోయి యుందురు. ఈ ఆభీరుని దిగ్విజయము సముద్రగుప్తుని దక్షిణదేశ దిగ్విజయమును పోలియున్నది.

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలోని మంచికల్లువద్ద పల్లవ సింహవర్మ శాసనమొకటి దొరికినది. దీని లిపి పైన చెప్పిన ఇక్ష్వాక, ఆభీరశాసన లిపుల తర్వాతది. మైదవోలు, హిరహడగల్లి శాసన లిపులకంటె ప్రాచీనమైనది. ఇంతవరకు లభ్యమైన పల్లవ శాసనములన్నింటిలోను ఇదియే మొదటిదని చెప్పవచ్చును. భారద్వాజుడైన పల్లవ సింహవర్మ ధర్మమహారాజు వృద్ధిర్థము చేయబడిన శాస్త్ర స్వయంభూశ్వరపమయామున భగవంతుడైన శివస్వామి తీర్థవాసులకు దానాలాదిదానములు చేసిన గాదు. దీని భావ ప్రాకృతము.

1. "సిద్ధం. భారదాయన గోత్తేన...పల్లవానాం సీహ
2. వంమ్మా అప్పణో విజయి వే సంమ్మబల వద్ధనికే మహా నిపథి
3. యాతునం కోటాన భగవతో సిరి జీవశివసామి వతేథికా
4. న కుదికోపహార కాది కాతం"—

మైదవోలు, హిరహడగల్లి తామ్రశాసనములోని శివస్కందవర్మకంటె నీతడు పూర్వుడు. ఈ రెండు శాసనములలోను శివస్కందవర్మ తన తండ్రి పేరు చెప్పకొనలేదు కాని ధాన్యకటకము రాజధానిగాగల ఆంధ్రపథమంతయు పల్లవరాజ్యములోనున్నదని తెలుపబడెను. సరిగా అదేస్థలమున ఈ సింహవర్మ శాసనము దొరకుట, లిపి, భాషకూడ పై రెండు శాసనములకు దగ్గరలో నుండుటనుబట్టి ఇతడే శివస్కందవర్మ తండ్రి కావచ్చునని ఊహించుటకు తగినట్లున్నది. పల్లవులు తమ శాసనములలో "కలియుగ దోషావసన్న ధర్మోద్ధరణ నిత్యసన్నద్ధ"—అని చెప్పుకొనుటనుబట్టి ఇక్ష్వాక రాజులు బౌద్ధమతము నాదరించుట చూచి పల్లవసింహవర్మ వైదిక మత పునరుద్ధరణము నెపమున ఇక్ష్వాకరాజధానిపై దండెత్తియుండును. ఆభీర వసుసేనుని దండయాత్రతో ఇక్ష్వాకరాజ్యము కూడ బలహీనమైనది. ఆ సమయమును పల్లవసింహవర్మ సద్వినియోగము చేసికొని ఇక్ష్వాకులను పూర్తిగా రూపుమాపి వారి ఏలుబడి క్రిందగల ఆంధ్రపథమంతను కాంచీపురపల్లవరాజ్యమున చేర్చియుండును.

శ్రీకాకుళముజిల్లా పెద్దదూగాములో నొక తామ్రశాసనము లభ్యమైనది. ఇందలి లిపి సుమారు 5వ శతాబ్దమునాటిది. సింహపురము (సింగుపురము) నుండి మహారాజ శత్రుదమనునిచే గిరికలింగ దానమహాగ్రహారమున మూడు గ్రామములు పటుక గ్రామవాస్తవ్యులు, తైత్తిరీయ శాఖకు చెందినట్టి కౌండిన్య గోత్రజులైన సర్వశర్మ, నప్పశర్మలకు దానమీయబడినది. ఈ శాసనమునుండి మొట్టమొదటిసారిగ సింహపురమునుండి శ్రీగుప్తుడను మహారాజు పాలించుచుండినట్లు తెలియవచ్చినది. ఈ సింగుపుర మొకప్పుడు మధ్యకళింగమునందలి ముఖ్యపట్టణము. ప్రాయికముగ నాకాలమున నీ ప్రాంతమును పాలించిన రాజులందరు తాము స్వతంత్రులమని చెప్పుకొనుచుండిరి. కాని ఈ శాసనములో శత్రుదమనుడు "భట్టారక పాద పరిగృహీతః"—అని వర్ణించబడెను. దీనినిబట్టి అతని సామంతత్వము వెల్లడి యగుచున్నది. ఆ సార్వభౌముని పేరిందు పేర్కొనబడలేదు. ఆ కాలమున ఆ ప్రాంతపు రాజులకు గుప్తరాజులు సార్వభౌములు. తన సార్వభౌముని పేర్కొనకుండుట, గుప్తరాజ్య కాలములో గాక స్వరాజ్యకాలమున దానము చేయుటబట్టి శత్రుదమనుడు క్రమముగ స్వతంత్రించుటకు ప్రయత్నించుచుండెనని యగుపడుచున్నది. సముద్రగుప్తుని అలహాబాదు విజయస్తంభములో ఏరండపల్లి దమనుడు డొకడు ఆ ప్రాంతమునుండి పేర్కొనబడెను. ఏరండపల్లి దమనుడు, సింహపుర శత్రుదమనుడు నొక్కరే యనుట కాధారములు లేవు. మరియు సింహపురము నాల్గవ శతాబ్దానంతరము ప్రసిద్ధిచెందినది. కావున ఈ శత్రుదమనుడు సుమారు 5వ శతాబ్ద ప్రాంతమున సింహపురమునుండి పాలించిన వేరొకరాజై యుండును.

గుంటూరుజిల్లానుండి విష్ణుకుండినరాజుల తామ్రశాసన మొకటి లభ్యమైనది. ఏకాదశాశ్వమేధములు చేసిన మహారాజ మాధవవర్మ సంతతివాడగు విష్ణుకుండిన విక్రమేంద్ర భట్టారకుడు తన 14వ రాజ్యకాలమున అకివాస్తవ్యుడు, ఆపస్తంబసూత్రుడు కౌండిన్యగోత్రజుడైన స్వామిశర్మకు రూట్టి గ్రామమును దానమిచ్చెను. ఈ రాజుల తామ్రశాసనము లింతవరకు రెండు మాత్రమే దొరికినవి.

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకాలోని కురవాయపాలెములో పల్లవ తామ్రశాసన మొకటి కలదు. పల్లవ ప్రథమ పరమేశ్వరవర్మ స్వామిరాష్ట్రములో మునుణానది దక్షిణ తీరమున గల కుబు మాదు గ్రామమును ఉత్తరాయణ సంక్రాంతి పుణ్యకాలమున ఉర్వ

టూరు గ్రామ వాస్తవ్యుడు, మౌద్గల్యగోత్రుడు, ఆపస్తంబ సూత్రుడు, వేదవేదాంగవిశారదుడునగు స్వామిశర్మకుమారుడును, ద్రోణశర్మ పుత్రుడునగు దేవశర్మకు అగ్రహారముగ నిచ్చెను. దీని కాలము అతని 19 వ రాజ్య వర్షమున పౌష శుద్ధ త్రయోదశీ భానువారము. ఇంతవఱకు ఉపలబ్ధమైన పరమేశ్వరవర్మశాసనములలో కాలమును తెల్పునది యొక్కటియే. ఇందు గల తిథివారములు సరిగా క్రీ. శ. 687 డిశంబరు 22 కు సరిపోవును. ఇది అతని 19 వ రాజ్య వర్షముగాన అతడు క్రీ. శ. 669-70 లో సింహాసన మధిష్ఠించి యుండవలెను.

మైసూరురాష్ట్రములోని చిత్రదుర్గజిల్లా గంజిగట్టి గ్రామ వాస్తవ్యునివద్ద చాళుక్య అభినవాదిత్యుని తామ్రశాసన మొకటి కలదు. రెండవపులకేశి మనుమడు, ఆదిత్యవర్మ పుత్రుడగు అభినవాదిత్యుడు భాద్రపద పౌర్ణమినాడు ఉచ్ఛశృంగ విషయము (బళ్లారి జిల్లా ఉచ్చంగిదుర్గ)లోని పెల్కుండ గ్రామమును దేవరాతి కౌశిక గోత్రజుడగు పుష్పశర్మకు దానమిచ్చెను. క్రీ. శ. 642 లో రెండవ పులకేశి మరణానంతరము చాళుక్యసామ్రాజ్య మరాజకమైనది. అతని పుత్రులెవ్వరికి తమ శత్రువగు పల్లవు నెదిరించ శక్తి సామర్థ్యములులేక వేర్వేరు రాష్ట్రములనుండి పాలించుచుండిరి. వారిలో జ్యేష్ఠుడగు ఆదిత్యవర్మ కర్నూలు ప్రాంతమును పాలించుచుండెను. ప్రస్తుత శాసనములోని అభినవాదిత్యు డాతని పుత్రుడే. దీనినిబట్టి బళ్లారి, చిత్రదుర్గ జిల్లాలకూడ అతని ఏలుబడిక్రింద గలవని తెలియుచున్నది. అభినవాదిత్యుని శాసన మింతవరకు లభ్యమైన దిది యొక్కటియే. దీని కాలము క్రీ. శ. 650 ప్రాంతము. క్రీ. శ. 655 లో విక్రమాదిత్యుడు మరల చాళుక్య సామ్రాజ్యమును స్థాపించుటచే వీరందరు అనామకులైరి.

ఈ విక్రమాదిత్యుని తామ్రశాసన మొకటి మహబూబ్‌నగర జిల్లా ఆలంపూరు సమీపములోని అముదాలపాడులో దొరకినది. మహారాజాధిరాజ పరమేశ్వర విక్రమాదిత్య సత్యాశ్రయ పృథివీవల్లభ మహారాజు తన 5 వ రాజ్యకాలమున (క్రీ. శ. 660) వైశాఖ పౌర్ణమినాడు శివమండలదీక్షానిమిత్తమున కంగూరవాడి విషయములోని ఈ పణుంగలు అమ్మగ్రామము సుదర్శనాచార్యులకు గురుదక్షిణగా నొసంగెను. ఆ బ్రాహ్మణుడు గ్రామమును 27 గురు బ్రాహ్మణులకు పంచియిచ్చెను. విక్రమాదిత్యుని పితృపితామహులందరు పరమ భాగవతులని, విష్ణ్వాలయములకు దానము లొసంగిరని శాసనములవలన తెలియుచుండ ఇతడు శైవాచార్యులవద్ద శివమండలదీక్షను పొంది పరమ మాహేశ్వరుడని వర్ణించబడుట మిక్కిలి ఆశ్చర్యము. విక్రమాదిత్యుని మనుమడగు శ్రీ సత్యాశ్రయ విజయాదిత్యుని సావనూరు తామ్ర శాసనములో నితడు పరమ మాహేశ్వరుడనియు శ్రీ నాగవర్ధనుని పాదయుగ మర్చించువాడనియు గలదు. ఇతనిచేత తలమంచి శాసనములో వాసిష్ఠగోత్రుడగు మేఘాచార్యులు వ్యక్తిగా గురువుగా పేర్కొనెను. ఈ రెండు శాసనములు ప్రస్తుత శాసనమునకు తర్వాతవి, మరియు ఈ శాసన ప్రతిగ్రహీతలలో నాగవర్ధన మేఘాచార్యులు కానరారు. కావున సుదర్శనాచార్యుల తర్వాత విక్రమాదిత్యునకు వారు గురువులనిగాని లేదా ఇతని శిష్యులుగాను,

రాగా శిఖాంగాపులని దైవ చెప్పవచ్చును. ఈ శిరసుండల దీటు దయు బ్రహ్మైక వీరశైవ నిష్ఠలను తెల్పించుచున్నది. అట్టి వీర శైవము బసవునకు పూర్వము చాలకాలమునుండియే కర్ణాటకమున నుండి ఆంధ్రకాలమున విజృంభించి యుండెను.

అదే తాలూకా పల్లెపాడులో విజయాదిత్యుని తామ్రశాసనము కూడ లభ్యమైనది. ఇదికూడ శకవర్షములు 604 వైశాఖ పౌర్ణమి. అతని రెండవ రాజ్యకాలమని చెప్పబడినది. ఇది క్రీ. శ. 682 ఏప్రిల్ 27 వకు సరిపోవును. ఇది అతని రెండవ రాజ్యవర్షము గాన అతడు క్రీ. శ. 680 లో రాజ్యమునకు వచ్చెనని నిర్ధారణ చేయ్యగలము. స్వామికరాజు అనునతనిచే మాధవస్వామి యను బ్రాహ్మణునకు కృష్ణానది దక్షిణపు ఒడ్డునగల పలితులు గ్రామము దానమీయబడినది. అవంతిపురం, కర్నూలు జిల్లాలలో ఈ చాళుక్యుల శిలాశాసనములు తెలుగుభాషలో గలవి చాల దొరికినవి. వీటి నన్నింటిని దక్కన్ పరిష్కరించి ప్రకటించిన ఆంధ్రవాఙ్మయ చరిత్రను మిక్కిలి యుపకరించును.

కర్నూలుజిల్లా నన్నూరు నాగేశ్వరస్వామి ఆలయములో ఎనిమిదవ శతాబ్దమునకు చెందిన ప్రాచీన శిలాశాసన మొకటిగలదు. అందు నరియాసారి అనుకేశ్వరునకు మున్నూర్వుర మహాజనులచే ఇచ్చినది మూడుత్తుముల భూమి దాన మీయబడినదని గలదు. సాంకేతి నామ్రుకుడైన నాగనందస్వామి తిప్పన పెరుమాచే అలయము కట్టబడినది. దానికి కపిలమామని కూడ పేరు. మాచెర్ల, గురజాలలోని నాగుల శాసనములకంటె నిది ప్రాచీనమగుటచే ఆంధ్రదేశమున ఎనిమిదవ శతాబ్దమునుండి నాగులపూజ గలదనుటకిది యొక తార్కాణము.

కర్నూలుజిల్లా నాయకల్లులో శకవర్షములు 889 ప్రభవ పూర్వగ్రహాణము (క్రీ. శ. 967) నాటి అకాలవర్ష పృథివీవల్లభుని శాసనమొకటి దొరికినది. ఇతడు మాల్ఖేడ్ శాఖకు చెందిన రాష్ట్రకూట తృతీయ కృష్ణరాజు. దానికాలమునుబట్టి ఇతని రాజ్యకాలము ను కొద్దిమాసములు పొడిగించవచ్చును. దీనిలో మహాసామంత నన్నిచలుక్కి రాజమల్లుడను పేర్కొనబడెను. ఇతడు చాళుక్య ప్రభువు కావచ్చును.

రాయచూరుజిల్లా లింగసుగూర్ తాలూకాలోని బన్నిగోళలో శకవర్షములు 947 (క్రీ. శ. 1025) నాటి శాసనమొం దానిలో త్రైలోక్యమల్ల విజయాదిత్యుడు మారసనూరు ప్రాంతమును పాలించుచున్నట్లు గలదు. ఆకాలమున పశ్చిమ చాళుక్య రాజులలో విజయాదిత్య నామధారు లెవ్వరును లేరు. మరియు జగదేకమల్ల బిరుదాంచితుడగు రెండవ జయసింహుడా ప్రాంతమునకు సార్వభౌముడు. ఈ సంవత్సరమున నొకవిషయము జ్ఞప్తికి వచ్చుచున్నది. పూర్వ చాళుక్యరాజగు విమలాదిత్యుని పుత్రులు రాజరాజ, విజయాదిత్యులు వేంగి సింహాసనమునకై యొండొరులు పోరాడుచుండిన కాలమది. రాజరాజు తన మేనమామయగు రాజేంద్రచోళుని, విజయాదిత్యుడు పశ్చిమ చాళుక్య ప్రభువగు జయసింహుని ఆశ్రయించిరి. ముసంగి (మాస్కి) వద్ద చోళ చాళుక్యులకు ఘోరయుద్ధము జరిగినది. జయసింహుడు పూర్తిగ యోడిపోయెను. ఇక విజయాదిత్యునకు వేంగిరాజ్యము నిలుకడవు లేక పశ్చిమ చాళుక్య ప్రభువగు జయసింహుని ప్రాపుచే మహా మండలేశ్వరుడుగా లింగసుగూర్ ప్రాంతమును పాలించుచుండి యుండవచ్చును. అందుకే త్రైలోక్యమల్ల బిరుదమును ధరించెనేమో!

విశాఖపట్నము జిల్లా సర్వసిద్ధి తాలూకాలోని పంచధార ధర్మేశ్వరాలయమున నొక శిలాశాసనము గలదు. పెట్లు గొంతమంతి సోమేశ్వరాలయమును నిర్మించి అందు సోమేశ్వరుని ప్రతిష్ఠించి ఆదేవుని అంగరంగభోగములకు కొంతభూమిని దానమిచ్చెనని గలదు. దీనికాలము అనంతవర్మ రాజరాజదేవుని మొదటి రాజ్యపాలన వర్షమగు శకసంవత్సరములు 1119 కార్తిక శుద్ధ ఏకాదశి మంగళవారము. అనగా క్రీ. శ. 1197 డిసెంబరు 28. ఇతడు తూర్పుగాంగ వంశజులలో అనంతవర్మాభిధేయులలో మూడవ వాడు. శ్రీకూర్మములో ఇతని 11 వ రాజ్యకాలమున శకవర్షములు 1129 మాఘ బ. 2 శుక్రవారమునకు సరియగు క్రీ. శ. 1207 ఫిబ్రవరి 6 వ తారీఖు శాసనముగలదు. ఈ రెండు శాసనములనుబట్టి ఇతడు క్రీ. శ. 1196 డిసెంబరు 28, క్రీ. శ. 1197 ఫిబ్రవరి 6 లోపల సింహాసన మధిష్ఠించి యుండవలెనని నిర్ణయించగలము. ఈ తూర్పుగాంగవంశజుల శిలాశాసనములు, అనేక తామ్రశాసనములు గూడ శ్రీకాకుళము జిల్లానుండి బయల్పడినవి కాని వాటి నన్నింటిని తెలుపుట కిచ్చట తావులేదు.

పశ్చిమగోదావరిజిల్లా కర్నాపూరులోని మదనగోపాలస్వామి ఆలయావరణములో నాల్గు చాళుక్య శాసనములు బయల్పడినవి. అందొకటి సర్వలోకాశ్రయ విష్ణువర్ధన విరధిరాజేశ్వర చక్రవర్తి 15 వ రాజ్యకాలమున గలదు. పాలకొల్లు, జాత్రిగ శాసనములబట్టి చాళుక్య వీర ధిరుడైన ఇందుశేఖర ఉదయాంబల పుత్రుడుగను, కాకతి రుద్రాంబ భర్త యని తెలియుచున్నది. పాలకొల్లు శాసనములో అతనికి అన్నయాంబ యను వేరొక భార్య యుండినట్లు గలదు. ప్రస్తుత శాసనములోని విష్ణువర్ధన విరధిరాజేశ్వర చక్రవర్తి ఇతడే యనియు, ఇతడు పదిహేను సంవత్సరములు రాజ్యము పాలించినట్లును చెప్పవచ్చును.

నాగార్జునకొండ కెదురుగా కృష్ణానది కావలియొడ్డునగల రామేశ్వరమునద్ద త్రవ్వకములలో ఆంధ్రప్రదేశ ప్రభుత్వ అన్వేషణమున త్రవ్వుచుండగా కొన్ని అయాక స్తంభములు, వానిపై శాసనములు బయల్పడినవి. ఇవి ఇక్ష్వాకు రాజుల శాసనముల తర్వాతివి. చాళుక్య లిపిలో రణవిక్రమ, రణమర్దన, రణమల్ల, గుణధిగణ్ణ మున్నగు బిరుదములు కొన్ని, కేతనమంచి, చండిమంచి, సింగమంచి యను కొందఱి పేర్లు గలవు. పదియవ శతాబ్దమునకు చెందిన గౌడీయ లిపిలో నొక చిన్న శాసనము గలదు. నరేంద్రవిషయాధీశ్వరుడగు ఉగ్గవల మనురాజ పుత్రుని పేర్కొనుచున్నది. నరేంద్రవిషయము నగా ఇప్పటి యుత్తర బెంగాల్ ప్రాంతము. దీనినిబట్టి పదియవ శతాబ్దమున ఆంధ్రదేశము లోని ఏకేశ్వర మహాక్షేత్రమునుండి తీర్థయాత్రికు లరుదెంచుట గనుపింపదగినది. అచ్చటనే శివాలయమునకు దగ్గరలో దక్కనివి రెండు శిలాఫలకములపై సుమారెనిమిది శాసనములు వేర్వేరు కాలములకు, వేర్వేరు రాజులకు చెందినవి సాంప్రదాయములేక నయమగా చెక్కబడియున్నవి. అందు కందుకూరి గోకర్ణదేవ చోడమహారాజు, భీమదేవ చోడమహారాజులవి. కాకతి గణపతిదేవ, రుద్రదేవులవి, యాదవ సింగనవి, పల్నాటి హైహయవంశజులైన

అనుగు సాహిత్యాది, కేలూరి మనుమసిద్ధిరాజాది, ఇంకను మరి కొంతమంది శాసనములు గలవు. ప్రస్తుత విని యన్నియు నగు వగా ఈ శిలాఫలకములపై వ్రాసియుండుటచేత పూర్వమని వీర్చిరు శిలలపై చెక్కియుండె ఏ ప్రమాదమునకో గురియగు సమయమున బుద్ధిమంతులగు మన పూర్వులు వాటిని నకలుగా ఈ రెండు శిలా ఫలకములపై చెక్కించి భద్రపరచినట్లున్నది. శాసనముల ప్రాము ఖ్యమును మన పూర్వులెట్లు గ్రహించి శ్రద్ధ వహించుచుండిరో తెలిసి కొనుటకిది చక్కని తార్కాణము. ప్రస్తుత కాలమున అట్టి అందమైన శాసన శిలయే గాన్పించిన పరా తెలుగకుండ గృహ నిర్మాణమునకై దానిని వినియోగించి సంతసించెదరు.

పూర్వపు హైదరాబాదు రాజ్యమున రాష్ట్రకూటుల మాన్య ఖేటము, చాళుక్యకులముగ్యాగ కల్యాణి నగరము, యాదవుల దేవగిరి, కాకతీయుల ఓరుగల్లు మున్నగు రాజధానులందు దాగియున్నవి. మన తెలంగాణా ప్రాంతము శాసనములకు గనియని చెప్ప నవ్వును. గత సంవత్సరము నూతన శాసనముకై వరంగల్లు ప్రాంత మున పర్యటించుచుండ, చక్కని సంస్కృత కావ్య మొక కొండకు చెక్కబడినది కాన్పించినది. కావ్యమంతయు 62 శార్దూల విక్రీడితములలో సిద్ధసంపతుల చరితము వర్ణింపబడి యుండెను. చక్కని సారాంశము యిదియే. సరసీ ప్రాంతమునకు గలి క తెలతో గన్పించ యువతి నొక తెను సిద్ధయువకుడు చూచెను. ఇరు వురును పరస్పరానురాగముగలవారగుదురు. ఇంతలో బాలుడొక డామెను పిలుచుకొని అంతఃపురమున కేగెను. తరువాత విప్ర లంభము, సూర్యాస్తమయ చంద్రోదయ వర్ణనలు. చెలికత్తె యొకతె అతనికడకేగుదెంచి ఆమె విరహమును దెల్పి అతని పెండ్లియాడ రహస్యముగ నంతఃపురము చేరుమని ప్రార్థించును. గాఢాంధకార ములో నాతడు కోటగోడ నొక త్రాటిచే దాటుచుండగా రాజ భటులచే దొంగయని పట్టుకొనబడి కారాగారమునం దుంచబడెను. చెలికత్తె ఈ విషయమంతయు నామె తండ్రికి తెలుపగా, ఆతని కులగోత్రములు తెలిసి మిక్కిలి సంత సించి వారి వివాహమును ఘనముగా జరిపించెను. తరువాత వివాహము, సంభోగశృంగార వర్ణనములతో కావ్యము ముగి యును. శాసనాంతమున "నరసింహ బుధేః కృతి"—యనుటను బట్టి దీని కర్త నరసింహుడని తెలియుచున్నది. అదే కొండకు మరియొక ప్రక్క నాగరిలిపిలో వేరొక శాసనము గలదు. అందు "ఇతి రాజగురు విశ్వేశ్వర దుహితృ సూనో నరసింహ మహాకవేః కృతిః"— అని యుండుటచే ఈ రెండు శాసన గ్రంథముల కర్త యొక్కడేయనియు నాతడు రాజగురువైన విశ్వేశ్వరపండితుని దౌహిత్రుడనియు స్పష్ట మగుచున్నది. రాజగురు విశ్వేశ్వరపండితులు కాకతి గణపతిదేవుని దీక్షాగురువగు సుప్రసిద్ధ విశ్వేశ్వర శంభువే. వరంగల్లుకోటలోని చిన్నది శాల్గు శాసనములో నొక నృసింహ లేక నరసింహ కవి పేర్కొనబడెను. దానినిబట్టి అతడు కాకతి రుద్ర ప్రతాప రుద్రుని కాలము (క్రీ. శ. 1291-1323) వాడనియు, బుధేంద్ర వ్యాఖ్య, కాదంబరీ చరిత్ర, మలయవతియను గద్య కావ్యము, అనేక రూపకములు రచించినట్లు తెలియుచున్నది. కాదంబరీ నాటక కర్త యగు నృసింహుడొకడు ప్రతాపరుద్రుని కాలమున గలడు. పైన చెప్పిన నృసింహులిద్దఱు నొక్కడే యనియు నాతడు తెలుగు ప్రతాపరుద్రుని ఆస్థానమున సుప్రసిద్ధ విద్యానాథుని సమకాలికు డనియు నా యభిప్రాయము. ఈతని శైలి చూపుటకు రెండు శ్లోక ములు మాత్ర మిచ్చట ఉదాహరించెదను.

సార్ధం చేగినయా సమస్త జగతా మస్తం గతో భానునా
ప్యామో హేన సమం తతాంసి పరితః కాష్ఠాః పదం చక్రిరే.
నాహైః కాముకలోచనైః స్సమం తత స్తారాగణాః ప్రస్ఫురః
కంచిన్మజ్వల నేన సామ ముదయం యాతీః కలాపాం నిధిః.

2. తివ తు వ్యస్యలతి ప్రయాతి పునర ప్యాయాతి సంభావతే
తూష్ణీంభావ ముపైతి పశ్యతి దిశః పద్మాలయ త్యాకులే,
ఉద్యాతి న్యత్యధికం దదాతి న స్మృతిం విశ్వసతే చేష్టతే
హాసం ముసాకెన దారుణ తరం కింకిం న సా కార్యతే.

ఇక ఎంత నమత్కారముగ నున్నదో ఈతని వర్ణనలు ఇట్టివే గలవు. ఇట్టి కావ్యమును చక్కగా పరిష్కరించి లోకమున కర్పించు భారము ఆంధ్రులమగు మనపై నున్నది.

గుంటూరుజిల్లా కనపర్తి సీతారామస్వామి ఆలయ స్తంభమున నొక శాసనము గలదు. పూర్వము రాయలవారిచే కనపర్రులో చేయబడిన దానమును హోసంతలేశ్వరసంబంట ఆలసండల నూంకయ దేవచోడమహా రాజపుత్రుడను వీర ఔభళ దేవచోడ మహారాజాచే వీర దేవరాయమహా రాజా అతని భార్య దేమా అమ్మంగారు, యువరాజా విజయబుక్క రాయ లకు పుణ్యముగా పునరుద్ధరించబడినది. దీని కాలము శక వర్షము 1348 పరాభవ మాఘశుద్ధ ఏకాదశి గురువారము, సరియగు క్రీ॥ శ॥ 1427 జనవరి 9. చిత్తూరుజిల్లా పుంగనూరు తాలూకా, కర్ణనపల్లెలోని శాసన మొకదానిలో శక వర్షములు 1332 (క్రీ॥ శ॥ 1410) నాటి వస్మ్రటి (సంబెటు) వీర ఔభళ దేవ మహారాజా విజయరాయ ఉడయర్ కాలమున పేర్కొనబడెను. దంతేపలి తామ్రశాసనమునబట్టి యీ విజయభూపతి సూర్యవంశోద్భవుడైన నాకభూపాలుని దౌహిత్రుడు గను సమాంబికా పుత్రుడుగను తెలియుచున్నది. ప్రస్తుత శాసనములో చెప్పబడినట్లు ఈతని పూర్తిపేరు విజయబుక్కరాజనియు, దంతే పల్లి తామ్రశాసనములోని నాకభూపాలుడు పెంగులోని నూంకయ దేవచోడ మహారాజా నొక్కరేయనియు స్పష్టము. అతని కుమార్తె దేమాంబిక విజయనగరరాజుల భార్య యగుటచే సంబెటప్రభువులకు విజయనగర రాజులకు గల సంబంధము సుస్పష్టము.

గోదావరి వరదలలో రాజమహేంద్రవరమువద్ద మూడుగంటి గజపతులవి రెండు తామ్రశాసనములు బయల్పడినవి. అవి గజపతి కపిలేశ్వరుని పతనమున ఆ ప్రాంతమును పాలించుచుండిన రఘుదేవ నరేంద్రునివి. ఆంధ్రదేశమును కొంతకాలము పాలించిన గజపతుల చరిత్రకివి చాల ముఖ్యము. మహాబలపరాక్రమవంతుడును, గంగావది మొదలు శ్రీరంగమువరకు గల దేశమునంతకు సార్వభౌముడగు కపిలేశ్వర గజపతి తండ్రి తాత లెవ్వరో తెలియక అతడొక సామాన్య డగు గొల్లపిల్లవాడనియు, పూరి జగన్నాథుని కృపవలన నాతనికి రాజయోగము పట్టెననియు నొక్క పుక్కిడిపురాణము లింతవరకు కల్పించబడినవి. ఈ రెండు శాసనములబట్టి అతని, పిన్న పితామహుడు జాగేశ్వర, కపిలేశ్వరుల, నాదులగు వారలు, వరకుగాను నామధేయులందరు ఎవరో బలపరాక్రమవంతులు విజయ శ్రీకైవాం

జనము పశువులు గోల్పోయినట్లు తెలియుచున్నది. మరియు ప్రబల శత్రుసైన్యములచే గాంగరాజాని త్రోసిపుచ్చి సింహాసనము వశిష్ఠించి నట్లు వర్ణింపబడెను. ఓరుగల్లు కోటలోగల రఘునాథ నరేంద్రుని శిలాశాసనములో కూడ ఈ సంకీర్ణకృతి మే కలదు. ఇందొక తామ్ర శాసనము అదువిశ్శ నరసింహాదివిచే దక్కిని సంస్కృత శ్లోకములలో గలదు. కపిలేశ్వరుని పుత్రుడగు హంవీరదేవుని ఈ తామ్రశాసనము శ్రీకాంతి, తిమ్మయార్యులను జంటకవులచే రచింపబడినట్లు చెప్పబడెను.

“శ్రీనా దిక్షిత భాగిభ్యాం మహంవీర నృపాజ్ఞయా,
శ్రీకాంతి తిమ్మయార్యాభ్యాం కథితం ధర్మశాసనం.”

ఆంధ్రదేశమున 15వ శతాబ్దమునసే జంటకవులు గలరనుట కిది నిదర్శనము కాగలదు.

ఉత్తర హిందూస్థానమున బీహారులోని బుద్ధగయా క్షేత్రమున ఆంధ్రదేశపు రాజులవి నాల్గుశాసనములు దొరకినవి. అందు మొదటిది కాకతి ప్రతాపరుద్రుని కాలము నాటిది. అతని సామంతుడగు మల్లికార్జునుని భార్య గౌరియను నామె గయాశ్రాద్ధాదికములు నిర్వర్తించినట్లు కలదు. మల్లికార్జునుడు సుప్రసిద్ధ గోదావరి ప్రాంతమున గల మంత్రికూట నగర (మంథెన) వాస్తవ్యునిగ చెప్పబడెను. పరిగా మంథెనలోని యొక శాసనములో ఈ మల్లికార్జునుడు, కాకతి మొదటి రుద్రదేవుడు పేర్కొనబడియుండిరి. దీనిని బట్టి కాకతి మొదటి రుద్రునినుండి ప్రతాపరుద్రుని వఱకుగలవనియు, విశ్వేశ్వర శంభు వలె గణపతి దేవునకు దీక్షాగురువో అట్లే మల్లికార్జునుడు మొదటి రుద్రునకు గురువనియు తెలియుచున్నది. రెండవది హోసపల్లి వీర నారసింహదేవుని పూజారి యొకడు గయాక్షేత్రమున మఠమును కట్టించి తన ఋణములు తీర్చుకొనెనని కలదు. మూడవది విజయనగర శ్రీకృష్ణదేవరాయల తెలుగుశాసనము. అతని ఆస్థానకవీశ్వరుడగు ముక్కు తిమ్మన తన ముద్దులొలుకు పలుకులతో

తిరుమల దేవీ వల్లభ!
కరుణామయ హృదయ! రాజకంఠీరవ! యీ
శ్వర నరసభూపురందర
వరనందన! బాసదప్పరగండాంకా!

అని దక్కిని తెలుగుపద్యము గయలో చెక్కించెను. ప్రసిద్ధమైన ప్రబంధములలోని పద్యము లిట్లు శాసనములలో నుండుట చాల అరుదు. నాల్గవది విజయనగర అచ్యుతరాయలది. తన పితృ, పితామహ, ప్రపితామహులగు నరసింహ, ఈశ్వర, తిమ్మభూపతులకు గయాశ్రాద్ధము చేయుటకు తిమ్మణన్న యనువాని పంపెనని కలదు.

శ్రీరంగములోని రంగనాథాలయపు కోట్టు ప్రాకారముపై తెలుగు శాసనమొకటి గలదు. అందలి సంస్కృత శ్లోకమున సింగభూపతి ప్రపౌత్రుడు, నాగాధిపతి పౌత్రుడు, మాధవపతి పుత్రుడు నగు శ్రీ వల్లభిరాజు (వల్లభ సింగాను) చేసిన కొన్ని దానములు వర్ణింపబడినవి. ఇతడు దామోదరగోత్రుడనియు, కన్నడ, లాటి రాయరాహుత మున్నగు బిరుదులుగల్గి గంగాతటమున గంధాసిగిరి ప్రాంతముల ప్రభువని చెప్పబడెను. ఇతడెవ్వడో నిశ్చయముగా కూడ తెలియుటలేదు. రంగనాథాలయమున పెండబంగారపు పల్లకి యొకదానిపై నున్న శాసనము తెలుగులో చెక్కబడియున్నది. పూర్వము విజయరంగ చొక్కనాథునిచే దానమీయబడి ప్రస్తుతము శిథిలముకాగా శకవర్షములు 1740 బహుళ కార్తిక శుద్ధ ఏకాదశి భృగువారము (క్రీ. శ. 1818 నవంబరు 4)న ఆ జిల్లా కలెక్టరు జార్జి ఫ్రాన్సిస్ ... అనువానిచే అది క్రొత్తగా చేయబడినది. ఆంగ్లేయులకు హిందూదేవాలయములందును, వారి దానధర్మములందును గల భక్తిశ్రద్ధల కిదియొక తార్కాణము.

స్థానీపురాణ వ్యాసమున ఏవో కొన్ని శాసనములు మాత్రమే ఇచ్చట వివరింపబడినవి. మన తెలుగు శాసనసంపుటములనుగూర్చి రెండుమాటలు మనవి చేయుట అప్రస్తుతము కాదు. ఇప్పటికి 12 సంవత్సరముల క్రిందట 1918లో శ్రీ ప్రపూర్ణ శ్రీ జయంతి రామయ్య పంతులుగారి ఆధ్వర్యమున తెలుగుశాసన సంపుటమొకటి వెలువడినది. అందు శాసన పరిశోధనశాఖ వారిచేత 1904 నుండి 1928 వఱకు సంగ్రహింపబడిన తెలుగు శాసనములు మొత్తము 61 గలవు. విజయనగరరాజుల శాసనములు మాత్రమందు చేర్చబడలేదు. ఆ దేసంవత్సరములోగల విజయనగర రాజుల శాసనములను సుమారు మూడేండ్ల క్రిందట పరిష్కరించి ప్రత్యేకసంపుటముగా సిద్ధము చేసి ఆంధ్రప్రభుత్వమునకు దానిని ప్రకటించుట కివ్వగా వారి వద్దనుండి యెట్టి సమాధానము లేదు. మద్రాసు, మైసూరు ప్రభుత్వములు వారి వారి తమిళ, కన్నడ శాసన సంపుటములను ప్రకటించుట కంగీకరించి అచ్చు వేయుచుండెను. గత్యంతరములేక తెలుగు శాసన సంపుటము కూడ మద్రాసు ప్రభుత్వమునకే ప్రకటించుట కివ్వబడినది. కాని ఇంకను అది ప్రారంభింపబడలేదు. ఆంధ్రుల రాజకీయ, సాంఘిక వాఙ్మయ చరిత్ర పూర్తిగ తెలియుటకు ఉపకరించు తెలుగు శాసన సంపుటములు త్వరలో ప్రకటింపబడవలయును. ఇతర రాష్ట్రప్రభుత్వములవలె ఆంధ్రప్రభుత్వము తెలుగు శాసన సంపుటములను ప్రకటింపవలసినదిగా అర్థించుచు నాకీ అవకాశము కల్పించిన ఆంధ్రపత్రిక సంపాదకులకు కృతజ్ఞతాపూర్వక వందనములతో దీనిని ముగించుచున్నాను.

“తమసో మా జ్యోతిర్గమయ”

త్రిశంకుఁడు

శ్రీ కొత్త సత్యనారాయణచౌదరి

[త్రీణి, పితుః కోపః - వసిష్ఠ ధేనో ర్వధః - వృథా గోమాంస భక్షణం చేతి శంకుని శంకుతుల్యాని పాపాని యస్య - సః త్రిశంకుః — అని మహాభారతము]

'పరదార వ్యవహారము - గురూపదేశోల్లంఘనము - నిషిద్ధ వస్తు భోజనము' — ఈ మూఁడు శంకులు - అనగా మేకులు - అనఁగా 'పాతకములు' కలిగియుండుటవలన ఆ రాజునకు త్రిశంకుఁ డను పేరు వచ్చినదఁట. పూర్వపుణ్యములవలన తుదకీ దోషములనుండి బయటపడి [illegible] కను వచ్చి సర్వ ప్రజారంజనముగ రాజ్యమేలెను. అతని బిడ్డయే మన మెఱిఁగిన హరిశ్చంద్రుఁడు.

పురుకుత్సుం డనువాని వంగడములోఁ బుట్టెన్ మహాశూరుఁ డా
స్ఫూర్తిం దవ్వాఁ డరుణుండు నాఁ బరఁగి లోకం బెల్ల నగ్గించ ని
ద్ధ సౌఖ్యంబుగ నేలుచుండెను మహోదర్యంబుతో వాని శౌ
ర్యాగు శౌరులకు పాటి - వాని గుణముల్ వర్ణింతు రవ్వాఙ్గా.

అతనికి లేకలేక యొక యాత్మభవుం డుద్భవ మొందె - వాఁడు స
ద్గతి యొకఁ గూర్చి శాశ్వత సుఖంబు లొసంగు నటంచుఁ బెద్ద గా
మతిని దలంచి రాణియు మన్నన లెల్లరు పంచినంబు భూ
షణ మొనరించు ముద్దు మురిపంబులు లెన్నఁగఁ బ్రోదిసేయుచున్.

తనయుం డాతఁడు రాణసింహుఁ డని యూహింపం దగన్ సత్యవ్రతుం
డని యా బిడ్డకుఁ బేరు వెట్టి నగుతం బాపంతయుంక లోపమున్
గనరానట్టి వశిష్ఠ మార్గమున విజ్ఞానంబు నేర్పించి ధా
రుణిలోఁ బేరును గాని వాని సుదతుల్ త్రాఁతల్ పరీక్షింపకే!

అతఁ డొకనాఁడు బ్రాహ్మణ గృహంబున కేఁగి వివాహ వైభవం
బది మొదలొందఁ జేయు సమయంబున నా పెండ్లికొమార్తె కంటికిం
పితముగ నున్నదంచు నవినీతిగ నామెను బట్టి తెచ్చెఁ గు
త్సితముగఁ గోటలోనికిఁ జింతలువందలు యయ్యె నయ్యెడన్.

అంతటఁ గొందఱలంపటి రయంబున రాజును గాంచి యార్తులై
వంగుచు విన్నవింప గుణవంతుఁడు కావున నేఁడు వైరిమే
కందనుఁ బిల్వనంపి కఠినంబుగ వానిని మందలించె ని
ట్లందఱిలోన - మందుఁడవురా! యిఁక నిన్ను సహింపఁగ యుందునా?

నీ వొక దొడ్డబిడ్డవయి నేల సమస్తము నేఁజాలి యు
చ్చావచ ధర్మకార్యములు సల్పి యశంబు గడింతువంచు నా
భావమునం దలంచితిని పార్థివజన్మము నెత్తలేదె? దు
ష్టా! వృథ నీవు నాదు మకటా! నిను పెంచుట దోసమే కదా!

ఒక నిముసంబు గాని యిట నుండఁగరా దిఁకఁ బొమ్ము నీచ వృ
త్తికి నిటఁ జోటు లేదని మదిం గుఱుతింపుము; చూడరాదు ని

మొకమని తిట్టిపోయెఁగ నపూర్వపరాభవమొంది యాగకుఁడున్
దశముఖులై మొదర్పుచు నదింబడిగాఁ బదియుండ ముందఱన్.

తేలికఁ గోపముం బొంగి చివ్వునఁ జెన్డలఁ బ్రోవుచేసి శి
ష్యానియమంబు లేర్పఱుపఁగా వలె నన్న - వసిష్ఠుఁడే సమా
ధానము చెప్పఁగాఁ దగిన దక్షుఁ డటంచు వనమ్ము లందఱున్
బూని వరింప నయ్యెడ నృపాలుఁడు మెచ్చి యుపక్రమింపఁగా.

గురువు వసిష్ఠుఁ డిట్టి దొక ఘోర దురాగతమంచు సూటిగా
గుఱిచేఁకొని యింత పాయకము జూర్చిన యట్టులు తిట్టిపెట్టె - భూ
వరుఁ డెది పశ్చాత్తపించి పొంపాలుగ రాజకుమారుఁ డట్టు లొం
దగ నడవన్న భావము మనంబున లేక విధించె నిట్టులన్.

శ్వానములు నైన మున్న దను నట్టి దురన్వయ్యతి చేసి నాకు నీ
వా యతి మాటఁగట్టితివిరా! యికఁ నట్టులు నైతు నన్నుఁ గ ని
విప్పుడె యుగ్రభూములకు నేఁగి శ్వపాకుం తోడఁ గూడి ని
చంబ్రదుకున్ విలార్చి చపి, పాపము చచ్చి మలింగు మాచ్చటన్.

అని యా వెంటనె తేఁకు పిగలుక చే నత్యాని గెంటించి వై
చిన దక్కేఁడయి లేక శిక్షముగమై చేశ్వాలు తోడ్పాటుగాఁ
జనియెన్ గాంగామరుం డరణ్యములకున్; శాపంబుగాఁ దండ్రి నే
వనటం జూర్చినఁ బ్రోచువా రెవరు నిర్భాగ్యున్ బరాభూతునిన్?

అట్టులు రాకుమారుఁ డనయం బొనరించుటచే నరణ్యముల్
పట్టి ధనుర్ధరుండయి శ్వపాకులె నెయ్యముఁ జూర్చి నిచ్చలున్
జట్టములై తిరిగ్గఁ దన మాడ్కిఁ దగ్గ కిరాతవృత్తి చే
పట్టి వసింపఁగాఁ దొడఁగె; బాతక మట్టు లొనర్చు కుంటునా?

అరుదాఁకు పిమ్మటన్ దనయుఁ డటుండుపోవుట కాత్మఁ గుందు మొ
ప్పారు తన కోర్కె తీర్పఁగల వారలె లేక సుపుత్త్రుఁ బొందఁగా
వగి కడ పో వనంబులకు; నక్కడ రాజ్యములోన వర్ణ సం
కరమయి ధర్మ విప్లవము కల్గియు వర్షము పోయె బా త్రిగా.

కఱవును దాపరించె నధికారులు పాయము లేనదేని యూ
దరమునఁ జేయఁగాఁ దగిన దక్షతఁ బూర్తిగఁ గోలుపోయి ర
త్తిజఁ బడలెల్ల రాకటికిఁ బల్లడమందుచుఁ గూడుగుడ్డలన్
దొరకక బాధ నొంది కొనత్రోవయుఁ గాంకయు లేక యెల్లడన్.

వరిగా ద్వాదశ వత్సరంబు లిటు వర్షంబన్నదే లేక యం
దటు గబ్బిబ్బయిపోయె; రట్టి పెనుభూగంబైన క్షామంబు తీ
వగమున్ నైఁ పక గాధిజుండు చనియెన్ భార్యాసుతుల్ వీడి యొ
వ్వరికిం జెప్పక యేడకో యతని దౌర్భాగ్యంబు ప్రేరేపఁగా.

బండఁడు బిడ్డలుం గలిగి భర్త యమాంతము లేచిపోవ నే
యండయు లేక భార్య, మరియాదకు లోఁగినదాఁటఁ దిండికై
మొండుచుఁ గాఁపురంబు భరియింపఁగ లేక విపన్నచిత్తయై
గండములందు మున్గె; మును కర్మము లెట్టివి చేసియుండెనో!

అంకట సన్నగం బాఁగిలి యాత్మజులెల్లరు ప్రక్కఁబోలి యు
ఱ్ఱూఁకలఁ బెట్టుచుండ నడిమావలు మాని గృహాంతకర్మమున్
జేకొనియుండఁగా దిటవు పెందక కౌశికుభార్య, బిడ్డలన్
సాఁకుట కొక్కమార్గము విచారణచేసి నపూర్వవైఖరిన్.

ఎవనికిఁ జెప్పుకొందు నను నెవ్వరు చూతురు? చీకుచింతలున్
దవులనివారలే రకట! ధర్మము పోవఁగఁ జాలి నోలు పా
ర్థివుఁడును లేఁడు-దైవము విధించిన యానతి మీఱఁజాలు ప్రా
భవము బలమ్ము నుం గలుగువా రెవ రుందురు లోకమం దిఁకన్?

ధర్మ మధర్మమో యొకవిధాన మనన్యగఁ దప్ప దిప్పు డీ
కర్మము తీర్పఁగా సుకరముగాఁ దోఁచిన మార్గమొంటియున్
ధర్మమె కాద నిత్తఱి స్వర్థం బనరా దొకబిడ్డ నింటిలో
నిర్మలి పీడి యమ్మకొనదైన భరింతును దక్కువారలన్.

అని యా కౌశికుపత్ని దీనదశచే నల్లాడి యారీతి నా
మెను నాకర్మము చావురాదె యని మొంతేఁజింతలో ప్రమ్మి మా
య్యన డెందంబున నాయిచేసికొని యయ్యాపత్తుఁ బోకార్పఁ బు
త్త్రిని దానే యొకచోటఁ గట్టి నడచెన్ దూరంబుగా నేడకో!

తక్కినబిడ్డ లందఱును తల్లి చెఱంగు గిగుగేల లాగుచున్
గుక్కలు పట్టి బిట్టడలి కోయని యార్చుచు విహ్వలింప న
ల్దిక్కుల నెల్లవారలు వసింబవిగాఁ బరికించి సన్నగం
బొక్కుచునుండ దారిఁబడి పోవుచునుండెఁ గుటుంబమంతయున్.

వనటం గూర్చెడి తల్లి-బిడ్డలను ద్రోవం బోవు సత్యవ్రతుం
డును నింపాదిగఁ జూచి, బిడ్డమెడ త్రాడుంగట్టఁగా నేల యం
చును బ్రశ్నించి విచారముం దెలుపఁగా-శోకంబు రేకెత్తి య
వన్వితారత్నము వల్కె నిట్టు తనదౌర్భాగ్యంబు వర్ణించుచున్.

ఎల్లరి మెప్పుపొందిన మునీంద్రుఁడు గాధిజుఁడంతవాఁడు నా
వల్లభుఁడయ్యు నిట్టి దురవస్థకుఁ జిక్కెతి; బిడ్డ లాఁకటన్
దల్లడ మందఁజూచియును దాను దపం బాచరింప నేఁగెనీ
పిల్లల దిక్కుమొక్కు కనిపింపక యిల్లును విడివచ్చితిన్.

కాపుర మీఁద లేక కడగండ్లకు నాఁగక ద్రోవయేదియున్
జూపెడివారు గానక కుసుల్పడు బిడ్డల నోమఁజాలకే

పాపపుఁజేష్టకుం గడఁగి పైనము గట్టెను జేరికేని యా
పాపను విక్రయించి తగుపాటి సహాయము మూటఁగట్టఁగా.

అప్పుడు నా నృపాలనుఁ డక్కట! యిట్టి యవస్థ యేల? నా
మనవిని శ్రద్ధగా వినుము మౌనివరో! యిఁకనుండి బిడ్డలన్
బెనుపుటలో రవంతయును భీతిఁ బోకుము-చాలినంత తిం
డిని గొనివచ్చి యిచ్చెదను నిచ్చలు మీ కని యూఱడించియున్.

వారిని నోడకే, విజనవాసము చేర్చి సుఖంపఁజేయఁగా
భారము మీఁదవైచుకొని పార్థివపుత్త్రుఁడు నిత్య మాదటన్
వారు భుజింపఁగాఁదగిన వన్యమృగంబులఁగొట్టి మాంస ము
వ్వారిగఁ దెచ్చియిచ్చు; నిది కాని విధాయకకృత్యమా యనన్.

మునివరు ధర్మపత్ని యనుమోదముగూర్చెను యా విధానముం
గని పరిమందమెచ్చుకొనఁగా నిలుదిగ్గుచు నమె పుత్త్రపో
షణమున శ్రద్ధతీసికొనసాగను; త్రాటను గట్టఁబడ్డ యా
తనయుఁ గాలవుఁడనుచుఁ దద్జ్ఞులు పిల్తురు త్రాడుగట్టుటన్.

అక్కడ కొఱఁతలేని సమయంబులఁ బొంది వసిష్ఠమౌనియో
యక్కడఁ జేరి న్యాయ్యము విచారణ సేయుచు నెల్లవారికిం
జిక్కులుతీర్చి పెత్తనము చేసికొని చిక్కియు నాఁడునాఁడు పెం
పెక్కుచు నుండె కొందఱ కనిష్టము గూర్చెన దేమి చిత్రమో!

తన యిటువంటి దుర్గతికిఁ దప్పక యాతఁడె మూలమంచు న
మ్ముచు నతనిమీఁద క్రోధము బూని యథావిధి రాజపుత్త్రుఁ డుం
డెను జగడాలమారి యగుచుం డికొని; యావల నొక్కనాఁడు కా
ననమున నేమృగంబును గనంబడ దయ్యెను గొట్టి చంపఁగా.

అంతనికి బెంగపుట్టె తన యాఁకలిమాట యటుండి, తాను నా
శ్రితగతి చూపెనంచుఁ బరికించియు నమ్మినతల్లి-బిడ్డఁ గ
ట్టుబాటుగఁ జేయుటకు తగినపద్ధతిగా నగఁడొంది కంటి కిం
పితముగఁ గానవచ్చునొక పెయ్యను గొట్టి వధించె దిండికై.

చివరికిఁ జూడఁగా నది వసిష్ఠుని ధేనువయించుఁ దేలె, గా
రవమున జూపనేలయని రాజకుమారుఁడు దానిఁగోసి యా
శ్రమమునఁ దాను గొంతదని తక్కినదానిని మూటగట్టి ప
త్న్యపిరిగ వారికిచ్చె; హృదయంబున వ్యథతో దిక్కునాఁటికిన్.

నాఁడు మొదలొంత నెంబరమున నందిని గల్గియుఁ బిల్లలాఁపుఁడై
వాఁడు కొంపలంచుదానికి నవశ్యపు గౌరవమిచ్చి, దైవ యా
గోదును దీర్చి నిని ననుకూలుడుగా ననుకూర్చె - శృంగ్రలోఁ
జూడఁగ నెల్లమే లనెడి చొప్పున నెందియు నుండె; నంతటన్.

తన కూఁతుం బరిమార్చెనంచు విని యాతం డెంత దుర్మార్గుఁడో
యని కోపంబున నా వసిష్ఠముని క్రోధావేశముం బూని యా
తనిఁ దన్వెంటనె పిల్వఁ బంపి యపురా! దౌరాత్మ్య మోరీతి నా
పిన నిన్నే మని యందు మిట్టి పనుఁ జూపింపంగ నీ మొన్నఁ జేసితే!

నీ చరితంబు నింద్య మవినీతుఁడ! నాఁడొక బ్రాహ్మణాంగనం
దోఁచితి వావయిన్ బరగు ధూర్తుఁడవై జగదేకవంద్య ధ
ర్మాచరణవ్రతున్ జనకు నట్లు లవజ్ఞ యొనర్చి తిప్పుడీ
నీచతఁ జూపినాఁడ విఁక నిన్నొక మానవుఁడన్నఁ జెల్లునే?

ఇదిగో! శపింతుఁ గాచుకొను మిట్టివి తప్పులు మూఁడు చేసి మ
ర్యాదపున నుంచవైతివి సుమా! యిఁక నీవు త్రిశంకునామము
ఖ్యాదమునఁ బొంది రాక్షసుఁడవై పదిమందికి భీతిపుట్టఁగా
మెసలుము పొమ్ము-నావు డది మేలని కీడని యాడఁ డాతఁడున్.

కదలెఁ బిశాచరూపమును గైకొని యాతఁడు-వానికర్మ మి
ట్టిదియని వ్రాసిపెట్టెను గడించ విధాత; విపన్నచిత్తుఁడై
మెసయును దోఁపకే యొక మునీశ్వరు నాశ్రయభూమిఁ జేరి యు
భ్యుదయముకోస మాతనికి నూడిగముం బచరించు నిచ్చలున్.

అతఁడు వనుగ్రహించి పరమార్థము గూర్చెడి మంత్రమిచ్చె న
ద్గతి నతఁడొక్కమైన నహాకారము దూరఁగ నాతఁ డొక్క న
ద్వ్రతమును దీక్షగా నెఱపి రాక్షసరూపము నాఁడు నాఁటికి
ద్భుతముగ మార్పు సెందె ముదముం బెనుపొంది మెలంగ నయ్యెడన్.

పదపడి బ్రాహ్మణోత్తముల పజ్జకుఁ జేరి నమస్కరించి యి
య్యదనున నాకు మీర లొక యక్కఱ దీర్పఁగ వేఁడికొందు న
మ్మినమున హోమకార్యము - నపూర్వవిధంబునఁ జేయఁబూని య
య్యది నెఱవేర్ప మీరె కల రంచుఁ దలంచియు నిచ్చ వచ్చితిన్.

అనవుడు వారు వాని కథయంతయుఁ బుట్టువుఁదొట్టి నట్టనన్
విని యపురా! యిదేమి యవివేకము చూపెదు? హోమకార్యముల్
వనుపడ చేయఁగాఁ దగిన భాగ్యము నీ కవరించెరో? యిఁక నా
మ్నాయ మెవరించి పైగ విచుకాడక వెండియుఁ బల్కి రిట్టులన్.

కులగురుఁ డా వసిష్ఠమునికుంజరుఁడే శపియింప నీకుఁ గా
వం సినదాని నీయఁగలవా రెవరుందురు భూమియందు? ని
ష్ఫలమిఁక నీ ప్రయత్నము; శుభం బొనరింపఁగ నర్హభావమే
కలుగదు నీకు-రక్కసివిగావున బొత్తిగ నైప మిత్తతిన్.

అని కడుమాటె యుద్ధవడి నాతని నట్టన నెట్టివైవ జీ
వన మిఁక దుర్భరంబగుటఁ బ్రాణము లేటి కటంచు సాహసం

జూచి గొని యూరక డొక్కయొకఁ బొందిక కట్టెలు పేర్చి యగ్నియుం
జొ:పి హారియటంచు నటఁ జొచ్చియుఁ జావఁదలంచె - నంతలో.

మనమున నేదొ తోఁచి యనుమానమునన్ క్షణకాల మట్టె వి
ద్యనవనమందు నుండి నరునిం బొడఁగాంచ్చు సువార్త యాకసం
బున వినవాయె నిట్లు—లిది పోలదు రాజకుమార! రేపె వ
చ్చును శుభవార్త! యందనుక సుస్థిరచిత్తుఁడవై మెలంగుమీ!

నా పని వాఁడు వాతనమునన్ మరణోద్యమ మెల్ల మాని పో
నీ విరమించి నేఁడు గమనించును - రిత్తకు రిత్తయైనచో
నా వెలఁ జావరాదె యని యత్తఱి నిబ్బర మావహిల్ల స్వే
చ్ఛానిధిఁ గాలముంగడుపసాగెఁ; బవంపడి ·ట్టణంబులో.

కిలఁగలు పుట్టి ప్రెగ్గడ లెకొమెకేఁ గోయి నృపాలు బ్రమోఁ దో
యిలి గుడియుంచి భక్తి కరియించుచు నర్థము విన్నవించె నా
వెలఁ దనజీవితం బిటులు వ్యర్థముకాపుట కాత్మ రోసియున్
బలికెను వారితో నిఁక ముభావముసూపుట చెల్ల దయ్యెడన్.

పొమ్మనినంతఁ గిమ్మనక పోయి వనమ్మున నొంటిగా విచా
రమ్మునఁ గాలముం గడుపు రాజకుమారుని జీవితమ్ము వ్య
ర్థమ్మయిపోయెఁ; బైగ - నపరాధము కల్గినదాని కల్గి శా
పమ్ము వహిమ్పఁ డిచ్చ; నిది పాపము పున్నెము చర్చ యేటికిన్?

కొలిచుక చేసెనేయని మదిం గుఱుతింపక కన్నబిడ్డకే
యంమట గూర్చి యీ యడవులం దిటు లొకుఁగాలంబు మేయఁగా
వెంపెఁగదా! యిఁకేల? పరితాపముతోఁ జని మీర లాతని
గొలిచియుఁ దెండు రాజ్యమునకున్ ప్రభునాతనిఁ జేసి పోయెదన్.

అది విని చిత్తమందు వినయంబునఁ జాఁగిలి మొక్కి మంత్రు ల
య్యదవున నంబరంపడి ప్రయాణము చేసి యరణ్యసీమ నా
పగం మునింగి రాచసిరిఁ బాసిన రాజకుమారుఁ జేరి యు
య్యదిది వినిపించి తండ్రికడ కప్పుడ వానిని దెచ్చి చూపిరన్.

అవురునుంచు బిట్టుడలి యూరటఁ గౌఁగిట వాని గ్రుచ్చి చిం
త లనశాన్ము తాపమును దాంతిఁ ద్రూపను వానికూర్చి న
ద్భావము చూపి, నాఁడు పొరపాటుగ నత్యమెఱుంగలేక మే
ధావిని గెంటివైచియు వృథా యొనరించితి నింత కాలమునన్.

అని విలపించి సిగ్గొంసి యా ధరణీశుఁడు వ్యస్తచిత్తుఁడై
గొనకొని సింహాపీఠమునకున్ శుభవేళఁ గుమారుఁ జేర్చి న
మ్మనమున నిబ్బరంపడి క్రమంబున నర్థము రాజనీతి యా
తని కుపదేశమిచ్చి బహుధా పరిశీలన చేసి యుమ్మగన్.

భావము, సంఘటన: ఏది ముందు?

శ్రీ కామరాజుగడ్డ రామచంద్రరావు

మహావేగంతో పరిగెత్తుకొని పోయే యీ విశ్వం క్షణక్షణానికీ అనేకరకంగా చోటు మారుస్తూనే వుంటోంది; క్షణక్షణానికీ ఘటనా పరంపరల్ని కలిగిస్తూనే వుంటోంది. ఒక్క విశ్వమే కాదు ఈ పని చేస్తున్నది. విశ్వంలో వున్న సర్వస్వంకూడా యేవో ఘటనల్ని కలగజేస్తూనే వున్నాయి. గడియారం ఒక్కొక్క సెకండుకు ఒక్కొక్క ప్రత్యేకస్థితిని చూపిస్తూ కాలాన్ని కొలుస్తూనే సంఘటనల్ని లెక్కిస్తూనే వుంటోంది. చీమపిల్ల దగ్గర్నుంచీ సింహం వరకూ, విద్యార్థి దగ్గర్నుంచీ భూమిపతి శాసనకర్త వరకూ అంతా సర్వసాధారణంగా యేవో ఘటనలకి కారణ మవుతూనే వుంటారు. ఈ ఘటనల సంఖ్యకు అంతూ పొంతూ లేదు.

ప్రతి సంఘటనకీ యెవరో ఒకరు కారకు లుంటారు: మనుష్యులు కావచ్చు, మానులు కావచ్చు, పశువులు కావచ్చు, పక్షులు కావచ్చు. అలాగే ఆ ఘటనల ఫలితాన్ని యెవరో ఒకరు అనుభవిస్తూ వుంటారు. ఒక్కొక్క సంఘటన కొందరికి సుఖం కొందరికి కష్టం కొందరికి జుగుప్స కలిగిస్తుంటుంది కూడాను. ఆ ఘటనల్ని కలిగించేది ఒక వేళ యెవరో మనిషే అయినా అతను సుఖం, కష్టం లాంటి అనుభూతుల్ని ఇతరుల్లో కలిగించాలని అనుకోనుకూడా అనుకోకపోయివుండవచ్చు, అయినా ఆ పర్యవసానం వుంటూనే వుంటుంది.

జరిగిన ప్రతిపని ఘటనే అవవచ్చు. చెట్టుమీద నుంచి పండు క్రిందపడిం దనుకొందాం. అదొక ఘటన. దీనివల్ల ఆపండు ఏరుకొన్న పనివారి కానందం; రేపువచ్చి గులుపుకుపోదామనుకొన్న తోటమాలికి మనఃక్లేశం; దానివల్ల న్యూటను వంటి గొప్పశాస్త్రజ్ఞునికి మహోద్భావన కలిగితే అప్పుడు ఆ సంఘటన గురించి సర్వకాలమూ జ్ఞాపకముంచుకొంటాము.

ఒక ఘటనకూ, యింకో ఘటనకూ యేదో సంబంధం వుందనే మాట వాస్తవమే. కాని యీ రెంటికీ మధ్య సంబంధం కలిపిన తంతువు యేమిటని ప్రశ్నిస్తే, శరీరతత్వశాస్త్రజ్ఞులూ, మనస్తత్వశాస్త్రజ్ఞులూ కోటిపది భిన్నమైన సమాధానాల నేకరువు పెట్టి మనకు విప్పిచెప్పటానికి ప్రయత్నిస్తారు.

శరీరశాస్త్రప్రకారం మస్తిష్కంలో మెదడనే పదార్థం వుంటుంది. బహుశః, మెత్తగా బూడిదరంగులో, ప్రతి చిన్న విషయానికీ పులకిస్తూ, కంపిస్తూనే వుంటుంది. చిన్న శస్త్రపరీక్ష చేసి పరిశీలించవచ్చు ఈ మెదడు శరీరంలో కలిగిన ప్రతి మార్పుని కాని విశేషాన్ని కాని తనలో నమోదు చేసి వుంచగలదు. ఒక సంఘటన లేక ఒక సంగతి కన్ను, ముక్కు, చెవి లాంటి జ్ఞానేంద్రియాల ద్వారా యీ మెదడుకు తెలియజేయబడితే దానివల్ల కలిగిన ఫలితాలతో సహా మెదడులో ఆ ఘటన రచించబడుతుందని శాస్త్రజ్ఞుల మతం.

పందొమ్మిదో శతాబ్దంలో ఈ శరీర శాస్త్రజ్ఞులు మన కర్థమౌతున్న "మనస్సు" అనే దది శరీరంలో లేదనే వాదమే యింకూడా వుండేది. వీరు చెప్పే మెదడనే పదార్థం పైన చెప్పినట్లు తన శరీరంలో జరిగిన విశేషాల్ని జాబితా చేసి దానిపై జరిగిన ప్రతిక్రియతో సహా జాగ్రత్త పెట్టి దస్తరం తయారు చేస్తుందే కాని మన మనుకొనే "మనస్సు"లా యుక్తాయుక్త వివేచన శక్తిని కనపరచలేదు. ఐతే యీ నాటి సంఘటనలు మనుష్యుల కెలా అనుభవాన్ని కలిగించి వుపయోగిస్తున్నాయి? ఈ విషయం చెప్పటానికి డార్విన్ కూడా సాహసించలేదు. అతని సిద్ధాంతం ప్రకారం ఒకరకపు జీవుల్నుంచి మరోరకపు జీవులు తయారు కావటానికి కారణం వాటి చుట్టూవున్న వాతావరణంలోని మార్పులే—వాతావరణంలో మార్పు, శరీరాల్లో మార్పు—అన్నీ భౌతికమైన కారణాలే. అనుభవం అనే చైతన్యం కూడా కారణమని కర్మసిద్ధాంతం చెప్పినవాడు మనువు. ఇక ప్రాణం అనేది యేమిటి? ఈ చైతన్యానికి మూలం యేమిటి అంటే, అది పదార్థమే; శరీరంలో యే గుండెలోనో యే మూలలలోనో యెక్కడో వుండి వుంటుంది; తెలుసుకోలేక పోతున్నామని పదార్థ విజ్ఞానులు అంటారు.

ఇలా యీ శాస్త్రజ్ఞులు చెప్తుంటే సంఘటనవల్ల భావం పుడుతోందనీ అలా పుట్టిన భావం తిరిగి సంఘటనలకు తంతువై పని చేసి ఘటనా పరంపరలకు దోహదాన్ని కలిగిస్తుందనీ అనిపిస్తుంది.

భావం అంటే మూలంగా సంకల్పమని పోనీ అనవచ్చు. ఈ భావం నిజంగా సంఘటనలవల్లనే పుట్టేటట్లయితే అది రాతిలో పుట్టదేం? [illegible] జరిగే వేలాది సంఘటనలు రాతిలో యే మాత్రం చైతన్యాన్ని పుట్టించ గలుగుతున్నాయి? చెట్లల్లో మొక్కల్లో యేమాత్రం భావాన్ని కలిగించజేయ గలుగుతున్నాయి? అనే ప్రశ్న వచ్చింది. దానికి జగదీశచంద్రబోసు సమాధాన మిచ్చాడు. టన్నులకు టన్నుల బరువుల్ని ఆకాశంలోకి మోసుకుపోయి తలకాయలాడిస్తున్న చెట్లకి పైకి బరువు నెత్తగలిగిన శక్తి వుందనేమాట మరచిపోవద్దన్నాడు. వృక్షజాలంలో కూడా భావం, రసం వగైరాలు వున్నాయి. లీలామాత్రంగా ప్రయోగాల ద్వారా చూపిస్తాడు. చూపించాడు. ఆ మాటకు వస్తే, అసలు జడపదార్థాలయిన రాళ్లల్లో కూడా భావం వుండే వుండవచ్చునేమో! ఆ భావాల్ని మనకు తెలియజేసుకునేంత శక్తి వాటికి లేక పోయి వుండవచ్చు అని కూడా అనిపిస్తుంది. ఇలా అనిపించి అనిపించి సంఘటనలే భావాల్ని కలిగిస్తున్నాయనే భావం నిజమనిపిస్తుంటుంది కూడాను.

ఐతే భరతఖండంలోని ఋషు లలా అనలేదు. వారిదృష్టిలో భావమే ఘటనకు అంకురం. ఈ ప్రపంచమంతా యిలా తయారు కాకుండా వున్నప్పుడు అదంతా అంధకారబంధురమై అణిగి మణిగి

ఆకాశమై విస్తరిస్తూ యే పదార్థమూ లేని శూన్యమనుండా, కనీసం గాలి యైనా కాకుండా ఈథర్ (ether) లేని వట్టి ఆకాశమల్లే వుండి పోయినప్పుడు సంఘటన కాని సూక్ష్మ లవ కానీ యేవీ లేవు. మరి అప్పుడు భావమనేదయినా ప్రత్యేకంగా వున్నదా అంటే అది సుప్తమై ఆ అంధకారంలో కలిసిపోయివుంది. అంటే అంతపదార్థమున్నూ (Matter) యీ విశేషశక్తి మొదలైన చైతన్యమున్నూ (life) అన్నీ యేకమై ఒకటై పోయినవి. ఆ పరిస్థితి అలా వున్న సమయంలో సృష్టికి ముందు వుపక్రమించిందెవరంటే, సంకల్పమని ఆ ఋషులన్నారు. ఇది యెలాగ? సంకల్పం వేరు, మరొకటి వేరుగామున్నప్పుడు ఎవరన్నా వచ్చి 'సంకల్పమే ముందు సృష్టికి వుపక్రమించింది నేను చూశా'నని చెప్పితే ఆ మాటలు నమ్మి అవును అనుకోవచ్చు. కాని అన్నీ కలిసిపోయిన ఒకటే పరిస్థితి వుండగా సృష్టికి మొదలుపెట్టింది "భావమే"ననటంలో ఔచిత్యమేమిటని లేక.

సృష్టియెలా అయిందీ అనే విషయాన్ని యిలా చెప్పారు. "అసలు మొదటి అంధకారమయిన పరిస్థితే యిప్పుడు మనంవున్న పరిస్థితిగా మారింది" అన్నారు. ఇది ఆది అన్నారు. అయితే అప్పటి పరిస్థితికి బ్రహ్మమని హిరణ్యగర్భుడని పేరుపెట్టారు. Law of Indistructiability of the matter అనే ఇంగ్లీషు పదాలను వాడిన మీదట అతిసన్న అర్థం చెప్పినట్లయితే బాగా తెలిసేది. అలా అర్థం చెప్పటానికి యూరపులో "డాల్టన్" అనే మనువు పుట్టి వుటాల్సివచ్చింది. "అలా అంధకారంగావున్న పరిస్థితిలో—మహా చైతన్యశక్తి మేల్కొన్నది కాబోలు—ప్రాణం పోసుకున్నట్లుగా అయింది, తపస్సు ఆరంభించిన కొనసాగింపులే. అప్పటి ఆ పరిస్థితికి మనుషులు పేరుపెట్టినా అది ఒక పరిస్థితే గాని మనిషి గాని మనిషిలాంటివాడు గాని కాదు. ఇంతవరకూ అయోమయంగావున్న ఆ స్థితి తనను తను అర్థం చేసుకున్నట్టు, ఆ అయోమయాన్ని వదలివేయాలన్నట్టు, ఏదో తెలివితేటలు ప్రయోగించగలిగినట్లు, మార్పు కలుగుతున్నట్టు అనిపించింది. ఎవరికలా అనిపించిందంటే, ఆ పరిస్థితికి; కాదంటే దాన్ని యిప్పుడు వూహించే మనకు. అలా తెలివితేటలున్న పరిణత ఆ స్థితి కాలేం చెయ్యాలంటే అది చేయగలననే ధీమా కూడా కల్గింప జేసుకొన్నాయి. చైతన్యం, అహంకారం రెండూ అక్కడ కుదురు గట్టి నిల్చినవి. ఆ స్థితిలో కొన్నికోట్ల సుఖం, తృప్తి, శాంతి, హాయి కలిగివున్నట్టు, ఇంకొకవైపు ప్రేమ, ఆశ, యేమిటో తెలుసుకోవాలన్న ఆసక్తి అన్నీ వున్నట్టు, మరోవైపు మత్తు, నిద్ర, విస్మృతి మొదలైనవన్నీ వున్నట్టు తోచింది. వీటిని సత్త్వరజస్తమో గుణాలంటారు మనువు. వీటన్నిటిలో యిలా వున్నా యిన్ని విషయం ఆ స్థితికి తెలియటం మొదలెట్టింది కూడాను. అంటే ఆ స్పృహ అనేది దానికి ఒకటే వుందన్నమాట.

ఆ మనస్సుతో అప్పుడు ఆ స్థితి శబ్దాన్ని వూహించింది—స్పర్శ నూహించింది—రూపాన్నూహించింది. ఇలా యివన్నీ వూహించడంగానే ఆకాశం, గాలి, మంట, నీరు, భూమి అన్నీ ఆయా

ప్రోత్సహించిన యుగాలలో పుట్టినయి. ఇది నిజంగా మనం చూసి గా[illegible] కొనని ప్రాచీనముందుకొంది. అది బట్టి పేర్లు. వాటిని [illegible] పేరు పెట్టుకొన్నా మంచిదే. ఎలెక్ట్రాన్లు, ప్రోటాన్లు, న్యూట్రాన్లు, పాజిట్రాన్లు, ఇంకా, మెసాన్లు, అన్నీ- ఏమన్నా అనండి చిక్కులేదు. వీటిని సత్త్వరజస్తమో గుణాలతో కలిపి యోగాయములు, రూపిక్కల్లు, సహాయినీకవికారాలు కలిగించి సర్వాన్ని సృష్టించటం ఆ పరిస్థితే జరిపింది. ఇవన్నీ యిలా కావటం ఆ హిరణ్యగర్భునివి పేరు పెట్టబడ్డ అప్పటి పరిస్థితిలోని చైతన్య విశేషంవల్లనే. అప్పటి చైతన్యం ఒకటి యిప్పటి చైతన్య మొకటి కాదు. చైతన్యం అప్పుడూ యిప్పుడూ కూడ ఒకటే. ఆ చైతన్య శక్తి విశేషంవల్లనే యీ ప్రపంచం జరుగుతుంటటం. ఆ శక్తి భావమే. భావం సంఘటన వవుతోంది. "యథా భావం తద్భవతి."

ఇంతకూ చెప్పవచ్చే దేమిటంటే "భావం పుట్టిన తర్వాతనే సృష్టి మొదలైటిందనే మాట నిజమయితే భావమే సంఘటనకు మూలం అనే మాటా నిజమై ఈ తర్కానికి ముఖ్యంగా మనం వున్నామూ" అని.

సృష్టికి ముందరిమాట వటుంచి సృష్టితరవాతి సంగతులు గమనిస్తాం అలా పరిశీలించిచూస్తే భావంలో మొదలైన సంఘటన కొత్త భావాల్ని పాలుగా భావం, సంఘటన ఒకదానివెంట ఒకటి గుఱ్ఱపు పందెలాడినట్లు తేటతెల్లమవుతుంది. రాజకీయ ఆర్థిక సాంఘిక రంగాలలో యీ రెంటి పరస్పర మైత్రి నిరంతరాయంగా నడుస్తోంది. ఒకటి ముందు, రెండోది తర్వాత అని చెప్పే అవకాశం ఊహించిన మేర ద్వైవిధ్యంగానూ కనపడుతూనే వుంటుంది.

ఉదాహరణకు రాజకీయ సిద్ధాంతాలు మొదట పుట్టి రాజకీయాలు తరవాత కలిగినాయేమో చెప్పమంటే యేం చెప్పగలం? రాజకీయ సిద్ధాంతాలు యెప్పుడు పుట్టినాయో అప్పుడే - లేదా అవి పుట్టక ముందే - రాజకీయాలు మొదలైన సమాజ తిప్పలు రాజకీయాలవెనక లేకపోతే అసలు రాజకీయ సిద్ధాంతం అనేది కలిగేసిన అవసరమే లేదుగా. రాజకీయ సిద్ధాంతాలు కూడా రాజకీయాల్లో భాగమని అందుకే అనటం. ఒక రాజకీయపు సిద్ధాంతాన్ని అంగీకరించిన భావం అలా కోరిన ఫలితాన్ని పొందేమార్గం, దానికైన నీతులు, వీటన్నిటిని నడపాల్సిన యుక్తాయుక్తులు రాజకీయమైన వ్యాకృతాలు అన్నీ కూడా రాజకీయాల్లో చిన్న చిన్న భాగాలైన అంగాలు - అంటే అసలు వీటన్నిటిని కూర్చిన భావం మొదలయిన తక్షణమే తత్సంబంధమైన రాజకీయాలుకూడా సంభవించినాయని అనటం.

క్రీస్తుకు పూర్వం 507 సంవత్సరాల క్రింద ఏథెన్సు అనే గ్రీసునగరంలో ఒక చక్కటి నగరసంస్థ నెలకొల్పబడ్డది. ఆ సంస్థ కొంతకాలానికి చాలించినదే. కాని రోమ్ చక్కని పరిపాలనం చేసుకొంది. ఆ రోజుల్లో ఆ నగరవాసులు తమందరికి సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఒకరి నొకళ్ళు కనుక్కోకుండా అడ్డుచేసుకుంటూ నిర్ణయించేవాళ్ళట. ఈ గుణం ఇప్పటికి ఎన్ని సంస్థల్లో వ్యాప్తమై ఒకటి రెండు సంస్థల్లో అభ్యాసంగా వుండే పధిలను చూచినవాళ్ళకు తెలుస్తుంది. వాళ్ళు అలాటి ముఖ్యమైన సంస్థకు అంత బాగా యేం పదిపూట గలిగారంటే దానికి కారణం వాళ్ళ మనస్సుల్లో వున్న వాళ్ళ రాజకీయ ఆశయాలు. ఆ నగరం గొప్పదిగా పరిగణింపబడాలని కాంక్ష ప్రతి రక్త కణంలోన్నదే వాళ్ళ వరకు ఏథెన్సును వాళ్ళు అంతగా ప్రేమించేవాళ్ళు.

పెరిక్లీసు అనే ఆయన వ్రాసిన అప్పటి రచనల్లో ఏథెన్సు నగరాన్ని యెందుకు ప్రేమించాలి అనే విషయం విపులంగా ప్రచారం చేయబడ్డది. అతను వ్రాసిన ఒక చిన్న గ్రంథంలో నగరవాసులకోసం ఇలా వివరించబడివుంది: "దినదినం మీ దృష్టిని ఏథెన్సు నగరపు గొప్పతనం మీదనే కేంద్రీకరించండి. మీ హృదయం ప్రేమతో ఆర్ద్రమయ్యేదాకా చూడండి. ఈ నగరపు విస్తృతిమీద కీర్తి మీ హృదయంలో నవ్వనీయండి. ఈ రాజ్యం, గొప్పవారైన నగరవాసులచేత—తమవిధులు తెలుసుకొని, వాటిని నెరవేర్చే ఉత్సుకత కలిగినవారిచేత నడపబడుతోందనీ, ఇతరులతో వైరం కలిగినప్పుడు కూడా తమపరువు మర్యాదయినట్లయితే యెంత తలగంపు లనుభవించ వలసి వస్తుందో నిరంతరం మనస్సులో ధ్యానపడేటంతటి సమ్మాన్యులూ, విధివిశేషంచేత ఒక విషయంలో కాలజారితే దాని కారణంగా తమ దేశోన్నతికి పనికిరాకుండా పోయేటట్లు పరిస్థితి పాడుచేసుకోకుండా జీవితాన్ని త్యాగం చేయగలిగిన మంచివారులూ ఈ రాజ్యంలో వున్నారన్న విషయం జ్ఞాపకముంచుకొండి. మీ పవిత్రతచేతనే ఈ ఏథెన్సు రాజ్యం యింత గొప్పదై నిలుస్తోంది. మీ సౌరసత్వం, విజ్ఞానికి ఈ నగరపు కీర్తి." అన్నాడు. ఆ రోజుల్లో ఏ సాధారణపౌరున్నా ఎప్పుడూ స్వంతవిషయాల్లో కే మగ్నమవుతుంటే అతడ్ని యోగ్యులు విలువలు తెలియని ఒక అవివేకంగా లెక్కకట్టేవారు అని ఆనాటి చైతన్యంలోని వైశిష్ట్యం. సంఘజీవితపు కీలకం కోరేసినప్పుడున్న సాఫల్యం అంతటిది. ఇది భావం. ఈ భావం వాళ్ళల్లో వుండటం—ఈ ఏథెన్సు గొప్పది కావటం—గొప్పగావుతున్నకొద్దీ ఈ భావం తీవ్రతరం కావటం ఇది ఒక గుఱ్ఱపు పందెం. ఇవి ఆదియుగంలోని మాటలు.

కాలం గడిచినకొద్దీ సామ్రాజ్యాలలో గొప్ప గొప్ప రక్తలా అసలు రాజ్యసంస్థ ఎలా వుండాలో ఆ కాలంలో పెక్కు రీతుల ఎలా వుండాలో గ్రంథాలు వ్రాయటం మొదలెట్టారు. సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ లాటివారు, సిసరో, సెనెకా లాటివాళ్ళు వాళ్ళ వాళ్ళ భావాల్ని వదిలారు. రాజకీయాల్లో మార్పులు రావటంకూడా మొదలైనయి. కనుక, ప్రకృతికి మొదలైన భావాలపై పునాదులు కట్టి మంచి, చెడ్డ, సర్వోపయోగము దగ్గరా మనస్తత్వాల సహాయంతో నీతులు చెప్పటం ఆరంభించారు. ఇంతలో క్రైస్తవ మతం వచ్చింది. వీళ్ళ సూత్రాల ప్రకారం రాజ్యపాలకులు కొందరు వ్యామోహాలంకూడా జరిగింది. ముఖ్యంగా రోములో ప్రకృతి ననుసరించిన నీతిశాస్త్రం వుండాలనే పట్టుదల వుండేది. ఒక్క రోమనులుమాత్రం మనుష్యులుగా పరిగణింపబడేవాళ్ళు కాదు. ఎందుచేతంటే, మరేంకాదు. ఆ వాళ్ళని కొన్నాళ్ళు కనికి పనికిరా రన్నట్లు- ఇప్పటికీ కొన్ని దేశాల్లో ఒకరంగువాళ్ళకు ఇవ్వనట్టున్నాకే అంతే. ఇంతకూ ఆ సాధారణ విషయాల్లో తప్ప మిగతా విషయాల్లో Jus gentium, Jus naturale(రోమునగర శాసనం) ఒకేరకంగా వుండేవి. ఇవి కొందరు వేత్తల వాక్కుల ఫలితం; వాళ్ళ భావాల ఫలితం.

ఐతే కాలక్రమాన ఈ క్రైస్తవ మతప్రవక్తలు ఘనులై స్వార్థాలు చూసుకోటాని కుపక్రమించారు. తమకు ధనం యిచ్చే వాళ్ళకే, తమని పొగిడేవాళ్ళకే పాపపరిహారపత్రాలు అమ్మి వాళ్ళ పాపాల్ని నిర్మూలం చేస్తున్నట్టూ ఇతరుల వాళ్ళమీద శాపాల వరం వదులుతున్నట్టూ వుండేవారు. చివరకు రోమునగరంలో వున్న అత్యున్నత మతాధిపతి, ఇంగ్లండు వంటి రాజ్యాలన్నీ. యూరపులోని క్రైస్తవ రాజ్యాలన్నీ తమకు లొంగిపోవాలనే స్థితికి

వచ్చారు. ఈ స్థితి, రాజకీయవేత్తల్లో కొత్తభావాన్ని రేకెత్తించింది.

లేకపోతే మొదలైన ఆలోచనాపరులు తీవ్రంగా తమ మెదడులోనుంచి విప్లవాత్మకమైన ఆలోచనలు సృష్టించటం మొదలెట్టారు. మతం వేరు, మనుష్యులు వేరు అన్నారు. రాజకీయాలు వేరు మతసూత్రాలు వేరు అన్నారు. ఈ మతప్రవక్తలుచేసే పనులకు సహించలేక ఇంచుమించు అన్ని రాజ్యాల్లోని ప్రజలూ యీ మతాధిపతుల పోషిస్తుంటూ పైకి అవలేక లోపల దాచుకోలేక సతమతపడే వారు. ఫలితం యేలా ప్రజాబాహుళ్యంలో మెలకువ తెచ్చి సంఘటనలకు దారితీస్తుందో పరీక్షగా చూస్తేగాని దానికి కారణం తెలీదు. ఐతే యీ మాత్రపు భావాలకే చింతకాయలు రాలాయని దానివల్ల మాత్రమే యూరపులో పునరుజ్జీవనం వచ్చిందని అనటంలేను. చిత్రకారుల దగ్గర్నుంచి మతసంబంధమైన చిత్రాల్ని వదిలేసి, ప్రపంచంలో జరిగే సామాన్యమైన ఘట్టాలు రచించటం మొదలెట్టారు. ఆనాటి ప్రపంచంలో విజ్ఞానమెలా వృద్ధి అవుతోందో తెలియజేశారు. కోపర్నికస్ భూమిచుట్టే ఒక గ్రహమని కనిపెట్టాడు. కెప్లర్ గ్రహగమనాలకి లెక్కలు కట్టాడు. గెలీలియో అద్దాలయంత్రంతో ఆకాశంలో స్వర్గం చూపించాడు. అచ్చుయంత్రం కొత్త అన్నపూర్ణలా, అస్థిరమైన ఆలోచనాపరులకు అక్షయమై నిలచింది. కోకొల్లలుగా పుస్తకాలు ముద్రింపబడ్డాయి. సుమారుగా ఇదే మాత్రమే అంత విజ్ఞానం సామాన్యమానవునికి సులభసాధ్యంగా దక్కింది. దిక్సూచియంత్రం కనిపెట్టబడింది. తీరాన్ని పట్టుకొని నడిచే పడవలు, ఓడలు నడిసముద్రంలోకి వెళ్ళగలిగినాయి. కొలంబసు వెళ్ళి వెళ్ళి ప్రపంచపు కొత్త భూభాగాన్ని కనిపెట్టాడు. పోర్చుగీసులు ఇండియాకువచ్చి వ్యాపారంచేసి అంతూ పొంతూ లేని ధనం, మూటలు సంపాయించారు. ఇక యీ మతప్రవక్తలు చేసే దుండగాలు వర్ణించి వివరించటానికి కావలసినంత అవకాశం జనానికి దొరికింది. అంతే దాంతో మతంతో సిక్కమైపట్టిన మటి ఒక్కసారి లేచి బోర్లపడ్డట్టు క్రైస్తవమతం తల్లక్రిందులయింది. లూథర్, కాల్విన్, నాక్స్. ప్రతిపాదించిన భావాలు ఏకరంగా "ప్రొటెస్టంట్" మతాన్ని తెప్పించిపెట్టాయో చూడండి.

మార్టిన్ లూథర్ ఈ కొత్తమతాన్ని పెద్ద జెండాలను తయారుచేసి అన్ని దేశాలకు మళ్ళీ ప్రచారానికి పంపాడు. ఈ సత్యంతో ముఖ్యమైన చైతన్యంతో యూరోపులో మధ్యయుగం దాటిపోయి నవయుగం వచ్చింది. ఈ చైతన్యం ఆవిర్భవించటమనే సంఘటనకు కారణం మతస్థుల దౌర్జన్యభూయిష్టమైన సంఘటన అనవచ్చు. లేకపోతే అనవచ్చు. గెలిలియో తెలివి, కొలంబసు పరిశ్రమ, ఎరాస్మస్ తీవ్రభావాలు అన్నీ కారణమే అనవచ్చు. భావాలూ సంఘటనలూ అన్నీ కలగలసి ఈ మార్పు తెచ్చినాయి.

ఫ్రెంచివిప్లవం అనే సంఘటనకూడా చరిత్రాత్మకమైన సంఘటన. **అప్పుడు ఫ్రాన్సురాజ్యంలో ఓమూడుమూలల నుంచి వచ్చి ఉడుకులాడి తిరుగు**యాలు దుల్లినయి. ఈ సంఘటనకుముందు ఎంత గూఢమైన ప్రచారాలు జరిగాయో, మనసులోపల ఎన్ని స్వయంపాకాలు ఉడికాయో, ఎలాంటి భావతరంగాలు చెలరేగాయో ఒక్కసారి చరిత్రలు తిరగేసి చూస్తే తెలుస్తుంది. విప్లవానికిపూర్వం అధికారంలోవున్న కొద్దిమందికే అనేక వసతులు వుండేవి. మిగతావాళ్ళు దమ్ములకట్టుకూ శ్రమచేస్తూ బాధలుపడుతూ తక్కువవాళ్ళుగా చూడబడుతూ కొరమాల్లో బట్ట కారికేవాళ్ళు. లేమసింగ్ కోటల్లోలాగా గొప్పవారి విందుల్లో పారేసిన పదార్థాలు దక్కలేదు మాత్రమే తింటూ ఎండిన పెదవులు చప్పరిస్తూ, రాసుగాటి బల్లలు భూస్వాముల గుండెల్లోంచి దూసుకుపోతున్న టూహించి తూటాలు మిగిలేవాళ్ళు. ఇవి ఘటనలరూపాల్లో వ్రాసుకున్నా ఇవన్నీ వాళ్ళ బుర్రల్లోని భావపరంపరలని మరవవద్దు. ఈ భావాలకు రూపం కల్పించింది రూసో. వాల్టేరు రచనలు మనుష్యులందరికీ సమానహక్కులుండాలని సమానత్వాన్ని రాజ్యపాలకులు పాటించాలని వాళ్ళు చెప్పిన సిద్ధాంతాలు యీ బాధితుల బుర్రల్లో పీఠం వేసుకున్నాయి. అవే ఫ్రెంచి విప్లవానికి కారణమయినాయి. జరిగిన సంఘటన తలకాయలు దుల్లటం. ప్రజానీకంలో ప్రచండమైన 'ధిక్కారం' ఒక్కటే దానిబలమైన ఫలితం, ఈ ఫ్రెంచి విప్లవానికి కారణం రూసో వాల్టేరులు కాదనగలమా? లేకపోతే అప్పటి ఘనుల సామాన్యుల అదే వ్యత్యాసమా?......

1760–1850 మధ్య యూరపులో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇది ఒకే సంఘటన కాదు. అనేక సంఘటనలు. బ్రిటిషువారికి భారతదేశం మొదలైన వలసరాజ్యాలలో వ్యాపారాలు ముడిపదార్థాల దోపిడీ జరిగింది. ఇదొక సంఘటన. అవి యేలా వుపయోగించాలా అనుకున్నారు. ఇది భావం. ఇంగ్లండుకు తీసుకుపోయారు. ఇదింకో సంఘటన. వాటిని వుపయోగించేందుకు మేధావులు చాలా పెద్దపెద్ద యంత్రాలు కనిపెట్టారు. అవి తయారుచేసే వస్తువులు తిరిగి కాలనీలకుపంపి చాలా ప్రియమైన ధరలకు అమ్మేవాళ్ళు. ఇది లాభసాటిగా అవుతుంది. దీన్ని పురస్కరించుకొని ఒక కొత్త ఉద్యమం రేగింది - కొత్తభావం - ఇది రాబోయే రాజకీయ ఆర్థికరంగాలలో పునాదిగా యేర్పడింది. దీని అంతర్యమేమిటంటే ఎవరి ముక్కుకు వారు స్వలాభాన్ని చూసుకొని వ్యాపార వ్యవహారాలు నడుపుకోవచ్చు. స్వలాభాలన్నీ ఎంతవరకు పుచ్చుకోగలిగితే అంతవరకు పుచ్చుకోవచ్చు (Laissez faire policy)-విధానం పెట్టుబడి పెట్టటం - పెంపొందించి ఇతరుల పని చేయించుకోవటం – వచ్చిన లాభాలు అనుభవించటం. ఇలా యెందుకు ఒప్పుకున్నారంటే యంత్రాలు నిర్మించటానికి తగిన పెట్టుబడి పెట్టవలసివచ్చింది. ఆ యంత్రాగారల్లో కూలీలు లేక కార్మికులచేత పని చేయించుకోటానికి పెట్టుబడి అవసరమొచ్చింది. ఇంగ్లండులో వుండే రాజ్యవ్యవస్థ యీ మిల్లుల్ని నడిపే వ్యాపారి పెత్తనం చేసుకోలేదు. మిల్లులు నడవక తప్పదాయెను. ఈ పెట్టుబడి అనే దాని విలువ విపరీతంగా విజృంభించింది. యంత్రాలు నడపటానికి పెట్టుబడిదారి విధానం తప్పితే మరేదీ లేదనే పరిస్థితికి ప్రభుత్వం వచ్చింది. అంతే. దాంతో యంత్రాగారాలు పోటీలుపడి లేచినాయి. పత్తిరాటాలుపోయి ప్రచండమైన వనిమర్లొచ్చినాయి. వందలాది లోక్కసారి వడికి తయారుచేసే యంత్రం వచ్చింది. ఇనుము బొగ్గు కనిపెట్టబడి బగారు యంత్రాలు తయారు కాబడ్డాయి. అనేకమైన విద్యుచ్ఛక్తి ఉపయోగించి యంత్రాలు విస్తారం కూడా వచ్చింది. ఈ యంత్రాలు తక్కువ వస్తువులన్నిటిని తక్కువ చోటకు తీసుకుపోయేందుకు కావలసిన రవాణా సౌకర్యాలు కనిపెట్టబడ్డాయి.

ఈ పారిశ్రామిక విప్లవం వస్తున్న కాలంలోనే వ్యక్తిగతమైన స్వలాభాలు చూసుకోటానికి ప్రతి ఒక్కరికీ హక్కున్నట్టు జనబాహుళ్యంలో యెన్నబడుతూ ఈ భావమే పెట్టుబడిదారి విధానానికి దోహదమై వుంటుందని నా మతం. ఇంకా యీ విప్లవపు ఫలితం చిలవలు పలవలు వేసింది. ఆ మాటకొస్తే యీ విప్లవ ఫలితాన్ని తెలుసుకోవటమే ఒక విద్యావ్యాసంగమనవచ్చు. వ్యవసాయదార్లు భూములు, గ్రామాలు వదలి పట్నాలకు వెళ్ళి యంత్రాగారాల్లో పనిచేసి డబ్బు సంపాయించటం మొదలెట్టారు. గ్రామాలు వదలించినా పట్నాల్లో పదిమంది ఒకచోట కలిసి, తమ సాధకబాధ

కాలం దర్శించుకోవటం ఆరంభించాను. ఎవరి వాళ్ళ దగ్గర ... రాను రానురాను యంత్రాగారాలకు అధికారులైన వాళ్ళ కరకు చేతుల్లో నలుగుతూ దీనంగా నలిగిపోవటం దాకా వచ్చింది ముఖ్య స్వలాభం కోసం యజమాని నిరంతరం పని చేసే పనివాడి బాగోగుల్ని చూడగలడు? రోజుకు 18 గంటలుకూడా పనిచేసేవాళ్ళు. తమ బిడ్డల్నికూడా చేతులాడినంత తాము చేసేపనిని చూపిస్తుంటేవాళ్ళు. అమాయకమైన బిడ్డలలో వాళ్ళు చేసే యీ పనిని కనీసం చిరునవ్వుతో చూడగలిగే యోగ్యత ఆ యజమానులకు లేక పోయింది. మా స్త్రీ ఆలా చింతించేవాళ్ళుకారు. వాళ్ళు ఒకవేళ ఆలా చింతించినా అది మనుష్యులంతే పిల్లల్ని కదిలేకలుగాకూడా యంత్రాగారాల్లో యీలా వుపయోగింపబడవచ్చు అనే. మరి వ్యక్తి స్వలాభంకదా! ఒంట్లో బాగుండక పని వెళ్ళకపోతే నిన్ను తీసి పారెయ్యటానికి చర్య తీసుకుంటున్నామని యింటికి ఒక ఆజ్ఞాపత్రం వచ్చేది. ఇవన్నీ కార్మికులకు చాలా విసుగు కలిగించాయి. తమకు తాము ప్రత్యేకంగా ఆలోచించుకోవటం మొదలెట్టారు. పని చేసేవాళ్ళు—చేయించుకునే వాళ్ళు—రెండు తెగలయినాయి.

మార్క్స్, ఎంగెల్సు అనే మేధావులు సామ్యవాద సిద్ధాంతాన్ని లేవదీసి, కలిగినవాళ్ళు, కలగనివాళ్ళని ప్రజానీకాన్ని రెండు తెగలు చేసి, ప్రచారంచేశారు. ఇదొక ఉద్వృత్తమైన కొత్త భావం. ఆ కలిగినవాళ్ళు అలా ప్రవర్తించకపోతే యీ సిద్ధాంతము ఏదీ యిలా వచ్చేదే కాదేమో! ఘటనే భావానికి మూలం అనిపిస్తుంది!!

కొన్ని సంఘటనలు భావాల్ని కలిగించకపోవచ్చు. కొన్ని భావాలు అలాగే పుట్టినవి పుట్టినట్టు చచ్చిపోవచ్చు కాని యీ మార్క్సిస్టుభావం మూర్తీభవించిన 1917 నాటికి రష్యాలో విప్లవంగా ... జార్ ప్రభువు చేయాలనే యుద్ధాన్ని ఆపించి అతడ్ని పారద్రోలి క్రొత్తప్రభుత్వం ఏర్పడేదాకా జరిపింది. అంతటితో పోలేదు. లెనిన్ అనే అతను అద్వైత మార్క్సిస్టు సిద్ధాంతాలు చెప్పి ఆ కొత్త ప్రభుత్వాన్ని నలిపేసి మరొక నూతన ప్రభుత్వాన్ని నిలిపాడు. కొందరివాళ్ళని తీవ్రంగా శిక్షించాడు. ఉద్యోగాలు కాని, భక్తిగాని ప్రతివున్నవాళ్ళు కమ్యూనిజంను ఒప్పుకున్నవాళ్ళే. మార్క్సుప్రకారం బ్యాంకులన్నీ ప్రభుత్వం పుచ్చుకున్నది. పని వాళ్ళకు పైకంలో కాక పదార్థాల్లో జీతాలు ముట్టచెప్పటం సాగించారు. ఆఖరికి మొత్తం పొలమంతా ప్రభుత్వానికిచ్చివేయాలన్నారు.

దీంతో యెక్కడలేని దుమారం అంతర్గతంగా రష్యాలో రేగింది. ప్రబలమైన ప్రతికూల భావం మరొకటి పెను భూతమై కనపటం మొదలెట్టింది. భావుకుడైన లెనిన్ తమాయించాడు. ఈ ప్రతికూలభావానికి అనుకూలించే భావం ఒకటి చూసుకొని మళ్ళీ చిన్నచిన్న యంత్రాగారాలు యెవరివి వాళ్ళకు అట్టేపెట్టుకోమన్నాడు. ఎవడి పొలంలో పండించుకున్న పంట వాడిష్టం వచ్చినట్టు అమ్ముకోమన్నాడు. మళ్ళీ పైకం వినిమయంలోకి తేబడింది. మరి అయిపోయిన వనరున్న పాతకరెన్సీనోట్లకు విలువలుకట్టి కొత్త ప్రభుత్వంచేత [illegible]. 18 నెక్కడి కాపులచేత తీవ్రంగా సంక్షేమ కార్యక్రమం మొదలెట్టాడు. కాపుతో వున్నవాళ్లకు కష్టాలు తీరేటట్టూ పెంపులూ ... యివ్వటం దగ్గర్నుంచి మిలిటరీవాళ్లు తర్ఫీదు ఇవ్వటం ... జాగ్రత తీసుకొని కమ్యూనిస్టు ప్రభుత్వమంటే 1928 నాటికి ప్రజల్లో నమ్మకం కలిగించాడు. అప్పటికి, అతడు చెప్పేదేమి వింటామని, వినక అతడ్ని విధించుకోవటం నా చేసినవాళ్లను కున్నారు— ఇలా భావం ఘటన, ఘటన భావం అవగి పెనగి క్రింద పడి పొరపడి "ఇది కోడా గుడ్డా" అనేది ముందు ఏది వచ్చే అని తికమకపడే స్థితిని కల్పించి వుంటూ వున్నాయి!!

మనుషులో అనువుగా ఒప్పని మాటలు విప్పటానికి సరిపడనంత ఆధారం దొరకకుండా ... తీసుకున్నా అవలు విషయం అగ్రగణ్యంగానే వుంది. దానికి పక్క ప్రతి ఒక్క చేపలు అవుతున్నా బహుళ అవకాశం లేక—చలకలో దాన్ని గురించి చూడటం!!

మానసికం శారీరకమైనకం కాలేదంకా; పైగా పంటల కళమే. జనాభాలో చాలామంది మధ్యతరగతి వాళ్ళు. ప్రభుత్వం సామ్యవాద సిద్ధాంతాలు నేర్చింది. కార్మికులను కొంచెంనెంతగా కొన వాలుచేసే పనులు జరుగుతున్నది. సి. పు జీతాలు యేర్పాటు చేశారు. పనిచేసే గంటలు నిర్ణయం చేశారు. కార్మికులు నిర్ణీతమైన సెలవు దినాయించి పుచ్చుకొనేటట్లు చేశారు.

ఇక ప్రభుత్వం మార్గాంతరంతే సంక్షేమ కార్యక్రమాన్ని తలమునకగా ధరించటానికి మొదలెట్టింది. పంచవర్ష ప్రణాళికలు రచించి వెలువర్చటానికి ప్రభుత్వం సాగుతుంది. ప్రణాళిక ననుసరించి పెద్ద పెద్ద పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, ఫ్యాక్టరీలు మొదలైనవి ప్రభుత్వమే యేర్పాటుచేస్తున్నది. ధనవంతులు కూడా తమ స్వార్థంకొరకు పెట్టుబడి పెట్టి భారీ పరిశ్రమలుకూడా ఎక్కువ చెయ్యవచ్చుకాని. కార్మికుల నుంచి చెయ్యవలసిన కొన్ని చేసిన శాసనాలు తగ్గరాలని పాటించవలసి వుంది. ప్రభుత్వమే పిల్లలకు బడి. ఇల్లాళ్ళకు యిల్లు. రోగులకు ఆస్పత్రులు, వెళ్ళడానికి విధులు, వైద్యానికి ఉద్యోగాలూ అన్నీ కల్పించటానికి పూనుకొంది. ఒకపక్క వ్యక్తుల స్వార్థవ్యాప్తికి నిలుంచి, మరొకపక్క ప్రభుత్వం సామ్యవాదపరంగా నిలుస్తోంది. ఒకపక్క పెట్టుబడిదారి విధానం మూర్తిభవించివున్నా, మరోపక్క సామ్యవాదానుకూలమైన వనండీ—లేదా—సంక్షేమమైన రాజ్యాలుకూడా మనం—అని మూర్తిభవించి వుంది. ఇది ఒక కలగలపు వ్యవస్థ అవుతోంది.

ఐతే యీ వ్యవస్థ యిలాగే వుంటే చాలా? ఇంకేమీ అక్కర్లేదనగలమా? ఈ మధ్యతరగతివాళ్ళ గతేమిటి? వాళ్ళకి కావల్సినంత తిండి కావాలి, బట్ట కావాలి. తలదాచుకోవటానికి కాసింత కొంప కావాలి. పిల్లలకు చదువు కావాలి. శరీరంలో ఓపిక కావాలి. అన్నిటికంటే అతి ముఖ్యమైంది సాగుతున్న పరువు నిలవాలి. వీటి కోసం ఒక ప్రబలమైన సంఘటన జరిగేదాకా నోరు నొక్కుకు కూర్చుంటామా? ఏ సంఘటనకోసం? దానికోసం వేచి వుండటం? అలా అని యేంచెయ్యాలి? ఏంచెయ్యాలని యోచించగలిగే భావప్రకటనం. అనుకొంటే ఇప్పుడు ప్రభుత్వం తయారు చేసిన ప్రణాళిక అంతా భావమే.

ప్రణాళిక తయారుచెయ్యటానికి ముందు జరగాలి. భావం విభజించాలి. సుహృద్భావం ప్రజలో కలగాలి. అప్పుడు కర్తవ్యం విశదమౌతుంది. భావం అనే పునాదుల మీద కట్టిన సంఘటనకు విలువ యెక్కువ. వివిధ దేశాల మీద అనుభవం కలిగే సంఘటనకి శుభఫలితమే వుంటుంది. ఆలోచించి అనుభవించి అంతులేని ఆనందం పొందవచ్చునంటారు. అందుచేత ఒక దివ్యమైన ఘటన కావాలంటే భావం అవసరం.

ఎంత పంక్షేమకరమైన రాజ్యమే అవుగాక—జరిగే సంఘటనలు కొత్త భావాలను కలిగించటం—కొత్త సమస్యలు వస్తూ వుండటం మామూలు. సంఘటనలు మానేసి భావాలురాకుండా మానవా? భావాలు నశించేదెలా? సంఘటనలు జరక్కుండా యెట్లా? మహావేగంతో సాగిపోయే యీ విశ్వంకూడా ఘటనలకు అనుకూలంగా పోటుపోటుగా భావాల్ని, సంఘటనల్ని కలిగిస్తూనే వుంటుంది. అది తప్పదు.

గంగ: కాశ్యపి

శ్రీ శ్రీరంగం నారాయణబాబు

[ఒక గది ఆ గదిలో కాశ్యపి, గంగ. తిరుగుతూ గంగ అక్కడవుండే వస్తువులన్నీ సర్దుతూ వుంటుంది. కాశ్యపి కిటికీలోంచి ఆకాశంప్రక్క చూస్తూవుంటుంది.]

మొదటి రంగం

గంగ: ఎంత గొప్ప బహుమానాలొచ్చాయ్. కళ్ళు మెరిసిపోతున్నాయ్. రకరకాల చీరలూ, నగలూ, నాణ్యాలూ, చూస్తే కళ్లు తిరిగిపోతున్నాయ్ శ్రీ! యీ లోకంలో కోటీశ్వరులు ఎన్ని వున్నారో అన్నీ యిక్కడ వున్నాయి. కాశ్యపి అందంచూసి ఎవరూ ముగ్ధులు కాకుండా వుంటారా! నను ముచ్చటయినా స్త్రీ బాగుంటాను—వీటన్నిటిని అలంకరించుకుని అవుందిద్దును. మా కాశ్యపి అందాలే వేరు. ఏవి అక్కర్లేదా. స్త్రీ ప్రకృతికి ఒక్క శివగూడా కాపాడింది. ఎవడైనా పుట్టించాడో కానీ కాశ్యపి!...

కాశ్య: ఎందుకక్క ఆ ప్రమాదం అలా పిలుస్తుంటావు? కాస్త ప్రశాంతంగా నిలబడి ఆలోచించుకుంటూంటే.

గంగ: అప్రమాదం ఆ కిటికీదగ్గర నిలబడి ఆకాశంలో చూస్తూ ఏమిటి ఆలోచిస్తుంటావ్? వయస్సులో చిన్నదానివి, అమాయకురాలివి. ఓహోహో, ఎంతెంత ఎన్ని బహుమానాలు వంతగా నిన్ను వరించిందికి, యిల్లు నిండిపోయింది కొంచెం కలతో. రా, వచ్చి చూసుకో, నీకు వచ్చినవేవో—

కాశ్య: నాకు వస్తువులూ వద్దు, వాహనాలూ వద్దు చీరలూ వద్దు. సింగారాలూ వద్దు. నా మనస్సులో వుండేది వేరు.

గంగ: నాకు తెలుసును లేగాని, నీ మనసులో వుండేది—అది ఎన్నటికీ జరగదు. ఈ పిచ్చి పిచ్చి వూహాలన్నీ మానివేసి వచ్చి చూడుకో నీకు వచ్చినవేవో!

కాశ్య: వచ్చిన బహుమానాలన్నీ నువ్వే తీసుకో. నాకు ఒక్కటి కూడా అక్కర్లేదు. బహుమానాలకి మోసపోయి, స్వయంవరం నా మనసుకి వ్యతిరేకంగా జరిగేందుకు, నేనెంత మాత్రం అంగీకరించను.

గంగ: బాగుంది కాశ్యపి వరస. చాలా బాగుంది. రేపు స్వయంవరంలోకూడా ఇలాగే ఎంపికచేసుకోవలసి వుంటుంది నువ్వు. ఈ ముద్దు నీ మనసు పాడుచేసుకుంటున్నావు—నాకు తెలుసు. నీకు రాకూడని తలంపులూ, వూహాలున్నాయి. కలలు కొత్త పుట్టుకొస్తున్నాయి. అది నీకు తగదు. కానీ, నచ్చి చూసిచూసినా ... వచ్చాయి ఇంటిలో. ఆ బహుమానాలు పంపినవాడ్ని వరించవక్కర్లేదు మరేక్కడైనా నీకిష్టమైతే వరిద్దు గాక!

కాశ్య: వచ్చి చూసేందుకు నాకేం అభ్యంతరము లేదు కాని పంపిన వజ్రాభరణాలు బట్టి పంపినవారి అంతస్తు తెలుసుకోవడం కష్టం. విలువైన వస్తువులు అందమైన చీరలూ పంపినవారు, స్వయంవరంలో, పేదవారు కావచ్చు?

గంగ: అలా అనుకోవడం పొరపాటు. నీమీద అభిమానం ప్రేమ వున్నవాడే తన అభిమానానికి, ప్రేమకు చిహ్నంగా లోభం లేని బహుమానాలు పంపుతాడు. బహుమానాన్ని బట్టి అతనిలో నీకు ఎంత ప్రేమవుందో చిటికలో తెలుసుకోవచ్చు.

కాశ్య: అక్కా. నువ్వు పాతకాలపు మనిషివి. ఇంకా నువ్వు మీ వాళ్ళున్న లోకం ముందునుంచున్నావు లోకమంతా అభివృద్ధి చెందినా సంగతి నీకు తెలీదు. భాగ్యాన్ని బట్టి స్వయంవరానికి విలువకట్టి మోసపోయేది మన్నది ఎప్పుడో గుజారైపోయింది. సంప్రదాయాన్ని బట్టి మనిషి విలువ, అంతరంగం తెలుసుకుంటాం. అంతేగాని, పై మెరుగుల్ని బట్టి, బహుమానాల్ని బట్టి కాదు.

గంగ: సరే. ఈ మాటలకేం గాని, నా తల్లి, 'ఒక్కమారు వచ్చి చూద్దూ.' వృథాగా కాలం గడపకు. ఒక్కొక్కటే చూపిస్తూ ఎవరు పంపిందీ నీకు చెప్తా.

కాశ్య: ఒక్క మాటు మీదయితే చూస్తా— యోగ్యతల్ని బట్టి కాకుండా, సొగసును బట్టి కాకుండా. వచ్చినవన్నీ నాకు చూపిస్తావంటే - అన్నమాట తప్పకూడదు సుమా—నీవు బాలగారి నెత్తికెక్కవుగా అని నుగడికి. అన్యాయం చేయకూడదు సుమా? పాపం వస్తుంది సుమా!

గంగ: అపురూపమైనవి. అనన్యసామాన్యమైనవి, కళ్ళు తిరుగుతూ చూసినా తాఖుం లేని సుమదివరకు, ఇవి యింతవరకు నీకు వస్తుజాలం, చూడాలని వుంటుంది కాని, ఎందుకూ పట్టుచీరలు, ఖద్దరుచీరలు, గన్నేరు పువ్వులూ - చూసేం చూడకేం?

కాశ్య: బళ్ళకెత్తేందుకు తగినన్ని కానుకలొస్తే వాటినన్నింటిని చూసేందుకు యేన్నో యేన్నో కావాలికదా, దీనికేమైనా సాధనం కనిపెట్టావా?

గంగ: కోటలుగా వచ్చిపడ్డ యీ బహుమానాలన్నీ పొద్దస్తమానం నీకు చూపిస్తూ కూచుంటా ననుకున్నావా? దింట్లో మహా ఉత్కృష్టమైనవి ఒక్కొక్కటే ఎవరెవరు పంపారో అవి చెప్తా. అందులో నలుగురు తేలారు. ఆ నలుగురే స్వయంవరానికి అర్హులు కూడా. ఆ నలుగురికే స్వయంవర వేదిక మీద ఆసనాలు వేయిస్తున్నా. వారే స్వయంవరానికి రావాలి. మరెవరినీ లోపలకు రానియ్యం. అందుకే స్వయంవర మంటపం తలుపులన్నీ మూయిస్తున్నా, మూకలు మూకలు వచ్చి

వచ్చేకుండా. స్వయంవరమంటే చికారి సంతర్పణ కాదు. ఆ వలయుగాలో శ్రేష్ఠమైనవాణ్ణి నువ్వు ఎన్నుకోవాలి. ఇలు చూడు—ఈ ప్రముఖ క్షత్రియ వంశాలకు చెందిన ఆ శ్రేష్ఠ మహారాజులు పంపిన బహుమతులివిగో - ఇందులో ఎవరో ఒక్కరు ప్రభు దొక్కడే వున్నాడు. చూడు యీ చీరలు - కన్నుల పండుగగా కాస్తున్నాయి. పొద్దు పొడుపు వేళల్లో, సంధ్యాకాలంలో, రంగారి ఏరించిన వంటిపు మేఘం ముక్కల్లాగ ఎంత మెత్తన. చేతికి కూడా, యింత మృదువైన వస్త్రాలు దొరుకుతాయని నేననుకోను!

శాశ్వ: నిజమే అక్కా. పువ్వుల్లా మెత్తగా మేఘాలను మించిన సిరులు. కాని నాకు మాత్రం అక్కర్లేదు.

గంగ: ఆ మహారాజు పంపిన యీ రత్నాలతో చెక్కిన ధగధగ లాడిపోయే కిరీటం. ఈ కిరీటంలో ముందుకు పొడుచుకొస్తున్న ప్రకాశవంతమైనంత రత్నం నీవు ధరించినప్పుడు నీనుదుట బాలసూర్యోదయ శోభ లాలోపోస్తుంది. ఆ రాజుని నీవు వరిస్తే అయిదవ రెండు చందమామల శోభ దక్కుతుంది. నీ ముఖమే చందమామ. నీ ఫాలంమీద ఆ రత్నపు కాంతికి విస్తుపడి అందాలమామ ఆకాశంమీదికి రానులే. ఇంతకూ ఎవరికి కావాలి అంతమారంగా వున్న గాయుడి భామణుడు?

శాశ్వ: అక్కా, యీ కిరీటంలో పొదిగిన ఆ మహారత్నం ఏమి సూచిస్తుందో నీకు తెలుసునా? కర్కశత్వాన్ని సూచిస్తున్నది. కర్కశత్వంలో కాంతి — క్రూరత్వంలో ప్రేమ ఎంతుంటే ఏం ప్రయోజనం? మార్దవంగల మనస్సు నాకు కావాలిగాని, అమూల్యమైన రాళ్ళూ రప్పలూ నాకక్కర్లేదు.

గంగ: ఈ ప్రపంచంలో వున్న సిరి అంతా వచ్చి, నీవటువంటి రత్నాల నెపమై విలువకట్టడం కద్దనివారుంటారా? నీవాకకాలే పరీక్షబుద్ధి అన్నారు అందుకే.

శాశ్వ: ఏది వివాహమో, ఏది అవివాహమో, మీరంతా నిర్ణయించిన పరీక్షలు కాళ్ళతో తొక్కుకొని, నా జీవితం పాడుచేసుకోడం నాకిష్టం లేదు. కాలంలో మారుతూ వస్తున్న ఎవరి వ్యక్తిత్వాన్ని బట్టి వారు ఆలోచించి, నిర్ణయించుకోడం మంచిది. కాని—యింతకూ చందమామ తీవు నీకెం తెలుస్తుందిలే యిక.

గంగ: ఆహాహా—యి సమానం. గరుడపచ్చలు తాపి, అంచుల ఆణిముత్యాలతో ఎళాలంగకటేవ. బంగారపు పళ్ళెరంలో చంద్రవంకను మించిన కైజారును కానుకగా పంపెను ఒక మహావీరుడు. అతులతేజోనిధి, రణరంగమార్తాండుడు. సేనాధిపతులలో తలమాణికం వంటివాడు. పంపడంలో మరికి సౌందర్యానికి బానిసలై రాణుల రాజులూని స్త్రీలుండక పోవచ్చు కాని అధికబలశాలి! శత్రుతేజమే ప్రదంపమై మీరయి విరాని వరింపనికి కన్యక లుంటారా ఎక్కడైనా!—శాశ్వతి, ఏమంటావ్?

శాశ్వ: నిప్పులో స్వయంవరంలాగ, నాకైతే నా ఎరుకగా వున్నట్లూ, ఎందుకలా అనుకుంటూ అక్కా! సైనికుల్ని, సైన్యాధిపతుల్ని కూడా తెలుసు. తొందరపడిన మనస్సులు ధరించి అన్యమైనవస్తులు సాందించి వారింతే తిమును క్రౌరు

వుంటే. మానవత్వానికే బురఖా వేసి తమకు ఏ అపకారమూ చేయని పాటిపాదగాలను క్రూరంగా పీకుపెట్టి ఉగ్రరూపంతో, కాళికా నిలిచుని తాండవంతో, ఎంతమందిని హత్య చేసి, అంతమైలేటంగా ధూమధూమాన్ని కడిగితే వాళ్ళే, యోధులు విజేతలు, సైనికుడవ్వా, సైన్యాధిపతి అవ్వా. ఇంతకన్న భయంకర మానవత్వమంటూ వుంటుందా. ఇంతకన్న ప్రేతపతి వయం.

గంగ: "పతిమీద ఉన్నంతసేపే దీనికూడా ఉప్పు ఎక్కువ" అన్నాడు ఒకాయన. కాశీ! నీ మన సత్యం చెడింది. సృష్టిపుట్టిన దగ్గరనుంచి ఇంతవరకూ, ఎవరూ చెప్పని ఏవో ఆదేశాలూ అంటూ. సందని పంది, పదిని పందిగా చూడ్డం యీ కాలమాహాత్మ్యం అయిపోయింది. అందుకే అన్నారు వీడ్ని "ఉవిదలకు బుద్ధి పిశాచి పంచుగ ద"... సరె, నియమం. ఇం కొక్కటిమాత్రం చూడమ్మా! ఒకటేకాదు. కొన్నిరకాలు. దిగ్గింతాలూ పాకిపోయిన వ్యాపారంచేసే థప్పులు వీరులలో స్త్రీలు ఏవేవి అందమైనవంటారో వాటినన్నింటిని, అవీ వృత్తిచేసేవాటిని అపరిమితమైన ధనం వచ్చించి కాని, కొనని ఏ పిసి వ్యాపార పారంగతుడు ఒక కుబేరుడు.

కాశి: అక్కా, నన్నింక విసిగించకూ! నీవు అనుకుంటూన్నవన్నీ కూడా నిజంగా పుట్టతత్వంలోనే వుండిపోయినవాళ్ళ చెప్పేటట్టు. ఎంత పూర్వోత్తరము ఐనా కొన్నికాల పరిస్థితి నమ్మవగించి తినూ మూగుతూ సుఖపెడుతూ తన సుఖాన్ని చూసుకోనే మనుగడలోపమే ముఖ్యం ఎల్లప్పుడూ చూసుకోవాలి. మానసికంగా నేనింతెంతకూ పడిన కష్టాలు చాలు — కాకుంటే పంచుకోగలవారెవరూ లేరు. కంటికి కనిపించేది కాదది. నా గర్భంలో నిధి క్షేమాలున్నాయి. ఏ స్త్రీ గర్భంలో అయినా అంతే; తెలుసుకో గలగడం మామూన్యుల ధర్మం కాదు!

గంగ: కొన్నిన్ని చెప్పినా నే విసుగుకొందనం, నన్ను విసిగించడమే అవుతూంది కాని, లాభం లేకపోతూంది. ఇవా మానేస్తున్నాను. ప్రయోజనం లేదూ అని తెలిసికూడా అంతే చెయ్యడానికి ప్రయత్నించడం బుద్ధిమంతుల లక్షణం కాదు. నాచెల్లెలివి కదా అని అభిమానించే ధర్మబద్ధమైనదానివి గాబట్టి నాకంటె వయస్సులో చిన్నదానివి కాబట్టి బుజామార్గం చూపించడం నా విధి. ఇవా నిన్ను విసిగించను. ఈ ఒక్క విషయం మాత్రం చెప్పూ—ఇదివరకు చెప్పినవాటంతా నీకు వచ్చిపోవచ్చు - యీ కాని మాత్రం నీకు వచ్చితీరుతాను. నాకు చెప్పకపోవడమే యీతను విద్యాదన్న మాట.

కాశి: ఎవరి కర్మానికి ఎవరూ కర్తలు? ఇన్ని విని చూచినదాన్ని, యీ ఒక్కటీ విని చూడలేనా. చెప్పు.

గంగ: దేశమంతటిలోనూ ప్రఖ్యాతి వహించి, యీ కలికాలంలో కూడా పరమేశ్వరుడున్నాడని, నిదర్శనం చూపించిన ఆ పుణ్యక్షేత్రంలో, ఆ దేవాలయంలో అహర్నిశం అగమేసున్న పురుషుడు జీవితంలో ప్రధానంగా స్వీకరించి, ఎన్నెన్నో వింతో వెలిగించి గళలో, పరమేశ్వరునికి కట్టబెట్టిన వల్లువుప్పటులు, అతి పవిత్రమైనవని నీవు తరించాలనే సంపాదం ఒక అప్పుడు! పుణ్యపురుషుడు! పపందరీశ్వర రాజాలని రణపీరులని వ్యాపారస్తులని త్రిగప్రాయంగా చూచిన నీ మనస్సు దానికోసం ప్రాకులాడుతూందని విదితమైపోయింది. ఇవాం వర్జించినవారా వరాన్ని కోరకతప్పదు. అంచేత యీ అప్పుడుకు నన్ను, నీవు అర్పించుకోవాలి, ఇవా పరాణాల దూనా ధిప్పాతరి నా విన్నపము!

కాశి: అక్కా, యీ విశ్వమే దేవదేవుని ఆలయం. ఈ సృష్టి అయాన విలాసం. గతం, దివాలయం, విగ్రహాలూ మానవ నిర్మితాలు! అయినా, పరమేశ్వరునికి కట్టబెట్టిన పటువస్త్రాలు కట్టుకునే అర్హత, పవిత్రత నాలో లేదు. అయినా అర్పుడు కూడా నేనంటే ఎంత ఆశ. నా ఆలోచనలో అనంత కోటి జీవరాసు లున్నాయి. నా బ్రతుకంతా ధూళిలో నా మనసు పాతాళంలో. నా వునికి నా అందం, ఒక పాము ఏసెగ మీద మణి. నా బ్రతుకే నాకు అయోమయంగా తోస్తుంది యీ గోజుల్లో. నేను అక్కర లేనివారికే నామీద మనసు - మైనా — అక్కా ఒక్క విషయం మాత్రం విన్నదానుకోతరకంకోల మనుష్యులూ, వాళ్ళ వాకోసం పంపిన బహుమానాలూ అన్నీ అయిపోయాయా? అంతేనా. మరేం లేదు? నిజం చెప్పు!

గంగ: చెప్పుకోదగిన బహుమానాలూ, చెప్పదగిన మనుషులూ వచ్చిన భవగు చీరలూ, గన్నెగాదింపులు చూపుతే కల్పాంతం పడుతుంది.

కాశి: నీ మాటనే పరమప్రమాణంగా తీసుకుంటున్నానుమా.

గంగ: ఉండుండి కటికదగరకొచ్చి ఆ ఆకాశంప్రక్క, పంపిన తరి చేలపక్క చూసి ఏమిటలా ఆలోచిస్తూ వుంటావ్? నను నీ అక్కను. నీదగ్గరే ఎల్లప్పుడూ వుంటున్నాను. ఇంక ఆకాశంలో ఏముంది ఆలోచనకి?

కాశి: ఏ ముందా!!!—నీకు తెలియదు నీ అర్థంకాదు. నన్ను నువ్వు తెలుసుకోలేవు నీది వృత్తి ఆర్ద్రి వ్యాదయం. నాది ఘనీభవించిన స్థాణువు. మనిద్దరం అక్కా చెల్లెళ్ళం. అయినా ఒక్క విషయంలో తప్ప, అన్ని విషయాల్లో మన ప్రకృతే వేరు. భిన్న ప్రకృతి కలిగినవాళ్ళమైనా కలిసి వుండక తప్పదు. విధివిధాన మది అంతేకాదు—ఎద్దైనా ఫలించాలంటే—

గంగ: నే తెలుసుకున్నాను. నీ మనసులో వున్నది. కాని, అది ఎన్నటికీ జరగదు.

కాశి: తెలుసుకొంటే చెప్పు మరకా?

గంగ: ఆకాశం భూమి కలుసుకుని పరస్పరం ఆలింగనం చేసుకోవాలని నీ తలంపు అది ఎన్నటికీ జరగదు. ప్రళయం వేళ తప్ప.

కాశి: కలుసుకుని తీరుతాయి. అంతేకాదు—అక్కా, గంగా, ఆ ఆకాశం యీ భూమి కౌగిలించుకునే ముహూర్తం దగ్గరకొచ్చింది ఆ గాఢపరిరంభంలో నీవు గర్భ బిందువు అయిపోతావు. దీనికి పెద్ద భగీరథప్రయత్నం

అక్కర్లేదు. కాలం పరిపక్వమైంది. ఒక రకమైన ప్రతీకారమే—

గంగ: చాలమ్మా. నీతో వాదించి ప్రయోజనం లేదు. స్వయంవరానికి వేళ అవుతూంది. వచ్చినవాళ్ళు కలుగుకరి అయినా నీవు వరించినా వరించకపోయినా జరగవలసిన కార్యక్రమం జరిగి తీరాలికదా. పద. అలంకరించుకో......అ......నాకు తెలుసు—నువ్వెంగుకలంకరించుకుంటావ్—పోనీ, ఆలోచించుకో—వ్యవధి చాలదు.

తెర

రెండవ రంగం

(స్వయంవర మంటపంమీద, రాజు, సైన్యాధిపతి, వ్యాపారస్థుడు, అర్చకుడు సుఖాసీనులై ఉంటున్నారు)

గంగ: ఈ వచ్చిన మహానీయులని, మేము వేదికమీదకు రావటం కొంచెం ఆలస్యమైనందులకు క్షమాపణ వేడుకుంటున్నాను. స్వయంవర పత్రికలో మేము ముందే ప్రకటించాము. బహూకృతులు పంపినవారందరిలో ఉత్కృష్టమైనవి పంపిన వారిని మేమెంచి, వారికి ఆహ్వానాలు పంపుతామని, వారే స్వయంవరానికి వచ్చేందుకు అర్హులని. అందుకే మీ కలుగురికి ఆహ్వానాలు పంపడం జరిగింది. మీకు పరిచయం చేయవలసిన సమయమైంది. కాశ్యపీ. వీరు ఉత్తమ క్షత్రియ సంజాతులు, రాజాధిరాజులు. అఖండ కీర్తిశాలులు.

రాజు: ఈ అఖండ దిగ్విజయాన్నంతా జయించి పరిపాలన సాగించ ధురీణుడన్న పేరొందినవాణ్ణి నా రాజ్యాన్ని, నన్నూ మానవ ఎవరూ మించినవారు నా రాజ్యంలో మా కీర్తిని మాపి దిక్కుల విస్తృతమౌతుంది. సూర్యుని తేజస్సు నా కరవాల తేజస్సుకు బరాబరులిస్తుంది. పక్షులు వాటి కలుగుతల్లో మన పేరే ఉచ్చరిస్తూంటాయి. గాలి నా సౌందర్య గాథల్ని మంత్రం చదువుతూ వుంటుంది. నన్ను వరించినవారిలో ఒక్కరో, పట్టపురాణి అవుతావు! నీవు నన్ను వరిస్తే నిన్ను పట్టపురాణిని చేయటమే కాక, ఇంతవరకూ ఏ రాజూ చేయని చేయలేనిపని, గౌరవం నీకు చేయదలుచుకున్నాను. నిన్ను నా రాజ్యానికి మంత్రిగా కూడా చేస్తాను. అప్పుడు రాత్రింబవళ్ళు మనిద్దరికీ వియోగముండదు.

గంగ: కాశ్యపీ, స్త్రీ కింతకంటె గౌరవమేముంటుంది? అనుది అదృష్టమే కాక, మగవానికి చెలికాడు కాదు, పురుషునికి సాటి చేయ సుమా, అని మంత్రిగా నిన్ను నియమించ దలచిన యీ మహారాజు స్త్రీజాతిని ఎంత ఉన్నతంగా చూస్తున్నాడో కనుపించలేదా నీకు? వీరిని వరిస్తే స్త్రీ జాతికి మహోపకారం చేసినదానవవుతావు. మాట్లాడవేం... సరి, నీ మౌనానికి అర్థం నాకు తెలుసునులే. ఎవరి భుజస్కంధాలమీద రాజులూ రాజ్యాలూ కూడా ఆధారపడి ఉంటాయో ఎవరిని ఘనతేజం ప్రతాపాగ్ని యే శత్రు సమూహాన్ని భస్మీపటలం చేయగలదో అట్టివీరే అతుల తేజోనిధి సైన్యాధిపతి.

సైం. పతి: శోకసంతప్తులైన వారిలో ధైర్యం కలిగించి ఆహవ రంగంలో ప్రాణాలను ఆహుతి చేయగలిగే ధీరులుగా

చేయ్యటం నాకు తెలుసును కాని. రమణీయమైన రాగుల వ్యాప్తంలో పేమ రసలోలుపత్వం బాగా తెలిసినవాణ్ణి గాను. శత్రుసేనలనున్న ఆహవరంగంలో వ్యూహాలు విచ్ఛిన్నంచి, విజయాన్ని సాధించగలను కాని, మనోహరమైన రమణీయమణుల హృదయసామ్రాజ్యం గ్రహించి, స్వయంవరాలలో జయం సంపాదించడం తెలీదు. ఈ రాజులూ, మహారాజులూ మామీద ఆధారపడి వుంటారు. రాజులూ, రాజ్యాలూ పోయి ఏనాడో అయింది. పరిపాలన సైనికాధిపత్యం హస్తగతమైంది. వారి అధికారాన్ని తోసిరాజని, సైనిక పరిపాలన తీసుకొచ్చాం. మా పరిపాలన క్రమం నియంత్రణం. తిరుగులేనిది. నామాట శాసనము. ప్రజలు పిపీలికలు. ఎదురు చెప్పి ఎవ్వరూ బతికి మనలేరు. నన్ను వరిస్తే నిన్ను రాణిని సైన్యాధికారిణిని చేసి నేను నీకండ సైనికుడనై తిరుగుతాను. నీ పూలమాలకోసం నా కంఠం పరికరం మీ ఎదురు చూస్తున్నది.

గంగ: ఈ లోకంలో తేజస్సూ, క్షాత్రతేజం కలుసుకోవడం కడు అపురూపం. మీ రిద్దరూ ఒకరినొకరు వరించుకుంటే నక్షత్రాలు తెలిపిన దారుల, పసును తెరిచి కత్తి పాణిగ్రహణం చేసినట్లు వుంటుంది. శత్రుకర్మాన్ని దబిమారిన విరఖడ్గానికి తేనె పూత పూసినట్టుంటుంది. కఠినమైన కరవాలానికి పరిమళాలు విరజిమ్మే పుష్పాలుమగ్గి. పుష్పాలతో చేసిన ఒరలా వుంటుంది. కరవాలి కఠినం, పుష్పాలాటి మృదుత్వం, కలసి వుంటే, సామ్యత జనిస్తుంది. మాయమాటాడక వీరిని వరించి సుఖపడు. ఎం ముఖం దాచుకున్నావు? పరిలే. ఇక్కడ గంగానాని చేయిందగనా నీ చేతి నా పని? కొంచెం మోజు పడితే ప్రయోజనం వుంది? ఈ భూవలయంలో యీయన వ్యాపారసంస్థ లని కళింగాని, పట్టణాలుగాని లేవు. ప్రపంచాని కంతటికీ ధనవంతుడని పేరొందినవాడు. రాజుల కన్నా సైన్యాధికారులకన్నా యీయనకున్న పేరి ప్రభల బంధనంరాలు. ఈనాడు ప్రపంచంలో అది చేయలేని పని లేదు సమస్త మానవులూ దీనిని పేకరించుకోవడం, దానిని పచ్చుకోవడమే జీవిత పరమావధిగా తెలుస్తున్నారు. యీ కుబేరుని వరించి ఎవరేని సౌఖ్యాన్ని గౌరవాన్ని సంపాదించు.

వ్యాపారి: మాబోటివారికి ఎంత ధనమున్నా గణనకు రాదు. ఎంచేత అంటే, అనాదిగుండి రాజులే ధనాఢ్యులని, లోకానికి ఒక గుడ్డి నమ్మకం. ఈ భూవలయాన్ని యేలిన రాజు సైనా, పెంచవస్తే సుళువుగా కొనేయగలను. నా దగ్గర అప్పు తీసుకొని రాజులూ, ప్రభుత్వాలూ మద్యపైనా లేరు. మామంచి ప్రజలకి ఎంతో సౌఖ్యం జరుగుతున్నది. ప్రతివారికీ కొంతని వని, అక్కర్లేనివి, దేశదేశాల్లో వున్నవి తీసుకొచ్చి, ప్రజల సౌఖ్యానికే పాటుపడుతున్నాం మేము. అయినా అన్ని వర్గాల వారికి మేమంటే కంటకోప. ఎవరిదృష్టి వాళ్ళదేసి, ధనమూ రించటం ఎందుకో తెలీగానే, మా వృత్తి పేరం చేసి, మామంతో తెలివితేటల్ని వినియోగించి, ధనాన్ని ఆర్జిస్తున్నాం. మమ్మల్ని చూసి మా ధనాన్ని చూసి, సహించక, అన్ని వర్గాలవారూ కూడా, మమ్మల్ని నిందిస్తారు. నిందించిన కొద్దీ పెరి

మనుష్యుల్నే నడిపేంది ఎంతటి సౌందర్యమైనా నాకు లోకువే. ఆక్షేపించింది పన్ను నీకెం అర్థంతరం కలుగదు—నన్ను వరించేందుకు. నన్ను వరిస్తే నిన్ను భూమిమీద నడవనివ్వను. ప్రేమ విహంగాలమై, ఎప్పుడూ కూడా ఆకాశంలోనే ఎగురుతుంటుందాం. ఉదయాన్నే ఢిల్లీలో కాఫీ తాగి, లండన్లో గంటకి జపాన్లో పోలో ఆట ఆడి తరలించి. ఒంటిగంటకి హైవాల్లో టిఫిన్ తీసుకుని, నాలుగ్గంటకి పారిస్లో టీ, ఆరుగంటలకి స్విట్జర్లాండ్లో వాహ్యాళి జరిపి. రాత్రి డిన్నర్ ఇంగ్లండులో తీసుకొని, అమెరికాలోని ఆకాశ హర్మ్యాల్లో పవళించి. ఉదయం కాఫీ మళ్లా ఢిల్లీలో పుచ్చుకుందాం. రోజుకో సామ్రాజ్యం. నిత్యకాల పంటలు గనులు, కాల అనుభవాలు నా వ్యాపార సంస్థ తరఫున, నిన్ను కార్యదర్శిగా కూడా చేస్తాను. నా గురించి చెప్పవలసిన దేముంది? అందరికీ తెలిసిందే — తెలియని వాళ్లుంటారు కాని. అంచేత నీ నిర్ణయం ఆలోచించుకో!

గంగ: స్త్రీ అన్నదానికి యిది చెల్లదు కాబోలు. లోకంలో ఉండే మహానుభావులందరిలోనూ ఏర్చి కూర్చి స్వయంవర మంటపం మీద కూర్చోబెడితే ఒక్కరు కూడా ఎన్నుకోదగిన వ్యక్తి కారు. అధికారంలో, అందంలో, వీరిని మించినవారు లేరు. వీరి వద్దకు పోతే నాకేదో, మానసిక ఆరోగ్యం పాడవుతుందేమో. కాని ఆలోచించగా నాకొకటే స్ఫురిస్తోంది ఇంతమంది మహానుభావుల్ని వదిలి నీవు యీయన్ను వరించి నగుతావు. ఇతన్ని ఇంతకంటే అంతంటూ ఉంచను. అంతటిని కాలాన్నే నిత్యవసంతం ప్రాయంలా ఉన్నావని నిర్ణయిపోయింది. ఈయన నదన ఎల్లప్పుడూ పరమేశ్వర నామ స్మరణ స్ఫురిస్తుంది. ఈయన మాటల్లో పరమేశ్వర విగ్రహం కంపించి వుంటుంది. ఈయన చేతులు ఆ నగరపు శివతో పవిత్రమయ్యాయి. ఈయన ముఖవర్చస్సు యీ లోకానికి చెందని, అనన్యసామాన్యమైన బ్రహ్మవర్చస్సు. ఈయన్ని వరించి నీ జీవితం పునీతం చేసుకో. వరాన్నాశించి నడ్డికి వేసుకో. వేయి దండాలు—యీయన కొలువులో..

అర్చ: ఎన్నాళ్ళు ప్రతీక్షించినా యీ బతుకు సార్థకం కాదు. ఈ విశ్వ సంపదలు తీసికోలు. అందుకే శివపూజ ఉత్సవమూలన్నారు. ఈ అనంత భోగభాగ్యాలన్నీ కూడా మనస్సుకి లంకెలు. కనుపడే మిటలికి ఉత్తే ఎన్నెన్నో జన్మలెత్తి పుణ్యం చేస్తే గాని మానవజన్మ ఎత్తడం దుర్లభం. అందుకే నాగ్తి...ఎన్నో నోములు నోచి కాని నోచుకుగా యీ నరజన్మ...అన్నారు. అందుకే—మానవ జీవితాన్ని ఆ మహాత్ముని సేవలో గడిపి కొంతలో చిరి బ్రహ్మపదార్థాన్ని కైవసం చేసుకున్న మనీషుల్ని. నా జీవితాన్ని ఆ జగద్రక్షకుని ఆలయానికి—ఘంటానాథంగా నార్పను. గంగా పద్మినీ మైన నా వాక్కు నీ ఆయన కళ్యాణం చేసుకున్నాను. ఆ పరమేశ్వరుని సేవ చేసి ప్రతిదినం ఆ పరాత్పరుని విగ్రహానికి పట్టు వస్త్రములు కట్టే పవిత్రమైన హస్తాలు నీ కరగ్రహణం చేయడానికి ఉవ్విళ్ళూరుతున్నాయి నీవూ నేనూ కలిస్తే ప్రకృతి పురుషుడూ కలిసినట్టన్నమాట. పరమేశ్వర సంకల్పం యీ తీరిందన్నమాట. మానవుని గుణగణ మహిమార్థాన్ని సాధించిందన్నమాట సి గ్రహించా. ఇహంలో అందు చూపిన యీ మహానుభావుణ్ణి, ఎప్పుడు తృణప్రాయంగా చూశానో అప్పుడు నన్ను వరించి తీరుతావని. నీవనుకున్నది యథార్థం. భక్తపరాధీనుణ్ణి. భక్తపారిజాతుణ్ణి నమ్మినవారికి యథార్థం అస్థలా కనబడుతుంది. అందుకే యిందర్ని దాటుకుని, దగ్గరకొచ్చావు కులసతివంటూ! (స్వయంవరమంటపం తెరపు పెద్దగా చప్పుడై ప్రజ్వలుతుంది. కర్షకుడు ప్రవేశం. అందరూ నివ్వెరపడి మోగి వచ్చారు.)

రాజా: తలుపులు పగులగొట్టి కళాకాంతులు లేకుండా, బక్క చిక్కి దొంగలా ప్రవేశించావు. ఏదేవ్వరో మాపు కొను దొంగలా ఉన్నావు. స్వయంవరానికి వచ్చావా! దొంగతనానికి వచ్చావా!

రైతు: దొంగవాడో, దొరవాడో లోకం తెలుసుకుంది, రాజావారండి కూడా. సంఘంలో దొంగలు మీరో నేనో అంతా తెలుసుకున్నారు. నా రూపం యీలాగుండటంకు మీరంతా కారకులు. పై రూపంలో ఏంలేదు. లోపల వుండాలి కాని. దొంగలు వేషాలు మారుస్తారు—నాకేం గర్జ.

సై. పతి: ఒంటినిండా కప్పుకొనేందుకు బట్టయినా నీకు లేకుండా బక్కెమీ వాలూ - పిల్లి గడ్డమూ—కళ్ళలో కన్నీరుపుస్సలూ, చేతిలో కొడవలి—నీ వెందుకొచ్చావు—స్త్రీ అంటే పంచన చేరదామనుకున్నావా!

రైతు: అవును. భగవంతుడు పుట్టించి పెంచితే. పెళ్ళాణ్ణి చేస్తే, కారణం లేకుండా కుత్తుకలుకోస, పేగు తెమ్మన్నావేంది. ప్రభువైయ్యిందికి, కత్తులూ కటార్లూ మీకు ఆయుధాలు. పుట్టలు పుట్టేచోట గట్లు వేసి కొయ్యకి కొడవలి ఫలసాయాన్ని కోసి మీ అందరికి అన్నం పెట్టే కాపానేం! మా ఆయుధం ఇది మీ ఆయుధాలు వణికేంతకి, నా ఆయుధాలు సంఖ్య పెరిగింది. కాలం మారింది కాచుకోండి.

వ్యాపా: పెద్దలతో మాట్లాడ్డం నేర్చుకో. ఫలసాయంతో బాగా పంటనిచ్చేది భూమైనా వుంటే, నాతో అప్పు మాట్లాడుకుందికి వచ్చావా యిక్కడికి? భుజంమీద ఆ నాగలెందుకు? భూమి గాయ ఏమిటి?

రైతు: అవును, భూమిని, ఆయుధంగా వాడాను. ఇంతవరకూ రాయి రప్పతో నిండి పంటకు పనికిరాని బంజరు భూములన్నిగున్ని ఫలప్రదం చేశాను. ఇప్పుడు ప్రాణువులైపోయిన మీ వ్యాపారాలు, గొప్ప, ఔన్నత్యంతో పెరిగిన మురికి కొంపలూ పేదగాపులు రక్తంతో పిచ్చిగుంట చేసుకొన్న మీ జీవితాలు, మీ వ్యాపారాలు, మీ మనస్సులు గున్ని కష్టపడి నా శరీరంమీద పాటుపడించిన చేయితో తడిపి సేద్యం చేసి, న్యాయం పండించేందుకని, నాగలికూడా తెచ్చా. ఇప్పుడర్థమైందా!

అప్పు: ఏం పెద్దగా చూడా, కష్టజీవి కార్మికుడా నీవు—ఇలాగ మా సర్వస్వాన్ని అతిక్రమిస్తున్నావు కాబట్టే, అతిక్రమించి పెద్దకి చిన్నకి తెలిసినవాడిలా కాయకూతలు కూస్తున్నావు కాబట్టే, యింత పంట పండిస్తున్నా నీకు

అన్నం లేకుండా చెయ్యడానికి ఉన్న యీ పాపాల కర్మ ముఖాన్ని చూపిస్తున్నాయట. జాగ్రత్తగా మాట్లాడకపోతే శాపం పెడతా. జాగ్రత్త.

రైతు: పూజారిగారూ, దేముడు పేరు చెప్పి మీరు చేస్తున్న వ్యాపారం, దగాచూసి ఉన్న నమ్మకం కూడా దేముడిమీద అందరికీ పోతూంది. మనుష్యులకు ఆకలి వేస్తుంది. అన్నం కావాలి. గుడిలో ఉన్న రాతిబొమ్మకి భోజనం కావాలని, భోగాలకి కావాలని మనుష్యులకు ఉపయుక్తమైన భూముల్ని దోచిపించి దేవుడిపేర రాయించుకుని భూములమీద వచ్చిన ఫలసాయమంతా దిగమింగి, కటిక పొట్టతో, మమ్మల్నందర్నీ ధిక్కరిస్తూ ధనంతో మీ యిళ్లు నింపుకుంటున్నారు. శరీరం కంటే ప్రాణం కంటే మనుష్యుడి కంటే అతి పవిత్రమని ఏది అనుకుంటున్నామో దాన్ని వ్యాపార వస్తువుగా, చేయడం కంటే పరమపాపం లేదు. మీ ముఖం వాస్తే పుణ్యం కాదు—పాపం వస్తుంది.

సంఘ: కర్షకుడివి పిలువబడే మూర్ఖుడా, నిన్ను నడుస్తున్నాడు ఎక్కడికి? వ్యవసాయమంటే విధిభాగోతి మరచిపోయావా? కళ్యాణమంటపం అంటే రావ్వాయి అనుకున్నావా! తలలు పుర్రె బద్దలుకొట్టి దొంగతనంగా యిక్కడ ప్రవేశించి వంగుడు యిక్కడున్న పాయంతులైనవాళ్ళ నీకేమి శిక్ష విధించుదామూ అని ఆలోచిస్తున్నాను. నే 'హుం' అంటే నీ ప్రాణాలు ఎగిరిపోతాయి. నిజం చెప్పు. నీ విక్కడకెందుకు వచ్చావో—నీకుండే అర్హతేమిటి యిక్కడికి రావ్వేందుకు?

రైతు: నాకు కలిగిన ఉపాయాలు నేనూ పంపుతున్నాను; రమ్మంటుంటారేమో అని చూసేను. పైకి నిలబడ్డా, పిలుస్తారేమో అని. పిలవలేదు సరేకదా, తలుపులు కూడా మూయించారు. స్వయంవరం కాలం మించిపోతున్నాది కదా అని తలుపు బద్దలు కొట్టుకుని వచ్చాను. శిక్షనో నేను అనుభవించి. శాపాన్ని రక్షించేది నేను. నాకంటే తగినవాడు యీ స్వయంవరానికి యిక్కడవాళ్లలో ఎవరూ లేరు.

సంఘ: (పకపక నవ్వుతూ) మాటకి లేనివాడా! అందాకి దిక్కి బొమ్మ. చదువులేని బంజరాయివి. నీవు పంపిన జిమీటూ, ఉపాయాలుండం నాకు తెలుసు. ప్రభువులు, సామంతులు వీరండే. అమరలోకంలో లేని ఆభరణాలు, ఇంద్రధనుస్సు వింటిన కిరీటాలూ, అణిముత్యాలూ, దేవతస్త్రీలకి లేని వస్త్రాలూ రత్నఖచిత కిరీటాలూ మీరంతా పంపితే, ఖద్దరు చీరా, గడ్డిగా పూవులూ పంపిన మహానుభావు డీయన— అవును మహానుభావా. నీకంటే, అన్నిలోకంలో ఎవరి కంటుంది? మహాప్రాయుడా, వెళతావా? ఇక్కడనుంచి వెళ్ళవా?

రైతు: వెళుతున్నాను. కాని, శాస్త్రితో ఒక్కమాట చెప్పి మరీ వెళతాను. అలా చెప్పకపోతే వెళ్ళను. ఇంతకూ వరించేది ఆమె కాని నీవు కాదు కదయ్యా. నీకెందుకీ కడుపుమంట?

సంఘ: అష్టదిక్పాలురూ, గంధర్వులూ, కిన్నెరులూ అయిన యీ మహామహుల్ని వరించని శాస్త్రి నిన్ను వరిస్తుందా—

రైతు, శాస్త్రీ నన్ను నీవు తెలుసు. నన్ను నాకు తెలుసు. కాని యితర లోకాలకి తెలియదు. నాకోసం నీవు పుట్టావు. నీకోసం నేను దిక్కు గాడిన్ని రసమూకాలిన పొట్టలో, ఎముకలు విరిగి, నరాలు తెగి, గుండె స్తంభించేటట్టుగా, ఎల్లప్పుడూ శ్రమ పడుతుతున్నాను. నీకోసం తపిస్తున్నాను. శిల్పమై మానవులు చేసే ఆకారాన్ని ధరిస్తూ ఎండిపోయిన కృషిలా నిల్చున్నాను. ఒంటిగా, నా ఆశే నాకు తోడు వనవన మానవకోటికి నీ చేసే న్యాయం పాటించనిది. నా అన్నం తింటూ తింటూ కూడా నా మీద ఒక్క అభిమానం గాని, గౌరవం గాని, ప్రేమ గాని లేవు. నా కన్నీరు తెగు. నా పాటిటి అన్నపూర్ణవవి, నీవూ నేనూ, కలిసుంటే నా కింత అన్నం పెట్టి పోషించమని నేను ప్రార్థించి వేడుకుంటున్నాను. మన కళ్యాణం లోకకళ్యాణం అవుతుంది. అనాదినుంచీ, నా కళ్యాణం చేస్తున్న నాదివుంటుకు శిక్ష అవుతుంది నా వివాహం. నన్ను నీవు సుఖపెట్టావు. నిన్ను నేను సఫలీకృతిని చేస్తాను. ఎన్ని జన్మలనుంచో నీ చేస్తున్న తపస్సు యీ నాటి ప్రమోద ప్రజారాజ్యంలో జరిగి తీరుతుందని నాకు నమ్మకముంది. దీనికి అంతం కలిగించిన వాళ్లిందరూ ఉపాయులైపోతారు గాని మన పెండ్లి ఆగిపోదు. నిన్ను ప్రతిమాలుకుంటున్నా. తరువాతి నీ చిత్తం.

సంఘ: ఛీ! మూర్ఖుడా!

శాస్త్రి: అక్కా, వారి సేవనకు. నేను నా జీవితం సఫలమైంది. నా నోములు పండాయి. నన్ను సుఖపెట్టి, నా గర్భాన్ని ఫలింపచేసేందుకి యీసవాడు నాకు దొరికాడు. నేను భూమీ ఆకాశం కలుసుకున్నాయి. అధికుడూ సామాన్యుడూ స్వాతంత్ర్యం పలించింది. ఇదా యీ భూమికి రాజులు రైతులు. నిరాడంబరమైన రైతురాజ్యం వచ్చేస్తూంది. యిది కలికాలం. నలాటి నాతో బాటు మీరంతా కూడా ఆశీర్వదించి ప్రార్థించమంటాడు.

సంఘ: ఎంతపని చేశావు! ఈ పశువును వరించి నీకూ నాకూ వుండే రక్తబంధుత్వాన్ని మంటకలిపావు. ఇక నుంచి భ్రష్టురాలివి నీవు నా పాదదాసివిగావు. నేను క్షమించకపోతే నీ శాపురం అద్యాపన్నము అని అవుతుంది. నేను సంగమం. నేను మీ యిద్దర్ని శపిస్తున్నాను. నేను మీ దగ్గరుండను. మీకు కనుపించకుండా దూర్గ్యముఖంగా పోతాను. మీరు వచ్చినా దివినుండి దిగిరాను ధునికి.

శాస్త్రి: అక్కా, ఆ శాపాలు పట్టిపోతాయి. నువ్వు అలిగి వెళ్లిపోతే అంతర్యామంలో నా సంసారం చట్టబంధనం అవుతుంది. దగకోకు పూర్వకాలం కాదిది—శాస్త్రికి దిక్కుండి దిక్కులో నిర్బంధించడుకు. విజ్ఞానయుగం ఇది. మనిద్దరికీ పెళ్లి అయినా, ఎక్కడా దాగినా జాడపట్టుకుని మా దగ్గరకు నిన్ను తెచ్చుకోగలం. అప్పటికి నీవు కూడు లక్ష్యం కావా, నీ లాంటి దాన్ని మా ఆకలి పంచిపెంచేందుకు, మా దాహం తీర్చేందుకూ, మా కష్టాలు బలపడే గుడూ, మా బుద్ధి కుశలతకృతింగా నిన్ను తీర్చిదిద్దుకొని నా సౌఖ్యం స్త్రీత్వం సంపాదించుకున్నాను. నీ వెక్కడికెళతావో చెప్పు. నమస్కారం

ద్వితీయ ప్రణాళిక నేర్పిన పాఠాలు

శ్రీ బులుసు వేంకటసుబ్బారావు

భారతదేశ చరిత్రలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కలిగినంతటి మహత్తరమైన ఆర్థిక చైతన్యము ఇప్పటివరకు ఎన్నడు కలిగి ఉండలేదని చెప్పవచ్చును. ఈ ప్రణాళికలో అనేక దోషా లుండవచ్చును. ఆశయాలు అనేక రంగాలలో నెరవేరక పోవచ్చును. కాని ప్రజలలో అది ఒకవిధమైన నూతన చైతన్యాన్ని తీసుకువచ్చింది. దేశముయొక్క పురోభివృద్ధి కార్యక్రమాలు, జటిలమైన ఆర్థిక సమస్యలు, వాటి పరిష్కారమార్గాలందలి వైవిధ్యం, ప్రభుత్వవిధానముయొక్క సాఫల్యవైఫల్యములు, క్రమక్రమంగా విస్తృతమౌతూన్న ప్రభుత్వరంగ వ్యవహారాలు, ఇవన్నీకూడా సామాన్యప్రజల ఆలోచనలలో, సంభాషణలలో, వివాదాల్లో స్థానం సంపాదించుకొన్నాయి. "మనదేశపు పురోభివృద్ధి విషయం ప్రభుత్వం చూసుకొంటుంది మన కెందుకు?" అనే ఉదాసీనత్వం పూర్తిగా అంతరించిపోయింది. దేశపు ఆర్థిక వ్యవహారాలలో వారెక్కువ ఆసక్తిని కనపరుస్తున్నారు. రాజకీయాలు ఆర్థిక పరిస్థితులపై ఆధారపడుతున్నాయి. ఒక రాజకీయ పక్షాన్ని ఎన్నిక చేసేటప్పుడు, వారి రాజకీయ ఆశయాలనుబట్టిగాక, ఆ పక్షపు ఆర్థిక కార్యక్రమాలనుబట్టి ప్రజలు తమ నిర్ణయాలను స్థిరపరచుకొంటున్నారు. ఆర్థిక సమస్యలు ప్రజలపై మహత్తర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఉదాహరణకు: సహకార వ్యవసాయం ఆదరణీయమా, కాదా అనే విషయం, ఏ ఇద్దరు పౌరులు ఎక్కడ సమావేశమైనా తీవ్రమైన చర్చనీయాంశంగా మారుతున్నది. ఈ నవచైతన్యం కారణంగా ప్రణాళికా విధానంపై మూడు విభిన్నాభిప్రాయాలు ఏర్పడినాయి. ప్రణాళికా పరిధులను అమితంగా విస్తృతపరచి, అన్నిరంగాలలోను ప్రభుత్వ ప్రమేయాన్ని అత్యధికంగా పెంచివేయాలని వామపక్షీయుల అభిప్రాయం. దీనికి సంపూర్ణంగా భిన్నమైనది రాజాజీ అనుయాయుల అభిప్రాయం. ఇప్పటికే ప్రణాళికలలో ప్రభుత్వ ప్రమేయం ప్రబలమై, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి తావులేకుండా పోతోందని, కాబట్టి, స్వేచ్ఛావ్యవస్థను రూపొందించాలని వారి వాదం. ఈ రెండు వాదాలకు మధ్యమమార్గాన్ని నేడు ప్రభుత్వం అనుసరిస్తోంది.

వివిధ రంగాలలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సాధించిన జయాపజయాలను ఒకసారి స్థూలంగా పరిశీలించి, ఆ ప్రణాళికానుభవాన్ని పురస్కరించుకొని తృతీయ పంచవర్ష ప్రణాళికలో లోటుపాట్లు కలగకుండా ఎట్టి విధానాన్ని అవలంబించవలెనో తెలుసుకొందాం.

పరిశ్రమలు

మొదటి పంచవర్ష ప్రణాళికయందు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమివ్వగా రెండవ ప్రణాళికయందు పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్య మొసగేరు. మొదటి ప్రణాళికయందు భారీ పరిశ్రమలకు రూ 148 కోట్లను, గనుల అభివృద్ధికి రూ ఒక కోటి, గ్రామ, కుటీర పరిశ్రమలకు రూ 30 కోట్లను కేటాయించారు. అనగా మొత్తం వ్యయం రూ 179 కోట్లు. ప్రణాళిక వ్యయంలో సుమారు 7.6%. రెండవ ప్రణాళికలో పరిశ్రమలకు మొత్తం రూ 890 కోట్లు. (భారీ పరిశ్రమలు రూ 617 కోట్లు, గనుల అభివృద్ధికి 73 కోట్లు, గ్రామీణ, కుటీర పరిశ్రమలు 200 కోట్లు.) కేటాయించారు. అనగా ఇది ప్రణాళికా వ్యయమునందు సుమారు 18.5%. ఇది కాక ప్రైవేటు రంగంలో సుమారు రూ 575 కోట్లు, రెండవ ప్రణాళికలో పరిశ్రమాభివృద్ధికి కేటాయించినారు. ప్రథమ ప్రణాళికలో కేటాయింపు రూ 600 కోట్లు. రెండవ ప్రణాళికలో రూర్కెలా, దుర్గాపూర్, భిలాయి ఇనుము, ఉక్కు కర్మాగారాలను పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభించాలని, తద్వారా ఉక్కు ఉత్పత్తిని 6.0 మిలియను టన్నులు అధికం చేయాలని అనుకొన్నారు. ఆ ఆశయం నెరవేరింది. 1960-61 నాటికి ఈ అధికోత్పత్తి ధారాళంగా లభించ గలదు. సిమెంటు ఉత్పత్తి 18 మిలియను టన్నులు అధికం కావాలని మనం లక్ష్యంగా పెట్టుకొన్నాము. ఇదికూడా దాదాపు నెరవేరవచ్చును. గంధకామ్లము, దాహకసోడా, సూపర్ ఫాస్ఫేటు, రంగులు, అగ్గిపెట్టెలు, రేయాన్, సిమెంటు, అల్యూమినమ్, కుట్టుమిషనులు, విద్యుత్పరికరాలు, యంత్రసామగ్రి, కాగితం, [illegible], సైకిళ్ళు మొదలైన అనేక పరిశ్రమలలో ఉత్పత్తి, ఉత్పాదకశక్తి కూడా అధికంగా పెంపొందినాయి. స్థూలంగా పారిశ్రామికోత్పత్తి 1951లో 100 అనుకొన్నట్లయితే, 1956-57 సంవత్సరంలో 135.7 కు, 1957-58 లో 137.9 కు, 1958-59 లో 141కి పెరిగింది. 1959-60, సంవత్సరపు మొదటి భాగమందు పారిశ్రామికోత్పత్తి ప్రోత్సాహకరంగా ఉంది. జనుము, ప్రత్తివస్త్రాలు మొదలైన కొన్ని పరిశ్రమలందు తప్ప మిగిలిన పరిశ్రమలందు విశేషాభివృద్ధి సూచనలు కనబడుతున్నాయి.

వ్యవసాయం

ప్రథమ పంచవర్ష ప్రణాళికయందు, ఆహారసమస్య దాదాపు పరిష్కృతం కాగలదని, కాబట్టి ద్వితీయ ప్రణాళికయందు పరిశ్రమలకు అధిక ప్రాముఖ్యం ఒసగవచ్చునని చాలా మంది భావించారు. దీనికి మొదటి ప్రణాళికయందు ఆహారోత్పత్తి, ఏ కారణాలవలన నైతేనేమి చాల పెరిగింది. 1954 వ సంవత్సరానికి, లక్ష్యం కన్న సుమారు 7.1 టన్నులు అధికంగా ఉత్పత్తి అయింది. 1953-54 ఆహారధాన్యాల ఉత్పత్తి 68.7 మిలియను టన్నులు. కాని 1954-'55 లో ఉత్పత్తి 66.6 మిలియను టన్నులకు, 1955-'56 లో 65.8 మిలియను టన్ను

లకు తగ్గిపోయింది. తిరిగి ద్వితీయ ప్రణాళికా ప్రారంభసంవత్సరంలో ... 68.7 మిలియను టన్నులకు పెరిగింది. కాని వరదల వలన, అనావృష్టి, అనావృష్టి వల్ల కలిగిన 1957-'58 లో సుమారు 10% ఉత్పత్తి తగ్గిపోయింది. అయితే 1958-'59 వ సంవత్సరంలో ఆహారోత్పత్తి ... పరాకాష్ఠకి పెరిగింది. 73.5 మిలియను టన్నులకు; అనగా 1957-'58 ఉత్పత్తికన్న 11% 1956-'55 కన్న 7% అధికము. 1958-'59 సంవత్సరంలో ఆహారపు దిగుమతులు 3.4 మిలియను టన్నులు, అనగా 1957-'58 లో కన్న 0.2 మిలియను టన్నులు తక్కువ. ప్రభుత్వపు నిలవలుకూడా తగ్గాయి 1958 ఏప్రిల్ నాటికి అవి 1.1 మిలియను టన్నులు. 59 మార్చి నెలాఖరుకు 1.15 మిలియను టన్నులు. వాణిజ్యపు పంటల ఉత్పత్తి కూడ 1958-'59లో ప్రోత్సాహకరంగా ఉంది. 1956-57 లో అహారోత్పత్తి 123.6 అయితే 57-'58 లో 114.6 కు తగ్గి, 1958-59 లో 128.2 కు హెచ్చింది.

నిరుద్యోగ నివారణ

రెండవ ప్రణాళికలోని వివిధ నిర్మాణ కార్యక్రమాల మూలంగా సుమారు ఎనిమిది మిలియనుల మందికి నూతనంగా ఉద్యోగం లభించగలదని భావించారు. ఉద్యోగాల సంఖ్యను నిర్ణయించేందుకు, నిరుద్యోగుల సంఖ్యను నిర్ణయించేందుకు సరియైన గణాంకాలు మన కింకా ఏర్పాటుకాలేదు. ఉద్యోగాన్ని పెంపొందించేందుకు దేశంలో ఉద్యోగసంస్థలను 19 నుండి 228 దాకా పెంచేరు. ఈ సంస్థలలో ఉద్యోగాల సంఖ్య 1956 మార్చి నాటికి 1,27,000. అనగా 1957 వ సంవత్సరంకన్న 286,000 ఎక్కువ. వివిధ ప్రణాళికా కార్యక్రమాల మూలంగా దేశంలో ఉద్యోగావకాశాలు ఎక్కువైనప్పటికీ, నిరుద్యోగుల సంఖ్య అధికంగను అది అంతగా తగ్గించలేకపోతున్నాయి. దీని కారణం మొదటి ప్రణాళికలో నిరుద్యోగ సమస్యను నిర్లక్ష్యం చేయడమే. ఈ జటిలసమస్యను పరిష్కరించ డానికి ఒక విస్తృతమైన ఉద్యోగవిస్తరణ విధానం అవసరం. కేవలం ఉద్యోగసంస్థలను పెంచినంతమాత్రాన ... నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం సాధ్యమైన పనికాదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికయందు, నిర్దిష్టమైన ఒక విస్తృతవిధానం లేకపోవడం వలన, లక్ష్యాన్ని సాధించలేకపోయాము దీనివలన తృతీయపంచవర్ష ప్రణాళికలో నిరుద్యోగ సమస్య అతివిషమంగా మారుతుంది.

విదేశీ మారకద్రవ్యం పరిస్థితి

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో అనుకున్నట్టు అడుగడుగునా అతిజటిలసమస్య విదేశీ మారకద్రవ్యం సమస్య. రెండవ ప్రణాళికాకాలంలో, దేశమంతా ప్రకోపించిన ప్రాజెక్టులు, భారీ ఎత్తున కర్మాగారాలు. ఇతర నిర్మాణ కార్యక్రమాలు అనుకున్నట్టుగా జరపడంవలన దిగుమతులు అమితంగా పెరిగిపోయాయి. దేశంలో ధరలు పెరిగిపోవడంవలన ఎగుమతులకు గిరాకీ తగ్గి, పరిస్థితి మరింత విషమించింది. దీనికి తోడుగా ఆహారసమస్య ఆవిర్భవించి నా దేశంలో ఉండిపోవడంవలన, ఆహారధాన్యాల దిగుమతులకొరకు అధికంగా విదేశీ మారకద్రవ్యాన్ని ఖర్చు చేయవలసివచ్చింది. 1956 ఏప్రిల్ నాటికి రిజర్వుబ్యాంకులో విదేశీద్రవ్యపు నిలవల మొత్తం విలువ రూ 7,461 మిలియనులు. 1957 మార్చినాటికి ఇది సుమారు రూ 5,268 మిలియన్లకు అనగా రూ 2,598 మిలియనులు తరిగిపోయింది. ఈ కాలంలో అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి రూ 607 మిలియన్ల ద్రవ్యం వాడుకొన్నాము. గత సంవత్సరంలో, అనగా, 1958 మార్చిలో రూ 2,598 మిలియన్లు తరిగింది. అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి మరల రూ 345 మిలియనులు వాడుకొన్నాం. మరొక సంవత్సరకాలంలో అంటే 1959 మార్చినాటికి నిధి విలువ రూ 2,181 మిలియన్లకు తరిగింది. ఈ విధంగా విదేశీ ద్రవ్యస్థితి క్రమక్రమంగా విషమస్థితికి దిగజారిపోయింది. ఎగుమతుల విలువ దిగుమతుల విలువకన్న 1955-56 లో రూ 1,212 మిలియన్లు, '56-'57 లో రూ 4,648 మిలియను 1957-58 లో రూ 4,085 మిలియన్లు తక్కువ ఉంది. అయితే 1958-'59 సంవత్సరంలో ఈ లోటు రూ 4,704 మిలియనులకు తగ్గింది. దీనికి కారణం ఆ సంవత్సరంలో దిగుమతులపై విధించిన నిర్బంధమే.

విదేశ సహాయం

మొదటి ప్రణాళికలో లభించిన విదేశీ ఋణాల విరాళాల ద్రవ్యం రెండవ ప్రణాళికయందు రూ 1,984 మిలియను లకు ఉంది 1956 ఏప్రిల్ నుండి 1959 జూన్ వరకు ఋణరూప మైన, ధనరూపమైన విదేశీ సహాయం మొత్తం రూ 11,092 మిలియన్లు. దీనియందు ప్రపంచబ్యాంకువారి రొపారి ఋణం రూ 3,840 మిలియను లన్నా. 1958 నాటికి మొత్తం సహాయంలో రూ 7,000 మిలియన్లు ఖర్చుచేయగా ఇంకా రూ 6,026 మిలియను మిగిలింది. ఈ విదేశీసహాయంవలన పైన్యవేటు రంగంలోకూడ నూతన అభివృద్ధి పథకాలను అనుకుని జరపడానికి అవకాశం ఏర్పడింది. ప్రపంచబ్యాంకు, అమెరికా సంయుక్త రాష్ట్రాల ఎగుమతి దిగుమతుల బ్యాంకు, అమెరికా సంయుక్తరాష్ట్రాల అభివృద్ధి ఋణనిధి, మన దేశంలోని ఇనుము-ఉక్కు ఉత్పత్తిదారులకు ఋణ సహాయాన్ని ఒసగాయి ఇటి భారీ సహాయం వలనకే మన విదేశీ మారక ద్రవ్య సమస్య ఉద్ధృతం కొంతకాక పోతే కొంతైనా ఉపశమించడానికి అవకాశం కలిగింది.

ధరల పరిస్థితి

ద్వితీయ పంచవర్ష ప్రణాళికయందు భారీ ఎత్తున (రూ 12,00 కోట్లు) బడ్జెట్టు లోటు విధానాన్ని అనుసరించడం వలన, దిగుమతులను అధిక పరిమాణాలలో నిషేధించడం వలన, ఆహార ధాన్యాల గిరాకీకి సరిపోయినంతగా లేకపోవడంవలన, దేశంలో ధరలు గణనీయంగా అధికమయ్యాయి సాధారణపు ధరలస్థాయి 1952-53 లో 100 అయితే 1956-57 సంవత్సరానికి 106 కు పెరిగింది (6%). తిరిగి 1957-58 లో 109.2 పెరిగింది (9%) 1958-59 నాటికి ఆహారధాన్యాల ధరలు గత ఏడాదికి 4% పెరగాయి ధరలు ఆహారధాన్యాల విషయాలలో మాత్రం 8% పెరిగాయి. 1958-59 సంవత్సరంలో పండిన పంటమూలంగా ఆహారధాన్యాల ధరలను కొంతవరకు అరికట్ట డానికి అవకాశం కలిగింది. అయినప్పటికీ ఆ అవకాశాలు అను కున్నంత ఎక్కువగా లేవు. పంట ఎక్కువైనప్పటికీ ప్రత్యక్షంగా బజారులో అమ్మకానికి వచ్చిన సరుకు పెరుగకపోవడంవలన ధరలు

అంతగా తగ్గలేదు. చిన్న కర్షకులు తమవద్దనున్న సరుకులంతటిని అమ్మివేయవలసి వస్తున్నందున, పెద్ద వర్తకులు సరుకులంతటినీ సంగ్రహించి, నిలవ చేసే అవకాశం జరిగింది. ధరలు ఇంకా అధికంగా పెరిగి, లాభాలు హెచ్చుతాయని వీరి ఆశ. వీరికి విరివిగా అత్యంత నిలవ ఉంచుకోడానికి ఇటు ప్రభుత్వ నుండి, ఇటు సహకార పరపతి సంఘాల నుండి చౌకగా లభించే ఋణాలు చేయూత నిచ్చినాయి. ఈవిధంగా ఉత్పత్తి చరిత్రలో కని విని ఎరుగనంతగా పెరిగినప్పటికీ కూడా ధరలు మాత్రం అధికమౌతూనే ఉన్నాయి. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం కొన్ని చర్యలను తీసుకొంది. రాష్ట్రాలవారీగా ప్రభుత్వపు ఆహార ధాన్యాల నిలువలు వృద్ధిచేయబడ్డాయి. ఆహారపు దిగుమతులు అధికమయ్యాయి. పైనిర్దేశించిన ఋణాల సరఫరా తగ్గింపబడింది. తమవద్దనున్న ఆహారపు నిలువల వివరాలన్నీ పెద్ద వర్తకులు ప్రభుత్వానికి తరచు తెలియజేసేటట్లు ఉత్తరువులు జారీచేయబడ్డాయి. 1958-వ సంవత్సరంలో చౌకడిపోల సంఖ్య 45 000 కు పెంచబడింది. అయినప్పటికీ ధరలు అంతగా అదుపులోనికి రాలేదు. ఇప్పుడు లభిస్తున్న పంటలు, పరిపూర్ణవిధంగా సకాలంలో బజారులోనికి తీసుకొని రాబడినట్లయితే ఆహారధాన్యాల ధరలు, తద్వారా ఇతర వస్తువుల ధరలు చాలవరకు తగ్గిఉండేవి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మూలంగా కలిగిన వృద్ధిని, ముఖ్యంగా 1958-59 ఆర్థికపరిస్థితిని పరిశీలిస్తూ కొలంబో ప్రణాళిక సలహా సంఘం కొన్ని ముఖ్యవిషయాలను క్రిందివిధంగా సూచించింది. "ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి లక్ష్యాలు చాలవరకు సిద్ధించగలవు అయితే, ధరల అనిశ్చలత, కొన్ని రంగాలందు కలిగిన లోటుపాట్లు మూలంగా, ప్రణాళికా లక్ష్యసిద్ధి నూటికి పదిహేను లేక ఇరవైపాళ్ళు తక్కువగా ఉంటుంది. ఈ కారణంవలన జాతీయోత్పత్తియందు అనుకొన్నదానికన్నా తక్కువ వృద్ధి జరుగుతుంది. మొదటి ప్రణాళికలో యథార్థపు పెట్టుబడి జాతీయాదాయంలో నూటికి అయిదువంతులనుండి ఏడువంతులకు పెరిగింది. తరువాత క్రమంగా ఈశాతము పది పదకొండువరకు పెరిగింది. ఈ పెట్టుబడి వ్యవహారాలు కొన్ని ఫలవంతము లయాయి. మిగతావన్నీ కొద్ది కాలంలోనే ఫలితమివ్వగలవు. దేశంలో అభివృద్ధి కార్యక్రమం స్వయంపోషక స్థితికి ఇంకా రాకపోయినప్పటికీ, కొంతవరకు పటుత్వాన్ని పొందింది. అయితే రానున్న రెండవప్రణాళికా కాలంలో మహత్తరమైన బాధ్యత నిర్వహింపబడవలసి యుంది. జాతీయోత్పత్తి నిరంతరాయంగా అధికమయేట్లు కృషి చేయాలి. పొదుపు ఉద్యమం పెంపొందింపబడాలి. ఎగుమతులు ఇప్పటికన్నా బాగా అధికమయేందుకు తగిన కృషిచేయాలి. ద్రవ్యవనరులను అధిక ఫలదాయకంగా వినియోగపరచుకోవాలి. ఇన్ని విషయాలందు మహత్తరమైన, బాధ్యతాయుతమైన కృషి జరుగుతేనే మూడవ పంచవర్ష ప్రణాళికను విజయవంతంగా ప్రారంభించడానికి వీలు కలుగుతుంది." స్థూలంగా పైఅభిప్రాయాలను ఆసంఘం వెలిబుచ్చింది.

లోపాలు

మూడవ ప్రణాళికను రూపొందించేటప్పుడు, రెండవ ప్రణాళికాచరణమందు జరిగిన అనేక దోషాలు పునరుక్తం కాకుండా తగిన కట్టుదిట్టాలను చేసికోవాలి సంగ్రహంగా ద్వితీయ ప్రణాళికా చరణంలో ఈక్రింది లోపాలను పరిగణింపవచ్చును.

ఒకటి. రెండవ పంచవర్ష ప్రణాళికలో లోటు విధానానికి హద్దుమీరిన స్థానాన్నిచ్చారు. దానికి కొన్ని ముఖ్యకారణాలున్నా అభిప్రాయాలప్రకారం దేశంలో ఉత్పాదనశక్తులన్నీ పూర్తిగా వినియోగం కానప్పుడు లోటువిధానం అధిక ప్రయోజనకరమైనది. అట్టి స్థితిలో మాత్రంగా ఆర్థికవ్యవస్థలో ప్రవేశపెట్టబడ్డ ద్రవ్యంవల్ల, ఆర్థిక చైతన్యం ఎక్కువై, వస్తూత్పత్తి అధికమై, ధరలు అధికం కాకుండా అభివృద్ధిసాధ్యమౌతుంది. అయితే దేశంలో మాదిరి ద్రవ్యం అధికోత్పత్తికారకం కానిది సమయంలో లోటు విధానాన్ని హద్దుమీరకుండా ఉపయోగించుకోవాలి. లేకపోయినట్లైతే ధరలు తారాపథాన్నంటుతాయి. ఈధరల పెరుగుదలవలన అనేక తీవ్రమైన అరిష్టాలు సంభవిస్తాయి. ప్రథమంగా ఎగుమతులు తగ్గిపోతాయి. ఎందుచేతనంటే మనదేశంలో తయారైన వస్తువుల ధరలు పెరిగినకొద్దీ, మన వస్తువులకు విదేశీయుల గిరాకీ తగ్గిపోతుంది. దీనివలన విదేశీ ద్రవ్య మారకపుస్థితి మరింత విషమతరమౌతుంది. అంతేకాక, ఈ ధరల పెరుగుదలవలన ఒక విధమైన అనిశ్చలత ఆర్థిక రంగాన్ని ఆవరించుకొని, వర్తక, వ్యాపారాలకు అధికోత్పత్తి కార్యక్రమాలకు పెద్ద ఆటంకంగా పరిణమిస్తుంది. ధనికులకు అధిక ధనం సంప్రాప్తించడం, పేదలకు పేదరికం అధికమవడం జరుగుతుంది. ధరలు పెరిగినా జీతాలు పెరిగేందుకు అవకాశంలేని మధ్యతరగతివారు కష్టనష్టాలకు పాల్పడతారు. కాబట్టి లోటు విధానాన్ని పరిమితంగా వాడుకోవాలి. దీని పరిమాణం ద్వితీయ ప్రణాళికలో సుమారు రూ 1200 కోట్లు. ఇంత పరిమాణాన్ని, నూతనంగా పెంపొందుతూన్న మన ఆర్థిక వ్యవస్థ భరింపలేకపోయింది. కాబట్టి ముందు ప్రణాళికలలో ఈ విధానానికి కొంతకాలంపాటు స్వస్తి చెప్పడమో, పరిమితుల్లో ఉపయోగించుకోవడమో చేయాలి.

రెండవది: ఆహార సమస్యా పరిష్కార విధానం వాస్తవిక పరిస్థితులకు అనుగుణ్యంగా లేదు. దీనివలన ఆర్థిక వ్యవస్థంతా తీవ్ర సంచలనాలకు గురై, అయోమయస్థితిలో పడింది. ఒకవంక అధిక ధనవ్యయంతో ఆహారధాన్యాల దిగుమతి జరుగుతూనే ఉంది. మరొకవంక పంట చారిత్రిక ప్రమాణాన్నందుకొంటూనే ఉంది. అయితే అంకెల్లో [illegible] మాత్రం [illegible]. మన ఆహార ధాన్యాల ఉత్పత్తికి సంబంధించిన లెక్కలు మహా అస్తవ్యస్తంగా ఉన్నాయి. మన వ్యవసాయిక గణాంక వివరాలను అనేకులు ప్రముఖ గణాంకశాస్త్రజ్ఞులు తీవ్రంగా విమర్శించారు. అయితే వీటిని సంస్కరించి ఈ లెక్కల్లో ఎంత సత్యం వుందో తెలిసికోడానికి ఇటు రాష్ట్రప్రభుత్వాలకు, అటు కేంద్రప్రభుత్వానికీ కూడా తీరికా లేదు, ఓపికా లేదు.

అట్టి సత్యదూరములైన అంకెల ఆధారంపై రూపొందించబడిన మన ఆహారధాన్యాల ధరల అదుపు విధానం ఎంత ప్రయోజనకారిగా ఉంటుందో వాస్తవిక పరిస్థితులే నిరూపిస్తున్నాయి. దేశంలో ఎక్కడెక్కడ ఎంత పంట పండుతోంది, అది ఎవరి చేతుల్లో కేంద్రీకృతమౌతోంది, ఏవిధంగా అమ్మకానికి వెళుతోంది అన్న విషయాలపై కేంద్రప్రభుత్వం విశదంగా పరిశీలించి, ఈ విపరీత పరిస్థితులకు కారణమైన వర్తకులందరిని సంఘద్రోహులుగా, నిష్పక్షపాతంగా శిక్షిస్తే గాని ధరల స్థితి కొంత మెరుగవచ్చును. ఇప్పటి వరకు మన ఆహారమండలాలు, ధరల అదుపువిధానాలు, ప్రభుత్వ

వ్యాపారం ఇవన్నీ కూడా అసలు సమస్యలను అలాగే ఉంచి, ఇప్పటికే ఉన్న అరోగామును స్థితిని అధికంచేస్తున్నాయి. కాబట్టి వాటి మీదనైనా ఒక నిశ్చితమైన విధానం అవసరం.

భూసంస్కరణల విషయంలో కూడా ద్వితీయ ప్రణాళికలో ఆశించినంత కృషి జరుగలేదు. నాగపూర్ కాంగ్రెసు తీర్మానం ప్రకారం 1959 సంవత్సరానికి గరిష్ఠ పరిమితుల నిర్ణయం పూర్తి కావాలి. అయితే ఇప్పటికీ ఏ గరిష్ఠ పరిమితి [illegible] కూడా గరిష్ఠపరిమితి ఎంత ఉండాలి అన్న ప్రాథమిక విషయంపైనే ఒక స్థిరాభిప్రాయానికి వచ్చినట్లు కనబడదు. ఇవేవి నిర్ణయించకుండానే అప్పుడే కొన్ని చోట్ల సహకార వ్యవసాయం పరీక్షార్థకంగా ప్రారంభించబడుతోందని వార్తలు వస్తున్నాయి. ఎక్కడో. ఏదో. నాగపూరు సభలో కాంగ్రెసువారు కొన్ని తీర్మానాలు చేసుకొన్నారు. తీర్మానాలు, ఉపన్యాసాలు అద్భుతంగా ఉన్నప్పటికీ వాటికీ, వాస్తవంగా జరుగుతున్న కృషికీ అట్టే సంబంధం కనబడదు.

మొత్తంగా చెప్పాలంటే ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశంలో వ్యవసాయరంగంలో ఒక అనిశ్చితస్థితి ఏర్పడింది. ఈ అనిశ్చితస్థితి ఏదో ఒక్క విషయంలో కాక అన్ని విషయాలందు ఉంది. భూసంస్కరణలు, ప్రభుత్వ వ్యాపారం, సహకార సంఘాల ఏర్పాటు, వ్యవసాయ పరపతి, గిడ్డంగులు, ఆహార మండలుల ఏర్పాటు, ధరల స్థిరీకరణ విధానాలు, ఇవన్నీ మన వ్యవసాయాన్ని స్తబ్దతలోనికి లాగుతున్నాయి. తృతీయ ప్రణాళికలోనైనా ఈ అనిశ్చితస్థితి తొలగేట్లు చేసుకోవాలి.

మూడవది: మన ప్రణాళికల వ్యయ లక్ష్యాలకు అభివృద్ధి లక్ష్యాలకు సంబంధం ఉండటంలేదు. అనగా మనం ఖర్చు చేస్తున్నంతగాని అభివృద్ధి తగినంత కలగడంలేదు. ఆయా రంగాలలో ప్రణాళికలో అనుకొన్నంత వ్యయం చేస్తున్నాము. అయితే మన అనుకొన్నంత ఉత్పత్తి వృద్ధి కలగడంలేదు. దీనికి కారణం ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణలోని అసమర్థత. దానిమూలంగా డబ్బు దుబారా అయిపోతోంది. మనకున్న వనరులు చాలా తక్కువ. వాటిని సాధ్యమైనంతవరకు, అత్యధిక ఫలోత్పాదకంగా వినియోగపరచుకోటెందుకే మనం ఈ ప్రణాళికలను రూపొందించుకొన్నాము. ఈ సంగతి జ్ఞప్తికి తెచ్చుకొంటే ఈ లోపంయొక్క తీవ్రత తెలియగలదు. ద్వితీయ ప్రణాళికలో ఈ దుబారా [illegible] నూటికి ఇరవై వంతులవరకు ఉందన్నది అందరూ అంగీకరించే సత్యం. నిర్వహణాపద్ధతి ప్రణాళికా సంఘమువారి అంగీకారం కాబట్టి దాన్ని శీఘ్రంగా తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. ఈ లోపం-అంటే ఖర్చుకుతగిన ఫలితం లభ్యం కాకపోవటం వలన మరో దుష్ఫలితం కూడా ఉంది. [illegible] ధరలు విపరీతంగా పెరిగాయి, అనిశ్చితస్థితిని పెంపొందిస్తాయి.

తరువాత ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో, దేశంలో నిర్మాణ కార్యక్రమాల వలన, ధరలు పెరిగి ఎగుమతులు తగ్గడంవలన, అనుకొన్నదానికంటె ఎక్కువ దిగుమతుల వలన, మన ఆర్థిక వ్యవస్థ విదేశీయ మారక ద్రవ్య విషయంలో విపరీతమైన ఒత్తిడికి గురియైంది. దీనికితోడు ఆహార ధాన్యాలను అధికంగా దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఈ సమస్య పరిస్థితిని పరిష్కరించడానికి అనేక విధాలుగా (దిగుమతుల నిర్బంధం, ఎగుమతులకు నిర్బంధాల సడలింపు, ఎగుమతి ప్రోత్సాహక సంస్థల స్థాపన) కృషి జరిగినప్పటికీ, సమస్యయొక్క ఉద్ధృతము అంతగా ఉపశమించలేదు. ద్వితీయ ప్రణాళికా చివరి సంవత్సరంలో విదేశీ ద్రవ్యమారక రంగంలో మనస్థితి తృతీయ ప్రణాళికారంభ సంవత్సరంలో కూడా దిగజారుతుంది. కాబట్టి తృతీయ ప్రణాళికా ప్రమాణాన్ని అంత అత్యాశయుతంగా కాకుండా చేసుకోవాలి. అయితే 1958-59 సంవత్సరంలో జరిగిన అత్యధిక ఆహారోత్పత్తి, ద్వితీయ ప్రణాళిక చివరిలో ఉత్పత్తి ప్రారంభించే భారీకర్మాగారాలు, పరిస్థితిని తృతీయ ప్రణాళికలో కొంత దిలాసా కలగ వచ్చును. అయినప్పటికి తృతీయ ప్రణాళికా విజయానికి రెండవ ప్రణాళికలోవలె విదేశీ సహాయంపై ఆధారపడకుండా ఉండాలంటే, ప్రణాళికా వ్యూహాన్ని మితంగా ఉంచుకోవడం అవసరం.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికయందలి మరొక పెద్ద లోపము నిరుద్యోగ సమస్యా పరిష్కార విధానంలో కనబడుతుంది. తృతీయ ప్రణాళికయందు నిరుద్యోగ సమస్య అతివిషమంగా తయారవటానికి మొదటి రెండు ప్రణాళికలలోను అవలంబించిన విధానపు లోపమే కారణమవుతుంది. నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి దేశానికంతకూ ఒకే ఒక్క విధానాన్ని అనుసరించడం తగదు. ఎందువలనంటే ఈ సమస్య దేశంలో అన్ని రాష్ట్రాలయందు ఒకే మాదిరిగా లేదు. ఆంధ్రవంటి వ్యవసాయిక రాష్ట్రాలయందలి గ్రామీణ నిరుద్యోగ సమస్య వేరు. వెస్టు బెంగాల్, బీహారు మొదలైన రాష్ట్రాలలోని పారిశ్రామిక నిరుద్యోగ సమస్య వేరు. ఒరిస్సా మొదలైన వెనుకబడిన ప్రదేశాలలోని సమస్య వేరు. అస్సాం, మధ్యప్రదేశ్ మొదలైన ప్రాంతాలలోని గిరిజనుల నిరుద్యోగ సమస్య వేరు. ఇవన్నీ కాకుండా చదువుకున్నవారి సమస్య ఒకటుంది. ఉద్యోగాభివృద్ధికి, రెండవ ప్రణాళికలో అవలంబించిన విధానమందలి ముఖ్యమైన లోపం పైన చెప్పిన ప్రాంతీయ వ్యత్యాసాలను గమనించకపోవడమే. మరొక ముఖ్య లోపమేమంటే, నిరుద్యోగ సమస్యను ప్రత్యేక సమస్యగా కాక, ఆర్థికాభివృద్ధిపైన ఆధారపడిన సమస్యగా గణించడం. ఆర్థికాభివృద్ధి ప్రణాళికల మూలంగా కలుగుతూంటే, నిరుద్యోగ సమస్యా పరిష్కారం అవుతుందని భావించారు. ఈ భావం సత్యదూరం కాకపోయినా, అది పూర్తిగా యథార్థం కాదు. కాబట్టి ఈ సమస్యపై ప్రత్యేక పరిశీలన అవసరం. రెండవ ప్రణాళికలో ఈ లోపం వలన, ప్రణాళికా లక్ష్యమైన ఎనిమిది మిలియనుల మందికి ఉద్యోగ కల్పించడం సాధ్యం కాలేదు. రెండవ ప్రణాళికారంభానికి మునుపే దేశంలో 15 మిలియనుల మంది నిరుద్యోగులున్నారు. కాబట్టి తృతీయ ప్రణాళికలో ఈ సమస్య విషమతరమౌతుంది. ఇకమీదనైనా ఆ లోపాలు సవరణ అయ్యేట్లు ప్రభుత్వం కృషి చేయాలి.

ద్వితీయ ప్రణాళికయందలి మరొక లోపము స్థానిక పరిశ్రమలకు, స్థానిక ప్రణాళికలకు ప్రాధాన్యం ఇయ్యకపోవుట. భారత దేశంలో సత్వర ఆర్థిక పురోభివృద్ధికి స్థానిక ప్రణాళికలు అత్యవసరం అని ఏనాడో గాంధీ మహాత్ముడు ప్రబోధించాడు. ఏ ప్రాంతంలోని స్థితిగతులు ఆ ప్రాంతపువారికే, ఎక్కడో ఉన్న కేంద్ర ప్రభుత్వముకన్న సమగ్రంగా తెలుస్తాయి. ఆ ప్రాంతంయొక్క ప్రధాన వనరులను, అవసరాలను ఒక చక్కటి పథకం ద్వారా, అత్యధిక ఫలదాయకంగా సమన్వయపరచడంవలన సత్వర ఫలితాలు కలిగి అభివృద్ధి సాధ్యమౌతుంది. అటుకాక ఆ ప్రాంతపు అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రంనుంచే రూపొందిస్తే పరిస్థితులకు అనుగుణంగా ఉండటం కష్టం.

మొత్తంమీద, అనేక లోపాలు ఉన్నప్పటికి రెండవ ప్రణాళిక చాలవరకు విజయాన్ని సాధించిందని చెప్పవచ్చును. లక్ష్యాలను బట్టి చూస్తే ఈ విజయం నూటికి డెబ్బైఅయిదు, ఎనభై పాళ్లవరకు ఉంటుంది. అయితే మనం దీనితో సంతృప్తి పడకూడదు. ప్రణాళిక అన్నది ఆచరణలోనికి వచ్చినతరువాత [illegible] మారుపాటు సాధ్యం కావాలి. ధరల విషయంలోను, విదేశీయ మారకద్రవ్యం విషయంలోను, ఆహారసమస్యా పరిష్కారం విషయంలోను ఇంకా ఇతర విషయాలందు ప్రత్యేకమైన కృషి అవసరం. పైన సూచించబడిన లోపాలు తృతీయ ప్రణాళికలోనైనా పునరుక్తం కాకుండా తగిన జాగ్రత్త అవసరం. ప్రణాళికాచరణ అఖండమైన జాతీయ కార్యక్రమం. దానిని దేశంలో ప్రతివారు గుర్తించి, సహకరించినప్పుడే, సంపూర్ణ విజయం చేకూరగలదు.

దేవరకొండ దుర్గము

శ్రీ ముకురాల రామారెడ్డి

చుట్టూ పాతిక మైళ్ళ మేటు జనాన్ని కొట్టవచ్చేటట్టు కోటకొమ్మలతో నిలిచివున్న ఈ దేవరకొండ గిరిదుర్గం దాదాపు రెండు శతాబ్దాల పాటు వెలమ ప్రభువులకు స్థావరమైంది.

కాకతీయుల అనంతరం మొదటి సింగమనాయకుడు రాచకొండ రాజ్యాన్ని స్థాపించాడు. ఇతని కొమాళ్ళు అనపోతనాయకుడూ, మాధవనాయకుడూ రాచకొండ, దేవరకొండ దుర్గాలను దుర్భేద్యంగా నిర్మించి పాలిస్తూ, అటు గోలకొండ, ఇటు కొండవీడూ, అవతల విజయనగరం, ఈ మూడు రాజ్యాలవారినీ ముప్పతిప్పలు పెట్టారు. మాధవనాయకుని కుమారుడూ సర్వజ్ఞసింగమనీనికి సమకాలికుడూ అయినవాడు పెదవేదగిరి. సంగీత నాటక కళాపోషకుడైన కుమారమాధవనాయకుడీ పెదవేదగిరి పుత్రుడే. ఇతని అనంతరం రాజ్యానికి వచ్చినవాడు లింగమనాయకుడు. కాలవశాత్తు ఇతడు స్వాతంత్ర్యాన్ని కోల్పోయి కళింగ గజపతులకు సామంతుడు కావల్సివచ్చింది. ఇది 15 వ శతాబ్దం మూడో పాదం వరకూ లభ్యమయ్యే చరిత్ర. తర్వాత భీమారాయడూ, పర్వతరాయడూ మొదలైనవారు 16 వ శతాబ్దం రెండవ పాదంవరకూ పాలించినట్టు తెలుస్తుంది. దాడిమీదాడి చేస్తూవచ్చిన గోల్కొండ ప్రభుత్వం దీన్ని ఎప్పుడు కబళించిందో సరిగ్గా తెలియదు. ఈ కొండకోటను కృష్ణదేవరాయలు కూడా ఓ సారి తాకిచూచినటు పారిజాతాపహరణం చెబుతూంది.

ఈ నా గేయకృతి కేవలం చారిత్రకసత్యాన్ని చాటేఅందుకు కాదు. దేవరకొండ పూర్వవైభవాన్నీ, వెలమ బెబ్బులుల వీర ప్రతాపాన్నీ స్మృతికి తెచ్చే ఒక భావవీచిక మాత్రమే.

ఏకాంతాత్మకి కేంద్ర
హారమే! యెంత గ
ట్టిన కోట! యెంత న
ట్టిన కోట! యెవ్వడే
మొనగాడు కట్టెరా
మూడు గుట్టల మూట?

ఈ కొట్టకొన కొండ
దాక రాళ్ళెత్తి యెం
దరి జవ్వనము కరిగిపోయెరా?
ఎన్ని భీ
కర గ్రీష్మములు తిరిగిపోయెరా?

తెలుగుబంట్లు కటారి
చిలుము బాయగ నూరి;
తరిమాడి; పగఱ పొలి
మెర దాట; పులివేట
లాడిరట యొకనాట
నేడు భగ్నకవాట.
వాసి మాసినది దే
వరకొండ కోట.

చూడరా తిమ్మడా
వేడి కన్నీట.

ఒకనాటి మాట, వీ
ర కళింగపతి గద్దె
గదలించి, ప్రోలికన్
గలుచో, దారిలో
గడసి, ఈ గిరిదుర్గ
గండమున మూరు రా
యర గండని విశాల
కర ఖడ్గమది ఖంగు
మనినంత, గుహాలతో
మాఱు మ్రోగినదిరా
హోరెత్తి గాలిలో
మోరెత్తి యీ కొండ.

ఇదియె దేవరకొండ, ఇదియె దేవరకొండ,
ఇట యెన్నడో వేసె నట వెలమపులి గండ్ర.

పట్టి పన్నెండేండ్ల
ముట్టడికి యెద కొఱిగి,
కుడి మీన మొక్కాండ్ల,

నోట జప్పరించి, లం
గోటి కట్టి, ఫిరంగి
గుండ్లతో చెండ్లాడి,
ఆ నల్లి సాలారు,
'అల్లారె' యని దండు
మలుపుకొని పాగ నుం
గనిగోట దాట వెం
టాడిరట ఈ కోట,
అది వెన్నెలకు ఆట.

వెలమ నగాని బొ
బ్బిలికోట, ముందు రెప
రెప లాడి మెరుగు పం
దెపు కోళ్ళు, నడుం నిడి
కిట మీద మొగదువ్వి
ఓటికేయు గడి దొరలు,
పదనెత్తి తాండ్ర పా
పయ కత్తి, నా కంటి
పాపలో ఒక కొంత
సేపు పాములు జూపు.

అంగరాచకొండలో
వంగరాచవాని గలి
రాడు మొలబాడు నా
జూడు భోగిని పోను;
కవిరాజ రాజు సిం
గమహీని దర్బారు
కవులకే వాకట్టు
గట్టు వాక్యార్థములు;
తిరుగు నా కనులలో
గిరగిరన, నా యంత
రంగమున ఒక చిత్ర
రంగమై భ్రమియించు.
వేయిమలన్నంగ క
న్నులు మేలుకొని చూచు.

వేయిమ విరుదులు గన్న
పుంకరే మొలకెత్తు.
వేయిములవ కోడిపుం
జాలకె యీకలు నిక్క
వేయిమ లన్నపుడె గుం
డెలు గుభాళించురా.
ఒకనాడు వెలమలకు ఆవికిరా యీ కొండ,
ఇదె కొండ, ఇదె కోట, ఈ కొంప [illegible],
ఇట యెన్నడో యెగిరె నటరా తెలుగు జెండా,
ఏ నాటి దీ విరథాని దేవరకొండ.

ఏకి యిపుడు బహి
ర్ద్వారాలలో నిల్వ
తాలు జేసేటి
కోతు బట్టు?
ఈ మూంగిటంలో ని
రామాల పురి జూద
మాడ కేరింత లిడు
కోడె దొరలు?

బాకు చెక్కిన మొన
పీక ముద్దిడగా సా
బాను శెమ్లా గట్టి,
మీద మెక్కిన వెల్మ
రాయుండు కొలువున్న
రచ్చబండలు ఇవ్వె,
రాచనగరాలు ఇవ్వె,
రాచనగరులముందు,
రచ్చబండలముందు,
బహు పరాకులు వంగి
భట్లు ఏరీ నేడు?
కేచెర్ల గోత్రాలు
కీచురాళ్ళ పాడు.

ఇదిగో యిదియే సువా
ర్ణమయి కోలాటాల

జడకొప్పులో, పట్టీ
జతలలో మెలివోయె.

పేట్రాళ్ళక్రింద అ
బ్బిలి కలిబి పే..ట్ల
తన్నులో, నాగులై
కన్ను లున్నట్లాడు.

ఈ రాల కేంలో
నే రాచకన్నెయో
బంగారు ప్రాయాలు
తింగేను లై పూచె.

ఈ యాంత్ పుమాలో
నే యదార్యాం .క్య
పిసిది ముసిచిన కింగు
జడలో శిగదుంపయ్యె.

తోలి సంజలో యిసటి
'చలుగట్టు' మూర దోర
తా బు లేరి? వర్క
బావలే తిరుగాడు.

ఏ పచ్చని కాపురాలు
ఈ పొదరిండ్ల పెరిగెనో?
ఈ వాకిళ్ళు, లీకచేరు,
కీసుకళ్ళుంగు, ఈ లోగిళ్ళు,
లీ గరిడీ, లీ గవనులు,
ఈ కాడలు, ఈ మేడలు,
ఏం కూలె, ఏల రాలె?
'ఖుం' గోడలు బరువై కొం
డ గుండెలు క్రుంగెనా?
కాని మరేమీ విప్లవ
కాలుని కనుమండెనా?
ఏదిరా తమ్ముడా?
ఎచట? యే గద్దెలో
మొలకత్తెరా నాటి

పొంగి పొగి మీదం?
ఏ పెండ్లి కేగరా
ఈ రాణివాసం?

మందిరాళ్ళ లావి ప్రక్కన కూల్లె పందిరిబాలు నేఁటికి?
కూల్లె పందిరి క్రింద బొమ్మల పెళ్ళి కొలువులు పంగ చేసి?
బొమ్మ రింటికి నీడజేసిన నిమ్మ లేవి కొమ్మ లేవి?
నిమ్మకొమ్మల కాల కింకమునిడు కట్టిన నగరు యేది?
నగరు కె నడిబొడ్డు అనదగు పాలగచ్చుల 'మాలు' యేది?

పాలగచ్చుల మాలు
చిల్కల కొల్లమగు గుంబాలు
కుంకుమపూల పగపులు
కాళ నృంతాల్
తమ్మ పసిగొలు తినకు చాలక
అగణ మందన
ఆడపాపలు
పిల్ల పుంగనే
కలిచి ప్రాంక
దూర్యాకమంపు చీరగట్టి,
జవళిపచ్చల రవిక దొడిగి,
ఏమి కారాల పొరు నెట్టె
కలువపుటద్దపు నీడ నిలిచి
ఏదిరా ఆనాటి నవీన వసంత మదొనకసా?

మళ్ళి పాదున గండు విడిపిన మూలమంగలిలోట యేది?
బాగుబండలపై ప్రవారి బెడ్డాలలో జజ్జాయి లేవి?
పిడిచి పిక్కల మడగాలకు కరిపెంట బట్టి బంటు లేరి?
జోహుకుమ్ సర్దారు లేరి?
జోము గుర్జపుదొము లేవి?
కాదు విచ్చేసలాడు గోడంప
కాచిపెట్టిన మూసె కాగులు
కట్ల బల్లెపు కలి బంగరం
కారపిరంగులు—తోపు దొంపులు
మందుగుండు—మారుసడు

ఢక్కా దరువులూ—ఢాలు కత్తులూ,
ఏవి తమ్ముడ? ఎచట తమ్ముడ?
ఏదిరా ఆనాడు మ్రోగిన వేమదొర ఢంక?

మల్లి పాదువదంకు చెదరినమాట మంగలితోట యేదీ?
మంచినీళ్ళబావి ప్రక్కన మల్లె పందిరిచాలు యేదీ?
కంజీకటులలోన గాలి బాగ్జాపై

ధగధగ మండెడి నగములేవి?
ఏమాయెరా కొండ రామాలయమ్ముపై
దివికి దారులు చూపు దీపకళిక?
రాణివాసపు మంగళారతు లేమాయె?

దావళ్ళముందు మహాలు లేవి?
దూరాలలో ధనాగారాలలో వెల్గు
వారా దివియ లెన్న డారిపోయె?
నిత్యదీపావళీ 'మహార్నిలయ'యగుచు
తెలుగు మొనగాని వలచిన కలిమికన్య
లేకచెడి యేలకో, అమానకేల మునిగి
మూల్గుచున్నది చుక్కలు వెల్గు గనుచు.

కొక్కొరొగ రాని కుంకుమపూల గరిసెల
గబ్బురెట్టలు పైచు గబ్బిలాలు
పెరమాళ్ళగుళ్లు కొబ్బరినీటి కోనేళ్ళు
ముళ్ళకంచెలు అడ్డి మూతపడియె
రసరాజు మాధవప్రభుని నాటకశాల
కప్పుబండలు నేల కరచుకొనియె
ఏనాటి కొండ కన్నరుగని పూబోండ్లు
తిరిగినకడ లేచె పరికి పొదలు
భూవరుడులేని ఈ రుద్రభూమియందు
నిత్యతాండవ క్రీడ వినిరతుడగుచు
కాపలా కాయుచున్నాడు రేపుమాపు
కాళిసహితుడు మూడవ కన్ను దెరచి.

పొగగుపురుగు మొదలు పోలిక లేదిట,
నేలదక్క పైన నింగి దక్క
సాగిపోవుచుండు సర్వకాలమ్ముల
గాలిపిల్లవాని జాలి పాట.

ఆంధ్రప్రదేశ్ అవతరణ: అనంతర సాహితి

శ్రీ దేవులపల్లి రామానుజరావు

ఇప్పటికి ఆంధ్ర ప్రదేశ్ గా పునరవతరణ జరిగి మూడు సంవత్సరాలు గడిచిపోయినవి; మూడు ఉగాది పండుగలు వచ్చి పోయినవి; తెలుగు ప్రజల చిరకాల మనోరథము ఈ విధముగా సిద్ధించిన పిమ్మట ఆంధ్ర సారస్వతానికి కలిగిన అభ్యుదయమేమి యను ప్రశ్న సహజముగా ఉత్పన్నమగుచున్నది. ఎందుకనగా భాషా రాష్ట్రాల యేర్పాటుకు సారస్వత సంస్కృతుల అభివృద్ధియే మూలకారణము; ప్రధాన ప్రాతిపదిక. ఈ ప్రశ్నకు సమాధానమును గూర్చి ఆలోచించినప్పుడు, మనము సాధించిన ప్రగతిని గూర్చి నిరాశ చెందవలసిన ఆవశ్యకత లేదని విశదమగుచున్నది; కనుచూపు మేరలో మనకు కాంతివంతమైన భవిష్యత్తు గోచరించుచున్నది.

ఆంధ్ర ప్రదేశ్ అవతరణ తరువాత సంస్కృతి భాషపట్ల సాహిత్యరంగమున ఇతోధికమైన ఆదరాభిమానాలు ప్రబలుచున్న తార్కాణములు మనకు కనిపించుచున్నవి. సంస్కృత కావ్యాల ఆంధ్రీకరణ కృషిని యిందుకు నిదర్శనముగా చూపించవచ్చును. ప్రసిద్ధ కవి పండితులు, ఋతుసంహారము మేఘదూతము వంటి కావ్యలను, ముద్రారాక్షసము, ఉత్తరరామ చరిత్ర వంటి నాటకాలను, పండితరాజకృతులను తెనిగించి ప్రకటించియున్నారు. సరళమైన వచనములో భారత భాగవత రామాయణాల ఆంధ్రీకరణము జరిగినది. పూర్వపద్ధతి కావ్యాల రచన ఆంధ్ర సాహిత్యలోకమున సంస్కృతభాష మీదనే కాక ప్రాచీన వాఙ్మయము మీద కూడ వ్యాప్తి చెందుచున్న అభిరుచికి నిదర్శనమైయున్నది. విశ్వనాథ రామాయణము కిష్కింధకాండము చాలమట్టుకు ప్రకటితమై ఆంధ్ర దేశములోని ముఖ్యపట్టణాలలో స్వయముగా కవి సమ్రాట్టుగారి చేత పఠితమగుచు, ప్రజల ఆదరాభిమానాలను చూరగొనుచున్నది; కంబరామాయణము తెలుగులోనికి వచ్చినది; తులసీ రామాయణము ఆంధ్రీకృతమైనది; పుట్టపర్తి కవి కృతమైన మరొక రామాయణము త్వరలో ప్రకటితము కానున్నది. గోవింద రామాయణము పూర్తి చేయు కృషి జరుగుచున్నది. చంద్రమౌళి గారు రామాయణ సుధాలహరిని తెలుగుసీమలో ప్రవహింప చేసినారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు భాగవతోత్సవాలను, భారతోత్సవాలను ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భమున నిర్వహించి, ఆంధ్ర భారత భాగవతాలమీద ఉత్తమ విమర్శ గ్రంథాలను ప్రకటించినది. ఇంకొక వైపున గాథాసప్తశతి వంటి ప్రాకృత కావ్యముల తెనిగింపు జరిగినది; కంచుఢక్క వంటి ప్రౌఢప్రబంధములు ప్రకాశితమైనవి. ఈ రచనావ్యాసంగమంతయు ప్రాచీన సాహిత్యరీతుల పట్ల ఆంధ్ర దేశానికి గల అభిరుచికి ఉదాహరణలై యున్నవి. మరికొందరు కవిశ్రేష్ఠులు మహాయోగుల చారిత్రక గాథలను ప్రాచీన కావ్యధోరణిలో గానము చేసినారు. ఆంధ్రపురాణము, కృష్ణకథావిపంచి యీ శ్రేణికి చెందిన వాఙ్మయము. పోతన పవిత్ర జీవితమును శోభనాద్రి కవి రసవంతమైన ప్రబంధముగా రచించినారు.

పూర్వసాహిత్య రీతులపైన అభిరుచి, అభిమానము ఒకవైపు ఈ విధముగా అభివృద్ధి చెందుచుండగా మరొకవైపు దివ్యకావ్య కుసుమాలు అనేకము యీ మూడుసంవత్సరాలలో వికసించి పరిమళించినవి. విశ్వనాథ, శ్రీ శ్రీ ప్రభృతులైన కవుల రచనావ్యాసంగము సాగుచునే యున్నది; రాయప్రోలు వారు కావ్యావళిని పునర్ముద్రణము గావించినారు. తుమ్మల, జాషువా కవిశ్రేష్ఠులు అప్పుడప్పుడు గొంతెత్తి పాడుచునే యున్నారు. ఈ కవిశ్రేష్ఠులచే ప్రభావితులైన యువకవుల కవనము సాములు ఆంధ్రావనిలో బహుళముగా జరుగుచున్నవి. నాగార్జున గేయాలుగా మార్చి, అంగారవల్లరులను కావ్యవీధులలో ప్రజ్వలింపజేసిన [illegible] గూర్చి కావ్యగానము చేసిన రచయితలు, తెలుగుసీమలో మనకు కనుపించుచున్నారు. [illegible] కావ్యకుసుమాలు, వానమామలై, వాయని సుబ్బారావు కృతులు, దాశరథి కావ్యపరంపర; సి. నారాయణరెడ్డి కృతి గేయ కావ్యముల పుంఖానుపుంఖ ప్రకటన కుందుర్తి వచనకవితా ప్రవాహము గడచిన మూడు సంవత్సరాలలో మన సాహిత్యరంగమున గమనింపదగిన విశేషములైయున్నవి. సమకాలిక రాజకీయాలపైన వ్యాఖ్యానాలు, వ్యంగ్యవిమర్శనలు, తిక్కనాది కవుల జీవితములు తెలుగు కవులకు ఇతివృత్తములైన ఉదాహరణములు మనకు ఈ కాలమున గోచరించుచున్నవి.

ఈ మూడు సంవత్సరాలలో ప్రకటితములైన ఉద్గ్రంథాలను ఈ సందర్భమున పేర్కొనవలసియున్నది. తెలుగుభాషాసమితి వారి విజ్ఞానసర్వస్వ సంపుటముల (అందులో ఆంధ్రసంస్కృతి సంపుటమును ప్రత్యేకముగా ప్రశంసించవలసియున్నది) తోపాటు ఆంధ్ర విజ్ఞానకోశ సంగ్రహము ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తరువాత వచ్చిన ఉత్తమ గ్రంథములు. ఆంధ్రప్రదేశ్ అకాడమిచేత బహూకృతమైన నన్నెచోడుని కవిత్వము ఒక మేటి సాహిత్య విమర్శ; కళాపూర్ణోదయముపైన ఇంగ్లీషులో కృష్ణారావు గారు ప్రకటించిన సంపుటము మరొక ఉత్తమ సాహిత్య విమర్శ. త్యాగరాజ కృతులను చక్కగా, విశుద్ధముగా ఇంగ్లీషు లిపిలో వ్రాసి వాని అర్థమును ఇంగ్లీషు భాషలోను సంపుటీకరించి, [illegible] ఆంధ్రగానవాహినిని, ఆంధ్రవాగ్గేయకారుని, భక్తాగ్రేసరుని పరిచయము గావించిన ప్రయత్నము (మహారాష్ట్రి) అవతరణ తరువాతనే జరిగినది. తెలుగులిపి పుట్టుపూర్వోత్తరాలను తెలియజేసిన పరిశోధన ఫలము ఈ కాలముననే మనయొడలో పడినది. చాలకాలమునుండి నిరీక్షితమైన శబ్దరత్నాకర పునర్ముద్రణము యిటీవలనే జరిగినది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సిద్ధము చేయించిన తెలుగు

పాటలల సంపుటము మడికొండల సంపుటము రాష్ట్రేతరాల తరువాత ప్రకటితమైన ఉద్గ్రంథాలు. ఈ సంస్థపక్షాన నన్నయపద ప్రయోగకోశము, వ్యవసాయవృత్తికి సంబంధించిన మాండలిక కోశము సిద్ధమై అచ్చు కానున్నవి. మానవరామశర్మగారి నాట్యవేదము, అప్పారావుగారి నాట్యశాస్త్రము, రామరాజుగారి జానపద వాఙ్మయము, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము ప్రకటించిన వ్యవసాయజ్ఞానము, శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారి ఆంధ్రకవయిత్రులు (రమణీ రమణీయ సాహిత్య సమితి) ఈ మూడు సంవత్సరాలలో ప్రకటితమైన ఉత్తమ వాఙ్మయము. ఈ వాఙ్మయము ఈనాడు తెనుగుభాషలో జరుగుచున్న బహుముఖమైన కృషిని వివరించుచున్నది

ఈ కృషితో పాటు సంస్థాగతమైన కృషినిగూడ ఈ సంవత్సరము పేర్కొనదగియున్నది. కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్తు సూర్యరాయాంధ్ర నిఘంటు ప్రకటన కార్యమును త్వరలో పూర్తిచేయనున్న శుభవార్తతో పాటు ఇతర సాహిత్య కార్యక్రమాలను నిర్వహించదలచిన వార్తగూడ శ్రవణగోచరమై సంతోషము కలిగించుచున్నది. హైదరాబాదులోని ఆంధ్రసారస్వత పరిషత్తు ఆంధ్రవాఙ్మయ చరిత్రను ప్రకటించినది. ప్రాచ్యపాశ్చాత్య తత్త్వశాస్త్రమును ఆంధ్రీకరించి, ప్రకటించుటకు నిర్ణయించినది. సంస్కృతి వాఙ్మయచరిత్ర ప్రకటనముగూడ త్వరలో యీ సారస్వత పరిషత్తుపక్షాన జరుగనున్నది. లక్ష్మణరాయ పరిశోధక మండలి కేంద్రప్రభుత్వమునుండి కొంత ఆర్థిక సహాకారము పొంది తెలంగాణ శాసనముల రెండవ సంపుటమును అచ్చువేయుటకు పూనుకొనినది. దక్షిణభారత పుస్తకసంస్థ గ్రంథప్రకటనము ద్వారా తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుచున్నది. విశాలాంధ్ర ప్రచురణాలయము ఉపయోగకరమైన విజ్ఞానవాఙ్మయము, బాలవాఙ్మయము, ఆంధ్రదర్శిని ద్వితీయ సంపుటము, నృత్యరేఖ, గురజాడ కవి రచనలు, గిడుగు పంతులు గ్రంథములు మొదలైన ఉత్తమ వాఙ్మయము ప్రకటించుచు చేయుచున్న కృషి ప్రశంసనీయమై యున్నది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ యేర్పడి, నిర్ణీత కార్యక్రమముతో పురోగమించుచున్నది. రాబోవు సంవత్సరము చేనేతవృత్తికి సంబంధించిన మాండలిక కోశము, నన్నయ సమకాలిక కవుల శబ్దప్రయోగ కోశము, తిరువాతి తిక్కన పదప్రయోగ కోశమును సిద్ధము చేయించుటకు తీర్మానించి పురోగమించుచున్నది, ఉత్తమ సాహిత్య గ్రంథాలకు బహుమతులను ప్రకటించుచు రచయితలను ప్రోత్సహించుచున్నది కేంద్ర సాహిత్య అకాడమి యితర భాషలనుండి ప్రామాణిక సాహిత్యమును తెలుగులోనికి తీసికొనివచ్చు కార్యక్రమమును నిర్వహించుచున్నది. రవీంద్ర శతవార్షిక జయంత్యుత్సవము వరకు రవీంద్ర వాఙ్మయమును సమగ్రముగా అన్ని భారతీయ భాషలతో పాటు తెలుగులోనికి గూడ అనువదింపజేసి, ప్రకటించుటకు నిర్ణయించినది; ఆంధ్ర కథా సంపుటమును ప్రకాశింప జేసినది. ఆంధ్ర కావ్య సంపుటము త్వరలో రానున్నది. ఆంధ్ర సాహిత్య చరిత్ర తెలుగులోను, ఇంగ్లీషులోను వ్రాయించుట పూర్తియైనది. త్వరలో ప్రకటనగూడ జరుగగలదు. ఆంధ్ర విశ్వవిద్యాలయము పక్షాన శబ్ద వ్యుత్పత్తికి సంబంధించిన నిఘంటువు సిద్ధమగుచున్నది. మద్రాసు

విశ్వవిద్యాలయము ఆంధ్ర వాఙ్మయ చరిత్ర సర్వస్వ ప్రకటనను ప్రారంభించినది. ఆంధ్ర భాషలోను, ఉర్దూలోను ఉత్తమ చరిత్ర వాఙ్మయమును, విజ్ఞాన వాఙ్మయమును ప్రకటించు ఆశయముతో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి యాజమాన్యమున ఉర్దూ తెలుగు అకాడమి అవతరించినది. దక్షిణభారత హిందీప్రచారసభ దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారి జీవిత చరిత్రను ప్రకటించినది. శ్రీ కాళేశ్వరరావుగారు తమ జీవితచరిత్ర ప్రథమ భాగమును నవ్యాంధ్రము పేరుతో ప్రకటించినారు. ఈ విధముగా గడచిన మూడు సంవత్సరాలలో తెలుగుదేశమందలి సారస్వత స్థితిని, కృషిని స్థాలీపులాక న్యాయముగా పైన పేర్కొనుట జరిగినది; ఈ కృషి సర్వ విధాల ప్రశంసనీయమై, ఉజ్జ్వల భవిష్యత్తును సూచించుచున్నదని చెప్పవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుజరిగిన తరువాత తెలుగుభాష ద్వారా పరిపాలన జరుగవలసిన ఆవశ్యకత గుర్తింపబడినది. శాసనసభ [illegible] పరిపాలనకు సంబంధించిన శబ్దకోశమును సిద్ధముచేయుటకు ఒక సంఘము నియమింపబడి పనిచేయుచున్నది. ఈ శబ్దకోశము పూర్తయినదనియు, త్వరలోనే ప్రకటితము కాగలదనియు తెలియుచున్నది. ఆధునిక అవసరాలదృష్ట్యా తెలుగులిపిలో చేయవలసిన మార్పులను సూచించుటకు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నియమించిన సంఘము తన పనిని పూర్తిచేసినదని తెలియుచున్నది. తెలుగుభాషకు మంచి టైపు యంత్రములను నిర్మింపవలసియున్నమైకూడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రద్ధవహించుట ముదావహమైన విషయము.

గడచిన మూడుసంవత్సరాలలో ఆఫ్రికా జాతీయోద్యమము, ఈజిప్టుదేశచరిత్రము, తురుష్క ప్రజాస్వామికము వంటి చరిత్ర గ్రంథాలు ప్రకటితమైనవి. ఆంధ్రగాయకులచరిత్ర, ఆంధ్రవాగ్గేయకారచరిత్ర, దక్షిణదేశములోని నాట్యములు, గృహాలంకరణము–ముగ్గులు, అంటువ్యాధులు, వంటలు—పిండివంటలు మొదలైన వివిధ విషయాలమీద విజ్ఞానదాయకమగు వాఙ్మయము ప్రకటితమైనది. సరోజినీదేవి, శరచ్చంద్రుడు, చలం మొదలైన సాహితీపరుల జీవితములు ప్రచురింపబడినవి. ఆంధ్ర భాషలో జరుగుచున్న సారస్వతాభివృద్ధియొక్క వైవిధ్యమునకు యీ కృషి మంచి నిదర్శనమై యున్నది. ఇతర భాషలనుండి సాహిత్యము–ముఖ్యముగా నవలలు యీ మూడు సంవత్సరాలలో చాల ప్రకటితమైనవి. ప్రేమ్‌చంద్, శరచ్చంద్రుల రచనలు పూర్తిగా తెలుగులోనికి వచ్చినవి. జైనేంద్రకుమార్, ఇలాచంద్రజోషి, గోర్కీ, టాల్‌స్టాయ్. జోలా, హ్యూగో, పెర్ల్ బక్. మొపాసా ప్రభృతుల రచనలు తెలుగుభాషలో పరివర్తింపబడినవి. దేశికవితామండలి, ఆదర్శ గ్రంథమండలి, దేశోద్ధారక గ్రంథమాల మొదలైన సంస్థలు తెలుగు భాషాభివృద్ధికొరకు చేయుచున్న పని గమనించదగియున్నది. స్వతంత్ర నవలలు కొన్ని యీ మూడు సంవత్సరాలలో ప్రకటితమైనవి. కొడవటిగంటి, భాస్కరభట్ల, బుచ్చిబాబు, శ్రీదేవి, సాంబశివరావు ధనికొండ ప్రభృతులను యీ నవలా రచయితలలో పేర్కొనవలసి యున్నది. నోరి నరసింహశాస్త్రిగారి కవిత్రయానికి సంబంధించిన తమ నవలలలో మూడవదైన మల్లారెడ్డిని ప్రకటించినారు. మొత్తముమీద యీ రంగములో గడచిన మూడు సంవత్సరాలయందు అనువాదాలకే హెచ్చు ప్రాముఖ్యము లభించినట్లు స్పష్టమగుచున్నది.

ఆధునికాంధ్ర సాహిత్యములో ప్రత్యేకముగా ప్రశంసింపదగినది కథావాఙ్మయము. ఈ మూడు సంవత్సరాలలో యీ రంగమున చక్కని అభివృద్ధి జరిగినదని చెప్పవచ్చును. చలం, దీక్షితులు, గోపీచంద్, మునిమాణిక్యం, పద్మరాజు, రామకృష్ణశాస్త్రి, మొక్కపాటి ప్రభృతులైన ప్రముఖాంధ్ర కథకులు తమ కథానికలను సంపుటాలుగా ప్రకటించినారు. ఈ కథకుల రచనలను సమీక్షించుచు, 'అక్షరాభిషేకము' జరిగినది. యువ కథకులు ఎందరో ప్రతిభావంతములైన కథానికలను వ్రాసి భారతి, ఆంధ్ర వారపత్రిక, స్వతంత్ర, ఆంధ్రపత్రిక, గోల్కొండ మొదలైన పత్రికలలో ప్రకటించుచున్నారు. జాగృతి, చుక్క, ఆంధ్రజ్యోతి (యువ ప్రచురణ) మొదలైన పత్రికలలో కథాసాహిత్యము బహుళముగా ప్రకటితమగుచున్నది. నవ్యసాహితీ సమితి గడచిన సంవత్సరము కథానికల పోటీని నిర్వహించి, ప్రకటితములైన వానిలో ఉత్తమ కథను యెన్నుకొని, ఆ కథకుని సత్కరించి యున్నది. కథానికతోపాటు నాటిక మన యువరచయితలు ఈ మూడు సంవత్సరాలలో ప్రత్యేకముగా ఆదరించి, ఉపాసించిన వాఙ్మయ విశేషము. ఈ కాలమున శ్రీ రాజమన్నారు, శ్రీ గోపాలరెడ్డిగారల వంటి పెద్దలు తమ నాటికలను సంపుటీకరించి, ప్రకటించినారు. బాలసాహిత్యము యీ కాలమున విశేషముగా ప్రకటితమైనది; కేంద్ర ప్రభుత్వము కొన్ని పుస్తకాలకు బహుమానాలను ఇచ్చి ప్రోత్సహించుచున్నది. రచయితలు వ్యక్తిగతముగానే కాక, సంస్థలు కూడ బాలవాఙ్మయము ప్రకటనము పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసికొనినవి. తెలుగుభాషలోని ఉత్తమ ఖండకావ్యములను యేరి కూర్చి ఇంగ్లీషులో ప్రకటించుటకు ఈ కాలమున యువకులు కృషిగావించి యున్నారు. East and West. త్రివేణి మొదలైన పత్రికలను యీ సందర్భమున ప్రత్యేకముగా పేర్కొనవలసి యున్నది.

ఈ విధముగా గడచిన మూడు సంవత్సరాలలో ఆంధ్రభాషాభివృద్ధికి వ్యక్తిగతముగాను, సంస్థాగతముగాను, జరిగిన కృషి గణనీయమై యున్నది. ఈ కృషిలోని వైవిధ్యము కూడ గమనించదగి యున్నది. ఆధునిక అవసరాల దృష్ట్యా విజ్ఞానవాఙ్మయ ప్రకటనము పట్ల మనవారు ఇప్పుడిప్పుడే శ్రద్ధ చూపుట ప్రారంభించినారని చెప్పుటకు మనముందు తగినన్ని ఉదాహరణాలు కనుపించుచున్నవి. బహుముఖమైన యీ సారస్వత కృషి మన భాషను శక్తిమంతమును సంపన్నమును గావించుటకు తోడ్పడుచున్నది. ఇప్పటివరకు జరిగిన పని అల్పముగానప్పటికిని, యిక ముందు చేయవలసినది అపారము కాదు.

సింధు చరిత్రలో సిందూరరేఖ

శ్రీ "రంగారావ్"

ఠంగాగా సీమంతాన కుంకుమ. రామచిక్కని తళ్ళిమెరుపు. మబ్బుల ముంగురులను గాలికెరటాలతో సద్దుకుంది. మహమ్మద్ బిన్ కాసిము నమాజ్ ముండిలేచి నిల్చున్నాడు. అరనిముషం కనుమోడ్చి అల్లాకు మళ్ళీ తన కృతజ్ఞతను తెలుపుకున్నాడు. మోకాలి కిందికను పరచిన బట్టను వంగి తీసుకున్నాడు. తూర్పు వైపు తిరిగాడు.

రావాడ్ కోట బురుజామీద హరితకేతనంపు నడుమ నెలవంక హాస్యం చేస్తూంది. నాలుగురోజులక్రిందట ఆచోట రెపరెపలాడిన సూర్యధ్వజం అదృశ్యమయి హిందూదేశ చరిత్రలో మాసిన పుటగా మారింది.

మహమ్మద్ కాసిము తనచేతుల వంక చూసుకున్నాడు. ఎన్ని గాయాలు! ఎన్ని హత్యలు! మొక్కనుండి పూవును త్రుంచినంత సునాయాసంగా తలలు తీయగలిగిన కాసిము—దేహం ఒక్క క్షణకాలం వణకిపోయింది. ధైర్యమే మూర్తి పురై తన్నదిరించగా, ఆ ధైర్యవాహినిలో చిరు అలపాటు కదనమయింది. 'నీరూం' కోట సాధించిన తర్వాత చిన్నచిన్న నావలతో ఉత్తుంగతరంగ సముపేతమయిన సింధునదిని దాటడమూ, రణరంగంమీద రావాడ్ రాజా దహిగాడి నాయకత్వాన ధీరోన్నత రాజపుత్రులను ఓడించడమూ ఒకఎత్తయితే—రావాడ్ కోటను ముట్టడించి, బురుజామీద ఖలీఫావలీద్ జెండా ఎగురవేయటం మరొక ఎత్తు అయింది. అయినా ఈ రాజపుత్రులకు ఎంతపట్టుదల!! ఇంత రక్తంలోనూ స్నానం చేసి బురుజామీద పచ్చరంగు పతాక ఎగురవేసినా పరిపూర్ణత్వం విజయలక్ష్మిని పరిహసించింది. దహిరుని అంతిపుర కాంతలు అగ్నిలో దూకారు.

'ఇబ్రహీంఖాన్!' అని హఠాత్తుగా పిలిచాడు మహమ్మద్ కాసిం.

పరుగెత్తుకుంటూ వచ్చాడు ఇబ్రహీంఖాన్. నడుమునుండి కొంచెం వంచి సలాముచేసి పాల్గడుగుల దూరాన నిల్చున్నాడు.

"దహిరుడి కుమార్తెలిద్దరూ దొరికారా?"

"లేదు హుజూర్! మన సైనికులు ఒళ్ళంతా కళ్ళుచేసుకుని వెతుకుతున్నారు. పొద్దువాడేలోగా వాళ్ళిద్దరూ మీముందు నిల్చోగలరు హుజూర్..."

"మాటలు కాదు ఇబ్రహీం, పనికావాలి!" అంటూ కోట వైపు నడిచాడు కాసిము. ఇబ్రహీంఖాన్ నవ్వుకున్నాడు.

"ఏమిటి ధర్మా, ఆనవ్వు?" అంటూ ఎదురయ్యాడు తోటి దళనాయకుడు సలీము.

"ఇంకేముంది సలీం! మామూలే! మదిరా - మగువ—"

"ఏమిటి కథ?"

"చనిపోయిన రాజకూతుళ్ళమీద కాసింగారి కన్నుపడింది."

"సహజమే కద!"

"అదికాదు సలీం! కొంకలు తీరిన నాయకులోడిన రంగంమీద ఈ కుర్రవాడు జయించడమే అపూర్వం. అలాంటప్పుడు—సామ్రాజ్యం సుస్థిరం కాకముందే, శత్రుశేషం సమూలంగా నాశనం కాకముందే కోటబయట రాబందుల దప్పిక తీరకముందే, దహిరుడి రాణి దూకిన మంటలు ఆరకముందే — మన నాయకుడిగా దిగినవాడే తీవ్రంగా స్త్రీల కౌగిలిలో పడితే, మిగతా సైన్యం ఏం కావాలి? క్రమశిక్షణ, శాంతిభద్రతలు ఏమయిపోవాలి? ఆలోచించు..."

"నీవింతా మరీ ముసలివాడవోయ్ ఇబ్రహీం! లేకపోతే ఇంతగా భ్రమించవు. యుద్ధం జయించిన తర్వాత కుర్రాళ్ళకు కాస్తయినా ఉపహారం లేకపోతే ఉత్సాహం చచ్చిపోదూ? నవశాసకుడు కాసిమున్నంతకాలం శాంతిభద్రతలు గుండెమీద చేతులు వేసుకు కండ్లు మూసుకోవచ్చు ...... కదనరంగం మీదయినా, కామిని అధరం మీదయినా—ఎల్లప్పుడూ, కాదనకపోవటం శూరుల లక్షణమని, కాసిము ఇంకా పైలాపచ్చీసుని దాటలేదని గుర్తుపెట్టుకో ఇబ్రహీం!"

"కాఫరు కన్నియ కౌగిటి రేఖ విన్నా పలకరించినట్లుందే సలీం..."

"నిజంగా ఈ హిందూకన్యలను చూస్తుంటే దేహం వరదలా పొంగి మొగ్గలా విచ్చుకుంటుంది సుమా!" అని సలీం కండ్లు మూసుకుంటే ఇబ్రహీంఖాన్ పెద్దగా నవ్వాడు; సలీము వీపుని చరిచాడు.

వారిద్దరి నవ్వుకూ రావాడ్ కోట కండ్లు చెమర్చాయి.

* * * *

"మట్టినీ, రాయిని కైవసం చేసుకున్నావని కైపులోకి పోకు కాసిమ్! మేము మనుష్యులం; అందులో మా అగ్ని వంశజాలం. మాలో ప్రవహిస్తున్నది నీరు కాదు; రాజపుత్రుల రక్తం. యుద్ధభూమి మీద జయం మాది కాకపోవచ్చు, కాని మా వ్యక్తిత్వానికి, మా జాత్యభిమానానికి నాశనం ఉండబోదు. నెత్తురుమడుగుల నిండి మా నీతి సంపదమీద కొరివి చేతులు చాచిన దోపిడిదొంగలు ఒక్కరు కాదు. ఇద్దరు కాదు. ఇలాటి దండయాత్రలూ, గండయాత్రలూ మా చరిత్ర నిండా కన్నాము, దండిగా విన్నాము. అయినప్పటికీ మా లక్ష్యం అచలం, మా జాతీయత చిరంజీవి. నీలాటి రాహువుల ఆయువు అష్టమాత్రమే, మా సూర్యచంద్రులు కలకాల అతిథులు...మా నాన్నను చంపావు. మా అమ్మను అగ్నిలో

దూకించావు. మా వారిని నాశనం చేశావు. మా ఇల్లంతా కాడిగా చేసుకున్నావు. ఇక మిగిలింది మేము. మహావీరుడయిన మగధీరుడి ఎదుట మతిచెకట్టిన హస్తాలతో నిల్చున్నాము—ముకుళం! నీ చేతిలోని ఆ కరవాలాన్నిలా పారవేస్తే......"

హుంకరించి దూకబోయిన ఇబ్రహీంని చిరునవ్వుతో వారించి ఇటు తిరిగి అడిగాడు కాసిము—"...పారవేస్తే ఏం చేస్తావు చందన్ దేవీ ?"

"నీ గుండె నెత్తుటితో మా తలిదండ్రులకు తర్పణ చేస్తాను. తర్వాత వాళ్ళను చేరుకుంటాను. మధు కలశాన్ని అందించే బలహీనలకు బానిసలకు గురులయిన మీకు రాజపుత్ర కాంతలంటే కేవ స్వభావాలు కొంచీ, రాజపుత్ర గర్వాలన్నీ గొంతి పాతర వేస్తాను..."

"చందన్ దేవీ...అందం ఆకారంగా, ఆనందం ఊపిరిగా వున్న నీలో ఈ ఆవేశాన్ని చూస్తుంటే..."

"...చూస్తుంటే—?" అని మొదటిసారిగా పెదవి కదిల్చింది రాగిణీదేవి.

"మా చెల్లెలు ఫాతిమా గుర్తుకు వస్తున్నది..." అన్నాడు కాసిము మెత్తగా.

"ఛీ! దుర్మార్గుడా! సగం నిముషం తర్వాత కయ్యాడు చేరి పానిదానిని కూడా పోనీరీ అనగల్గిన జంతువులు మీరు!"

"నోర్ముయ్!" అని గర్జించాడు ఇబ్రహీంఖాన్. మహమ్మద్ బిన్ కాసిము పలికాడు. అతడి కళ్ళలోని లాలన చూసి ఇబ్రహీము రసికత్వం మౌనం గవ్వుకుంది.

"చందన్ దేవీ! రాగిణీదేవీ! మీ ఇద్దరికీ రానున్న భాగ్యాన్ని ఊహించారా?"

"బురఖాలు తొడిగి మొగలపీఠి వారమై, నీ ఇంటిలో సీకంటికింపుగా, మధుపాన మధురగానాల మధ్య గడిపే జీవితం ఏనాటికీ మాపాలిటి భాగ్యం కాజాలదు కాసిం! ఈ మాట మరవకు!" అంది చందన.

"నీ ప్రేమ లాలన లాలించి, నీ హస్తస్పర్శకు పులకించేవి మా శవాలని తెలుసుకో!" అంది రాగిణి.

"మీ ఇద్దరి వివేకం ప్రశంసనీయమయినా ఈ విషయంలో మీరు పొరబడ్డారు. ఈ దేశమంతా మావారిదిగా చేసి, ఇక్కడి పౌరులందరినీ ఏకం చేసి, వారందరికీ ఒక్క దేవుడి పేర్పరచాలన్నది నా జీవితాశయం. ఆ ప్రయత్నంలో ఆనందానికి విషాదానికి చోటు లేదు. నా శవం కూడా మిమ్మల్ని స్పృశించదు. మీ భవిష్యజీవితం మరొక తీరున వుండగలదు."

అక్కచెల్లెళ్ళిద్దరూ ఆశ్చర్యంతో చూశారు. ఇబ్రహీం మొహం మీది ప్రశ్నను చూసి నవ్వాడు కాసిము.

జవాబు చెప్పసాగాడు.

* * *

అటూ ఇటూ అశ్వికదళం అపరాగా సాగిపోతూంది వేగిరి.

"అక్కయ్యా!" అంది చందనదేవి. రాగిణి చెల్లెలివైపు చూసింది.

"ఆ ఖలీఫా ఎలా వుంటాడో..."

"ఏమో...!"

"కొండాటి ఎరగని మనం జన్మభూమిని దాటుతున్నామంటే ఏమిటోగా వుందక్కయ్యా!"

"నాన్నగారు వీరస్వర్గం అలంకరించిన తుణావ జీవి అలయంలో వుండకపోతే అమ్మావాళ్ళతో 'జౌహార్' చేసి వుండే వాళ్ళం. అయినా..."

"ఆ అవసరం లేదు మనకు...అక్కయ్యా...ఈ వుంగరాన్ని మింగి—"

"తొందరపడకు చందనా, తొందరపడకు! అమ్మను, నాన్ననూ మనలను దూరం చేసిన మహాపాపిగాడికి జవాబు చెప్పొద్దా చందనా?"

"అంతే కాదు...మన సంస్కృతి నాశనం చేసి మన ఆలయాలను కూల్చి—తన దేవుడిని, తన మతాన్ని, ప్రబోధిస్తాడట ద్రోహి!"

"చందనా! మన మతం ఎంత గొప్పదయినా మన ధర్మం ఎంత ఆదర్శవంతమయినా, మనవారు ఎంత వీరులయినా — లౌకికంగా ఘోరపరాజయాలు మనవవుతున్నాయి. అనైకమత్యమూ, అవనిపరుల ఆవేశమూ మనవారి పాలిటి శని గ్రహమయి మన చరిత్రను అపప్రతిష్ఠతో నింపి, మన భవితవ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి. చనిపోయిన మన అమ్మ, ఆమెతోటివారూ, ఒక్కొక్క తురక చొప్పున చంపి, పోయివుంటే ఎంత బాగుండేదో ఆలోచించు చందనా!"

"వందల వేల ప్రజల ప్రాణాలు తీసి, అబలలపై అత్యాచారాలు జరిపిన ఆ కసాయివాడిని, ఆ అవినీతిపరుడిని, మనలను తన ఎదుట నిల్చోబెట్టి బుద్ధిమంతుడిలా నీతులు మాట్లాడుతుంటే నిప్పుల వర్షంలో తడిసినట్లయింది..."

"నీ కన్న పెద్దదాని అనుమానభారం నీ వెరుగవా చందనా? పరువంపు మగువలు పరాయిచేతుల చిక్కి మరో దేశానికి వెళ్ళబోవడం కన్న ప్రాణాలు కోల్పోవడం వాంఛనీయమే — కాని ఆత్మహత్య - పాపమే కాదు, అజ్ఞాన లక్షణం కూడా. ముష్కరులు ముట్టడించినప్పుడు మూగలమై మన ప్రాణాన్ని మనమే చులకన చేస్తే వైరుల కంటె బలహీనుల మవడం లేదా? తర్వాత వారి దురంతాలకు రాచబాటలు వేయడం లేదా?... అందుచేత — చందనా! నెమ్మదిగా ఆలోచిద్దాం. దేహంకన్న దేశం ముఖ్యమనుకుని పనిచేద్దాం. మన సుగుణాలు ఏకమైనచోట విజయధ్వజం నిల్పుదాం. చతుర్విధోపాయాలతో కూడి దానిమీద మేడ కడదాం. యాదవ కులంలోకి ముసలం విసురుదాం!" అంది రాగిణీదేవి—ఎల్లకాలపరదాల గుండా అవలోకిస్తూ. అక్క కళ్లల్లోని వింతవెలుగులను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించింది చందన.

"చేతచిక్కిన రాచిలుకలకేదంటారో కాసిము! తెలివితక్కువనకూడా రాజభక్తి అంటారు కాబోలు—" అని నవ్వుకున్నాడు అశ్వదళాధిపతి అల్లాబక్ష్.

ఎదుట గల్పించిన వసంతాన్ని కాదని, గిరుగునవెలి శిఖరానికి సమానరయిన జగన్మాత్రపు చిత్రములు తెలియక మీసాలు మెక్క

అశ్వతరంగాలమధ్య పల్లకీ పడవ పశ్చిమంగా సాగిపోయింది.

*　　　*　　　*

కిటికీగుండా ఎత్తుగా, గుండ్రంగా స్తంభాలూ గోళాలూ కనిపిస్తున్నాయి.

రాగిణి పడక్కు తిరిగింది. కిటికీకి ఎదురుగానున్న అద్దంలో పెద్ద మసీదుబింబం తొంగిచూస్తోంది. రాగిణి అద్దందాకా నడిచింది. పావడకుచ్చిళ్లను ఎగదోసి చూసింది.

ఎత్తుగా, విశాలంగావున్న అద్దంలో—మెత్తటి మేఘశకలమై తెల్లటి సాగరతరంగమై ప్రతిఫలించింది. పట్టు యామా తివాసీ; ఆ తెలుపుమీద, హృదయంలా చీలిన రాగిణి కేశి నల్లగా మెరిసింది. ఆసౌందర్యాన్ని, దాని తారతమ్యాన్ని పోల్చిచూడసాగింది మూలగా కూర్చున్న బందీ.

రాగిణి చప్పట్లు కొట్టింది; దాసీది వచ్చింది.

"ఆ కిటికీని మూసెయి."

దాసీ కర్తవ్యం పూర్తిచేసింది.

చిన్నగిన్నెలు రెండిటిని, ఒక కుండీకలశాన్ని పాలరాతి పలకమీదవుంచి వెళ్ళింది దాసి. తొంగిచూసింది రాగిణి. కలశంలో లావాడీ హిళు గుధిరం పలకరించింది. మయూరాసనంమీది గాయం కనుమాసింది. "ఈ పైజామా, కుర్తా నాకెంత అందంగా వున్నాయో తెలుసా?" అని తన్ను ప్రశ్నించింది రాగిణి.

"ఆ వేషం ఇంకా ఎంతకాలం ధరించాలో?"

రాగిణి పలకలేదు; నవ్వింది.

"ఊ...మొక్క కల్ప మన్నించడంలేదూ ఈ తురకకొంపలో?"

"చెల్లెలా! హిమాలయాల ప్రక్కన నరుడెంత? హిందూమతం ఎదుట మనభాగమెంత? ఆలోచించు. దాశరథిపతి దర్శనార్థం దక్కంటుకు రాగా చే అతనికి తోడుగుండి బుద్ధకొండకు శృంగభంగం మొదలవుతుంది. హృదయానికి కట్టెం కాస్తే, మనసుకు గొళ్ళెం తీసి—చేసుకు పోదు!"

"శిఖరం చిగురూమని పరసానా సముద్రంలోకి కొట్టా డిందగల స్థితప్రజ్ఞత్వం నాది కాదక్కయ్యా!"

"చందనా!" అని చెల్లెలిని అక్కున చేర్చుకుంది రాగిణి.

చందన గద్గదకంఠంతో పలికింది "కన్నవారిని కట్టుకున్నవాడిని అన్నతమ్ముళ్ళనూ తక్క మరొక్కరిని చూడరాని మనం ఇలా పుంసకం జాతికన్యలకి విగ్రహంకాదా అక్కయ్యా? అతి దూరం ఆయువుపట్టయిన సంప్రదాయానికి మన తీవ్రప్రతిఘటన కళంకం కాదా?"

"చందనా! నువ్వన్నది నిజమే. కానీ—సుస్థిరమయిన పరిస్థితులలో మన జీవితాలను నిర్ణయించి శాసించగల సున్నితంపు సూత్రాలు ఇలా కొందరికి ఆపత్సమయాన మారిపడటం దోషం కాదని నా మతం. నీవో తొక్కడలేవున్నా మన మనసు లెక్కడో వున్నాయి కదా......తలమీద కలిపి కొలిచే మన కొలువులను పోషించే పాపాత్ములకు ఒకపాతమయినా శిక్ష గద్ది?......"

—దాసీది రొప్పుతూవచ్చింది; వెళ్ళింది.

హెగ్గడికత్తెల ఉగ్గడింపులు ఉచ్ఛస్థాయి కేగాయి. తద్గా—పర్షియా సామ్రాజ్యాధిపతి ఖలీఫా హరీరి—తన నమ్మినబంటు కొలువుకు పంపిన వజ్రాల వయ్యారాల నేత్రపర్వంగా తిలకించడానికి విజయం చేశాడు.

"రాచకార్యాల తొందరలో సౌందర్యారాధనకు జాప్యమయింది. ఇంతకు ఆలస్యం మన్నిస్తారు కదూ?" అన్నాడు ఖలీఫా కష్టం నవ్వుకుంటూ.

మోటు వేళ్లు మీటిన తీగలా కంపించిన చెల్లెలిని—గుండెలా పొదిలిపట్టుకుంది రాగిణి.

"నా మందిరాలలో అత్యుత్తమమయిన హవామహల్ మీదిగా చేశాను. అన్ని సౌఖ్యాలూ అమరినాయా మీకు?"

"కొరత విడిచి మాకం గుతున్నాయి."

"ఓహోహో!...తుమ్మెద మాత్రం వీణ ఎందో వరించినది రాగిణి దేవి కదూ?"

"చిత్రం" అన్న కంఠం ఖలీఫా పాలిటి విచిత్రమయింది.

"ఇలాంటి సంగీత గాత్రమూ, కుసుమకోమలమూ సృష్టించ కలిగిన భరతఖండం ఎంత ఐశ్వర్యవంతమో కదా!"

"పురుషోత్తముడినీ, చంద్రగుప్తుడినీ కన్నది నా దేశమేనని చెప్పలేను కాబోలు!"

ఖలీఫా కనుబొమలు లేగాయి. రాగిణి పునాదుల ఆవ్యక్తి అతడి అవరాలను తెలం చేయుకుంది. "ఓహో! చందన దేవి అందానికి అగ్రహాంకిద్దిన మెరుపులు ఎంత రమణీయంగా వున్నాయి?" అని రసికలోలుపతో, రాక్షసితో, మెరుగించిన ఖలీఫా కిరాంపు కనుపులు అతడి అంగరకామీది రతనాలతో పరాకీ కొలయి. ... వెనక ప్రాణ నరిపాలను, కెంపు పనక గోంప ముంపునూ గణిస్తూంది చందన.

"జహాఁపనాహ్!"

"రాగిణీదేవి!"

"మేము మా దేశం దాటి ఇన్నివేల మైళ్ళు దాటి మీ నాట ప్రవేశించాము; మీ కోట నివసిస్తున్నాము."

"సమ్మతిస్తే దేవి! నా సర్వస్వమూ చేతులుకట్టుకుని మీ పాదాలచెంత నిలుస్తున్నాయి."

"సువిశాల సామ్రాజ్యానికి ఏకచ్ఛత్రాధిపతులు కదూ—మీరు?"

"మీ ఇద్దరి హృదయ సామ్రాజ్యం నావని నమ్మలేకున్నాను రాగిణీ!"

"సకలజన సేవితులూ, సర్వస్వతంత్రులూ కదు - మీరూ?"

"సన్నకత్తెల సన్నిధానంలో స్వాతంత్ర్యం సేనకవ సుందరీ!"

"ఎంకెత్తులో మొట్టమొదట మీరు కడ్డెందడం రివాజుకదు జహాఁపనాహ్?"

"శబ్దాలందుతున్నాయి కానీ, అర్థాలు చిందిపోతున్నాయి రాగిణీ!"

"మరొక్కరి పాదంలో గ్రుచ్చిన పుష్పాన్ని ఆఘ్రాణించడం మీకు అలవాటేనా, జహాపనా?"

"ఎంతటి రాగిణి నీ మాటలు?"

"ఎంగిలిపాత్రను నాలుకతో నాకడం ఉత్తమ పురుషలక్షణం కాజాలదు కదూ?"

"ఏమిటి?" అన్న ఖలీఫా కళ్ళల్లోని సంభ్రమాంకురాలు రాగిణి వ్యాఖ్యానికి తోడై జ్వలించాయి.

ఆగ్రహాన్ని దిద్ది విశ్వాసానికి ఉలిక్కిపడింది దంపతి.

* * *

"ఇబ్రహీం ఖాన్!" కాపలాకేక దిగంతాలను తాకింది.

బాణంలా వాలాడు ఇబ్రహీం.

"ఇదే దఫ్వు."

గద్దించాడు ఇబ్రహీం ఖాన్ తలెత్తి చూసి అరిచాడు — "కాదు. కాదు. ఇది నిజం కాదు!"

నిర్వికారంగా నిల్చున్న మహమ్మద్‌ని చూసి నిర్ఘాంతపోయాడు. కాలికింద నేల కదిలిపోతుంటే ఫర్మాన్ కమ్మలోని ఆఖరి వాక్యం మళ్ళీ చదివాడు — 'నీతికీ, రాజనీతికీ అతీతమయిన అహంకారంలో పూతిపుష్పాలను మాలికగా పంపడం మహా నేరం; ఉచితమైన కొంత అత్యాచారం. అందుకు మరణమే శిక్ష.' — శూన్య దృష్టితో చూశాడు ఇబ్రహీం.

"ఎద్దుచర్మం సవ్యంగా వుందా ఇబ్రహీం?"

"హుజూర్! హుజూర్!"

"నిందితుడు దాహిరుడు కపర్దకు!"

"ఆ మోసానికి తల ......"

"ష్! ప్రస్తుతపు పని చాలా వుంది ఇబ్రహీం! ఇదిగో నా కరవాలం; ఇదిగో రాజముద్ర. వీటిని గ్రహించు. నేటినుండి ఈ నాటి మన సేనకు అధిపతివి నువ్వు..."

"హుజూర్! ...ఇంతటి అసత్యం! ఇదెంతో అన్యాయం!"

"రాజశాసనమే దేవుడికి సమ్మతం సైనిక ధర్మం ఇబ్రహీం!"

"నా చేతులార మిమ్మల్ని బంధించలేను హుజూర్!"

"నువ్వు పురుషుడివి; అపైన సైనికుడివి — ఇబ్రహీం! నాకు బదులుగా నా ఆఖరి శాసనం పాలించు; నువ్వు నా నాయకత్వం వహించు. నా పురుషుడిగా నా ఆఖరి కోరిక ఆలకించు. ఎద్దుచర్మంలో కుట్టి నన్ను మాతృభూమికి పంపించు."

* * *

"పరమ నీచుడు కాసిం కవాని, కళ్ళాగ నాస్తిగాని దరికి రాలేకపోయిన్నది — రాగిణి. అంతేనన్నది ఆమె అనుంగుపరిచారిణి.

చల్లని వెన్నెలకలశం రాగిణిలో నా కలలు పొంగిపొర్లాలి; శిథిలమవుతున్న విరజాజిపువ్వు చందనలో నా ఊహలు ఊయ్యాలలు ఊగాలి... మందారం నిండినా, ఎద్దు చర్మం ఎండినా ఆ నాటి ఆయువు ఆ సమయంలోనే... ఆ వార్త తెచ్చిన కొత్తలతో. నిజాం గమ్మత్తైన హవాములు వాలి. ఆనందంలో తేలి, అనంతంలో వాలి పోగల సుముహూర్తం ఎన్నడో కదా?... ఆ అదృష్టం ఇవాళ రాత్రి నాదయితే..."

— ఆతురతగా గోడలోకి చుట్టవిలోని ఊహిస్తుంటూ కూలబడ్డారు చీకటి మనుష్యులిద్దరు.

"జహాపనా!"

"కబురు తెచ్చాడు ఖలీఫా."

"సింధురాష్ట్రంనుండి ఇబ్రహీం ఖాన్ కమ్మ పంపాడు!"

"వచ్చింది వేళ కమ్మలు కమ్మటివి కావు వజీర్!"

"ఇబ్రహీం ఖాన్ పంపిన సైనికుడు దారిలో చనిపోవడంచేత — దీనిరాక ఇప్పటికే ఆలస్యమయింది జహాపనా! చాల అవసరమయిన వార్తను తెచ్చింది ఇది!"

"ప్రధానాంశం పఠించండి, వింటాం!"

'—అకుంఠిత విశ్వాసంతో మిమ్మల్ని కొలిచి మీ ఆధిపత్యాన్ని అత్యంతశౌర్య సాహసాలతో విస్తరించి, అసమానమయిన రాజపుత్రులను అవలీలగా జయించి, తన భక్తి సూచకంగా మీకు ఇద్దరు కన్యల పంపిన పాతివ్రత్యమహోదయులు, రాజభక్తులు, మహమ్మద్ బిన్ కాసిము తమ ఆగ్రహానికి పాత్రుడయినవార్త తమ భృత్యులయిన మాకు ఆశ్చర్యాన్ని, బాధను, కల్గించింది. అప్పటికి అనంగులై తమ ఆజ్ఞను నిర్వహించి బందీగా బాగ్దాదుకు మరలిన విశ్వాసపాత్రుడు, శిక్షితుడు కాసిము! — ఆ దుర్వృత్తాంతం తమ సేనకు పాత్రుడయిన కారణం అశ్వదళాధిపతి అల్లాక్ ద్వారా ఇప్పుడే తెలిసింది. ఆ రసపుత్రకన్యల పల్లకిమోసిన సేవకులు చెప్పిన వివరాలివి......'

హంసతూలికలు కంటకాలుకాగా ఉలిక్కిపడాడు ఖలీఫా.

విజయగాథ వృత్తాన్ని మడిచేసరికి ఖలీఫా స్థానం ఖాళీగా వుంది.

కోటబురుజులో నాలుగు ఘంటలు కొట్టారు. ఆ శబ్దానికి భయపడి హవాములల్లో గుడ్లగూబ కలవరించింది.

వెన్నెలకలశం పగిలి—రాలిన విరజాజిని కప్పింది.

తడిసి వేడిగా వున్న కత్తిని ముద్దు పెట్టుకున్నాడు ఖలీఫా.

పశ్చిమంమీద చంద్రుడు వాలిపోతే, ఆకాశం ఎర్రగా కొప్పడింది.

నవ్వులు కురిపించే నేటి రచనలు

శ్రీ శిష్టా రామకృష్ణశాస్త్రి

నవరసములలో హాస్య మొకటి. మిగిలినవి శృంగార, కరుణ, వీర, భయానక, రౌద్ర, భీభత్సాద్భుత, శాంతములు. నవరసములందును శృంగారము సకలప్రాణి సమ్మోదజనకమై, యాదరపాత్రమైనదనుట యనుభవపూర్వకముగ నందఱకుఁ దెలిసిన విషయమే. కాళిదాసాది కవులచే రసలోకమున దీనికి కిరీట మొసఁగఁబడి, యితర రసములకంటె శ్రేష్ఠమైనట్లది ప్రతిపాదింపఁబడినది. శృంగారముపై నంతటికి గౌరవము మెండు. కాని, యీ రసము పెద్దకు వారు ప్రత్యేకముగా, ఏకాంతమున ననుభవింపఁదగినది కాని, బహిరంగముగ నందఱు కలసి యనుభవింపఁదగినది కాదు. శృంగార రసానుభవమునకు నాయికకు నాయకుఁడో, నాయకునకు నాయికయో యుండి వారిద్దరకు పరస్పరానురాగములు మొదలైన కొంత తతంగము జరుగవలయును. ఇది యెంత మనోహరమైనను నిందు స్వాతంత్ర్య మనుభవించువారికి తక్కువ. రహస్యము నిగూఢత్వము నిందుండును. ఇఁక కరుణరసము హృదయమును ద్రవింపఁజేయు ననుభూతి సంపాదించి భవభూతి మహాకవి చేతిలో 'ఏకో రసః కరుణ ఏవ' అను ప్రఖ్యాతిఁ గణించుకొనినది. కాని దీని స్థాయీభావమైన శోకము దుఃఖప్రాయము గాన దీని ననుభవించునపుడు మనస్సునకు వ్యాకులపాటు తప్పదు. ఈ రసము తీవ్రమైనకొలఁది సాత్త్వికభావముతో ననుభవించువారికి దుఃఖానుభవము గల్గింపకపోదు. కాన నిందు సంతోషానుభవము తక్కువ. వీర రౌద్ర భయానక రసములు మూఁడును క్రూర రసములగుటచే సుకుమారహృదయులు వీని ననుభవించుటకు వెనుదీయుదురు. ఇందు రామణీయకము స్వల్పము. కాన నివి విశేషాదరమును బడయజాలవు. ఈ మూఁడు రసములను క్రూరమైనట్లే, భీభత్సరస మసహ్యమై యనుభవింపఁగోరిక జనించువదగుటచే దీని నెవరును ప్రత్యేకముగ నాదరింపరు. ఇంక శాంతి రసమునినచో దీని కంత ప్రాధాన్యమే లేదు. కొందఱిది యొక రసమే కాదనిరి, పోతే యింక యద్భుత రసమున్నది. ఇది యనుభవించి యానందింపఁదగిన చక్కని రసమే. కాని యిందు విశ్వాసత్య భ్రాంతి గల్గి యింద్రజాలము వలె నుండును. కాన దీనివలనఁ గల్గు రసానందముగూడ భ్రాంతి యేమో యనిపించును. ఇఁక మిగిలినది హాస్యరసము. ఇది చాపాటముగ శక్తికొలఁది, తాహతు కొలఁది, యెంతమందైన, నెప్పుడైన ననుభవింపఁదగినది. ఇందు రహస్యముగాని, యుపద్రవముగాని, బాధగాని యనుభవించువారి కుండదు. ఇది యెవరి యంతస్తునకు, విజ్ఞానానికి, నాగరకతకుఁ దగినట్లు వారి కనుభవించుటకు వీలున్నది. ఈ రసము ననుభవించుటకు శ్రమప్రయాసలు పొందుట కాని, పరాధీనముగుట కాని యుండదు. ప్రపంచములో నుండు వస్తువులను గ్రహించుటలోను, పరిశీలించుటలోను నీ హాస్యరసదృష్టి కలవారి కది ప్రత్యక్షముగును. లేనివారి కది లేదు. ప్రత్యేకముగ చూపించిన వెంటనే సూక్ష్మస్ఫురణతో గ్రహించినవారు మాత్రమే దీని ననుభవించి యానందింపఁగలరు. ఇది దీనిలో విశేషము. కాని యీ రసమునకు తాత్కాలిక ప్రభావము మాత్రమే యుండును. హాస్యరస ప్రధానమైన రచనల నొకటి రెండు మార్లు చదివిన తర్వాత దాని ప్రభావము దినదినములపై సన్నగిల్లును, శృంగార వీరము లట్లుగావు. హాస్యరసము లేని యే కావ్యమైనను నాద్యంత మొక్కటే తీరుగ నుండి విసుగు జనింపకమానదు. అందుచేతనే వైవిధ్యముకొఱకు కవులు నవరస భరితముగా కావ్యమును వ్రాయ సంకల్పించుకొనుట.

హాస్యరస ప్రాశస్త్యము

హాస్యరసము నాస్వాదించి యనుభవింపనివాఁడు ప్రపంచమున నుండఁడు. దుఃఖక్లేశభూయిష్ఠమైన యీ ప్రపంచమున హాస్యము జనులకుత్సాహము గలిగించు రసాయనము (Tonic) వలె నూతనశక్తి నొసఁగును. కాన నేమాత్రము మతకోశమున్నను గూడ మానవుఁడు నవ్వి యానందించుటకు ప్రయత్నించును. ఇందుచేతనే జనులు వినోదముల నాశించుట హాస్యరసమయములగు వినోదములకే గౌరవమున్నది. హాస్య మాధుర్యమునకు కారణము. ఇది మనోవికాసమును ప్రదర్శించును మనస్సుయొక్క యుల్లాసస్థితి కిది బాహ్యచిహ్నము. చక్కలిగింతలు పెట్టినచో హాసము గల్గును. మనస్సునకు గిలిగింతలు పెట్టునది హాస్యరసము. హాస్యరస మనగా మనస్సునకు వికాసము గల్గించి యాత్మానందము పెట్టునది. ఆంగ్లమున దీనికి హ్యూమర్, విట్ అందురు. హాస్యప్రియునకు నలుగురిలో గౌరవము గల్గుటయే కాక, తనకుఁ దానెప్పుడు నుల్లాసముగనుండు. చికాకులు గప్పి పుచ్చుకొని కులాసాగ నుండును. హాస్యము మనస్సునకు వికాసము గల్గించుటచే, బుద్ధికి చాకచక్యము గూర్చును. ఇందుచే వాని ముఖము నెప్పుడుగూడ నాహ్లాదకరముగ నందఱికిఁ గనుపించి, చూచువారికిఁగూడ సంతోషము గల్గించును. ఇది హాస్యరస మాహాత్మ్యము. హాస్యరసప్రియుల కెట్టి యాదరము గలదో సంఘమున, హాస్యేతర రసప్రియుల కట్టి యనాదరముగూడఁ గలదు. శృంగార రసప్రియుడు గిరీశమువలెఁ జూడఁబడి యనుమానింపఁబడును. వీరరౌద్ర రసప్రియు లనుపద్రవకారకులని సంఘమువారు దూరముగ నుందురు. భయానక రసప్రియుఁ డనఁగా భీరువు సంఘములోనికి రావెఱచును. భీభత్సరసకాంక్షునకు సంఘమున స్థానమే లేదు. కరుణరసప్రియుని ప్రవేశము జాలిగొల్పునే కాని సంఘమునకుఁ బ్రయోజనము లేదు. ఇఁక నద్భుతరస ప్రతిపాదకుఁ డైంద్రజాలకుఁడు గొంత వినోదము గల్గించును. కాని యది కనుకట్టు విద్య, విలిచి యనుభవింపఁదగినది కాదు. మంత్రతంత్రములవాడని సంఘము కొంత జాగ్రత్తగా నుండ వలసిన విషయమై. శాంత రసప్రియుని లోకము కర్తవ్యముగాఁ

నాను. కాన హాస్యరస ప్రియులయందుఁ గల యాదరాభిమానములు మిగిలినవారియందు గోచరింపవు.

ఆలంకారికుల హాస్యరస లక్షణము

హాస్యరసమునకు హాస్యము లేక నవ్వు స్థాయీభావమని యాలంకారికుల మతము. వికృతాకార, వాగ్వేష, చేష్టాదులవలన హాస్యరసోత్పాదన మగునని యభిప్రాయము.

"వికృతాకార వాక్వేషం య మాలోక్య హసే జ్జనః,
తమత్రాలంబనం ప్రాహుః తచ్చేష్టోద్దీపనం మతం"

"ఆత్మస్థం పరస్థం యే వేవ భాషాకార వికార నిగూఢాలంకారా ప్రసభోత్పన్న కుబ్జత్వాదయ స్తద్దర్శన శ్రవణాద్యనుభావో వికారో హాసః" అని యాలంకారిక నిర్వచనానికి వివరణము. భాషల సంఘములందలి యాచారవ్యవహారము లందును, వేషభాషలందును, హావభావము లందును సర్వసాధారణస్థితికి విపరీతముగా నుండుట హాస్యరసకారణ మగును. నిద్రాలస్యావహిత్థాదులు దీనికి సంచారిభావములు. అందుగా వనుపయోగికములును, సౌందర్యహీనములును హాస్యమునకు నుత్తేజకములు. అందుచేత నే సర్వసాధారణ వైలక్షణ్యమును, వనుపయోగిత్వాది దోషములును హాస్యజనకములని లక్షణకర్తలు దెలిపిరి. ఇందు సర్వసాధారణ వైలక్షణ్యము క్రింద ననౌచిత్యము గూడఁ జేరును. అనౌచిత్యమితర రసము లన్నింటికి రసభంగ కారణమే యగును. కాని యీ హాస్యరసమునకు మాత్రము పోషకమే యగును. అందుచేతనే మృచ్ఛకటిక నాటకమున శకారుఁడు పలికిన యనౌచిత్యము లన్నియు హాస్యరస జనకములుగా నొప్పినవి. భరతుఁడు "శృంగారాద్ధి భవేద్ధాస్యః" మన్నాఁడు. ఇక్కడ యనుకృతి యనఁగా ప్రాధాన్యము నాశ్రయించుకొని యనుటలు వెడలిన వైరూప్యమని వ్యాఖ్యానము చెప్పవచ్చును. శృంగారప్రాశస్త్యమైన హాస్యము. హాస్యరసములో శృంగారం మంతర్లీనమైయున్నదని భావము. శృంగారప్రాశస్త్యమైన పన్నివేశ మా శృంగారమునకు సంబంధము లేకుండ ప్రవర్తింపఁబడినచో నది హాస్యరసహేతు వగును. అందుచేతనే శృంగారరసమునకును హాస్యరసమునకు నాలంకారికులు మైత్రిఁ గల్పించినారు. ఆలంకారికుల హాస్యరసలక్షణము నాల వఱకు సంస్కృత నాటకములందలి విదూషకుని పాత్రను, ప్రహసనములలోని విటచేటాదులను దృష్టిలో నుంచుకొని చేసినట్లగపడును. కాని యందుకు మించిపోలేదు.

హాస్యమూర్తిభేదములని యాఱు లక్షణకర్తలు దెలిపినారు.

"స్మిత మిహ వికాసి నయనం, కించిల్లక్ష్యద్విజం తు హసితం స్యాత్,
మధురస్వరం విహసితం సాంసశిరఃకంప మిద మవహసితం,
అపహసితం సాస్రాక్షం, విక్షిప్తాంగం భవ త్యతిహసితం."

(దశరూపకము)

వీనిలో మొదటి రెండును ఉత్తమములు, తర్వాతి రెండును మధ్యమములు. చివరి రెండును అధమములు. వీనినే విద్వాంసులు పెద్దన కవి కావ్యాలంకార చూడామణిలో నిట్లాంధ్రీకరించినాఁడు.

క॥ స్మితమును, హసితము నను వి
హ్వృతమును ముత్తమము గాఁగ దీపించు తగన్,
స్మితము వికాసి కపోలము,
మితదర్శిత రదన మైన మెరయు హసితమై.

క॥ విహసితమును బ్రహసితమున్,
మహి రెండును మధ్యమములు మదిఁ బరికింపన్,
విహసితము మధురల వినదము,
ప్రహసితము శిరఃప్రకంప పరిమిత మనయాన్.

క॥ అపహసితము, నతిహసితము
నిపుణులు వధములు నాఁగ చేవాగ్ర శిర
శ్చపలము సాశ్రుయుతంబును
నపహసితము, మేనుగదల నతిహసిత మగుని॥


ఆ. II. 94 96

గ్రామ్యనాగరక హాస్యము-వికృతిచమత్కృతులు

వైచిత్ర్యమైన వికృతిమైన యాకార వేషభాషా చేష్టలవలనఁ గలిగించు హాస్యము నాగరకులు మెచ్చుకొనునది కాదు. వికృతిమైన వేషభాషా చేష్టలతోడ నవ్వింపఁజేయుట కష్టముకాకపోవుటయే కాక శ్రేష్ఠముకూడ కాదు. ఇటువంటి వీథిభాగవతము, పగటివేష గాండ్రలో హాస్యగాడు చేయునవి. ఇవి చౌకరకపు హాస్యము. దీనిని గ్రామ్యహాస్య మనఁదగును. పరపమైన నాగరకహాస్యమునకు వికృతికి బదులు చమత్కృతి యుండును. వక్రోక్తి, రసోక్తి, ఛలోక్తి, వక్రోక్త్యాదు లిటువి. చమత్కారోక్తితో నవ్వింపఁగలుగుట యొకవిద్య. ఇది యందఱికి సాధ్యము గాదు. కాని కొందఱికిది సహజమైన శక్తి. ఇది కూడ నొకవిధమైన ప్రతిభ యని చెప్ప వచ్చును. ఇట్టి హాస్యము ప్రయత్నమువలనఁ గూడ వదింపదు, ప్రయత్నపూర్వకముగఁ గూర్చిన హాస్యము కృత్రిమమై వికారముగ నుండును. ఉక్తి చమత్కారముగలవాండ్రు నోరు తెరచినచో హాస్యరస మొలుకునట్లు మాటాడగలరు. వారు విషయమైనను హాస్యాస్పదముగ మార్చి పలుకఁగలరు. అవ్యాజమైన వాక్చమత్కారము మనోహరమై శ్రోతల నానందాబ్ధిఁ దేల్చును. ఇది యితరులమనసునకు నొప్పి గల్గింపదు; కేవల మానందదాయకమైనది. ఇదియే మందస్మిత మును గూర్చు యుత్తమతరగతికిఁ జెందిన హాస్యము. సున్నితమైన యిట్టి హాస్యమును సుకుమారహృదయులును, నాగరికులును మాత్రమే యభినందింతురు. ఇట్టి హాస్యమును మెచ్చుకొనుట కెంతటివారైనను వారు గూడ సమానమైన విద్యాసంస్కారములును, రసజ్ఞతయును గావలెనుక లేనిచో నది వ్యర్థమగును. వీరి హాస్యము స్మితముగనే యాగిపోవును.

కాని ప్రపంచమున నందఱు నిట్టి సున్నితహాస్యప్రియులు గారేయకదా. హాస్యరసమును నాగరికులు మాత్రమే గుర్తిఁచి మెచ్చుకొనలేరు. గ్రామీణులలోని వారు కొంచెము నాటు హాస్యమును గాని యర్థముచేసికొని మెచ్చుకొనలేరు. కాన వారికి మోటు హాస్యము గావలెనవచ్చును. దీనికిఁగూడ హాస్యకారుఁడును శ్రోతలు గూడ సమాన చిత్తసంస్కారము గల్గియున్నప్పుడే యిది పొసగును. కాని యిందు పభ్యత తక్కువగ నుండును. చమత్కారోక్తిగల హాస్యమునకును, వికృతోక్తి గల నాటుహాస్యమునకును బహు భేదమున్నది. ఈభేదమును గుర్తింపలేక ప్రతి వికారమైన రచనయు హాస్యరసమయమే యని కొందఱు భావింతురు. అట్టివి వైర్థ్య ప్రలాపములే కాని, హాస్యప్రసంగములు గావు. సత్యమైన హాస్యరస

యెట్లుండవలెనో తెలుపుటకంటె, లేని యథార్థమైన హాస్యముగాదో తెలుపుట మాత్రము సుకరము. ఈ విషయమును స్వవచనమున కర్యాపదేశ రూపమున దాని వంశవృక్షము నిరూపింపబడును. దీనికి మూలపురుషుడు 'సత్యము'. అతనికి 'వివేకము' లేక 'సద్భావ' మను వాడు పుత్రుడు. ఆ సద్భావమునకు జనించిన చమత్కారము, స్మితమును బరిణయముగాగ వారిద్దఱకు బుట్టినది హాస్యరసము. దాని వంశవృక్షమిది.



కాని యీహాస్యరసస్థానము నక్రమముగ నింకొకటి యాక్రమించి, దానిపేరితో వ్యవహరించి లోకమును మోసగించుచున్నది. దాని ప్రకృతినిబట్టియే యది గుర్తింపదగినది దాని వంశవృక్షమిది.

దీనికి మూలపురుషుడు 'అసత్యము'. అతనికి దుర్భావము లేక యవివేకమను వాడు కుమారుడు. ఆ యవివేకికి జనించిన వికారము, వికటనవ్వును వివాహము చేసికొనగ వారిద్దఱకు బుట్టినది దుష్టహాస్యము. ఇది గ్రామ్యహాస్యమని కూడ చెప్పవచ్చును. దీనిని గుఱించియే 'నవ్వు నాలుగువిధాల చేటు' అను నానుడి యేర్పడినది.

హాస్య భేదములు

హాస్యమును బరుల మనస్సును నొప్పించు వ్యాజమున బ్రయుక్తమైనచో నది యపహాస్యము, లేక యుపహాస్యముగా పరిణమించును. ఇది నిందాగర్భితము. దీని నాంగ్లమున ఐరనీ (Irony) యందురు. ఇది పరులపై గసిదీర్చుకొనుట కుపయోగించు కట్టు హాస్యము. ఇందు హాస్యము మితిమించును. ఉదా:—అర్జునుడు ద్రుపదమహారాజును గట్టి తెచ్చి తన గురువు నుంచగ, ద్రోణుడితని జూచి

ఏ రెవ్వర ద్రుపదను మ
హారాజులె? యిట్లు కృపణులయి పట్టుపడెన్
మీకిదె మానెనె? యహహా! మ
హారాజ్య మదాంధకార మది వాసెనొకో!

అని, తాను బూర్వము పొందిన యవమానమునకు బదులు ప్రతిదానముగ జెప్పి కసి తీర్చికొనెను. కాని యుమాయిసురాలైన దమయంతి యవిద్యాములలో సార్థవాహులను గాంచి 'వలుని జూచితిరా' యని ప్రశ్నింపగా, వారు

వలుడను గాన మిథ్యనంబు మట
గల విప్పుడు గాంచు ముగ్ధకగుందు సింహం
బుల బుకుంబుల నిది మ
త్తాల కవిమయు మాతమ్ముగ్ధ దూఱు దీంప్.

అనిరి 'ఉదక' కొంత యధిక హాస్యంబు సేసిరి, యనది కేమి కాదౌ'ని. ఇది మాత్రము నిందాగర్భితము గాదు. కాని విపరీతస్థితిని దెలియుజేయును ద్రోణుని విషయమున నపహాస్యముగాగ, నిది యతిహాస్యము, వెనుక దెలిపిన యుదాహరణములైన హాస్యములలో రెండింటికి నుదాహరణము లగుచున్నవి.

అపహాస్యమును మించినది యువ్యాపదేశముగ జెప్పి దూషించుట. దీని నాంగ్లమున సెటైర్ (Satire) అందురు. ఇది తిట్టుహాస్యముగును. వ్యాజస్తుతి, వ్యాజనిందలు దీనికి పరికరములు. ఇది బాగుగ ముదిరిన హాస్యము. ఇందు వాజ్జాలతయను, సున్నితత్వము నేమాత్రము నుండవు. హాస్యము వింతను బొగడివి, సన్నిధి చేటుగలిపి బండబూతులతో హాస్యమూడువాదగునకే గలదు. కూనిమించి జగ్గివిశ్వశ్రీ గంద్రరేఖావిలాసము, పిడిప్రోలు లక్ష్మణకవి శ్రీ రావణదమ్మీయము, అడిదము సూరకవి, వేములవాడ భీమకవి మొదలైనవారి చాటువులిట్టివి ఇది హాస్యమును గుప్తముగా బ్రయోగించుట యగును. సామాన్యముగా సంఘములో నుండెడి, యొకానొక వ్యక్తియందు మాత్రమే విశిష్టము గానుండు రూపలక్షణమును గాని, రచనను గాని, స్వరమందు గాని చెప్పయుండుగాని యనుకరించి యావ్యక్తిని వెక్కిరించుట యొకవిధమైన యపహాస్యము దీని నాంగ్లమున పారడీ (Parady) యందురు. కాని దీనియందు ననుకరింపబడిన మూలవిషయముతో వినువారికి బరిచయముండినంగాని యది యుక్తము గాదు. ప్రకృతిలో సహజము గానుండు వికృతిని చూపించి సున్నితముగా చెప్పుట సుగియొకవిధ హాస్యము. దీని నాంగ్లమున 'హ్యూమర్' (Humour) అనవచ్చును. ఇది పరుల మనస్సును బాధపెట్టదు. ఇది స్వాభావికముగనుండి, సంభాషణముగా దోచును. ఉదా:—నాదు శ్రీరాములుగారి తెనుగువారులో,

లేదను లెంకు లెంచనివ, లేచినవారయినం దటూరవ
బోవగ బోవుమన్ నిలిచి 'పోదును-పోదును త్రోయకుం' డటం
చివర సందు గేస్తు వలయింతురు పెండ్లిలో సనస్య సం
భావనవారు మాసవలె బాపనపాముల పాముమన్నియున్.

ఈ లలితహాస్యమును మించినది చమత్కారహాస్యము. దీని నాంగ్లమున 'విట్' (Wit) అందురు. ఇందులో బుద్ధిశేషము చే నొక విషయమున వికృతి యుక్తముగా నాలోచింపబడి చమత్కరింపబడును. లేదా వాక్చమత్కారమైనను జూపబడును. ఒక వ్యాసు వికృతి లేనిచో గూడ వికృతి నారోపించి దానిపై పుష్టి మలిచించి, సంక్షిప్తపఱచి, చమత్కరింపబడును. సామాన్యముగా చాటుపద్యములలోగల చమత్కారమిట్టిది. ఉదా:—

పిల్లిబోవను కూర్చి చమత్కారముగా నొక కవి యిట్లు చెప్పి యుండు చాటువున:

శివుడద్రిని శయనించుట,
రవిచంద్రులు మింటనుంటు, రాజీనాక్షుం
డవిరళముగ శేషునిపై
బవళించుట పిల్లి బాధ పడలేక సుమీ.

ఇంకను శివాదిదేవతలను గూడ నవ్వుబాటను తప్పించుకొనలే యొటి యుపాయాంతరమును గని పెట్టికొనిరో తెలుపుటకు కొర ణములను చమత్కరించి చూపి కవి, మనలను సంతృప్తిపఱచి, సంతోషపెట్టి, మనకు చిఱునవ్వు తెప్పింపఁగల్గినాఁడు. ఇట్టిదే చాకలివారితోఁ బడిన బాధలనుగూర్చి క్రింది పద్యమున మఱియొక కవి చమత్కరించినాఁడు.

చాకివానితోడ జగడాలు పడలేక,
సిరిగలాఁడు పట్టుచీరఁ గట్టె
కవుఁడు తోలుగప్పె నీ యని మదిరోసి,
భైరవుండు చీర పాఱవైచె.

వీనిని జదివినను, వినినను నెవరు మందస్మితము చేయకుండ నుండఁగలరు. ఆయా దేవతలకుఁగల సహజగుణముల నవకాశమును గల్పించుకొని, సందర్భమునకు సరిపడునట్లుగ సమన్వయించి, కొరణమును గల్పించి వారియందలి వికృతిని వాక్యచమత్కారముతో కవి యుత్ప్రేక్షించినాఁడు. ఇది యెవరి మనసులను నొప్పింపక పోఁగా, మిక్కిలి యానందింపఁజేసి నవ్వింపఁజేయును. అసహ్యము విరగఁబడి యుట్టహాసము చేయనీయక, మృదువుగా మందహాసమును మాత్రము చేయించును. ఇట్టి మందహాసమే నాగరికులకు బాగైన మెప్పును గల్గించును. ఇటువంటిదే మఱియొక చాటువు, శ్రీనాథుని దని ప్రసిద్ధికలది యీ క్రిందిది.

సిరిగలవానికిఁ జెల్లును,
తరుణుల పదియాఱువేల దగఁ బెండ్లాడన్
తిరిపెమున కిద్దఱాండ్రా,
పరమేశా! గంగ విడుము పార్వతి చాలున్.

కేవలము, శ్రీమూర్తుల నే పరిహసించిన మన కవుల కింకగలదా? ధిక్కారా? ఈశ్వరపార్వతుల యన్యోన్యపరిహాసములను తిరుపతి వేంకట కవులు లెల్లాఁకువుగా వర్ణించినారో చూడుడు.

దంగానఁగాఁడు నీ మగండని నవ్వంగ,
వేషగఁడుండు నీ పెనిమిటనియె,
పెదపెక్కు నీదు పెనిమిటి కొఁడని నవ్వఁ,
గ్రద్దనెక్కు నీ మగండటనియె,
నల్ల కోడల్లు నీ నల్లుఁడన నవంగ,
పడసంద్రపిల్ల నీ నాథునక్కనె,
నాట్యంబుసేయు నీ నాయకుండన నంగఁ
గావించు నవ్వు నీ కాంతుఁడనియె,
మాష్టి కొక్కడి కెగ నీయిష్టుఁడనిన,
బలిముఖుంబున కెగ నోలలన! యనియె,
నిట్లు లన్యోన్యనర్మ మర్మంబు లెంచుకొను
సర్వతోంభోధి కన్యలఁ బ్రస్తుతింతు

ఇంకా పురాణముల విభిన్నవిషయములు సముచితముగ సమకూర్చి కొరణకలాపముగ నెంచుకొనుటలో కవుల ప్రజ్ఞ ప్రదర్శితమై, మన మెప్పును, చిఱునవ్వును గూడ సంపాదింపగల్గినది. ఈ పూర్వవ్యాజ మైనది. వ్యాజనిందకాని, వ్యాజస్తుతి కాని లేదు. చమత్కారోక్తి మాత్రమున్నది. ఇంక వ్యాజస్తుతిగల చాటువు నీ క్రిందిది తిలకింప వినుడు. తిరుమలరాయనిఁగూర్చి చెప్పఁబడినది.

అన్నాతిఁ గూడ హరుఁడవు,
అన్నాతిని గూడకున్న నసురగురుఁడవౌ
దన్నా! తిరుమలరాయా,
కన్నొక్కటి మిగిలెఁగాని కౌరవపతివే.

ఇందు కవి తిరుమలరాయని యేకాక్షిత్వమును నధిక్షేపింప దలఁచి వ్యాజపూర్వకముగ శివశుక్రులతోఁ బోల్చి స్తుతించి, ధృతరాష్ట్రునివలెఁ బూర్తిగ గ్రుడ్డివాఁడవుగాలేవని యని తిరస్కరించి నాఁడు. ఈ యపహాస్యము, వ్యాజపూర్వకస్తుతిగా నుండుటచే చమత్కారమున్నది. కాని బ్రాహ్మణుని ద్రోణునకు చేసిన యపహాస్య మున వ్యాజస్తుతి లేకపోవుటచే పచ్చిగానుండి, తిరస్కారము, కవినిపోషించుట తప్పకలైనది. ఇదియే భేదము. దీనికంటె చాటు మాటులేని యవమానపూర్వకహాస్యము ఉద్దతికిన క్రతువుల కొడి యింటికి మరలి వచ్చినప్పుడు అతని భార్య యాతనికి స్నాన మునకై మఱుగుపట్టున నులకమంచ మడ్డుపెట్టి వసపుటుండ దానిపై నుంచి నీళ్ళబిందె తెచ్చి పెట్టఁగ నిదేమని యతఁడడిగిన ప్రశ్నకు నామె సమాధానము.

వగలకు వెన్నెచ్చినచో,
నగరే నిను మగతనంపు నాయకులెందున్
ముగరాడువారమైతిమి,
తాగపేటికి జలకమాడ వచ్చినచోటన్.

తర్వాత భోజనము వేళ విరిగిన పెఱుగు తీయనని తల్లి పోయఁగ, నీదేమి యని ప్రశ్నించిన యాతనికి

అవద్యకముగ సరిపికుల.
మసిపుచ్చక విఱిగినచ్చు మగపంక్తియన్
గసవుకన్ మేయఁగఁబోయిన.
పసులున్ విఱిగినవి తక్క! పాలున్ విఱిగెన్.

అని తల్లియు భార్యయు చేసిన పరిహాసము తిక్కనను నలయొత్తి వియలేదు; గొడ్డపలుకు కాల్చి వాతపెట్టినట్లయినది యతనికి.

దశమగ్రహ మనఁబడు జామాత యొక్క పిడుగామును కృహాస్థు నకు కష్టపాటు గల్గినపుడు వ్యాజనిందాపూర్వకమైన హాస్య చాటూక్తి యిది.

అల్లుఁడు ఒహాలరూనష్టుఁడు,
అల్లున కొకపనియుఁ జెప్పనైనంగాని
చెల్లును యూఁకొపనులకై
యిల్లలుకను బేసఁజేసె యెంగిలి తిరిన్.

ఇంకటినో నాతనివిసుకుదీరనది. అవ్యాపకతకముగ నీక్రింది చాటువునఁ గొంచెం అధిక్షేపింపఁబడెరి. ఇది వెఱైన యుదాహరణము కాదగును.

ఉష్ణ్రిములద్రివ పై వాహికోత్సవమున
గావ మొనరించినవి వేశ్యా గార్దభములు,
ఎంత చక్కని మెక్క మరెంత సుస్వ
రమ్మె నా మెచ్చుకొనిరొయను బరస్పరమ్ము.

విద్వద్వాగాన్యమును గా నూతిసరసునకలె తిట్టఁబడు 'గాడిదకొడు' కను పదముపై చమత్కరించినాఁడొక చాటుకవి యిట్లు.

అడినయాటలు దప్పిన,
గాడిదకొడుకంచుఁ దిట్టఁగా విని మదిలో

నీఁడా కొడుకని యేడ్చెను,
గాడిదయను కుంభసంభవు చౌనెప్పా.

ఇట్టి యనేక చాటూక్తులు గలవు.

హాస్యరసమును ప్రతిపాదించు మార్గములు

ఇఁక హాస్యమును ప్రతిపాదించు పద్ధతులేవో విచారింపవలసి యున్నది. శబ్దగతముగా వికృతిని కల్పించి హాస్యమును ప్రతిపాదింపవచ్చును. ఇందు శ్లేషప్రయోగము ముఖ్యమైన సాధనముగ నుపయోగించును. దీనిమూలమున నెట్టిచమత్కారమైనను చేయవచ్చును. సంభాషణలలో నిది విశేషముగ లాభకారి. కాని దీని నుపయోగించు వక్త మంచి మాటకారియైయుండి, సమయోచితమైన యర్థమును జెప్పఁగల సమర్థుఁడు కావలెను. చమత్కారముగా మాట్లాడగల్గినవారలలో చీరాలలో నడిమింటి సర్వమంగళేశ్వర శాస్త్రిగారును, తర్వాత గుంటూరు పురవాస్తవ్యులు శిష్టా సీతారామశాస్త్రిగారును ప్రసిద్ధికెక్కినారు. గుంటూరు మిషనరీ కాలేజీలో సంస్కృతపండితులుగా విశేషకాలమునుండి పనిచేయుచున్న సీతారామశాస్త్రిగారి యుద్యోగమునుండి విశ్రాంతి నిప్పింపఁగోరి యా కళాశాల ప్రిన్సిపాలగు వుల్ఫుదొరగారు రాయనవద్దకు వచ్చి 'మీ కెన్నేండ్ల'ని ప్రశ్నించిరట. అంత శాస్త్రిగారు వెంటనే 'తొమ్మిదేండ్ల'ని జవాబిచ్చిరట. దానికి దొరగారు విస్మయమును చెంది 'ఏమిటి తొమ్మిదేండ్లా' యని ప్రక్కనున్న వారితో గొంచెము కోపముతో ననిరట. అంత వారు 'తొమ్మిదేండ్లు అరవై మీఁద'ని వ్యాఖ్యానించిరట. అందులకు దొరగారు చకితులై చిఱునవ్వునవ్వి శాస్త్రిగారిని మఱికొన్ని సంవత్సరములు ఉద్యోగములో నుంచిరట. ఇది 'శిష్టావారి విశిష్టత్వ' మను వ్యాసములో చెళ్ళపిళ్ల వేంకటశాస్త్రిగారు ముచ్చటించిన విషయము. ఇందు 'ఏండ్ల' శబ్దముపై శ్లేషింపఁబడినది

ఒకనాఁడు సీతారామశాస్త్రిగారు శిష్యులకు పాఠము చెప్పుచుండఁగా నింటివద్ద కొక రెడ్డైన తాపీదారు వచ్చి తనకు సంస్కృతము చదువుకొనవలెనను కాంక్ష కలిగినదని తెల్పి, యందు చక్కని ప్రవేశముగల్గుట కేమి కావలెనని యడిగెనట శాస్త్రిగారిని. అంత శాస్త్రిగారు 'మంచి లింగబలమును, ధాతుపుష్టియు గల్గినచో నేలేక ప్రవేశముగలును' అని సమాధానమిచ్చిరట. అంత ప్రక్కనున్న శిష్యులు ముసిముసి నవ్వులు చేయసాగిరి. కాని యా రెడ్డిగారు తాసీలువారేమియు గ్రహింపలేక యుక్కిరిబిక్కిరియాయెనట. ఇట ధాతు లింగ శబ్దములపై వక్రశ్లేష. హాస్యరసప్రియు లెంత విద్వాంసులైనను, పాండిత్యముతోఁబాటు కొంటెతనము, గడుసు తనము గూడ బాగుగ గల్గియుందురు. శాస్త్రిగారు జ్యోతిషసంకేతములఁ గూర్చి వగుటచే వారి బావమఱఁదులు కొందఱాయనను దమకు జ్యోతిషమును జెప్ప వేఁడింపగా వారిని 'ఖరకుముందు పుట్టితివా ఖరమునకు పుట్టితివా' యని ప్రశ్నించిరట. అంతవారు చిన్నబుచ్చుకొని వెడలిరట. ఇందు 'ఖర' శబ్దమునకు గాడిదయనియు నాపేరిటి సంవత్సరమనియు నర్థద్వయము గలదు. ఇట్టి వింక యనేకములగు శాస్త్రిగారి వాక్చమత్కృతులు దెలుపునవి.

ఒకమారు సీతారామశాస్త్రిగారింటికి తిరుపతి వేంకటకవులు వచ్చినారు. అప్పుడక్కడ కొక్కిలి కృష్ణాచార్యులుగారుకూడ నుండిరట. కొంతసేపిష్టగోష్ఠియైనతర్వాత తిరుపతి వేంకటకవులలో నొకరిదంక నుండిన కొల్లాయి జారి క్రిందపడినదట. అంత కృష్ణాచార్యులుగారు చమత్కారముగ 'మీ యమాల' యనిరట. వెంటనే కవిగారు, "ఆ, మాదిగా" యనిరట. వారిద్దరి వాక్చమత్కృతిని ప్రక్కనున్న పండితు లభినందించినారట. ఇది ప్రతిభావంతులైన వారి హాస్యరస చమత్కారము. ఇందు సభంగ శబ్దశ్లేష పాటింపఁబడినది. ఒకమారొక విద్వత్సభలో నొక ప్రతిభావంతుఁ డధ్యక్షుఁడుగా నుండఁ గొందఱు వక్త లుపన్యసించిరి. తర్వాత నొక హరిజన కవి కార్యక్రమము ననుసరించి వేదికపై రావలసియుండెను. అంత నా యధ్యక్షుఁ డతని నాహ్వానించి 'ఇఁక పంచమస్వరము విందము' అని నుడివెను. అందుపై నా హరిజనకవి 'కాకస్వరమును వినుటకు ముందు పంచమస్వరమును విందురుగాక' యని యుపక్రమించెనట.

హాస్యరసము వక్రోక్తి, వ్యాజనింద, వ్యాజస్తుతి మొదలగు వానిచేఁగూడ ప్రతిపాదింపవచ్చునని యనేక చాటుపద్యములు నుదాహరించిన సందర్భమునఁ దెలిసికొంటిమి. శబ్దగతమైన హాస్యము ననేక భాషలను మిశ్రముచేసి కల్పింపవచ్చును. కాని యది యంత శ్రేష్ఠమైనది కాదు. అది చౌకరకమైన హాస్యమే యగును. ఇది హాస్యరసము, జనసామాన్యము నెక్కువ తేలికగ, శీఘ్రముగ నాకర్షించి నవ్వించును. విద్యావంతులు దీని విశేషముగ నభినందింపరు. ఉదా—

"అదో దొమ్మరిమంగి గర్భజననం, దాసీగృహే నందనం,
మాయామంగల పోతిగాడి మరణం, ఏటొడ్డు రామాయణం,
పశ్చాత్ సాకలివాళితోఁడ జగడం, ప బాఘ నిర్వాణం,
కొక్కుచ్ఛేదన కల్మషాపహరణం ఏతన్మహాభారతం".

(భామాకలాపమునుండి)

ఇందు సంస్కృతాంధ్రభాషలు మిశ్రము సేయఁబడినవి. ఈ క్రింది దానిలో తెనుఁగు నాంగ్లమును మిశ్రముచేసి గిరీశము మాట్లాడును.

"ఒపినియన్సు (Opinions) అప్పుడప్పుడు చేంజ (Cha ge) చేసుంటేనే కాని పాలిటిషను (Politician) కాలేరు. నాకు తోఁచిన క్రొత్త అర్గ్యుమెంటు (arguement) ఏమిటంటే ఇన్ఫెంటు మారేజీ (Infant marriage) లు అయితేనే కాని యంగ్ విడోస్ (Young widows) వుండరు. యంగ్ విడోస్ వుంటేనే కాని విడో మారేజ్ రిఫారంకి అవకాశం వుండదుగదా! సివిలిజేషనక్కల్లా గ్గ విడో మారియేజ్ అయినప్పుడు ఇన్ఫెంటు మారేజీ లేకపోతే, సివిలిజేషన్ హాల్టవుతుంది. ముందుకు అడుగుపెట్టలేదు. కనక తప్పకుండా ఇన్ఫెంటు మారేజి చెయ్యవలసింది. ఇది నాకొత్త డిస్కవరీ. నంబరు టూ. చిన్నపిల్లల్ని ముసలాళ్ళకిచ్చి పెళ్లి చెయ్యడం కూడా మంచిదే అని నేను వాదిస్తాను." (కన్యాశుల్కమునుండి)

ఇట్లే, ప్రతాపరుద్రీయము, రామదాసు, రసపుత్రవిజయము మొదలైన నాటకములలో తెలుగు తురకము కలుపఁబడినవి. ఈ క్రిందిది రసపుత్రవిజయమునుండి (పనగుద్దీను మాటాడును.)

"బలే! ఎన్ని రోజులకు నిఖా సెయ్యడానికి మాకి మంచి దఖాత్ వచ్చిందిరా భాయి. అల్లాకి మెహర్బానీసే అచ్చా కాలకొపం నిక్కింది. అవ్వస్తంసే ఈ యిమా మాకి నిఖాసే సి మక్కాలో మసీద్ కట్టిస్తాన్ ఒకింకి దశ్లొబస్తు పుల్లాల్ బాల్ సీస్తాం. అయితే ప్రస్తుతం ఇమ్మాని వుడాయించే బందోబస్తు చేయ్వాల బత్ హా

జహూర్ మె హుషార్ సె సెఫ్‌వాలు. అగే కౌజా సిద్ధీరాం. ఇద్రావ్. మవం ఇదర్ రహామె రొయించ్కి వచ్చినాం నీకే మాలుం?"

ఈ క్రిందిది తెలుగు తమిళము మిళితము చేయబడిన సంభాషణ "వ్యామోహ" మనే నాటకమునుండి (కర్త–వేదం వేంకట్రాయ శాస్త్రి) కూలి ప్రసంగము.

"సామీ, నిండా బరువు. ఎన్నా బరువుడా అప్పా. పాణ బరువాయిసుడు. అంతా నూడండి సామీ. ఎంచి లెక్క నూడండి. తిర్వాతి ఏమయినా పోయింది అని చప్తే నేను జవాబ్దారీ లేదండీ... ఆఁ...ఆఁ.........నేను కూలివాడు సామీ కష్టంచేస్తాను సామీ. మీరు దొరలు సామీ. కడుపులో కొట్టగద్దు సామీ. వీపుమీద కొట్టు సామీ. మిరు ఇస్తేదానె మేం తిసాల. మీరు ఆంధ్రవాళ్ళు సామీ నిండా దారాళం, నిండా దారాళం......సామీ, రండ, రండ పోతాము. (రండి యనుటకు)

కుటుంబరావు: ఎగ్రడా రండ. నీ అబ్బ రండ, నీ తాత రండ. నీవు నిదవముండ. రండ అంటావు రోగ్.

కూలి: లేదు సామీ, లేదు సామీ, బుద్ధి బుద్ధి. అయ్యయ్యో, అట్లా కోపంచేస్తావే. నేను నిండా మర్యాదగా చెప్తే నువ్వు కోపం చేస్తావే. రండ అంటే తప్పాసామి. అయ్యో కడవులే. ఇదు ఎన్నాడా ఇదు. నల్లతుకు కాలమిల్లేడా కడవులె కాం మిల్లే.

జానకిరామయ్య: అంతేలే, ఇక్కడ రండలకే మర్యాద.

కూలి: అవును సామీ. వాళ్ళకి ఒక రోడ్డుకూడా వుండాది. రండాల రోడి అంటారు సామీ. రండి సంగులుగారూ. టాక్సీ వస్తాది.

సూర్యారావు: మళ్ళీ పందు అంటావేం? మేం పందులమైతే నువ్వేమౌతావ?

కూలి: అయ్యో! ముగాగళే! సందవనె యారు యూంజలె మలిచ్చుండా శివా. నాకు ఇదంతా తెలీదు భగవంతుడా. (పదమున్నట్టు మన తమిళులు పరుషాక్షరమును పలుకరు.)

ఇది కడుపు చెక్కలయేటట్లు నవ్వించే హాస్యమే. సందేహము లేదు. కాని ఇది యుత్కృష్టమైనట్టియు సున్నితమైనట్టియు హాస్యము కాదు. ఇందు చమత్కారముగాని, ప్రజ్ఞగాని లేదు. పడ్డిన హాస్యములలో కడజాతికి జెందినది. ఈ నాటకమంతే యంతర్వాహినిగా నున్న ప్రధానవిషయము నాయికయైన సుశీలయే పారిజాతమను పేరుతోనుండి, నాయకుడగు కుటుంబరావున కామె తన స్వంతభార్యయే యను జ్ఞానము లేకపోవుట యను విషయ ముత్తమ హాస్యముగా నొప్పినది. ఇది చమత్కారయుతమును, సత్తమోత్తమ హాస్యమును. దీనివలన మందహాసము చిరకాల మనుభవింతుము. కాని పై శబ్దగత హాస్యము తాత్కాలికము మాత్రమై చౌకరకమైనది.

అనౌచిత్యమువలనఁగూడ హాస్యము పుట్టునని వెనుక గ్రహించితిమి. అదికూడ రెండవ రకమునకుఁ జెందినదే కాని యుత్తమ శ్రేణికిఁ జెందినది మాత్రము కాదు. ఏలన నది పిచ్చివాని యసంబద్ధ ప్రలాపములవలె నుండును. ఉదా: మృచ్ఛకటికము నుండి.

శకారుఁడు: వసంతసేనా! పల్లవ పరభృతిఁజే కాదు. వసంతమాస మంతముఁ దలఁచికొని యేడ్చునది సరియే, నేఁటియుము చుండ విన్నఁ గాదాడునా దెవ్వండు?

ఏను దుర్యోధనునివలె విభుడు నీకు,
కాన్వ దొంకొంను, జనువగ్ని కొడుకు భీమ
సేనుఁ జేతెంచి యాపునో? చాన వంత
కాత్మజాండగు దళకంఠుఁ దాపఁగలఁడో!

*   *   *

శకారుఁడు: బావా, బావా. నేను వసంతసేనను వెదకెదను. (చీకటిలో)

విటుడు: వెదకి కనుఁగొనుటకు గుర్తులేమైన తెలుఁగునవా నీవు?—

శకా: బావా, ఏమి గుర్తులవి?

విటుడు: పూవుఁదండల పరిమళమును, నగల చప్పుడును.

శకా: మాల్యగంధము వినఁబడుచున్నది. కాని ముక్కులలోఁ జీఁకటి కూరుకొనుటవలన నగలచప్పుడు మాత్రము స్పష్టముగాఁ గనఁబడుట లేదు.

ఇటువంటి యనౌచిత్యపు మాటలు, నసంబద్ధ వాక్యములు వినినప్పుడు గలుగు హాస్యము పిచ్చివాని మాటలు విన్నప్పుడు వచ్చు నవ్వువంటిది విశేషము గాదు. కాన నిట్టి హాస్యము శ్రేష్ఠమైనది కాదంటిని. కోతిచేష్టలు చూచినప్పుడు గూడ నిట్టి హాస్యవినోదములే కల్గును.

మఱియొక విధమయిన హాస్యము లోకమున సక్రమముగా నుండవలసిన చోట వక్రముగా నుండినచో వికృతిగల్గి హాస్యము గల్గును. సామాన్యముగ నొకటే కుటుంబమున నేకమతస్థులుండుట సహజము, సక్రమమును. అట్లుగాక భిన్నమతస్థులుండుట యక్రమమై యాచార వ్యవహారములందు భిన్నమై మత సాంకర్యమునకుఁ గలహములకుఁ గారణమగును. దీని నిట్లు చమత్కరించినాఁడు వేణుగోపాల శతక కర్త.

"తండ్రి మధ్వాచారి తనయుఁ డారాధ్యుండు,
తల్లి రామాంజ మతస్థురాలు,
తనది కూచిమతము, తమ్ముఁడు బ్రాహ్మండు,
సర్వేశ్వర మతము సద్దకునిది
ఆలు గోమటిజాతి, యక్క జంగమురాలు,
మరదలు కోడలు మాలవాడి
కలియుగంబున వర్ణ సంకరులు ప్రబలి,
యుత్తమ కులంబు లోకమూల కొత్తిగెల్లె
మదన భూమిపాల మునిజన హృదయాలోల,
వేణుగోపాల భక్తసంత్రాణ శీల.

ఇట్టి వికృతిని విని నవ్వుదాము. దీనిని చూచియే కాంబోలు దీనికి పేరడీగా—

"తండ్రి కమ్యూనిస్టు, తనయుఁడు కాంగ్రెసు,
తల్లి ప్రజాపార్టి, తాను సోషలిస్టు......"

అని కూర్పఁబడినది, ఇట్టి వికృతియందుగూడ చక్కని హాస్య మున్నదని యంగీకరింపక తప్పదు. ఇట్టి యనుకరణమే (Perady) చంద్రశేఖర శతకమునందు గలదు. ఈ క్రింది పద్యమున వికృతమైన పామరభాషయు, మూర్ఖభావము గూడ ననుకరింపబడినవి.

సంగీతకాడ పాడ శిక సాలిచు, నీవది పాడినంగుకున్
ఇంగితమెంచి నేను మరి యున్నదుకున్ సకిపోయె వింటివా,

అంతవనే తలాపిసటి అవ్వకు గంబుర ఈస పెట్టిపో
బంగుసు బాపవాసి యని పక్కను మూర్ఖుడు చంద్రశేఖరా.

ఈ శతకమంతయూ నిట్లే వ్రాయబడినది. ఆ పామర భాషాధుర్యని రసికులు నవ్వువుటకే కాదు, దానికింగినట్లే యతని భావయున్నది.

మరియొకవిధమైన హాస్యరసప్రతిపాదన ప్రక్రియ గుణమును గూర్చి దోషముగా వ్యాఖ్యానించి పరిహాసము చేయుట. ఈ క్రింది పద్యమున భీముడు శ్రీకృష్ణుని వేళాకోళము చేయును.

మించిన సత్యంతి కాముకుడవౌటయుఁ
గొల్ల యిల్లాండ్ర గుబ్బ పాలిండ్లు పాకె,
యతిసీద రతికేళిగుటకు పాతిన
కమితమాశిర విగ్రహములు పాకె,
బహ్వాసిరగుటకు బ్రహ్మాండకోట్లను
బూరింపలేని నీ బొజ్జ పాకె
స్త్రీలోలుఁ డగుటకుఁ దైన్యమున గోలుంగ
ధరఁ దెచ్చిన తల్పతిగపు పాకె,
జనసముత్సాహి యగుటకు జాధి పాకె,
జామునఁ బగుటకు బలీశ్వరుడు పాకె,
మందమతి బాట వది మహపొందఁ గాక,
పరిఁ దేర్కొనఁ వరి మీ సీసటలు కృష్ణ.

ఒకప్పుడొకపదమును ప్రయోగించి హాస్యము చేయఁబడుచో దానినే తిరిగ ప్రయోగించి ప్రతిహాస్యము చేయుట ఇంకొక రీతి. ఒకప్పుడొక పండిత యుపాధ్యాయుడు విద్యార్థుల 'ఎక్సర్ సైజ్' పుస్తకములను దిద్దుటకు బడినుండి ఇంటికిఁ దీసికొనిపోవుచుండఁగా నొక కొంటెవిద్యార్థి వారితో "ఒక గాడిదబరువును మోసికొనిపోవుచున్నా"రని ఎగతాళి చేసినాఁడట. అంత కుశలుడైన యా యుపాధ్యాయుఁ డా విద్యార్థితో "ఒక గాడిదబరువు కాదురా, నలభై గాడిదల బరువురా" యని జవాబిచ్చినాఁడట. విద్యార్థుల తరగతిలో 40 మందుండుట వారికి. ఇక్కడ 'గాడిద' శబ్దమే తిరిగి వాడబడినది. వేరొకమారొక సంస్కృత పండితుఁడు బడిలో నభిజ్ఞాన శాకుంతల నాటకమును పాఠము చెప్పుచుండగా నొక కొంటె విద్యార్థి ప్రక్కవాని శాకుంతల నాటక పుస్తకమును తీసికొనఁగా నా పెద్దవాఁడు "నా శకుంతల తీసుకొన్నా"డని చమత్కరించి యా పండితునితో ఫిర్యాదు చేసినాడు. అంత విచారింపగా నా పండితుఁడు నా మొదటివిద్యార్థి తన శకుంతలను విన్న వారిఁ డింటికి తీసికొనిపోయినాఁడనియు, వదుగగా రేపిస్తావని చెప్పి యియ్యలేదని చెప్పినాఁడట. అంత నా పండితుడు రెండవవానితో "నాతని శకుంతల నాతనికి నేఁడే యిచ్చివేయుమని, రేపు చేయవద్దని" సెలవిచ్చినాఁడట. ఇది చమత్కారము. ఇక్కడ శాకుంతలమునకు బదులు శకుంతల పదమును సామాన్య స్త్రీవాచకార్థమున వాడఁబడి చమత్కరింపఁగ, నా పదమునే తిరిగి యుపయోగించి పరిహాసము చేయఁబడినది. అట్లే 'రేపు' శబ్దముగూడ నాంధ్రాంగ్ల శబ్దశ్లేషగా వాడఁబడి చమత్కారము చేయఁబడినది. హాస్యము హాస్యముకొఱకుఁగాక చేయఁబడినట్లు కనఁబడకుండ సహజముగా నున్నట్లు, యథార్థముగా వాడినప్పుడే యెక్కువ రక్తి కట్టుకొనును.

వేమనయు, త్యాగరాజులవారు నింకొక క్రొత్తరకముగా హాస్యమును పుట్టించుచుండిరి. కొన్ని పోలికలను జూపి యొకరూపును, భేదమును జూపి కొన్ని మార్గుల హాస్యమును గల్గింతురు. ఈ క్రింది పద్యములోఁ బోలిక చూపబడినది:

"గొడ్డుటావును పిదుక కుండఁగొంపోయిన, పండ్లు రాలఁదన్ను పాలనీదు, లోభివాని నడుగ లాభంబు లేదయా, విశ్వ—"

ఇందు లోభివాఁడు గొడ్డుటావుతోఁ బోల్చఁబడి చమత్కరింపఁబడినాఁడు. అట్టిదే మరియొక పద్యము వేమనది:

"మేక మెడకుఁబట్టి మెసిదన్ను కుడుచగా, పాక లేలదూసు పాకగాక, లోభివానినడుగ లాభంబు గల్గునా, విశ్వ..."

'అజాగళ స్తనము' మని సామెతయే కలదు. ఇట్టివానిని విని చిరునవ్వు నొందకయుండలేము. ఇఁక భేదమును వివరించి హాస్యమును గల్గించు రీతి యిది:

"తలితంక వారు నా ప్రబంధువులైరి, తల్లి వంక వారు తగినవారు
తండ్రివంకవారు దాయాదిపుంగవులు, విశ్వ..."

ఇట్లే త్యాగయ్యగారుగూడ గొంత హాస్యప్రియత్వమును జూపుదురు:

ఆభోగిరాగము — ఆది తాళము

ప॥ మనసునిల్ప శక్తిలేకపోతే —
మధుర ఘంటల విరుల పూజ ఏమి చేయును॥ మ॥
అ॥ ఘనదుర్మగుఁడై తా మునిగితే —
కావేరి మందాకిని యేటు బ్రోచును॥
చ॥ సోమిదమ్మ సొగసుగాండ్రను గోరితే —
సోమయాజి స్వర్గార్హుడౌనో,
కామక్రోధుఁడు తపంబొనర్చితే —
కాచి రక్షించునో త్యాగరాజనుత॥

అని త్యాగరాజులవారు పాడిరి. సోమిదమ్మనుగూర్చి చేసిన హాస్య మెట్లున్నది. అట్లే మరియొక కీర్తనలోఁగూడ నిట్లు దెలిపినారు:

ఉదయరవిచంద్రిక రాగము — ఆది తాళము

ప॥ ఎంతనేర్చిన యెంతజూచిన —
యెంతవారలైన కాంతదాసులే॥ ఎంత॥

పదములో శ్లేష వైశిష్ట్యము నుపయోగించి చమత్కారముగ హాస్యమును ప్రతిపాదించుట యొక పద్ధతి. చూడుడు. క్రింది తిరుపతి వెంకటేశ్వరుల రచన, గీతమునుండి:

ఏఁడు పరాపరోక్తుల నెంతెంగి విచారణ సేయఁజేని యా
యేఁడును నేఁడె. తన్ననుసరించిన శ్రీ ఫలమిచ్చుచుండు, నే
రేడును నేఁడె. యయ్యది ధరింప దివ్యప్రకరమ్ముగనిల్ల, యీ
రేడును నేఁడె; యయ్యది చరించెడు పత్ప్రథమంగుఁ జూడగన్.

ఒకప్పుడు హాస్యముగాని హాస్యముగూడ పుట్టుచుండును. ఇది సామాన్యముగా మాండలిక భాషాభేదమువలనఁ గల్గును. కొన్ని ప్రాంతములలో భోజనము పెట్టు పూటకూళ్ళ ఇల్లెక్కడ యని యడిగినప్పుడు జవాబుగా "అటపో, గుద్దుచ్చుకొని వేస్తారు" అందురు. ఇవి యుక్తి రాదియాంధులకు "క్రపెట్టికొనితా"నని యర్థముగను కొన్ని ప్రాంతములవారికి దుడ్డు అనగా డబ్బు అని యర్థము. పెట్టుదురనుటకు

గోపాలని మోటుగా సంబోధింతురు. దీనిలో హాస్యము లేదు. కాని మాండలిక భేదముచే వర్ణాంతరమును విపరీతార్థము స్ఫురించినట్లయిన హాస్యకారణ మగును. ఇట్లే యొకమారొక లావాంటి స్త్రీ యొక కొంచెబరువైన సామానుతో వాడవాళ్ళ రైలుపెట్టెకొరకు వెదకుచు త్వరగా పోవు చుండగా, రైలుపోర్టరొకఁడామెనుజూచి, "అదిగో అమ్మా, అక్కడ ఆడవాళ్ళు లావుగావున్నా"రన్నాడు అంగులకామె చిన్నబుచ్చుకొని స్థలము లేకపోయినను దగ్గరున్న మొగవాళ్ళ పెట్టెలోనే యెక్కినది. ఇట 'లావు' పదమునకు 'చాలామంది' అని వాని యర్థము. కాని యామె తన్ను పరిహాసము చేసినట్లు భావించినది. ఇదీ భేదము.

ఒకటే సందర్భమున, నొకటే విషయమును వివిధ సంస్కార భేదములు గలవారు వివిధ రూపములుగ హాస్యమును వ్యక్తీకరింతురు. ఉదాహరణమునకు వైవాహికమైన విందు భోజనములలో భోక్తలు వడ్డించువారితో హాస్యము చేయుట పరిపాటియైపోయినది. ఈ విషయము గ్రాంథికమున నిట్లు వర్ణింపఁబడినది.

ఓమె యేమె యిదేమె మేలేమె యేమె -
మేఘపుష్పంబు జిలంచు మేలమాడె,
మేమె మేమేలు తెలుగైయ్యె మేలమేలు,
మేక మేకని పలుకారు మిగులవగిరి.
పద్మరాగ మాణిక్యంబుల పళ్లెరముల,
బన్నింపని కూర లేర్పరగఁజూచి
పెట్టని పెండ్లిపెద్దల పెనుపెట్టఁ,
బెట్టుటను వంగవలకును బొటెదెవు.

ఇట్టి విందుభోజనము నే తిరుపతి వేంకటకవులు దమ శ్రీనివాస కల్యాణములో నిట్లు వర్ణించినారు.

రోయి రాల్పదగమి నీ తాతసామ్ము యుం
దరచి యొక్కని జేతఁ జరచె నొకఁడు.
పప్పుదిమ్మన దేశ పరువెత్తె కిమిలో
గమని యొక్కనిఁ దిట్టగడఁగె నొకఁడు.
జో త్తిరాహులు పీనలని యొలుంగవె యంచుఁ
దెలత నొక్కనిచేతఁ దిగిచె నొకఁడు.
జో త్తిరాహుఁకన్న విధముండవే యుంచు
మించి యొక్కని నిరసించె నొకఁడు.
తెమ్ము తెమ నికుయివెట్టి తెచ్చినంత,
తలగు పాము నొకని నవ్వులకు నొకఁడు.
నృపునితోఁ జెప్పి నేఁడు నీ నక్క మాని
పించెద నటంచు నొకని వేగించె నొకఁడు.

దొన్నెలలోఁ గల ఘృతమొక,
చిన్నమ్మను మిగులకుండఁ జెంబున నేనే
గిన్నెలకొల్పుచు లేదని,
దొన్నెలం బోల్చించె నొకఁడు గుండగ మెనయాక.

ఈ పెండ్లి విందుభోజనము నే స్త్రీల పాటలలోఁ గొంచెము చమత్కారముగ వర్ణింపఁబడినది.

పల్లవి —విందు చేసినారు వియ్యాలవారింట
విందుమాట చెప్పితే - వింతగా దోచును॥ విందు॥

1. చ. పప్పు ఉడకలేదు.
2. చ. అరటికాయ కూర.
3. చ. వియ్యపురాలువచ్చి నెయ్యి వడ్డించింది.
4. చ. అప్పడాలు వడియాలు - అసలె కనపడలేదూ.
5. చ. గట్టిగాడబోతే - పోట్లాట చేస్తారు॥

ఈ విధముగ నేనాటి మనుష్యులా రకముగ హాస్యమును వెలుగరించి యానందించుదురు. కాని గుర్తింపకొన్ని యెంత యసహ్యకరముగా నుండునో, యసభ్యహాస్యము నెంత వెగటు పుట్టించును. అయితే సమానమైన యాంతరంగికుల నివారింపదు బాగుగనే యుండును. స్త్రీల హాస్యములోఁ గూడ నభ్యాసించ్చిన వర్ణాత్కములు కొంచెము నాగరికతతోఁ గూడినవి యీ క్రింద రీతినుండును.

వేణికాభారమంతున విరుగుటాకు,
కలికికోడల యొబ్బంగికలిగెఁ జెపుము.
పలికి పలికించికోను లేమి ప్రాధిదంబో,
అత్త నీ పీపు వెలిమిడి యంటె నీమె!

ఈ విషయమె గ్రామ్యముగా వ్యక్తీకరింపఁబడినపుడిట్లుండును:

"కోడలా, కోడలా, కొడుకు పెళ్లామా -
కొడుకూరిలో లేడు కొక యొక్కడిది?
అత్తయా, అత్తయా ఓ అత్తగారా -
మామ ఊళ్లో లేడు మట్టె లెక్కడివే?

వీధి నాటకాలు సామాన్యముగా గ్రామాలలో నాడుచుందురు సగము పామరులైన స్త్రీ పురుషులు ముందు కూర్చుందురు. వారిని నవ్వించుటకు హాస్యగాడు మోటు హాస్యమును వాడక తప్పదు. వారికి సున్నితమైన హాస్యములోనుండు చమత్కార మర్థముగాదు... వారు దానిని మెచ్చుకొనలేరు. నాగరికుడగు విద్యావంతుఁడు గ్రామ్య హాస్యము నెట్లు మెచ్చుకొనడో యట్లే పామరుడుగూడ చమత్కారమును మెచ్చుకొనలేడు. కాన వారికిఁ దగిన హాస్యము యక్షగానము లందును, వీధి నాటకములందును చోటుచేసుకొనినది. వీధినాటకము లలో హాస్యగాఁడు ప్రవేశించి పై యుత్తరీయమును పమిటగా మార్చుకొని, స్త్రీత్వ మభినయించుచు నిట్లు పాడును:

పెండ్లికే నాకమొగుడు - ముండ్రోలి గండడు॥
పెండ్లికి నాకే మొగుడు॥
పొరుగింటి యే కోడికి వొక గుడ్డా పెయిస్తే -
తిలఁడా లేదని తన్నుకుంటాడే॥ పెండ్లికి॥
వారి వీరి పుణ్యాన నబ్బాయి పుట్టితేను -
తండ్రి పేరూ పెట్టమని తన్నుకుంటాడే॥ పెండ్లికి॥

ఇట్టి హాస్యమే పామరులకు నచ్చి వారు మెచ్చుకొందురు.

నిత్య వ్యవహారములోఁ దలఁగని తలంపుగాఁగూడ నొకప్పుడు హాస్యము ప్రత్యక్షమగును. ఒకగురువున కిద్దరు శిష్యులట. అందులో నొకడు నిత్యమును గురువుగారి కుడికాలును పిసుకుచు నుపచారము చేయువాడు. అట్లే రెండవవాఁడెడమకాలును పిసుకుచుండెడివాడు నియమముగా. ఇది శిష్యులిద్దరు చేసికొనిన నియమము. గురువుగారికి తెలియదు. ఒకనాడు గురువుగారి కుడికాలు పిసుకు శిష్యుఁడుఁ రాలేదు. ఆనాఁడే యాయన కా కాలు నొప్పిపెట్టినది. ఎడమ కాలిని పిసుకు శిష్యుడా కాలిని పిసికి వెళ్ళిపోవుచుండగా వానిని

కుడికాలుకూడ పిసుకమని చెప్పినాడు. అంత వాడు "వాడికాలు నే పట్టుకోనండి" అన్నాడు. ఎందుకని యిది వానికాలు, కాదు. తనకాలురా యని యెంత చెప్పినను మొరాయించి "వాడికాలు పట్టుకోమంటారేమి బండీ" అన్నాడు. ఇది గురువుగారికి చిరునవ్వు తెప్పించినది.

ఒకమారొక కోర్టులో సాక్షి దేవునియెదుట ప్రమాణము చేసి యంతా నిజము చెప్పతానని చెప్పి సాక్ష్యము ప్రారంభించి తన వయస్సు 34 సం॥లని తెలిపినాడు. అంత నెదుటిపక్షపు ప్లీడరు క్రాసుపరీక్ష చేయుచు రెండు సం॥ల క్రితము నీ వయస్సు 34 సం. లే యని జిల్లాకోర్టులో నీవు చెప్పినావా కాదా యని యడుగ, వాడు "అప్పడొకమాట నిప్పడొకమాట చెప్పతానా అండి" అన్నాడు. అంత సందఱు నక్కినవ్విరా వాని సత్యసంధత్వమునకు. కావున హాస్యమనునది యే రూపకములోనైనా, యెక్కడనైనా, యెవరియందైనను, ప్రయత్నపూర్వకమైనది యంత సహజముగా నుండదు. కొందఱేవో కొన్ని హాస్యరసవచనములను పట్టుకొని వానినే వివిధ సందర్భములలో ననేకసార్లు దొర్లింతురు. అవి మొదట వినునప్పుడు మనోహరముగా నుండును. కాని రెండుమూడుసార్లు వేవిను నప్పుడవి మొదటివలె వినోదముగా నుండవో, తర్వాత నవి యంత వికారముగా తోచును. కాన హాస్యమునకు నవ్యత సందర్భశుద్ధియు లేనిదే శోభింపదు. మఱియు హాస్యరసము నవ్వు తెప్పుడు నంజుకొన దగినదే కాని, యాద్యంతము భుజింపదగినది కాదు.

వచనరచన - హాస్యము

19 వ శతాబ్దము చివరిభాగమున కందుకూరి వీరేశలింగముగారి కాలమునుండి యాంధ్ర వాఙ్మయమున నొక నూతనయుగ మారంభమైనది. ఆంగ్లభాషాపరిచయ ప్రభావ మాంధ్రభాషపై బాగుగ నెఱపి నూత్న సారస్వతాభిరుచులను కల్పించినది. సారస్వతవికాసమునకు పద్యముకంటె వచనమే ఎక్కువ ప్రయోజనకారిగ దోచినది. ఆ వచనముకూడ దీర్ఘసమాసభూయిష్ఠమై, యలంకార రచనగల దీర్ఘవాక్యములతో గాక, సరళమైన శైలితో తేటతెలుగుమాటలతో సులభగ్రాహ్యమైన వచన రచన పరిగ్రహింపబడి యామోదింపబడినది. ఇట్టి వచనరచనా విధానము పటుతరమైన శాస్త్రవిషయ చర్చలకు, సారస్వత మీమాంసలకు, సాహిత్యశాఖలకు నవసరమని గుర్తింపబడినది. దానికి దారితీసి చూపినవారు వీరేశలింగముగారే. వచన రచనతోబాటు సారస్వత రంగమున నూతనశాఖలు మొలకలెత్తినవి. అట్టివానిలో నవల రచన, నాటకములు ముఖ్యమైనవి. నవలలాంధ్రసారస్వతమునకు క్రొంగ్రొత్తలు. ఇవి యాంగ్లభాషా ప్రభావ విలసితములు. ఆంగ్లదేశమున 18 వ శతాబ్దమున వెలసిన నూతన సారస్వతశాఖ లీకాలమున నాంధ్రదేశమున మొలకలెత్తినవి. ఆంగ్లమున Oliver Goldsmith రచించిన Vicar of Wakefield అను నవల ననుసరించి వీరేశలింగముగారు రామచంద్రవిజయమను నవలను సరళశైలిలో రచించిరి. Jonathan Swift రచించిన Gullivers Travel అను పరిహాసపూర్వకమైన (Satire) గ్రంథము నాశ్రయించి "సత్యరాజా పూర్వదేశయాత్ర"లను గ్రంథమును సంఘసంస్కార ప్రయోజనమునకై వ్రాసిరి. ఇందు కాలమున నవారి మతాచారములు పరిహసింపబడినవి. ప్రహసనములు నాటకములుకూడ నీప్రయోజనముకొఱకే వీరేశలింగముగారుపయోగించుకొనిరి. ఇందుచే నిందలిహాస్యము గొందఱి మనస్సులకు నొప్పికల్గించి కట్టుహాస్యముగ పరిణమించినది.

వీరి సమకాలికులు చిలకమర్తి లక్ష్మీనరసింహంగారుకూడ సంఘసంస్కారప్రియులేయైనను, నా ప్రయోజనమునకై యంత కంకణముకట్టుకొనక, సారస్వతవినోదమునకు నవలరచనను కొనసాగించి యాంధ్రసంఘమునగల లోటుపాటులను ప్రదర్శించి "గణపతి"యను చక్కని నవలను రచించిరి. గణపతి పరిహాసపాత్రమైన యొకపాత్ర. సోమరి, పోకిరి, మొద్దబ్బాయి యంటే వాడు. వీని నాశ్రయించుకొని యనేకవిధములైన హాస్యరసప్రతిపాదకములైన సన్నివేశములు, సంఘటనలు, సమకూర్చి, కథలో ననేకమైన వంపులు, సొంపులును కల్పించి, సంఘములోగల యవకతవకలును, లోపములును నిందు చిత్రింపబడినవి. ఇందు చక్కని హాస్యము జీవము పోసికొనినది. లక్ష్మీనరసింహంగారి ఇతర రచనలలోకూడ హాస్యము సుమారుగా బాగుగనే యున్నదని చెప్పవచ్చును. కాని హాస్యమున వీరు సిద్ధహస్తులని చాటినది "గణపతి"యే.

వీరితర్వాత పరిగణింపదగిన హాస్యరచయిత పానుగంటి లక్ష్మీనరసింహముగారు. ఆంగ్ల సాహిత్యములోని స్పెక్టేటరు (Spectator) వ్యాసముల ననుసరించి తెలుగున "సాక్షి" యను పేరుతో వ్యాసరూపమున హాస్యరసమును ప్రతిపాదించినారు. సంఘమునగల యవినీతి, యహంభావము, మోసము, డాంభికము మొదలైన యనేక దుర్గుణములను దురాచార దురభ్యాసములను నిర్దాక్షిణ్యముతో, నిర్మొగమాటముగా విమర్శించి, వెక్కిరించి, వేళాకోళము చేసి; పరిహాసముపాలు చేసిరి వీరు. వీరి వ్యాసములందలి హాస్యము కటువుగా గొన్నిచోట్ల మోటుగాకూడ నున్నది. సామాన్యముగా నా కాలమున ప్రబలియున్న సాంఘిక లోపములన్నింటిని వీరు విమర్శించి యాక్షేపించినారు. వ్యక్తిగత దూషణ నెక్కడను చేయలేదు. కాన వీరి వ్యాసములు గౌరవింపబడినవి. కాని వీరివ్యాసముల కాంగ్లభాషలోని స్పెక్టేటరునకు వచ్చిన సాహిత్యగౌరవముమాత్రము సిద్ధింపలేదు. కారణమేమన నాంగ్లమున ఎడిసన్, స్టీలు (Addison, Steele)ల శైలి మృదుమధురమై బహుసరళముగా నడచినది. సాక్షి వ్యాసముల శైలి ముతకబారి, వారి హాస్యమువలెనే కటువుగా తయారైనది. వీనిలో లాలిత్యము, మాధుర్యము తక్కువ. అందుచే వీనికి సాహిత్యగౌరవము రాదగినంతగా రాలేదు. పానుగంటివారి సాంఘిక నాటకములు సుప్రసిద్ధములు. వానిలోగూడ హాస్యరసము తగినచోట్ల జొప్పించిరి. కాని వీరి సాంఘిక నాటకములు కంఠాభరణము, సరస్వతి, వృద్ధవివాహము మొదలైన నాటకములలో చమత్కారము; సంఘమునందలి ఛాందసాచారములు, దుర్నీతి మొదలైన వానిని నవ్వులపాలు చేసి వారు హాస్యరసమును కడు సామర్థ్యముతో పోషించిరి. హాస్యరసమును పరిపాలించుటలో వీరు కడుందక్షులు. ఆరసమునకు దగిన పాత్రపోషణమును, సన్నివేశ నిర్మాణమును, పాత్రోచిత వాక్చమత్కారమును నిర్వహించుటలో వీరికి సాటి యాంధ్రలో లేరని చెప్పవచ్చును.

"వదరుబోతు" వ్యాస సంపుటియు సాక్షి వంటిదియే. దీనిలో శ్రీ పప్పూరి రామాచార్యులు మున్నగు ముగ్గురి రచనలు గలవు. వీనిలో సున్నితము హాస్యము విద్యావంతులను రంజింపజేయును. దీనికి 'టాట్లర్' (Tattler) వ్యాసములు ఒరవడియైయుండును.

సాంఘిక దురాచారములను పరిహసించుచు నాటకములను వ్రాసినవారిలో గురజాడ అప్పారావుగారు సుప్రసిద్ధులు. వీరి కన్యాశుల్కము తెలియని సాహిత్యప్రియుఁ డుండరు. ఇది మొదట సంఘసంస్కారదృష్టితో వ్రాయబడినను దీనికి సాహిత్యగౌరవ మెక్కువ సంప్రాప్తించినది. ఇందులో వస్త్వైక్యము తక్కువై, యేకాంకమున కొంత మొక చిన్న నాటికగా నొప్పినది. ప్రారంభమున చిన్నదిగ వ్రాయబడినను నీ నాటకము క్రమక్రమముగా ప్రపంచింపబడి పెద్దది చేయబడినది. అందుచే దీని కీదోషము పట్టినది. ఇందుహాస్యము పాత్రపోషణమునను, సన్నివేశములందును, భాషయందును, సంఘటనలందును చక్కగ నిర్వహింపఁబడుటచే నిది నాటకశిల్పమునకు వన్నె పెట్టినది. గుర్తించి నిరూపుమాపవలెనను చేయు ప్రయత్నమునఁ గొన్ని యుపద్రవములు గూడ తటస్థిల్లెను. అట్టివానిలో గిరీశం పాత్ర యొకటి. వీరి పాత్రపోషణము విశిష్ట లక్షణములతో నొప్పి పాత్రలను సజీవముగ చేసినది. మరియు వీరిభాష పాత్రోచితముగ నుండుట హాస్యరసమునకు ప్రాణముపోసినది. గిరీశము, మధురవాణి, లుబ్ధావధానులు, బుచ్చమ్మయు మరవరాని వ్యక్తులు. కాని గిరీశమునకు మాత్రము సంఘములో స్థానము లేదు. వీఁడు దుర్భిక్షుఁడు గాఁదగిన వాఁడు. వీడొక నీతి నియమము లేని పోకిరి. వీని మాట్లాడుభాష యెంత సౌందర్యముగలదో వీడి భావాలుగూడ నంతే. వీను వాడిన యాంగ్లాంధ్ర మిశ్రభాష తాత్కాలికముగ నవ్వుపుట్టించిన నుత్తమమైన హాస్యరసము దీనివలన జనింపలేదు. అప్పారావుగారి యీ మిశ్రభాషాప్రయోగమే తర్వాతి నాటకకర్తలకు గొందఱికి మార్గదర్శకమై చౌకబారు హాస్యమును గల్పించి, శీఘ్రముగ మెప్పును పొందుటకు దోహదమైనది.

అప్పారావుగారితో పోటీకి నిల్వదగిన నాటకకర్త వేదం వేంకటరాయశాస్త్రిగారు; సర్వవిధములను గూడ. వీరి ప్రతాపరుద్రీయ నాటకమును మరియొక యమూల్యాలంకారము హాస్యసంపత్తికి. రావుగారు సంఘసంస్కారప్రియులైతే, శాస్త్రిగారు సనాతనాచారపరాయణులు. రావుగారు వ్యావహారికభాషాప్రియులైతే, శాస్త్రిగారు గ్రాంథికభాషాభిమానులు. రావుగారు దేశభాషా కోవిదులైతే, శాస్త్రిగారు సంస్కృతభాషా పండితులు. ఇరువురు నాంగ్లభాషా పరిచయముగలవారే. ఇరువురును నాటకరచయితలే. కాని వీరిలో నొకరు ఉత్తరాదివారైతే మఱియొకరు దక్షిణాదివారు. రావుగారు కేవలము సాంఘిక విషయమునే నాటకీకరించఁగా శాస్త్రిగారు చారిత్రక విషయములకు స్వకపోలకల్పనలు చేసినారు. రావుగారు తమ నాటకమున నాంధ్రాంగ్ల మిశ్రభాషతో హాస్యమును జనింపఁజేయఁగా శాస్త్రిగారు తెలుగు తురకపదములను కలిపిన భాషతో నవ్వును బుట్టించిరి. రావుగారు బాలవిధవను, సంస్కరమతస్థుని ప్రవేశపెట్టఁగ, శాస్త్రిగారు చాకలివానిని, తురకవాళ్లను, పిచ్చివానిని ప్రవేశపెట్టినారు. రావుగారు శుద్ధశ్రోత్రియునికి, లుబ్ధునికి ప్రవేశమీయఁగా, శాస్త్రిగారు, ప్రజ్ఞాధురీణుఁడైన మంత్రిని, శాస్త్రజ్ఞుఁడైన రాజును, కవిపుంగవునికి ప్రవేశమిచ్చినారు తమ నాటకములందు. రావుగారు కేవలము వచనముతో నాటకమును నిర్వహింపఁగ, శాస్త్రిగారు వచనముతోఁబాటు పద్యములను గూడ రచించిరి. ఇందువలని రెండునాటకములు నాంధ్రభాషలో తూర్పు పడమరలుగా పోయినను సమాన గౌరవస్థానములను సంపాదించుకొనినవి యాంధ్ర వాఙ్మయమున. దీనికి ముఖ్యకారణము కవుల ప్రతిభయే. తెలుఁగు తురకపదముల కలగాపులగము భాషతో [illegible], చాకలివాని వికలిచేష్టలతోడను, పిచ్చివాని యసందర్భ వాక్యములతోడను, పఠాను నవాబుగారి మాటమాటలతోడను హాస్యరసమును పుట్టించినవారు నాటకమున శాస్త్రిగారు. ఈ హాస్యరసము నేక, కన్యాశుల్కమువలె లాఘవము పొందకుండ ప్రతాపరుద్ర మహారాజు, యుగంధర మంత్రి పాత్రలు గలవు, ప్రసిద్ధ చారిత్రక కథావస్తు స్వీకరణమువలన నాటకమున కుదాత్తగాంభీర్యములను నిలిపి మహానాటకలక్షణ శోభితముగ శాస్త్రిగారు చేసినారు. ఇందలి హాస్యము కన్యాశుల్కమందలి హాస్యమువలె సంఘమందలి వ్యక్తులను వెక్కిరించుటకు కూర్పఁబడినది కాదు, సాహిత్య శిల్పము కేర్పడినది మాత్రమే. పాత్రోచిత భాషాభాగములతోఁ గూడినది హాస్యము. ఈ హాస్యము నాటకప్రధానకథయైన గంభీరోదాత్త విషయమునకు చారిత్రకాంశమునకును మధ్య విశ్రాంతిగల్పించి వినోదమును గూర్చునదై యొప్పినది. అట్లని, నాటక కథాప్రవాహమున కడ్డుగా నిలిచి యౌచిత్యభంగమును గూర్పఁజేయదు.

సాక్షితో నాంధ్రదేశములో వ్యాసమాలలమునఁ గూడ హాస్యరసము నందజేయుట సాగినది. ఇటీవల కథానికలు, నాటికలు గూడ బయలుదేరి హాస్యము నందజేయు సాధనములైనవి. ఇట్టి వానిని శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, భమిడిపాటి కామేశ్వరరావు గార్లు బాగుగ ప్రచారములోనికిఁ దెచ్చినారు. శ్రీపాదవారివి గృహసంబంధమైనవి. భమిడిపాటివారివి సంఘములోని విశ్వాసములకు చెందినవి. శ్రీపాదవారి హాస్యము కొంత ప్రయత్నపూర్వకముగా గల్పించినదా యనిపించును. భమిడిపాటివారి హాస్యము బలాత్కారముగానుండి యొకటే విషయము నానుసుగా తయారగును. పాత్ర ప్రవర్తనలో వైవిధ్యము తక్కువ. హాస్యము కృత్రిమమై తెచ్చిపెట్టుకొన్నట్లుగా సన్నివేశము లుండును.

20వ శతాబ్ద ప్రారంభమున నాంగ్లభాషాప్రభావము తెలుఁగుపై బాగుగ పనిచేసినది. కళాశాలలోని యాంధ్రయువకు లాంగ్లమున Cervantes రచించిన Donquisote, Dickens వ్రాసిన Oliver Turist, Thackary రచించిన నవలలు మొదలైన వానిని చదివి యానందించి, వానిని బోలిన వాని నాంధ్ర వాతావరణమునకు నాచారవ్యవహారములకు సరిపోవునట్లుగ కూర్పవలెనని సంకల్పించిరి. తెలుఁగువారి సాంఘిక పరిస్థితియు, నాంగ్ల విద్యాభ్యాస లాభములును, విదేశీయాత్రా ప్రయోజనములను బాగుగ గుర్తించి తదనుగుణముగా నొక వినోదమయ పాత్రను సృష్టించి హాస్యరసమయ నవలారచనకు బూనికొనినవారు మొక్కపాటి నరసింహశాస్త్రిగారు. పరిహాసపాత్రుని చేయుట కొక మామూలుఁడైన ఛాందస బ్రాహ్మణకుటుంబములోని పల్లెటూరి యువకుని గ్రహించి వానిచే నింగ్లండు ప్రయాణమును చేయించుటలో మధ్య ననేక కాకతాళీయములు, ప్రమాదములు గల్పించి, యతని యజ్ఞానమునకు, నవివేకమునకు నవ్వుపుట్టఁజేసినవారు శాస్త్రిగారు. లోకజ్ఞానము లేని యీ పల్లెటూరివాడు తల్లిదండ్రులతోఁ జెప్పకుండ ప్రయాణమై గొప్పనగరములనుఁ జేరి యక్కడఁ జాలఁ దిక్కు[illegible]

యవివేకమును సారసాటుగ ప్రతిపాదించుచు ప్రతి సంఘటనలోను హాస్యమును పుట్టించినారు. ఇంకొక విధముగ చెప్పవలెననగా పార్వతీశము చరితయు ఋష్యశృంగుండనవలె. ఇతనికంతయు క్రొత్తయే. ప్రతియు దనకు క్రొత్తయనది. ప్రతిదానిలోను దన యవివేకము, నవీనతయు ప్రత్యక్షమగును. కాని యితడు గణపతి యంత మొద్దబ్బాయిగ కనబడడు. గిరీశమంత తుంటరియు గాడు. ఇందులో మిశ్రభావముల వలన గలుగు హాస్యముగాని, చమత్కారోక్తుల వలన గలుగు నవ్వుగాని యుండదు. వివిధ సంఘటనలందు, పరిస్థితులయందును పార్వతీశము చూపు నవివేకమువలననే నవ్వు గలుగును. అట్లు నవ్వించు సందర్భములు మాత్రము విశేషముగా నీ నవలలో గూర్చబడినవి. ఇదియే దీనిలో విశేషము. మొత్తముమీద నాంధ్ర భాషలో నిది క్రొత్తరకమైన రచన యగుటచేతను, రచనయు గూర్పును జాగ్రతతో నిర్వహింపబడుటచేతను జనుల యాదరమును బడసి కర్తకు కీర్తిని సంపాదించి పెట్టినది. ఇందొక వ్యక్తినిగాని సంఘమునుగాని వెక్కిరించిన ట్లుండదు.

క్రొంటితరమున కూచిపూడిభాగవతులలో వెంపటి వెంకట నారాయణ, యీతరమున నాటకరంగమున స్థానము సంపాదించినవారు గార్లు స్త్రీపాత్ర నభినయించుటకు స్త్రీలకు సహజమైన వేషభాషల నంగీకారముతో నెట్టి సమయాలను నిర్వహించిరో, యీ కాలమున మధ్యతరగతి కుటుంబములలో గొంచెము నాగరికత కల స్త్రీల హావభావములు, మాటపొందిక, మృదుమధురవాక్కులతో కథ రసము కెప్పించు లక్షణము లన్నియు జీర్ణించుకొని, పురుషుడు చుట్టుకొని హృదయంగమముగా స్త్రీస్వభావము నవలలో ప్రతిపాదింపగలవారు మునిమాణిక్యం నరసింహారావుగారు. ఆ సంగతులన్నియు వలవరచుకొనినవారు వీరు. వీని మూలముగా కాంతంకథలను వల్ల కేర్చి యాబాలగోపాలము, స్త్రీపురుషు లందరిని వశ్యము చేసికొని, హాస్యరచనాచాతుర్యమును సంపాదించినవారు వీరు. ఇవి హాస్యస్వాభావికమును, లలితముగూడ నుండును. కాని కాంతం భర్త మాత్రము విధేయుడైనను తన భార్యకు తెలివితేటలలో క్రిందు చేయిదై యవివేకిగా పరిణమించును. ఇట్టివి రిప్ వాన్ వింకిల్ (Rip Van Winkle) వలె స్త్రీరాజ్యమున కధీనుడుగాడుగాని, యాస్కయు సరసముగను, సమ్మతముగను సర్దుకొనిపోవును. సంసారములో గల కష్టసుఖములను పంచుకొనుచు నిరువురు దంపతులు పరదాతో కాలమును గడుపుదురు. ననదంతలు కోపయినను పరస్పరానురాగము, పరస్పరగౌరవములను గలిగిన యమాయకమైన దాంపత్యసౌఖ్యమిందులో ప్రతిపాదింపబడినది. కాంతముయొక్క మృదుస్వభావమునకు దగినట్లుగనే భాషయుక్తి కుదిరినది. ఈ కథలలోని హృదయాకర్షణీయమునకుగల కారణము భావములను మించిన చాతుర్యముగల భాషలలోనున్నదో, లేక భావమును మించిన భాషాలాలిత్యములో నున్నదో నిర్ణయించుటకూడ కష్టమే. భావమునకు తగియు రచనయుండవలెను. భావవ్యక్తీకరణవిధానమున వారి యుద్దేశము. ఇది కాంతం కథలలోని మాహాత్మ్యము ఈ కథ మరుగువు కొని మనుమను స్వభావులు కొందరి యడకలీయమైనలు గాని, వృద్ధిపొందకలు గాని యుండిరని నా తలంపు. ఇందలి భావములు, రచన హాస్యముగూడ నవ్యకమనోహరములై, సహజసుందరములై, యనుభవింపతగినవి. ఇందు విశేషము కథకూడ నుండదు. కొన్ని పరిస్థితులు, సంఘటనలు చిత్రింపబడును. సుకుమారసుందరమైన స్త్రీజాతి నిరిరచనలో ప్రతిబింబించును. ఈ కథలు హాస్యరసమునకొక యలంకారమువంటివి.

కథలు వ్రాసి నవ్వించుటలో పేర్వగాంచినవారిలో చింతా దీక్షితులు, డి. వి. నరసరాజు, కొడవటిగంటి కుటుంబరావుగార్లు మొదలైనవారు కూడ మరికొందరు గలరు.

వ్యామోహ నాటకము

కాని సామాన్యముగా ప్రహసనములోని నాయకుడు అవివేకియో, సోమరిపోతో, మూర్ఖుడో, లేక ఏ యనుచితలక్షణమో కల్గి పరిహాసపాత్రుడై నవ్వింపబడుట జరుగును. కాని యీ వికారలక్షణములుగాని, వికారచేష్టలుగాని, మాటలుగాని లేకుండ హాస్యరసమును పోషించుటకు సాధ్యముగ నటుల నాటకకారుడు లక్షణగ్రంథములలో తెలిపినారు. ఇంతవరకు పరిశీలించిన గ్రంథజాలమందంతట నట్లేయున్నది. ఇందుచే వికారలక్షణములు లేకుండ హాస్యరసమును ప్రతిపాదింపవీలున్నదా, లేదా యనుభావముకూడ నవ్వు దెప్పుడు గలుగగలదు. ఈ సమస్యాపరిష్కారార్థముగ నొక చిన్న నాటకము మిత్రుల 1952 సం.లో వెలువడినది. కర్త [illegible]లో జనించి, ఎం. ఏ. పట్టభద్రుడై, నటుడు, నాటకప్రయోగదర్శకుడు గూడ నగువాడు. కొన్ని విద్యాసంస్కారానుభవముల దువారి తేరిన యనుభవుడు, రసజ్ఞుడు కూడ.

అతి బాల్యమునందే తలిదండ్రుల ప్రేరణమున నొక పల్లెటూరి సుందరి చిరుతవయస్సులో నున్న బాలికను పెండ్లిచేసికొనిన తర్వాత కళాశాలలో విద్యనభ్యసించి, నవనాగరికుడై యున్నాడు. పాశ్చాత్య నవ్యనాగరికతాప్రభావములలో పెరిగి కళాశాలలలో తనతోగూడ విద్య నభ్యసించుచున్న విద్యార్థినుల తళుకుబెళుకులు, నాచార వ్యవహారములు చూచి వ్యామోహితుడై. చిన్ననాడు పెండ్లిచేసికొనిన పల్లెటూరిపిల్ల మోటుదనియు, నాగరకతాశూన్య యనియు నెపమున నామెను పరిత్యజింప నిశ్చయింపగా, నాతని వ్యామోహమును దీర్చి, యాతనికి సంతృప్తిచేసి, మరియొక నాగరిక యువతియే యను భ్రాంతితో స్వభార్యనే పరిగ్రహించునటుల నాతనిని జేయుట నాటకమందలి యితివృత్తము. ఇందనేక చమత్కారములు కథాకల్పనమందు గలవు. కథానుగుణముగ యుగంధర మంత్రి తంత్రమువంటి తంత్రముకూడ నిందు గలదు. తనభార్య చేలికతో ధనము, నా స్త్రీయు నిప్పించెదనని యెంతమంది బంధువులును, స్నేహితులును బ్రతిమాలి చెప్పినను వినక, వారితో గలహించి, దుష్టుడని పించుకొని, యతి నాగరికురాలగు పరస్త్రీయను భ్రాంతితో స్వభార్యయగు సుశీలను రహస్యముగా బుద్ధిపూర్వకముగ లేదీసికొనిపోయి, చెన్నపట్టణమున సంతోషముతో సుఖజీవనమును జేసిన బుద్ధిమంతుడు కుటుంబరావీ నాటకమునకు నాయకుడు. తాని బుద్ధిచాపల్యజనితోన్మాదమునకు జికిత్సచేసిన యుగంధర ప్రజ్ఞాధురీణురాలు, కళాశాలా విద్యార్థినియు, నవ్యనాగరికురాలును, నాయకునకు స్నేహితురాలునగు మిస్ [illegible]. యామె సహాయమున భార్య జీవితమును భ్రష్టముచేయదలచుకొనిన కుటుంబరావును మరల తన భార్యను స్వీకరించు

నటులచేసి కుటుంబరావు కుటుంబము నుద్ధరించి, నిలుకడ చేయుట యను మహోదాత్త విషయము పవిత్రమైన గూఢాశయముగా గలది యీ నాటకము. స్వభార్యను స్వీకరింపుమని యెంతమంది నయమునను, భయమునను జెప్పినను వినక, తిరస్కరించి, యన్యసుందరియను భ్రాంతితో నామెను వెంటాడి, యామెతోడు తగిలిన బంగారమని యంగలార్చి యామెతోడు దాస్య మొనర్చిన కుటుంబరావును తలచుకొనిన వారికి చిఱునవ్వు పుట్టకుండ నెట్లుండగలరు. ఈ కథలో నాదినుండి చివరవరకు నీ హాస్యరస విషయము ప్రధానమై యంతర్వాహినిగా సాగుచుండును. ఇందలి హాస్యము వికృతాకార వాక్ప్రవృత్తులవలన జనించినది కాదు. ఆలంకారికులు సెలవిచ్చినట్లు వాక్చమత్కారములచే గూడ నా హాస్యము పుట్టలేదు. చిత్రవిచిత్ర సంఘటన లిందంతగా బూర్వమే లేవు నవ్వు దెప్పించుటకు. మిశ్రభాషాప్రయోగమున నొక్కచోట మాత్రము హాస్యము గల్గినను, ప్రధాన హాస్య విషయమున నీ సాధన ముపయోగింపబడలేదు. ఇక నిందలి హాస్యము చమత్కార కథా కల్పనా చాతుర్యమున ప్రాణము పోసికొనినది.

ప్రతాపరుద్రీయ నాటకమునకును వ్యామోహ నాటకమునకు గొన్ని సామ్యములును, గొన్ని భేదములును గూడ గలవు. ప్రతాపరుద్రీయ నాటకమున రాజ్యభ్రష్టుడగు ప్రతాపరుద్ర మహారాజు నుద్ధరించుట మహోదారాశయము కాగా, వ్యామోహ నాటకమున కుటుంబభ్రష్టము గానున్న సుశీలా కుటుంబరావుల నుద్ధరించుట యను నవి పవిత్రోదారాశయ మైనది. ప్రతాపరుద్రీయమున యుగంధర మంత్రి ప్రజ్ఞా విశేషము కాంక్షిత ఫలము సాధింపబడగా, వ్యామోహమున విద్యావంతురాలగు మిస్ పారిజాతము యొక్క బుద్ధివిశేషమువలన వాంఛిత ఫలప్రాప్తి సిద్ధించినది. ప్రతాపరుద్రీయమున నాయకుడగు మంత్రి యుగంధరుడు తన కార్యసాధనకొఱకు చివరకు వెఱ్ఱితనముగు పిచ్చివాడుగ నటించుగా, వ్యామోహమున సాధకురాలగు మిస్ పారిజాతము, తన నానా రూప వేషములను నాయికయగు సుశీల కొసంగియు, తానును తురక బూబు వేషమును ధరించెను. ప్రతాపరుద్రీయమున కార్యసాధన మన్యదేశమగు ఢిల్లీ పట్టణమున జరుగగ, వ్యామోహమున కార్యసాధనము తమిళదేశమగు మద్రాసు పట్టణమున జరుగును. ప్రతాపరుద్రీయమున తెలుగు తురక పదములు మిశ్రితములై హాస్య ముత్పాదింపగ, వ్యామోహమున తెలుగు తమిళపద మిశ్రమము హాస్యమును బుట్టించినది. ప్రతాపరుద్రీయమున చాకలివానికి రాజా వేషము వేయించగ, వ్యామోహమున పాచకస్త్రీకి విద్యావతి వేషము వేయింపబడినది. ఇంత సంబంధమున్న నీ నాటకముల కర్తలు మాత్రము సంబంధము లేనివారగుదురా? తాతామనుమల సంబంధము— పేరును నొకటే. వేదం వెంకటరాయ శాస్త్రి గార్లు.

ఇందలి కథ ప్రస్తుత కాలమునకు సంబంధించినది. పల్లెటూరిలో పుట్టి విద్యావిహీనయై నాగరకతాశూన్యయను నెపముతో, చిన్నతనమున మేనమామకూతురగు సుశీల యను బాలికను పెండ్లి చేసికొనిన కుటుంబరావను యువకుడు బి. ఏ. ప్యాసయిన తర్వాత నామెను వేడక, చదువుకొనిన మరియొక యువతిని పెండ్లి చేసికొందునని యూహించిన విషయమును దెలిసికొని, బి. ఏ. ప్యాసయిన యామె (నాయిక) స్నేహితురాలగు పారిజాతమను నొక యువతి, యాతని పిచ్చికి దగిన చికిత్స చేయదలచి సుశీలకు తెలుపు తెలుపు భావములు చేయించి, నాలుగింగ్లీషు ముక్కలు నేర్పించి, తన పేరామెకు మార్చి పెట్టి కుటుంబరావుపాలకు క్లబ్బుకు పంపించి, యాతనికి సుశీలయొక నూతన విద్యావతియను భ్రాంతి గల్పించి, యామెను ప్రేమింపజేసి, చివరకామెను రహస్యముగా నతడు లేవదీసికొనిపోయి చెన్నపట్టణములో రిజిష్టరు వివాహము చేసుకొని సుఖముగా నుండజేయు నిందలి కథ. ఈ తంత్రాంగములో పారిజాతమునకు సూర్యారావను కుటుంబరావు మిత్రుడును గూడ సాయపడును. (ఇది 15 రంగములు గల్గిన 80 పుటలు గల 1/8 క్రౌను సైజులో క్రోటు పైకాముగా టైపులో ముద్రింపబడిన చిన్న గ్రంథము. కాని యిందలి దృశ్యకావ్యశిల్పమును, హాస్యమును దీని నొక గొప్ప గ్రంథముగా జేసినవి.) ఇందు నాటకాంశములన్నియు సంధి సంధ్యంగములు చక్కగ కుదిరినవి. కథ స్వాభావికమై యెక్కడను కుంటుపడలేదు. ఇందలి సమస్యాపరిష్కారము సహజమైనదైనను నిందలి వాక్యములును, పనులును పూర్వాపర వ్యాఘాతములుగాక చక్కగ యౌచిత్యముతో గూర్పబడి గ్రంథకర్త ప్రతిభానైపుణ్యములను వెల్లడించుచున్నవనుటకు సందేహము లేదు.

ఇందు 13 వ రంగమును, 18 వ దృశ్యమును పరమ ముఖ్యములైనవి. మిగిలినవన్నియు కథానిర్వాహమునకు మాత్రము పనికి వచ్చునవియే. 15, 17 దృశ్యములు రెండును తమిళ తెలుగు భాషా మిశ్రమము వలన గూర్పబడిన హాస్య రంగములు. ఇందలి 13 వ రంగమున గర్భసంధియు 18 వ రంగమున నవమర్శ నిర్వహణ సంధులును నిర్వహింపబడినవి. ఇందు రెండవ రంగమున సుశీల తండ్రి సుబ్బయ్యగారి మిత్రుడగు రామయ్య కుటుంబరావును సుశీలను గ్రహింపుమని ప్రార్థించి విఫలుడగుట ముఖసంధిగా నిలచినది. ఏడవ రంగమున పారిజాతము సుశీలకు తన వేషమును వేయించి క్లబ్బుకు పంప కుటుంబరావును మోహింపజేయుట ప్రతిముఖసంధి యగును. అవమర్శ సంధి చివర యనుతాపము, యథార్థ మంతయు బయలుపడుటవలన నాయకుడగు కుటుంబరావు మూలమున ప్రతిపాదింపబడెను.

ఇందులో 18 వ దృశ్యములో నాటక చమత్కార శిల్పమును, నందుమూలమున గొప్ప హాస్యమంతర్వాహినిగా సాగుచుండి నిర్వహింపబడినవి. పారిజాత సూర్యారావుల ప్రయత్నమూలమున సుశీలా కుటుంబరావులు పార్కులో నొక చెట్టుక్రింద గూర్చొని, పారిజాతమను భ్రాంతితో నామెతోడ కుటుంబరావు ప్రణయ సంభాషణమును గావించుటయు, సుశీలను నిందించుటయు జరుగును. ఇందు చక్కని పతాకస్థానము (Dramatic Irony) లు దొర్లియుండుట నాటక శిల్పముగా రూపొంది, కథా పరిణామమునకు చక్కగ తోడ్పడినవి.

కుటుంబరావు ప్రత్యక్షముగా సుశీల ప్రక్కనే కూర్చుండి మాట్లాడుచు "ఆ అమ్మాయిని (సుశీలని) ఇక ఎంతమాత్రం దగ్గర చేర్చుకోలేదు. ఆ విధిగా నే వెళ్ళను! అటు కన్నెత్తి చూడను" అని సుశీలతో చెప్పుచుండగా, సుశీల కొరకొర చూచె ప్రేమ

కల కొంత వ్యక్తపరచును. సుశీల కుటుంబరావుతో "సుశీల ఫేర్ గా ఉండండి. వాళ్ళాగే అంటుంది చాలామంది. దూరంలో నుంచి చూస్తే నే లేనని అనుకుంటూంటారు వాళ్ళు వాళ్ళే చూసి పోతే" (పుట 47) అని పలుకుటయూలయును చాలా చమత్కరింపఁబడినది. చిట్టచివర రఘురామయ్య కుటుంబరావుతో 'ఆమె గారు శీలయో' యని చెప్పినప్పుడు కుటుంబరావు నా మాటలు జ్ఞాపకము చేసికొని "అఁ. అన్నావుకాదూ, నా గిద్దరూ ఇంచుమించు ఒకేలా వుంటారని" (పుట 76) అని సమాధానపఱచుకొనినాడు. ఈ సన్నివేశ మొక 'కామెడీ అఫ్ ఎర్రర్స్' (Comedy of Errors) వలె తయారైనది. విజయవిలాసములో తాపసవేషములో నున్న యర్జునుని ద్వారకలో సుభద్రతో మాట్లాడుచుండ నామె యాతని నర్జును డెక్కడ నుంటెనని యడుగగా నతను

"ఏమని చెప్పవచ్చు నొకచోటనుండుః భేదము లేక యాతడే
మేమయి యున్నవారలు సుమీ, వికచాంబుజపత్రలోచనా."
(విజయ II, 16౯.)

అను రీతి సన్నివేశము తయారైనది ఈ నాటకమున. సుశీల పైమాటలను బట్టి, ఆ మాటలు విన్న తర్వాతఁగూడ కుటుంబరావు తనభార్యను గూర్చి సుశీలతో "నాకు నమ్మకం లేదు. మీ రెక్కడ, అదెక్కడ ఉండి! నా క్రీము కొంతతరం. ఈ ఎడ్యుకేషను, ఈ నాలెడ్జి, స్టైలు, నా రెడ్డి. ఎన్నో కెప్ మెంటు నప్పాయా! అకడమిక్ క్వాలిఫికేషన్, ఎక్స్పీరియన్సు వీటితో పరావనా!" (పుట 47) అని యనుట వినుచుండగా రసజ్ఞుడైనను నవ్వాపుకొనలేక యా సన్నివేశ సంధానవిధానమునకు ముగ్ధుడైపోవును. ఇదియే యీ నాటకమందలి ఉత్తమమైన హాస్యమును గల్గించు కారణము. ఈ సన్నివేశమందలి సంభాషణము బహుజాగ్రత్తగా నిర్వహింపఁబడినది. సుశీల ప్రత్యక్షముగా తనభర్తను తన్ను పరిత్యజించు విషయమై యడుగఁదలచుకొనిన సందేహనివారణ ప్రశ్నలన్నియు నడుగుటకు మంచి యవకాశము గల్గినది. కాని పరస్త్రీని తనభర్త ప్రేమించినాడని తెలిసికొనినప్పుడు సామాన్యముగా స్త్రీలందఱువలె నసూయా ద్వేషములుగాని, భర్తలు దూషింపదగు నుద్రేకముగాని పొందక, బహుజాగ్రత్తగా నెమ్మదిగ నుండి యాతని పూర్వపు భార్యయగు సుశీలపై దయా దాక్షిణ్యములు గల దానివలె ప్రవర్తించి యాతని మెప్పునుగూడ సంపాదించుకొనును. ఈ జాలి యన్నపూర్ణవలె నుండుట యౌచిత్యమును ఉచితముగనే యుండును. అల్పభేదము సాదృశ్యమున సున్నను, ఈ సన్నివేశము భాసకృతి స్వప్నవాసవదత్త నాటకమందు, తలవిండి ముసుగు పెట్టుకొని పడుండిన వత్సరాజును చేరి వేదనిభారమును, విండు పద్మావతి యను భ్రాంతితో, వాతని శయ్యపై పడుండిన వాసవదత్త, రాజాకరించిలను విను సన్నివేశము తోడను, ఉత్తరరామచరిత్రమునందలి ఛాయాంకమున శ్రీరాముడు సీతకైపడు పరివేదనమును సీత చాటునుండి విను సన్నివేశము తోడను పోల్చదగినది. ఆ రెండు నాటకములందును పూర్వభార్యలపై నాయకుల కభిమాన ముండెను. ఈ వ్యామోహ నాటకమున పూర్వభార్యపై తిరస్కారము జూపును నాయకుఁడు. ఇంతే భేదము. ఈ మూడు నాటకములందుఁగూడ నాయకులకు యథార్థము దెలియకపోయినను నాయికలమాత్రము ప్రత్యక్షముగా ప్రక్కనే యుండి నాయకుని యవస్థను చూచుచుందురు. ఇదియే వానిలోఁగల సాదృశ్యము. ఈ వ్యామోహ నాటకమున పూర్వభార్యయే దాగుట నాగరిక విరుద్ధమునగ నుండును. అట్లయ్యు నాటకతంత్రము చెడగొట్టకుండ ప్రథమభార్యను పరిత్యజించి కుటుంబరావు తన్ను వివాహమాడ దలచుట యనర్థమని సుకుమారముగా యాతనితో వాదించుచును, "తాను కుటుంబరావును వివాహమాడుట తన స్నేహితురాలకు ద్రోహము చేయుటయే యగునియు, నటి యనర్థము నతని కొంటక చేసినతర్వాత తిరిగి ఆమెముఖ మెట్లు చూడగలననియు, చదువుకొనిన యువతులిట్లే చేయుదురను నిందపాలు కానా" యనియు, సుశీల కుటుంబరావుతో వాదించి, యాతని గౌరవాదరములను సంపాదింప గల్గును. ఇందుచే ఈ సన్నివేశము బహు సుప్రసన్నమును. చమత్కారముగను, రసవంతముగను, హాస్యరసకరముగ నుండి, ప్రారంభముగూడ చాల సహజముగ నిర్వహింపఁబడినది. ఈ నాటకములో విశేష మిది. చూడండి కుటుంబరావు సుశీలతో నేమనుచున్నాడో:

కుటుంబరావు: 'నీవు నే ననుకొన్నదానికంటె కూడా చాల ఉత్తమురాలివి. నీలో ఇన్ని సుగుణాలున్నవని గ్రహింపలేక పోయినాను. నీ మాటలు వినే కొద్దీ నాకు నీమీద గౌరవం ఎక్కువవుతూ వుంది. నీవంటి సుగుణరత్నాన్ని సంపాదించుకోవడానికి నేను ఏ పాపమన్నా చేస్తాను. ఎంత అనర్థమన్నా చేస్తాను. నా భార్యతో నాకు స్నేహమే లేదు. పరిచయమే లేదు. నీ వెంత చెప్పినా అటువైపు నామనస్సు తిరగదు. నీవే నా గతివి. ఏమైనా సరే. నా ప్రార్థన కాలితో తన్నేస్తావా!... నీలో తప్పు లేదు, నాదే తప్పు... నాకుమాత్రం నీవు కావాలి." అను మాటలు ప్రేక్షకు లొకచెవితో విని హాస్యమును, మరియొక చెవితో విని జాలియు పొందుదురు. సుశీలకూడ నాతని మాటలు విని, ఒకవైపునుండి కోపావస్థ్యములును, మరియొకవైపునుండి లజ్జయు పొందఁగలదు. ఇదియే ఈ నాటకమున ముఖ్యమైన చమత్కారము. సుశీలగూడ లోలోపల నవ్వుకొనక యుండలేదు. ప్రేక్షకులవలె, మరియొకవైపు జాలియు పొందకుండ యుండలేదు. పైనఁ జెప్పిన యుత్తరరామచరిత్ర, స్వప్నవాసవదత్తలలోని సన్నివేశములలో నాయకుని కొరకు నాయికలు జాలిపొందలేదా అంటే యిక్కడను. కాని ఇక్కడ ఒకలో నొక విశేషము. పై రెండు నాటకములలో నాయిక చనిపోయినదని నాయకుని భ్రాంతి. వ్యామోహ నాటకములో పూర్వభార్య కాదని భ్రాంతి. కుటుంబరావునకు పూర్వపు భార్యయు, ప్రస్తుతము ప్రేమించుభార్యయు నొక్కటేయగుటచే పై నుదాహరించిన కుటుంబరావు వాక్యములకు రెండువిధములైన భావములు ప్రేక్షకులకును. నాయికకును గల్గుటకవకాశము గలిగిన ఈ నాటకమున. ఇదియే ఇందలి ముఖ్యచమత్కారము. ఇదే యీ నాటకమున నుత్తమమైన హాస్యమును పుట్టించుటకు ప్రధానకారణమైనది. పై కుటుంబరావు వాక్యములే నాటకమున వక్రోక్తి స్థానములు (Dramatic irony)గా పరిణమించి విగళితవేద్యాంతరత్వమును గల్గించుచున్నవి ప్రేక్షకులకు. చివరకు సుశీల కుటుంబరావుతో "మీరు చేస్తున్నదం అనర్థమని మీరే ఒప్పుకొంటున్నారు. కాబట్టి తను అనర్థాన్ని ఒప్పుకోవడమే సగం మార్గానికి రావడం.

మీభార్య మీవద్దరకు వచ్చి మీరు ఆవిడను గ్రహించేవప్పటికి నేను మార్గం చూస్తాను. నా స్నేహితురాలి కోసం త్యాగం చేస్తున్నాను. మీ రిద్దరు ఒకటి కావటానికోసమే నేను మిమ్మల్ని వివాహం చేసుకొంటాను. మీరు ఒక కుటుంబం అయిన తరువాత మీకు పారిజాతం మిమ్మల్ని వదలి ఆశ్రమస్వీకారం చేస్తుంది." అను మాటలలో ఎంతైనా వ్యంగ్యమున్నది. పై వాక్యములలో "మీ రిద్దరు ఒకటి కావటానికి......" అనుటకు బదులుగా "మే మిద్దరము ఒకటి కావటానికికోసమే నేను మిమ్మల్ని వివాహం చేసుకొంటాను." అని వ్యంగ్యార్థము ప్రేక్షకులకు స్ఫురించి మరల నవ్వకుండ నుండలేరు. ఈ విధముగా ప్రసన్నముగా, ప్రశాంతముగా కుటుంబరావుతో నిద్దరి భార్యలకు సంధి (రాజీ) కుదిరింది. ఇదియే యీ నాటకములోని గొప్ప చమత్కారము. మరియొక విషయము. కుటుంబరావు మాటలవలనఁ గలుగు ద్వివిధభావములు సుశీలకు స్ఫురించినట్లుగా, సుశీల వాక్యములలోఁ గల వ్యంగ్యము కుటుంబరావునకు దోఁచదు. ఏలన కుటుంబరావు పూర్వపు భార్యయు, ప్రస్తుతపు ప్రేయసియు నొకతేయను తంత్రాంగము సుశీలకును ప్రేక్షకులకుఁ దెలిసినట్లుగా కుటుంబరావుకుఁ దెలియకపోవుటే. ఇదుచేతనే 18 వ దృశ్యమున చివరకు కుటుంబరావు తబ్బిబ్బు నవతాఁడు. అక్కడకే (Comedy of Errors) వలెను, కళాపూర్ణోదయమందలి నిజరంభా మాయారంభలవలెను, మరియొక సన్నివేశము జరుగును. కాని కళాపూర్ణోదయమునను, షేక్స్పియరు రచించిన కొమెడి అఫ్ ఎర్రర్సులోను మాయారంభ సత్యరంభలిద్దరును, రూపసామ్యముగల సోదరులిరువురు నుండిరి. కాని హాస్యనాటకమున నా విధమైన కలత, చీకాకు పడనక్కర లేకుండ, నిద్దరు నాయికలు నొకరయందే సంవర్ధపడునుగా. అందుచేతనే యీ నాటకము స్వప్నవాసవదత్త ఉత్తర రామచరిత్రలందలి చమత్కారమును, కళాపూర్ణోదయము కొమెడీ అఫ్ ఎర్రర్సు లందలి చమత్కారము సమయోగించి, వానియందుగల మాయలను, చికాకు కలతలు నిందు లేకుండ ప్రసన్నముగ భాసించినవి. ఇది మరియొక విశేషము.

ఈ నాటకము చివరరంగము ప్రారంభమున రామయ్య మద్రాసు చింతాద్రిపేటలో నున్న సుశీలా కుటుంబరావులను జూచుటకు వచ్చుటతో నాటకకథ నిర్వహణముఖము పెట్టి తంత్రి మంతియుఁ గ్రమముగా విడినడుచు వచ్చినది. సంభాషణానుకూలముగా, సర్వమెరిగిన రామయ్యగూడ కుటుంబరావుతో "నువ్వు ప్రబుద్ధుడివి గనక పంక్కుండా అల్లసుహోబలం వెంకట్రావుగారి కూతురు పారిజాతాన్ని లేవదీసికొని చక్కా వచ్చావు." అని పరిహాస పూర్వకముగా ఎత్తిపొడుస్తాడు. ఇది యెంతయు చమత్కారముగా నములో నడచుచు సాగినదైనది. అంతటిలో బాలక రామయ్య ల్లాడి పోతున్నాడు వెంకట్రావు. పాపం పెద్దవాడు. మింగా ం, కక్కా లేడు. నాతో నే వచ్చాడు. హోటల్లో ఉన్నాడు. మంత్రం పిలుచుకొస్తానుగా ఇక్కడికి." అని డబాయించి ంబరావును భయపెట్టి, తన్ను పూర్వ మేడిపించినందుకు కసి కొనుటకా యనునట్లుగ వేడిపించును. చెన్నపట్టణములో కుటుంబరావును కలుసుకొనుటకు దొంగదారిగా చేసిన యుపక్రమణ. హాస్యములో హాస్యముగా నున్నది. కుటుంబరావును లొంగదీసుకొని వచ్చుటకిది యొక పైయెత్తు. అంత కుటుంబరావు సుశీల యుపదేశించినరీతిగా "నేను నా సొంత భార్యతో కాపురము చేస్తున్నానుగాని, ఎవరినిగాని వాళ్ల యిష్టంలేకుండా, బలాత్కారంగా లేవదీసికొని రాలేదు. భగవత్ప్రీతిగా నేను ప్రేమించిన కన్యను వివాహమాడి సుఖజీవనం జరుపుతున్నాను. నాలో ఏ దోషమున్నూ లేదు. ఐతే సివిల్ రిజిస్ట్రేషను మ్యారేజి చేసుకున్నాము." అని దాంభికముగా చెప్పిన జవాబులో పతాకస్థానము (Dramatic Irony) ధ్వనించుచున్నది. తర్వాత మ్యారేజి సర్టిఫికేటులో 'సుశీల' యని యుండుటను చూచి 'మా సుశీలనా' అని లోపలికి పోయి యామెను చూచి పలకరించి కుటుంబరావుకు విస్మయము గల్పించును. ఇక్కడ యద్భుతరసమునకు తావేర్పడినది. రామయ్య యేమియు తెలియనివానివలె "నేను ఈ మధ్య సుబయ్యగారింటికి వెళ్లలేదు. వెళ్లింటే ఈ అమ్మాయి అక్కడ నాకు కనిపించి ఉండేది. నిజం తెలిసేది. అంచేతే గావును సుబ్బయ్య ఖంగారేమీ లేకుండా హాయిగా ఉన్నాడు. లేకపోతే కలవరపడి ఉండేవాడు" అని అబద్ధమునుగూడ నిజమువలె మాటాడినాడు. ఇదంతా చూచి కుటుంబరావుకు విస్మయమధికమై రామయ్యకు మతిపోయిందని చెప్పసాగినాడు. యథార్థమున కాతనికే మతిభ్రాంతి గల్గినది. తర్వాత వెంటనే పారిజాతము కుటుంబరావింటికి వచ్చి సుశీల తన స్నేహితురాలని చెప్పగా నతడు బిత్తరపోయి, "వాటీసదిస్. నేను నిద్రపోతున్నానా, మేలుకొన్నానా? పారిజాతం కాదు సుశీల అంటాడు రామయ్య. ఈ మెవరో వచ్చి తానే మిస్. పారిజాతం. బి. ఎ. అని అంటుంది. వీళ్ల మాటలధోరణిచూస్తే అలాగేవుంది. రిజిస్ట్రారాఫీసులోను, తన పేరు సుశీలని యిచ్చింది. నన్నేమన్నా వెళాకోళం పట్టిస్తున్నదా, లేకపోతే ఇద్దరి పేర్లూ ఒకటేనా." అని కుటుంబరావాశ్చర్యపడును. ఈ యద్భుతరస మనమర్మసంధిలో చక్కగ కుదిరిపోయినహాస్యనాటకలక్షణముగా సమన్వయింపఁబడినది. మరియు, కుటుంబరావు "ఇదేమిటో, ఇదంతా నా కేమి అర్థం కావటంలేదు" అంటాడు. అందులకు రామయ్య "అవ్వును గా, నాకు మతిపోయింది, చిత్తచాంచల్యం, అని ఇందాకా. అదే, ఆ బాపతే" అని మాట ఒప్పగించును... ఇంతలో సుబ్బయ్యగారు వచ్చి యాశ్చర్యరసమును పూర్తిచేయును. అప్పుడు పారిజాతము సుబ్బయ్యతో "నే నిక్కడనే మద్రాసులో ఉన్నాను మామయ్యా! నా జాబులు మా నాన్నకి రెండుమూడు చేరలేదు. అందేత ఖంగారు పడ్డట్టున్నారు." అని సమర్థించి జవాబు చెప్పును. అప్పుడు కుటుంబరావు తనలో "ఈ విడ మిస్. పారిజాతం. నే నిన్నాళ్లు పారిజాత మనుకుంటూ వచ్చిన నా భార్య సుశీల" అనుకొని (Comedy of Errors) లాగాను, కళాపూర్ణోదయములో మాయారంభా, సత్యరంభల స్థితివలెను భావిస్తాడు. కాని యిక్కడ యొక్కటే రూపములో నిద్దరు వ్యక్తులు లేరు కాని, యొకటే వ్యక్తి రెండు పేర్లతో వ్యవహరించినది. అందులో నొక పేరు గలవ్యక్తి మరియొకరుగూడ నుండుటచే నిద్దరు వ్యక్తులు గూడ తయారైనారనే చెప్పవచ్చును. ఇది యీ నాటక

ముందలి శిల్పచాతుర్యము. తర్వాత కుటుంబరావు ప్రకాశముగా, "అయ్యా, రామయ్యగారూ, ఇదంతా ఏమిటండీ, నాకేమీ అర్థకావటం లేదు. మీరంతా మాట్లాడుకొని వచ్చి నా యింట్లో గల్లంతు చేస్తున్నారు. వాస్తవం చెప్తారా, లేదా!" అని ప్రశ్నముగా వచించును. ఉక్కిరిబిక్కిరియగును. అప్పుడు రామయ్య "నీవు కావలసిన వస్తువు నీవద్ద ఉంది ...... అసలు వస్తువు నీ పేరు మార్చి అమ్మేవాళ్లవల్లగ, నీ గృహలక్ష్మినే నీకు చూపించాము. నీవు భార్యగా వచ్చింది. పరిగ్రహించావు ...... ఏ పేరుతో వస్తేనేమి" అని సమాధాన పరచినాడు. అందులకు కుటుంబరావు సంతోషముతో "అదా సంగతి. ఫలమేమో ఉత్తమమే కాని, నేను మాత్రం గట్టి ఉపాధ్యాయుణ్ణి. చేతులో పెన్ను పెట్టుకొని చేతికి ముష్టి తెచ్చాను" అని యనును.

ఇట్లే శకుంతలోపాఖ్యానమున గూర్చి కణ్వాశ్రమమున ప్రేమించిన శకుంతలను భామినిని శారదాశాప ధిక్కారంబున మరచి పొందకపోక, పిదప జాలిగొని తోఁ అనుఁ దానుపూర్వపరిచయము గురుతులను పొంది, మాధవులవలన దేశమునకు సన్నమణిరంగమునే పొంది, చివరకు సత్యమును గుర్తించి,

శాపథియంబున గాంచగ
నిష్కారణ మరల్చి నాపతి నుతు నే
పాపపు కేళిను జూచితి
నోపయి నాబగేను వతి కనుంగొనఁజేగన్.
ఆ సుతు తినయుండని ని
న్నే యేఁ గొంటిని దుష్యంతనిన్ మన భాగ్య
శ్రీయేమని చెప్పగు బహ
బోయినఁటుంచ భాగ్యనబడు జాలిక మయ్యెక్.

అనెను నీలోని కుటుంబరావు కూడా వచ్చినాఁడు. చివరకు కుటుంబరావు నీతిపాఠముగా "వస్తుతత్త్వం తెలియక లోకంలో నాలాంటి మూఢులు ఎందరు మోసపోతున్నారో, అందరికీ నీలాంటి సుశీల దొరకదు. రోకటితరిగి నీతిలో పడేంద" అని యనును.

కొంచె మెక్కువ తిక్కవగా నిటె పన్ని వేశము నే షేక్స్పియరు దన వింటర్సు టేల్ (Winters Tale) అను నాటకమున నాయకుఁడగు రాజు తన భార్యయగు హార్మియోని దోషారోపణము చేసి యరణ్యములలోఁ దిగవింప సంకల్పించి నాజ్ఞాపించి, కొన్ని సంవత్సరములైన పిదప సత్యమెరిగి యామెకొరకై పశ్చాత్తాపమును జెంది విలపించును. యథార్థమునకు మంత్రి యామె నరణ్యములో వదలక రహస్యముగా తన యొద్దనే కాపాడుచుండి, రాజు పశ్చాత్తాపమును విలాపమును గ్రహించి, జాలిచెంది రాణి ప్రతిమయను పేరితో నామెను నిశ్చలముగా నిలఁబెటి రాజునకుఁ జూపి, యామె ప్రతిమను తాకవద్దని చెప్పి, రాజును కొంత సేపు వ్యాకుల పెట్టి చివరకు వారిద్దరను కలుపును. ఇందు కూడ కొంత చమత్కారము చేయఁబడినది.

వ్యామోహ నాటకమునఁ బైనఁ జూపిన చమత్కారము తక్కని హాస్యమునకు నిదర్శనము ఇందు ముఖ్యగకమునకుఁ జెందిన హాస్యము గూడ ప్రతిపాదింపఁబడినది. రైలుసేవను వద్ద తిమిరి కూలీల సంకరభావతోఁ జరిగిన సంభాషణ మొకటి. రెండవది కుటుంబరావు గృహము ముందు వేలను నౌకరు రామయ్యను పరిహాసము చేయు 17వ దృశ్యము.

రామయ్య : కుటుంబరావుగారుండడం ఇక్కడేనా!

వేలు : ఇక్కడ అట్లాంటివాళ్ళు ఒకరూ లేరండి.

రాము : ఈ ఇంట్లో అంధులున్నారని అయ్యారన్నారే. అల్ల ఆ కాఫీహోటలాయన.

వేలు : అది యేమి పితలాటమో, ఇక్కడంతా తెలుగువాళ్ళుదా, అంధ్రవాళ్ళు లేదండి.

రాము : ఏమిటోయి అంధులు వేరా, తెలుగువాళ్ళు వేరూనా!...............అయితే ఈ యింట్లో ఎవరున్నారు. మొగబిలం శేకాస్త పిలూ.

వేలు : మొగవాళ్ళా? నీకు కావలె. నేను మొగవాడుదా. బాగా మాడుమి...... ఒకరులేదు సామి. అంతా బయటపోయి ఉండాగా. నేను కావలి ఉండాను.

రాము : కావలి ఉండావా! విద్రాగుంటలేవా! అయ్యస్థ సాధారణంగా అబద్ధాలాడరే.

వేలు : సర్దా, తెల్లవారితే ఆ అయ్యగారు అబద్ధాలు తప్పితే ఇంకోటి చెప్పరిలేదు. ఆయన ఒక్కంతో అబద్దాండే...... అది పోయ్యా నవ్వు నన్ను ఎగతాళి చేస్తారు. అదుగో తిరిగి మాకు నివాకాల నవ్వుతారు.

ఈ సంభాషణలో తరు తిరి హాస్యమున్నది. కాని, "కావలి ఉండావా! విద్రాగుంటలేవా" అని హాస్యము యొక్క మాత్రము తప్పుగా నున్నది. ఇక్కడ ననువ్వుపుటేం వగు. వేలు చేసే హాస్యమే మేలుగా నున్నది రాముడు చేసిన హాస్యము కంటె. 4వ దృశ్యములో కుటుంబరావు సూర్యారావుతో సుశీలను గూర్చి "ఆ పిల్ల ఇప్పటికి సూర్యాలోకనం చెయ్యలేదని రామయ్య అన్నాడు." అని చెప్పగా సూర్యారావు "దానికి సూర్యలోకనం ఉందో లేదో కాని, నీకు మాత్రం దాని అలోకనం దానికి మాత్రం నిలోకమేనని విన్నాను" అనును. ఇందులో "అలోకన" లోక శబ్దాలమీద చమత్కరింపఁబడినది. ఈ హాస్యము బలవంతముగాఁ గూర్పఁబడినట్లున్నను కొంతవరకు ఫరవాలేదు.

పానుగంటి లక్ష్మీనరసింహముగారి కంఠాభరణ నాటకము హాస్యరసముఖ్యమైన యున్నది. కాని దానిలోఁ గొన్ని యాసంద ర్భములు, తికమకలు, వెక్కిరింపులు నున్నవి. వ్యామోహ నాటకమున నట్టిదిలేక సరసముగా సరళముగా సంఘటన లున్నవి. దీనిలో సన్న భావ యాంగ్లాంధ్రమిశ్రమముగా నుంచుట కళంకముగా దోఁచును. ఈ నాటకములో ముఖ్యమైన విషయు మాంగ్ల భాషా పరిచయు వ్యామోహమే కనుక యిది యుండుట యుచితమే యగును సందర్భమును బట్టి. కాని కన్యాశుల్కమునందు గల వాంధ్రాంగ్లశబ్ద సాంకర్యము చే హాస్యరసమును ప్రతిపాదింప బూనుకొనలేదీ నాటకకర్త. ఇందుచే నది సహింపఁదగినదే. సూర్యారావును, రామయ్యయనువారి జాతిము పన్నిన తంత్రములో వారివాక్యములు హాస్యరస ప్రతిపాదకములేయైనవి. ఇవి కుటుంబరావునకు విస్మయము కల్గించి, యద్భుతరసమును బోషింపనవైనవి కూడ. ఈ నాటకము మోదాంతనాటక (Comedy) మనఁదగును గాని ప్రహసన (Farce) మనఁగూడదు. ఆంధ్ర నాటక కళాపరిణతిలో సాంఘిక నాటకము కొంతవరకు కలల ఫలితమని దీనిని చెప్పవచ్చును.

మదనోత్సవమ్

శ్రీ ఆవంత్స సోమసుందర్

నాంది:

ఆమని బ్రతుకున పూచెను,
కోమల మోదోత్సవాల సుందరసుమసుమాగుల్;
సీమలు, కోనలు, కొండలు—
సీమంతపు మిసిమి మీరి శ్రీల వెలార్చెన్!
అభ్రాంకురమ్ములందాశ లన్నిటి కోసి,
వేసి కోకిల ముదే కూసె నేడు!
గ్రీష్మాగతాతప శ్రీ విహారమ్ముచే
ఎలదేటి పిలుపేగు లిగిరె నేడు!
పాంయుల్లు దాగ వంచు పూల చెక్కిలి నొక్క
వలపించి పులకించె భ్రమరి నేడు!
కొనలి రాగాన్ సంపాడించెను కీర
వాణీ మనోహరి రవాలు నేడు!
సొగసులూరు పూలు, చుక్కలు, తావులు,
పులుకుమూగ రోదంపు సొగసులేలు,
వంపుటాల వనలు, వలిపపు కెరటాలు,
తోట గుబగుబాళిగా తోచె నేడు!
ఆశపులు, పచ్చిక బీములు,
తోటవనుల మార్చిన విధాన తోచెను; వలపుల్
ముడిచిన పూపడతులవలె
ఎదవలె చివురించె పల్లవి తరువులకున్.

కాలాత్మ:

నవ వసంత మధుర స్వప్న
భవన బంధనములు వీడ;
జనవాశ్యములై ఉరికెను—
యువజన హృదయములు!
జ్యోత్స్నా పులకితయామిని,
మహోత్సాహ పికకామిని,
రసతుందిలమైన వసుం
ధర రాగోదయ మామని!
మాకునాగు తేజ రంపు,
మ్రోగెను కోకిల కావాళి!
మాకోరకే సరిగించి—
కనకాలను లిఖయావేము!!

ప్రపూత కిరణాదిత్యను
భోగయ భాగ్యమ్ము గుమరె—
సుహాసిని కృపాపేహాల
కాపార సమీపమాయె!
రండు రండు నగలారా—
గండుతుమ్మెద మ్రోతగ!
తెండు తెండు జీవన స్వ
ప్నలి పండు కాల మిదే!

కవి:

ఇదే ఋతువు మదీయ రస
హృది పొంగించేనీ;
ఇదే ఋతువు పికస్వనము
ఎద కదిలించేనీ;
ఇదే లలిత సంగీతో
త్సవములు పంపేనీ;
ఇదే రసత్ కవితా
వాహిని పొంగించేనీ;
ఇదే మధుర మధుమాసము—
ఇదే హృదయ సంకాశము—
ఇదే మధుకర స్వనమ్ము—
ఇదే మరంద ప్రవాహమ్ము—
ఇపుడే నే నాలపింతు
జీవన సంగీతము!
బ్రహ్మానంద స్వరూప
సహోదరత్వమ్ము!
ఓహో మదనదేవా! నై
వేద్యము సాగతమ్ము!
ఓ వసంత ఋతు రాజా!
హృదయాంజలి గొనుమ్ము

ఇదే మునికి కాముని—
కాముని కోలాహలము;
ఇదే ఉనికి కోమల
జలతరంగాళిరవము;
ఈ మధుమాసమ్ము—యెద వ
సంధుల నెల విందు;
వలపు చెలియ మధురాధర
రాగ రేఖ కందు;
ఇదే ఋతువు మదీయ గాన
హృది పొంగించేదీ;
ఇదే ఋతువు పికస్వామి
ఎద కదలించేదీ!

చాతకం:

నీల విలయకాల మిప్పుడే శోచనా?
చల్లతనముపోయి—ఉల్లమాన్చు?
ఇది వసంత ఋతువు ఏగుదెంచెను బోలు.
నాదు హృదికి సమరనాద మగుచు!
చటుల నీహార హార సంచయము క్రేల—
గగన గళసీమలో తారకాళి మెరసి—
జలద మాలిక లలవోక చదల కదల—
వెతల పోకార్పు నవతటిల్లతలు మెరసి!
దేహ మడలించుకొనను సందేహ వార్ధి
గళము వికసించబోదు మంగళము రాదు;
శ్రావణ సమూహములు రేగె; ధాత్రి రగిలె—
పికగళమ్ముల కాహళుల్ పెన్పు రేగె!
విలయ మిదియె, మృత్యువిన్యాస మిద్దియే—
చలన మరణము క్రూరసమయ మిదియె!
కొండగుహలమారి కొనప్రాణములనైన
నిల్పుకొందు సృష్టినియతి కరగి!!

పికస్వామి:

మన బ్రతుకుల కిది హోళీ!
మన తలపుల కిది మోళీ!!
వలపుల తొలకరి పాటలు...
చెలిమి మిటారులె తోటలు;
కోరిక తలిరకు విందు—నేడే నాకు;
భారములు తొలంగు హాయి నేడే నీకు!

మరంద మవిరళ ధారా—
స్నపిత స్వాదు విహారీ!
రావె సఖీ—మధుపాయీ;
వాసంత సురభిళము తేవె!
రావె సఖీ—మధుపాయీ!
మత్తస్వాంత చకోరీ!!

వికచ కళద్దళ సన్నాదమ్ముల—
ప్రకట మధుక్వణ విన్యాసమ్ముల—
నను పాలించవె మనోహారీ!
విగళిత గళ మధుహారీ!
విచలిత స్వాంతల మనోజ మనస్వీ;
ప్రసరిత కోమల గాన సరస్వతి!
కొసరి కొసరి కోరిక సత్తావులు—
విసరి విసరి వినిపించిన నవ్వులు;
ఎలమావులు చిగురించిన గనగన
కోనాగా ప్రియులారా రావె!
మన తలపుల కిదె మోళీ!
మన బ్రతుకుల కిదె హోళీ!!

ప్రసవమంజరి:

మధుర మధుర మరందాల—విభులే తేనే!
విధుల విషాదాలగాదు—లెపుడూ రావే!
మన్మథ మధుఝురీ—రావె!
విస్మృతి శుభకరీ—తేవె!
రావె, రావె — మధుకరీ!
తేవె, తేవె — శుభకరీ!
వలపుల తొందరల మనసు—దోబూచులాడనో?
తలపుల ఒత్తిడితో యెద—మైరేయము మరగనో?
కోడగాలి ఈదురులో—దరుసుతనం హెచ్చెనే!
చేడియ మోదగసీదల—రాగరసము పంచెనే!
రావె, రావె — ప్రియంకరీ!
తేవె, తేవె-శుభంకరీ!!

మధువ్రతం:

చల్లని తెల్ల వెన్నెల సోకిన ప్రణయారాధనమై—
పల్లవపాణులు హారతులిచ్చిరి నవనవ స్తబకములనే!
మత్తువాసనల సగజిమ్మినదే రాధామాధవము—
కుత్తుకనిండా తేనె పోసినది కోమలి మల్లెవనము;

చలిత సరోవర తరంగముల ముద్దిడెను పంకజములు—
మలయ పవన వీచుల చెలరేగెను మృగమద పంకములు;
కలనాదమ్ముల ఎలనాగలతో తోటయెనలె పులకించెన్.
వలవంతల క్రొవ్విరుల మురిపముల తెరిమెను సురభిళముల్.

గులాబి :

చలి పుగాలితో తెంచి తగుల గుగుల
చిక్కు విడదీసి ముస్తాబు చేయుచుండె;
కాని యిపుడేల నా హృదయాన భీతి
క్రమ్ముకొనుచుండె పెనువిషాదమ్ము భతి!
ఎవరో గునగున లేవో
ముసిమి తెలెన్ తోచి, ముగ్ధమోహన కాంతుల్
విదళించుచున్న రీతిగ
చెదరెను భవిష్యత్సుధులు: చేతన కాంతుల్!
అదె మనోహర మార్దవ హాసకేళి,
అదియె హేమంత కామినీ హృదయసీమ;
అదియె శృంగార యౌవనసంపద కవాట
పాటకమ్మది శృంగార నాటకమ్ము!

కవి :

మారల నవవసంత మదే —
అరుదెంచెనే!
తీగలు చిగురుల కప్పు లెత్తి—
మరులు గొల్పెనే!
ఓహో రండు పథికులార—
అహో రండు భ్రమరములార
రహో వనాంతర సీమల
సుహాసముల చేకొందు!
త్రపామ్రుద వీడి పిలిచె
పికి నివ్వనములు!
శృంగారుడు సహోత్పలిని
కపోలముల గీరెన్!
లోకము నవ్యాలోకన
రసకావ్యమ్మాయెన్!
తరుణీ హృదయోద్యానము
కరుణాపూర్ణమాయెన్.
హరలు, అచ్చరలు—పుడమికి
పరువు లెత్తినారో?
నగుల విరహజ్వాలలు—కద
తేర్చినవారో!
సకల జగజ్జీవులార—
వికల హృదయ వేళ, రెండు!
అదే ముదము దవతరించె
నోహో విరులార రండు!

పలిత వృత్తి :

చిరతరానంద సుఖమయ స్నేహవీచి
శిశిరమే నాకు హృదయ వాంఛిత ముచితము!
మాఘ ఫాల్గుణ మాస సంజనితహాస
హృదుల శృంగార గేహమ్ము మధుమాసములకు!,
నాకు ముక్తి నొసగి, చేకూర్చి సౌఖ్యమ్ము
బాధలేని బ్రతుకు బాట లొసగి;
నావ రీతి జీవనానంద యాత్రలో
మనసు వెలుగజేయు మమత తెంచి!

మయూరి :

వసంత విలాస హేలీ—
హసంత వికాస వల్లీ!
హాసన్మయూఖ విహారీ—
భాసన్మరీచీ హిందోళీ!
పులకిత హృదయ విభావరీ—
చలత్ చలిత మానస భ్రమరీ!
రండు, రండు—శారి, కీర!
తెండు విలసిత సుమాలిన్.
విధుర విలాసము వలగు లెండు!
మధుమాస వికాస సురాళిన్.

మాకందం :

ఇదె వసంతమిదె సుఖాంత
విపుల హాస సుమశరమ్!
ఇదే స్వప్నమిదే స్వర్గ
సుఖాశ్లేష ప్రమదమ్!
ఇదె వసంతమిదె స్వాగత
క్వణిత హాసరాగమ్;
ఇదె ప్రమోదమిదె వినోద
మిదె మరంద నాట్యమ్!
ఇదె గోకుల బృందావన
మిదే ప్రణయరాజ్యమ్!

ఇదె రాధాగధూళి హృద
యోత్సవ నవ తేజమ్!
ఇదె రసాల మిదె సుమాళ
మిందె మరంద సారమ్;
ఇదె మయూర మిదె చకోర
మిదె ధరణీ లాస్యమ్!

మాధవి :

వికాసిత వసంత తరుణ యామినీ —
చుంబిత పులకిత రాగ తరంగిణి!
విపుల పరిమళ భావ తటిన్మణి —
శుభ్ర విహాయస వీధీ విహారిణి!
నేటి కేయి రాగోయీ, సఖా—సుధాకరా!
రాగరసము చిందితి నోయీ—శుభంకరా!
కోట విడిది క్రీముడితో కై సేసితిరా —
పాటల గంధిని యొబ్రాయము దాచితిరా!

రాగలత :

ఈ ముని మా పున —
నా కనుపాపల —
ముసురుకొను నేవో రూపములు;
పాయని తలపుల —
తీయని గొంతుల —
ముసురుకొను నేవో కోరికలు;
తీయని మాపుల —
ఏవో రూపులు —
వలపుల తీవల ఉరికలు;
పాటల పాయలు —
కోటల మాయలు —
మునగకొను నేవో చోద్యములు;
ఉత్తుక గుండెల —
హత్తిన మంటలు —
ఈముని మాపుల ముసరుకొనెన్;
ఈ మునిమాపున —
ఆమని రాగము —
మూగను నీరద శకలముగా;
తామర కొలనుల —
మూగిన హంసలు —
రేగిన భావ పరంపరలు;
పూసిన కొమ్మల—
పూవుల రెమ్మలు—
ఊగను కోర్కెల కెరటములు;
కిరణ ప్లుతముల—
అరుణోదయముల—
సురుచిర హాసమయూఖములు;
తలిరు జొంపముల—
వలపు తొందరలు—
చిలిక హాసముల బరపెన్;
ఈ ముని మాపుల—
ఆమని తూపుల—
తారాసవహాము తోచెన్:
ఈ మునిమాపున—
జీవన యామిని—
కనుసైగ లెవో చూపెన్;
ఈ మునిమాపున—
నా మురళి పాట—
మదన మనోహర స్పందనముల్!

రసాలం :

మానస విక్రాంతోత్సవ స్ఫూ
ర్జితములైనవి భూరుహాల్;
కోచెలోకము సర్గమున
ఘనవిజయ భేరీ నాదముల్;
కుసుమ లాస్యచ్చరణ చారణ
ప్రణయ లాక్షా రక్తికల్;
వనము లే—కవనములుగా
సుమ శరుని భవనములై;
కోమలీ జనకపోలమ్ముగ
సిందూర రాగ పరాగమై;
మృదు మృదంగ ధ్వనుల గతులకు,
శాహాభుల కలనాద కళలకు,
దుందుభీ పటహాది ధ్వాన శ్రీ
కలస్వన మంజునిక్వాణ గానమై;
ఆశాంత మధుర తరంగమై...
విశ్రాంత లలిత లవంగమై...

అశోకం :

ఉల్లములు సంఫుల్లమై, లో
కమ్ము లానందామృతములై
జీవములె సంజీవ కౌతుక
భావనా సమ్మోద తుందిల
సాంద్ర సౌరభమై; రుచి
రాసవాంజలులై; మనోరుచి
హార రసిత మంజరులై;
అభయ ముద్రాకలితమై;
కుసుమోత్సవోజ్జ్వలమై; శో
భారామమై! సౌందర్యమై!

చంపకం :

మధుర మధుకరనికర
గాన ఝంకృతులకు సొగయు —
నవనవోన్మిషిత ప్రసూనాళి నాట్యమై!
స్రవిత మకరంద రస శీకర విలాసమై;
ప్రవిమల స్నిగ్ధతర
ప్రణయ స్వరూపమై;
ఘోషవతి కలనాద మానసామృతమాయె!
నా బ్రతుకు పరిమళించినది నీ దయవలన —
వేడుకొందును మదన దేవా!...నీ కీర్తి
పాడుకొందును వసంతాన!...రాగిల
వార్నిధుల తేలియాడెద సంతసాన!!

మధువ్రతం :

క్షణక్షణ ప్రవర్ధితము —
సుఖస్ఫూర్తి శుభప్రదము —
ఉద్యాన వనాంతరాత్మ
చిత్రవర్ణ శోభితమ్ము!
తరుణ తరణి కిరణ నివహ
కదుష్ణ పరిచుంబితమ్ము;
సరోరుహ ద్యుతి హారమ్ము;
ఇంద్ర చాప యష్టి భాతి
సముద్విగ్న మానసమ్ము —
పులకిత నవమాలికా
లతాకుడుంగము సోలెను;
పుష్పరజమె ధూమారమై
ముకుళిత వకుళముల చేరి;
పల్లవ ప్రకాశాధర
కలకంఠామణి సహాస
కలిత చర్చరీ ధ్వానము —
జలధరాసదృశమాయె!
ఆర్ద్రీకృత గిరి సానువు
లందు చేరి మార్దవమున —
పటవాస చూర్ణ పంకమాయె!

విరహిణి :

చుక్కలు రాలిన కన్నీరా? మది
క్రక్కడి దీ యుష లత్తుకవు?
ఆశల మోసిన ఆకసమా? ఇం
దేల దురాగత మ్రాకయము?
భూజము లెత్తిన ధ్వజమ్ములా?
మనసిజ చాప నిబద్ధములా?
లలిత శుభ్ర పద రుచిరములా? నవ
శేల హృదయముల చీల్చెడివి?
కోయిల పాటల సోదరిండ్లా? ఇం
దీటుల మ్రోతలె వినిపించెన్!
పుప్పొడి గేపిన ధూమారమా? ఇం
దేల విద్రవ మొలికెడివి?

కవి :

ఈ మదన సంరంభ మీ మహోత్సవము,
ఇటులనే యిటులనే సాగించుకొనుము;
ఈ పురాజగతి కభయము లీయవోయి—
ఈ వసుంధరకు మంగళము కూర్చుము దేవ!
కధురాంధతమఃపటలి దూరీకృతముల్ బొనర్చి
సురల నరల నాగృహాంగణద్వారము తెరువనిమ్ము!
బాధా సంక్షుభిత కవిత మహాయుధస్వరూపాల
వ్యర్థమ్మొనరించి సుఖ శాంతు లిమ్ము వసంతమా.
వినత మోహ నాశా! నవజగతీ సంకాశా!
దరహసితాశా! మదనా! ఉన్నతుడా! శ్రీకరుడా!
ఐశ్వర్య వశంకరుడా! సౌందర్య స్వరూపుడా!
రారమ్మా దేవా! ఈ వసుమతి పాలింపుమోయి!!

భరతవాక్యం :

భ్రాంతిలోకమమ్ము వమ్ము-క్రాంతి మనోహరి సుమ్ము
నేడె లెమ్ము, నేడె లెమ్ము-కాంతి రేఖకనుము, గనుము
ఇదె జీవన మహానంద సుఖసంపద చేకొనుమా!
ఈ వసంత మహోత్సవమె వరశాంతి ప్రసాదిమ్ము.

నవభారత రాజ్యాంగం: స్థూలపరిశీలన

శ్రీ చిత్తజల్లు వరహాలరావు

స్వాతంత్ర్య సముపార్జనానంతరం భారతదేశం సాధించిన ఘన విజయాలలో ఒకటి భారత రాజ్యాంగ నిర్మాణం. భారత రాజ్యాంగ నిర్మాణ పరిషత్తు ప్రథమ సమావేశం 1946 డిసెంబరు 9 వ తేదీన జరిగింది. 1949 నవంబరు 26 వ తేదీతో రాజ్యాంగ రచన పూర్తి చేయబడింది. ఈ రచనలో అత్యంత ప్రధాన మైన పాత్ర నిర్వహించిన వ్యక్తి, స్వర్గీయ డాక్టరు అంబేడ్కరు. మన రాజ్యాంగం 1950, జనవరి 26 వ తేదీన అమల్లోకి వచ్చింది. 1947 ఆగస్టు 15 వ తేదీ, 1950 జనవరి 26 వ తేదీ యివి రెండూ, స్వతంత్ర భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయదగిన చారిత్రాత్మక ప్రాధాన్యంగల దినాలు.

భారతదేశ పరిస్థితులనూ, ప్రజల ఆకాంక్షలనూ, తగినట్లుగా ప్రపంచములోని ప్రజాస్వామ్య రాజ్యాంగాలలోని ప్రధాన విశేషాలను స్వీకరించి మన రాజ్యాంగ నిపుణులు నవభారత రాజ్యాంగాన్ని రచన చేశారు. ప్రధానంగా ఈ రాజ్యాంగ రచనకు తోడ్పడినవి— అమెరికన్, బ్రిటిష్ ఐరిష్ రాజ్యాంగాలు. అమెరికన్ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు చెందినభాగం; బ్రిటన్‌లోని పార్లమెంటరీ ప్రభుత్వపద్ధతీ, బ్రిటిష్ ప్రభుత్వం చే మనదేశంలో ప్రవేశపెట్టబడిన 1935 చట్టం; మన రాజ్యాంగ రచనకు కొంతవరకు దోహదం చేశాయని చెప్పవచ్చు.

స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాత్రం, న్యాయం, మానవ సర్వతంత్ర స్వతంత్ర ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు మూల స్తంభాలని, రాజ్యాంగమందలి, ప్రస్తావన (ప్రియాంబుల్) ద్వారా విశదమవుతోంది. ఇండియన్ యూనియన్‌లోని పౌరులందరిలో, యుక్తపూర్వకంగానూ చట్టబద్ధంగానూ ఎన్నికలలో ప్రకటించిన అభిప్రాయం మీద ఆధారపడిన ప్రజారాజ్యంగా భారతదేశం రూపొందాలన్నది మన రాజ్యాంగానికి ప్రధాన ప్రాతిపదిక.

రాజకీయ చైతన్యం, విషయ పరిజ్ఞానంగల వివేకులగు ప్రజల అభిప్రాయంమీదనే ప్రజాతంత్ర విజయం ప్రధానంగా ఆధారపడి వుంటుంది. ఒక దేశంలోని ప్రజలూ, వారి సంఘాలూ, పాలక పాలితుల ఉభయుల చిత్తములచే గాక చట్టబద్ధంగా పరిపాలింపబడాలన్న, ఆ ప్రజలు తమ ప్రభుత్వ కార్యకలాపాలను, నిర్వహించేందుకు ఒక ప్రాథమిక చట్టాన్ని అమల్లోకి తీసికొని రావాలి. రాజ్యాంగ చట్టానికి విధేయులై దాన్ని గౌరవించి, దాన్ని నియమ నిబంధనలను శిరసావహించుటే, ఆ దేశ పౌరులు నిర్వర్తించవలసిన పవిత్ర విద్యుక్త కర్తవ్యం. ఇది పౌరునికీ రాజ్యాంగ చట్టానికీ వుండే నిరంతరము బాదరాయణ సంబంధం.

పురాతన, నవీన దేశ చరిత్రలో, ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త యగు సోక్రటీసు రాజ్యాంగచట్టం ప్రకారం, నాటి ముష్కర ప్రభుత్వం విధించిన మరణశిక్షను న్యాయపూర్వకంగా అనుభవించేందుకైనా సిద్ధపడ్డాడుగాని, ప్రాణరక్షణకై మోసం చేసి కారాగృహం నుండి పలాయనం చేయుటానికిమాత్రం విముఖత్వం చూపించాడు. దీన్నిబట్టి ఆ మహావ్యక్తి రాజ్యాంగ మూలసూత్రోల్లంఘనం ఎంతటి ఘోరకృత్యంగాని నేరంగా పరిగణించాడో స్పష్టం. ఒక దేశ రాజ్యాంగంలో అన్యాయ శాసనాలుంటే, అవి ప్రజల శాంతియుత పురోగతికి ప్రబంధకములు పొదల్లా అడ్డుతుంటే. అట్టి శాసనాలను చట్టబద్ధమగు ఆందోళన ద్వారానే మార్పించాలి. ఇలాంటి రాజ్యాంగబద్ధమగు పోరాటాన్ని చేసిన వ్యక్తులు బ్రిటిష్ చరిత్రలో కోకొల్లలుగా కన్పిస్తారు. రాజా జాన్ నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా నాడే, మగ్నాకార్టా అను పేరిట స్వాతంత్ర్య ప్రదానపత్రాన్ని బ్రిటిష్‌ప్రజలు సాధించారు; అక్రమమైన పన్నుల విధింపుకు వ్యతిరేకంగా జాన్ హాంప్డన్; నిరంకుశంగా వ్యక్తిని అరెస్టుచేసే జనరల్ వారెంటుకు వ్యతిరేకంగా జాన్ విల్కిస్; ఐరిష్ కేథలిక్కుల రాజకీయ విమోచనకు పాటుపడ్డ డేనియల్ ఓకొనెల్; బానిసల విముక్తిని సాధించిన అబ్రహాంలింకన్ చరిత్రలో అమరులు.

ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వానికైనా, రాజ్యాంగం ప్రాథమిక చట్టం. (Fundamental Law.) ఒక రాజ్యముయొక్క ప్రభుత్వాన్ని పరిపాలించే ప్రాథమిక శాసనాల సముదాయాన్ని రాజ్యాంగమని నిర్వచించవచ్చు. (A constitution is a collection of fundamental rules and regulations according to which a state is to be governed.)

ప్రపంచంలోని రాజ్యాంగాలను రెండుభాగాలుగా విభజింపవచ్చు.

1. లిఖితపూర్వక రాజ్యాంగాలు; లిఖితపూర్వకం కాని రాజ్యాంగాలు.

2 రిజిడ్ రాజ్యాంగాలు; ఫ్లెక్సిబిల్ రాజ్యాంగాలు.

3. యూనిటరీ రాజ్యాంగాలు. ఫెడరల్ రాజ్యాంగాలు.

4. పార్లమెంటరీ ప్రభుత్వపద్ధతి అమల్లోవుంటే రాజ్యాంగాలు; ప్రెసిడెన్షియల్ ప్రభుత్వపద్ధతి అమల్లో వుండే రాజ్యాంగాలు.

ప్రపంచంలో బ్రిటిష్ రాజ్యాంగమొక్కటే "వ్రాయబడని" రాజ్యాంగం. అలా అన్నంతమాత్రాన, బ్రిటిష్ ప్రజలకు రాజ్యాంగ మూలసూత్రాలే లేవని అనడంగానీ, అలా అవగాహం చేసుకోవడం గాని శుద్ధతప్పు. అప్పుడప్పుడు పార్లమెంటులోనూ, బ్రిటిష్ రాజుల చేత ఆమోదింపబడిన, మహాస్వాతంత్ర్య ప్రదానపత్రం (Magna carta 1215); హక్కులపత్రం; (The Petition of Rights-1628); హెబియస్ కార్పస్ చట్టం; (The habeas corbus Act-

1679); ఆంగ్లజాతి స్వాతంత్ర్యానికి మాగ్నకార్టా పిదప అంతటి ప్రధానమైనదైన బిల్ ఆఫ్ రైట్స్-1689; అర్థశతాబ్దం పైగా, (1721-1788 వరకూ) ఎన్నో అంతరాయాలను, ఉపద్రవాలను ఎదుర్కొని అభివృద్ధిచేయబడిన కేబినెట్ ప్రభుత్వపద్ధతి; జాన్ విల్కీస్‌ను జనరల్ వారెంటుద్వారా అరెస్టు చేసినపుడు అలాంటి వారెంటు వ్యక్తిస్వాతంత్ర్యానికి విరుద్ధమని కోర్టు ఇచ్చిన తీర్పులు, 1882 పార్లమెంటు ప్రాతినిధ్యానికి సంబంధించిన ప్రథమ సంస్కరణల చట్టం; రహస్యవోటుబాలెట్ చట్టం; ఇత్యాదిచట్టాలు, అనవాయితీలు, సంప్రదాయాలు, ఇవన్నీ కలిసి బ్రిటిష్ రాజ్యాంగం రూపం దాల్చుతూ, వాటిద్వారా నేటి ఆంగ్లప్రభుత్వం పరిపాలింపబడుతున్నదని మనం గుర్తించాలి.

బ్రిటిష్ రాజ్యాంగం ముఖ్యంగా అలిఖితపూర్వకంగా ఉన్న రాజ్యాంగం. మిగతా అమెరికన్, స్విస్, కెనెడియన్, ఐరిష్, సోవియట్, ఫ్రెంచి, ఆస్ట్రేలియన్ ఇత్యాది రాజ్యాంగాలు లిఖితపూర్వకాలు. సవరణను ప్రతిపాదించి ఆమోదించుటకు ఏ రాజ్యాంగంలో మిక్కిలి కష్టసాధ్యమో, అలాంటి వానిని రిజిడ్ రాజ్యాంగమనీ; సవరణలు ప్రతిపాదించి సులభసాధ్యంగా ఆమోదించుటకు వీలున్న దానిని ఫ్లెక్సిబిల్ రాజ్యాంగమనీ అంటారు. అమెరికన్ రాజ్యాంగం రిజిడ్; బ్రిటిష్ స్విస్, భారతరాజ్యాంగాలు ఫ్లెక్సిబిల్. రాజ్యపరిపాలనాధికారం కేంద్ర రాష్ట్రప్రభుత్వాలమధ్య ఏ రాజ్యాంగం ప్రకారం పంపకమై విభజింపబడునో, అట్టిదాన్ని ఫెడరల్ రాజ్యాంగమనీ, రాజ్యాధికారమంతా ఒకే ఒక కేంద్రప్రభుత్వం హస్తాల్లో వుంటే, అలాంటి దానిని యూనిటరీ రాజ్యాంగమనీ అంటారు. అమెరికా, సోవియట్ రష్యా, స్విట్జర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా ఇత్యాది దేశాలలో ఫెడరల్ రాజ్యాంగపద్ధతి అమల్లో వుంది. బ్రిటన్, ఫ్రాన్స్, ఇండియావంటి దేశాల్లో యూనిటరీ రాజ్యాంగం అమల్లో వుంది. అయితే, కొంతమంది రాజ్యాంగనిపుణులు, మన రాజ్యాంగాన్ని, ఫెడరల్ రాజ్యాంగమనిఅంటారు. ఈవిషయంలో భేదాభిప్రాయాలున్నాయి.

నవభారత రాజ్యాంగం లిఖితపూర్వకమైనది; సవరణలు ప్రతిపాదించి ఆమోదింపజేయుటకు సులభసాధ్యమైనది; రాజ్యాంగం ప్రకారం కేంద్ర రాష్ట్రప్రభుత్వాల మధ్య అధికార పంపిణీ జరిగినప్పటికీ, మన రాజ్యానికి (State) ఇండియన్ యూనియన్ అను నామకరణం చేయుటంవల్ల, మనది తప్పకుండా యూనిటరీ రాజ్యాంగమే. మన రాజ్యాంగంలో ప్రతిపాదింపబడిన రాష్ట్రీయ స్వయం పరిపాలనాధికారం ఛాయామాత్రమే. దేశానికి సంబంధించిన సర్వాధికారం కేంద్రప్రభుత్వంలో కేంద్రీకృతమై వుండడమే, దీనికి కారణం.

ప్రస్తావన

నవభారత రాజ్యాంగ చట్టం, ప్రస్తావనతో ప్రారంభించబడింది. ఈ ప్రస్తావన రాజ్యాంగనిర్మాతల భావాలనూ, వాంఛలను, సాధించదలచిన లక్ష్యాలను స్పష్టపరుస్తోంది. "భారత ప్రజలము మేము, ఇండియాను సర్వతంత్ర స్వతంత్ర ప్రజాతంత్ర రిపబ్లిక్‌గా నెలకొల్పుటకూ, పౌరులందరికీ ఆర్థిక, సాంఘిక, రాజకీయ, న్యాయాన్ని; భావ, భావప్రకటన, విశ్వాస, మత ప్రార్థనా స్వాతంత్ర్యాలనూ; సమానమగు అవకాశ ప్రతిపత్తులను చేకూర్చుటకునూ; పౌరులందరిలోనూ వ్యక్తిగౌరవాన్ని, జాతి ఐక్యతను అభివృద్ధిచేయునటి సౌభ్రాత్రాన్ని పెంపొందించుటకు తీర్మానించుకొని, 1949 నవంబరు 26-వ తేదీన మా రాజ్యాంగ పరిషత్తులో ఇందుమూలంగా ఈ రాజ్యాంగాన్ని ఆమోదించి శాసనం చేసి స్వీకరించాం." ఈ ప్రస్తావన రాజ్యాంగములోని నాలుగు ప్రధాన లక్ష్యాలను వివరించుతోంది.

1. అంతర్గత, బహిర్గత స్వాతంత్ర్యములను కలిగిన సర్వతంత్ర స్వతంత్ర రాజ్యమై, ఇండియన్ యూనియన్ ఉండాలి. (Sovereign)

2. దేశమందు ప్రజాతంత్ర ప్రభుత్వం నెలకొల్పబడాలి.

3. వంశ పారంపర్యంగా వచ్చే రాజరికం గాక, ప్రజలచే లేక ప్రజాప్రతినిధులచే ఎన్నుకోబడ్డ వ్యక్తియే భారత రిపబ్లికునకు అధిపతిగ వుండాలి.

4. వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యమును పటిష్ఠం చేయుటకు వ్యక్తులమధ్య సౌభ్రాత్రాన్ని నెలకొల్పాలని, రాజ్యాంగము నిర్దేశించింది.

పౌరస్వత్వం

భారత రాజ్యాంగంలో అత్యంత ప్రధానమైన భాగాలలో ప్రాథమిక హక్కులకు (Fundamental Rights) సంబంధించిన భాగం ఒకటి. ఈ హక్కులను గూర్చి వివరింపబడిన యీ భాగంపై ప్రతి పౌరుడు నిరుపమానమగు శ్రద్ధాసక్తులను కేంద్రీకరించాలి. రాజ్యానికి (State), వ్యక్తికి మధ్యనుండే సంబంధబాంధవ్యం; ప్రభుత్వాధికార వ్యక్తిస్వేచ్ఛల సమన్వయం; ఇత్యాది విషయాలు అత్యంత ప్రధానమైనవి. ప్రభుత్వం ఏ పౌరుని విషయంలోనూ జాతి, కుల, మత, లింగభేద, జన్మస్థానాలు కారణంగా, లేక వాటిలో దేని కారణంగానైనా, ఎలాంటి వివక్షతను చూపరాదని, రాజ్యాంగమందలి 15-వ సూత్రం స్పష్టపరుస్తోంది. వాక్, సభా, మత, ప్రార్థనా, అంతఃకరణ, పత్రికా స్వాతంత్ర్యాలను పౌరులకు రాజ్యాంగం గ్యారంటీ చేసింది. అయితే, ఈ హక్కులను రాజ్యభద్రతకు భంగం వాటిల్లనంతవరకే, పౌరులు కలిగివుంటారు. ప్రభుత్వాధికారానికీ, స్వేచ్ఛకీ మధ్య, నిరంతరం ఘర్షణవుంటూ వుంటుంది. ప్రభుత్వం తన పోలీసు, రక్షణబలాల ద్వారా అత్యంత విశాలము, శక్తివంతము అధికారాన్ని చలాయిస్తుంది గాబట్టి, అలాంటి అధికారంబారినుండి వ్యక్తి స్వేచ్ఛను రక్షింపవలసిన అవసరం ఎల్లప్పుడూ వుంటుంది. ఈ విషయమై రక్షణను పౌరునికి కల్పించుటే, ప్రాథమిక హక్కుల బాధ్యత.

మనదేశంలో తరతరాలనుండి కొంతమంది వ్యక్తులు, అంటరానివారుగా, అస్పృశ్యులుగా, పరిగణింపబడారు. వారిని సంఘదూరులుగా చేయడం జరిగింది. వారికి సమానమగు సాంఘిక న్యాయంకూడా ప్రసాదింపబడలేదు. అలాంటివారికి, మనరాజ్యాంగం సాంఘిక న్యాయం కలుగజేయ సంకల్పించింది. ఈ విషయం, ప్రస్తావనలోనే స్పష్టీకరింపబడింది. ఏ పౌరుడు కూడా, జాతి, మత, కుల కారణంగా షాపులలో, పబ్లిక్ హోటళ్ళలో, వినోదస్థలాలలో,

ప్రవేశించేందుకు ఎట్టివిశేషం వుండరాదనీ, పబ్లిక్ భవనాలు, చెరువులు, స్నానవాటికలు, సమావేశస్థలాలు, మున్నగువాటిని ప్రతివారూ వుపయోగించుటకు హక్కున్నదనీ, చాటిచెప్పింది. తరతరాలుగా, కులతత్వం, అస్పృశ్యత, అధిక, అధమ, కులములనే వ్యత్యాసంలాంటి సాంఘిక దురాచారాలవల్ల, వెనుకబడ్డ వర్ణస్థులు, ప్రధానంగా హరిజనులు అసంఖ్యాక కష్టనష్టాలకు గురయ్యారు. అందువల్ల, అట్టి స్థితులనుండి, వారిని తప్పించేందుకు, రాజ్యాంగం సాంఘిక న్యాయాన్ని సర్వులకూ ప్రసాదించింది. వ్యక్తిగౌరవాన్ని జాతిఐక్యతనూ, వ్యక్తులయొక్క స్వాతంత్ర్యాన్ని పెంపొందింపజేయాలనే సత్తమాశయానికి, రాజ్యాంగం కలుగజేయదలచిన సాంఘిక న్యాయం అనుగుణ్యంగానే వుంది.

వ్యక్తికి, ప్రైవేటు ఆస్తిని కలిగి వుండడానికీ, ఆస్తిని ఆర్జించడానికీ, అన్యాక్రాంతం చేయడానికీ, రాజ్యాంగం హక్కునిచ్చింది. ఒకవేళ, ప్రజాయోగక్షేమం దృష్ట్యా, ప్రభుత్వం వ్యక్తిగతమగు ప్రైవేటు ఆస్తిని, స్వాధీనం చేసికొన్నప్పుడు, ఆ వ్యక్తికి, నష్టపరిహారాన్ని యివ్వాలని శాసించింది. వ్యక్తుల అమ్మకం, వెట్టిచాకిరీవంటి నిర్బంధ వూడిగపుపద్ధతులు నిషేధింపబడ్డాయి. అలాగే, అస్పృశ్యత నిషేధింపబడ్డది.

రాజ్యాంగం యీ ప్రాథమిక హక్కులను గ్యారంటీ చేసినప్పుడు, వాటిని వ్యక్తిగానీ, సంస్థగానీ, ప్రభుత్వంగానీ, అపహరించేందుకు లేదా అమలుపరచ నిరాకరించినప్పుడు, ఆ ప్రాథమిక హక్కులను అమలుజరుపుటకు, సుప్రీంకోర్టు, హైకోర్టువంటి ఉన్నత న్యాయస్థానాలకు అధికారమివ్వబడింది. వ్యక్తులు, సంస్థలు ప్రభుత్వం హరించిన పౌరసత్వహక్కులను, వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కోవారంటో, సెర్షియొరారి, అనబడు రిట్టులద్వారా వాటిపై కోర్టులో దావావేసి రాజ్యాంగం తమకు భద్రపరచిన హక్కులను సాధించవచ్చును. ఈ రిట్టులన్నిటిలోనూ, హెబియస్ కార్పస్ రిట్టు వ్యక్తిస్వాతంత్ర్యాన్ని పరిరక్షించు ఉక్కు కవచంలాంటిది. ఈ రిట్టునకు ల్యాటిన్ భాషలో "వ్యక్తిని రప్పించుకొనవచ్చును" అని అర్థం. క్రీ. శ. 1660_1685 వరకూ, ఇంగ్లండును పాలించిన రెండవ ఛార్లెసు, ఏ కారణం చూపించకుండా, చిత్తంవచ్చినప్పుడల్లా యిష్టంలేని వ్యక్తులపై దొంగకేసులు బనాయించి జైలులో వుంచుతుండడంవల్ల, వ్యక్తి స్వాతంత్ర్య స్వేచ్ఛను రాజరిక నిరంకుశత్వంనుండి రక్షించేందుకు 1679 లో బ్రిటిషు పార్లమెంటు ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, ఏ వ్యక్తిని విచారణ లేకుండా అక్రమంగా జైలులో వుంచుట చట్టవిరుద్ధం. ఎట్టి ఆలస్యం చేయకుండా, ఖైదీలను, వారు చేసిన నేరాల్ని విచారించి తీర్పుయిచ్చేందుకు కోర్టు యెదుట హాజరుపరచాలి. ప్రభుత్వం, లేక ప్రభుత్వోద్యోగులు, నేరారోపణగానీ, తీర్పుగానీ లేకుండా ఏ వ్యక్తినైనా, జైల్లో వుంచితే ఈరిట్ ను ప్రయోగించవచ్చు. అలాంటి వ్యక్తిపై మోపిన కేసును త్వరగా కోర్టుముందు విచారణకు తెచ్చుటయే దీని వుద్దేశ్యం.

ప్రభుత్వం తన అధికార పరిమితులను హద్దుమీరి, న్యాయమూర్తివలె ప్రవర్తించునప్పుడు, యింకా ఆ హద్దులను దాటి, ముందుకు సాగిపోకుండా అడ్డుపెట్టు కోర్టు ఆదేశాన్ని "ప్రొహి



పల్లె పడతులు

శ్రీ: వర్మ

కేషన్" (నిషేధం) అంటారు. ప్రభుత్వానికి గాని, దాని సంస్థలకు గాని, కోర్టు యిచ్చే ఆదేశాన్ని మాండమస్ అని పిలుస్తారు. ప్రభుత్వంగాని, ప్రభుత్వోద్యోగులుగాని, ఒక వ్యక్తిని [illegible] ఆ నిర్బంధానికి కారణాన్ని చూపించమని కోర్టు ఆజ్ఞాపించడాన్ని "కో వారంటో" అంటారు. ఈ రిట్టులలో ఏదైనా ఒకదాన్ని ఉపయోగించుకొని, ప్రభుత్వంవల్లగానీ, దాని సంస్థలవల్లగానీ, వ్యక్తులచేత గానీ తమకున్న ప్రాథమిక హక్కులలో, ఏ ఒకదానికైనా అన్యాయం జరిగిందని అనుకొన్న పౌరుడు, తనకు జరిగిన అన్యాయానికి పరిహారం పొందుటకు, దానికి తగిన పరిహారం కూడా సంపాదించవచ్చును.

కేంద్ర ప్రభుత్వం - దాని సంస్థలు

ప్రభుత్వ మనగా శాసన నిర్మాణ (లెజిస్లేచర్), కార్యనిర్వాహక (ఎగ్జిక్యూటివ్), న్యాయాధికారం (జ్యుడీషియరీ) కల్గిన [illegible] శాఖలు సమిష్టిగా పరిపాలన సాగించు వ్యవస్థ అని చెప్పవచ్చును. రాజ్యానికి (State), ప్రభుత్వానికి (Government), మధ్య తేడా వ్యత్యాసం వుంది. రాజ్యంయొక్క నాలుగు ప్రధాన అంశాలలో ప్రభుత్వం ఒకటి మాత్రమే. 1. జనాభా; 2. భూభాగం; 3. ప్రభుత్వం; 4. సార్వభౌమాధికారం; అనే ఈ నాలుగు అంశాలు రాజ్యానికి వున్నాయి. ప్రభుత్వానికి రాజ్యానికి మధ్య వుండే తేడాను స్పష్టంగా [illegible] వుంచాలి, [illegible] అందులో [illegible], వ్యక్తి స్వాతంత్ర్యమును [illegible] ప్రజాస్వామ్యం, [illegible] కాగాయి. [illegible] పాశ్చాత్య రాజనీతి శాస్త్రజ్ఞులైన ప్లేటో, హాబ్స్, రూసో, హెగెల్ లాంటి వారు, యీ వ్యత్యాసం గుర్తించలేదు.

రాష్ట్రపతి

భారత రాజ్యాంగంలో [illegible] కేంద్ర ప్రభుత్వం. దానికుండవలసిన సంస్థలను పరిశీలిద్దాము. భారత రిపబ్లిక్ అధిపతికి, రాష్ట్రపతియని, అధ్యక్షుడని పేరు. రాజ్యాంగ శాసనం ప్రకారం సర్వాధికారం (overeign authority) యీయన వద్ద నిహితమైవుంది. 53-1 ఆర్టికల్ ప్రకారం భారత ప్రభుత్వ కార్యనిర్వాహక సర్వాధికారం యీయనకుంటు వుంది. దీన్ని యీయన స్వయంగా గాని, లేక తనక్రిందనున్న ప్రభుత్వోద్యోగుల ద్వారా గాని, అమలు పరుస్తారు. ఇండియన్ యూనియన్‌లోని రక్షణ బలాలకు కూడా యీయనే అధిపతి.

పార్లమెంటుకు చెందిన ఉభయసభలలోని సభ్యులూ, రాష్ట్ర శాసనసభలలోని ఎన్నుకోబడిన సభ్యులూ కలసి ఏర్పడిన ఎలెక్టోరల్ కాలేజి, భారత రిపబ్లిక్ అధ్యక్షుణ్ణి ఎన్నుకొంటుంది. ఈ ఎన్నికలో, అల్పసంఖ్యాకవర్గాలకు కూడా స్థానముంటుంది. దామాషా ప్రాతినిధ్య పద్ధతి ప్రకారం. సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు ద్వారా యీ ఎన్నిక జరుగుతుంది. ఎన్నికల అధికారులు చేసిన లెక్కం ప్రకారం. ఓటర్లయొక్క అభిమతాన్ని రాష్ట్రపతి పదవి ఎన్నికకు నిలబడ్డ ఏ అభ్యర్థి అధికంగా సంపాదించుకొంటాడో, అతడు ఎన్నికైనట్లు ప్రకటించబడతాడు.

రాష్ట్రపతి పదవీకాలం ఐదు సంవత్సరాలు. ఆయన మరణించటంవల్లనైనా, రాజీనామావల్లనైనా, పార్లమెంటు అభిశంసన తీర్మానాన్ని ఆమోదించటంవల్లనైనా, ఈ కాలపరిమితి ముందుగానే రద్దుచేయబడుతుంది. 35 ఏండ్ల వయస్సు కలిగి, లోక్ సభకు ఎన్నుకోబడేందుకు అర్హుడైన ఏ భారతీయ పౌరుడైనా ఈ పదవికి అర్హుడే.

పార్లమెంటులోని ఉభయసభల్లో, ఏ ఒక్కదానిలోనూ, ఆయన సభ్యుడు కాకపోయినప్పటికీ, ఆయన్ను భారత పార్లమెంటులో ఒక భాగంగానే రాజ్యాంగం పరిగణించింది. పార్లమెంటు ఆమోదించిన శాసనాలన్నింటిపై, రాష్ట్రపతి ఆమోద ముద్రను వేయాలి. అలా ఆయన ఆమోదముద్రను పొందనిదే, శాసనం కాబోదని స్పష్టం. అలాగే, [illegible] రాష్ట్రాలలోని లెజిస్లేచర్లు లేక గవర్నర్లు, ఆమోదించిన బిల్లులు, [illegible] రూపం దాల్చలేవంటే [illegible] ఆయన ఆమోదించాలి. ఇంత ప్రతిష్ఠ కల్గినప్పటికీ, రాష్ట్రపతి భారత ప్రభుత్వ కార్య నిర్వాహక అధిపతి మాత్రమే. పార్లమెంటులో అంతర్భాగంకూడా. [illegible] బ్రిటన్‌లోని పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతి, అమెరికాలోని ప్రెసిడెన్షియల్ ప్రభుత్వ పద్ధతి ఈ రెండూ మన రాజ్యాంగంలో మిళితం చేయబడ్డాయి. [illegible] మాత్రం [illegible]. అమెరికాలోని అధ్యక్షుడి [illegible] మన రాజ్యాంగంలో ప్రవేశపెట్టినా అది నామమాత్రమే. ప్రపంచములోని ఏ రాజ్యాధినేత కూడా లేని విశేషాధికారాలు అమెరికన్ ప్రెసిడెంటు కున్నాయి. కాని భారత రాష్ట్రపతి [illegible] సర్వాధికారాల ప్రభుత్వాధినేత అయినా, [illegible] ప్రెసిడెంట్‌గాని లేక [illegible] వంటివాడు

"[illegible] ప్రభుత్వవిధానం క్రింద ఆయన ప్రతి విషయంలోను మంత్రివర్గం యిచ్చే సలహాను అనుసరించాలి. మంత్రులతో ఆయనకు అభిప్రాయభేదం వస్తే ఆయన రాజీనామా చేయవలసి వుంటుంది. [illegible] సంబంధించిన ఆయన కార్యకలాపములు ముఖ్యమైనవి. ఇంగ్లండులోని రాజు లేక రాణిలాగ ఆయన రాజ్యానికి (దేశానికి) అంతటికి ప్రతినిధి." (ప్రొఫెసర్ [illegible] స్వామి) బ్రిటిష్ రాజ్యాంగంప్రకారం, బ్రిటిష్ రాజు (లేక రాణి) ఎట్టివాడో, మన రాష్ట్రపతికూడా అంతే. ఒక విషయంపై బ్రిటిష్ పార్లమెంటు, మంత్రివర్గం తన ఆమోదాన్ని, సంతృప్తిని ప్రకటిస్తే దాన్ని బ్రిటిష్ రాజ్యాధినేతకూడా అంగీకరించాలి. ఎందుకంటే అంగీకరించకుండా చేసేదేమీ లేదుగనుక. అలాగే, కేంద్ర మంత్రివర్గం తన సంతృప్తిని, ఆమోదాన్ని ఒక ప్రధానవిషయంపై తెలిపితే, తిరస్కరించటం భారత రాష్ట్రపతి [illegible] రాజ్యాంగంప్రకారం సాధ్యంకాని విషయం. ఈ విషయాన్ని భారత ప్రధానమంత్రి ఒకసారి [illegible] చెందడం జరిగింది.

నేరస్థుని శిక్షించే శిక్షావిషయంలో క్షమాపణ, విలంబన, శిక్షాపరిహారం, శిక్షను తగ్గించడం లాంటి అధికారాలు రాష్ట్రపతికి వున్నాయి. కేంద్రప్రభుత్వ మంత్రివర్గ నిర్మాణంలో, ఆయనపాత్ర ముఖ్యమైనది. లోక్‌సభలో మెజారిటీ వున్న పార్టీ నాయకుని ఆయన ప్రధానమంత్రిగా నియమిస్తారు. కేంద్రంలో ఉన్నది,

లోక్ సభా విశ్వాసాన్ని చూరగొని, ఆ సభకు బాధ్యత కలిగివున్న మంత్రివర్గం కాబట్టి, ప్రతి విషయంలోను కేంద్ర మంత్రివర్గం యిచ్చిన సలహాను అనుసరించాలి. మంత్రివర్గ నిర్ణయాలతో ఏకీభవించలేకపోతే, పదవినుండి బయటకి రావాలి.

ఉపరాష్ట్రపతిని, పార్లమెంటులోని ఉభయ సభలూ, ఒకే సమావేశంలోకూడి, సింగిల్ ట్రాన్స్‌ఫర్ బుల్ ఓటు ద్వారా, దామాషా ప్రాతినిధ్యం ప్రకారం ఎన్నుకొంటారు. మరణంవల్ల గానీ, రాజీనామా యివ్వడంవల్లగానీ, రాష్ట్రపతిస్థానంలో ఖాళీ ఏర్పడితే, మళ్ళీ మరో రాష్ట్రపతిని ఎన్నుకొనేంతదాకా, రాష్ట్రపతి తరఫున ఈయనే పనిచేస్తాడు. అపుడు రాష్ట్రపతికుండే అధికారాలన్నీ యీయనకుంటాయి. సాధారణంగా, రాజ్యసభకు యీయన అధ్యక్షుడుగా వుంటాడు. పదవీ కాలపరిమితి 5 సంవత్సరాలు. అమెరికాలో అధ్యక్షుని పిదప ఉపాధ్యక్షుడు వున్నట్టే, మన దేశంలోకూడా రాష్ట్రపతి పిదప ఉపరాష్ట్రపతి పదవిని ప్రవేశపెట్టారు. ఐతే, ఈ పదవుల్లో నామమాత్రమగు పోలిక వుంది గాని, వాస్తవానికి అమెరికాలోని అధ్యక్ష ఉపాధ్యక్షులకూ, మన రాష్ట్ర, ఉపరాష్ట్రపతులకూ అధికారాల్లోమటుకు ఏమాత్రం సామ్యంలేదు.

కేంద్ర ప్రభుత్వంలో మామూలుగా శాసనాలను చేయునది పార్లమెంటు. ఐనా, రాజ్యాంగంలోని 123 వ ఆర్టికల్ ప్రకారం, రాష్ట్రపతికి, శాసన నిర్మాణ విషయంలో అసాధారణాధికారాలు యివ్వబడ్డాయి. పార్లమెంటు ఉభయసభలు సమావేశమై వున్నపుడుగాక, ఏ యితర సమయంలోనైనా, తాను సత్వరంగా చర్య తీసికోవాల్సిన విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయని నమ్మినయెడల, అపుడు ఆయన యీ అసాధారణాధికారాలను వుపయోగించి, ఆర్డినెన్సులను జారీచేస్తాడు. వాటికి, పార్లమెంటు ప్యాస్ చేసిన చట్టములకున్నంతబలం, అధికారముంటుంది. కాని, అలాంటి ప్రతి ఆర్డినెన్సును పార్లమెంటుయొక్క ఉభయసభలముందు ప్రవేశ పెట్టవలయును. పార్లమెంటు సమావేశమైన పిమ్మట, 6 వారాల అనంతరం, ఆ ఆర్డినెన్సు వర్తించకుండా నిలిచిపోవును; లేక, ఆ వ్యవధి గడువకపూర్వమే, ఆ ఆర్డినెన్సుకు అసమ్మతి తెలియజేస్తూ, పార్లమెంటు ఉభయసభలూ తీర్మానాలు చేస్తే, దానికి ఏబలమూ వుండదు.

భారత ప్రభుత్వానికి న్యాయశాస్త్ర (లీగల్) సంబంధమగు విషయాలలో సలహా యిచ్చే వుద్యోగిని, ఇండియా ఎటార్నీ జనరల్ అని పిలుస్తారు. ఈయన రాష్ట్రపతిచే నియమింపబడి, ఆయన అనుగ్రహం పర్యంతం, తన పదవిలో నుండును. రాష్ట్రపతి, అప్పుడపుడు తనకు నిర్దేశించిన న్యాయశాస్త్ర సంబంధమగు కర్తవ్యాలను, నిర్వహించాలి. భారత ప్రభుత్వం, వాదిగాగాని, ప్రతివాదిగాగాని, ఏ కేసులోనైనా పాల్గొన్నప్పుడు, కోర్టులో ప్రభుత్వప్రతినిధిగా ఈయన వాదిస్తాడు.

భారత రాజ్యాంగంలోని 74వ ఆర్టికల్ ప్రకారం, ఇండియన్ యూనియన్ యొక్క కార్యనిర్వాహక అధికారాలను ఆచరణలో పెట్టేందుకూ, రాష్ట్రపతికి సహాయపడుటకూ, సలహా నిచ్చుటకు, లోక్ సభకు పూర్తి బాధ్యతను కలిగివున్న ఒక మంత్రివర్గం వుంటుంది. దానిలో ప్రధానమంత్రి ముఖ్యుడు. ప్రధాన మంత్రిని రాష్ట్రపతి నియమించును. ప్రధానమంత్రి సలహాతో, యితర మంత్రులను కూడా నియమించును. రాష్ట్రపతి, అనుగ్రహం పర్యంతం, ఆ మంత్రులు పదవుల్లో వుంటారు. బాధ్యతాయుత ప్రభుత్వానికి సంబంధించిన సూత్రాలకు, కన్వెన్షనులనూ పాటిస్తూ, మంత్రివర్గం పనిచేస్తుంది.

పార్లమెంటు

రాజ్యాంగంలోని 79వ ఆర్టికల్, యూనియన్ పార్లమెంటును గూర్చి వివరించింది. పార్లమెంటులో, రాష్ట్రపతి అంతర్భాగంగా చేయబడ్డాడు; దీనిలో లోక్ సభ, రాజ్యసభ అనే రెండు సభలుంటాయి.

లోక్ సభ, ఇండియన్ యూనియన్‌లోని ప్రజల కందరికీ ప్రతినిధి. బ్రిటిష్ పార్లమెంటులోని కామన్సు సభకీ, లోక్ సభకీ, చాల సామ్యములున్నాయి. వివిధ రాష్ట్రాలలో, వయోజనులగు (ఓటుచేయుటకు అర్హులు) ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ 500 మంది సభ్యులు దీనిలో వుంటారు. ఈ సభా కాలపరిమితి 5 సంవత్సరాలు. 25 సంవత్సరాలు గడచివుండి, భారత పౌరసత్వాన్ని కలిగియుండి, రాజ్యాంగం నిర్దేశించిన అనర్హతలులేకుండిన ఏ అభ్యర్థియైనా, ఈ సభకు సభ్యుడుగా ఎన్నిక కావచ్చు.

ప్రజాతంత్ర రిపబ్లికులోని వివిధ రాష్ట్రాలకు రాజ్యసభ ప్రాతినిధ్యం యిస్తోంది. విజ్ఞానశాస్త్రం, సారస్వతం, కళ, సాంఘిక విషయాలలో పాండిత్యాన్ని, అనుభవాన్ని గడించిన 12 మంది సభ్యులు, రాష్ట్రపతిచే ఈ సభకు నామినేటు చేయబడతారు. ఈ సభకు చెందిన మిగతా సభ్యులంతా, దామాషా ప్రాతినిధ్యం ప్రకారం సింగిల్ ట్రాన్స్‌ఫర్ బుల్ ఓటుద్వారా ఎన్నికవుతారు. దీనిలో 238 సభ్యులకు మించకుండా వుందురు. భారతీయ పౌరుడుగావుండి, 30 సంవత్సరాలవయస్సు నిండిన వ్యక్తి, ఈ సభకు ఎన్నిక కావచ్చు. ఐతే, పిచ్చివారూ, దివాలాదారులూ, ప్రభుత్వోద్యోగులూ, పార్లమెంట్ లోని ఏ సభ సభ్యత్వానికైనా, అనర్హులు. రాజ్యసభను డిసాల్వ (రద్దు) చేయడానికి వీల్లేదు. ప్రతి రెండు సంవత్సరాల కొకసారి, ఈసభలోని మూడవవంతు సభ్యులు, వీలైనంత త్వరలో రిటైర్ అవుతారు.

రాజ్యాంగమందలి, 85 ఆర్టికల్ ప్రకారం, పార్లమెంటు ఉభయసభలు, ప్రతి సంవత్సరం కనీసం రెండుసార్లైనా సమావేశమగుటకు ఆహ్వానింపబడాలి. ఏ రెండు సమావేశాలమధ్య 6 మాసాల కంటె అధికవ్యవధి వుండరాదు. ఐతే, రాష్ట్రపతి, తనకు యుక్తమని తోచినపుడెల్ల, పార్లమెంటునుగానీ, లేక ఉభయసభలలో దేనినైనా గానీ ఆహ్వానించవచ్చును.

పార్లమెంటు అధికారాలు

1. రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిన అంశాలపై ఇండియన్ యూనియన్ కంతటికీ వర్తించే శాసనాలను చేసే అధికారం;

2. కేంద్ర ప్రభుత్వానికి విధానాలను సిఫారసుచేస్తూ తీర్మానాలు చేసే అధికారం; ఐతే ఈ సిఫారసులను ప్రభుత్వం తప్పకుండా అనుసరించాలనే నిర్బంధం మాత్రం లేదు.

3. ప్రభుత్వానికి పన్నుల రూపంలో ధనాన్ని వసూలు చేయడానికి, ఆయా ప్రభుత్వశాఖలు ప్రజోపయోగకరమగు పనుల నిమిత్తం ఖర్చుచేయడానికి అవసరమగు ధనాన్ని మంజూరుచేయడం.

పన్నులు విధించడానికి, ఖర్చుపెట్టడానికి ప్రభుత్వమే ప్రతిపాదనలు చేస్తుంది. పార్లమెంటుగాని, దానిలోని ఏ సభ్యుడుగానీ ఈ ప్రతిపాదనలు చేసేందుకు వుపక్రమించకూడదు. ఐతే, సాంవత్సరిక పన్నులు, వ్యయం, యిత్యాది వ్యవహారాలు మాత్రం పార్లమెంటు ఓటుద్వారా ప్రతిసంవత్సరం ఆమోదించాలి. ఈ క్రింది వాటిని మాత్రం పార్లమెంటు తన ఓటుద్వారా మంజూరు చేయనవసరం లేదు.

(ఎ) రాష్ట్రపతియొక్క ఎమాల్యుమెంట్లు ([illegible]), బత్తాలు, తదితర వ్యయాలు.

(బి) రాజ్యసభ అధ్యక్ష, ఉపాధ్యక్షులయొక్క, లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్లయొక్క జీతబత్తాలు.

(సి) భారత ప్రభుత్వం బాధ్యతవహించిన ఋణాలు, వాటి వడ్డీ, నిక్షేపనిధి మున్నగునవి.

(డి) సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీతాలు, బత్తాలు, పింఛనులు.

(ఇ) ఇండియా ప్రభుత్వ కంట్రోలరు — ఆడిటర్ జనరల్‌కు ఇచ్చే జీతబత్తాలు.

(ఎఫ్) కోర్టుల నిర్వహణకయ్యే ఖర్చులు.

(జి) సంచితనిధి (కన్సాలిడేటెడ్ ఫండ్) నుంచి చెల్లించాలని రాజ్యాంగంగాని, పార్లమెంటుగానీ ప్రకటించిన ఋణాలు.

పైన ఉదాహరించబడిన, యీ ఖర్చులు శాశ్వతమైనవి, తప్పనిసరైనవి. అంచేత పార్లమెంటు ఓటుతో నిమిత్తంలేనివి. వీటిని సంచిత నిధినుండి భరించాలి.

ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన చర్చపై, పార్లమెంటు ప్రశ్నల సమయంలో తీర్మానాల ద్వారా, ప్రభుత్వాన్ని, మంత్రులను, అనేక అంశాలలో పరీక్షించేందుకు ప్రయత్నిస్తుంది. మంత్రివర్గ విధానాలు, మంత్రుల పరిపాలన, లోక్‌సభకు అంగీకారయోగ్యం కాకుండా వున్నపుడు ఆ సభ ప్రతికూలమగు ఓటుద్వారాగాని, మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని పాస్‌చేయడం ద్వారాగాని మంత్రివర్గాన్ని పదవినుంచి తొలగించగలదు.

కేంద్ర న్యాయాధికారవర్గం—సుప్రీం కోర్టు

ఇండియన్ యూనియన్‌లోని న్యాయనిర్వహణ వ్యవస్థ అంతా సుప్రీంకోర్టుచే నడుపబడుతుంది. ఈ కోర్టుయొక్క కార్యకలాపాలూ, వివిధ సమస్యలపై యివ్వబడిన తీర్పులూ, రికార్డుచేయబడి సాక్ష్యంగా ఉదాహరింపబడతాయి (Court of Record). కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య వుత్పన్నమైన వివాదాలనుగానీ; కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్రప్రభుత్వాలూ ఒకవైపూ, మరికొన్ని రాష్ట్రప్రభుత్వాలు యింకొకవైపున వుండగా ఏర్పడిన వివాదాలనుగానీ; రాష్ట్రాలమధ్య ఏర్పడ్డ వివాదగ్రస్త సమస్యలనుగానీ; చట్టం లేక ఆధారం—(Law or fact) వీటికి సంబంధించిన న్యాయశాస్త్ర సమస్యలనుగాని విచారించి తీర్పుయిచ్చేందుకు సుప్రీం కోర్టుకు సర్వాధికారం వుంది. ఏ రాష్ట్రమందలి హైకోర్టు యిచ్చిన తీర్పులపైనా, డిక్రీలు మున్నగు వ్యవహారాలపైనా, వ్యక్తులుగాని, సంస్థలుగానీ ఈ కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు (Court of Appeal). సివిలు, క్రిమినలు, వ్యవహారాలపైనా, రాజ్యాంగ చట్టానికి సంబంధించిన వివాదగ్రస్త సమస్యలు యిమిడివున్నాయని ఏ రాష్ట్ర హైకోర్టైనా సర్టిఫై చేసినట్లయితే అలాంటి ప్రధాన సమస్యలపైనా ఈ కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు. రాజ్యాంగ చట్టంలోని 141—142 ఆర్టికల్స్ ప్రకారం సుప్రీంకోర్టుచే ఆమోదింపబడిన శాసనాన్ని తీర్పుని, ఇండియన్ యూనియన్‌లోని కోర్టులన్నీ శిరసావహించాలి. ఈ కోర్టుయొక్క తీర్పులూ, డిక్రీలు, ఆదేశాలు, ఇండియన్ యూనియన్ అంతటా అమలుచేయబడాలి. ఏ వ్యక్తినైనా హాజరగునట్లు చేయడానికి, ఎలాంటి దస్తావేజులనైనా ప్రదర్శించడానికి, కోర్టుకు జరిగిన అవమానాన్ని (Contempt of Court) విచారించి వ్యక్తులను లేక సంస్థలను శిక్షించడానికి ఈ కోర్టుకు సర్వాధికారమున్నది.

సుప్రీం కోర్టుతో సమాలోచించడానికి, రాష్ట్రపతికి అధికారము ఇవ్వబడింది. ఒక ప్రజాప్రాముఖ్యమగు శాసనం, లేక ఆధారము (Law or Fact) లకు సంబంధించిన సమస్య ఉత్పన్నమైనదని గానీ, ఉత్పన్నం కావచ్చునని గానీ, రాష్ట్రపతికి తోచినపుడే ఆయన ఈ కోర్టుతో సమాలోచింపను. ఇలాంటి విషయాలపై సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి నివేదించ "వచ్చును" అని అనడంద్వారా రాజ్యాంగం వ్రాయబడినది అంతేగాని 'నివేదించాలి' అని లేదు. అంచేతనంటే, రాష్ట్రపతి చేసే అలాంటి సమాలోచన ద్వారా సుప్రీంకోర్టుయొక్క స్వేచ్ఛకు, నిష్పాక్షిక ప్రవర్తనకు భంగం వాటిల్లవచ్చు.

కార్యనిర్వాహకవర్గాధికారం దాడినుండి, న్యాయాధికారవర్గం లేక కోర్టుల స్వేచ్ఛను, (Independence of the Judiciary from the raid of the Executive) రక్షించేందుకు జడ్జీల జీతబత్తాలు, కోర్టు నిర్వహణకయ్యే వివిధ ఖర్చులు. పార్లమెంటు ఓటుకు పెట్టకుండా, వీటిని నేరుగా కన్సాలిడేటెడ్ ఫండు—సంచిత నిధి—ద్వారా చెల్లించేందుకు రాజ్యాంగంలో ఏర్పాటు చేయబడింది. ఎగ్జిక్యూటివ్ అధికారదాడినుండి జ్యుడీషియరీ స్వాతంత్ర్యాన్ని కాపాడవలెనని ప్రతి ప్రజాతంత్ర రాజ్యాంగంలోనూ యిలాంటి యేర్పాటు చేసి తీరతారు.

సుప్రీం కోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, అదనపు సాధారణ న్యాయమూర్తులు వుంటారు. ప్రధాన న్యాయమూర్తి సలహా తీసుకుని, రాష్ట్రపతి ఇతర న్యాయమూర్తులను నియమిస్తారు. 65 సంవత్సరాల వయస్సు వచ్చేవరకూ వీరు పదవిలో వుంటారు. నిర్ధారితమగు దుష్ప్రవర్తన, అసమర్థత, అనే కారణాలను ఆధారంగా ఒక న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించవచ్చును. పార్లమెంటులోని ఉభయ సభలు, ఒకే సమావేశంలో హాజరైనవారిలో ఆ సమావేశంలోని సభ్యులలో అధికసంఖ్యాకులచేతను, ఆ సమావేశానికి

హాజరైన మొత్తం సభ్యులలో ఓటు చేయువారిలో అధిక సంఖ్యచేత ఆ తీర్మానం ఆమోదింపబడి దానిని రాష్ట్రపతికి సమర్పించిన పిదపనే తప్ప. సుప్రీం కోర్టు న్యాయమూర్తిని పదవీచ్యుతుని గావించుటకు వీల్లేదు. న్యాయమూర్తి యొక్క స్వేచ్ఛని పర్యవసానము అధికార వర్గ దాడినుండి భద్రపరచుటకే యింతటి అసాధారణము ఏర్పాటును రాజ్యాంగం చేసింది.

ప్రజాధనం - రాజ్యాంగం అదుపు

“ధనమూల మిదం జగత్” అనే ప్రాచీన లోకోక్తి ప్రకారం లోకవ్యవహారమంతా ప్రధానంగా ధనంమీదనే ఆధారపడి వుంది. యూనియన్ పార్లమెంటు కేంద్రప్రభుత్వానికి, వివిధరాష్ట్రాలలో వున్న శాసనసభలు రాష్ట్ర ప్రభుత్వాలకీ, దైనందిన ప్రభుత్వ పరిపాలనా నిర్వహణకొరకు, అవసరమగు ధనాన్ని ప్రజల తరఫున మంజూరుచేస్తాయి. సైన్యం, పోలీసుశాఖ, సెక్రటేరియట్ ఉద్యోగ బృందం, జిల్లా ఆఫీసులు, మొదలగు వివిధ ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గశాఖలను నిర్వహించేందుకూ, విద్యాసంస్థలు, ప్రజా ఆరోగ్యము కాపాడుట, హాస్పిటళ్ళ నిర్వహణ, రోడ్లు, బావులు, మున్నగు ప్రజోపయోగకరమగు కార్యములకు, కేంద్ర రాష్ట్ర శాసనమండలులు ధనాన్ని మంజూరు చేయును.

పన్ను చెల్లించే, ప్రభుత్వం కోరిన ఋణాలను చందా రూపంగా అప్పిచ్చేవారికూడా ప్రజలే. అందువల్ల, ఏ కార్యనిర్వహణ కోసం, ప్రభుత్వం ధనాన్ని మంజూరుచేయుమని కోరిందో ఆ పనుల కొరకే ప్రభుత్వం ఖర్చుపెట్టిందా, లేదా యని పరిశీలించుటకు; గ్రాంటు చేసిన మొత్తాలను పొదుపుగా వాడిందా లేక దుబారాగా ఖర్చుపెట్టిందా అని గమనించడం ప్రజల కర్తవ్యాలు. రాజ్యాంగ చట్టం, ప్రజాధనం దుర్వినియోగం కాకుండేందుకు, యీ క్రింది పద్ధతుల్ని ప్రవేశపెట్టింది.

1. పార్లమెంటు శాసనసభలు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు మంజూరుచేసిన మొత్తాలు, ప్రభుత్వం కోర్కొనినట్టి, శాసనసభ ఆమోదించినట్టి, నిర్ణీత ప్రయోజనాల కొరకే, ఖర్చుపెట్టాలి. ఏ ఒక్క ప్రత్యేకపద్దులో గానీ, మొత్తంమీద గానీ, మంజూరు చేసినదానికంటే ఖర్చుచేసిన సొమ్ము ఎక్కువ కారాదు.

2. బ్రిటిషు కామన్సుసభ ఆచారాల ననుసరించి, కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ ఒక్కొక్క పబ్లిక్ ఎకౌంట్సు కమిటీని, ఏర్పరిచారు. ఆయా రాష్ట్ర లెజిస్లేచర్లు ఎన్నుకొన్న సభ్యులతో యీ కమిటీ, ఏర్పడుతుంది. రానున్న సంవత్సరపు అంచనాలను, ఖర్చులను, పరిశీలించి దానికి లెజిస్లేచరు ఆమోదించిన ఖర్చులకు, ఇచ్చిన ఆదేశాలకు, సూచించిన పాలసీకి భిన్నంగా ప్రభుత్వం లేక ఏదైనా పరిపాలనశాఖ ఖర్చుచేసిందా, యిత్యాది విషయాలను పరిశీలించి బహిర్గతం చేయుడం. ఇవీ ఈ కమిటీ కర్తవ్యాలు.

కంట్రోలరు - ఆడిటర్ జనరల్

ప్రభుత్వంచేసే వ్యయాన్ని తనిఖీ చేసేందుకు పబ్లిక్ ఎకౌంట్సు కమిటీతో పాటు, కంట్రోలర్-ఆడిటర జనరల్ అను పేరుట, నిష్పక్షపాతమగు కేంద్రప్రభుత్వోద్యోగిని రాజ్యాంగం ఏర్పాటు చేసింది. ఈయనచేసే తనిఖీ, సమర్పించే నివేదికలు, స్వతంత్రమైనంత వరకు ఖండితంగానూ, నిష్పాక్షికంగానూ వుండేందుకూ, కార్య నిర్వాహకవర్గ అధికారుల దాడినుండి యీయన స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకూ, ఈయన ఉద్యోగనియామక పదవీకాల పరిమితులు కేంద్రప్రభుత్వం చేతుల్లో వుంచలేదు. రాష్ట్రపతే యీయన్ని నియమిస్తారు. పార్లమెంటు ఓటుచేత తప్పితే, వేరేవిధంగా యీయన్ని పదవినుండి తీసివేయుడానికి వీల్లేదు. ఈయన జీత, బత్తాలు, కన్సాలిడేటెడ్ ఫండునుండి యివ్వబడతాయి.

ఫైనాన్సు కమిషన్ (అర్థిక సలహాసంఘం)

భారత రాజ్యాంగచట్టంలోని 280 వ ఆర్టికల్ ప్రకారం, రాష్ట్రపతి ఫైనాన్సు కమిషన్‌ను స్థాపిస్తారు. ఈ సంఘంలో ఒక చైర్మన్, నలుగురు ఇతరసభ్యులూ వుంటారు. ఇండియన్ యూనియన్‌లో, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వున్నవికదా. కస్టమ్సుడ్యూటీస్ వంటి సుంకాలనూ, ఇన్‌కంటాక్సులాంటి పన్నులనూ కేంద్రప్రభుత్వము విధిస్తే, వివిధ రాష్ట్రాలలోని ప్రజలు వాటిని కట్టాలి. ఈ పన్నులలో, ఆదాయపుపన్ను, కస్టమ్సు డ్యూటీస్ లాంటివి, విపరీతమైన ఆదాయాన్ని తెస్తాయి. దేశానికంతటికీ ప్రాతినిధ్యం వహించే కేంద్ర ప్రభుత్వానికున్నంత ఆదాయం, రాష్ట్రప్రభుత్వాలకుండదుగదా! ఎందుచేతనంటే దేశంలోని ప్రధానమైన పన్నులన్నీ కేంద్రప్రభుత్వ ఖజానాలోకే ప్రవహిస్తాయి. అలాంటప్పుడు రాష్ట్రప్రభుత్వాలు తమఖర్చులను కొద్ది ఆదాయంతోనే సరిపెట్టుకోలేక పేదవి గర్వినాదాంశ. కాబట్టి, దేశంలో వసూలయ్యే పన్నుల ద్వారా వొచ్చే నికరాదాయాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య. వాటి వాటి భాగాలను ఏ నిష్పత్తిలో, ఎలా పంపకం చేయాలో రాష్ట్రపతికి సిఫారసుచేయడం; కేంద్ర ప్రభుత్వాదాయం నుండి ఏ రాష్ట్రానికైనా మంజూరు చెయాల్సిన గ్రాంటులను శాసించే సూత్రాలను సిఫారసుచేయడం, ఫైనాన్సు కమిషన్ యొక్క ప్రధాన కర్తవ్యాలు.

రాష్ట్ర ప్రభుత్వం — దాని సంస్థలు

రాష్ట్రమందలి ప్రజలకు ప్రాతినిధ్యం వహించేది రాష్ట్ర శాసనమండలి లేక స్టేట్ లెజిస్లేచర్. దీనిలో శాసనసభ (Legislative Assembly.) శాసనపరిషత్తు (Legislataive Council) వుంటాయి. చిన్న రాష్ట్రమైతే శాసనసభయే వుంటుంది. రెండు సభలను (Two Houses - Legislative Assembly and Council కలిగివున్న దానిని ద్విసభా శాసనమండలి - బైకమెరల్ లెజిస్లేచర్ అని, ఒకే సభను. అనగా శాసనసభను మాత్రమే కలిగి వున్నదాన్ని యూనికమెరల్ లెజిస్లేచర్ అని రాజ్యాంగ నిపుణులు అంటారు.

రాజ్యాంగంలోని 160 వ ఆర్టికల్ ప్రకారం ఇండియన్ యూనియన్‌లోని ప్రతి రాష్ట్రానికి ఒక శాసనమండలి లేక లెజిస్లేచర్ వుంటుంది. బీహారు, ఉత్తరప్రదేశ్, మద్రాసు, ఆంధ్రప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రాలకు ద్విసభా శాసనమండలి, చిన్న రాష్ట్రాలకు ఏకసభా శాసనమండలి లేక యూనికమెరల్ లెజిస్లేచరూ వుండాలనీ, ఈ లెజిస్లేచరులు గవర్నరుతో కూడ వుండాలనీ, రాజ్యాంగం ఆదేశిస్తోంది.

ప్రజోపయోగకరమైన ఉత్తమ శాసనాలను పాస్ చేయడం, సమర్థంగా ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం, శాసన మండలి యొక్క ప్రధాన కర్తవ్యాలు. స్త్రీ పురుష వివక్షత లేకుండా 21 సంవత్సరాల వయస్సు కలిగిన వయోజనులందరికీ ఓటు చేసే హక్కున్నది. రాజ్యాంగం నిర్దేశించిన అనర్హతలు లేని వారలు, ప్రత్యక్ష ఎన్నికల ద్వారా రాష్ట్రశాసనసభకు సభ్యులను ఎన్నుకుంటారు. శాసనసభకు ఎన్నుకోబడే అభ్యర్థి భారతీయుడై వుండి, 25 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి. శాసనసభకు ఎన్నుకోబడే వ్యక్తిని, యం. యల్. ఎ. అని అంటారు (Member of the Legislative Assembly.).

శాసనసభతో పాటు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, యిత్యాది పెద్ద రాష్ట్రాలలో, రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా వుంటుంది. దీనిలో వుండే మొత్తం సభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర శాసనసభలో వుండే మొత్తం సభ్యుల సంఖ్యలో నాలుగో వంతు కంటె ఎక్కువగా వుండరాదు. ఐతే, ఈ కౌన్సిల్లోని మొత్తం సభ్యుల సంఖ్య 40 మంది కంటె తక్కువ కాగానూ వుండరాదు. అలావుంటె, కౌన్సిల్ నిర్మాణమే జరగదు. దీనిలోని మూడవ వంతు సభ్యులు, మునిసిపాలిటీలు, జిల్లాబోర్డులు, యితర స్థానిక సంస్థల చేతను; పన్నెండవ వంతు సభ్యులు యూనివర్శిటీ పట్టభద్రుల చేతను, మూడో వంతు రాష్ట్ర శాసనసభా సభ్యుల చేతను, ఎన్నుకోబడతారు. సాహిత్యం, విజ్ఞాన శాస్త్రం, కళలు, సహకారోద్యమం, సాంఘిక సేవ, యిత్యాది రంగాలలో విశేషానుభవమును కలిగిన వ్యక్తులను, గవర్నరు నామినేటు చేస్తాడు. లెజిస్లేటివ్ కౌన్సిల్ యొక్క సభ్యునికి, యమ్. యల్. సి. (Member of the Legislative Concil) అని పేరు. ఈ పోటీకి నిలబడే అభ్యర్థికి 30 సంవత్సరాల వయస్సుండాలి.

రాజ్యాంగములోని 172 వ ఆర్టికల్ ప్రకారం, ప్రతిరాష్ట్ర శాసనసభ యొక్క కాలపరిమితి, దాని ప్రథమ సమావేశపు తేదీ మొదలు, 5 సంవత్సరాలు. ఐతే, అసాధారణ పరిస్థితులేర్పడినపుడు గవర్నరు ఈ సభను కాలపరిమితికి పూర్వమే రద్దు చేయవచ్చును. కాని రాష్ట్ర శాసనపరిషత్తు మాత్రం, రద్దు చేయబడదు. దానిలోని సభ్యుల్లో దాదాపుగా మూడోవంతు ప్రతి రెండు సంవత్సరాల పిదప, భారత పార్లమెంటు చేసిన నియమాల ననుసరించి, పాక్షికమైన ఎన్నికల్లో రిటైరు కావాలి.

శాసనసభ అధికారాలు

రాజ్యాంగచట్టం నిర్దేశించిన పరిపాలనాంశాలపై శాసనాలను పాస్ చేసే అధికారం రాష్ట్ర శాసనసభకున్నది. లెజిస్లేచరులో రెండు సభలు వున్నట్టయితే, ఆ రెండింటిచేతా, శాసనాలకు సంబంధించిన అన్ని ప్రతిపాదనలు ఆమోదింపబడాలి, పిదప, చట్టరూపం దాల్చేందుకు అది గవర్నరు ఆమోదాన్ని పొందాలి. పిదప, గవర్నరు, రాష్ట్రపతికి, ఆ బిల్లును పంపుతాడు. రాష్ట్రపతి ఆమోదాన్ని పొందిన అనంతరం, అది చట్టమై, అమలులోకి వస్తుంది.

ప్రభుత్వ దైనందిన పరిపాలన నిర్వహణకు అవసరమయ్యే ధనాన్ని, రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరుచేసే అధికారం లెజిస్లేచరుకుంది. ప్రజాశ్రేయస్సుకు సంబంధించిన తీర్మానాలను ప్రవేశపెట్టి చర్చించేందుకు, ఆమోదించేందుకు లెజిస్లేచరుకు అధికారం వుంది. ఐతే, ఆ తీర్మానాలలోని అభిప్రాయప్రకారం, ప్రభుత్వం తప్పకుండా చర్యతీసుకోవలెనన్న నిర్బంధమేమాత్రం లేదు. రాష్ట్ర వ్యవహారాలను పరిపాలించునపుడు, ప్రభుత్వాన్ని అదుపులో పెట్టేందుకు, లెజిస్లేచరుకు అధికారం వుంది.

శాసనసభా కార్యక్రమాన్ని క్రమబద్ధంగానూ, మర్యాదగానూ, సమర్థవంతంగానూ నిర్వహించేందుకు, శాసనసభా స్పీకరు వుంటాడు. అలాగే శాసన పరిషత్ కార్యకలాపాలను నిర్వహించేందుకు అధ్యక్షుడుంటాడు. వీరిద్దరూ ఈ రెండు సభలను క్రమబద్ధంగాను, పార్లమెంటరీ సంప్రదాయానుసారంగాను నడిపేందుకు అధికారం కలిగివుంటారు. సభలోని ప్రతి సభ్యుడు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చేందుకు స్పీకరు నిష్పక్షపాతంగా అవకాశమిస్తూ, వక్రమార్గ పార్లమెంటరీ సభా సంప్రదాయాలను అతిక్రమించిన సభ్యులను నియమించి, తగు మార్గంలో పెడుతుంది. రాష్ట్రశాసనసభలో అనుసరించే కార్యకలాపం బ్రిటిష్ కామన్సుసభా సంప్రదాయాల ననుసరించి రూపొందించబడింది.

1. ప్రశ్నసమయం (క్వశ్చన్ పీరియడ్):— దైనందిన పరిపాలనకు సంబంధించిన అంశాలపై శాసనమండలి సభ్యులు, మంత్రివర్గ సభ్యులకు ప్రశ్నలు వేయడంతో, సభా కార్యక్రమం సాధారణంగా ప్రారంభమౌతుంది.

2 తీర్మానాలు:— లెజిస్లేచరులో ప్రతి ఒక చర్చా, నిర్ణీత సమస్యను గూర్చి చర్చించాలని కోరే తీర్మానం, లేక మోషన్ (Motion) మీద ఆధారపడి వుంటుంది. ప్రజలకు సంబంధించిన అత్యవసర సమస్యపై చర్చించవలసిన అవసరం వుంటే, ఆ సమస్యపై శ్రద్ధ కలిగిన సభ్యుడు, సభయొక్క జరుగుతున్న కార్యక్రమాన్ని వాయిదా వేయమని కోరుతూ, ఒక మోషన్ ను ప్రవేశపెట్టవచ్చును. ఇలాంటి దాన్ని ఎడ్జర్న్ మెంటు మోషను లేక వాయిదా తీర్మానం అని అంటారు. దీనిని స్పీకరుగాని, శాసనపరిషత్తు అధ్యక్షుడుగాని, అంగీకరించిన అపుడు చర్చ ప్రారంభించవచ్చు.

3 బిల్లులు: ప్రతి చట్టంయొక్క ప్రస్తావన మూడు దశల ద్వారా సాగిపోతుంది. ఈ మూడుదశలను బిల్లుయొక్క మూడు పఠనాలు అని అంటారు.

మొదటి పఠనం: (ఫస్ట్ రీడింగ్): లాంఛనప్రాయంగా బిల్లును సభకు సమర్పించడం. సభా కార్యదర్శి, ఆయన యితర ఉద్యోగులు ఆసనులై వున్న సభా మధ్యభాగంలో టేబుల్ పై బిల్లును [illegible] వ్రాసివుంచుతారు.

రెండవ పఠనం: ఈ దశలో బిల్లులోని సూత్రాలను వివరంగా చర్చిస్తారు

మూడవ పఠనం: ఈదశలో బిల్లు సెలక్టు కమిటీకి పంపబడుతుంది. ఈ కమిటీ, బిల్లులోని వివరాలన్నింటిని పరిశీలించి, దానిపై శాసనమండలికి, రిపోర్టును యిస్తుంది. అపుడు బిల్లు, సభ్యుల ఓటుకు పెట్టబడుతుంది. అధిక సంఖ్యాక సభ్యుల ఆమోదాన్ని పొందితే, బిల్లు పాస్ అవుతుంది. లేకపోతే నిరాకరింపబడుతుంది. లెజిస్లేచరు ఆమోదించిన బిల్లుపై గవర్నరు తన ఆమోదముద్రను వేస్తే చట్టమౌతుంది.

4. డబ్బు బిల్లులు (Money Bills):—రాష్ట్రప్రభుత్వమే ఈ బిల్లులను శాసనమండలిలో ప్రవేశపెడుతుంది. వీటి రూపంగా విధించబడిన పన్నులను, వ్యయానికి సంబంధించిన యితర తీర్మానాలను (Motions) ప్రభుత్వంమాత్రమే ప్రవేశపెడుతుంది. శాసనమండలిగానీ, అందలి సభ్యుడుగానీ, ఈ బిల్లులకు సంబంధించిన దేనినీ ప్రవేశపెటరాదు. వ్యయాన్ని పెంచమనిగానీ, కొత్తపన్నులను విధించమనిగానీ, ఏ తీర్మానం తీసుకు రాకూడదు. ఐతే, వ్యయాన్ని తగించమనిమాత్రం కోరవచ్చును. శాసనమండలిలో రెండు సభలు వుంటే, మొదటశాసనసభలో ప్రవేశపెట్టి బిల్లును ఆమోదింపజేయాలి. పిదప శాసనపరిషత్తు ఆమోదాన్నికూడా పొందాలి. ఐతే శాసనసభ పాస్ చేసిన డబ్బు బిల్లులో శాసన పరిషత్తు ఏదైనా మార్పులంచేస్తే, అలాంటివాటిని శాసనసభ అంగీకరించకుండా, మళ్ళీ వున్నబిల్లును యధాతథంగానే అంగీకరించినటయితే, పరిషత్తుచేసిన మార్పులకు ఎలాంటి ఫలితం (effect) వుండదు.

5. ఫైనాన్సుబిల్లులోనూ, ప్రభుత్వ సాంవత్సరికపు బడ్జటులోనూ వేయబడే పన్నుల, చేయబడిన వ్యయాలకు సంబంధించిన తీర్మానాలు (Motions) రాబోవు సంవత్సరానికోసం ప్రతి సంవత్సరం రాష్ట్ర లెజిస్లేచరులో పాస్ కావాలి.

ఐతే గవర్నరు, ఆయన సిబ్బంది, ఆఫీసు ఖర్చులు, అలవెన్సులు, స్పీకరు, డిప్యూటీ స్పీకరు, శాసనపరిషత్తు అధ్యక్ష ఉపాధ్యక్షుల జీతబత్తాలు, హైకోర్టు న్యాయమూర్తుల జీతబత్తాలు, కోర్టు నిర్వహణకయ్యే ఖర్చులు, అప్పులు, వడ్డీలు, ప్రభుత్వ గారాలు యిత్యాదిపద్దులు, లెజిస్లేచరు ఓటుతో అవసరం లేకుండా, రాష్ట్రప్రభుత్వ కన్సాలిడేటెడ్ ఫండు లేక సంచితనిధి నుండి ఖర్చుచేయబడతాయి. ఈ పద్దులకు సంబంధించిన ఖర్చులను శాసనమండలి ఓటునుండి మినహాయించుటలోగల కారణం ఏమిటంటే రాష్ట్రప్రభుత్వ గౌరవ మర్యాదలకు సంబంధించిన ఉద్యోగుల (గవర్నరు, ఆయన సిబ్బంది) గౌరవం, న్యాయ నిర్వాహకవర్గ స్వేచ్ఛను, న్యాయమూర్తుల నిష్పక్షపాత ప్రవర్తనను లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ అధికార వర్గాలవారినుండి కాపాడి భద్రపరచటమే, వారి ఖర్చుకు సంబంధించిన పద్దులను లెజిస్లేచరు ఓటుకు పెట్టకుండా వుండడం.

కార్య నిర్వాహకవర్గం—గవర్నరు

రాజ్యాంగములోని 104వ అర్టికల్ ప్రకారం, రాష్ట్రపతిచే నియమింపబడిన గవర్నరు రాష్ట్రప్రభుత్వానికి అధిపతి; రాష్ట్ర కార్యనిర్వాహక వర్గాధిపతి. గవర్నరు తనఅధికారాన్ని స్వయంగాగానీ, అధీనులైన వుద్యోగుల ద్వారాగానీ, వినియోగిస్తారు. రాష్ట్ర పరిపాలనా యంత్రాన్ని నడుపుటలో గవర్నరుకు సహాయపడేందుకు, సలహా యిచ్చేందుకూ రాష్ట్ర శాసనసభా విశ్వాసాన్ని చూరగొన్న మంత్రివర్గం వుంటుంది. దీనికి ముఖ్య మంత్రి నాయకుడు, శాసనసభలో మెజారిటీగల రాజకీయ పార్టీయొక్క నాయకుని, ముఖ్యమంత్రిగా గవర్నరు నియమించును. ముఖ్యమంత్రి సలహా ననుసరించి ఇతర మంత్రులను కూడా నియమించును. గవర్నరు అంగీకార మున్నంతవరకూ మంత్రివర్గం అధికారంలో వుంటుంది. అంటే వాస్తవంగా చెప్పాలంటే, రాష్ట్ర శాసనసభలో మంత్రి వర్గానికి మెజారిటీ ఉన్నంతవరకూ మంత్రులు అధికారంలో వుంటారు. కాని కొన్ని "అవాంతర పరిస్థితుల" సంఘటనలు ఏర్పడినప్పుడు శాసనసభలో మెజారిటీ వున్నప్పటికీ కూడా మంత్రివర్గం రద్దు చేయబడగలదు.

రాష్ట్రవాసుల ప్రతినిధిగా లెజిస్లేచరు, రాష్ట్రాన్ని పాలించేందుకు అవసరమైన శాసనాలను పాస్ చేయడానికి, ఏ జనరల్ పాలసీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన నిర్వహింపబడవలయునో సూచించడానికీ అధికారం కలిగివుంది. అలాగే రెవెన్యూను వసూలు చేయడం, శాంతిభద్రతలను కాపాడడం, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, ప్రాజెక్టులు మున్నగు ప్రజోపయోగకర కార్య నిర్వహణను రాష్ట్ర మంత్రివర్గం పూనుకొంటుంది.

బాధ్యతాయుత మంత్రివర్గం

రాష్ట్ర శాసనసభకు మాత్రమే మంత్రివర్గం సమిష్టిగా బాధ్యత కలిగి వుండాలని రాజ్యాంగం ప్రధానంగా ఆదేశించింది. దీని కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ, లేక సమిష్టి బాధ్యత అని పేరు. మంత్రివర్గంలోని ప్రతి ఒక మంత్రి, తన శాఖకు పరిపాలనాశాఖకు వ్యక్తిగతంగా బాధ్యుడై దానిని నిర్వహించాలి. దానితోపాటు యితర పరిపాలనా అంశాలకు కూడా, తను యితర మంత్రులతో పాటు, సమిష్టిగా బాధ్యుడై వుండాలి. ఈవిధంగా మంత్రివర్గం అవిభాజ్యము ఏకైక నికాయం లేక బాడీగా (Single Body) వుంటుంది. ఇది అవిభాజ్యతను, సమిష్టితత్వాన్ని గవర్నరు యొక్క శాసనమండలి ఎదుట ప్రదర్శిస్తుంది. శాసనసభకు మాత్రమే బాధ్యత కలిగివున్న యిలాంటి మంత్రివర్గ ప్రభుత్వ పద్ధతికి కాబినెట్ ప్రభుత్వ పద్ధతి (Cabinet system of government) అని పేరు. ఇట్టిదానినే పార్లమెంటరీ కార్యనిర్వాహక పద్ధతి (Type) అని అంటారు. ఈ పద్ధతికి, రాష్ట్రపతి చేత నియమింపబడు కార్య నిర్వాహకపద్ధతికి వ్యత్యాసం వుంది. ప్రెసిడెన్షియల్ ప్రభుత్వపద్ధతి అమెరికాలో వుంది. అమెరికాలోని అధ్యక్షుడు ప్రజలచే ఎన్నుకోబడతాడు. ఆయన క్రింద కార్యదర్శులుగా పనిచేసే వారు, ఆయనచేతనే నియమింపబడి, ఆయనకే బాధ్యులుగా వుంటారు. వారు అమెరికన్ కాంగ్రెసులో (శాసనమండలి) సభ్యులు కారు. అందుచేత దానికి బాధ్యులూ కారు. కాని మనదేశంలోని ప్రభుత్వ పద్ధతి ప్రకారం, కేంద్ర ప్రభుత్వ మంత్రులు విధిగా పార్లమెంటు సభ్యులై వుండాలి. తద్వారా దానికి బాధ్యులై వుండాలి. ఇదే, పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతిలోని మకుటం.

రాజ్యాంగం ప్రకారం గవర్నరు రాష్ట్ర కార్యనిర్వాహక వర్గాధిపతి ఐనప్పటికీ, మంత్రులు ఆయనకు సలహా యిచ్చేవారే ఐనప్పటికీ, ఆ రాజ్యాంగం ప్రకారమే మంత్రులంతా శాసనసభకు బాధ్యులైనందునా, గవర్నరు కేవలం నామమాత్రపు రాష్ట్ర ప్రభుత్వానికి అధిపతి అని మనం గమనించాలి. గవర్నరు సలహా యిస్తాడు; హెచ్చరిస్తాడు; లేక ఒప్పించేందుకు ప్రయత్నిస్తాడు; అంతమాత్రమేం అంతిమనిర్ణయాన్ని చేసే బాధ్యతను, మంత్రి వర్గానికి వదిలివేస్తాడు. ఎందుచేతంటే మంత్రులు రాష్ట్ర శాసన

వహిస్తూ, తద్వారా ప్రజలకూ బాధ్యులు గాబట్టి. గవర్నరును రాష్ట్రపతి తన నామినేటు చేశాడే గాని, ఆయనను ప్రజలు ఎన్నుకొనలేదు." (ప్రొఫెసర్ రత్నస్వామి.)

న్యాయ నిర్వాహకవర్గం—హైకోర్టు

ఇంతవరకూ, శాసన నిర్మాణ, కార్యనిర్వాహక వర్గాల కార్యకలాపాలను పరిశీలించాం. ప్రస్తుతం రాష్ట్రమందలి న్యాయ నిర్వాహకవర్గం, రాజ్యాంగం ఆదేశించిన ప్రకారం ఎలా పని చేస్తుందో పరిశీలిద్దాం. రాజ్యాంగంలోని 214వ ఆర్టికల్ ప్రకారం, ప్రతి రాష్ట్రంలోనూ ఒక హైకోర్టు వుంటుంది. ఈ కోర్టుయొక్క తీర్పులు, డిక్రీలు, సలహాలు, యిత్యాది వాటిని రికార్డు చేయాలి (Court of Record). హైకోర్టు ఆజ్ఞలను, ఆదేశాలను, ధిక్కరించినవారినీ, దాని గౌరవప్రతిష్ఠలను కించపరచినవారినీ, (Cont of court) శిక్షించేందుకు, హైకోర్టుకు సంపూర్ణ అధికారం వుంది. రాష్ట్రంలో ఏర్పడే సివిల్, క్రిమినల్, అప్పిలేట్, కేసులను విచారించి తీర్పుల్ని యిచ్చేందుకు దీనికి అధికారం వుంది.

217వ ఆర్టికల్ ప్రకారం, (బి) సెక్షనులో వుదాహరించినట్లు ఈ కోర్టు న్యాయమూర్తుల స్వేచ్ఛ, భద్రత సంరక్షింపబడింది. పార్లమెంటులోని ఉభయసభల సభ్యులు. (మెజారిటీ సభ్యులు) హైకోర్టు జడ్జిపై దుష్ప్రవర్తన, అసమర్థత అనే నేరాలను ఆరోపించి, పార్లమెంటులో ఆమోదించి, రాష్ట్రపతికి నివేదించినప్పుడే, రాష్ట్రపతి అలాంటి న్యాయమూర్తిని పదవినుండి తొలగిస్తాడు. అంతవరకూ, ప్రతిజడ్జి, 60 సంవత్సరాల వయస్సు వరకూ పదవిలో వుంటాడు. తన వుద్యోగ ధర్మ నిర్వహణలో న్యాయమూర్తి ఏమి చెప్పినా, ఏమి చేసినా ఆయనపై ఎట్టి చర్య తీసుకొనకూడదని రాజ్యాంగం నిర్దేశించింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధబాంధవ్యాలు

ఇంతవరకూ పరిశీలించినదాన్నిబట్టి, ఇండియన్ యూనియన్‌లో, రెండు రకాల ప్రభుత్వాలున్నాయని చూచాం. 1. యూనియన్ ప్రభుత్వం; 2. రాష్ట్ర ప్రభుత్వాలు. వీటిమధ్య ఎలాంటి సంఘర్షణ రాకుండా, మంచి సంబంధాలు వుండేట్లు రాజ్యాంగం నిర్వచించి తగిన ఏర్పాటులను గావించింది. రాజ్యాంగమందలి 245వ ఆర్టికల్ ప్రకారం యూనియన్‌లిస్టు అను జాబితాలో, ఏయే పరిపాలనాంశాలు వుల్లేఖింపబడినవో, ఆ అంశాలను సంబంధించిన చట్టాలను కేంద్రప్రభుత్వం మాత్రమే పాస్ చేసేందుకు అధికారం యివ్వబడింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పరిపాలనాంశాలను మొత్తంమీద మూడు లిస్టులు లేక జాబితాలుగా రాజ్యాంగం విభజించింది.

1. యూనియన్‌లిస్టు (కేంద్రప్రభుత్వం లిస్టు.)—ఈ జాబితాలో వుల్లేఖింపబడిన పరిపాలనాంశములు, భారతదేశానికంతటికీ, వర్తించునట్టి జాతీయ స్వభావాన్నీ, ప్రయోజనాన్నీ కలిగినట్టివి. ఈ అంశాలను వివిధరాష్ట్రప్రభుత్వాలకు వదిలివేస్తే, [illegible]. రాజ్యాంగంలోని 7వ షెడ్యూలులో, యూనియన్ లిస్టుకు చెందినవి 97 అంశాలని, లెక్కింపబడ్డాయి. వాటి నన్నింటిని ఈ క్రింది ఆరు ముఖ్యశీర్షికల క్రిందికి చేర్చవచ్చు. 1. భారతదేశరక్షణ; 2. విదేశాంగవిధానం; 3. జాతీయ, అంతర్జాతీయ వర్తకసంబంధాలు; 4. రైల్వేలు, రహదారులు, విమాన మార్గాలు; 5. తంతి తపాలాలు; 6. దేశమందలి, వివిధప్రాంతాలలో జీవించునట్టి ప్రజల సంక్షేమానికి దోహదం చేయు శాసనాలను పాస్ చేయడం.

2. స్టేట్‌లిస్టు లేక రాష్ట్రప్రభుత్వ జాబితా:—రాజ్యాంగంలోని 7వ షెడ్యూలులో యీ జాబితాకు చెందిన 66 పరిపాలనాంశాలు చెప్పబడ్డాయి. ఆ మొత్తాన్ని ఈ క్రింది ఆరు ప్రధానశీర్షికల క్రిందకి చేర్చవచ్చు. 1. విద్య; 2. ఆరోగ్యం; 3. వ్యవసాయం; 4. పరిశ్రమలు; 5. అడవులు, రోడ్లు; 6. సాంఘిక సంక్షేమం. ప్రతి రాష్ట్రప్రభుత్వం, దానియందలి ప్రజల ప్రత్యేకపు అవసరాలను, పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, పై అంశాలకు సంబంధించిన చట్టాలను చేయడం సబబని తలచి, రాజ్యాంగం వీటిని రాష్ట్రప్రభుత్వానికి అధీనం చేసింది.

3. కంకరెంటు లిస్టు లేక కేంద్రరాష్ట్రప్రభుత్వజాబితాలు:—పై రెండు జాబితాలకు తోడు, అదనంగా కంకరెంటు లిస్టు అను పేరట మూడవజాబితా వుంది. దీనిలో మొత్తం, 47 అంశాలు చేర్చబడ్డాయి. క్రిమినల్ చట్టాలు; క్రిమినల్ దర్యాప్తు; సివిల్ దర్యాప్తు; వివాహ; విడాకులు; కార్మిక సంక్షేమం; కార్మికుల, సాంకేతిక శిక్షణ; పార్లమెంటు, జాతీయప్రాముఖ్యాన్ని, ప్రయోజనాన్ని కలిగి వున్నవని ప్రకటించిన పరిశ్రమలు (ఉదా॥ ఉక్కు, విద్యుచ్ఛక్తి, అణుశక్తి), కోర్టుల అధికారాలు, ఫ్యాక్టరీలు, పత్రికలు, గ్రంథాలు ధరాదాయాలు, ధర్మసంస్థలు ఇత్యాదివన్నీ ఈ జాబితాలో చేర్చబడ్డాయి. వివిధ రాష్ట్రప్రభుత్వానికి ఈ అంశాలపై చట్టాలను పాస్ చేయగల అధికారం ఇవ్వబడినప్పటికీ, వీటిపై అవసరం వచ్చినపుడు తగుచర్య తీసుకొనుటకూ, శాసనాలను పాస్ చేయించుటకూ, రాజ్యాంగమందలి 254-వ ఆర్టికల్ పార్లమెంటుకూ కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది. ఈ పరిపాలనాంశాలలో ఏదైనా ఒకదానిగూర్చి పార్లమెంటు చేసిన శాసనానికి, రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన శాసనానికీ మధ్య వైరుధ్యం, అసంబద్ధత ఏర్పడినపుడు పార్లమెంటు ఆమోదించిన శాసనమే అమలుజేసి తీరవలెనని 254-వ ఆర్టికల్ స్పష్టంగా చెబుతోంది.

4. రెసిడ్యుయరీ అధికారాలు: రాజ్యాంగంలోని 248-వ ఆర్టికల్ ప్రకారం, పార్లమెంటు అధికారాలు ఇంకా విస్తరింపబడ్డాయి. రాష్ట్రలిస్టులో గాని, కంకరెంటు లిస్టులో గాని ఉల్లేఖించబడని ఏ అంశంలోనైనా, అవసరమగు శాసనాన్ని పాస్ చేసేందుకు పార్లమెంటుకు అసాధారణాధికారం ఇవ్వబడింది. రాజ్యాంగ పరిభాషలో చెప్పాలంటే, శేషించిన శాసన నిర్మాణాధికారాన్ని (Residuary Powers.) కేంద్రప్రభుత్వానికి ఇవ్వబడ్డాయి. కాబట్టి మన రాజ్యాంగం ప్రవేశపెట్టిన పద్ధతి అమెరికా, స్విట్జర్‌లాండ్, కెనడా, ఆస్ట్రేలియావంటి దేశాల్లో ఉన్న ఫెడరల్ విధానం కాదు. మనది, ఫెడరల్ రాజ్యాంగపు మూసలోపోయబడిన యూనిటరీ రాజ్యాంగ విధానం. మనదేశంలో రాష్ట్రప్రభుత్వం

కంటె కేంద్ర ప్రభుత్వానికే అసాధారణాధికారాలు ఇవ్వబడాయి. అంచేతనే 245, 246 248 249, 254, 256. 352, 355, 356 ఆర్టికల్సు కేంద్ర ప్రభుత్వం యొక్క శాశ్వతాయి సంగులోన్ని అపారమగు అధికారకేంద్రీకరణను స్పష్టంగా చాటిచెపుతున్నాయి. కేంద్రప్రభుత్వ అధికార కేంద్రీకరణమందు రాష్ట్రీయ స్వపరిపాలనా స్వాతంత్ర్యం రాహువు మింగిన సూర్యబింబంలా వెల వెల బోతుంది. పేరుకు రాష్ట్రాలున్నా, అమెరికా ఫెడరల్ స్టేట్సులలో, రాష్ట్రాలకు ఎలాంటి స్వపరిపాలనా హక్కు ఉంటుందో, అలాంటిది మన రాజ్యాంగంలో ఏదశలోనూ, రంగంలోనూ, అంశంలోనూ, అధికారంలోనూ కన్పించదు. అందుకనే. మనది, కేంద్రీకృత ప్రజాస్వామ్యమని రాజ్యాంగనిపుణులు వ్యవహరించారు. భారతదేశ విశాలత; వివిధమతాల, తెగల, జాతుల, వర్గాల, వునికివల్ల, అంత పటిష్ఠంగా లేదని, చారిత్రకానుభవమే చాటి చెప్పుతోంది. విచ్ఛిన్నకర పోకడలలా, భారతజాతీయైక్యను అంత బలవత్తరంగా లేనందువల్లా వుత్పన్నమయ్యే అవాంఛనీయ ఫలితంగా ఎలాంటి వుపద్రవం రాకుండా వుండేందుకు, కేంద్రప్రభుత్వ హస్తాల్లో యింతటి అపారమగు అధికారం వుంచడం జరిగింది.

రాష్ట్రాలలో క్లిష్ట పరిస్థితులుగానీ, అసాధారణ పరిస్థితులుగానీ వుత్పన్నమైనప్పుడు, రాజ్యాంగం కేంద్రప్రభుత్వానికి విపరీతమగు అధికారాలను యిచ్చింది. 352 వ ఆర్టికల్ ప్రకారం, యుద్ధం వల్లగానీ, బహిర్గత దురాక్రమణ, అంతర్గత కల్లోలాలవల్లగానీ, ఇండియన్ యూనియన్, లేదా దానియందలి ఏ భాగంలోనైనా శాంతిభద్రతలకు ప్రమాదం కలిగే విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయని రాష్ట్రపతి నమ్మినట్లైతే, అలాగని ప్రకటన చేయవచ్చు. ఈ అసాధారణ పరిస్థితియొక్క కాలపరిమితి రెండు మాసాల పర్యంతం వుండవచ్చు; లేదా కేంద్రప్రభుత్వం యీ వ్యవధిని యింకా పొడిగించవచ్చు. ఈ సమయమందు, రాష్ట్ర అసెంబ్లీలతో సహా, ప్రభుత్వాన్నికూడా సస్పెండు చేయవచ్చు. రాష్ట్రపతి, ప్రభుత్వాధికారాన్ని స్వాధీనం చేసికొని, కేంద్ర ప్రభుత్వ మంత్రులద్వారా పరిపాలన సాగించును. ఈ విధంగానే, పార్లమెంటు రాష్ట్ర శాసనసభాధికారాలను స్వాధీనం చేసుకొంటుంది. 355 వ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రానికి బహిర్గత, అంతర్గత ప్రమాదం ఏర్పడినప్పుడు రాష్ట్రాన్ని కాపాడవలసిన బాధ్యత, దానికి కావలసిన సహాయసహకారం అందజేయవలసిన కర్తవ్యమూ, కేంద్రానిదై వుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రప్రభుత్వం వ్యవహరించేటట్లుగా, చూడవలసిన బాధ్యతకూడా కేంద్రానిదై వుంది. 356 వ ఆర్టికల్ ప్రకారం, రాష్ట్రంలో రాజ్యాంగయంత్రం భగ్నమైనప్పుడు, రాజ్యాంగం ప్రకారం, ప్రభుత్వపరిపాలన కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడ్డప్పుడు, రాష్ట్రపతి, శాసనమండలిని, రాష్ట్రమంత్రివర్గాన్ని రద్దుచేయవచ్చు. ఇంతటి అసాధారణాధికారాలు, రాష్ట్రపతికి యివ్వబడినప్పటికీ. ఆయన కేంద్రమంత్రివర్గాన్ని ఎప్పటికప్పుడు సంప్రదించి, అది తృప్తిచెందినప్పుడే, యీ అధికారాలను వినియోగిస్తాడు. ఎందుకంటే ఆయన బ్రిటిష్ రాజ్యాధినేత మాత్రమే కాబట్టి. వికే, వ్యక్తిగతహోదాలో, మంత్రివర్గ యిష్టాయిష్టాలతో సంబంధం లేకుండా యీ అధికారాలు చెలాయిస్తే, పదవినుండి బయటకు రావలసి వుంటుంది.

రాజ్యాంగ సవరణలు

సవరణలు లేక, సవరణలకు అవకాశం యివ్వని రాజ్యాంగం అసలు రాజ్యాంగమే అనిపించుకోదు. అలాంటిది ప్రపంచ రాజ్యాంగ చరిత్రలోనే యింతవరకు లేదు. సవరణలకు వీలివ్వని, అవకాశం కల్పించబడని, రాజ్యాంగం ప్రవహించని మురికి కాలవలాంటిది. పారక నిలచిపోయినదేమో, దుర్గంధపూరితమైనట్లే, మారుతున్న పరిస్థితుల కనుగుణ్యంగా ప్రజాభీష్టానుసారం మారని, మారలేని రాజ్యాంగం కాలగర్భంలో కలిసిపోవడం తథ్యం. దానికి ఎదురూ బొదురూ వుండదు. మారలేని రాజ్యాంగం ప్రకారం పరిపాలింపబడే ప్రజల పురోగతి అడ్డంగా కీలవడక వస్తుంది. ఎంత దూరదృష్టితో రాజ్యాంగశాసనం రచన చేయబడినప్పటికీ, అద్యతన భవిష్యత్తులో సంభవించు మార్పుల కన్నిటికి అనుగుణ్యంగా దానిలో ఏర్పాటులుండజాలవు. అంచేతనే, అవసరపరిస్థితులేర్పడినప్పుడు సర్దుబాటులు చేసికొనే దానికి వీలుపడాలి. అలాకాక ప్రజాభ్యుదయంతో పాటు, అడుగులో అడుగు వేయలేని రాజ్యాంగశాసనానికి వ్యతిరేకంగా జనత తిరుగుబాటు చేస్తుంది. అది వారి పొరపాటు కాదు; అంతకన్నా గ్రహపాటూ కాదు. మారిన పరిస్థితులనూ, ప్రజల ప్రగతిని దృష్టిలో వుంచుకొని, కాలానుగుణ్యంగా చేసుకొనే సర్దుబాటులనే రాజ్యాంగ సవరణలని అంటాము. అలా చీటికి మాటికి రాజ్యాంగ సూత్రాలను సవరించేందుకు యత్నించడం, వివేకమూ కాదు.

ఈ చట్టం దేశంయొక్క అత్యంత ప్రధానమగు శాసనం (Fundamental Law of the Land). అది దేశంలోని ప్రజాస్వామ్య హక్కుల్ని, ప్రజాతంత్ర సంస్థల కర్తవ్యాలనూ, నిర్వచించి వాటి వునికికి, అనులుకు భద్రత చేకూర్చుతుంది. కాబట్టి, పాలకుల చిత్తం వచ్చినప్పుడల్లాగానీ, లేదా దేశంలోని అత్యంత శక్తివంతమగు ఒక వ్యక్తి లేక రాజకీయ పార్టీయొక్క తాత్కాలిక ఆవేశకావేశాలకీ, నిత్యరాగాలకీ, సంకుచిత స్వార్థప్రయోజనాల సాధనకీ, లొంగి రాజ్యాంగచట్టాన్ని సవరింప యత్నించడం, ఆ చట్టం మూలసూత్రోల్లంఘనమే గాక, ప్రజాతంత్ర జీవితవిధాన వినాశనానికీ. దాగిన నియంతృత్వ స్థాపనకీ మార్గం సుగమం చేయబడుతుంది. అంచేతనే, రాజ్యాంగ చట్టం-సవరణ వీలైనంత కష్టసాధ్యంగానూ, అసాధ్యమయ్యేటూ ఏర్పరుపబడుతుంది.

అమెరికన్ రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించుటకు బహుదీర్ఘమైన అత్యధిక శ్రమప్రయాసలతో కూడిన ప్రొసీజరు అవసరం. కాని ఇంగ్లాండులోగానీ, బ్రిటనులోగాని రాజ్యాంగ సవరణ యింతటి వ్యయప్రయాసలతో కూడినది కాదు. సాధారణ శాసనాన్ని ఎలా పాస్ చేయగల్గొచ్చో, అలాగే రాజ్యాంగాన్ని సవరించవచ్చు.

అదేవిధంగానే మనదేశంలోకూడా రాజ్యాంగాన్ని సవరించడం సులభసాధ్యమే. 368 వ ఆర్టికల్ ప్రకారం, పార్లమెంటు ఉభయ సభలలోని, ఏ సభయందైనా, రాజ్యాంగాన్ని సవరించేందుకు ఒక బిల్లును ప్రవేశపెట్టాలి. ఈ బిల్లు ప్రతి సభలోనూ దానియందలి మొత్తం సభ్యులలో అధిక సంఖ్యాకులతోనూ, హాజరై ఓటు చేసే సభ్యుల్లో, మూడింట రెండువంతులకు తక్కువకాని సభ్యుల అధిక సంఖ్యచేతనూ, ఆమోదింపబడినప్పుడు బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పంపబడుతుంది; పిమ్మట బిల్లులో నిబంధనల ప్రకారం రాజ్యాంగం సవరింపబడుతుంది.

రాజ్యాంగ సవరణ యింత సులభసాధ్యంగా చేయబడింది గాబట్టే చట్టం అమల్లోకి వచ్చిన గత సంవత్సరాల వ్యవధిలో, నాలుగు సవరణలు ప్రతిపాదించబడ్డాయి. వీటి, రాష్ట్రపతి ఎన్నిక, కేంద్రరాష్ట్రప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలు; హైకోర్టు సుప్రీంకోర్టులు; కేంద్రం రాష్ట్రాలమధ్యవుండే సంబంధ బాంధ

న్యాయ; పరిపాలనాంశాలకు సంబంధించిన జాబితాలలోని ఆర్టికల్సు; పార్లమెంటులో గల పార్టీ ప్రాతినిధ్యం; రాజ్యాంగ సవరణలు, లాంటి అత్యంత ప్రధానమగు రాజ్యాంగ మూలసూత్రాలకు సంబంధించిన — 54. 55, 75, 162, 241. యిత్యాది ఆర్టికల్సుకు సవరణ తేవాలనుకొన్నయెడల, మొదటి షెడ్యూలులో పేర్కొనబడిన పెద్ద రాష్ట్రాలలో సగానికి తక్కువగాకుండా, ఆయా రాష్ట్ర లెజిస్లేచరులు ఆ సవరణను పాస్ చేయవలసివుంటుంది. అప్పుడే ఆ బిల్లు రాష్ట్రపతి, ఆమోదార్థం పంపబడుతుంది.

రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఒక్క సంవత్సరం అయిందో లేదో, 15 వ ఆర్టికల్ కు సవరణ పాస్ చేయబడింది. మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికీ, చంపకం దొరైరాజుకీ మధ్య జరిగిన దావాలో, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చినందువల్ల. 15 వ ఆర్టికల్ కు సవరణ ఆమోదించటం జరిగింది. ఈ సవరణ, 15 వ ఆర్టికల్ ను సవరించి, అస్పృశ్యులు, ఆదిమజాతులు, షెడ్యూల్డు కులాలు, జాతులు, ముఖ్యంగా వెనుకబడిన వారి అభివృద్ధికోసం ఒక ప్రత్యేక సదుపాయాన్ని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకి అధికారమిచ్చింది. ఇదే సంవత్సరంలో చేయబడ్డ మరో సవరణ, 31 వ ఆర్టికల్ కు అదనంగా 31-ఎ; 31-బి; అనే మరో రెండు ఆర్టికల్సును కలిపింది. 1952 లో పాస్ చేయబడ్డ రెండవ రాజ్యాంగ సవరణ జనాభాలోని ప్రతి ఒక 7,50,000 మందికి ఒక సభ్యునికంటే అధికంగా వుండరాదని, తొలగించింది. 1954 లో చేయబడ్డ మూడో సవరణ. జాతీయ ప్రయోజనాల కోసం, ఎంతకాలం కోరితే, అంతకాలం కూ కొన్ని సరుకులను కంట్రోల్ చేసే అధికారం, కేంద్ర ప్రభుత్వానికి యివ్వబడింది. 1955 సంవత్సరంలో, 4 వ ఆర్టికల్ కు సవరణ ఆమోదించబడింది. ప్రజాక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల ఆస్తిని స్వాధీనపరచుకొంటే అట్టి ఆస్తి హక్కుదారులకు యివ్వవలసిన నష్టపరిహారం గూర్చి యుక్తాయుక్త విచారణ చేసేందుకు, ఈ సవరణద్వారా ప్రభుత్వానికి అధికారం యివ్వబడింది. ఇదే సంవత్సరంలో పాస్ కాబడిన మరో సవరణద్వారా, పదాల మార్పుతో రాయబడిన 5 ఆర్టికల్, పాత ఆర్టికల్ కు బదులుగా ఏర్పాటుపరచబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా చేయదలచుకొన్న ఏ రకం వ్యాపార రంగాలలో గుత్తాధిపత్యాన్ని (State trading) కలిగి వుండేందుకు, ఈ సవరణ వీలు కలుగజేసింది. ఈ అంశం ప్రకారమే ప్రభుత్వానికి సాఘీర్ అహమ్మదుకీ జరిగిన దావాలో ప్రభుత్వం ఓడిపోయింది. అందుచేత పార్లమెంటు యీ సవరణను ఆమోదించవలసి వచ్చింది. ఇది సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుయొక్క ప్రభావాన్ని అంతమొందించేందుకై వుద్దేశింపబడింది. పాత ఆర్టికల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఏ వ్యాపారంలోనైనా, గుత్తాధిపత్యాన్ని కలిగివుండేందుకు వీలులేదు. ఎందుచేతంటే, రాజ్యాంగములోని పాత ఆర్టికల్, స్వేచ్ఛా వ్యాపారానికి హామీ నిచ్చింది. కాని. ఈ సవరణద్వారా వ్యాపార రంగంలోని స్వేచ్ఛ అంతమొందింపబడింది.

సంపద. వాణిజ్యం, ఉద్యోగం, వృత్తి యిత్యాది విషయాలలో, రాజ్యాంగంలో పేర్కొనబడిన మూలసూత్రాలు యథాతథంగా అమలుపరచబడాలనీ; మొట్టమొదటిసారిగా భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పునరుద్ధరింపబడాలని అంటూ, తమ పార్టీ పోరాడి చేస్తుందనీ, స్వతంత్రపార్టీ నాయకులైన రాజాజీ, రంగాలు అంటున్నారు. రాజ్యాంగంలోని 31 వ ఆర్టికల్ ప్రకారం ఆస్తి సంపాదన విషయంలో చట్టంద్వారా నిర్ణయింపబడిన నష్టపరిహారం సమర్థనీయంగా వుండవలెనని. దాని తరువాత చేయబడిన సవరణలు తిరిగి దాన్ని భగ్నం చేశాయనీ, వీరు ప్రచారం చేస్తున్నారు. నవభారత రాజ్యాంగం ఆమోదించిన ప్రగతిశీలమగు కనీస సవరణలను సైతం, వీరు అంగీకరించక స్వేచ్ఛా వ్యాపారాన్ని పునరుద్ధరించాలని ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రధాని శ్రీ నెహ్రూ మాత్రం స్వేచ్ఛా వ్యాపారం పేరిట స్వైర విహారాన్ని తాను సహించనని చెప్పారు.

భారత ప్రజల భవిష్యత్తూ సౌభాగ్యం, నవభారత రాజ్యాంగ చట్టభద్రతపైనా. దాని క్రమాభివృద్ధిపైనా, ఆధారపడి వుంది. రాజ్యాంగం, పౌరులకు హక్కులూ అధికారాలు యివ్వడంతో పాటు విధులనూ బాధ్యతలనూ కూడా వొప్పగించింది. కాబట్టి పౌరుల్ని విజ్ఞానవంతులుగానూ నైతికవంతులుగానూ తీర్చిదిద్దే బాధ్యత. ప్రభుత్వంపైనా, పబ్లిక్ సంస్థలపైనా ప్రధానంగా ఆధారపడివుంది. భారతదేశంలోని సగం జనాభాకి—17 కోట్లమందికి, వయోజన వోటింగు హక్కు యివ్వబడింది. ఇంత భారీయెత్తున, స్వాతంత్ర్యం వొచ్చిన సమయంలోనే, ఏ దేశమూ తన ప్రజలకి యీహక్కును యివ్వలేదు. అయితే, యీ హక్కును సద్వినియోగం చేయడానికి తగినంతమైన విజ్ఞాన వికాసాలు, దేశంలోని అత్యధిక సామాన్య జనానీకానికి యింకా అమరలేదు. లేమితో, నిరక్షరాస్యతతో వారు యింకా సతమతమవుతూనే వున్నారు. మనకి స్వరాజ్యం వచ్చినా, సురాజ్యం రాలేదు. ఈ మహోత్కృష్ట లక్ష్యసాధనకు. భారతప్రజలూ, ప్రభుత్వమూ యింకా తీవ్రతరమగు కృషి సాధించవలసి వుంది.

వయోజన వోటింగుపద్ధతి, ఆ పద్ధతిమీద ఎన్నికొనబడు శాసన సభ్యులు, కేంద్రరాష్ట్రాలలో, బాధ్యతాయుత ప్రభుత్వాలూ, సహేతుకమగు వ్యక్తిస్వేచ్ఛ, ప్రాథమిక హక్కులూ—యివి మన రాజ్యాంగానికి ప్రధాన పునాదులు. ఇట్టి పునాదులపై నిర్మింపబడిన ప్రజాస్వామిక భారతరాజ్యాంగాన్ని, భద్రపరచి, పరిరక్షించవలసిన బరువు బాధ్యతలు భారతపౌరుని భుజస్కంధాలపై వున్నాయి. ఎందుచేతంటే, ప్రజా పౌరహక్కుల రక్షణకి, రాజ్యాంగ చట్టమే, మూలకందం. దేశమంతటి, న్యాయస్థానాలు, శాసనసభలు, రాజ్యాంగ మూలసూత్రాలు సక్రమంగా అనుసరించబడి, అమలుపరచబడుతున్నవో లేదో పరిశీలిస్తూనే వుంటాయి. అయితే, ఎవరైనా వ్యక్తిగాని, సంస్థగాని, తమ, తమ హక్కు రాజ్యాంగ మూలసూత్రోల్లంఘనం జరగడంద్వారా, నష్టపడి కోర్టుకి వెళ్ళినప్పుడే, కోర్టులు కలుగజేసుకొంటాయి. అంతదాకా, నిమ్మకు నీరెత్తినట్లు కోర్టులు కిమ్మనకుండా వుంటాయి కాబట్టి, రాజ్యాంగచట్టానికి నిరంతర రక్షణ పౌరుని అప్రమత్తతయే. కోర్టులు, శాసనసభలు, యిత్యాదులతోపాటు, పౌరుడుకూడా నిరంతర జాగరూకతతో వ్యవహరించాలి. "నిరంతర జాగరూకతయే స్వాతంత్ర్యానికి చెల్లించవలసిన మూల్యం" అని సుప్రసిద్ధ గ్రీక్ రాజనీతిశాస్త్రి, పెరిక్లస్ చెప్పిందాన్ని పౌరుడు రేయింబగలూ తనదృష్టిపథంలో వుంచుకోవాలి. రాజ్యాంగచట్ట మూలసూత్రోల్లంఘనం జరిగినప్పుడు, పత్రికలు, సభలు, సమావేశాలు, బహిరంగప్రదర్శనలవంటి చట్టబద్ధముగ ఆందోళనద్వారా అట్టి ఉల్లంఘనాన్ని శాసనసభల, ప్రభుత్వపు దృష్టికి తీసుకొనిరావాలి. అప్పటికీ ఫలితం లేకపోతే, కోర్టుకు వెళ్ళటానికైనా సంసిద్ధమవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే, ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రవర్తించేటట్లూ, రాజ్యాంగం సక్రమంగా అమలుజేయబడేటట్లూ చూడడం పౌరునిమీదనే ప్రధానంగా ఆధారపడివుంది. చట్టబద్ధమైన పరిపాలనకానికి, రాజ్యాంగ విరుద్ధమైన ప్రభుత్వ నిరంకుశ ప్రవర్తనకి వ్యతిరేకంగా జాగ్రత్త పడడమే ప్రతిపౌరుని పవిత్ర విధ్యుక్త ధర్మం.

నీరు పల్లమెరుగు....!

శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం

"భవాని ఉత్తరం వ్రాసింది." అంటూ ఇన్లాండ్ కవరు పట్టుకు వచ్చింది అనసూయ. అప్పుడే కోర్టునుంచి వచ్చిన (శివరాము)కృష్ణ కోటూ, టై విప్పుతూ, "ఏమని?" అన్నాడు. "చదవండి" అని ఉత్తరం టేబిలుమీద పెట్టి వెళ్ళబోతున్న భార్యను "ఉత్తరం నీకా నాకా?" అని ప్రశ్నించాడు. "ఇద్దరికీ అనుకోండి!...ఏమైతేనేం, అయినవాళ్లు కాకుండా పోతారా? మీరెన్నైనా చెప్పండి, భవాని నాకు నచ్చింది...ఈ ఉత్తరం చదవండి తెలుస్తుంది ఆ అమ్మాయి మంచితనం!...మీరనే చదువుకున్న గర్వం ఎక్కడా లేదు! ఊరికే ఏదేదో అంటారు!" అని లోనికి వెళ్ళింది అనసూయ.

ఆమె కాఫీ తెచ్చేలోగా ఉత్తరం సావధానంగా చదివాడు కృష్ణ. ఎం. ఎస్‌సి. చదువుకుని హైదరాబాదులో లెక్చరరు ఉద్యోగం చేస్తున్న భవాని తెలుగులో, ముద్దులొలికే ముత్యాల వ్రాతలో, అనసూయమీద ఆప్యాయతని ఒలకబోయటమా!...పోతే, ఉత్తరంలో ఎక్కడా, చిట్టచివరకూడా తన మాటే లేదు! 'బావకు నమస్కారాలు...బావను అడిగినట్లు చెప్పండి' అలాంటి వాక్యం ఒకటి లాంఛనప్రాయంగాకూడా ఎక్కడా వ్రాయలేదు! ఈ ఉత్తరం ఇద్దరికీ వ్రాసినట్లెలా అవుతుంది? భవాని తనకు మేనమామ కూతురు; అనసూయకు ఏమీ కాదు! నాలుగేళ్ళనాడు తను భవానిని వివాహం చేసుకోకపోవటంతో రాకపోకలు, ఉత్తర ప్రత్యుత్తరాలు నిలిచిపోయాయి. ఇన్నాళ్ళకు, పదిహేను రోజుల క్రితం హైదరాబాదు విడిచి భవాని, అత్తయ్య అనుకోకుండా తన యింటికి రావటం ఆశ్చర్యమే కలిగించింది...'నువ్వు చేసుకోకపోతేనేం? చదువుకుని హాయిగా ఉద్యోగం చేస్తున్న నాకేం లోటులేదని' తెలియబరచటానికి భవాని అలా వచ్చిందో, లేక చేసుకున్న అనసూయలో వంకలు వెదికి వెక్కిరించటానికే వచ్చిందో అనుకున్నాడు!...తల్లీ కూతుళ్ళు చెప్పిన కారణంమాత్రం — హైదరాబాదుకు రాత్రిళ్లు ప్రయాణంచేసే రైళ్ళు వర్షాకాలం అని రద్దుచేశారట; ముందురోజు సాయంత్రం కర్నూలు చేరుకుని, ప్రొద్దుట మొదటిబండికే హైదరాబాదువెళ్తే సౌకర్యంగా వుంటుందని వాళ్ళు వచ్చారట. ఆ విధంగా, కర్నూలులో ప్రాక్టీసు పెట్టిన కృష్ణను ఎన్నాళ్ళకో చూచి వెళ్ళటానికి సందర్భం కలిగిందట!...

బాగుంది! వాళ్ళకు లేకపోతే తనకేం అభ్యంతరం? అనుకున్నాడు కృష్ణ. ఏమైనా చిన్ననాటి భవాని, ఎమ్. ఎస్‌సి. భవానిగా మారిన తర్వాత ఎలావుందో చూడాలన్న కుతూహలమూ తీరింది...చమత్కారం, చొరవ, కలుపుగోలుతనం పూర్వంలేని గుణాలు భవానిలో యిప్పుడు జిగేల్ మనిపించటమేకాదు, ఆమె మాటల్లో చూపుల్లో తనని, ద్వేషిస్తున్నట్లు వున్నాయని అనుమానమూ కలిగింది!...పూర్వం, అంటే భవాని హైస్కూల్లో, తరువాత కాలేజీలో, చదివేరోజుల్లో ఒకసారి వాళ్ల ఊరువెళ్లాడు—అప్పుడు భవానికి అసలు మాటలు రావేమో అనిపించేటంత వల్లమాలిన సిగ్గుతో తప్పించుకుని పారిపోయేది. ఉన్న వారం రోజులూ ఆ అమ్మాయితో చనువుగా మాట్లాడాలని ఎన్ని ప్రయత్నాలోచేసి చివరకు ఒక్కసారే కృతార్థుడయ్యాడు — "ఏమిటే, మాట్లాడవే మాట్లాడవే?...పారిపోతావే!...పెళ్ళిచేసుకుంటావటే?...వుండు, నిన్నే పెళ్ళి చేసుకుని అప్పుడు చెబుతాను నీపని!..." ఇవి కృష్ణమాటలు. "పో బావా!...సిగ్గులేకపోతేసరి!...ఊఁ...అప్పుడు చూద్దాంలే!" అని భవాని జవాబులు. "ఏమిటి చూసేది!...అలా అంటే యిప్పుడే పడుతుంది శిక్ష!" అంటూ తను చప్పున ముద్దుపెట్టుకోవటం, వెంటనే "అమ్మా" అని ఆ కొంటెపిల్ల కేక వేసి పారిపోవటం జరిగింది. నిజంగా అత్తయ్యతో చెబుతుందేమోనని గుండె దడదడలాడింది; కాని అలాంటిదేమీ జరగలేదు...ఆ భవాని ఆనర్సు, ఎమ్. ఎస్‌సి., చదువుకోవాలని పట్టుపట్టడం, మేనమామ కట్నం ఇవ్వననటం కారణాలుగా ఆ వివాహం జరగలేదు..."నేను చదివింది బి. ఏ; భవాని ఆనర్సు పూర్తిచెయ్యాలనీ ఎమ్. ఎస్‌సి. కి వెళ్ళాలని పట్టుపట్టుతూంటే, నాకు భార్య కావాలనుకోవటం లేదన్నమాట." అని భవాన్ని తన కక్కరలేదన్నాడు. అదీగాక కృష్ణతండ్రి అప్పటికే కట్నం కావాలని, అయినవాళ్ళూ కానివాళ్ళూ అన్న భేదం లేకుండా సంబంధాలన్నింటినీ 'సమదృష్టి'తో పరిశీలిస్తున్నాడు. పర్యవసానం అనసూయ పదిహేనువేలతో ఆ యింటికి కోడలైంది.

అందువల్ల చదువుకున్న భవాని మారిపోయి వుంటుందనే అనుకున్నాడు కృష్ణ. కాని భవాని స్వయంగా తన యింటికి రావటమేమిటి, వచ్చిన తర్వాత వుండమంటే తీరిగ్గా రెండురోజులు వుండి వెళ్ళటమేమిటి, అనసూయను 'అక్కా' అని పిలవటమేమిటి, అన్నీ ఆశ్చర్యం కలిగించాయి. భవాని సంభాషణలో కొన్ని ధ్వనులు ఒకరకం అనుమానానికి కారణాలయ్యాయి...భవాని చిన్ననాటి సంఘటనను మరచిపోయినట్లు లేదు. బహుశా ఆమెలో కొంత విచారం వుందేమో పెళ్ళి తప్పిపోయినందుకు, అనిపించింది...ఆ ఊహ రావటమే తడవు అది క్రమంగా బలపడిపోయింది కూడా. దానికి ఆధారాలు—భవాని, పిలవకుండానే యిన్నాళ్లకు తనయింటికి రావటం, వచ్చిన తర్వాత చూపిన కలుపుగోలుతనం...భవానికి ఎంత అభిమానం, ప్రేమ లేకపోతే, స్త్రీ సహజమైన స్వాభిమానం అహంకారం అన్న అవధుల్ని దాటి అలా రాగలుగుతుంది! అహంకారం, అందులో చదువుకున్న యువతికి, ఎంత మేర వుంటుందో సులభంగానే ఊహించుకోవచ్చు. దాన్ని జయించి భవాని తన కోసం వచ్చిందంటే, అది జరిగినదానికి ఎంతో పశ్చాత్తాప

వస్తూ వుండాలి!...ఈ కాలేజి ఆడపిల్లలందరూ యింతే. డిగ్రీ వస్తే ఏదో అంత మెక్కి, అపూర్వపురుషుణ్ని అందుకుంటామను కుంటారు. తీరా అది వచ్చిన తర్వాత తెలుస్తుంది. ఎన్నో అవకాశాలు అహంకారంతో తమ దౌర్భాగ్యంవల్ల చేజారిపోయాయో!...అప్పుడు కాని గ్రహించరు చదువూ, ఉద్యోగమూ పరమావధులు కావని!.. భవానిలో యిటువంటి పరివర్తనే వచ్చివుండకపోతే. మళ్ళీ తనని జ్ఞాపకం తెచ్చుకుంటుందా? తన యింటికి వస్తుందా? పైగా చదువుకోని అనసూయ నెంటబెట్టుకొని 'అక్కా' అంటూ తిరుగుతుందా?...మళ్ళీ ఇద్దరూ ఇంచుమించు సమవయస్కులే!...

అయితే భవాని అనసూయపట్ల ఈర్ష్య, అసూయ కొందపైన వ్యక్తం చేయటం లేదేమిటి? పైగా పూసుకు తిరగటం వల్ల లాభమేమిటి? అన్న సందేహం కలిగింది. కృష్ణకు దానికి సమాధానం-మనసులో అలావున్నాయి. బావ పరాయివాడైపోయాడు; యిప్పుడు బావతో సరాగాలాడటం ప్రారంభిస్తే ఏమనుకుంటాడో! ఆ అవమానంవస్తే అనసూయ మళ్ళీ గుమ్మం తొక్కనిస్తుందా! అందువల్ల, తన ప్రేమ నిర్భయంగా ఏదో సాహిత్యరూపంలో ధ్వనిపూర్వకంగా చమత్కారంగా వ్యక్తం చెయ్యగలిగింది భవాని! అందుకే ఈ ఛలోక్తులు! ఆడవాళ్ళు యిటువంటి విషయాల్లో చతురలు. ఇక చదువుకున్న భవానిలో ప్రజ్ఞకు కొదువలేదు! తనకు భవాని యిప్పుడు పూర్తిగా అర్థమౌతోంది అనుకున్నాడు కృష్ణ.

కుర్చీలో నిటారుగా కూర్చుని, టేబిలుమీదవున్న ఉత్తరం మళ్ళీ తీసి పరీక్షించాడు.

ఉత్తరాన్ని జాగ్రత్తగా అనసూయ పేర వ్రాస్తూ, అనసూయకు ఆసక్తివుండే విషయాలతో నింపింది భవాని! అందులో ఎక్కడా బావనుద్దేశించిన వాక్యం లేదు. కాని చివర చిట్టిబాబును గూర్చి వ్రాసిన వాక్యాల్లో ఒక విశేషం వుంది.

"...బాబు మాటలు ఎప్పుడూ జ్ఞాపకం తెచ్చుకుంటూ వుంటాను...నీతో బాగా ఆడుకుంటున్నాడా? నిన్ను అల్లరి పెడుతున్నాడా? బాబుకు నా ముద్దులు..."

చివరి వాక్యంలో 'బాబు'కు బదులు 'బావ' అని వ్రాయటం అబుద్ధిపూర్వకమైన పొరపాటా? లేక మనసులోనుంచి తెలీకుండానే దొడపడిందా? 'బాబు' అంటే 'బావ' అనేగా ఉద్దేశ్యం? లేకపోతే యీ 'పొరపాటు' జాగ్రత్తగా వ్రాసిన ఉత్తరంలో ఎందుకు వస్తుంది? ఈ ఉత్తరం ఎలాగూ అనసూయ తనకు చూపిస్తుందని భవానికి తెలుసు; అందులో వ్రాసిన ఉలెన్ వగ్గో. మైనా చూపించి తీరుతుంది! అంతమాత్రం 'గ్యారంటీ' కూడా వుంది ఆ ఉత్తరంలో!.

కృష్ణ ఉత్తరం చూస్తూవుండగానే అనసూయ టిఫిన్ కాఫీ తెచ్చి "అంతేమిటి యింతసేపూ చదువుతూనే వున్నారా ఉత్తరం? ఏమిటీ అంత ఆశ్చర్యం అందులో?" అన్నది.

"ఆశ్చర్యం ఏమీ లేదు!" అంటూ ఉత్తరం మడిచి, టేబిలు మీదికి గిరవాటువేసి లేచాడు కృష్ణ.

"ఆశ్చర్యం కాకపోతే, కాఫీ ముఖం కడుక్కోకుండా అలా కూర్చుండిపోయారేమిటి యింతసేపు?" అన్నదామె.

కృష్ణ బాత్‌రూమువైపు వెళ్ళిపోయాడు.

భర్త టిఫిన్ తీసుకుంటూ వుండగా అనసూయ అన్నది.

"ఉత్తరం చదివారుగా, మరి ఊలు ఎప్పుడు తెచ్చి పెడతారు?"

"ఎందుకూ దండగ! ఎంతసేపూ బాబుకు మాదుకోవటంతో నా వైపు చూట్టానికి తీరటంలేదు నీకు! మళ్ళీ యిదొకటి!"

"చలికాలం వస్తోంది; బాబుకు ఒక స్వెటర్, మఫ్లర్ అల్లుకోవాలి."

"ఏం చేసుకోను? మనదేశం ఇంగ్లండులోగాని, అమెరికాలోగాని లేదుగా! ఇదొక పెద్ద క్రేజ్‌గా తయారైంది...ఇంగ్లీషు, అమెరికన్ ఆడవాళ్లు చేస్తారంటే అది ఆ దేశాల్లో అవసరం; వాళ్ళకు పొదుపూ అవుతుంది. మనకు అనవసరం. అలవాటు లేనివి తయారుచేస్తూ కూర్చోవటం ఎందుకంట! ఎప్పుడైనా కావలిస్తే శుభ్రంగా కొనుక్కోవచ్చు! ఈ కమ్యూనిటీలో స్వెటర్ వాడు కనుకనే చెప్పాను!"

"మీ ఉలెన్ నూల్లు మాటేమిటి?"

"అది దర్జాకోసం! నిజంగా అర్థంలేని క్రేజ్."

"పోనీండి; యింతలో నూరూ వేలూ పెట్టటం పోవటంలేదు గాని, ఆ ఊలుమాత్రం తెచ్చి పెట్టండి."

"చుట్టపుచూపుగా వచ్చి మంచిగొడవే తెచ్చిపెట్టిందే యీ భవాని!"

"భవానిమీద మీకంత కోపం దేనికండీ?...మిమ్మల్ని చేసుకోలేదనేనా?" అన్నది నవ్వుతూ అనసూయ.

"పాపం, చాల పొరపాటు పడుతున్నావ్! ఎం. ఎస్‌సి. చదివింది కాబట్టి ఏదో పెద్ద దేవతలా కనిపిస్తోంది నీకంటికి. మేమంతా కేవలం మానవమాత్రులం. అందుకే ఆ దేవత యింకా సరియైన దేవుడు దొరక్క దేవుళ్ళాడుతూ వుంది."

"అవును, తొందరేం? వచ్చినవాణ్ణే చేసుకుంటుంది!"

"తొందరేం! ఒక జీవితకాలం అంతా నిరీక్షిస్తూ వుండవచ్చు."

"పోనీ మీ రెక్కడైనా చూడండి సంబంధం."

"ఇది మరీ బావుంది! మన్మథుడు కోరుకున్న దానికంటే యింకాకటి కోరికే వరంగావుంది. ఆ ఊలు ఏదో తెచ్చిపెట్టే పేసు తిప్పకంటూ; తర్వాత మన్మథ భవానీ ఏమైనా అవుండీ నాకెందుకు?"

బజారువైపు పనులమీద వెళ్ళాడు కృష్ణ.

వెళ్ళాడే గాని ఊలు కొనాలనిపించలేదు. ఒంటరిగా షికారు వెళ్ళాడు.

బావకు ముద్దులు—అన్న మాట మనస్సులో మెదుల్తూ తియ్యని అనుభవానికి కారణమౌతోంది...నిజమే, కాలేజిల్లో భవాన్ని తను ప్రేమించాడు, భవాని కూడా తన్ను ప్రేమించింది. ఇష్టం లేకపోతే "అమ్మా" అంటూ పారిపోయి తల్లితో చెప్పకుండా ఎందుకు ఊరుకుంటుంది? ఇద్దరికీ అది అనుభవం చాలరోజులు; భవాని చదువు ముఖ్యమని, లేక తనమీద పంతం పెట్టాలని అప్పుడా ధోరణి అవలంబించింది, భవాని పట్టుదలవుంటే మామయ్య కట్నం యిచ్చి

వుంటేవాడు; ఆయనకు సందేహం ఏమీలేదు! ఆ కాలం దాటి పోయినతర్వాతగాని అనుబంధమెటువంటిదో తెలిసిరాలేదు. ఇప్పుడు తెలిసినమాత్రం భవాని ఏం చేస్తుంది? భవాని దురదృష్టవంతురాలు, తనూ దురదృష్టవంతుడే! తన మనస్సేమిటో తనూ తెలుసుకోలేదు! అంత పట్టుదలమీద వివాహం చేసిన తండ్రీ బ్రతుకున్నదేమీ లేదు; ఏదైనా పూర్తిగా గమనకముందే యీ లోకంనుంచి దాటుకున్నాడు...

అసలు వివాహానుబంధం మనస్సుల్నీ, వ్యక్తుల్నీ ముడివేసే బంధం; దానికి భౌతికమైన, శారీరకమైన ఆకర్షణలు, ప్రేరణలు కేవలం సోపానాలుమాత్రమే. అనసూయమీద పెళ్ళయిన క్రొత్తలో తనకెంత మమకారం! అదంతా ఇప్పు డేమైపోయినట్లు? ఇద్దరు పిల్లలు కలగటంలో కల కరిగిపోయింది! పెద్దపిల్ల అమ్మమ్మదగ్గర ఉంచబట్టిగాని లేకపోతే ఇల్లు సాక్షాత్తు నరకమే!...

"ఎప్పుడైనా హైదరాబాదు వస్తే రా నాయనా!" అన్నది అత్తయ్య బెంగపడ్తూ. భవాని తనవోటితో అనవలసినమాట తల్లి ద్వారా అనిపించింది! అవును ఎలా అంటుంది?

తనొకసారి హైదరాబాదు వెళ్ళివస్తే! వెళ్ళితే భవానితో తీరిగ్గా మాట్లాడటానికి, భవాని మనస్సు తెలుసుకోవటానికి అవకాశం వుంటుంది...

తెలుసుకొని ఏం చెయ్యాలి?...ఏం చెయ్యాలి? తెలుసుకోవటం దానికదే సార్థకం...సౌందర్యాన్ని ఆరాధించటం, ప్రేమ అన్న అనుభూతి—ఇవి ఎరుగని జీవితం ఒక ఎడారి; కేవలం శూన్యం! ఏమైనాసరే ఈ సందిగ్ధం తీర్చుకోవాలి; యదార్థమేమిటో తెలుసుకోవాలి! వీలైతే భవానితో హృదయం విప్పి నిష్కల్మషంగా చెబుతాడు—తన ప్రేమ ఎంత ఉదాత్తమైనదో! ప్రేమించుకున్నవాళ్లందరూ పెళ్ళి చేసుకోలేరు; మానవలోక చరిత్రలో ఎక్కడా కనిపించే విషయమే అది; క్రొత్తేమీ కాదు! దాని కెవరేం చెయ్యగలరు? కాని సందిగ్ధావస్థలో సతమతమవటం కన్న ప్రేమికులు ఒకరిహృదయాన్నొకరు తెలుసుకోవటంమంచిది అందులో తప్పులేదు; ఒక సంతృప్తివుంది!...తగని కోరికల బరువుమోసే భవాని హృదయానికి కొంత తేలిక చేకూర్చినట్లవుతుంది. అంతమాత్రం చేయటం అవసరం! భవాని వ్యాఖ్యానమన్నది దిగమింగి తనకోసం ప్రయాణమై వచ్చినపుడు తను వాళ్ళయింటికి వెళ్ళటం, అది తనకు విధాయకమే!...

కృష్ణ ఇల్లుచేరగానే అనసూయ "టిక్కెట్లు తెచ్చారా?" అని ప్రశ్నించింది.

"లేదు, మంచిది దొరకలేదు...అయినా తెలుసుకోగానే చెప్తాలే! నాలుగురోజులు ఆలస్యం అయితే ఏం పోతుంది? నేను ఎల్లుండి కోర్టుపనిమీద హైదరాబాదు వెళ్ళవలసి ఉంటుందని వెంకట్రామయ్యగారు క్లబ్బులో కనిపించి అన్నారు. అలా వెళ్లేటట్లయితే అక్కడనుంచే తెప్పించవచ్చు."

"అయితే భవానికూడా సమాచారం ఇస్తుంది లెండి; భలే తిరిగింది మీ ప్రయాణం!"

"ఏం! చాలా సంతోషిస్తున్నావే? హైదరాబాదుకు వెళ్తున్నాను గాని, భవానిని చూడటానికి కాదుగా!"

"ఇక చాలెండి!...సరాసరి వాళ్లింటికే వెళ్లండి!...ఒక వేళ మీ పనులు అలా వీలుపడకపోతే. తప్పకుండా తీరిక చేసుకొని వాళ్లనొకసారి మాట్లాడించి రావాలండి! వాళ్లు మనింటికి వచ్చినప్పుడు మనమూ వెళ్ళటం బావుంటుంది...మీ తీరు హెచ్చులుపోవటం మేం బాగులేదు!" అన్నది మందలింపుగా అనసూయ.

"అబ్బ! అన్నిబాగోగులూ నీకే తెలిసినట్లు మాట్లాడుతావే!" అన్నాడు కృష్ణ.

* * *

కృష్ణ మనస్సు ఉవ్విళ్ళూరుతోంది. ఎన్నోరకాలైన సంభావనలు—తనకూ భవానికీ—హృదయాలు విప్పిచెప్పుకునే మాటలు...అందులో విషాదం లిప్తమై, గంభీరమూ ఉదాత్తమూ అయిన పరస్పర సాన్నిహిత్యభావం...సంఘం యిద్దరిమధ్యా తెచ్చిపెట్టిన కృత్రిమమైన ఎడబాటు......ఆ అనుభూతిని ఎన్నో విధాల ఊహించుకొని హృదయంలో యిముడ్చుకోలేక, పిచ్చిగా యిటు అటూ తిరుగుతున్నాడు, ఆలస్యంచేస్తున్న రైలుకోసం ఎదురుచూస్తూ కృష్ణ...అరగంట ఆలస్యం అరయుగాలుగా వుంది...

"బావా!" అంటుంది భవాని దీనంగా, ఆర్ద్రంగా, తనకుండె చీలుతున్నట్టు..."ఏంచెయ్యను, భవానీ! ఇది విధి!"...బహుశా తను ఆమె హస్తాన్ని ప్రేమతో స్పృశిస్తాడు; గాజుల్ని సవరిస్తాడు; అందులో [illegible] ఏమీలేదు!...అలా కాదు—భవాని కన్నీళ్లు చూడలేక ఆమె చెంపల్ని మృదువుగా తాకుతాడు; ముత్యాలవంటి అశ్రువుల్ని చెంగుకొసతో సంగ్రహిస్తాడు!...

"ఈ సంఘాన్ని, యీ లోకాన్ని వదిలి దూరంగా ఎక్కడికైనా వెళ్లిపోదాం బావా!.." అంటుంది భవాని. "పిచ్చి భవానీ! ఎక్కడికి వెళ్తాం చెప్పు? లోకం మనల్ని అంత సులభంగా వదిలిపెడుతుందా? భ్రమ! గుమ్మెత్తిపోస్తుంది...వెంటాడుతుంది..."—సెంట్రలు గవర్నమెంటు చేసిన చట్టం వుండనేవుంది; ఎక్కడికి తప్పించుకొనిపోగలం?...

"ఆంధ్ర వారపత్రిక, సార్" అన్నాడు పత్రికలమ్మే పిల్లవాడు. కృష్ణ వాడివైపు కోపంగా చూసి "వద్దు" అన్నాడు...వాడు వెళ్ళగానే పశ్చాత్తాపంతో 'నిజమే. ఏదైనా పుస్తకం వుంటే బావుంటుంది!' అనిపించి బుక్‌స్టాలువైపు వెళ్ళాడు. కాని నచ్చిన పుస్తకమేదీ దొరకలేదు...

"ప్రయాణంమీద వచ్చినట్లున్నారు? ఎందాక? హైదరాబాదేనా?" అప్పుడే ప్లాట్‌ఫారంమీద ప్రవేశించిన—సుబ్బారావు పలకరించాడు

"అవును."

"ఏమిటి విశేషం? కోర్టుపనిమీదనా?"

"కాదు! పర్సనల్...అంటే ఏమీలేదు, మా అత్తయ్యగారు జబ్బుచేసిందట; వెళ్లొకసారి చూచి వద్దామని..."

"అంటే మేనత్తేనా?"

ఒక్క క్షణం సందేహించి "అవును" అన్నాడు కృష్ణ. మరి మేనమామ భార్య మేనత్త కాకపోతుందా?

సుబ్బారావు ప్రారంభించిన బాతాఖానీ, రాత్రి ఎనిమిదింటికి కాఫీకూడా సిపర్ వచ్చేదాకా ఎక్కడా ఆగలేదు.

"ఇంకా నయం, కోర్టుపని అని అప్పుడే చెప్పలేదు; తన వెంట రమ్మని పీడించేవాడు" అనుకుంటూ గొప్పా చేసుకుని బయలుదేరాడు కృష్ణ, భవాని అడ్రెసు వెతుక్కుంటూ...

భోజనం చేసి గదిలో కూర్చున్న తర్వాత భవాని అడిగింది: "ఏం బావా! ఒక్కడివే వచ్చావు; అనసూయను కూడా తీసుకు రాలేకపోయావా?" ...అక్కయ్య అనకుండా, అనసూయ అంటోంది భవాని!

"రెండు రోజుల పనిమీద వచ్చాను, ఎలా వుంటోంది చెప్పు?...నువ్వు వ్రాసిన ఉత్తరం మొన్నటి రోజు చేరింది, చూశాను..." అర్థాంతరంగా అందించాడు.

"బాబు ఏం చేస్తున్నాడు? బాగా అల్లరి చేస్తున్నాడా?" అన్నది సుముఖంగా చిరునవ్వుతో భవాని.

"మొత్తానికి నీకు చాలా ఫేవరిట్ అయినట్లున్నాడు...అన్సూయ కంటే!"

"అవును ఫేవరిటే మరి!...ఎంతో కూడదా?...పోనీ వాడ్నైనా వెంట తీసుకురాకపోయావా! ఎంతో ముద్దుగా వుంటాడు వాడిదగ్గర...మళ్ళీ నువ్వొచ్చేప్పుడు అప్పజెప్పేదాన్ని."

"వాడు అలా వస్తాడా? మళ్ళీ నువ్వే ఎప్పుడో ఒకసారి వాణ్ణి చూడటానికి రావాల్సిందే!"

"అంటే వాళ్ళ నాన్నబుద్ధి వచ్చిందన్నమాట వాడికి!...ఇంకా తల్లిపోలిక కాబోలు అనుకుంటున్నా!"

"బహుశా అందులో కొన్ని నీ పోలికలూ.."

"ఏం? నా మంచితనం ఎవరికైనా రావలసిన గుణమే! నేను మంచిదాన్ని కాబట్టే మళ్ళీ మీ యింటికి రావటం జరిగింది..."

"నిను కాదనటం లేదు భవానీ!...అందుకనే నేనూ యిలా రావటం..."

"పోనీ బావా! గతాన్ని మరచిపోదాం...All's well that ends well అంటారు."

* * *

ప్రొద్దున తొమ్మిదిన్నరకు భవాని కాలేజీకి వెళ్ళిపోయింది. సాయంత్రం అయిదింటికిగాని తిరిగిరాదు. అత్తయ్యతో కాసేపు మాట్లాడి, పన్నెండుకు భోజనం చేసి బయలుదేరాడు కృష్ణ. 'కోర్టు పనిమీద వచ్చాన'ని పగలంతా ఇంట్లోనే కూర్చుంటే ఏం బావుంటుంది?

బుక్ షాపుకు వెళ్ళి ఒక ఇంగ్లీషు నవలకొని, పబ్లిక్ గార్డెన్స్‌లో ఒకమూల చెట్లకింద చల్లగావున్న ఏకాంతప్రదేశాన్ని చేరుకొన్నాడు.

పుస్తకం చదివే నిలకడ మనస్సుకు లేకపోవటంతో, వెల్లకిలా పడుకుని ఊహల్లో తేలిపోతున్నాడు...రాత్రి భవాని అన్నట్లు భవానిలో మంచితనం వుంది. ఆ మంచితనం భవాని చదువుకూ, అందానికీ పదిరెట్లు వన్నె. భవానినే వివాహమాడి వుంటే జీవితం ఎంత స్వర్గధామంగా వుండేది!...తను హైకోర్టులో ప్రాక్టీసు, భవాని కాలేజీలో ఉద్యోగం చేస్తూ, విశాలంగా కారు, బంగళా, స్నేహితులు అంతా హైదరాబాదు వాతావరణానికి తగినట్లు అమరివుండేది!... సెలవురోజుల్లో, తీరిక సమయాల్లో ఇలా ఉద్యానవనాల్లో, ఉస్మాన్‌సాగర తోటల్లో, పచ్చికమీద, చెట్లనీడ, భవానితో...చీకూచింతా లేకుండా.. జీవితం సౌందర్యారాధనకు, సౌఖ్యపానానికి అంకితమై మధుర మంజుల కావ్యంలా సాగిపోయేది!...ఒక్క పొరపాటు...తనలోని మూర్ఖత్వానికి, తండ్రి పంతానికి తను అప్పట్లో లొంగిపోవటం...అంతటితో దగ్గరగా వచ్చి పెదవుల్ని స్పృశింపబోతున్న అమృతపాత్ర దూరంగా ఎక్కడికో గిరవాటు! ఇప్పుడిక తను చెయ్యగలిగిందేమిటి?

భవానితో సంబంధం, అది శాశ్వతమైనది ఎన్ని పొరపాటు జరిగినా! అది సర్వనిగూఢం కాని పవిత్ర ప్రణయబంధం; అలా వుండిపోతుంది. అది అంతరాంతరాలలో నిండిన ఒక భావం; దానికి వసిలిపోవటమంటూ వుండదు; ఫలించటమూ వుండదు! భవానికి తన కొడుకుమీద మమకారం...కొద్ది పెద్దవాడైన తర్వాత వాణ్ణి భవానికి అప్పజెప్పటానికి తనకేం అభ్యంతరం లేదు! ఇద్దరికీ ప్రేమ అనేది ఊహామాత్రమే; కథల్లో కావ్యాల్లో; వాళ్ళ జీవితంలో ప్రవేశించి ప్రేమ తన యదార్థాన్ని రుజువు చేసుకుంటున్నది!

సాయంత్రం నాలుగ్గంటలకే ఇంటివైపు బయలుదేరాడు కృష్ణ. వచ్చేటప్పటికి తను ప్రసన్నంగా వుండాలి. తర్వాత 'బజారుకు వెళ్దా'మంటూ చెప్పి భవానిని ఏదైనా సినిమాకు తీసుకెళ్ళిపోయి, సావకాశంగా తన హృదయంలో దాచుకున్న రహస్యాన్ని చెప్పించాలి...

వెళ్ళగానే అత్తయ్య టిఫిను కాఫీ యిచ్చింది..."భవాని ఏ వేళకు వస్తుందో, కాలేజీలో మీటింగో ఏదో వుంటే అలస్యం అవుతుంది, నువ్వు తినేయి నాయనా" అన్నదామె...అయినా దగ్గినా భవాని జాడలేదు..."బజారుకు వెళ్ళి రావాలన్నావు, వెళ్ళరాదా?" అంటోంది అత్తయ్య ముందు గదిలోకి వచ్చి...ఒంటరిగా, భవానికోసమేనంటూ అలా కూర్చోవటం బాగులేదని కృష్ణ యింటినుంచి బయలుదేరి, సుల్తాన్‌బజారువైపు నడిచాడు...

కొన్ని షాపులు తిరిగి. చౌరస్తాలో మనుష్యుల్ని చూస్తూ కొంతసేపు నిలబడి, మళ్ళీ ఎనిమిది గంటలకు యిల్లు చేరుకున్నాడు. ఇంటిముందు ఫియట్ కారొకటి నిలబడివుంది క్రింది భాగంలో వున్న వాళ్ళకోసం ఎవరో వచ్చారు కాబోలు అనుకుంటూ మెట్లు గదిని సమీపించేటప్పటికి. ఒక యువకుడూ అతనివెనుక భవానీ, ఏదో మాట్లాడుతూ నవ్వుతూ మెట్లుదిగి వస్తున్నారు. కృష్ణ అప్రయత్నంగా ఓటాలున ఒక ప్రక్కకు తప్పుకున్నాడు వాళ్ళకు కనిపించకుండా.

భవాని చక్కగా అలంకరించుకొని రతీదేవిలా వుంది. కృష్ణ ఆశ్చర్యంగా ఆమెను చూస్తూ వుండగానే, ఆమె కారులో ముందు సీటులో కూర్చోవటం, యువకుడు ఆమె ప్రక్కన కూర్చుని డ్రైవ్ చేసుకుని వెళ్ళిపోవటమూ జరిగింది.

కృష్ణను పాదాలక్రింద భూమి జారిపోయినట్లయింది. కోపం వచ్చింది; అనుమానం కలిగింది...'ఏమిటి ప్రవర్తన? ఈ ఆటలు?'

అనుకుంటూ మెట్లెక్కి పైకి వెళ్ళాడు. వెళ్ళి వరండాలో కుర్చీలో కూలబడ్డాడు.

తర్వాత పావుగంటకుగాని అత్తయ్య, కృష్ణ వచ్చి వరండాలో కూర్చున్నాడని గమనించలేదు.

"ఎప్పుడొచ్చావ్ రామం? లేపాయనా, వడ్డిస్తాను!" అన్నదామె. కృష్ణను చిన్నతనంనుంచీ వాళ్లు 'రామం' అని పిలిచేవాళ్ళు!

"భవాని రానేలేదా?" అన్నాడు తనకేమీ తెలియనట్లు; ఆమె కెంత తెలుసో పరీక్షించాలన్న కుతూహలంతో.

"మధ్యాహ్నం వెళ్లిన కాన్సేటికి వచ్చింది...ఇవ్వాళ వాళ్ల కాలేజి లెక్చరరుగారి యింట్లో వాళ్ల అబ్బాయి పుట్టినరోజు పండుగ, విందుకురమ్మని యిందాక కారు పంపితే వెళ్ళింది...చాల మంచి కుటుంబం, మనవాళ్ళే..."

"అలాగా! వాళ్ల ఆడవాళ్లొచ్చి తీసుకువెళ్లారు కాబోలు."

"బావుంది, ఆడవాళ్లువస్తే అక్కడ ఏర్పాట్లెవరు చూస్తారు? వాళ్లు నిన్న వచ్చి పిలిచిపోయారు. నేనూ వెళ్దామనే అనుకున్నాను. నువ్వు ఊరినుంచి వచ్చావుగా, అందుకని అమ్మాయిని వెళ్ళి రమ్మన్నాను. లెక్చరరుగారి తమ్ముడు వచ్చి తీసుకెళ్ళాడు. నువ్వులేచి భోంచెయ్యి."

కృష్ణ ఎంగిలిపడి చెయ్యి కడుక్కొనివచ్చి మళ్లీ వరండాలో కూర్చున్నాడు...

ఆ యువకుడి నవ్వులో కలిసిపోయిన భవాని నవ్వు అతని చెవుల్లో ప్రతిధ్వనిస్తూనేవుంది! తను ఊహించిన పరిస్థితి వేరు, అక్కడ యథార్థ స్థితి వేరు! ఎంత తెలివితక్కువతనంతో బాధపడ్డాడు!...కాని తన ఊహలో అసంబద్ధం ఏమీ లేదు. తనకు తెలిసినమేర ఊహ సరిగానే వుంది; పోతే తనకు తెలీని విషయంకూడా అందులో వుంది. అంటే విషయం సంపూర్ణంగా తెలీలేదు, అంతే!

కాలేజీలో అరటిపండు చదువుకుని, లోకంలో ఒంటరిగా తిరిగాక కూడా భవాని. భవానిగానే ఎక్కడైనా వుంటుందా...తనకోసం తపస్సు చేస్తున్న ముగ్ధ, చదువుకల్ల బుద్ధి తెలివి వికసించినా హృదయ సౌందర్యం కోల్పోకుండా తనకోసమే దాన్ని రహస్యంగా దాచి వుంచుకొన్న మనోజ్ఞ పుష్పం, భవాని తన ప్రణయవతి. అనుకున్నాడు కాని అదెలా సాధ్యం?...పరిసరాలు, సంఘం, చుట్టూవున్న వ్యక్తులు...భవానిలోని నిష్కృహా, నిర్వేదం, బాలభిన్నంతన కోరికలూ, అవన్నీ యీ విధంగా పరిణామం చెందాయి కాబోలి గాని!

అంతేకాదు! సందేహం ఒకటి వుందిగా! 'బావ యింకా రైనా పెళ్లి చేసుకోని కులకటం లేదూ? నేనుమాత్రం మరొకరితో స్నేహం చేస్తే తప్పేమిటి?'—స్నేహం!...అది మొదట్లో సామీప్యం; తర్వాత చనువు; ఆ చనువు తీరా పతనానికి సర్వనాశానికి తీస్తే కాని తెలీదు...యీ విచిత్రమైన వాదంవల్ల కలిగే ఫలితం! లేకపోతే నవ్వుతూ, కారులో వాడి ప్రక్కన కూర్చుని వెళ్లటమేమిటి? వెనుక సీటులో కూర్చోవచ్చుగా గాని! ఇంతకూ ఉద్యోగరీత్యా పరిచయమైన వ్యక్తి అతడు; అతనితమ్ముడితో యింత చనువు దేనికి?

కృష్ణ వెళ్లి పడుకున్నాడు. నిద్రరాలేదు...భవాని రాలేదు, యింకా ఏం చేస్తూవుందో! పెద్దవాళ్ల యింట్లోవుంటే లాభం ఏమిటి?...బావ వచ్చాడే, ఏమనుకుంటాడో అన్న జంకు లేకుండా భవాని యిలా ప్రవర్తిస్తోందే, యిక మామూలుగా భవానికి యీ ఊళ్లో హద్దులేమిటి? తన వెంట చూడటం లేదన్న ధీమా, తల్లికి లేని కారణాలు కల్పించి చెప్పి సులువుగా మోసం చెయ్యగలిగిన ప్రజ్ఞ వున్న భవానికి అడ్డేమిటి?

తొమ్మిదిన్నరకు భవాని తిరిగివచ్చింది కారులో...

"బావ భోంచేశాడా అమ్మా?" అని అడుగుతోంది...ఒకవేళ తను ఏమనుకుంటాడో అన్న సందేహం వుండే వుంది, పాపం!

"ఆఁ."

"అప్పుడే పడుకున్నాడేమిటి?"

"పగలు తిరిగి తిరిగి వచ్చాడేమో, నిద్ర వచ్చినట్లుంది!"

కృష్ణ యీ సంభాషణ వింటూ నిద్రపోతున్నట్లు నటించాడు, మాట్లాడదలుచుకోలేదు.

* * *

తెల్లవారింది. శనివారం. 'ఇంటికి వెళ్ళిపోదామా' అనిపించింది కృష్ణకు. కాని యింతదూరం వచ్చినతర్వాత యీ సంగతేమిటో పూర్తిగా తేల్చుకుని వెళ్లటమే మంచి దనుకున్నాడు. రాత్రిసంఘటన జ్ఞాపకం రావటంతో భవానిని తను పెళ్లి చేసుకోకపోవటం మంచిదయిందని తోచింది. చదువుకున్న యువతి తప్పకుండా ఉద్యోగం చేస్తానంటుంది; ఉద్యోగంచేసే యువతి భార్యకాక యిలాగే తయారవుతుంది. 'ఫలానావాడిభార్య' అని అందరూ వ్రేలెత్తి చూపుతూవుంటే భరించలేక తలదించుకోవలసి వస్తుంది...అందులో భవాన్ని శాపంపెడితే తన కెక్కడది?... అసలు భవాని మనస్తత్వంలో నైపుణ్యం వుంది! లేకపోతే తనను ప్రేమించి, తీరా పెళ్లిప్రసక్తి వచ్చేసరికి చదువుకుంటానని మొండిపట్టు పట్టటమేమిటి? అలా నన్ను వదిలిపెట్టుకున్న తర్వాత మళ్లీ తనమీద ఆసక్తి, అర్థాలు వచ్చేటట్లు మాటలూ, ఉత్తరాలూ!...ఏమిటిదంతా, కేవలం చాపల్యం కాకపోతే! భవాని అంటే ఒక తేలిక అభిప్రాయం ఏర్పరచుకున్నాడు కృష్ణ.

"ఏం భవానీ! నిన్న టెన్నీసు దగ్గర నిన్ను చూసినట్లు లేదే!" అన్నాడు కాఫీ తీసుకుంటూ.

"కాలేజినుంచి వచ్చేప్పటికే ఆలస్యమైంది. తర్వాత మా కెమిస్ట్రీ ప్రొఫెసరుగారింట్లో అబ్బాయి పుట్టినరోజు విందుకు వెళ్లాను..."

"అవునూయి ఏదో ఊరూ అదీ చూపాలన్నది; నువ్వువస్తే సాయంత్రం బజారు వెళ్దామనుకున్నాను."

"అలాగే, సాయంత్రం నేను కాలేజినుంచి రాగానే వెళ్దాం. ఇవ్వాళ తొందరగానే వచ్చేస్తాను." అన్నది భవాని.

సాయంత్రం ప్రోగ్రాం ఏమిటో తీరికగా ఆలోచించుకున్నాడు కృష్ణ. ఆ రోజు మ్యాటినీషోలో మధ్యాహ్నమంతా గడిపి ఎలాగైనా భవాన్ని సినిమాకు తీసుకువెళ్లాలి...ఆ మాట ముందుగా

చదివితే అత్తయ్య కూడా ప్రయాణమౌతుంది; అదో చిక్కు! అందువల్ల బజారుకు వెళ్ళినతర్వాతే ఆ విషయం కదపాలి......

అంతా కృష్ణ అనుకున్నట్లే జరిగింది...ఊలు అవి కొన్న తర్వాత అరగంటలవుతూండగా యిద్దరూ ఒక రెస్టారెంటులో ప్రవేశించారు. ఐస్‌క్రీం తింటూ కృష్ణ, "భవానీ, సినిమాకు వెళ్దామా? ప్రక్కనున్న థియేటర్లో క్రొత్తతెలుగు సినిమా వచ్చినట్లుందే!" అన్నాడు.

"భూకైలాస్.. వెళ్దామా...సరే!" అన్నది భవాని.

అంత సులువుగా భవాని అంగీకరిస్తుందనుకోలేదు కృష్ణ. 'ఎలాగ? అమ్మతో చెప్పలేదే!' అని అంటుందేమో! లేకపోతే, 'ఏం సినిమా? తిలకొస్తే, వద్దులే!' అని అభ్యంతరం చెబుతుందనీ, బలవంతపెట్టవలసి వస్తుందని ఊహించాడు. కాని భవానికి అలాంటి జంకుగొంకులు ఏవీ ఉన్నట్లు లేవు! నిన్నరాత్రి వచ్చిన ఆ యువకుడితోనూ, స్నేహితులతోనూ యిలాగే సినిమాకు తల్లితో చెప్పకుండా వెళ్ళటం బాగా అలవాటున్నట్టుంది భవానికి!......

థియేటర్లో చాలసార్లు భవాన్ని మాటల్లోకి దింపాలని ప్రయత్నం చేశాడు కృష్ణ. కాని భవాని 'సినిమా చూద్దాం!' అని వారించటంతో లాభంలేకపోయింది.

అసలు యీ మన సత్వపు స్త్రీలకు మాటల్లో ఏంపని? కావలసినవి అనుభవాలే! అనుకున్నాడు కృష్ణ. మెల్లగా తనచేయి భవాని చేతిని స్పృశించేలా చేశాడు; కాని భవానిలో ఏవిధమైన చలనమూ లేదు. తర్వాత మెల్లిదిగా తనభుజం ఆమెభుజాన్ని తాకేటంత మేర ఆమెవైపు ఒరిగాడు. భవాని క్షణం అలానేవుండి అటువైపుకు ఒరిగి తప్పుకుంది...మళ్ళీ ఆమె యిటువైపు కదుల్తుందేమో నని నిరీక్షించాడు కృష్ణ. కాని లాభంలేకపోయింది.

సినిమా వదలిపెట్టిన తర్వాత భవాని, "టాక్సీలో వెళ్ళిపోదాం, తొందరగా వెళ్ళవచ్చు" అన్నది..."దారికి వస్తోంది; నేను పట్టి వత్తి మొహాన్ని కొట్టకపోతే ఏదో మాట్లాడాలి, ఒకళ్ళభావాలొకళ్ళతో చెప్పుకోవాలి అనుకున్నానుగాని, యిందులో మాటలు నిజంగా అవసరమే! తీరిగాలే మాట్లాడుకోవాలి!" అనుకొని ఒక నిశ్చయానికి వచ్చాడు కృష్ణ...టాక్సీలో భవాన్ని స్పృశిస్తూ ప్రక్కనకూర్చున్నాడు గాని ఏం చెయ్యటానికీ సాహసం చాల్లేదు; పదినిముషాల్లో టాక్సీ యిలు చేరుకోవటంతో టైమూ చాల్లేదు.

ఇద్దరూ భోజనానికి కూర్చున్నారు.

"ఎలావుంది బావా సినిమా? కథ చాల బాగుంది!" అన్నది భవాని

"రావణున్ని అమాయకుణ్ణిచేసి మోసం చేశారు దేవతలు; పాపం రెండుసార్లూ దగాపడ్డాడు."

"అది అమాయకత్వ మెలా అవుతుంది? రాక్షసత్వం. లేకపోతే శివుడు 'ఏం వరము కావాలి' అంటే 'నీ భార్య కావాలి' అంటాడూ! వాడిమనస్సుకు తగినట్టే పార్వతి కాళీమూర్తిగా కనిపించింది. భయపడి, అంతటితో వెళ్ళి మండోదరినే పార్వతి అనుకుని తృప్తి పడ్డాడు..."

"రెండోసారి అలాంటిదేమీ లేదుకదా, అప్పుడు జరిగింది మోసమేగా!"

"దానికి రావణుని గుణమే కారణం. ఆత్మలింగం, అదేదో వస్తువులాగా దాన్ని కనిపించిన పిల్లవాడి చేతి కివ్వటమేమిటి? అంటే వాడికి దాని విలువ తెలీదు! మనకొక రత్నం దొరుకుతుం దనుకో, దాని విలువ తెలీకపోతే పోగొట్టుకుంటాము, అంతే! అందులో మోసమేం లేదు. ఒక గేమ్ వుంది, దాని రూల్సు ప్రకారం ఆడాలి...ఆత్మలింగం క్రింద పెట్టకూడదన్న నిబంధన వుంది, అజాగ్రత్తవల్ల దాన్ని పాటించలేక ఓడిపోయాడు.. విచారించి లాభమేమిటి?"

భవాన్ని మాటల్లో అంతరార్థంకోసం వెతుకుతున్నాడు కృష్ణ...విలువ తెలీక భవాన్ని తను అలా పోగొట్టుకున్నాడు అంటోందా?

"అయితే రూల్సు తెలిసినంతమాత్రాన జాగ్రత్తగా వుండి కూడా గెలవకపోవచ్చుగా! అదృష్టం కలిసిరావాలి!"

"నిజమే దానికి అదృష్టం కాదు, చొరవా సామర్థ్యమూ వుండాలి. రావణుడికి అవి వున్నాయి, రూల్సే తెలీవు. కాని చాల మందిలో చొరవా, సామర్థ్యమే వుండవు, రూల్సు బాగా తెల్సినా!"

"మంచి సిద్ధాంతమే తయారుచేశావ్!" అన్నాడు కృష్ణ నవ్వుతూ, తనకు విషయం పూర్తిగా అర్థమైందన్నట్లు.

రూల్సు తెలియటమే కాదు, చొరవవుండాలి ఆడదాన్ని అనుభవించటానికి! అనుకున్నాడు కృష్ణ.

భోజనం ముగించి ముందుగదిలోకి వచ్చారు.

"నేను రేపు ప్రొద్దున వెళ్ళిపోతాను; నీదగ్గరేవో నమూనాలు వున్నాయి తెమ్మని చెప్పిందే!" అన్నాడు కృష్ణ, భవాని అభిప్రాయం కనుక్కుందామని.

"ఆ నమూనాలు నా ఫ్రెండు ఒకావిడ దగ్గరున్నాయి. నిన్న, యివాళ, వీలై యింటికి వెళ్ళలేకపోయాను. ప్రొద్దునే వెళ్తాను. రేపు ఎలాగూ ఆదివారం; వుండి, ఎల్లుండి వెళ్లుతావా!"

"అయితే వాటికోసం ఒక రోజంతా ఆగాల్సిందే!"

"ఏం? అర్జంటు పనులేమైనా వున్నాయా?"

"వుంటే ఏంలే! సర్దుకోవచ్చు...కాని ఏం తోచకుండా..."

"ఏంకాదు తోచదు? నేనింట్లోనే వుంటాను...మ్యూజియం చూట్టానికి వెళ్దామా?"

"నే నిదివరకే చూశాను."

"పోనీ మేటనీకి."

"సరే రేపు ఆలోచించుకోవచ్చు...అయితే వుండక తప్పదంటావ్!"

కృష్ణ పడుకున్నతర్వాత చాలసేపు నిద్రపోలేదు...ఏదైనా అలికిడైతే భవాని ఏదో నెపంతో తనగదివైపు వస్తోంది కాబోలు అనుకుంటూ చాలసేపు నిరీక్షించి, తను రేపు వుంటానని చెప్పటం పొరపాటని, అలా చెప్పకుండా వుంటే ఫలితం వేరుగా వుండేదనీ ఆలోచించుకుని, చివరకు నిద్రపోయాడు.

* * *

ఆదివారం ప్రొద్దున భవాని స్నేహితురాలి యింటికి వెళ్ళి పదకొండు గంటలకు నమూనాలతో తిరిగివచ్చింది.

మధ్యాహ్నం గడచింది. ఆకాశం చూస్తున్నారు భవాని, కృష్ణ. మొదటిసారిగా ఆ ఊరి వాతావరణం కల్పించింది కృష్ణదృష్టి ఆమె బుగ్గలమీద, పెదవులమీద, కంఠంమీద, నాభిమీద విశ్రమిస్తూ ఆకర్షణ కారణం చూపిస్తోంది. అటువంక ధ్యాస తక్కువై బాగా తప్పులు చేస్తున్నాడు.

మూడో ఆటలో భవాని, "ఈసారి బాగుంది చాలా బాగుంది." అంటూ కృష్ణ పక్షాన్ని తొలగించుకుంది. కృష్ణ ఆమె వేళ్లని అరచేతిలో యిముడ్చుకుంటూ "ఓహో...పొరపాటు" అన్నాడు. భవాని నవ్వుతూ "ఎప్పుడూ పొరపాటు అంటే ఎట్లా! తప్పులు కావా, గుణం తప్పింది." అంటోంది. తాంబూలంతో ఎర్రబడ్డ పెదవులు, నవ్వుతూ కవ్విస్తున్న భవానిని వదిలిపెట్టలేక, ఆమె చేయి తనకు దగ్గరగా లాక్కుంటూ కృష్ణ, "పట్టం కాదు, నేను చిక్కుకున్నాను నీ 'ఆటలో'." అన్నాడు.

భవాని ఒక్క విదిలింపుతో చెయ్యి వదిలించుకొని, మెల్లిగా చదరంగం అటుమీది సైన్యాన్ని పెట్టెలోనికి అట్టపు మడిచి పెట్టింది.

'భవానీ, విధి ఎలా శాపం చేసినా మనం దంపతులమే...'

"ఇక చాల్లే! మనిద్దరం మంచివాడి ననుకున్నాను!...... పెళ్లాం, పిల్లలున్నారు, ఏమిటీబుద్ధి? ... ఏమి నీకు విధి చేసిన శాపం? నీ తొందరలసిన అదృష్టమని కోరి చేసుకున్నావు. తిరిగి కేమిటి?... ఎప్పుడో పెళ్ళినాటిలా జరిగాయనే నా కలో యున్నప్పుడు నన్ను వాశీనం చేయాలనా నీ ఉద్దేశం?... నీ పెళ్ళికి మన బంధుత్వానికి సంబంధం లేదని నీకు తెలియకేనాలనే పద్ధతంతో నీ యింటికి, అమ్మకు వచ్చేశాను. తిరుగొచ్చాను ... నేను చనువు ఉంటానంటే నీకు విఘ్నం లేని నన్ను చేసుకోవాలనుకున్నావు! అందుకు నే కింద వచ్చి ఎవరలేక! ఇప్పుడు గెలుపు చూపిస్తున్నావ్ ... నాకు పెళ్లి నిశ్చయమైంది; నన్ను తాకటానికి నీకేమిటి హక్కు?"

భవాని చదరంగం వస్తువులు తీసుకుని అక్కడినుంచి వెళ్ళిపోయింది...

ఎంత ఆలోచించినా కృష్ణకు భవాని ప్రవర్తనలోనే లోపం కనిపిస్తోంది. ఏమిటీ వ్యక్తిత్వం భవానికి? ఆమె తనని కవ్వించి అలా ప్రవర్తించకపోతే తను యీ పొరపాటులో పడివుండేవాడు కాదు! అవమానం చెయ్యాలని, ప్రతీకారదృష్టితోనే యిలా చనువుగా ఆకర్షించి నాటకం ఆడింది భవాని! లేకపోతే ఆడదానికి, పెళ్ళైనవాడితో తనతో యీ చనువేమిటి?

భవాని చనువును చూచి భయంలేని తను చేసుకోవచ్చనుకున్నాడట! ఎంత చమత్కారం! నిజమే, యిలాంటి చాతుర్యంవున్న ఆడదాన్ని చూచి భయపడటమే మంచిదైంది. తను చేసినంతా 'పద్యాలం యానుత్యం' క్రింద లెక్క కట్టేసింది! ఇలాంటివాళ్లు గొంతు రాని కొయ్యలు!

వెళ్లి గదిలో పక్కమీద పడుకున్నాడు కృష్ణ...

ఈ ప్రయత్నం తను ఎందుకు చేసినట్లు? భవాని అంటే తనకున్న భావం ఏమిటి? తను చేసిన పొరపాటేమిటి? భవాని ఎందుకిలా అవమానించింది? అన్న ప్రశ్నలకు మళ్లీ సమాధానాలు వెతుక్కున్నాడు...

భవాని అంటే తనకున్న భావం తనలో పాతుకుపోయిందని అంగీకరించాడు... కాని ఆమె అన్నట్లు ఆమె నేదో వశ్యం చేసుకోవాలని తను రాలేదు! అసలు ఉద్దేశపూర్వకంగా ఏమీ చెయ్యకూడదని వచ్చాడు... కాని తను ఊహించిన ఉదాత్తత ఆమెలో లేదని తెలిసేప్పటికి తనదృష్టి మారింది; తనలా చెయ్యి పట్టుకోవటం తప్పే!... భవాన్ని ఒకప్పుడు తనెంత ఉదాత్తంగా ప్రేమించాడో ఆమె కెప్పుడైనా అర్థమౌతుందా? అసంభవం! భవానిలో యిప్పుడు గర్వం, అహంకారంతప్ప మరేమీ మిగల్లేదు... ఆ అహంకారంతో తనమీద దెబ్బతీసింది!

ఆ పెళ్లి చేసుకునే అబ్బాయికి చిన్న కొంటెతనం తప్పిన వాడేనా? వాడికి యీవిధంగా కాటుతో సినిమాకు వెళ్లటం, చదరంగం ఆడటం, చమత్కరించటం, తెలిస్తే వాడు చేసుకుంటాడా?... తన్నైతే చేసుకో లేదు!

అసలు జీవితం యింతే! దూరపుకొండలు నునుపు... అన్నీ ఎండమావుల్ని అందుకోవాలని చేసే కుక్క ప్రయత్నాలు... ఇదంతా ఒక చిత్రభ్రమ! భవానిలాంటి వాళ్లకు ఊహాల్లో స్థానం కల్పించటమే ఒక పెద్ద పొరపాటు!...

* * * * *

రైలుదిగి యిల్లు చేరుకుని మధ్యాహ్న భోజనం తర్వాత విశ్రమిస్తూ అనసూయతో అన్నాడు కృష్ణ.

"ఏమిటండి యింకా మీరసలు లేమన్నా నని పిలుస్తున్నారు?"

"ఏం చేస్తున్నావ్? బాబు నిద్రపోయాడుగా."

"ఏంలేదు, ఆప్యాయంగా యిప్పుడే ప్రారంభిద్దామని."

"గోల! యిలా కూర్చోరాదూ. కబుర్లు చెబుతా!"

"ఒక్క నిమిషం." అంటూ అనసూయ వెళ్లి పాలు అవీ తెచ్చి కాని "చెప్పండి!" అంది.

"అబ్బ! అవి అక్కడ పెట్టి యిలా రమ్మంటే:"

అనసూయ వచ్చింది కృష్ణ ఆమెను కౌగిట్లోకి లాక్కున్నాడు..."ఉహు...ఊరుకోండి!"..."అయితే భవాని వాళ్ళ యింటికి వెళ్లొచ్చినమాట."

"పెళ్ళి ఎందుకు గొడవ! ఏదో వెళ్లాను, వచ్చాను!"

"మీరు భలేవారండీ! మీ కెలా వాదించినా ఎక్కువగాల్లాడినా చివరకు నవ్వి ఒక చేతిని నాకు తెలుసుగా!...గిరుపల్లె మొగుడు...!"

నిజమే, తను దుర్మార్గుడు కాదు అనుకున్నాడు కృష్ణ!

తమిళ సాహిత్యంపై తెలుగు వెలుగు

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

దక్షిణ భారతమునందు వ్యవహరింపబడుచున్న భాషలలో తెలుగు తమిళము కన్నడము మున్నగునవి ముఖ్యములు. ఈ మూడును బహుప్రాచీనములు. కాని క్రీ. శ. 11 వ శతాబ్దమున రచింపబడిన కలింగత్తుప్పరణి అను నొక చారిత్రక కావ్యమున తిక్కరి యను జయంగొండార్ కన్నడభాషను గూర్చి యిట్లు చెప్పెను.

"ఒళిలెక్కాం మొళిత నిలవియుం పలతియుం
కుళిత్తె త్తిరు కరునాడియార్ కుఱుగిక్కడై..."

కొన్ని తెలుగుమాటలయు, పలు తమిళ శబ్దములయు కలయిక వలన కన్నడభాష యేర్పడెనని పయి పంక్తులలో వ్యక్తము చేయబడినది. అంతేకాక కన్నడశబ్దములు తొక్కుపంటు లనియు చెప్పబడెను. ఈ సందర్భమున సుప్రసిద్ధ పరిశోధక విద్వాంసులగు శ్రీ ము. రాఘవయ్యంగారు 1 తమ ఆరాయ్చ్చి తొగుదిలో తెలుగు కన్నడములను గురించి వ్రాసిన వాక్యముల నిట నుదాహరించుచున్నాను "అది (కన్నడము) తమిళము అను భాషకు కొంచెము తేడాగ ఏర్పడిన భాష అనియే ప్రాచీన తమిళ పండితుల విశ్వాసము .... ఈ ప్రమాణములను పూర్వాపరముగ చూచినచో తెలుగునకు తమిళమున కున్నంత ప్రాచీనత లేదని గ్రహింపదగును." కాని యీ విషయాదికము నంగీకరింపని వారును కొందరు కలరు. ఏమయినను, తెలుగు తమిళములు మాత్రము బహుప్రాచీనములని చెప్పవచ్చును.

తమిళ వాఙ్మయమున ప్రాచీనము, ప్రశస్తమునగు గ్రంథము తొల్కాప్పియము. ఈ లక్షణశాస్త్రమును రచియించిన తొల్కాప్పియనారు కావ్యములందు ప్రయోగింపదగిన తమిళ శబ్దములను ఇయల్ శొల్ (మార్పుచెందని తమిళ శబ్దములు) తిరిశొల్ (మార్పుచెందిన తమిళశబ్దములు), దిశైచ్చొల్ (అన్యదేశ్యములు), వడశొల్ (సంస్కృత శబ్దములు) అని నాలుగు విధములుగా విభజించెను. ఇట్లనుటచే తొల్కాప్పియనారు కాలమునకే తమిళములో అన్యదేశ్యములను, సంస్కృత శబ్దములను చోటు చేసికొనె నని నిశ్చయింపగలము.

అన్యదేశ్యములను గురించి తరువాతి వ్యాఖ్యాత లిట్లు చెప్పిరి.

"సెందమిళ్ శేర్న్ద పన్నిరు నిలత్తుం
తంకుఱిప్పినవే దిశైచ్చొల్ కిళవి."

తమిళ దేశమునకు చెందిన పండ్రెండు భాగములకు నాలుగుపల నున్న దేశములనుండి గ్రహింపబడిన శబ్దములకు దిశైచ్చొల్ కిళవి అని పేరు కలిగెను.

ప్రాచీన కాలమున తమిళము మాటాడు దేశమును పన్నెండు భాగములుగా చేసిరి. తమిళ దేశమునకు ఉత్తర సరిహద్దుగా తెలుగు మాటాడు దేశమే యుండెనని తమిళ విద్వాంసు లెల్లరు నంగీకరించిన విషయము. తొల్కాప్పియమునకు కాలపువాడగు పనంబారనార్ "వడ వేంగడం తెన్ కుమరి యాయిడై త్తమిళ్ కూఱు నల్లుల గత్తు—" అని చెప్పెను. ఉత్తరమున వేంకటాద్రియు, దక్షిణమున కన్యాకుమారి—ఈ రెంటి నడుమనున్న ప్రదేశమున తమిళము వ్యవహారమున నుండెనని పై మాటలవలన తెలియుచున్నది.

కొక్కైపాడినియార్ అను ప్రాచీన పండితుడును "వడదిశై వరంగెన్ వడుగు వరంబాగ" అని తెలుగు దేశమే ఉత్తర సరిహద్దుగా నిర్ణయించెను

తెలుగువారు తమిళము నరవ 2 మనియు, తమిళులను అరవ లనియు వ్యవహరించుచున్నట్లుగానే తమిళులు తెలుగును తొలుత వడుగు అనియు, తెలుగులను వడుగర్ అనియు వ్యవహరించిరి. వడుగు శబ్దమిప్పటిది కాదు. తమిళ వాఙ్మయమున తొలియుగముగా గణింపబడు సంగకాలమునందే వడుగు శబ్దము వాడుకలోనికి వచ్చెను. తరువాతి కాలమునందే తెలుగువారిని తెలుంగర్ అని వ్యవహరించిరి. నేటికిని బలిజ కులస్థులను తమిళులు వడుగర్ అనియే వ్యవహరించుచున్నట్లు తెలియుచున్నది.

సంగకాలపు గ్రంథములగు అగనానూఱు, పుఱనానూఱు, కుఱుంతొగై మొదలగు వానిలో 'వడుగు' తొమ్మిదిచోట్ల వాడబడినది. వడుగులు తమిళమునకు భిన్నమగు భాష మాటాడు వారనియు పరాక్రమశాలు రనియు, తమిళ సేనానాయకులకు శత్రువు లనియు చెప్పబడినది. సంగవాఙ్మయములో తెలుగు నాయకుల పేరు కొన్ని కానవచ్చుట గమనింపదగు విషయము.

సంస్కృత శబ్దములతో పాటుగ తెలుగు మాటలు కూడ వ్యావహారిక తమిళమునందే కాక గ్రాంథిక తమిళమునందును ప్రవే

---

1 ఈ వ్యాసమునే వీరు తెలుంగరు లైనారని తెలుపుట యుంచుకొను చున్నాను.

2. ఎరుగరి అనుట సముచితము తమిళ కావ్యములలో అరవ శబ్దమే వాడబడినది.

3. సంస్కృత శబ్దము లనేకములు తద్భవ తత్సమ రూపము లతో సంగకాలమున సంతరింపబడిన గ్రంథములందే కానవచ్చు చున్నవని శ్రీ టి. ఎన్. కుమారస్వామిగారు నాకు తెలిపిరి. వీరు నానాభాషామర్మజ్ఞులు; ప్రసిద్ధ తమిళ రచయితలును. వీరికి కృతజ్ఞతను. సంగవాఙ్మయమున ప్రవేశించిన కొన్ని సంస్కృత శబ్దముల నొసగుచున్నాను.

అంకుశం, అమరర్, అంజనం తిలకం పలాశం. పున్నాగం, తమాలం యూపం మొదలగు తత్సమములు.

అరశ (రాజ), అమిర్దం (అమృత), తవం (తపస్), అరం (ధర్మ), నేయం (స్నేహ), అమియం (వాత్సల్య) మొదలగు తద్భవములు...

ంచినది. మదరాసు విశ్వవిద్యాలయము వారు ప్రకటించిన తమిళ నిఘంటువు (Tamil Lexicon) నందు తెలుగునుండి 488 మాటలు తమిళమున ప్రవేశించినట్లు తెలుపబడినది. కాని శ్రీ యస్. వి. సుబ్రహ్మణ్యన్ గారు 450 తెలుగు మాటలే తమిళమున ప్రవేశించెనని తలచుచున్నారు.4 మరియే యితర ద్రావిడభాష నుండియు ఇన్ని మాటలు తమిళమున ప్రవేశింపక పోవుట గమనార్హము.

నేటికిని తమిళులు తమ దైనందిన వ్యవహారములో వాడుకొను కొన్ని తెలుగు మాటలను పరికింతము.

కోమటి (కోమట్టి)
కొంచెం (కొంజెం)
కొంచెమా వంచమా (కొంచెమా నంజమా)
హాయులు (యిల్)
ముద్దం (ముద్దు)
కోసరం
దొడ్డశాస్త్రి (పెద్ద అను అర్థమున)
చిన్న (సిన్న)
లంచము (లంజం)
తల్లి
రవిక (ఇరవిక్కై)
రవ (ఇరవై)
లాహిరి (ఇలాహిరి)
కవ్వం
ఉబ్బసము (ఉప్పసం)
(బ్రా) పాలుమాలు (పాల్మాగు)—వ్యావహారికాంధ్రములో కూడ ఈ ప్రయోగమున్నది)
నేరము (నేరం)
తగ్గము (తక్కం)

ఇక తమిళ కావ్యములలో తెలుగు మాటలకు తావొసగిన వారిలో తొలుతటివాడు కంబమహాకవి అనవచ్చును. కంబడు తన రామాయణములో యుద్ధకాండమున తిమ్మ్ర, అక్కట అను మాటలు వాడెను. తిరుప్పుగళ్, విరలివిడు తూదు మున్నగు రచనములందును కొన్ని తెలుగు మాటలు కానవచ్చుచున్నవి. కొన్ని చాటువులందును తెలుగుమాటలు చోటుచేసుకొనెను. కాని చాల (శాల), చెప్పు (సెప్పు, మాట చెప్పుట) వంటి కొన్ని మాటలు నేడు వ్యవహార భ్రష్టములయినవి; గ్రాంథిక తమిళమునందును వాడబడుటలేదు. కాని సింహళమునందలి తమిళులు నేటివలె చాల, చెప్పు, చొల్ (సొల్, మాట) అని వ్యవహరించుచున్నారు.5 అనగా తమిళులు చకారశకారయుక్తముగ పలుకు మాటలను సింహళమునందలి తమిళులు తెలుగువారివలె చకారయుక్తముగా నుచ్చరింతురని నుడువవచ్చును.

4. చూడుడు "Telugu Loans in Tamil" అను వ్యాసము. S. K. Chatterji Jubilee Volume 1955.

5. ఈ విషయమును సుప్రసిద్ధ విద్వాంసులు, పరిశోధకులునగు శ్రీ కి. వా. జగన్నాథన్ గారి వలన తెలిసికొంటిని.

వ్యావహారిక తమిళమునందు – ముఖ్యముగా మదరాసు, ఉత్తర దక్షిణార్కాడు జిల్లాల తమిళమునందు – తెలుగు ప్రభావము మరింత స్పష్టముగ గోచరించును. మదరాసు ప్రాంతమున తమిళులు కొందరు తెన్నంచెడి (కొబ్బరి చెట్టు), వాళెచ్చెడి (అరటి చెట్టు) అని వ్యవహరింతురు. చెడి అనగా మొక్క. చెట్టును మరం అని అందురు. చెట్టు, చెడి సరూపములుగా నుండుటచే తెలుగువారివలె మదరాసు ప్రాంతపు తమిళులు కొబ్బరిచెట్టు, అరటిచెట్టు అని వ్యవహరించువారిరని భావింపవచ్చును. కాని మధుర, తిరునల్వేలి మున్నగు ప్రాంతములందు తెన్నమరం, వాళమరం అనియే వ్యవహరింతురు. చెట్టూ చేమ అనినట్లుగా చెంగల్పట్టుజిల్లాలో కొన్నిచోట్ల చెడి చెట్టు అనునది వ్యవహారమున నున్నట్లు శ్రీ తి. నా. కుమారస్వామిగారు నాకు తెలియ జేసిరి.

మరియొక ప్రయోగము : తమిళపిల్లలు చెయ్‌గాక్కొండు (చేసికొను) అనుటకు మారుగా పెంజెట్ట అని వాడుదురు. పెంజిటు అనునది కేవలము వ్యావహారికరూపము. చేసికి ప్రతిరూపమే పెంజె అని పేర్కొనవచ్చును. కొన్ని తమిళ సమాసములలోను తెలుగు మాటలు ప్రవేశించినవి. అట్టుదొడ్డి, ఎరంగాడు మొదలగు మిశ్రసమాసములు తెలుగు చెందినవే. వీనిలో దొడ్డి, ఎఱ్ఱ అనునవి తెలుగుమాటలని వేరుగ చెప్పనవసరము లేదు. ఇట్టి మిశ్రసమాసములు తమిళనిఘంటువునందు 39 ఉదాహరింపబడినవి.

భాషావిషయకముగా మాత్రమే కాక రాజకీయముగాను, సాంస్కృతికముగాను తెలుగువారికిని తమిళులకును సంబంధబాంధవ్యములు కలవు. ఈ సంబంధము నేటిది కాదు. సంగకాలము నుండియు అవిచ్ఛిన్నముగా వచ్చుచున్న సంబంధమిది. సంగవాఙ్మయమునందు కొందరు తెలుగునాయకుల పేర్లు కానవచ్చుచున్నవని కొందరు తెలియజేసిరి. ప్రప్రథమమున తెలుగులును తమిళులును శత్రువులుగానున్నను, కాలక్రమమున వారిరువురును స్నేహితులై సంచరించిరని విజ్ఞులు తలచుచున్నారు. యశస్వులగు శ్రీ ము. రాఘవఅయ్యంగారు నుడివినట్లు, చారిత్రికదృష్టితో చూచినచో తెలుగువారికిని తమిళులకును నడుమగల రాజకీయ సంబంధమును మూడుభాగములుగ విభజింపవచ్చును.

తమిళులును తెలుగువారును స్నేహితులుగా సంచరించిన కాలము మొదటివిభాగము. సంగకాలమునకు పిమ్మట పల్లవమహీపతి మామల్లుని సేనాధిపతియగు పరంజ్యోతి వాతాపిని ముట్టడించి వశము చేసికొనుటతో తెలుగువారికిని తమిళులకును మధ్య రాకపోకలు ప్రారంభమయినవి. పల్లవుల కాలమున భక్త్యుద్యమమునకు ప్రభుత్వాదరము లభించినది. ఈ యుద్యమనాయకులు దక్షిణాపథమునంతటను పర్యటన సాగించి అంతకుపూర్వము దేశమున నెలకొన్న జైన బౌద్ధమతములను పారద్రోలిరి. భక్త్యుద్యమముకూడ తమిళులను తెలుగులను సన్నిహితులనుగా చేసియుండవచ్చునని కొందరి యభిప్రాయము.

రెండవవిభాగము చోళమహీపతులు తెలుగునాడును హస్తగతము చేసుకొని పరిపాలించిన కాలము. ఈ కాలమున చోళరాజులు వారు నృపులతో వైవాహిక సంబంధముకూడ ఏర్పాటుచేసికొనిరి. విమలాదిత్యుడు రాజరాజచోళుని కుమార్తెయగు కుందవిని వివాహమాడుటయు, విమలాదిత్యుని తనూజుడగు రాజరాజనరేంద్రుడు మొదటి రాజేంద్రచోళుని కుమార్తెయగు అమ్మంగదేవిని పరిణయమాడుటయు, కులోత్తుంగుడను పేర వేంగీరాజుల చోళ సామ్రాజ్యమునకు రాజగుటయు విజ్ఞులెరిగిన విషయములే. తత్ఫలితముగ తమిళులు పలువురు తెలుగుదేశమున స్థిరనివాసము లేర్పరచుకొనుటయు జరిగినది.

చోళులు బలహీనులయిన పిమ్మట విజృంభించినవారిలో ఓరుగల్లు నేలు కాకతీయ నృపులు ముఖ్యులనదగినవారు. కాకతీయుల కాలమునకూడ తమిళులు తెలుగుదేశమునకు రాకపోకలు సాగించుచుండిరని పేర్కొనుటకు కంబని మొదటి ప్రతాపరుద్రుని (1162–1197) యాస్థానమును సందర్శించుటయే సాక్ష్యము.

మొదటి ప్రతాపరుద్రుడు ఓరుగల్లు నేలుచున్న కాలమున మూడవకులోత్తుంగ చోళుడు చోళరాజ్యాధికారియై యుండెను. అందువలననో తెలియదుకాని కంబనికిని చోళనృపులకును మధ్య వైమనస్య మేర్పడెను. అందువలన కంబనుడోరుగంటి మొదటి ప్రతాపరుద్రుని యాస్థానమునకు పోయెననియు, కంబని కవనశక్తికి మెచ్చి ప్రతాపరుద్రుడు ముగ్ధుడయ్యెననియు తెలియుచున్నది. ఆ సందర్భమున కంబని ప్రతాపరుద్రునిమీద ఈ క్రింది పద్యమును చెప్పెను!

"అవని ముళుదుణ్డు నుయిరాగతిత్తున్
బవని తొళువార్ పహగుం బవని
ఉగువరా సిన్నడియా ఒరంగవాటిల్
కుఱుత్తిరా వాళ్గెన్కళామ్"

[అవనిగల జనులెల్లరు సిరికలిగి సుగుణవంతులను, నిరాశముచే తపించుచుండుటవలనను చిక్కియుండగా నిన్నుమాని మనుజులు మోహము చెంది మదనతాపోపశమనమునకై క్రిందవేసి కొని వానిపై శయనించుట వలనను రుద్రా! నీ ఓరంగల్లునాడంత అరటియాకులు కరవయ్యెను.]

కంబడు తన కావ్యమున తెలుగుమాటలకు తావొసగుటయే కాక తెలుగు నేలను సుసంపన్నము చేయుచున్న గోదావరిని బహుముఖముల ప్రశంసించినాడు. ఉత్తమ కవిత గోదావరీ ప్రవాహమువలె నుండవలెనని పేర్కొనెను. గోదావరినడకలో కవితాలక్షణమును కనుగొనిన కంబని యీ పద్యమును పరికింపుడు.

"పువియినుక్కణియాయాన్ద......
....
కవి యెనక్కిడన్ద గోదావరియినై వీరర్ కణ్డార్."

(అరణ్యకాండము)

ఈ పద్యమున అణి, పొరుళ్, తుఱై, తణ్మై, ఒళుక్కం అను ఐదుమాటలు గలవు. ఈ యైదును నదిపరముగాను, కవితాపరముగాను ప్రయుక్తములు.

నదిపరము :

అణి = సౌందర్యము

పొరుళ్ = నానావంతములు జలము, ప్రవాహవేగమున కొట్టుకొని వచ్చునట్టి మొదలగునవి.

తుఱై = వివిధ ఘట్టములు (రేవులు)

తిణై — నది ప్రవహించు మార్గము
ఒళుక్కం — నాగరిక ఆచార నడక.
కవిత్వ పరము :
అణి — అలంకారము.
పొరుళ్ — విశాలభావము, ధ్వని.
మెయ్ — భావ వ్యక్తీకరణ విధానము
తిణై — (శృంగార వీరరస ప్రధానములైన) ఇతివృత్తము.
ఒళుక్కు — శైలీ మాధుర్యము.

తెలుగు రాజులు ప్రతాపరుద్రుడే కాక తెలుగు మాగాణమును పంటపొలముగా చేయుచున్న గోదావరియు కంబకవిని మిక్కిలిగా ఆకర్షించెననుట నిస్సంశయము.

విజయనగర సామ్రాజ్యములును, నాయక రాజులును తమిళ నాడును తమ వశము కావించుకొని పరిపాలించిన కాలమే మూడవ విభాగము. ఆ కాలమున తమిళులు తెలుగు దేశమునకు రాకపోకలు సాగించినట్లేని యావద్రాజ్యపాలనకాలమున తెలుగువారు తమిళ దేశము నకు పోయి అట నివాసము ఏర్పరచుకొనిరి. ప్రభువులు తెలుగు వారగుటచే ఆ నాళ్ళలో తమిళులు కూడా తెలుగు నేర్చుకొనిరి. అంతటితో నిలువక కొందరు తెలుగున చక్కని రచనలు కూడ వెల యించి తెలుగు సాహిత్యమున స్థానము సంపాదించుకొనిరి. అట్టి వారిలో మురుగేశంపిళ్ళ, త్యాగరాజ మొదలి, అప్పావు మొదలి మున్నగువారు చిరస్మరణీయులు.

నాయక రాజుల కాలమున మధుర తంజావూరాది ప్రాంతము లందు తెలుగు తమిళ పెండ్లి సంబంధములు వెలసినవి. మధుర రాజ్యమున తెలుగే రాజభాషగా నుండెనని చెప్పవచ్చును. కొర. మేను వినగా మధుర నాయక రాజులకు సంబంధించిన 25 శాసనములు తెలుగులో కానవచ్చుచున్నవి. ఈ దృష్టితో చూచినప్పుడు విరకాలమున మనుచరిత్ర, వసుచరిత్ర వంటి రసవత్కావ్యములకు తమిళములో అనువాదములు వెలయుట సంభవింపలేదు. తంజావూరు నేలిన మహారాష్ట్రులు కూడ తెలుగు నేర్చుటయే కాక తెలుగున రచనలు కూడ చేయుట ఆశ్చర్యపడదగు విషయము. పుదుక్కోట సంస్థానాధీశ్వరు లందు 'శ్రీ బృహదాంబా సహాయం' అని తెలుగున వ్రాయబడుట గమనింపదగు అంశము. ఎట్టయాపుర సంస్థానమునందును తెలుగు పండితులు వెలసిరి. 6 ఈ విషయాదికమును చూడగా అలనాటి తెలుగువారు సాధించిన సాంస్కృతిక విజయము చాల మహత్తర మయినదని విదితమగుచున్నది.

ఈ రాజకీయ సాంస్కృతిక సంబంధముల వలన నెన్నో తెలుగు మాటలతో పాటు కొన్ని తెలుగు రచనలును తమిళ సాహిత్య మున ప్రవేశించెను.

తమిళమునందు యాప్పరుంగలక్కారికై అను ప్రశస్తమగు ఛందోగ్రంథము గలదు. ఇది క్రీ. శ. పదునొకండవ శతాబ్దమున రచింపబడెను. దీనిని అమృతసాగరుడను నొక జైనుడు రచియించెను. గుణసాగరుడను జైనుడు దీనికి యాప్పరుంగలవృత్తి అను వ్యాఖ్యాన మును రచియించెను.

యాప్పరుంగలము వెలుగులోనికి రాకపూర్వమే తెలుగు కన్న డములందు వడుకప్పందం, కుణ్డలకేశి అను ఛందోగ్రంథములు వెలసెనని గుణసాగరుడు తన వ్యాఖ్యానమున చెప్పెను. వడుకచ్చందమనగా ఆంధ్రచ్ఛందమని అర్థము. దీనిని వాంచి యూరి 7 (కిరవకి) అను జైనుడు వ్రాసెనట. గుణసాగరుడే తెలుగు కన్నడ ఛందోగ్రంథములను పేర్కొనుటచే అమృతసాగరుడు యాప్పరుంగలమును రచించుటకు మునుపు ఈ రెండు గ్రంథములను సంప్రదించి యుండెనో పునని చెప్పవచ్చును. ఈ విషయమును తొలు దొలుత గుర్తించి విద్వల్లోకమునకు తెలియజేసిన మహనీయులు శ్రీ ము. రాఘవ అయ్యంగారు.

ఈ సందర్భమున యశశ్శరీరులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు 'నన్నయకు పూర్వము ఛందస్సు' అను వ్యాసమున వ్రాసిన వాక్యము లిట నుదాహరించుచున్నాను. 8 "వాంచియ యాప వాంధ్రచ్ఛందఃప్రణేత మనకు తెలియరాకున్నాడు. ప్రాచీన లిపి లిపి పరిశీలించినవారు వాంచియూరి అనుపదము రేచియూరి గా నంగీకరింతురు. రేచియూర్ అని యుట్టి యా గ్రంథము రేచియ (రేచన) రచియించిన కవిజనాశ్రయమగును." ఈ విషయమై సాక్ష్యములకు పరిశీలన జరగవలసి యున్నది. గుణసాగరుడు పేర్కొ నిన వడుకచ్చందము రేచన రచనము కవిజనాశ్రయమగుచో, తమిళము ఛందోగ్రంథ రచనమునకు తెలుగు రచన మొదటి మార్గదర్శకమయ్యెనని నిస్సంశయముగా నుడువవచ్చును.

తమిళ శైవసాహిత్యమును పరిపుష్టము కావించిన గ్రంథ ములలో బసవపురాణ మొకటి. తమిళ బసవపురాణమునకు మాతృక పాల్కురికి సోమనాథుని బసవపురాణ మని విజ్ఞు లంగీకరించిన విషయము. కన్నడ బసవపురాణమునకును మాతృక తెలుగు బసవ పురాణమే.

తమిళ బసవపురాణము క్రీస్తుశకము పదునాలుగవ శతాబ్దిలో వెలుగులోనికి వచ్చెను. ఇది పద్యకృతి. కవిని గూర్చిన వివరములు సరిగా తెలియవచ్చుటలేదు. కథాసంవిధాన దృష్టితో చూచినప్పుడు తెలుగు తమిళ బసవపురాణములందు కొంత భేదమున్నట్లు కాన వచ్చును. తమిళ బసవపురాణకర్త కన్నడ బసవపురాణమును కూడ ననుసరించుటచేత కథాసంవిధానమున భేద మేర్పడినది. తెలుగున లేని కొన్ని కథలు కన్నడ బసవపురాణమున నున్నట్లు శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు పేర్కొనుచున్నారు. 9 ఏమయినను వీరశైవ సాహిత్యమున పాల్కురికి సోమనాథునిది ఆచార్యపీఠ మనవచ్చును.

రామరాజ భూషణుని వసుచరిత్రమునకు తమిళమున చక్కని యనువాద మొకటి వెలయుటయే కాక ఆ యను వాదమునకు తమిళసాహిత్యమున స్థానము లభించుట హర్షింపదగు విషయము. తమిళ వసుచరిత్రము క్రీ. శ. 16 వ శతాబ్దము ఉత్తరభాగ మున గాని 17 వ శతాబ్దము మొదటి భాగమున గాని వెలసినట్లు తెలియు చున్నది. ఆరవీటి శాఖకు చెందిన విజయనగరాధీశ్వరుల యేలుబడిలో, తిరుచ్చిరాపల్లి జిల్లాలోని ముసిరి పరిపాలకుడుగను తిమ్మభూపతి ప్రేరణచే కొండైనాడు అంబలత్తాడుం అయ్యన్ అను కవి వసు చరిత్రను తమిళము చేసెను. తిమ్మభూపతి ఆదిపగురు తొడిశాల అను నొక తమిళకృతిని కూడా పొందెను. తిమ్మభూపతి తండ్రి

---

6. చూడుడు: శ్రీ నిడుదవోలు వేంకటరావుగారి దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయము.

7. ప్రాతప్రతులలో అవరంజియార్ అని కలదు.—'ఆరాయ్చ్చి తొగుప్పు'

8. రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక, పుట 80.

9 చూడుడు: ఆంధ్ర గ్రంథమాలవారి బసవపురాణ పీఠిక (పుట 38)

శోధన సంచిక 1 సంపుటి 2 సం కూడా చూడుడు (పుటలు (12-19)

తెలుగుల గాయకుడు. వసుచరిత్రమును తమిళ మొనర్చిన అంబలత్తాడుం అయ్యన్ తొండైమన్నర్ అను గ్రామమునకు చెందినవాడనుటచే అతనికా పేరు కలిగెను. అతడు శివభక్తుడట!

అంబలత్తాడుం అయ్యన్ తెలుగున అంత పండితుడు కాడని తెలియుచున్నది. వసుచరిత్ర వ్యాఖ్యాతలు [illegible] వసుచరిత్రమునందలి విశేషములను తెలియజెప్పగా వానిని విని అంబలత్తాడుం అయ్యన్ తమిళమున వసుచరిత్రమును వెలయించెను. రామరాజభూషణుని శైలిని అనుకరించుట సులభమయినపని కాదు. అయినను అంబలత్తాడుం అయ్యన్ తన యనువాదమునందు మూలములోని సౌందర్యమును తీసికొనివచ్చుటకు ప్రయత్నించి కృతకృత్యుడయ్యెనని చెప్పవచ్చును. ఈ తమిళ వసుచరిత్రమును చెన్నపురి ప్రాచ్య లిఖితపుస్తక భాండాగారమువారు 1952 లో ముద్రించినారు. "తమిళమున చక్కని కల్పనలతో విలసిల్లు కంబరామాయణము, విల్లిభారతము, నైషధము మొదలైన కావ్యములకు దీటువచ్చునది దీనిని పేర్కొనదగును" అని తమిళ సాహిత్యచరిత్ర సంపాదకులు శ్రీ తి. చంద్రశేఖరన్ గారు తమ ముందుమాటలో పేర్కొనిరి. కంబరామాయణము, విల్లిభారతము మొదలగు ఉద్గ్రంథములకు తమిళ వాఙ్మయమునందు బహుళ ప్రచారము కలిగిన విధముగా ప్రసిద్ధి రాలేదు. తమిళ వసుచరిత్రము ఉత్తమకావ్యశ్రేణిలోనిదనుట గమనార్హము.

పెద్దనామాత్యుని స్వారోచిషమనుసంభవ మహాకావ్యమునకు గూడ తమిళమున అనువాదము వెలసినది విదితమగుచున్నది. కాని అది యింకను అచ్చుపడలేదు. అటులనే పుష్పగిరి తిమ్మనార్యుని భాగవతసారమునకు వెలసిన తమిళ పరివర్తనముకూడ అచ్చుపడలేదు.

ఇంకను తమిళ రచయితల నాదరించిన సుప్రసిద్ధ తెలుగు రచనలు కూడ కలవు. వెలగపూడి కృష్ణయామాత్యుడు రచించిన భానుమద్విజయము తమిళము చేయబడెనని ప్రాచీనులు విశ్వసించిరి. క్రీస్తుశకము 1600 ప్రాంతమున నివసించిన పరమానందయతి విరచించిన వేదాంతవార్తిక మను వేదాంత వచనరచనను సదాశివయోగి 'అద్వైతార్థప్రకాశ' మను పేర తమిళము చేసెను. ఇది మణిప్రవాళ శైలిలో నున్నది.10 వేమనపద్యములు కూడ తమిళము చేయబడెను. ఈ అనువాదము 1912 కు పూర్వమే చేయబడినట్లు తెలియుచున్నది.

ఎట్టయాపుర సంస్థానాధిపతులు, హాలాస్యాంధ్ర ద్రవిడభాషా విశారదులు నగు జగవీరరామ కుమార ఎట్టప్ప మహారాజుగారి ప్రోత్సాహము వలన కవి [illegible] వారి మహోద్యోగ [illegible] తమిళమున ఒక గ్రంథముగా వెలసినది. దీనిని సంగీత సాహిత్య మర్మజ్ఞులగు సుబ్బరామ దీక్షితులు వ్రాసెను. "(ఎట్టయపుర మహారాజా) శ్రీ మహాభారతమందు [illegible] కవిత్రయమువారిచే తెనిగింపబడిన శ్రీ ఆంధ్ర మహాభారతము నీ మహోగ్ర [illegible] వారిచే ద్రావిడీకరింపబడి యనువదింపబడినది (1904?)" అని సుబ్బరామ దీక్షితులు సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో వ్రాసెను. కాని ఇంతవరకు ఈ తమిళ పరివర్తనము చూడలేకపోయితిని.

శ్రీ ఏనుగుల వీరాస్వామయ్యగారి కాశీయాత్ర కూడ తమిళము చేయబడినది అని తెలియుచున్నది. అనువదించినవారు శ్రీ కోమలీశ్వరన్ పేట శ్రీనివాస పిళ్ళగారు. ఆనాళ్ళలో కాశీయాత్ర ఎంత ప్రచారమును పొందెనో గ్రహించుటకీ యొక్క విషయమే చాలును.

తమిళ జాతీయ కవిగా గణింపబడుచున్న మహాకవి సుబ్రహ్మణ్య భారతికి తెలుగు భాష యందును, తెలుగువారియందును ఆదరాభిమానములు గలవనుటకు ఆ విశాలహృదయుడు సంతరించిన కావ్య రచనలే సాక్ష్యము. ఆతని దృష్టిలో తెలుగు సుందరమగు భాష; గానానుకూలమగు భాష. భారతనాడు అను గీతమునందు భారతి తెలుగును గురించి యిట్లనెను.

"సింధు నదియిన్ మిశై నిలవినిలే
 శేర నన్నాట్టిళం పెణ్గళుడనే
 సుందర తెలుంగినిల్ పాట్టిశైత్తు
 తోణిగళోట్టి విళైయాడి వరువోం"
(వెలుగారిన వెన్నెలరాత్రిలో
చేరదేశపు చెలులు చెంతనుండగ
సుందరాంధ్ర పదమ్ముల పాడుచున్
సింధు నదిపై పడవ నడుపుచు వచ్చెదాం—)

చంద్రిక అనుకథలోను ఆంధ్రమహాసభ అను వ్యాసమునందును సుబ్రహ్మణ్య భారతి [illegible] కొండా వెంకటప్పయ్య గారలను పేర్కొనెను. బహుశః వీరిరువురు భారతి అభిమానపాత్రులైన ఆంధ్ర మహాపురుషులై యుండవచ్చును.

ఇక సంగీతమందలి వాగ్గేయకారులపై తెలుగు ప్రభావమెంత అగాధమో అని చెప్పలేము. శ్యామశాస్త్రి, పట్నం సుబ్రహ్మణ్యఅయ్యరు, ముత్తుస్వామి దీక్షితులు తమిళులైయుండియు తెలుగున చక్కని కీర్తనలు రచించి తమ ప్రతిభను చాటిరి. త్యాగరాజకృతులకు తమిళవ్యాఖ్యానము రచించిన శ్రీ రామనాథపురం శ్రీనివాసయ్యంగారుగారి సేవలు సంగీతాభిమానులు విస్మరింపలేరు.

ఇటీవల ఆంధ్ర వాఙ్మయమునందలి ఉత్తమ కథలను, కథానికలను తమిళమున తమిళుల కందించుచున్న శ్రీమతి సుశీ. వి. సీతాదేవిగారిని కూడ సంభావించుట సముచితము. శ్రీయుతులు మునిమాణిక్యం, చింతా దీక్షితులు, వి. యస్. శర్మ, జలసూత్రం రామకృష్ణ మొదలగువారి రచనలను శ్రీమతి సీతాదేవిగారు తమిళము చేసిరి. [illegible] 'రత్నమాల' అను పేరుగల వీరు తమిళులకు పరిచయము చేసినారు. డాక్టరు సి. వి. రాజమన్నారుగారి నాటకములు, శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారి 'కుటీర సంబంధం' మొదలగునవి కూడ తమిళమునకు అనువదింపబడెను.

శ్రీ [illegible] భావయ్య చౌదరిగారి కమ్మవారిచరిత్రకు కూడ తమిళమున అనువాదము కలదని వినికి. ఇటుల తెలుగుగ్రంథములు తమిళమున పరివర్తింపబడుట ఎంతయు హర్షింపదగిన విషయము. ఈ అనువాదముల వలన తెలుగువారును తమిళులును మరింత సన్నిహితులగుదురని నమ్మదగును.

తెలుగు తమిళములు సోదర భాషలగుటచే వీని నడుమ అతి ప్రాచీనము, అత్యంత సన్నిహితము నగు సంబంధమేర్పడుటలో ఆశ్చర్యములేదు. తెలుగు తమిళమునుండి కొన్ని పదములను గ్రహించినట్లు, తమిళము తెలుగునుండి కొన్ని పదములు గ్రహించుటలో వింతలేదు. ఇటుల ఒక భాష మరియొక భాషనుండి నూతన విషయములు గ్రహించి సుసంపన్నము చెందుట వాంఛనీయము. నిజమునకది అభ్యుదయ లక్షణము!

---

10. శ్రీ నిడుదవోలు వెంకటరావుగారి ఆంధ్ర వచన వాఙ్మయము (పుట 45-46)

పరికానుక

శ్రీ త్రిపురాన వేంకటకృష్ణరావు

ఉదయగిరి దుర్గము అది పాదుషాగారి జనానా మహలము; దర్వాజాలవద్ద ఖోజా ద్వారికులు పహరా లిచ్చుచుండిరి. ఎచట చూచినను వేరుగా దాసీజనంబులు బురఖాలు ముసుగులు ధరించి తిరుగుచుండిరి. ఒక విశాలమైన మందిరమున కాశ్మీరు తివాసీ పర్యంకమున పాదుషా కుమార్తె రోగముచే పడియుండెను. వైద్యుడు వెలుపలనుండి లోన ప్రవేశించెను. అతడే శ్రీనాథ వైద్యరాజు.

అది బేగము సాహెబా జనానా మహలు. క్రొంగ్రొత్త వన్నియ మెఱయని సుఖమల్ జాలరు వాకిలి యతో సమర్పితమైయున్న మేలు పోషాకము ధరించిన రాణి పర్యంకముపై పవ్వళించియుండె. బీబీకి వలయు సుపచారము లొనరించుచు దాసీలు పెక్కుమంది మసలుచుండిరి. పింగాణి పళ్ళెరంబున నానావిధ పక్వాన్నంబులున్ ఫలంబులున్ సంగ్రహించి సాహెబా మంచముకడ నుంచి యుండె. ... వైద్యుడు పరీక్షించి మార్గము ... బోధించుచుండె. ...

రాణి సాహెబా నీరోగ యైనది. వాడు వైద్యకుమారునకు వలయు బహుమాన మిమ్మని యానతిచ్చెను; దానికై తరుణముగాగల పెద్ద యుద్యోగులు కొలువు నలంకరించియుండిరి; వజీరులు సింహాసనాసీనుడై యుండె; శ్రీనాథుని ప్రత్యేకాసనమున నధిష్ఠించియుండెను. కొంత సేపటికి లేచి సభను సంబోధించి యుపోద్ఘాత పద్యములు చదువ దొడగె.

"నగరి భిషక్శిరోమణులు యునాని హకీములుఁ గూడఁ జాల్పలే
కగదు వడంగ వీడిన మహామయ మిట్టి కుదర్చి రాణి పె
న్వ్యాకులము దీర్చి పాదుష మనోమున సుంత, మహోపకార మీ
సుగుణుఁ డొనర్చె చూపెఁ దన సుస్థిర వైద్యకళాతిచాతురుల్.

రోగపరీక్ష లేక, ప్రతిరూప నిమిత్తము మాత్రనే, మహా
రోగనిదానము న్గని, పరోక్షముగా నె ప్రతిక్రియాదులన్
బాగొనరించు నేర్పు వినంబడ దెందును; వీని వైద్య వి
ద్యాగరిమంబు భూవర సమాదరణీయము, పూజనీయమౌ.

మందు లేదు మనోవ్యాధి కందు రెందుఁ; బావనము వాని హృదయంబు పాటవమున;
మెట్టిమధ చింతనో యందు నిట్టి యోగ నామ మహాప్రభావమునం దదామయంబు.

విభవాదుకుణంబుగ శ్రీప్రభు వొసఁగెడు నెంత గొప్ప బహుమతికే నీ
శుభమతి తగు" నంచును దన యభిలాషను దెలిపి యాతఁ డధ్యాసించెన్.

ఉర్వీపతికిని దక్షిణ సుద్యోగులకును నిలిచి వినయంబుమీఱ నంజలి ఘటించి
యా వైద్యుఁడు రాజభక్తి కార్యాసక్తి, తనదు నాసక్తి తెలియఁగా నుడివె నిట్లు.

"నా మీఁదన్ మహిమేశుకుం గల నితాంత ప్రేమయే హేతు వి
య్యామం బొప్పిన నా చికిత్సకును; నా యందేమి లేదీ భిష
గ్గ్రామణ్యాళికి నేవి మెట్టి సుకళా ప్రజ్ఞాతిరేకంబు; శ్రీ
భూమీశుండు ముదంబు నందె నదె నా పూర్ణాశయం బిప్పటన్."

అంత సర్దారు కళవళన్న నవనిపాలు. మోల, లోని బంగరు మొహరీల తళుకు వెలిని గప్పిన పళ్ళెము విరులనుండి యొలుకఁ దెచ్చి పెట్టెను బల్లె మీఁద భటుండు.

అపుడు దివాను లేచి ప్రియ మారఁగ నిట్లు వచించు "ఱేఁడు మీ యుపకృతికిన్ బహూకృతియు నల్లన మంది, యొసంగె వేయి నూ ఱు, పదియు, నాలు మొహరీల్ జలజారికిఁ బోఁగు వోలె; నీ యుపదను స్వీకరింపుఁ డిది యుష్మదనుజ్ఞకు సూచకంబుగన్."

అని యా విప్ర కుమారునిం గని దివా నందీయఁబోఁగా, నతం డను: "నో దేవ! క్షమింపుఁ డిట్టి యులుపాలం దేమియున్ లేదు నా మన, మిప్పింపుఁడు మన్మనోహరము క్రొంబన్నీగ పూవొక్కఁ డ న్ననయే నాకుఁ బ్రియంబు, నమ్మఁగ; మదే నాకట్లుఁ గట్నంబగున్."

"అగును, గులాబి క్రొవ్విరి ప్రియంబగు మీ కని తొల్లి వింన, మా సొగసును, దీపులే వలపు జూచి రహింతురు గాని కొన్కఁగాఁ దగువని పూవుఁ గోరుదురె? త్వాదృశు లెంత రసజ్ఞులైన; నీఁ దగు బహుమానముం గొనుచు ధన్యుని జేయుఁడు నన్ను; నేఁడనన్."

అని జనవరుఁ డత్యవనయమున వచియించి పదివేయి మొహరీలం ద మ్మని యూనతి యిడి, తేరఁగఁ గొనుఁడని యా యువ చికిత్సకుని నర్థించెన్.

ఒకరి మొగంబు నింకొక రయోాచనులై తెలఁబోయి పళ్ళ సూ చకముగఁ జూచుకొం చపుడు సర్వ సభాసదు లబ్రమంది యొ క్కొక రొక రీతిగాఁ దలఁచి, "రొల్లక కాదిది చాల కంచుఁ, జా లకయును గాదు నేరక ని లాఁతిగ" నాతని గూర్చి యీ గతిన్.

కడు నమాయికుని బలెఁ గన్పడుచున్నండె! వ్రగహారము! జాగీరో! యడుగకుండ వలరుఁ గోరుట యేమిటి? యడుగ నేర్వకున్న నిచ్చినదే కొంత యుత్తమంబు.

దీనిని యతండు, వానికిఁ దెలియకున్న? యెట్టి తలఁపున నిట్లు లక్షించె నో కొ! యుగ్వారాంతరమున సాగరోదరమున నేమి యుండునో! యెవ్వర లెఱుఁగఁగలరు.

"ధనములోఁబనిలేదు, మీదయయె యున్న నొక గులాబి ప్రసూనంబె యొసఁగు దేవ! యదియె పదివేలు, నాకుఁ బ్రియంబు సుమ్మ యన్న మేల"ని యతండంత విన్నవించె.

అనుడు దివాను పల్కె: "ముద మందె నవాబిడ నీ బహూకృతిన్ గొనుటయె! చాలదంచు మఱి కోరుటయా! యిదికా దటంచు న చ్చినయది తెల్పుటో! కరము శ్రేయముగాని ప్రసూన మొండె మా కౌవరు వటంచుఁ గైకొనమి యొప్పదు ధిక్కృతి కూడ దేరికిన్."

అనుటయు శకుంతల పలుకు "నారసి కోరంగ నిందు కాని, నీ
దినమున నేను గోరు యతండు నెమ్మిలటకుం గను సంశయించెద, నే
పనునయు మారంగా నడుగ నాశయమున్ గలిగియుంటి, నేటికిన్
జనపథయున్ ముగింతి" యన సమ్మిళితంబయిపోయె గోష్ఠియున్.

ఇట్టి నైర్మల్యంబు గోరిన నా మొగాల మిన్నగు నతండమాయకుండైన, నత్యాగియైన, యోగ్యుండైనం గావలె, వానినొంటిం బిలిచి నత్కరింపనాయంగోం దెలియుదుగాక యందు.

అమ్మలునాడు జేడు తన యంతఃపురానకు నా కుమారి నా
ప్రమ్మునం బిల్చి తమ్ముంగను సన్నుతి జేయు సుహాయనంబు గై
కొమ్మని విన్నవించె నటం ద్రెంచి గులాబి ప్రసూన మొండు పూ
ర్వమ్మువకంబు హెచ్చుగల బంగరుఫున్ మొహారీ నూడిగని.

అన్యాలెవ్వారు లేర్గాని యచటి యువని కాంతరమునుండి రవ కళీయములు గళిని, విడియములు తావి పరిమళించి విల్లడించె సువిద లందుండి తిలకించుచున్న వాడు.

వినయము దోంపంగా నిలిచి నేడుకమీఱంగ నంజలించి, తా
జనకుని రాయిడించి పిలుచం దనపట్టిన పట్టి కోరు నం
దనుబలె—వావానం బనుచు, తప్పిటు కూడ దను దు—ర్లోల్లి కో
రినయటు కోరి నాతడు పొరిన్ ధృతిమైం బతి కద్భుతంబుగన్.

"ఇట శుద్ధాంతజనంబు దక్క నొకరుం గివ్వారలున్ లేరు, మీ
రిటు సందేహము నొందనేల? ధృతిమై నర్థింపుం డింద్రైన చే
మిటి కాంక్షించితిరో! మతేమి వలెనో! యీ యిష్ట మేదేని యొం
తటిదేం గాదన కిత్తుం గోరుం"డని యంతన్ షేడు వాక్రువ్వంగన్.

అనుచు ధరాసురుం డపుడు: "ప్రాణపదంబగు నాకు నాగుఃబల్
గొనబు గులాబి కొందళుకుం బ్రోవ్విరి, యయ్యది మన్మనోరథం
బనుపమ సౌఖ్యసదాస్పదము, నవ్యయ నవ్యరసప్రదంబునై
యనుపదమున్ ముదం బానగు నన్యము లేటికి నాకు భూవరా!

హృదయాధీశ్వరిగా విదేశయయినన్ బ్రేమింతు నా ప్రాణేశ్వరిన్
మది, నా వల్పుల కోల్కి యున్ నలచి యాత్మస్నిగ్ధముగ్ధాద్భుతిన్
బాదలించుచున్ నను, మా పరస్పర పురాపుణ్యాగతంబైన నా
హ్వాన మాదర్శకమై, పవిత్రతరమై యొహారు నిష్కారమై.

అలరు రాకుమారి యా గులాబి తనకుం బ్రియతరంబు, నాకుం బ్రియతమయంబు, విరిసి పెంపుంగొన్న విరిరాణి నీయంగా నింత యరయనేల? యిందు దేవ!"

తనక చూర నీ గతి మతేమి గలంచెనో! కాని రాజ్యమున్
బోసిన కీర్తి కాక్షియుఁ గోలెను భగ్గన లేచి తేఁపు నం
త్రాపదమూర్తియై మెలుఁగు రాఁడుఁగా పరదార్లఁ బిల్చి "యీ
భూమును వైదునంకు మనువుం డిది పొందు"ప యాన తియ్యఁగన్.

కోకిల కాకలీ ధ్వని యిదో! యనఁ గన్యనఁ గేఁ కావి బం
ధీకృతుఁ జేయుఁడంచు ధరణీపతి యానతి యిచ్చినంతఁ జే
రాకులపాటునన్ యువతి కాంతమునుండి వినంబడెన్ పతి
లోకము వంచగింపఁ బతిలోపలికి న్నాతను మిగుల చేఁగఁగన్.

అసలి సుల్తాను లోనికి పసలినంతఁ దల్లి యొడిని కుమారి మూర్ఛిల్లియుండె
చెలులు శైత్యోపచారముల్ సేయుచుండెఁ దల్లడిలి తల్లి పతి బిట్టులల్లి యుండె.

చూచిన యంతనే నృపతి శోకము పట్టఁగలేక యేడ్చుచుం
చేసిన తత్తఱంబున "నిదే మిటు లయ్యెను రాజకుమారి, నన్
గ్రోధమునాగ లేరె? రుజఁ బోల్చి చికిత్సయఁ జేయరారె? ప్ర
త్యాచరణీయమేమి?" యని యచ్చటఁ గాంచబడెన్ మహోగ్రమై.

బీగము సాహిబా యపుడు భీకరి వాకొన మాట రాక మూ
ర్ఛాగతపోలె నుండి నొక యాలి వచించు: "నదేమి! మీరు శై
త్యోపచారాదికి ధరణిదేవ కుమారికు నన్నతోడ మూ
ర్ఛాగ మదెట్లు లన్నయదియో! సుత మూర్ఛిలె నేమి సెప్పనన్.
అనిపిన బోడ్గానివచ్చిన సుత్రాణకును గూతియు నిటుల మారెనఁ టకటే
దతడే కుదుర్చఁగఁ జూ"పి యతివ నుమువ తేఁకు నటులె యాజ్ఞాంచెన్.

అంతయుఁ జాదసా కొక మహోద్భుతమై సౌడకట్టి కాగి యే
కాంత పరస్పర ప్రణయగాథ నియన్నద నాఁ గసర్చి దు
ర్దాంత నిజాభిజాత్యమున తా మగిసిక్తమైన యా ప్రభు
ప్వాంతమునందుఁ బాటి యట నానిర్బనమున్నవి జేసి నంతటన్.

కాంగల శైత్యోపచారాంబులఁ దెలిసెఁ గసియె రానుత; ప్రపూనాజ్ఞ శకునగింగి
వైద్యుఁ గొనివచ్చి తెరంయాసల వజిగఁ జూడియని యనుజ్ఞకై వేఁడయుండ నపుడు.

నృపతి కుమారిఁ జేరి యను "నేల వచింపవు తల్లి! నీ మనం
బెపుడును నాకు; నిఁక ప్రియ మెయ్యదియో యది నాకుఁ గాదె? నీ
కపుడు తలం మానపు లాగిను, నిను నుతేము కాధలే
దిపుడు గదమ్మ! నీ మనసు నిప్పుడ తీర్చెదనెమ్మ తల్లిరో!

మీ దాంపత్యము దైవకల్పితము మీ మేలైన మేల్ దివ్యమై
కాదా? మాన్యము, మీ పరస్పర మనఃకాంతుల్ పవిత్రంబు, అ
త్యాదర్శార్హము, మీ వివాహమున కేలా? యింక సందేహ సం
వాదంబుల్ మతభేదముల్ తనయ! నీ స్వాంతం బిదే యాఁగదా."

అనుటయు రాణియు నారాట్తనయయుఁ దమ సమ్మతులను దమ చారువిలో
కనములనే తెలుపుటయును జనపతి పలుకున్ వెలుపలి సర్దారు వినన్.

"మనసు గలసిన తఱి మఱి మఱుఁ గదేఁ? యతని విడువుఁడు లోనికి నగుచుదెంచు"
మనుడు రాణియు రాసుత చనిరి దవ్వు తెరలలోనికి శ్రీనాథుఁ డరుగుదెంచె.

పలుకు నవాబు: "మీరు ప్రతిభాసమాసీయు లటంచు ధర్మ వి
స్తారమతులంచు నే నెఱుఁగుదున్ దొలి, యిప్డు మీ యచంచలా
చంచలమధైర్యవర్తనము సత్యమయవ్రతమైన దీక్షయున్
దెలిసికొనంగ నేఁ గలిగితిన్ గడు ధన్యుఁడనైతి భూసురా!

కృపణుఁడనై యరయక మీ యుపకృతి కపకృతిని జేయ నూహించితి, నా
యపరాధమ్ము దలంపక కృప మీ తలఁపోక పరి నెఱఁగింపుడు మఱఁన్"

అనవుడు విప్రకుమారుం డను: "నా సాహసమునకు సమాధానము తో
జనవర! నావల యీవలసినయది మఱి యే నవాబు చెంగట నీవిన్.

తనకు నింతవట్టు దయయున్న నామీఁద నొక గులాబి విరియె యొసఁగుఁడదియ
నా కుపాయనంబు నా కిష్టమూ; నదే నా మనోరథంబు నా ప్రియంబు."

నావుడు పాదుషా యనువు: "నా కది జీవము, జీవనంబు, సం
జీవని, జీవికా పరమశేవధి; యీవిరి జీవిత ప్రథా
నావధి నే విధిన్ విడుతు? నైనను దత్సుమ వల్లికం బున
ర్జీవితఁ జేసి యిచ్చెదరి చెట్టిడుచోఁ బువు నీయఁ గష్టమే?"

అనుచుఁ దెరలోనికిని జని తనకుమారి విరి గులాబియా గుల్నారు దరిని జేరి
యొడలు పడఁ గాడఁ గన్నీరు వోడము నతఁడు మాటరాక గద్గదిక రాఁ గ్రోలుకొనుచు.
"రమ్మిటు తల్లి! నా తనయ! రమ్మ మఱుంగిక నేల నీకు నీ
సమ్మన కాంతు వొంతనా? ఋణం బిటు నేఁటికిఁ దెల్లె నీకు మా
కమ్మరొ! నీ మనఃప్రియుని కర్పణ చేసెద రమ్మ"టంచుఁ గం
పమ్మునఁ గూఁతుఁ దోడ్కొనుచు వచ్చి పొరిన్ వచియించు విప్రుతో.

"ఇదిగో! మీ విరికన్య, యియ్య దనమం బిద్దాని కర్పూర్య రిహా
స్పదనాలంకృతి కాని కాక ప్రభు పూజావేదికంగూడ నా

ప్రియ మాగీతి నలంకరింతు మనమున్ విశ్వాసినై దీని యా
కిదె! యర్పించుచు నుంటినం" చనవి కందిచ్చెన్ సుతాహా న్యమున్.

శరమును క్షీరమును గరణి వరభాగీరథియు గలశవారియు విధిన్
గగములు రెండున్ గలసెను బరమ పరస్పరముగాఁగ వారల వలపుల్.

వ్రీడావశ లాననయై చేడియ మేల్ముసుఁగిడి వంచెఁ జిక్కిన తలుకున్
చేసినలన భ్రమఁ దొట్రిలు పోడిమి మాద్యలు చలించిపో నిలఁబడియెన్.

ఒడలు పులకింప, గొంతెము రుద్ధవింగ, వ్యాప్తిక మొ! నత్యమా! యా యవస్థ నేమొ
తెలియ నేరక ద్విజుఁడును నిలిచియుండె నెలమి కోకంబుఁ బూనఁగొన బలుకుతేఁడు.

“లలితమంజుల నెత్రుళా జన్మభూమియా పారసీకోద్యాన వనమునందు,
ప్రభు సిరాజాకరతోపాసనా నిలయంబులైన మసీదుల ప్రాంగణమున,
శక్తిసామర్థ్య ప్రశస్తపారంబైన శ్రీ తురుష్కమత సుక్షేత్రమునందు,
నధ్యాత్మ విద్యా రహస్యనూ సూఫీ ప్రసిద్ధాగమామ్మ సేవనమున,
బూచిన గులాబి విరి యిది పూతనీతభూమి యందంటు కట్టఁగాఁ బోలునంచు
భ్రమిక్షఁ గానృగా నీయఁబడుచు నున్న దట్లు ప్రోచెదో! సుమ్ము నీ యిష్ట”మనుఁడు.

అంగీకారము చూపెను భంగిన్ ధరణీసురుండు వంగి నమస్సుల్
పొంగి ధరాపతి కిడుటయు నంగనయును జేసె నృపతి యాశీస్సు లిడన్.

తుదిపలుకు

కంచు కూర్పును గమలూరు గ్రామంబు గల దంగఁ జరిచర స్థలనూలందు
“శ్రీనాథ” మను పేరఁ జెలువారు నింటి పేర్గల బ్రాహ్మణ కుటుంబములు దశగ్ర్వ
శతేవి కరుణనో యిప్పటికిన్ వార లధికభూవ్యాములై యలగుచుండ్రు,
రిందుండు వారల యిష్టదైవము, వారు చంద్రవతంబొండు నలుపుచుండ్రు,
సోదరులఁబోలె యువకుల జూచుచుండ్రు,
చక్కని గులాబి విరివంటి సారు గలిగి
లలితకళలందు వైద్య విద్యలను జేగు
గాంచుచున్నారు కోటికిం గలరు వారు.

అమెరికను నవల: జాతీయత

శ్రీ బొడ్డపాటి కుటుంబరాయశర్మ

ఇంగ్లీషు, ఫ్రెంచినవలల స్వభావ గుణములను సమగ్రముగ గ్రహించుటకంటె నేటి యమెరికను నవలా స్వభావ గుణములను సమగ్రముగ గ్రహించుట దుర్లభసాధ్యము. ఏలన నమెరికను సాహిత్యమునకు నేడు ప్రత్యేకమైన రూపము నేర్పడుచునని యున్నది. ఈ యుగములో ఇంగ్లండు, ఫ్రాన్సు దేశములయందు సాహిత్యధ్యేయము విషయమున విస్పష్ట ప్రాయములు లోపించినన్ను భావ సంకటములు లేని పటుతర మేధావంతులనేకులు కథా సాహిత్యసృష్టి నిరుపమానముగ చేయుచున్నారు కాని, యా దేశముల యందలి నవలయొక్క యనన్యసదృశ్యము గలిసి యా యపూర్వతకు దారితీసినవి. వస్తువును గూర్చియు, విధానమును గూర్చియు నచట నూతన ప్రయోగములు సాగుచునే యున్నవి కాని యా దేశములలో నీవిధముగ నవ్య ప్రాచీనాదర్శ విచక్షణలు నవలల కట్టి సాహిత్య సంబంధమును లేదు. ప్రథమ ప్రపంచ సంగ్రామానంతర మమెరికా యందలి నవలా సాహిత్యాభ్యుదయమును పరిగణించుచు దాని ప్రత్యేకత్వమును గూర్చి చెప్పవలెను ఇంగ్లాండు, ఫ్రాన్సులతో బోల్చగా నీ వ్యత్యాసము గోచరింపక మానదు.

రచనారీతి యాశతాబ్ది యారంభమునను నమెరికను నవల యాంగ్లేయుల సాహిత్యమున కొక శాఖయనియే చెప్పవచ్చును. ఆ కృతు లాంగ్లమూలములనుండియే సారము పీల్చుకొన్నవి; ఇదమగునటుల చిన్ని తోడికవది వాషింగ్టన్ ఇర్వింగ్ దేశీయ జానపద గాథలను కథాసాహిత్యముగా మలచవచ్చును. అట్లే న్యూ ఇంగ్లాండుపై పూర్వమతాచార పరాయణులయొక్క రాజకీయ నాయకత్వ ప్రభావమును వెల్లడించుచు హాథరన్ నవల వ్రాయవచ్చును. కూపరు అరణ్యకావ్యముల విరుద్ధములు తన్నుక్తము ప్రాచ్య సముద్రతీర వాసుల జీవితమును మెల్విల్ చిత్రించవచ్చును. పరిహాసప్రాంతమునందలి జీవిత ప్రభావోల్లాసములను గూర్చి "మార్క్ట్వేన్", "బ్రెట్ హార్ట్" లు లిఖింపవచ్చును. రంగము, పరిసరములు, దృశ్యములును గూడ నమెరికా దేశమునకు చెందినవి గాక! అందుచే నవి యాంగ్లేయుల కపరిచితములు నగుగాక! విషయమునందుగాని, విధానమునందు గాని యాంగ్లేయుల కపరిచితములైన సాంకేతికములు మాత్రము నాటి యమెరికనుల నవలలలో లేవు. మాంపెలీకయు పరిచయించినది గాక పోవచ్చును. కాని 'విప్లవ' దాటినవో యర్థముగాని రీతిని 'హాన్స్ హోర్డి' వ్రాసిన నాగపెలీనుకంటె తెలుకపనిది కాదు. ఆంగ్లేయుల ధార్మిక నైతికాది దృష్టి పథముతో విశ్వాయము గాక పరిమాణించు నిర్వృత్తియు లమెరికనుల సారస్వతమునందా దినము లలో దృగ్గోచరములు.

ఇగానది యున శతాబ్ది తొంగి చూచుటతో నూతనము. ప్రస్ఫుట ముగు స్వరభాష్యము గొలుపు విలక్షణ వ్రాయగు ప్రత్యేకముగ నది మంత్రాంగభీతము కూడ నయ్యెను. హెన్రీ జేమ్స్, 'విలియం డీన్ హొవెల్స్', 'ఎడిత్ వార్టన్', 'థియొడోర్ డ్రైసర్' మున్నగువారు తమలోతమకు వ్యక్తిగత వ్యత్యాసము లున్నను, వీరందరు ఒకవిధముగ నమెరికా దేశమునదగా నెట్టివాడనని విషయమును గూర్చి పర్యాలోచింపక మానరైరి. అంతే యువకులు కాదు, ప్రౌఢులు కాదు, వృద్ధులు కాదు సమెరికాదేశపు ప్రత్యేకత యేమి? అతని జీవిత విశిష్ట పరిసరము లేటివి? అతడు పరిసరస్థితుల కంటె భిన్నుడగుటచేగాని సంఘజీవి యగుటచేగాని ప్రకృతి యెట్టి తోడ్పడినది? హొవెల్స్, డ్రైసర్ ప్రభృతులు దేశీయ పరిస్థితుల కంటె విరుద్ధమైనవి గల రంగములందు నమ పాత్రలను ప్రవేశపెట్టి యీ ప్రశ్నల సమాధానింప జూచిరి. జేమ్సు వార్టను వంటి, విదేశీయులైన యూరోపియనుల సంఘము కంటెను, సంస్కృతి కంటెను భిన్నములగు పూర్వ రంగములందు దమ పాత్రల నిల్పి యీ సమస్యను బరిష్కరింప జూచిరి. అమెరికనులకు నిజ మైన స్వతంత్రము కలదని వీరలందరు గ్రహించిరి. ఇంగ్లాండ్, ఐర్లాండ్ మున్నగువానికి వలెనే యమెరికాకును సమస్యలు గలవు. కానీ యా దేశములవి రాజకీయ సమస్యలు; అమెరికావి సాంఘికము.

హొవెల్స్, డ్రైసర్ అను వారు నవలాకర్తలుగా జేమ్స్, వార్టన్ లను వారికంటె పరిపూర్ణులుగారు. అయినను వీరికంటె వారు పాలించిన క్షేత్రము విస్తారమైనది. వీరు సృష్టి చేయు విధానము నవోజ్జ్వలము. విదేశీయమైన రంగమంతో సమృద్ధము; క్లిష్టము, ఆధ్యాత్మికానంద జనకమును గూడ గావచ్చును. కాని, దేశీయమైన రంగములో నొకడు జీవితయాత్ర సల్పుచున్న దానిని సాధ్యమైనంతగ చిత్రించుట మిక్కిలి ముఖ్యము.

కాని యీ స్వదేశీయ విదేశీయ రంగములలో నెట్టి సంబంధము లేని యొకానొక యంతస్సారమును మానవునియందు వ్యక్తము చేయుటయే నవలా కారుని కర్తవ్యము. పరిపూర్ణ సాంఘిక పరిస్థితుల చిత్రణముగల రంగ మితివృత్తమునకు యథార్థత్వము సాధింపవచ్చును; పాత్రల సుసాధి భేదము గల్పింపవచ్చును; ఔత్సుక్యమును, సౌందర్యమునుగూడ గల్పింపవచ్చును. కాని, యుదాత్తమగు నవలలో పాత్ర పోషణముతో నది సమప్రాధాన్యము వహింపలేదు. హొవెల్స్, డ్రైసర్ అనువారి పిమ్మట వచ్చిన నవలాకారులు ప్రముఖముగ నీ పాత్రపోషణ విషయమున సంపూర్ణదృష్టి నుంచిరి. వీనిలో కొందరు వారివారి ధ్యేయములను, సాంకేతికములను నైతిక సంబంధితములైనవి. వీరందరును బాహ్య రంగమును చిత్రించుటయందే నిమగ్నులైరి. అట్లు విలక్షణతగల పాత్రల సృష్టి సంగ్రహించక కారణముచే వీరిని సృష్టికర్తలనుట కొంత వీలులేదు. ... ఘనులైన మానవుల బరిశీలించలేకపోవుట కారణముచే వీరిని విమర్శకులనుటకు నంత వీలును గలదు.

అమెరికనులకే యున్నదనిన విశిష్టలక్షణములను అతిశయముగ వ్యక్తపరచుటయు, దాని పైననే మార్పునిల్పుటయు బుద్ధికంతగా సుగమము, మనస్సునకంతగా సంతోషప్రదమును కాదు. ఈ యాత్మాన్వేషణము వలనను, వ్యగ్రత వలనను మేలెంతకలదో కీడు నంతకలదు. సాహిత్య (ప్రసిద్ధ) లిప్సత్వము, సువ్యవస్థ బంధము, సమన్వయము మనకు లభించుట కష్టమని యిట్లుగా చెన్నదగును. ఇంగ్లాండులో యొక్క కాలమును నవలాకారుల యుగమనుటకంటె నవలల యుగమనుట చెప్ప కావలె, అమెరికాలో నట్లు కాదు. సింక్లేర్ లూయీ, జోసఫ్ హార్గెషైమర్, విలా కేథర్, విలియం ఫాక్నర్ వంటి ప్రసిద్ధ నవలాకర్తలు కనీసము రెండుగుర్తుండు కలరు. వీరవ్వరేని యొక్కరియొక్క నవల ప్రాని పార వేసినట్టివాని వట్టిగలోక చేసినవారు కారు. వీరికృతులు విశిష్టములైనవి. అవి యితరులవని భ్రమపడుటకు వీలులేదు. వీరి కృతుల యందొక్కడును ప్రతిభాపూర్ణమున వ్యక్తిత్వము యుండును. అవి భిన్నముగ సంబంధరహితముగ నుండదు. అట్లే వీరి వ్యక్తిత్వాతిశయము వీరి కృతి నిర్మాణము చేతను మసకబారునది కాదు.

ప్రథమ ప్రపంచ సంగ్రామానంతర సంవత్సరములో పుట్టిన సింక్లేర్ లూయీ నవలపేరు "రాజవీధి" 1 అది యెంత మాన్యతను మాదరణలను ఎంత ప్రఖ్యాతి సంపాదించెను, యంత యసాధారణమునగు సర్వప్రియత్వమును కలిగి. సింక్లేర్ నకు ముందు గతించిన డ్రైసర్ ఇంతటి యోగ్యతగా; తెలంగి పోగా తెలుగు దుగు. ఇంత ప్రమేయము లేనివారికి కూడ జోక్యమును కల్పించు కొన్ని యున్నత గ పరిశీలనాంశము లెక్కింపదగును. ఇతని నవల అమెరికనుల సంప్రదాయము పైనను, నవీనత పైనను గంత

యాత్రిక. 'సింక్లేర్ లూయీ' నవలయైన "రాజవీధి" డ్రైసర్ నవలలకంటె తీవ్రతరమైనది. అమెరికనుల మాధ్యమిక వ్యాపార వర్గ దుల కది గొడ్డలిపెట్టు. అయ్యూను నది లోకప్రియతను సంపాదించెను. ఈ ప్రజామోదమునకు ప్రధానహేతువు యా నవలలలోని గుణము గాదు. సింక్లేర్ లూయీ రచన రచనము, డ్రైసర్ రచనము కంటె మనోజ్ఞమగుచో నాతని నవలలోని నాయిక యందుకంటె నీతని నవలలోని నాయిక (జెన్నీ)3 యెంతయో మిన్న మానవత్వ మున్నది. కాని యిది యేవియు నంత ప్రధానములైనవి కావు. ఆనాడు బూర్జ్వాదైన వారి నెట్టి యుత్సాహము, ప్రలోభితమైన శక్తులేక సాంఘిక మనస్థితిని, యాంత్రికయుగమును బాగుగ చిత్రించి వారు. అదియే యాతని కీర్తికి ప్రధానహేతువు సంఘము తన్ను తాను నిరుటకు చిత్రముగా నుండును. ఆ కేవలము చిత్రించుట గాదు; ఔత్సుక్యము. ప్రదర్శనము, ప్రాంజలమైన భావలో దానికి దానిని మూర్తివంతము చెప్పగలెను. అదితా చెప్పడట్లు రచనతో కంటబడినదిగా నిరూపించును. సంఘము, తానువ్యాప్తించిన జీవితము నాదర్శముతో పోల్చి గాని రచయిత వివరింపగలిగిన నున్నది లేదు. 'లూయీ'యూ, నతని యొడు కారణములను ప్రకృతి

(1) 'Main Street' is the novel of Mr. Sincliar Lewis.

(2) 'Jennie Gerhardt' and 'The Financier' are the novels of Mr. Dreiser (3) 'Jennie' is the heroine in 'Jennie Gerhardt' of Mr. Dreiser, the fore runner of Mr. 'Sinclair Lewis.'

సత్తముతోన పాశ్చాత్యనాగరికతాదృష్ట్యా అమెరికా దేశ పరిస్థితులం బరిశీలించిరి. అమెరికనుల సాంఘిక వ్యవహారములు, వాద్యములును తమకు నచ్చినవిగాని, యోగ్యములుగాని లేవు. ఆ విషయమును వారు ఘంటా ప్రమాణించినట్లు చెప్పివేసిరి.

ఈ శాఖకు జెందిన సాహిత్యము బాగు కొంతకాలము విశ్రాంతించెను. కాని మరి యీ శతాబ్దియందు మళ్లనిండి యారంభింపబడిన యుద్ధముతో విప్లవము కానవచ్చుచున్నది. కాని, నాటి సూక్ష్మదర్శిత తెల్లనిదగు నాగరికత ప్రపంచక్షేత్రమున గుంతివృద్ధి గోచరింపగలదు. నాటి సార్థక సంస్కారముల యొక్క ప్రతినిధులను గోచరింపగలదు. 'లూయీ' తోడ. వారిలో బ్రాకులైడ రోడ్సు నాటికి కప్పదైన 'అపని సిస్టర్' మరికొంతయై విశ్వప్రచార మున్నది. గ్రాంథికంగ ననివదన విముక్తత్వముచే ప్రచారమున్నది.

ఈ గ్రాంథిక భావప్రముఖ్య కేవలము లోపముగాదు వారి నాటకు చేసినారు నాగరికుల సంపదలెవరి వారి కోర్కె. ఈ కోరికచే వారికే బుద్ధి పొందు మ వన్నంతగా దరి మున్నంత? నాది! తాము ప్రశంసించు నాగరకతయందు విచ్ఛేదము వ్యాపారకర్తం విప్లవిద్యావిద్యలవి సంజ్ఞైలై క్రొత్త పాత్ర ప్రశంసలకు యుద్ధార్థ విషకజ్ఞానము గ్రహింపవలదా? తాత్పర్యంత మైవను వారి వ్యవహారముల యందు యథార్థాన్వేషణ మున్నది. అరిష్టమ్ముగ తమ్ము భాషాంగమైన చక్కని గుర్తించి దప నాటి రచయితలు శాపము గాంచినారు. అదియొక యూపలో కాపునకు పోతింజోసిన పలుగని విరపమైన భావ తరి వసపడే. వైవిధ్యము లేక నాటి యువకులకు విసుగు కొల్పెను. ముగుస్త సూక్ష్మమై కంపుపుట్టించే సెరువారిగుర్తైన మనుపుతో నుం నాగరికులు రక్తనూంప హీనమైన సంగను పలుకుకుంటు స్త్రీపురుషులను, నాగరికతను గలదనులలో కొంత నిజము లేకపోలేదు. నవీనుల ప్రాచీనత విన భావము ప్రాచీనడిన సాహిత్యము జెప్పి, తమకనుభవమున విల తప్పిన క్రొత్త భావములను క్రొత్త మార్గములను జెప్పి, భావములందు కొన్ని మార్పైన ప్రయోగములు చేసి మార్పుల నూ యువకుల యుద్దేశము

ఇప్పటి తరుణ శతాబ్దియందు సంఘ విమర్శకులైన అమెరికను నవలాకర్తలలో 'లూయీ' పనుటాయనుసాదు. కలవారు సేవ వారినిం దీక్షించిందుల కోరకు కథాసాహిత్య విద్యార్థి విద్య విస్తృతముగ గ్రుడ్డిపరుచు; సయ్యద భాగ్యము నేని చూచుకోవలెను కాని, సహాయకారణంగా వీను రైతుల దాని రచనలో ను తిత మైన శిల్పము నలువంకలకు సంస్కర్తృభావ పేరుకుంది గూడలను పాప పంకిల దూషితమైన సంఘజీవితపు రోతలు పాతలకు మునిగి, వివేకవిడి విచ్చిన మానవులను బట్టబయలును. వారి లోపముల కొంచెం తిట్టిపోయినో వారి కంత హేమూడించును. అటు పోలిన కావ్యకర్తలను ప్రేమాస్పదులు తిట్టువడుట వింతగాదు కదా!

హాగ్రాముల విస్లమునకు బూర్వము గ్రీసు, ఫ్రాన్సు, ఇంగ్లాండు దేశములలో వెలసిన నాగరికత బట్టి ఈ విమర్శక నవలాకర్తలమెరికా దేశ నాగరికతను బరిశీలింపజొచ్చిరి. ఆ కొలతబద్ద తలవ అమెరికనులకు వారి పెక్కు తలలను, తమ తక్కువలను దెలిసినవి.

ఇట్లు కలయా పెరిగియు నిజరూపము సవవంపాగించుకొనక కోరగ యూ తక్కువదనము వీ జాతీగత పెరిటం బెం పొందించుకొనగోరుట సుంగ విచిత్రమైన విరోధమువ్వు. ఇతరుల ననుకరించుటయందుం గంటె వాత్మపరికూచే దమ జాతివిశిష్ట గుణమును దెలిసికొనుటయందే మాతృత్వమున్నదని వారు విశ్వసించిరి తమాగ్లమున పను గతము సుగతి మగునవియు వారి భావము. నిజముగ నమెరికా సాయుక్తరాష్ట్రముల కొక గతియని కలదు. అదియు బహుధా యోగ్యమైనది. ఎట్టిదో కట్టి మార్పు జాతీయ భావవైగ్యాత్మము త్రిగ్గాయా ప్రేరిత మనస్కులైన నాటి రచయితలును, పమూహకొరువును వన్యసాహిత్య రూపమును జేసెను "ఇది యుత్తమము?" గూల వరిక్షించి, "యిది యమెరికనుల జాతి గుణము గలదా?" యని పరిశోధించుచుండిరి. తొలుత నమెరికా యే యింగ్లాండునుండి విముక్తి నొందుటకై రాజకీయముగ స్వాతంత్ర్యము ప్రకటించెనో, ఇప్పుడు నా యింగ్లాండుదేశము నుండి విడి దినొందుటకే సాహిత్యపరముగ నీ స్వాతంత్ర్యము ప్రకటించెను. అమెరికను నవలలు ముగుడు వాడుక చేయుటడెనవాను. నాటి యూలాధారముగ్రవ సంప్రదాయములు. స్మృతులు, కవితాసంసారములు పాత్రల యాచార వ్యవహారములును సమస్తము నాంగేయ మనందరకును. అందుచే దమ నవలలో నీ యాంగేయ లక్షణములు, ప్రభావమును తెగి స్వతంత్రరూపము ప్రకటించుట యావశ్యకమని యమెరికను రచయితలు చిరకాలము భావించిరి.

సాహిత్య స్వాతంత్ర్యము, రాజకీయ స్వాతంత్ర్యము వంటిది కాదు. ఇది బహు దుస్సాధము. ఈ రచయితల ప్రయత్నము లన్నియు విఫలమగుటకు పరిస్థితులు సరిపోలే; రాజకీయ విప్లవమునందెవరితోను బయోగాత్మకము కాని తిరుగు గమ్యము తెలియక పోయినను దాని కొక యొకచోట ప్రారంభము నుండి నరేను కదా! ఆ రీతిగ నమెరికాలో యువరచయితలు స్వతంత్రరచనలకంతేని కొన్ని వాదము తప్పించి ... నమెరికనుల కథా సాహిత్యమును జననసాధారణముగా సాధ్యపడెడి నాడు నిరి యీ యుగపుపోటుకు నాటి యీ స్వాతంత్ర్యము రక్షించు కొనగను. ఆంగ్లేయులుల వాస్తవికగల హేతువులచే పర్యవసము తెలుసుకొన్న యాదర్శములనుకూడ నీ యుత యిం మున్నంత రైగ అంగ్లేయులుకొనిద్దరి వలెను. నీకు ప్రత్యేకతలకుత్తు కొనబడెను.

ఈ తరుణ నవలాకర్తల పెక్కు మంది పారిస్‌లో సాహిత్య శిక్షణనొందిరి. తమ నియ్యాభిరుచులపై ప్రబలించిన యాంగ్లేయ ప్రభావమున కివిప్రత్యర్థ్యము లభించుట, యమెరికనులకు మునావలెనాయెను.

క్రీ॥ శ॥ 1778 లో రాజకీయ స్వాతంత్ర్య సమయముందు తోడ్పడినట్టే ఫ్రాన్సు నేడుకూడ నమెరికనులకు సాహిత్య స్వాతంత్ర్యసముపార్జనకు దోడ్పడినది. దీనితో నమెరికను నవలా సాహిత్యమిప్పుడు ప్రత్యేకించిన మేధనూతన యాలింగల ఫ్రెంచి నవలా సాహిత్యమై పోయెను. ఏ సాహిత్యముగాని నూటికి నూరుపాళ్ళ తర సాహిత్యము కాజాలదుగదా! ప్రతిష్ఠ ప్రపంచమంత నవలాకర్తలైన పెక్కుమంది యుత్సాహుల నాకర్షించినట్లే యీ యమెరికను యువక నవలాకర్తలనుకూడా ఫ్రాన్సు మహోదయము నాకర్షించెను. ఫ్రాన్సుదేశ సంప్రదాయములను బూర్వతరము నుండియు గాంచుచు తమ జాతీయతను నిరూపింప సెంచిన జేమ్సు జాయిస్, మిస్. గెర్ట్రూడ్ స్టైయిన్ వంటి యాంగ్లేయులు

పైన యీ ఫ్రెంచి ప్రభావమునకు లొంగిపోయిరి. ఇట్టి యుదాహరణములు ఫ్రెంచి రచయితలకు నవ్యతత్త్వావేశము, నూతన సమాశ్వాసమును కల్గించినవి. వీరి భావచ్ఛాయలలో నేటి క్రొత్తదనము జాపింప నత్యుత్సాహపడిరి. వీరి కాంగ్ల భావయం దతిపరిచయముచే నవజ్ఞ కలిగినది. అందుచే నా భావ వారికి సమర్థమైన వ్యక్తీకరణ సాధనముగాఁ దోఁచలేదు.

అటు సాంకేతిక ప్రతిపత్తిఁ జూపగల 'ఎర్నెస్ట్ హెమింగ్వే' మొదలుకొని, యిటు పూర్వాచారపరాయణతకుఁ జేరవచ్చిన 'లూయీ బ్రూమ్‌ఫీల్డ్' వఱకు నీ ప్రభావమునకుఁ బ్రబోధితులగుటలో నాశ్చర్యము లేదు. ఏలన, వారు చాల కాలము పారిస్ నగరమందుండిరి. కాని, చిరకాలము అమెరికా సంయుక్తరాష్ట్రముల యందే తమ జీవితమును గడిపిన విలియం ఫాక్నర్, 'జేమ్స్ కజిన్స్' వంటి వారికిఁ గూడ నీ ఫ్రెంచి ప్రభావము సంక్రమించుటలో నాశ్చర్యమున్నది. ప్రౌస్ట్ స్వీకరించు విధానముతో జాయిస్, స్టైయినుల విధానమును సంధానించి, పరిశీలింపఁగలవారికి యీ ఫ్రెంచి ప్రభావ మవగతమగును. మన యనుభూతికి సన్నిహితములుగాని, యాంగిక వాదకౌశలములు గల పాత్రలను భావికముగ సన్నిహితముఁ జేయఁగల భూతగ్రహణ యంత్రముతో వలె నా విధానమునందుఁ బాత్రల పరిశీలన ముండును. ఆ పాత్రల యాథాతథ్యమునకును, మన యాథాతథ్యమునకును నడుమనున్న వ్యత్యాసమును సూచించు తెరవలెఁ గూడ నీ పరిశీలనా కటకము తోడ్పడఁగలదు. కాని యీ ఛాయఁగల రచనము లోకాదరమునఁ బడయఁజాలకపోయెను. అందు విశదీకరింపఁబడిన పాత్రలు, దృశ్యములు, నింతకుఁ బూర్వము పరిచితములైనప్పుడు నంతెంత దుర్గ్రాహ్యములై నిరాదృతములైనవి. ఈ కాలమున నమెరికాలోఁ బ్రాముఖ్యుఁడైన నవలాకర్త విలియం ఫాక్నర్ స్వస్థానమున స్వభావయందు సర్వప్రియత సంపాదింపలేకపోవుటకుఁ గారణ మీ ఫ్రెంచి ప్రభావ మతనిలో స్ఫురించుటయే యనఁదగును.

ఫాక్నర్ రచించిన నైదు నవలలు. ఈ యైదింటియందును సంయుక్తరాష్ట్రములలో దక్షిణభాగమే రంగభూమి. అచటి ప్రాంతీయులకును, మన్య ప్రతీచ్యులకు వలె నీ రంగవిన్యాస మంగ్లేయ పాఠకులకంత సుపరిచితము కాదు. భాషా విషమత్వము వలన నీ నవలలు తీవ్రబలాత్కారమును, ప్రబల దౌర్జన్యమును, సంకుచిత సాంఘిక శాఖాభిమానమును సూచించుటయే ప్రధానముగ గోచరించును. సురాపానము, పాశవిక కామము, మస్తాదము, మున్నగు నీదృశదోషము లీ నవలలలో క్రియావేగమునకుఁ దోడ్పడుచున్నవి. వీనికన్నిటికిని గార్యరంగము 'మిసిసిపి'నది క్రింది పరీవాహప్రదేశములో నొక సూక్ష్మభూభాగమన్న సంగతి నతఁడు మఱపు రానీయఁడు.

అప్పటికప్పుడు నమ్మరానివై, భీతిఁగొల్పు రకరకములైన దౌర్జన్యముల నతఁడు చూపును. ఆ పాత్రలు 'డొస్టయెవ్‌స్కీ' పాత్రల వలె వికృతములు, హాస్యజనకములునై యుండును. ఫాక్నర్ రూపొందించిన కృతులు సామ్యతేగముగ నెంత వ్యక్తీకృతములో జాతీయతచే నంత యమెరికా సంయుక్త రాష్ట్రములు, ప్రజాంతర్యుద్ధ ఫలితముగఁ బ్రబలిన శ్వేతదివాళిముల నడుమఁ బ్రవర్తిల్లినవి. కాంప్సన్స్ (Compsons) కుటుంబము. క్షీణదశోన్ముఖమగు నట్టి శ్వేతజాతి కుటుంబమునకుఁ జెందిన యుత్పత్తిము సంబాంధిక క్రౌర్యము, మూర్ఖత, దురాశ, యాత్మహత్య, రక్తసంబంధుల కాముక వ్యాపారాదికము నుండుట యంత సహజము గాదనవచ్చును. అపరిపక్వము, నపరివృత్తమునగు భావ కొంత కొంతకుఁ బరిపక్వము బరివృత్తమును గాఁగా, క్రూరకము సద్భుత విషయ విశేషములు గూడ భేదములవలె నందు ఘట్టములు పోనుపోను పరిస్ఫుటములై నడచిన యాతని నవలలు గలవు.

కేవల ప్రగతియందును, సంఘధర్మాభిజ్ఞతయందును 'లూయీ బ్రూమ్‌ఫీల్డ్' కంటెఁ గించిదల్పుఁడయ్యు, ఫాక్నర్ జాతీయమైన నవలా నిర్మాణకళయం దధికుఁడు. అతని సాంఘిక శాఖాభిమాన మనగుణమగుటకంటె నుగ్రమైనది. ఇంగ్లాండు నందలి యింగ్లు సంఘములు, మూల మూలలు విహరించి వానియందుఁ బుట్టి పెరిగి, సభ్యసమనము జాపినంతమాత్రముచే డికెన్స్, హార్డీ ప్రముఖులాంగ్ల నవలాకర్తలు కాకపోయిరా?

ఇతని కత్యంత యించుక వికృతి ప్రభావములు సాంకర్య ప్రవర్తనము. చాలవఱకు మాంసలము నీగ్రో జాతిది; వరూపములు జర్మనులవి.

ఈ వ్యక్తమైన సంకుచిత జాతీయత విరమింపఁ దగినదనియు, నవలలలోఁ గాల్పనిక జగత్తులు సృష్టింపఁ బనిలేదనియు వాదించు వేఱొక శాఖవా రమెరికాయందు బయలుదేరిరి. మిస్ 'విల్లా కేథర్' వీరిలో లబ్ధప్రతిష్ఠురాలు. 'జేమ్స్ బ్రాంచి కేబెల్' కట్టుకథలలోను, 'జోసెఫ్ హెర్గ్‌షైమర్' ఐతిహాసిక కథలలోను, కాల్పనిక శాఖయందును ప్రబలులు. తన జీవితకాలముననే యానవర్తమగు ప్రజాదరమును జాలకని నిస్తంద్ర కీర్తి సాంద్రయైన మిస్ విల్లా కేథర్ తొలుదొల్త రచించిన రెండు నవలల యందును జాతి జాడ్యము దుష్ప్రాజ్యమగుటచే మత్స్య ప్రతీచ్య వాతావరణమున్నది. కాని, ఫాక్నర్ ప్రభృతుల సాంఘికాచార పరిశీలన నైశిత్యమును, సంకుచిత జాతీయతా పక్షపాతమును లేవు. భాషాసౌకర్యమునకు శిల్పసౌభాగ్యమునకు కేథర ప్రసిద్ధిఁ గన్నది. కాని, యామె సమకాలిక జీవితమును జిత్రింపలేదు. భూతకాలిక చిత్రణమునకే తన ప్రతిభ సమర్థమని స్వశక్తిని గుర్తించుకొన్నదామె. (5) మహాకావ్యములఁ దగిన యిర్లక నవలికల యందామె క్రమక్రమముగ సిద్ధహస్తురాలయ్యెను. ఈ తరములో నింగ్లాండునందు విల్లా కేథర్ కంటె నగ్రస్థానము గలిగి యశస్వినియైన వారి నమెరికాలో జాడఁజాలము.

దివ్య వస్తువు, శిల్ప సౌందర్యము, వీరపూజ, విస్మృతిరవిభావ భావనా పరమశీమ, వన్నియు నెప్పటివలెనే యున్నను నీమె కృతి రచనలలో సంజ వెలుగుల వంటి వలపులు విలవిలలాడినట్లుఁ దోఁచును. ఇది యొక కేథర్ నవలలయందే స్ఫురించినచో నది సహజముగ శిల్పులందఱకు వార్ధక్యమునఁ గలుగు శమన దశయేమో యనుకొందము. కాని యీ నాఁడు 'థార్న్‌టన్ వైల్డర్', 'ఆలివర్ లాఫార్జ్', 'రాబర్ట్ నేథన్' ప్రముఖులగు యువకుల రచనలలోని శక్తిగూడ క్రమముగ క్షీణించుచునే వచ్చినది. దీనిని బరిశీలింపఁగా సమకాలిక చిత్రణమెంత వికృతము, నవినీతికరము, దౌర్జన్యపూరితము నైనను, దాని కొలఁది శక్తియుక్తులతోఁ బరుగులిడి ప్రస్తుత జీవిత జలావర్తమున మునుఁగుచు తేలి మునిఁగి పరిసరముల నన్నిటంబల వేటాడుట యింకను నవలాకారుల జవసత్త్వములున్నవా యనిపించును. విషయ, దేశకాల వ్యవస్థాపరిచ్ఛిన్నములుగాని రచనలు సాగించు సముచిత భావనా పరులకు, భాషాసంప్రదాయాభిజ్ఞులకు, సుదాత్త ప్రతిభాశాలురకు, స్వచ్ఛ శిల్పులకు, నే నాగరిక దేశమందైనను గౌరవ స్థానముండుట యుచితము. అట్టిది, యమెరికనుల నవలా సాహిత్యమున నిట్టివారి ఏకులలో లేనట్లుఁ దోఁచును. తాత్కాలిక నిత్య నైమిత్తిక పరామర్శకులకే దిక్కు కాన భావి యున్నట్లు స్ఫురించును. కాని, యనుభవాతిశయ పరిపూర్ణమైన భూతకాల మనివార్యముగ భావి కాలమున కమూల్యమగు శాసనరూప సందేశము నొసఁగక మానదు.

నాలుగు స్తంభాలాట

శ్రీ బాదరాజు శ్యామసుందరరావు

వచ్చేవాళ్ళు

రాం......చిత్రకారుడు......వయస్సు 25 సం॥

కాంత్ } రాం స్నేహితులు { వయస్సు 30 సం॥
కిరణ్ } { వయస్సు 22 సం॥

శశిక......రాం ప్రియురాలు...వయస్సు 20 సం॥

[స్థలం : విశాలమైన చిత్రశాల సమయం : ఉదయం 9 గం॥లు (తెర లేచేటప్పటికి) చిత్రశాల గోడలనిండా బొమ్మలతో నిండివుంటుంది. రెండు మూడు కుర్చీలు, బల్ల, ఫోటో స్టాండు, పడక కుర్చీ దగ్గరా. రెండు మూడు రకాల గీసిన చిత్రాలు పొడుగు పొడుగుగా స్టాండుమీద పడేసివుంటాయి. ఒక కాన్వాసు, సగం చిత్రం వ్రాయబడింది, స్టాండుమీద వ్రేలాడుతూ వుంటుంది.

సామాన్యమైన సౌందర్యవంతుడు రాం పడకకుర్చీలో కూర్చుని వుంటాడు. చేతిలో కలర్ పెన్సిల్, ఏదో ఆలోచిస్తున్నట్లు అతడి కళ్ళు అనామూలలు వెదుకుతుంటవి. గోడలోంచి "అరే రాం" అని కేక వినిపిస్తుంది.]

రాం : ఎవరైనా స్వాగతం. (తలుపు తెరచి తెరవైపు తిరుగుతాడు.)

కిరణ్ : (ప్రవేశిస్తూ) నేను రా కిరణ్ని. (అందమైన విగ్రహం. నీటైన ముస్తాబు. నటుడు ఇలా వుంటాడు.)

రాం : ఆ కుర్చీ లాక్కొని కూచోవోయ్. ఏం కథ? ప్రొద్దున్నే బయల్దేరావు.

కిరణ్ : (కూర్చుంటూ) ఏం లేదు. ఇక్కడికే బయల్దేరాను. ఏంచేస్తున్నావో చూద్దామని.

రాం: ఏదో మామూలు ధోరణిలో ఆలోచిస్తూ కాలం గడుపుతున్నా బ్రదర్.

కిరణ్ : మరచిపోయాను. మొన్న బొమ్మ వేస్తున్నావు. ఏంచేశావు?

రాం : ఇలా తొందరగా తేల్లేదోయ్. సరైన మూడ్ రావడంలేదు.

కిరణ్ : నాన్సెన్స్. ప్రతి ఆర్టిస్ట్ మూడ్ మూడ్ అంటారు. ఏమిటో గొడవ!

రాం : అదంతా తీరిగ్గా ఆలోచిద్దాం. ఆ కాన్వాస్ పెయింట్ చూడు. ఇంకా పూర్తికాలేదనుకో—పరిపూర్తి అభ్యుదయ భావాల్తో చిత్రింపబడ్డది.

కిరణ్ : (లేచి కాన్వాసు పరీక్షగా చూస్తుంటాడు) ఆ బావుంది, కాని—

రాం : (చిరునవ్వుతో) అబ్బ. నీ కానీ రాకెత్తింది—ఏమిటి నీ సందేహం.

కిరణ్ : నువ్వు వేసినంతగా భావించబడిందా అని—

రాం : ఎందుకలా అనుకోవాలి?

కిరణ్ : చిత్రంలో భావస్ఫురణ బాగానే వుంది.

రాం : మరి ఏమిటి లోపం?

కిరణ్ : తొందరపడతావేం? నీ చిత్రం స్వభావాన్ని బాగానే చూపుతున్నది కానీ అగాధాన్ని చెప్పటానికి మాత్రం కాదు. అసలు మామూలుగా వుందా అని నా అనుమానం.

రాం : పిచ్చివాడా! ఎందుకు అనుమానం? చిత్రాన్ని బాగా పరిశీలించు తీక్షణంగా పరిశీలించు. అందులోని రంగులు—నా భావాలకు సంకేతాలు. ఆ చిత్రంలో తొంగిచూసే భావం—నా హృదయంలోని వెలుగు—కాంతి పుంజం (ఆవేశంగా) నా కన్నీళ్ళు—నా ఆశలో—దీనలోపం విడిపించాను—ఆ ఆశ—ఆ ఆశయం ఇందులో ప్రతిఫలింపించింది. అది నిర్మలమై—అందని ఆ అద్భుత లోకం—తీరని దాహంలా. గంభీరమనస్సుతో చూస్తేనే తెలుస్తుంది. నన్ను హేళన చేయకు.

కిరణ్ : నిజమే. నేను కాదనటంలేదు.

రాం : అలాంటప్పుడు. ఆ చిత్రాన్ని చూడు—అర్థం చేసుకో. ప్రపంచంలోని మానవుల ప్రాణత్యాగాన్ని జాలిపట్టి బయటికి లాగి నిరూపిస్తున్నా. ఇందులో రాతివంటి ఒక మానవుడు. ఇంకో మానవుడిమీద—కర్కశత్వం, ద్వేషం, మదం, కత్తి పోరులు గర్వం కలాయించే గురుతుంకొర సిద్ధాంతం, చూడు. అంతేనుకో—వాడు—ఆ బక్క చిక్కి. చెక్కిళ్ళు లోపలికిపోయి, డొక్కలు పీక్కుపోయి—కొట్టుకుంటున్న పిల్లల్లో, శోషపోయి తిన్న ఆకులున్న అర్థాల్తో, దాహపెట్టి, విషాదంలో వున్నాడే—వాడు అన్నింటిలో కాని ప్రతీక్ష వేసుకున్న మానవుడు. దరిద్రదేవత బంది—ఒక మానవుడి వికటాట్టహాసం—ప్రళయకాల రుద్రవ్యగ్రతలా దడపుట్టిస్తే నిలుచున్న శిథిలమానవుడు, శల్యావశేషుడు.

కిరణ్ : (కాన్వాసును పరీక్షగా చూస్తుంటాడు.)

రాం : కిరణ్, అతనో నాడు కిందైన మానవుడు. ఇటీవలి గిరించాలా? ఉత్సాహంగా వుండాలా—లేక ఇలా వుండాలా—ఇలా కాదూ—వాడు దూకుతున్నాడు బరిబాదికి—ఈ కుళ్ళు సంఘాన్ని—సాగదొక్కి విప్లవాగ్ని గురించి కొరకు చిహ్నాన్ని—పనులు చేస్తున్నాడు. "నా ప్రతీక"—అంటున్నాడు. ఏ కిరణ్ ఈ చిత్రం శరీరంకాదూ? నా ఆవేశం, నా ఆశ, దీన్లో ప్రతిఫలిస్తున్నాయంటావా? చెప్పవేం?

: నీలాంటి ప్రభాకరం లేకపోతే నా కోసం అర్థం చేసుకో ప్రదా. ఈ చిత్రాన్ని చూసిన స్త్రీ నన్ను ప్రేమించదు.

: కాని. నేను రవివర్మని కాను. పద్మశ్రీ బిరుదు పొందిన వా [illegible] ప్రేమకోసం బలి అయినా [illegible] కాను.

: నీ మొఖం. ఒక నాటకు అందమైనది అంటావేం!

: కాదంటే, ప్రతి స్త్రీ ప్రేమకోసమే నాటకాలు [illegible] ఇంకా ప్రపంచంలో నీకే తెలుసు అంటావేగా!

: అనవసరంగా చెప్పలేనిది. ప్రతి జీవితం — [illegible] ఒక్క మనసు కోసం తపిస్తుంటుంది. అది లేనివాడి జీవితం వ్యర్థం.

: నేను కాదనను. అంతమాత్రాన ప్రపంచమంతా ప్రేమ కోసం స్త్రీ మాటా ప్రదర్శనం [illegible] ఎక్కడైనా [illegible] ఏమిటి!

[illegible] విను రాం. [illegible] సౌందర్య [illegible] స్త్రీ [illegible] కాదని నా నమ్మకం. [illegible] చిత్రించు — [illegible] చిత్రించు. మొదటి చిత్రం [illegible] ఏడిపించినా — ఆ విషయం నమ్మకం. [illegible] స్త్రీ [illegible] ఆ కాలంలో ఆశ వుండే రాం — [illegible] కేవలం ఆశ లేదు.

[illegible] అక్కడే [illegible] నా [illegible] ఎదురు చూస్తుంటాను. అదే సంపూర్ణ [illegible] విశ్వాన్ని అల్లుకొనే [illegible] నా భవిష్యత్తు [illegible] చిత్రించే దినం — [illegible] వస్తుంది. ఆ దినం అహంకారానికి [illegible] — [illegible] వారం [illegible] కాదు. కాని నాకు మాత్రం [illegible] లేదు.

: ఎలా [illegible] మనస్సు ప్రపంచాన్ని అర్థం చేసుకో. [illegible] నీవు [illegible] లేదు. నీవెప్పుడూ అరాక [illegible] అనంత సౌందర్యం. అమృతసౌఖ్యం అని [illegible] ఇంక నీలో అభ్యుదయ [illegible] అయ్యాయి. [illegible] నీలో ఏనాడు [illegible] భావాలు [illegible] — నీ మనస్సులో గాఢమైన, తీవ్రమైన, బలియమైన వ్యక్తిత్వం విప్లవాత్మకమై [illegible] — [illegible] జ్ఞాపకముంచుకో. ఆ నాడు [illegible] నా చిత్రాన్ని మెచ్చుకుంటావు. నా భావాల్ని, నాటకాల్ని [illegible] నీ [illegible] అంధకారంలో వున్న [illegible] మనస్సు [illegible]

కిరణ్ : ఓస్. మనస్సు "[illegible]" [illegible] అనుకుంటున్నావు. [illegible] మనస్సు ప్రేమ [illegible] ఆ ఘడియరాక తప్పదు. [illegible] అర్థం చేసుకోలా —

రాం : [illegible] ప్రపంచం [illegible] తెలుసు నాకు.

కిరణ్ : [illegible] మనస్సు "తెలుసు" అనుకుంటున్నావు కాని, నీకు [illegible] — [illegible] ప్రకృతి [illegible] సౌందర్య [illegible] —

రాం : అలా [illegible] స్త్రీ [illegible] కాని [illegible] నా దృష్టిలో.

కిరణ్ : [illegible] ప్రకృతిని చూడండి. స్త్రీ [illegible] కాదు.

రాం : ఎందుకు కాదు. ప్రకృతి — స్త్రీకు [illegible] ఏమిటి? స్త్రీ [illegible] ప్రకృతి [illegible]

కిరణ్ : అంటే స్త్రీ పిల్లల్ని [illegible] యంత్రము [illegible]

రాం : [illegible] — అంటే

కిరణ్ : అంటే?

రాం : అంటే స్త్రీలలో [illegible] కాదు. [illegible] అది [illegible] ప్రపంచ [illegible] కాని రెండోది నా [illegible] అద్భుతయాన్ని [illegible] ప్రేమను ప్రేమిస్తుంది. [illegible] ఆదరిస్తుంది [illegible] అంతమాత్రాన [illegible] కాదు. [illegible] ప్రేమిస్తుంది. కాని [illegible] కామించదు.

కిరణ్ : [illegible]

రాం : కాదు. ఎప్పటికి కాదు.

కిరణ్ : తప్పకుండా [illegible] ప్రేమ [illegible] నీ కలకల్ల. నన్ను ప్రేమించిన స్త్రీ నీవు [illegible] విలపిస్తుంది.

రాం : అంతమాత్రమే నీకు తెలిసింది ప్రతిఫలాన్ని కోరని ప్రేమ [illegible] ప్రేమ True love అని నా నమ్మకం. [illegible] ప్రేమకు [illegible] నా [illegible]

కిరణ్ : (పెద్దగా నవ్వుతూ) ప్రతిఫలాన్ని ఆశించని ప్రేమకు [illegible] —

రాం : [illegible] అంతా తెలిసినట్టే మాట్లాడుతున్నావు. ఇదిగో [illegible] — పుట్టాడు. [illegible]

కిరణ్ : ఎలాగూ చూడనూ — వలెగాని. ఒక స్త్రీ ఏకాంతంగా నిన్ను కలుసుకుంటుందనుకో — నీలో ఏం భావాలు జనిం చవా? ఏ కోర్కెలు రేకెత్తవా?

రాం : అంతవరకూ రానిచ్చేదెవరు? నే స్త్రీని ఏకాంతంగా కలుసుకోను. అందుకు యిష్టపడను కూడా.........

("అది పిరికితనం" అంటూ కాంత్ ప్రవేశిస్తాడు. పూలపూల బుష్ షర్టు. చేతిలో పూవు. మంచి షోకిలాలా వుంటాడు. మధ్య మధ్య పూవు నాఘ్రాణిస్తూ పచార్లు చేస్తుంటాడు.)

కాంత్ : రాం. నేనన్నది వినపడిందా? పిరికితనాన్ని అసహ్యించు కుంటాడు ఈ కాంత్.

రాం : అది పిరికితన మెందు కవుతుంది?

కిరణ్ : ఎలా అవుతుందో నే చెప్పనా.

కాంత్ : నిన్నేం చెప్పగలవోయ్. పాలబుగ్గల పాపడి. నే చెపుతా విను రాం. ఈ కాంత్ ఎంత అనుభవశాలో నీకు తెలుసుగా?

రాం : ఆ. ఏకాంతంగా కాంతా కాలక్షేపం. తమకు దినచర్యలో ప్రధానఘట్టం. ఆ పే మహాత్సత్యం ఎలా మరచిపోగలను.

కాంత్ : ఇంకేం. అందుకే నే నిన్ను "పిరికివాడివి" అంటున్నాను. ఒంటరిగా స్త్రీని కలుసుకోడాని కెందుకంత భయం?

రాం : భయం కాదు. పిరికితనం అంతకంటే కాదు. ఎందుకు ఒకర్ని ఒంటరిగా కలుసుకోవాలి? ఏమిటి అవసరం?

కిరణ్ : అవసరమో, అనవసరమో ప్రశ్న అడుగుదాం కాని, వహాన్ నీకు తటస్థపడిందనుకో — అప్పుడు —

రాం : అప్పుడు. ఆమె అనుభావాల్ని, అనుభూతుల్ని వివరించ మంటాను. అర్థమయ్యేదాకా ప్రశ్నల్తో ప్రాణం తోడ తెస్తు కుంటాను. ఆమె అనుభవాలకీ, అకలికీ, అభియాలకీ — నా జీవి తానికీ, ఆచరణకీ మధ్య అంతరం, ఎడం ఎంతవుందో తెలుసు కుంటాను. ఆమెతో హృదయం విప్పి మాట్లాడుతాను.

కాంత్ : Wonderful. పుస్తకాల కబుర్లు కబుర్లు కలుపుతావు. శాస్త్రాలు తోడేస్తావు. "ఓ నా ప్రణయదేవతా" అని అష్టోత్తర నామాలు జపిస్తావు. ఆమె పలుకులో, తలుకులో, బెళు కులో, హొయల్లో, చూపుల్లో మునకలేస్తావు. ముగ్ధుడవై మురిసిపోతావు. ఆమె వలపవై, కంచుకమై, జడలో పువ్వువై, కంటిలో పాపవై, కనుకొలకులో వలువై, చెరగులో అంచువై, కుచ్చిళ్ళలో మడతవై, ముంగురుల్లో వంపులవై, వెట్టూర్పులో వేడివై, 'ఐస్'లో చానవై శ్యామేవా ఒకాం, తాదాత్మ్యం అని పలకరిస్తావు.

రాం : టక టకా! నీ అవధానం అంతా కుమ్మరించేశావేం కూడ తిన, అంతా మీలాంటి యంత్రబ్యాలే అనుకున్నావా ఏమిటి ఖర్మ?

కిరణ్ : అనుకోవ మేం. చూస్తాంగా రాం. నీ గొప్పదనం.

కాంత్ : రాం బుద్ధుడు. వివేకానందస్వామి! ఇంకా — ఇంకా —

రాం : ఇంకా అను నీ యిష్టం వచ్చినన్ని.

కిరణ్ : ఏమైనా "వనిత తనంత తా వలచివచ్చిన" అంత సులభం కాదు నన్ను మట్టుమాకు అనడానికి.

రాం : అబద్ధం. మీ వృథాప్రచారం.

కాంత్ : కిరణ్. "తెలిసి తెలియని వయసెల్ల బ్రహ్మచేవుని వలచు" అన్నారు పెద్దలు.

కిరణ్ : అదీ చాలదు. "అనుభవంలోంచి వివేకం వస్తుంది. మరి అను భవమో? అవివేకంలోంచి" అన్నారు సైమన్ బోలివర్ బక్నర్.

రాం : అందరూ అన్నీ అంటూనే వుంటారు. అసలు మీకు ప్రపంచ జ్ఞానం తక్కువ. "ప్రపంచజ్ఞానం అంటే ఏమీ లేదు. మానవుల లోటుపాట్ల పరిజ్ఞానం" అన్నారు డికెన్స్.

కాంత్ : ఆఖరికి దూకే ఎసరు పెట్టావూ. నీవు ఎక్స్‌పెరిమెంట్ చేసి చూడు. నీకే తెలుస్తుంది.

కిరణ్ : వీడికి తెలియటం కష్టం. మానవులూ, పురోగమనం — ఆకలి మంటలు, ఆకలి చావులు — ఇవితప్ప ప్రపంచంలో కులా సాగా. హాయిగా ఎంజాయ్ చేయటానికి ఏమీ లేదంటాడు ఈ అభ్యుదయవాది. వీడికి అధరామృతాల్లో ఏం ఆనంద ముందో?

రాం : ఆ పతివం కూడా రొచ్చే. ముద్దులో ఏముందోయ్ తీపి. పెదవులు కలుస్తాయి. ఒకరి పెదవి సిగరెట్ కంపు అయితే, ఇంకొకరిది "లిప్‌స్టిక్" (Lip-stick) వాసన. పైగా లాలా జల ప్రసారం. అంతకంటె 'ఆనా' రుచిచూడొచ్చు.

కాంత్ : Hopelessly Dirty fellow. "The last puff of a cigarette is equal to the fist kiss of a lass" అన్నారు పెద్దలు. ఎంతమాధుర్యం చవిచూసినదే అంతమాట అన్నారూ అని నా బాధ. నాసోద ఒకడూ ఆలకించడేం?

రాం : చెవుల తుప్పువదిలేట్టు వింటున్నా కాంత్.

కాంత్ : నిన్నేనున్నా అనుకో రాం. ఇంతకీ నే చెప్పదలచుకొన్నది ఏమిటి అంటే స్త్రీలని ఉద్ధరించాలి అని. ఆ ఆశయం నా చిర కాంచిత ధనసంచయం లాంటిది. నన్ను వేధిస్తున్న తపన పెడు తున్న మహత్తరమైన, మధురాతి మధురమైన వాంఛ.

రాం : ఉద్ధరించు. ఎవరు వద్దన్నారు?

కాంత్ : కాబట్టే, నా వాంఛకు బూజుదులిపి పాలిష్ పెట్టాలంటే — వాళ్ళను బుర్రగలవాళ్ళుగా సబలలుగా, స్వతంత్ర భావ ప్రాయాలు గలవారుగా తయారుచేయాలి. ఆర్థిక స్వాతంత్ర్యం వాళ్ళకు వచ్చేందుకు తగినస్తోమత కల్పించాలి. కమ్మరిలా సాగగొట్టి వాళ్ళబుర్రల్ని పురామతు చేయాలి.

రాం : అంటే. పాతలాంతర్ని అలమరవించి ఉద్ధరించి, ఎలక్ట్రిసిటీ లేనిరోజున వాడుచేసుకున్నట్లా?

కాంత్ : ఎగతాళి చేయవాకోయ్. యుగయుగాలుగా స్త్రీ దుర్గతి అనుభవిస్తోంది.

రాం : నీకు కనువిప్పు ఇప్పుడు కలిగిందా?

కిరణ్ : నీ ఇష్టం వచ్చినట్లు ఉద్ధరించవోయ్. ఎవరు వద్దన్నారు?

కాంత్ : అదికాదు. రాం ఎగతాళిగా మాట్లాడుతుంటేను. కవి ఏమ న్నాడో తెలుసా?

“నా కవిత్వం—

వేయి గులాబీలరెక్క
మల్లె నీలి పరిచిన
వేయి బూరుగదూది పరుపుల దొంతర్లు
నిజం. నిజం.

“నా కవిత్వం—

మాత్ర సుధాశీకరాల్లో
ఉజ్వలంగా వెలిగే
లేత చంద్రనిరేఖ
తెరలో దాగిన
ఇంద్ర ధనువు.

నా కవిత్వం—

“ప్రేమ గానీ ప్రియుల హృదోపహారమ్ముల మెలకు
ఉన్నతి గతిఘూర్ణమ్ము,
అంతియే కాదు—
ఘూర్ణ గమ్యమ్మున జారిన ఘుర్మకణము.

రాం: శాంతించు మహాత్మా. ఇంతకంటే కవిచాపల్య కోకంబట్టి పెటు.

కిరణ్: ఆనందించలేనివాడిముందు సౌందర్య ప్రదర్శన కుమ్మదండుగ.

రాం: చిత్తం. తమ సూక్తులు వినలేక చస్తున్నాను.

కాంత్: ఉత్త పిరికివాడివోయ్. నిన్ను చూస్తే జాలేస్తుంది. నా ధోరణికి తట్టుకోలేనివాడివి—అసలదాని పైకొంగు తాకడి ఏం తట్టుకోగలవు?.

రాం: పరవాలేదు బాబూ. నా ధోరణిలో నన్ను బతకనీయండి.

కాంత్: నీ కోరిక ఫలించుగాక. నాకీ చాలా టైం అయింది. నాకు పనివుంది. వస్తా. Cheer you both (కాంత్ నిష్క్రమిస్తాడు)

రాం: అమ్మయ్య! సుడిగాలిలా వచ్చాడు; ఏదో దుమారం లేపి పోయాడు.

కిరణ్: కాని లైఫ్‌ని పరిపూర్ణంగా ఎన్‌జాయ్ చేయాలనే తత్వం కాంత్‌ది.

రాం: ఇంతకన్నా చీకూ చింతా లేనివాడు ప్రపంచంలో వుండడు కిరణ్. జీవితాన్ని ఒక ఆటవస్తువులా చూస్తాడు. దొరికినంతమట్టుకు అనుభవిస్తాడు.

కిరణ్: అదోరకం పాలిసీ.

రాం: పరిగాని కిరణ్. నీవు ఏదో బాధపడుతున్నట్లున్నావ్.

కిరణ్: ఏం లేదే!

రాం: ముఖాన్ని అద్దంలో చూసుకో. నా దగ్గర కూడా దాచగలవా ఏమిటి?

కిరణ్: ఏం లేదు రాం. కాంత్ చెప్పినదానిమీద ఆలోచిస్తున్నాను. నేను ప్రేమించాను “ఎవరిని” అని అడక్క.

రాం: అడగనులే. భయపడకు. ఇదివరకే నీ మాటల ధోరణినిబట్టి నేనుంగా నానే వూహించాను ఆమెను సంపూర్తిగా అనుభవించాలనీ—ఆమె నీకోసమే సృష్టింపబడిందనీ—అనుకునే దాకా వచ్చిందా—నీ ప్రేమ ఘట్టం?

కిరణ్: లేదు. ఇంకా అంత అధికారాన్ని పొందగలిగేటంత స్వార్థపరుణ్ణి కాలేదు. కానీ—ఆమె సౌందర్యమనే పువ్వు—ఆ అపార ప్రకృతి వికసిత పుష్పసౌరభాన్ని ఆస్వాదించాలని ఉద్రేకంతో ఆశతో విలపిస్తున్నాను. వియోగాన్ని ఎలాగో భరిస్తున్నాను.

రాం: ఏమైనా—నిన్నెవర్ని ప్రేమించినా—ఆమె ఎలాంటిదైనా—నా అభిప్రాయం చెప్పమంటే—ఆమెమీద కల్గిన, కల్గుతున్న, నీ మధ్య వాంఛను సాధ్యమయినంత తక్కువ మోతాదులో తగ్గించుకో. ఒకవేళ నీ ప్రేమ ఫలించకపోవచ్చు—దానివల్ల వచ్చే—అప్పటి పరిణామం నీ వ్యక్తిత్వంమీద ఎక్కువ దెబ్బతీయలేదు. ఏమీ జరగనివాడిలా మామూలుగా మనగల్గుతావు. నిజంగా నీయత్నం లాభిస్తుంది అనుకో ఆ నాడు—ఆ మధురక్షణంలో—నీవు వూహించే, ఊహిస్తున్న, ఎన్నడూ ఊహించలేని సౌఖ్యాన్ని రుచిచూస్తావ్.

కిరణ్: ఏమో! ఏమవుతుందో! నేను అసమర్థుణ్ణి. ఈ విషయంలో మొండివాంఛను. ఫలితమెలా వుంటుందో నిర్ణయించలేని వాంఛను జయించలేక పోతున్నాను. క్షణికమైన యీ భ్రాంతి సుఖంకోసం నా శక్తిని, మేధను నిర్వీర్యంగా, బానిసగా, పతనం చేసుకుంటున్నాను.

రాం: తెలిసి బాధపడతావేం కిరణ్. మనోబలంతో మానవుడు జయించనిదంటూ ప్రపంచంలో లేదు. కాంత్ అన్నాడే “పిరికి” అని ఆ పిరికితనం నీలో చోటనీయకు. ఇన్ని కబుర్లు చెప్పి ఇంతలో డీలాపడతావేం.

కిరణ్: మళ్ళీ కలుస్తా రాం. నీ కాలం చాలా వృథా చేశాను.

రాం: ఫరవాలేదు మళ్ళీ కలుస్తావుకదూ? (కిరణ్ నిష్క్రమిస్తాడు)

రాం: పిచ్చి చూస్తే జాలేస్తుంది. శశికోసం వేదనపడుతున్నాడు. అదీ నాకోసం బాధపడుతుంది. ఇవ్వాళ శశితో మాట్లాడాలి. అదిసరే వస్తే బావుణ్ణు. (కాసేపు నిశ్శబ్దం. కళ్ళు మూసుకుని పడుకుంటాడు.)

(“Mr. రాం” తెరలోంచి పిలుపు వినిపిస్తుంది.)

రాం: (విసుగా లేచి కూర్చుని) ఎవరు?

(తెరలోంచి) నేను శశిని.

రాం: శశివా! చంద్రుడివా?

(తెరలోంచి) కాదు వెన్నెల్ని.

రాం: నా జీవితాన్ని వెలిగించడానికి వచ్చావా?

(తెరలోంచి) అవును. నిన్ను వెన్నెల్లో, తేలిపోయే మబ్బుల్లో తెల్లని ఇసుకతిన్నెల్లో, నీలిసంద్రతరంగాలమీద ప్రేమ డోలికల్లో ఊగించడానికి వచ్చా.

రాం: అంతే అయివుంటుంది. కాంత్ పంపించివుంటాడు నిన్ను. (తెరలోంచి కలకలనవ్వు వినిపిస్తుంది.) అవును. కాంత్ పంపాడు. నీ కౌగిట్లోకి. నిను రసమార్గం పరిగించాలని—రమ్మంటావా! నీ జీవితనాటకంలోకి—నీ విలాసాల కౌగిట్లోకి—నీ ఆశల కూటంలోకి—నీ భావాల అలల్లోకి—రమ్మంటావా?

రాం : రా సుస్వాగతం. ఇది సామాన్య ఆహ్వానం కాదు, ఒకడి చరిత్ర నిజాయితీ ప్రస్ఫుటమవటం కోసం—రా. నా కళ్ల వెలుగుల్లోకి, నా ఆశాజ్యోతి వెలిగించడానికోసం—రా—నా మనోగవ్వారం విశాలం చేసి అలంకరించా—నా హృదయ కవాటాలు పూర్తిగా తెరిచా—రా. ఆహ్వానిస్తున్నా. నీరాజనం పడుతున్నా—నా జీవితకావ్య అధిదేవత కావడానికి—నాతో జీవితాన్ని పంచుకోడానికి—స్వాగతం. సుస్వాగతం. (తెరలోంచి) వస్తున్నా. వస్తోంది—శశి. వసంతలక్ష్మి, (శశి ప్రవేశిస్తుంది. నిరాడంబరమైన వేషంలో అందంగా అగుపడుతున్న నాగరకత; ఆమె కళ్లల్లో పల్లెటూరి సహజసిద్ధమైన అమాయకత్వం తొంగిచూస్తుంటుంది.)

శశి : ఏం రాం. కవిత్వం మాట్లాడుతున్నావు?

రాం : నువ్వు మాట్లాడిందేమిటి?

శశి : నువ్వు ఏదో భావంలో ప్రశ్నిస్తే—సమాధానం... (ఇద్దరూ గలగలా నవ్వుకుంటారు)

శశి : (కుర్చీ లాక్కొని అతడికి దగ్గరగా కూర్చుంటూ) ఇవ్వాళేదో క్రొత్తగా మాట్లాడుతున్నావు?

రాం : ఏం లేదు. కాంత్ చెపుతూంటాడే అరవిందుని కవిత రుచి చూద్దామని—

శశి : నిజంగానా?

రాం : ఏం. నీదగ్గర కూడా అబద్ధమాడతా ననుకున్నావా?

శశి : (చిలిపిగా నవ్వుతూ) అప్పుడే ప్రేమఘటం ప్రథమసోపానాన్ని అధిరోహించావు.

రాం : నిజంగానే (శశితో ఆమె చిలుకపల్కుల స్పర్శతో) కేకొట్టు కుంటున్నానో, ఏంచేస్తున్నానో, ఏంచెప్తానో తెలియని స్థితిలో వుంది నా అవస్థ.

శశి : (నవ్వుతూ) రెండో మెట్టెక్కావ్.

రాం : ఏమో! నాకేం తెలీటం లేదు—అర్థం కావటం లేదు. ఏదో ఆనందం. ఏదో బలీయమైన వాంఛ నన్ను లొంగదీసుకుంటున్నది. ఇదిగో శశి. ఇలా చూడు. నా కళ్లల్లోకి చూడు. ఏమిటో నా నరాలు పట్టుతప్పుతున్నాయ్. నా చైతన్యం లుప్తమవుతోంది.

శశి : ఎందుకు రాం, అలా ఆవేశపడతావు?

రాం : ఆవేశం! ఆవేశం కాదు. ఏదో మహత్తరశక్తి—నీలో—నీలోంచి పుట్టుకొస్తోంది. నన్ను పరవ్యామోహితుణ్ణి చేస్తోంది. నా హృదయవీణ అనంతానంద మూర్ఛనలు పలుకుతోంది. ఏదో అనివార్యమైన ఆవేశం—నన్నావరిస్తోంది. నివు—నివు నా స్వంతం—నాకోసం. నిజం. నువ్వు నాకోసం సృజింపబడ్డావు. నా దానివి—నా ఆత్మవి—నా ప్రాణానివి. ఏమిటి ఆ పెదాలమీద. ఎందుకోసం—నన్ను వశంచేసుకుందుకా నా? నీ నేత్రాల్లో ఎందుకంత మాదకత్వం? ఎందుకంత ప్రభావం దాక్కుని వుంది? ఆ పెదాల్లో అమృతం—కాస్త నాకు భాగమీయవూ? (శశికేసి మరీదగ్గరగా జరుగుతాడు.)

శశి : (లాలనగా) ఎందుకంత తొందర? ప్రేమలో—తొలినాలో... సంకలంలో దిగజడదావెందుకు? పేచేయక్కా నన్ను వద్దు—

రాం : అవును. నీవే దరిచేర్చాలి ఈ దీనుణ్ణి.

శశి : నేను నీదాన్నే రాం. ఎప్పుడు అన్నాకలెత్తినా నీదాన్ని. ఎందుకింకా భయం?

రాం : ఇలా నిన్ను చూస్తూ, నీ అందం గ్రోలుతూ, నిన్ను స్మరిస్తూ శిలనై పోకూడదూ!

శశి : అబ్బ ఎంత ప్రేమ. ఇంకా పరిపక్వం కావాలి.

రాం : ఇంకానా. అవుతుంది. నీ ప్రేమకోసం నా ప్రాణం బలిచేసే రోజు కూడా వస్తుంది అవసరమైతే.

శశి : తప్పు. ఎందుకంతమాటలు? మన ప్రేమాకాశానికి చంద్రుడువు నువ్వు; చంద్రికను నేను. కిరణ్, కాంత్ తారకలు. ఇంకా ఏం కావాలి చెప్పు? జీవితంలో హాయిగా ఆనందంగా నాలుగు స్తంభాలాట ఆడుకుంటున్నాం మనం. ఏదో తుపాను ఎగసి ఓసారం "అవును" అవుతాం. ఇంకోదొంగ మిగిలిపోతాడు. ఇంతకంటె రసవత్తరం, ఆనందదాయకం ఏముంటుంది? ఇంకన్నా అధికం మనం కోరేదేముంది? నీకంటి పాపలో నా నీడ చూసుకుని మురిసిపోతుంటాను జీవిత మాధుర్యం చవిచూస్తుంటాను.

రాం : నువ్వు మైనా అను శశి. నీపాదాలనెంత ప్రాణమైన విషవాలని వుంది నాకు. నీవరికి నీ పాదాలు కూడా శిల్పశాస్త్రప్రకారం చెక్కినట్లున్నాయి. ఎంత సౌందర్యం నిక్షిప్తమైంది నీలో!

శశి : ఎందుకలా పొగుడుతావు? ప్రేమికులకన్ను మనసులు కమ్ముతాయ్. ప్రేమాంధకారంలో దారీ, తెన్నూ గురుతీన నిన్ను మళ్లీ యధాప్రకారంగా మార్చాలి. ఎంత కష్టమోమరి! నన్ను బాధపెడతావా? నాముదు చెల్లించవా? రాం నాకోసం—నీ మహాశక్తి నీ సృజనాత్మకశక్తి నాశనం చేసుకుంటావా? ప్రపంచం ఓ గొప్ప శిల్పిని—చిత్రకారుణ్ణి కోల్పోవలసిందేనా? నీ ఆశలు—ఆశయాలు అన్నీ బూజుపట్టి శిథిలమవాల్సిందేనా?

రాం : ఏమో నాకు తెలీదు. నా ఆశలు ఆశయాలు అన్నీ నీవే. నా సర్వస్వం నీవే. ఏ ఊర్వశి ప్రేయసికోసం దేవునిపల్లి నా నీడ్ని మలిచెడిపించాడో, ఏ ఊర్వశి ప్రేయసికోసం కేసుల వేపనాథరీఘుడై రోదించాడో, ఏ ఊర్వశి ప్రేయసికోసం బాపిరాజు శిల్పం కవిత్వం అంతా ఖర్చయిందో—అలాంటి భావనారూపం—ప్రత్యక్షంగా నా కళ్ళ ముందు నాట్యమాడుతోంది. ఎన్నాళ్ళనుంచో ఇలాంటి అపురూపమైన రూపంకోసం నా మనస్సు తపిస్తోంది. ఆరూపం నువ్వే నువ్వే శశి—ఆ నీకోసం ఎన్నికన్నీటి కాల్వలో తెలుసా? ఎంత బాధపడ్డానో ఆ వియోగాగ్నులకు విషాదాశ్రువులు కురిదుగట్టి మరాలెగడినా వున్నాడా?

శశి : ఎందుకంతబాధ? నీబాధను నేనిలా ఊగకముందుగా అర్ధరాత్రి వస్తే అలాగే ఉపయోగించుకో నిన్ను గట్టిగా అడుగుతూ. అరచేతిలో వైకుంఠం చూసుకొని మురుస్తావేం? ఈ రసానుభూతిలో నీ కావందం లేదా?

రాం : అభినందనలు. కళాకారిణికి.

శశి : అపురూపము. కళాప్రియుడు అపురూపుడు కాబట్టే కళాకారిణి విలువ. ఎంతో సౌందర్యాన్ని పరిపూర్ణంగా చిత్రించి చేతులోని వాటిని నా మనస్ఫూర్తిగా. ఒక చిత్రానికి రెండు ప్రతిరూపాలు.

రాం : నిజం. శశి నిజం. కళాప్రియుడు అపురూపుడు కాబట్టే విలువ. విలువ (కొంచెం నిశ్శబ్దంగా కళ్ళు మూసుకొని వుంటాడు. శశి ఉత్సుకతతో అతడిని పరికిస్తూ వుంటుంది) అమాంతంగా రాం లేచి కాన్వాసు దగ్గరకు పోతాడు. కుంచె రంగుల్లో ముంచి ఏదో దిద్దుతుంటాడు. కొంతసేపు గడుస్తుంది. శశి లేచి రాం చేస్తున్న పనిని ఏకాగ్రంగా పరిశీలిస్తూ వుంటుంది. రాం పనిపూర్తిచేసి శశి చేయి గట్టిగా పట్టుకుంటాడు.)

శశి : ఏమిటి రాం!

రాం : Thanks శశి నా పని పూర్తయింది. నా కోర్కె ఫలించింది.

శశి : (సంతోషంగా) అయిందా! పూర్తయిందా! ఏది చూద్దాం నాదం వినిపిస్తున్నావా. ధన్యురాలిని, నీ సాంగత్యంవల్ల. ఎంత గొప్పగావుంది బొమ్మ. అబ్బా నీ మొదటిచిత్రం చూసినవాడు నా గుండెల్లో కల్గిన గాయం మళ్ళీ రేగింది. ఏవో అవ్యక్తభావనలు తీగల్లా ఎల్లప్పుడూ ముసురుగొంటున్నాయి. ఇహ చూడలేను (చిత్రాన్ని చేతులతో కప్పుతోంది.) ఇలా చూడు రాం. ఇప్పుడు నా అందం నీలో కోర్కెలు రేపడంలేదా. (రాం ముఖానికి ముఖం దగ్గరగా చేర్చి చూస్తుంది.)

రాం : లేదు.

శశి : ఎందుకని?

రాం : ఏమో!

శశి : అంత నిర్వికారంగా ఉన్నావా నీవు?

రాం : ఛా—

శశి : మరి ఎందుకంత ఆవేశపడ్డావు?

రాం : అది కార్యానికి ఉద్రేకం. చిత్రం పూర్తికావాలనే నా తపన తీరుతున్నా నువ్వు రాకపూర్వం. ఎంత ప్రయత్నించినా 'మూడ్' రావడంలేదు. కాంత్ చెప్పిన మాటలవల్ల, నీ సహాయంతో కృత్రిమ వాతావరణం నిర్మించుకొన్నా. కాని సహజమైన నీమీద ప్రేమ ఉద్వేగంగా బయటపడ్డం, నువ్వు దోహదం చేయటం—అంతా ఒక విచిత్రఘటన— ఎంతటి చిత్రం గీయించావు నాచేత! ఎందుకైనా నువ్వు ధన్యురాలివి. నీ ఋణం ఎలా తీర్చుకోగలను?

శశి ఋణం. పిచ్చి రాం. నీ ప్రేమకంటే నాకేం కావాలి. నీలాంటి అద్భుతవ్యక్తి సాన్నిధ్యాన్ని నాకు ఎప్పుడు ప్రసాదించావో అప్పుడే నీకు ఋణపడ్డాను! అయింది. కానీ మన అనుబంధం అనంతకాలం ఇలాగే ఉండిపోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను.

రాం : నా కోసం బాధపడకు శశి. నీ గొప్పతనంవల్లనే నేను ఒకమనిషిగా నిలబడగల్గుతున్నాను.

శశి : నామొహం గొప్పతనం. పోయిగా ఏదో వ్యక్తి హృదయ రహస్యాల్ని చెప్పుకుంటూ, ఒకర్నొకరు పొగుడుకుంటూ, సముద్రపొడ్డున తిరుగుతూ వుంటే—సరదాగా ఉంటుంది.

రాం : నిజమేమరి. సాయంత్రం పోదాం.

శశి : సాయంత్రం దాకా ఎందుకు? ఇవ్వాళ పూర్ణిమకదూ. రాత్రి వెళదాం. కమ్మటి వెన్నెల్ని అనుభవిస్తూ పసిపిల్లలా ఇసకలో ఆడుకుంటుంటే ఎంత బావుంటుంది. గంతులేయాలని కాదుగానీ నాకెప్పుడూ దాగుడుమూతలాడాలనిపిస్తుంది.

రాం : అమ్మో! అంతపని. చిరకాలంలో ప్రాణాలు కోరి పారేస్తాడు.

శశి : (నవ్వి) మనసు నిరాశ పెట్టకుండిది. మనిద్దరం ఒకటేగా. నా కా భయాలేం లేవుబాబూ.

రాం : పాపం! (ఇద్దరూ నవ్వుకుంటారు. హడావిడిగా కాంత్ ప్రవేశిస్తాడు.)

కాంత్ : (కోపంగా) శశికాంత!

శశి : ఏం. ఎందుకంత కోపంగా అరుస్తావు కాంత్?

కాంత్ : కోపంగా ప్రేమ పుట్టుకొస్తుందనుకున్నావా? (ఏకాంతంగా) నీ మాయవల్ల బంగారం లాంటి మిత్రుడు మరణించాడు. అందులో ఎంత విషం వుంది!

రాం, శశి : (ఆత్రంగా) ఏమిటి?

కాంత్ : (విచారంతో కూలబడుతూ) శశికాంతిరమ్య ప్రేమికుడు కిరణ్ నిన్న సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నాడు.

రాం, శశి : ఆ!

కాంత్ : అంతా తెలుసు.

రాం : అబద్ధం. శుద్ధాబద్ధం. కిరణ్ కి అంతధైర్యం లేదు. అంతపని చేయలేడు. నేను నమ్మను.

కాంత్ : నువ్వు నమ్మినా నమ్మకపోయినా జరగవలసింది జరిగిపోయింది.

శశి : (నిర్లిప్తంగా) ఇది నిజమే అయితే—ఒక మిత్రుడు రాలిపోయాడు. ఒక కాముకుడు నశించాడు. ఈ విశాలవిశ్వంలో ప్రేమకోసం చచ్చేవాళ్ళు లేరు. కామం కళ్ళకెగదట్టి—ఒక అపస్వరం—ప్రేమంటే ఏమిటో అర్థం తెలుసుకోలేని— అల్పులు వాళ్ళు Poor Fellow!

రాం : అపశకునం. వ్యాఖ్య చెయ్యకు శశి—

శశి : వ్యాఖ్య కాదు. ఈ అపస్వరాల గుంపును చూస్తే— హృదయపూర్వకంగా సానుభూతి చెప్పలేక—విలపించే గుండెలమానవి వేదనాప్రకటన—ఇది. అంతకంటే ఏమీలేదు.

రాం : అబ్బ. కాంత్—అసలీ దారుణం ఎందుకు జరిగింది?

కాంత్ : ఎందుకా—మొదట్లోనే చెప్పానే ఈమె గారి 'దయ' అని.

శశి : అనవసరంగా నన్నంటావేం కాంత్. నీ చెవులతో విను రాం. అతను నన్ను ప్రేమించానన్నాడు. మంచిది— అన్నాను. వివాహం చేసుకుంటానన్నాడు. శాశ్వతంగా బంధిస్తే కట్టుబడి వుండే వివాహం నాకు లేదన్నాను. నిన్ను కాదని ఇంకొకరి మీద వుందన్నాను. అంతే ఇంకేమీ జరగలేదు. (ఏడుస్తూ కూర్చుంటుంది.)

రాం : ప్రొద్దున కాలో మాట్లాడి వెళ్ళాను. అప్పుడైనా ఏమీ అన లేదు, అతన్ని గురించి శశితో మాట్లాడుదాం అనుకుంటున్నాను. ఇంతలో ఇలా జరిగిందేమిటి?

కాంత్ : కిరణ్ అంతిమ సందేశం వినే ధైర్యం వుందా మీకు? వినగలరా?

రాం : తొందరగా చెప్పు నా మనస్సు బాగాలేదు.

కాం : నీ కోసం, నీ క్షేమం కోసం, నీ భవిష్యత్తు కోసం కిరణ్ మరణించాడు రాం. నువ్వు లేంది శశికి లేదు. శశి లేని నీ భవిష్యత్తు శూన్యం. నీ కళాహృదయం మోడు వారుతుంది. నీ సృజనాత్మకశక్తి నశిస్తుంది. నీ జీవితం, నీ గొప్పదనం వృథా అవుతుంది. తాను బ్రతికివుంటే ఏ క్షణానైనా శశి తన అనురాగాన్ని లొంగి తప్పదని సత్యం గ్రహించాడు కిరణ్ నీ కోసం—నీ కోసం ప్రాణాలు వదిలాడు.

రాం : ఆఖరికి నా కోసం ఒకరి ప్రాణాలు కూడా—ఒకరి ప్రాణాన్ని బలి తీసుకుందా! ఇంత స్వార్థపరుణ్ణా నేను. కాంత్—అధమ శశి, వనిత గొప్ప. కిరణ్ లేనివాడు ఎందుకీవంతా—(కాన్వాస్ చిత్రం చింపబోతాడు)

శశి : కాంత్ : ఆ! ఆ! (దడాలున చిత్రం లాక్కుంటారు. శశి బొమ్మను తన వొళ్లో పెట్టుకుంటుంది.)

కాంత్ : ఏం పిచ్చెక్కిందా రాం? ఎంతో తపఃఫలితాన్ని వమ్ము చేస్తావా?

రాం : (గద్గదికంగా) తపఃఫలితం. ఏ మిత్రుని ఆనందం కోసం ఇంత తపస్సు చేశానో—ఆ మిత్రుడే లేనప్పుడు—ఏం లాభం. ఎందుకీ తపస్సు? ఒట్టి స్వార్థపరుడిగా మిగిలి పోయాను.

శశి : క్షమించు రాం. కిరణ్ ఇలా అవుతాడని తెలీదు. నా ఆశల్ని వివరించి చెప్పావతడికి. నిజానికి నా తప్పేమీ లేదు. ఇలా చేస్తా డనుకో లేదు.

కాంత్ : పోనీ రాం. కిరణ్ ఆత్మశాంతికి ప్రతిమాతం కల్గజూసను. నీ బొమ్మ పోటీకి పంపించు. ప్రైజ్ రాగానే కిరణ్ స్మారక చిహ్నం నిర్మిద్దాం.

రాం : స్మారక చిహ్నం — స్మారక చిహ్నం — (అంటూ రాం నిష్క్రమిస్తాడు.)

శశి : కాంత్! ఏమిటి అసలు గొడవ!

కాంత్ : (పెద్దగా నవ్వుతాడు.)

శశి : (కంగారుగా) పిచ్చి పట్టిందా ఏం?

కాంత్ : నీకు తెలీదు శశి. రాం తత్వం నాకంటే బాగా తెలీదు. అతడి చేత పోటీకి బొమ్మ గీయించాలి. కిరణ్, నేను ప్లాన్ వేశాం. ఏదో ఒక షాక్ తినిపించాలి. లేక పోతే అతడు మనలాంటి మనిషే. షాక్ తిన్నాడా అద్భుతమైన శక్తి. అద్భుతాలు సాధిస్తాడు.

శశి : అమ్మయ్య. బ్రతికించావు. హడలిపోయాను, రాం బాధ చూచి.

కాంత్ : నిన్నందుకు ఇక్కడికి రప్పించానుకున్నావే. ఆ కాన్వాస్ చిత్రం సగం గీసి వదిలేశాడు. ఆ పని పూర్తి చేయించాలి. అందుకోసం. అప్పటిదాకా అతడ్ని ప్రేమ లోకంలో ముంచి ఎత్తేను. కిరణ్ కూడా సమయానికి తెలివిగా అన్నాడు. నీ సహాయం కావలసివచ్చింది. నిన్ను ఉపయోగించుకున్నాం.

శశి : అందుకేనా రాం అంత తీవ్రంగా, ప్రేమకై భక్తులు చూశాడు. ఎప్పుడూ లేనిది నా పిచ్చి రాం, ఇలా అయి పోయునే అని భయపడ్డాను. నేను దగ్గరికి పోయేకొద్దీ—అతి త్వరగా చేసేకొద్దీ—మనిషి మారిపోతాడు. ఎంత మారించినా, ఎంత ఒదుగుతున్నా ఎంత నిగ్రహం ప్రకటించాడు! నేను దూరంగావుంటే దగ్గరకు వస్తాడు. దగ్గరకుపోతే దూరంగా పోతాడు. వింత ప్రకృతి.

కిరణ్ —ఆ! విచిత్రం (అంటూ ప్రవేశిస్తాడు)

కాంత్ :—రాంని అర్థంచేసుకో వటం చాలా కష్టం కిరణ్.

శశి:—కిరణ్. ఎంత గాభరా చేసేవు, పాపిష్టి. రాం మంచిబొమ్మ గీస్తాడు. గొప్ప పేరు వస్తుంది.

కిరణ్ :—అంతే కాదు. పోటీలో ఫస్ట్ ప్రైజ్ రావాలి.

శశి:—అంతా కోరిక ఆశగా.

కాంత్ —అమాయకప్పిల్లా! నీ కోసం ఏం బాధపడ్డాడు...

శశి:...నిజం తెలీదు కాంత్. ఇలాంటి విచిత్ర ప్రకృతి అంటే నాకు మొదట్నుంచీ చాలా ఇష్టం. మొదట్, గం, నేను పిచ్చిదానిలా బాధపడేదాన్ని. ఇప్పుడు గర్వపడుతున్నా, నాతలిగా ఇంత చిక్కు అయింది.

కిరణ్, కాంత్ :—ఆహా!

కిరణ్ :—మా ప్లాను అంతా వ్యర్థం అంటావు.

కాంత్ :—వేగు నీ పీకేస్తున్నావే.

శశి:—మీ కేమైనా అనాడి. రాం వస్తాడు. వస్తాడు.

కాంత్ :—నాటకం చేయటం లేదు. మేమక్కడికి వెళ్తాం.

కిరణ్ :—Innocent girl (ఇంతలో రాం తూలుతూ ప్రవేశిస్తాడు)

రాం :—(కిరణ్ని చూసి) కిరణ్ (బిగ్గరగా అరుస్తూ కౌగిలించుకుంటాడు. అతడిచేతి బొమ్మవేసిన డ్రాయింగ్ పేపరు క్రిందపడుతుంది)

కాంత్ :—(కాగితం తీసుకుని) Wonderfull! ఎంత బావుంది. రాం. శశి. ఇలాచూడు. Beautifull Art! (శశి కిస్తాడు.)

శశి:—అబ్బ! ఎంతబావుంది. రాం. నా పిచ్చిరాం. (రాం జుట్టు నిమురుతుంది.)

రాం : ఏమి టిదంతా. కిరణ్. నా కిరణ్ బ్రతికేవున్నావా?

కాంత్ : అదంతా తరవాత చెప్తాం. ఈ చిత్రానికి పేరు సూచించు.

రాం : ఏం చెప్పను. నాకంతా అయోమయంగా వుంది. కిరణ్ నా ప్రక్కనే వున్నాడు. శశి నీవు అంతా వున్నాం. పోనీ. సంగబొమ్మ, పోనీ. ఏమైతేనేం?

కిరణ్ : నా కోసం వేసినబొమ్మకు నేనే నామకరణం చేస్తా. "మిత్ర వియోగం" ఏమంటావు శశీ?

శశి : నా ప్రాముఖ్యం పోయింది. ఇంక నే నేమంటాను.

కాంత్ : ఎక్కడికీ పోలేదు. రాం విన్నాడు.

రాం : Much audo about Nothing.

కిరణ్ : All is well that ends well.

శశి : వాలుకు సంబొలాట.

కాంత్ : ట్రాజి కామెడీ.

రాం : ఏదన్నా కాని — అంతా సాఫీగా జరిగిపోయింది. మా కాకి శశి అన్నట్టు—నుకద "వాలుకు సంబొలాట". ఆట అయిపోయింది. అంతా సుఖంగా వున్నాం.

(తెర వాలుతుంది.)

కేరళమునకు వికారిచేసిన మేలు

శ్రీ రాళ్ళపల్లి గోపాలకృష్ణమాచార్యులు

గత వికారి సంవత్సరము కేరళదేశపు చరిత్రలో మరువరానిది. రాజకీయ రంగమునందేమి, ప్రజాపాలన తంత్రమందేమి, జన సామాన్యశాంతి భద్రతా వ్యవస్థయందేమి, నానా వికారములు పుట్టించి వికటతాండవమాడినా ఆడినదికాని, వికారి సంవత్సరము కడకు కేరళభూమికి మేలే చేసిపోయినది. రెండుసంవత్సరములకు పైగా, భారత కేంద్రప్రభుత్వ వర్యములకు భిన్నమయిన పద్ధతిలో దేశపరిపాలనమును సాగించుచుండిన కమ్యూనిస్టు మంత్రివర్గపు రాజనీతి క్రమక్రమముగా విజృంభించి అప్రతిహతముగా ఆనందభైరవిని ఆలాపించుచుండగా. పదుబాటుకు లోనైన ప్రజాసముదాయము శోకవరాళితో ఆలపింపసాగినది. పరిస్థితులు సహించుటకు అసాధ్యము కాగా. భిన్నభిన్నములగు ఆదర్శములు కలవారైనా, దేశమందలి రాజకీయపక్షములన్నియు అవసరమునుబట్టి కలిసికూడి, చేతులు కలుపుకొని, ఆ కమ్యూనిస్టు మంత్రివర్గమును స్థానభ్రష్టముచేయు దీక్షతో ప్రతినపట్టి నానా విధములుగా ప్రతిఘటనము చేయుచుండగా. కేరళదేశములో అశాంతిపుట్టి చెలరేగినమాట సుప్రసిద్ధ విషయము. శాసనసభలో సంఖ్యాబలమును, పలుకుబడిని, సంపాదించుకొని, గట్టిపట్టుతో సాగుకొనియున్న పాలకవర్గమును కూలద్రోయుటకు సామాన్యమగు సక్రమ పద్ధతులు చాలమిచేత, విప్లవరూపమయిన విమోచనోద్యమమును ప్రతికూలపక్షములవారు ప్రారంభించగా, దేశము నాలు మూలలా, అణచరాని అంతర్యుద్ధ రూపమయిన అరాజకస్థితి ఆరంభమయ్యెను. తిప్పలముగా, సభలు, సమావేశములు, సమ్మెలు, క్రాంతి ఘోషణములు, వివాద వాదములు, గృహదహనములు. తుపాకికాల్పులు, కారాగార శిక్షలు, రక్తపాతములు. అపమృత్యువులు—మితిమీరుటచేత కొన్ని నెలలపాటు దేశము క్షోభించినది. సాధ్యమయినంత చెప్పి, చూచి, ఓర్చి, చాలించుకొని, ప్రజాసముదాయపు శాంతి భద్రతలను రక్షించు శక్తిలేని నంబూద్రిపాదు మంత్రివర్గమునకు. విధిలేక కేంద్రప్రభుత్వము స్వస్తి చెప్పవలసి వచ్చెను. 31-7-1959 వ తేదీన సాయం సంధ్యాకాలమున (6-0 p. m. I S. T.) రాష్ట్రపతి శాసనముతో కేరళదేశమందు కమ్యూనిస్టు పరిపాలనము అంతరించినది. మంత్రులు లేక, శాసనసభ లేక, రాష్ట్రపతి తన ప్రతినిధిద్వారా పరిపాలనమును సాగించుచు వచ్చినాడు.

ఆరునెలల కడచులోగా, ఎన్నికల సంరంభసమర ప్రారంభమైనది. ఏమైనాసరే, కమ్యూనిస్టులకు శాసనసభలో స్థానబలము నియ్యరాదని కాంగ్రెసు పక్షము దీక్షపట్టినది. అగ్రనాయకులు నలుదిక్కులనుండి కేరళమునకు వచ్చి, మూలమూలలు తిరిగి, ఉపన్యాసములిచ్చి, ప్రజలలో ఉద్బోధము కలిగించినారు. కమ్యూనిస్టులతో పోటీచేయుటకై ఇతర రాజకీయ పక్షములవారు సహోదరములు విడిచి కత్తులు నూరుచుండిరి. కాని, అప్పటి పరిస్థితులలో, కమ్యూనిస్టు వ్యతిరేకులు వేరువేరుగా పోరాడుటకంటె అందరూ చేరి ఐకమత్యముతో శత్రుజయమునకై ప్రయత్నించుట హెచ్చుగా ఉపయోగకరమని యుద్ధనీతి విశారదులగు నాయకులకు తోచినది. కాంగ్రెస్సు, ప్రజాసోషలిస్టు, ముస్లిములీగు పక్షముల నాయకులు మంతనములాడి అన్యోన్య సహాయసంపాదనమునకు తాత్కాలిక సంధిని కుదుర్చుకొని రణభేరి వాయించినారు. కేరళదేశమునకు అంటియున్న కమ్యూనిస్టు పరిపాలన పంకమును కడిగివేయుటకు ఈ 'త్రివేణీ' సంగమము వారికి ఎంతో వసతి వచ్చినది. నానావిధోపకరణములతో, ఎన్నికలలో యుద్ధము చేసి, ఈ మిత్రమండలి 1-2-1960 వ తేదీనాడు కమ్యూనిస్టుల బలము వణచి శాసనసభలో సంఖ్యాబలమును సంపాదించుకోగలిగెను. చేతనైనంత పోరాడిచూచి, పరాజయము నంగీకరించి, "మీరే ఏలుకొండి" అని చెప్పి, కమ్యూనిస్టులు ప్రక్కకు నిలిచారు.

కాని, ఇంతటితో కథ ముగియలేదు. క్రొత్తగా మంత్రివర్గము నేర్పరచు సందర్భమున మిత్రమండలిలో అభిప్రాయ భేదములు వచ్చుట తప్పలేదు. అధికార వ్యామోహము చెడ్డది కదా! ఆదర్శములనుగురించి, సంధి షరతులనుగురించి. వాదోపవాదములు, సంప్రతింపులు. దెబ్బలు, మంతనములు యథేచ్ఛగా జరిగినవి. ఢిల్లీ నగరమునకు వాయువిమాన ప్రయాణములతో రాకపోకలకు విరామము లేదు. మిత్రమండలిలో వ్యయాన కలహములు బయలుదేరు సూచనలు పుట్టినవి. ఇన్ని దినములు, ఇన్ని విధములుగా, ఇందరు పడిన కష్టమునకు రావలసిన ఫలము రాక "ముల్లుతీసి, కొఱ్ఱడచుకొన్నట్లు" అగునేమో, అని కేరళ ప్రజల ఆందోళనము పాలయినది. నాయకులు తల్లడిల్లిరి.

కాని, అఖిలభారత జాతీయ సంస్థానాయకుల నిపుణతా రాజనీతిజ్ఞతకు ఫలముగా, ఏదో ఒక విధముగా మిత్రమండలివారికి ఐకమత్యము కుదిరి, శాంతియుత వాతావరణ మేర్పడినది. కాంగ్రెస్సు పక్షమునుండి ఎనమండ్రు, ప్రజాసోషలిస్టు పక్షమునుండి ముగ్గురు మొత్తము పదకొండుగురు మంత్రులతో పాలకవర్గము ఏర్పరచబడెను. 22-2-1960వ తేదీనాడు పగలు 11-0 A. M. (I. S. T.) గంటల సమయములో స్థానిక రాజప్రతినిధి శ్రీ బూర్గుల రామకృష్ణరావు మంత్రులతో ప్రమాణములు చేయించినాడు. వయోవృద్ధుడును, అనుభవశాలియునగు ప్రజాసోషలిస్టుపక్ష 'భీష్మాచార్యుడు' శ్రీయుత పట్టం తాణుపిళ్ళె ముఖ్యమంత్రి పదము నలంకరించి సేనాపతి అయినాడు. కేరళములో శాంతి ఏర్పడి ప్రజలు ఆనందించినారు. గతపరిపాలనమును మరల కమ్యూనిస్టులపాలు చేయకుండ, వికారి సంవత్సరము కడకు కేరళదేశమునకు మేలే చేసిపోయినది.

వికారి సంవత్సర మాఘ బహుళ దశమీ సోమవారమున, మూలానక్షత్రపు ద్వితీయపాదములో చంద్రుడుండగా, (22-2-60వ తేదీన) 11-0 A. M. (I. S. T.) వేళలో, ఈ నూతనమంత్రివర్గ పరిపాలన ప్రారంభమగుట!

అప్పటి గ్రహస్థితిని ఈ క్రింది కుండలి చూపగలదు.

శు 26-51 బు 20-30 పుష్య 15-28 ర 2-37		I 15.47 గ్రు 19.58	రాజ్య 8-44
X 8-8 శు 1-54	[సాయనము] శ్రీ తాను పిళ్లై		సుంకేశ్వర 2-10
చ 29-17 కే 15-11 ద 2-18	మంత్రివర్గ జాతకము		కుజ 1?-28 (వ)
గు 28.48	ఇంద్ర 9-6 (వ)		యమ 5-0 (వ) రా 25 51

ఏమి దైవానుగ్రహమో కాని. సాధారణముగా, ప్రతి అధికార స్వీకారమునకు ముందు రాజ్యాంగమువారు నిర్ణయించి ఇచ్చు ముహూర్తముతో పోల్చిచూచితిమేని, ఈ ముహూర్తము ఎంతో మేలనిపించుచున్నది. కేరళభూమి అదృష్టము కాబోలు!

లగ్నము మీనరాశి అను ద్వంద్వము. అంశలో, వృషభ నవాంశ (వర్గోత్తమాంశ). అధికార స్వీకారమునకు ఎంతో యోగ్యమయిన లగ్నమిది. స్థైర్యము దీని ఫలము. చరరాశిలో, ద్విస్వభావ నవాంశలో. ఆరంభమయిన నంబూద్రిపాదు మంత్రివర్గపు లగ్నముకంటె ఇది ఎన్నియో రెట్లు విలువ గలది.

లగ్నాధిపతి గురుడు స్వనవాంశలో దశమ కేంద్రమునందు ఆరోహిగ ప్రకాశించుచుండుట గొప్ప సుగుణము. సప్తమ స్థానాధిపతి అగు బుధుని సంయోగమునుండి విరోధిగా విడివడి రాజ్యపాలనము చేయుచున్నాడీ గురుడు. ప్రబల ప్రతిపక్షాలతో యుద్ధములో గెలుపొందెను, ఈ లగ్నాధిపతి ఆవశ్య స్థానమును సాధించినాడని ఈ గ్రహస్థితి ఎంతో హృదయంగమముగా చాటుచున్నది కాదా! మరి, ఆ కుజుడేమి, సామాన్యుడా! కాదు. పరమోచ్చ స్వక్షేత్రగతుడై ప్రబల ప్రచండమూర్తి! ఎంత స్వగృహ మానక్షీణా (క్షత్రియ గోత్రి). ఎంతటి పోరాటమునకైనా (సప్తమాధిపతి), వెనదీయని శూరుడా కుజుడు! అతనితో పోరాడి గెలు

సంకుచితముగ కాక, సాధారణముగా, త్యాగశీలుడు, శాంతిప్రియుడు నగు శుక్రునికి చాలదని దగ్గరలు సుగుణముగా సోపానగతుడు. రాయబారములలో, సంధి సంధానములలో, నీతిసూత్రముల శుక్రుని సామ్యం. అహింసావాది అతడు; శాంతిప్రియుడు.

“పగ యడగించు టెంతయు శుభంబు బదిలెస్స; యడంగునే పగన్,
పగ; పగగొన్న దుర్వ్యవస్థ. ముల్కొయుండగ తమ్ము చేసి కపటన్,
దగ నెమ్ము తెత్తివొంద పగ దీర్చ్యకచ్చిన క్రౌర్యమొందు; ఏ
మిగతి దలంచినన్ పగకు మేలిమిలేదు; ప్రశాంతి కేశవా.”

[భారతము, ఉద్యోగపర్వము]

అదియే సర్వసామాజికి ఈ శుక్రునిది. అయినా, యుద్ధము తప్పని కారణమున సామాజ్యమును సంపాదించుకొనవలసి వచ్చినది. భాగ్య భావమునందలి చంద్రుడు, లాభభావమునందలి సూర్యుడు. ఈ ఇరువురు పరస్పరము అర్ధకోణ మిత్రదృష్టితో నుండగా, వారి మధ్యబిందువును ఆశ్రయించి పునర్గమనము చేయుచు శుక్రుడు మంచిమాటలతో, నేర్పుతో ఈ కార్యమును సాధించినాడు. స్వక్షేత్రములో నుండి నగుణాని సాధకేంద్ర కేంద్రవర్తి ఉద్రిక్త స్వభావముకల చంద్రుడు మరొక 'సుహృద్యోగము'లను సృష్టించినట్లు బాహుబలము (చంద్రబలము) తెలుపగలదు. అదే భర్తృస్థానములో, వర్గోత్తమాంశలో నున్న గురువునుండి అర్ధకోణ మిత్రదృష్టి సాహాయ్యమును సంపాదించుచున్న దశార్థాధిపతి గురువు మీద రవి నాన బలమును, మహాభాగ్యాల సానుభూతిని సాధించిన ప్రజాసోషలిస్టు పక్షమును సూచించును. ఈ మిత్రుని సాహాయ్యముతో శుక్రుడు శ్రీగురువులను చేయించి అధికార నిర్వహణము చేయబూనుట. సమాజ సహకారవాదిగాగు కాంగ్రెస్సు పక్షము ఈ శుక్రుడు దగ్గరుగా తెలుపుచున్నాడు. శాసనసభలో చాలినంత సంఖ్యాబలము సంపాదించియుండినా, స్వతంత్రముగా రాజ్యమును పరిపాలించు శక్తి సామర్థ్యములు కలిగియుండినా, 'కాంగ్రెస్సు మనము, ఇక పంచ కుసుమ మేలు' అను నీతిని పురస్కరించుకొని, ముఖ్యమంత్రిత్వమును ప్రజాసోషలిస్టుపక్షమునకు ఒప్పగించి, తాను శక్తి పాటకు తోడు చేయుటకు పూనుకొను నీతిచాతుర్యము ఈ శుక్రునికి తగినది.

ఈ ముహూర్తచక్రములో సంపత్ లేక్యాగ సహాయస్థానమును దమనకాలు చిత్రించుచున్నాడు. ఈ సహాయము లాభ భావమందలి రవితో ఇరువురాల యోగము చేయుచు, ముఖ్యమంత్రిపదము ప్రజాసోషలిస్టు పక్షమునకు పోయినదని చూపుచున్నది కదా! అదే సహాయమునకు సముపస్థితి కేంద్రస్థానమున చంద్రుడు నిలుచుట కారణముగా, మంత్రివర్గములో ముస్లింలీగు పక్షమునకు, ఎంత ప్రయత్నించినా, స్థానము లభించదికదా. సంవత్సరము ఈ ముహూర్త లగ్నము నిలిచి యున్నదో, పాతకుసహాయము సహృదయత్వముతో సహించ గల్గునేమో.

ధర్మ కర్మాధిపతి యగుటచే ప్రబల రాజయోగకారకుడై, భాగ్యభావమునందు లగ్న నవాంశ నాశ్రయించియున్న బలవంతుడగు కుజుని నుండి ఈ లగ్నమునకు సమృద్ధిగా శుభదృష్టి సౌభాగ్య మున్నది. మంత్రివర్గమునకు దీర్ఘ స్థైర్యమును, రాష్ట్రమునకు అభ్యుదయమును నొసగ, తెలుపు యోగ మిది యనుటకు సందేహము లేదు

నవ పంచమాధిపతియై లాభభాగములోనున్న బుధుని మిత్ర దృష్టి ఈ లగ్నమునకు కలదు. దేశములోని ధనవంతులయొక్క సాహాయ్యము, విద్యాసంస్థలయొక్క ఆశ్రయము, విద్యార్థుల సానుభూతి సహా, ఈ మంత్రివర్గమునకు అండగా నుండగలవని మాదిని.

చతుర్థభాగపు అధిపతియైన చంద్రునితో పాటు కేంద్ర విషమ దృష్టిగల రాహువు భూసంస్కరణముల విషయమున ముందటి మంత్రివర్గపు కార్యములను త్రోసి రాజనిసి, నూతనశాసనములతో ఈ మంత్రివర్గము పరిపాలనము సాగించునని చాటుచున్నాడు. తృతీయ, చతుర్థాధిపతులగు [illegible] లగ్నాధిపతియగు శుక్రునికి లభించియుండుటచే, వార్తాపత్రికలయొక్క, భూస్వాముల యొక్క సాహాయ్యసంపత్తి ఈ మంత్రివర్గమునకు సమృద్ధిగా నుండగలదు. దశమ కేంద్రమందలి షష్ఠాధిపతి శుక్రుడు సామాజిక జీవితోత్కృష్టికి, సహకారోద్యమమునకు, దోహదము నిచ్చుటే కాక స్త్రీలకు ప్రాముఖ్యము హెచ్చునదియు, నాటకపు జనులు భాగ్యవంతులగుననియు సూచించగలడు.

పుష్యనక్షత్రము లాభభాగమునందినది ఈ మంత్రివర్గపు పుణ్యపరిపాకము. "లాభే పుష్యవాసే, లాభః కీర్తిర్జనే" (జాతక సుధానిధి.) కనుక ఈ లాభదముగా కీర్తిప్రదముగా పరిపాలనము కొనసాగగలదు. ప్రజాహిత పాలకవర్గమునకు చేయూతగా నుండును.

ఈ యోగములన్నియు చాలా రమ్యముగా నున్నవి. కాని, ఏవో కొన్ని లోపములు లేకపోలేదు. సప్తమాధిపతి (ప్రబల ప్రతిపక్షం) కుజుడు అనకొంత మెప్పును లభించినవాడని కాముకొని లగ్నాధిపతి శుక్రుని వీపుమీద నున్నాడు కదా! శత్రుసమయములో ఆ కుజునికి నిండుగా త్రికోణ మిత్రదృష్టి! మంత్రివర్గమువై అనుమానములవాడగు ఆ కుజునికి సాయపడుచున్నది. అష్టమ భాగమందే కోణదూరముగా నిలిచియున్నవాడు, సహాయ గురుని, ఇంద్రుడు! ఇతడు వక్రియై, రాజ్యస్థానమువైపు తీక్ష్ణముగా కేంద్రదృష్టిని బాపును జరుపుచున్నాడు. సమయమునకై కాచియుండి, అనకొలము దొరకినపుడు ఏవో మాయవేషములు వేసి, మంత్రములు పఠించి, కుట్రలు పన్ని, కుతంత్రములతో మిత్రభేదము చేయుటకు సిద్ధముగా శత్రువులలో నున్నారని యీ యోగము హెచ్చరించుచున్నది. చతుర్థభాగమందు ప్రమోదగ్రహము ఉండదేని, ధ్వంసము చేయుటకై దానికి కండగారు "పంచ్యుతి, వప్రలోగ్రస్తైః" అని తప్పనిసరి. ఇట్టి [illegible] భాగమునందున్న వ్యాధికారకుడగు శని తదుపరి మంత్రివర్గమునకు చిక్కులు తెచ్చి పెట్టవచ్చును.

దేవమానవశిలో దశమకేంద్రము చలించి, 1961 వ సంవత్సరపు ఆరంభములో శనితో కేంద్రవేధకు రాకతప్పదు కదా! అప్పుడేమైనా కొంతకుట్రలు జరుగవచ్చు. కాని, అది అంతప్రమాదకారి కాదు. 1963 వ సంవత్సరమున చలిత కుజుడు శుక్రుని దాక్రమించుట, చలిత రవి శనిని సమసప్తకవేధ దాపరించుట, చలిత చంద్రుడు వరుణుని ప్రత్యక్షదృష్టికిచ్చుట, అను విషమములా యోగములు విషమ కాలము. ఆ కాలమునందే, చలితలగ్నము చతుర్థ వరుణుని కేంద్రవేధకు పాల్పడుటకు విషమకాలము భూస్వాముల అతృప్తి మంత్రివర్గపాలనమునకు తొందరకలిగించవచ్చును. ముస్లిం లీగువారు కాంగ్రెసు మరలపట్టు పట్టవచ్చును; అధికార వ్యామోహములో స్వయాసనికపాములు పుట అంజడి కలిగించవచ్చును. ఏ కొంతమైనను అది కొంత కష్టకాల మనక తప్పదు. అయినా, తిరిగి జాగరూకతతో, గొప్పగా ప్రమాదపరిస్థితులు రానంతవరకు నిల్చుగా నిర్వహించుట మంత్రివర్గమునకు అసాధ్యము కాదు.

ఈ సంస్థకు సాంకేతికము మాత్రమే కాక, ప్రబలమైన మహదాశ్రయసంపత్తి సమయము కలదు. ప్రధానీ నవాన్నరు శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారి జాతకమున చతుర్థ లగ్నాధిపతి యగుటచే రాజయోగప్రదుడై, లగ్నభాగమందేయున్న శుభగ్రహము శుక్రుడు! కావుననే, ఆ మహనీయుని ప్రశాంతి మనస్తత్త్వము, సహనశీలత, మత్రిశక్తి, విశాలదృష్టి, ఔదార్యము, సామంజస్య సంపాదన ప్రతిభ, మున్నగు గుణములు సుప్రసిద్ధములు. అట్టి శుక్రుని స్థానమందే నికరముగా, ఈ మంత్రివర్గపు రాజ్య (దశమ) స్థానముండుటచేత కనుగొనిరేని, ఈ మంత్రివర్గమునకు అతని సుజనిత సహకారము ఎంత చేయూతనిచ్చునో, పాఠకమహాశయులు గుర్తించగలరు. ఇంతేకాదు, ఆ మహనీయుని చలిత రాజ్యస్థానమందే, స్పష్టముగా, ఈ మంత్రివర్గ జాతకము చలిత భాగ్య రాజ్యాధిపతి శని నిలచియుండుట! ఈ సంస్థయొక్క భాగ్యము అతని పుణ్యమ కొలుపు ఫలమని ఈ యోగము చాటుచున్నది. అతని సహకారము మంత్రివర్గమునకు అమూల్యము. క్లిష్ట పరిస్థితులు ఎప్పుడైనా వచ్చినచో, దాని ఆదరాభిమానము సులభముగా వాని [illegible] ఈ మంత్రివర్గము [illegible] అభ్యుదయము చేకూర్చ ప్రజాభిమానము సంపాదింపగలదనుటకు సందేహము లేదు.

మరియొక అంశమును మనము ఏమరరాదు. ఏమంగురా? ఇప్పటి రాజ్యాంగ పరిస్థితులలో మన దేశములోని ఏ రాష్ట్రమందలి పాలకవర్గమైనా భారత కేంద్ర ప్రభుత్వపు సహాయ, ఆశ్రయము, లేక రాజ్యభారమును నిర్వహించుట కష్టము. కడచిన నంబూద్రి పాదు మంత్రివర్గమే దీనికి ప్రబల నిదర్శనము. ఆ మంత్రివర్గ జాతకమందలి[1] లగ్నమునకు (కర్కాటకము 18°) నికరముగా కేంద్ర వేధాస్థానములో—(తుల 18°) ఇంద్రుడు, సమసప్తక వేధలో (మకరము 18°) బుధుడును, కేంద్ర భారత కేంద్ర ప్రభుత్వ[2] జాతకమని జ్ఞప్తియుంచుకొంటే మేని, చిల్లపెంకల మేడవలె, ఆ మంత్రివర్గము టప్పున కూలిపోవుటకు మూలకారణము ఎందున్నదో,

(1) హేమలంబ సంవత్సరమున చైత్ర శుక్ల పాడ్యమి శుక్రవారమునాడు (5–4–1957) పగలు 12–32 గంటలలో పుట్టినది నంబూద్రిపాదు మంత్రి వర్గము.

(2) గత విరోధి సంవత్సర మాఘశుద్ధ పాడ్యమి గురువారము నాడు, అనగా, 26–1 1950 నాడు 10–30 A M (I S T) కాలములో ఏర్పడినది భారత కేంద్ర ప్రభుత్వము.

స్పష్టము కాగలదు. ఆ మంత్రివర్గమునకు స్వస్తి చెప్పబడి 31-7-1959 న కేరళ, రాష్ట్రపతి ఆజ్ఞాపత్రముపై చేవ్రాలు చేసిన క్షణమందు (సాయంకాలము 6-0 గంటలు P. M. I S T.) భారత కేంద్ర ప్రభుత్వ జాతకపు బుధస్థానమే - (మకరము 18°) లగ్నముగా నుండినన్నచో, ఇది కాకతాళీయ మనజాలముకదా ?

ప్రకృతాంశమునకు వత్తము. ప్రశంసలోనున్న మంత్రివర్గ జాతకమందలి రాజ్యభావము సాక్షాత్తుగా రాష్ట్రపతి శ్రీయుత రాజేంద్రప్రసాద్ బాబుగారి జాతకములో రాజయోగకారకుడగు శుక్రుని ఉచ్చ స్థానమందే (కుంభములో 8°) నిలుచుట కేరళదేశపు భాగ్యము. అటే, భారత కేంద్రప్రభుత్వ జాతకమందలి లగ్నాధిపతి కుజుడు (తుల 9°) ఈ మంత్రివర్గ జాతకపు రాజ్య (దశమ) స్థానమునకు త్రికోణ(ప్రత్యక్షమిత్ర) దృష్టితో నుండుట సయితము అమూల్యమగు సౌకర్యము. కేంద్రప్రభుత్వ జాతకపు వరుణ మహాశయుడు (కర్కాటకము 2°) ఈ మంత్రివర్గ జాతకపు రవితో కోణదృష్టిలో, చంద్రునికి సమసప్తక కేంద్రస్థానములో, మంపశేశ్వర సహాయముపై నుండుట! శాసనసభలో సంఖ్యాబలము అల్పమయినా, ప్రజా సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీపట్టం థాణుపిళ్ళె ముఖ్యమంత్రిపద మధిష్ఠించుటకును, అతడెంత పోరాడినా ముస్లింలీగునకు పాలకవర్గములో స్థానము లభించక పోవుటకును, మూలకారణ మెందున్నదో, ఇప్పుడు నూటిగ త్రవేలితో చూపినట్లు అగుపడుచున్నది కదా ! భారత మహాప్రధాని శ్రీ నెహ్రూ పండితుని జాతకమందలి కుజుడు (యోగకారకుడు) తులారాశిలో 2°లో నుండి, మంత్రివర్గజాతకపు చంద్రుని కేంద్రమిత్ర దృష్టితో లగ్నాధిపతి శుక్రుని ప్రత్యక్షమిత్రదృష్టితో, కటాక్షించుచుండుటకు ఎంత విలువయున్నదో, సహృదయులూహించుకోగలరు.

మరియొక్క విశేషము అఖిల భారత జాతీయ మహాసంస్థ నాయకుడగు శ్రీయుత నీలం సంజీవరెడ్డి జాతకములో బృహస్పతితో కూడియున్న లగ్నమెంతున్నదో, నిరంతరముగా ఆ భాగమందే ఈ మంత్రివర్గపు రవి, అనగా, రాజ్యభాగ్యాధిపతి! అన్యోన్య కోణ దృష్టి అనుకూల్యముగల అతని రవి చంద్రులు ఈ మంత్రివర్గపు రాజ్య భావమునకు ప్రాపు. అతని చంద్రునితో మంత్రివర్గపు బుధునికి వింశుగా ప్రత్యక్షమైత్రి. మంత్రివర్గ నిర్మాణములో అతని రాజనీతికి గొప్పవిలువ యుండక తీరదుకదా ! అతని నీతిచాతుర్యము 'విదురనీతి' యందలి ఈ క్రిందిసూక్తితత్త్వమునకు తెట్టించుచున్నది:

"అరిది విలుకాని ఉజ్జ్వల
శర మొక్కని నొంచు; తప్పదనిరవ జక్కు; దే
ర్పరి యైన వాని నీతి
స్ఫురణము పగరాజు, జతని భూమిన్, చెరచున్."

(భారతము-ఉద్యోగపర్వము)

ఈ మంత్రివర్గమున కితర సాహాయ్యము ఎంత ప్రయోజనకారి. కావున నే, 1961, 1963 సంవత్సరములలో ఏవో బాలారిష్ట యోగములు వచ్చినా, మహాదాత్రి గాంభీర్యముకల యీమంత్రివర్గము గండములను కడచి గట్టెక్కుట అంతకష్టము కాదు.

కాని, ముహూర్తమెట్టిదైనా, ముఖ్యమంత్రి జాతకము ననుసరించియే తన ప్రభావమును చూపగలదు. కనుక, అతని జాతక దశా క్రమమును గమనించనిదే, ఈ మంత్రివర్గపు ఆయుర్దాయమును చెప్పుచుట అసంగతము. ఆ జాతక సామగ్రి లేదు కనుక, ప్రకృతమింత చాలును.

శ్రీ థాణుపిళ్లె మంత్రివర్గము ప్రజారంజకముగా పరిపాలనమును సాగించి కీర్తి వహించునుగాక!

"స్వస్తిప్రజాభ్యః; పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః."

శివయాత్ర

శ్రీ కోట సుందరరామశర్మ

కాళిదాస వచోవిభూషితమహాకాళేశ్వరా, మృత్యుహరా
హారోపార్జితపుణ్యలోకమున, దేవా, తావకజ్యోతిగా
కార ప్రాకటలింగ ముజ్జయినిలో గన్గొంటి, దత్ సత్ ఫలా
కారం బొనని వ్రాయగంటి మనసార్గన్, పర్వతేశ ప్రభూ!

శ్రీ తంజాపురిలోన నాకు లభియించెన్ ప్రాణికిం గల్పనా
తీతంబౌ బృహదీశ్వరాఖ్య భవదద్దివ్యన్మహాదర్శనం
బేతాదృక్ష్యయనాప్తపుణ్యఫలితం బేశక్తి కల్పించి నా
కీనత్ పద్యశతంబు వ్రాయ ననువయ్యెన్, పర్వతేశ ప్రభూ!

గురుతాపత్రయకారి కామిత భవద్రోహాద్యనంతేంధనం
బిగుకా చిత్తములోన మేటిపగ మూరింపంగ తూలించె నే
యరుదారన్ దశిగంపురస్థ భవదీయాకార మచ్ లింగమున్
దరిసింపంగనె చిక్కె నత్కరుణ, నన్నా, పర్వతేశ ప్రభూ!

వరంగల్ కట్టి యఖండగౌతమి యనన్ వర్ధిల్లు గోదానదీ
వరకుం బుట్టినయింటి మేటిదొరవై వాసించు నిత్యాంబకే
శ్వర రూపంబున నున్న దివ్యభవదైశ్వర్యమ్ము సేవింపగా
నరుదై పొంగను గాదె నా హృదయము, మన్నా, పర్వతేశ ప్రభూ!

కృష్ణావాహిని వాన్తరంగములలో క్రీడింపగా శ్రైతలో
నిష్ణాతత్వము కొంత కల్గినది; తన్నిగంబు మూలాంబు రో
చిష్ణు గ్రామమహాబలేశ్వరమునన్ సేవించ నీ మూర్తినిన్
దృష్ణాహారిగ భక్తిమై గవిత యొత్తెన్, పర్వతేశ ప్రభూ!

దక్షారామము పర్వదేండ్లపుడు నే దర్శించితిం గాదె, నీ
యక్షయ్యాంబకు చూపు జూచితిని భీమాఖ్యంబు; వెన్వెంటనే
యక్షుణ్ణంబుగ రెండు పద్యములు నీకా, నాడె వర్ణించుచో
దక్షత్వం బిడినావు నిన్ గొలువ శ్రైతన్ పర్వతేశ ప్రభూ!

దంశం బొక్కటికాక నిర్ధనుని యొద్దం గల్గునే బంగరుం
జెంబేరంబులు రాజ్మహేంద్రపురిలో నేంచేసి యున్నట్టి మా
ర్కండేయేశ! త్వదీయ దర్శన ఫలాకారంబులౌ నీ స్తుతుల్
మెండై పొందుచు నిక యర్పితము సుమ్మీ, పర్వతేశ ప్రభూ!

నా పుణ్యంబులు రాశి గాశిపురిలోనన్ విశ్వనాథాఖ్యమౌ
నీ పారమ్యము జాటు లింగమును గంటిన్, గంగలో ముంచితిన్

నాపాపిష్ఠఘటంబు వంకమొదలంగా, నంత వెలసిద్ధ నా
యే పుణ్యంబులు గీతో యీ శతక మయ్యెన్, పర్వతేశప్రభూ!

ఏతన్మత్కవితాసుమంబులు నివాళింపంగ నానాటి నీ
పాతాళేశ్వర రూపదర్శన విధా ప్రాబల్యమేగాక, యే
హేతూహం బచరింపలేక; నిను సేవింతున్ భవత్కారుణా
ప్రాతర్మందసుగంధవాహముల గ్రోలన్, పర్వతేశప్రభూ!

నటరాజేశ్వర, నీ చిదంబరములోనం గల్గె నీ దర్శనం,
బటపై నీ చెదు 'చిత్రమిద్ది, యిదిగో' యంచెల్ల భక్తాళి ప్రా
కట భక్తిం గనుగొంగ, నమ్మ్రశిరులై 'నాకా'శాంగమంచుండె యు
త్కట గంభీరమౌ మత్కవిత్వ మురుకంగా, పర్వతేశప్రభూ!

అమరెన్ నా కొకనాడు హంపిని విరూపాక్షేశ సందర్శనం
బు, మహాసత్కారకమైన నీ నెనరు శంభూ, నాకు సాక్షాత్కృతికా
విమలానందము గూర్చె, నేను వెడలన్ నేనొక గైవారముల్
స్వామున గ్రీతిగ, నన్ను గూర్చి, పరమేశా, పర్వతేశప్రభూ!

'చండిగఢ్' శిఖరాగ్రదర్శన సువైశాల్యాత్మమత్స్వాన్యముల్
పండెం బో, భవదీయ మైశ్వరము భావంబెల్ల భావంబులో
నిండై నీయెదుభిక్ష నిక యిడగా నేకొన్న నాకైత పూ
చెండై నీపదసీమ నద్దుకొనగ, శ్రీ పర్వతేశప్రభూ!

వినదించున్ హిమవన్నగాగ్రహిమానీ సంభవంబైన య
వ్యాధారావళిగాన యున్మదనుంపావ్యండకాంకారముల్;
శివ యీ పంచనద ప్రదేశమున వినన్ గున్మదీయాదిమూ
ర్తిపై జోహారిడుదున్ 'నమోస్తు జలమూర్తే' పర్వతేశప్రభూ!

హిమవత్పర్వతసానుభాగముల దర్శింపంగ జేకూరి నా
సమయంబందు మనోనుహాంబరమునన్ జానైన నీ యింటి వ
ట్టుమెరుంగుల్ తొలకించి హత్తుకొను గట్టుల్ రేని యుల్లంబు నీ
వె, స్మరింతన్, మదిలోన నిల్వవలెగా, హే పర్వతేశప్రభూ!

బిరలామందిరమందు ఢిల్లిపురిలో బేర్మిన్ బ్రతిష్ఠించినో
స్థిరయోగీశ్వర ముద్రికంబగు భవద్దివ్య ప్రభాయుక్త శాం
తరసోదంచితమూర్తి, నీ కరుణ నాథా, నావయిన్ వచ్చెనో
వరుస న్నిన్నిటు వందనీయముల గొల్వన్, పర్వతేశప్రభూ!

అరయం జూడగలేదె యింతవరకు, దేవా, దగ్గన్ ప్రాప్తియున్
సిరి నాకందక; క్షేత్రరాజముల నా శ్రీశైల రామేశ్వరా
మరనాథాదులు; గావునన్ మదిని సంభావించి సేవింపగా
వర మీ సేవలె నాకు నిప్పటికి, దేవా, పర్వతేశప్రభూ!

స్వాతంత్ర్య తెలుగు వ్యాసము

శ్రీ నిడుదవోలు వేంకటరావు

'వ్యాసః' శబ్దమునకు సంస్కృతమునను, విస్తారము, విగ్రహము అను పర్యాయపదములు గలవు. 1 విస్తృతి విస్తారః వ్యాసః అన్యాంశము. విశేషముగా చెప్పుకొనుట. 2 విశేషేణ గ్రహణం విగ్రహః గ్రహ ఉపాదానే విశేషముగా గ్రహించుట. 3 వివిధమాసనం వ్యాసః అని ఉపదేశము. అనేక ప్రకారములుగా నుండుట. అవి యివి వ్యుత్పత్తులు ఈ మాటకు చెప్పబడినవి. నేను పై మాటలలో వ్యాసము 'అనునది అను ఆధునిక సాహిత్యశాఖలలో ఒక ప్రత్యేక రచనకు రూఢియైనది.

సారస్వత విజ్ఞానము పలు శాఖల వ్యాప్త నిరూపణమునకు నేడు వ్యాసము ప్రధాన స్థానమైనది. వ్యాసమునకు, పత్రికా వాఙ్మయమునకు అవినాభావసంబంధము. వ్యాసరచయితల యభిమతమును గూర్చి వ్రాయుటకు ప్రారంభించిన పని యొకనాటితో నశించు నిర్బంధము లేదు, పత్రికా ప్రత్యేక సంచికలలో దానిని ప్రపంచించుటకు తగిన అవకాశము, వ్యాసరచనలో గలదు. అట్టి పత్రికలలో ప్రకటితములగుట చేత, వాని యందలి భాగోగములు లోకము గుర్తించును. రచయితలు వానిని సంస్కరించుటకు వీలగుచున్నది. ఆ పిమ్మట, వ్యాసము లన్నియు గ్రంథరూపమును దాల్చుచున్నవి. కావున నవీన కాలమున గ్రంథరచనలో ముఖ్యాతి ముఖ్యము వ్యాసములే యనుట యతిశయోక్తి కాదు. "అంతా రామమయం ఈ జగమంతా రామమయం" అన్నట్లుగా నేను 'అంతా వ్యాసమయం ఈ పత్రికలంతా వ్యాసమయం" అని చెప్పవచ్చును.

సంపాదకీయములనుండు, ఉపసంపాదకీయములనుండు, సారస్వతానుబంధములనుండు ముద్రింపబడు వ్యాసములే, పత్రికను నియతా నిత్యావసర రూపకములుగా పరిగణించబడి వార్తలు వ్యాసములు రెండును పత్రికకు ముఖ్యాంగములైనను, వ్యాసములు, వార్తల కంటె సాహిత్యమున స్థాయిత్వము గడించినవి.

ఆంధ్రవాఙ్మయ చరిత్రను పరిశీలించినవ్యాసము అను రచనా ప్రక్రియ, ఆధునికయుగమునందే యాంగ్లేయుల పరిపాలనమున దేశమున నెలకొనిన పిమ్మట క్రైస్తవమిషనరీల సంపర్కమువలన కలిగిన ఆ తరువాత ప్రారంభమునై దినదిన కొనసాగుచున్నది. రాజకీయచరిత్ర ననుసరించి యీ యుగమునందలి సాహిత్య ప్రమాణమును విభజించిన వానిని యీ క్రిందవిధముగ తీర్పవచ్చును.

క్రీ.శ. 1800–1857– కుంఫిణీపాలన – క్రైస్తవయుగము – వ్యావహారిక భాష 1857–1947–విక్టోరియారాణి విలేఖింగ యుగము–గ్రాంథిక భాష. 1947–నేటివరకు స్వాతంత్ర్యయుగము. వ్యావహారిక భాష.

బ్రౌను దొరవారు తమ నిఘంటువున (ఇంగ్లీషు–తెలుగు) Essay అనుమాటకు వ్యాసము అనువర్థము నిచ్చిరి (నిఘంటువు పు. 1880 Supplement) Essay n. s. (add) is commonl ycalled in Madras వ్యాసము. Essayist n. s. he who makes an attempt. who writes an Essay, an author ప్రయత్నము చేసినవాడు (In Madras Commonly Called వ్యాసము వ్రాసినవాడు గ్రంథకర్త.)

అనగా క్రీ. శ 1852 ప్రాంతమునకే నవ సారస్వతమున వ్యాసరచనాప్రక్రియ మొదలిడినట్లు తెలియుచున్నది. కాని యానాటి 'వ్యాసరచనలు' మనకు లభించలేదు.

నేను ముందు చెప్పినట్లుగా పత్రికలకు, వ్యాసములకు, అవినాభావసంబంధ మున్నదికదా. బ్రౌను దొరవారి కాలమున భాష వ్యావహారికము. కాబట్టి యా కాలమున పత్రికలు వ్యావహారిక భాషలో వెలువడుచుండెడివి. 'వర్తమాన తరంగిణి' (1843-1860) వంటివి వారముగా ముద్రితమున్నదిగాని నేటి వ్యాసరూపమున నది లేదు. ఇక ఆ కాలమునాటిదే "వృత్తాంతి" అను పత్రిక మనకు లభ్యము కాక పోవుటచే నందులో వ్యాసము లున్నవో తెలియుటలేదు.

ఆ పిమ్మట క్రీ. శ. 1860 నాటికే పూర్తి స్వామినేని ముద్దు నరసింహులు నాయుడుగారి "హితసూచని" క్రీ. శ. 1862 లో ముద్రితమైనది. అదియే తెలుగు వాఙ్మయ చరిత్రలో వ్యాసరచనా ప్రక్రియకు నాంది కాబట్టి, వ్యాసరచన చరిత్ర నేటికి నూరేండ్ల నాటిది.

నవ్యాంధ్రసాహిత్య జగత్తులో, నింత ప్రాముఖ్యము వడసిన "వ్యాసరచనను" గూర్చి ప్రత్యేక పరిశ్రమ జరుగలేదు. దీనికి కారణము మనకు వాఙ్మయ సారస్వత చరిత్రలే కాని సాహిత్య వికాస క్రమపరిణామమును దెలుపు చరిత్ర లేకపోవుటయే యని ప్రాజ్ఞులకు విదితము. ఈ వ్యాసమున తొలిసారిగా నూరేండ్ల వ్యాసరచనా చరిత్రను నివేదించుటకు ప్రయత్నించుచున్నాను.

ఆధునికాంధ్ర వచనవాఙ్మయ చరిత్రమున, వ్యాసరచన ప్రధాన స్థానము నాక్రమించినది. వ్యాసమునకు సాధారణముగ నీ క్రింద వివరించిన లక్షణము లుండునని గ్రహింపవచ్చును.

1. అతి దీర్ఘమును లేక అతి విపులముగను నుండకుండుట.
2 సంగ్రహముగా గాని, స్థూలముగా గాని యుండుట.
3 వక్తవ్యాంశమును విషయ విభాగము చేయుట.
4 ప్రత్యేక ప్రత్యేక శీర్షిక లుండుట.
5 క్రమము ముదిపము గాని, నిర్దిష్టముగా గాని యుండుట.
6. నిర్ణీతమైన పుటలలో నిముడుట.

పై లక్షణములు వ్యాసముయొక్క వస్తువునకు సంబంధించినవి. ఇక వస్తువివరణమైన రచనకు భాషకు సంబంధించిన వివి.

1 భాష, నిర్దుష్టమై, సులభగ్రాహ్యమై యుండుట.
2 వాక్యాన్వయములు, కారకములు – వీనిచే నర్థస్ఫురణ కల్గించుట.

3. ఉపక్రమణిక, ప్రతిపాదనము, ఉపసంహారము—అను మూడంగములు కలిగియుండుట.

పై లక్షణముల ననుసరించి తెలుగున వ్యాసరచనా చరిత్రను పరిశీలించినచో నందు నాలుగు విధములైన పరిణామములు కానవచ్చుచున్నవి.

వ్యాసము : 1 ప్రమేయము, 2 సంగ్రహము, 3 ఉపన్యాసము, 4 పత్రికా వ్యాసము, 5 ప్రత్యేక సంచిక — గ్రంథరూపము.

నవలక్షణములు గల యీ యభినవసాహిత్యశాఖ యందలి రచనలు, నవల రచనలోఁ గొన్నింటివలె క్షణికములుగాక, నిత్య నవనవ్యస్ఫూర్తితో విలసించుచున్నవి. ఈ నవలక్షణములను సంగ్రహించిన. 1. విషయ సంగ్రహణము, 2. రచనా సౌలభ్యము, 3. విన్యాసపరిమితి అను మూడును వ్యాసరచనకు మూలములని చెప్పవచ్చును.

వ్యాసరచయిత, తన యాలోచనలనుగాని, భావములనుగాని స్పష్టముగా తెలుపుటలో కొంత కొంత చదువరుల యూహకు వదలి పెట్టుట తప్పనిసరి యగును. అట్లు వదలకుండ, అంతయు తానే చెప్పుటచో ఆ రచన పేలవమై, విసువు పుట్టించి, విలువను తగ్గించును. చదువరుల యూహ కుపయోగించునవి ధ్వని, కాకువు వాక్య విరామ చిహ్నములు, కారకము ముఖ్యములు. వాక్యమునందలి మాటలను యథేచ్ఛగా వాడుకొనగల వ్యాసరచయిత ఆ మాటలనే, ఒక శాందికతో, ఒక గమనికతో వ్రాసిన, నది ఉక్తవ్యాంగమును పరిపూర్ణముగా ధ్వనింపఁజేసి మనసునకు హత్తుకొనునట్లు చేయును.

ప్రమేయము

ఈ విభాగమున ప్రథమముగను, కడపటిదిగను పేర్కొనఁదగినది, శ్రీ స్వామినేని ముద్దునరసింహనాయుడుగారి హితసూచని. ఇందు 1వ్యాసరూపమున నెనిమిది ప్రమేయములు గలవు —1. విద్యా ప్రమేయము, 2. వైద్యప్రమేయము, 3. సువర్ణప్రమేయము, 4. మనుష్యేతర జంతు సంజ్ఞా ప్రమేయమును, 5. ఋతుప్రవృత్తి ప్రమేయము, 6. మంత్రప్రమేయము, 7. పరోక్షాది జ్ఞానప్రమేయము, 8. వివాహప్రమేయము. ఇందలి రచన శిష్టవ్యావహారికము. ఉదాహరణము :

"స్త్రీలకు విద్యలు సాధకము లౌచున్నవి. విద్యలు నేర్పుకొనుటకు హిందూదేశములో గ్రంథములు మిక్కిలి సదుపాయముగా నేర్పడియున్నట్లు కొందఱు తలచుకొంచున్నారు కాని, యిదివరకు నేర్పడియున్న గ్రంథములు ఏమి, వాటిని బాలురకు చెప్పించు పద్ధతులేమి, యొజ్ఞదరలచేత జరిగింపబడుచున్న కృషికి తగిన ఫలములు ఇవ్వడము లేవందుటకును, శరీరారోగ్యమునకు జరూరైన వైద్యాంశము లన్నుగ్రహించడము సర్వతముఖ్యకార్యమైనప్పటికిన్ని, హిందూ జనులకుంను, అందును కూర్చి ఈ పేటు చెప్పబడుచున్నందున నున్న.. వారికి స్వల్ప ప్రయత్నమున్న, స్వల్పకాలక్షేపమున్న అనేకవ్యాధులు హానియున్న కలుగుచున్నవి."

గ్రంథకర్త తాను వాడిన భాషనుగూర్చి యిట్లు చెప్పియున్నాడు :

"గ్రామ్యోక్తి ఆంధ్రభాషకు తొలుత అంకములలో కొంకటిగా లక్షణగ్రంథములయందు చెప్పబడియున్నది. ఈ పదములు ఛందోబద్ధములైన గ్రంథములయందు నేర్పడము అరుదైయున్నదిగాని, వాక్యగ్రంథములయందును, భాషయందును వీటి వాడిక తఱుచై యున్నది. ఇందువల్ల భాషారచన మిక్కిలి ధారాళముగా నుండున్నది. గనుక సాధారణమైన భాషయందు వాడుకలోనున్న గ్రామ్య పదములు చాలామట్టుకు సరసమైన వాక్యరచనలో అంగీకరింప తగినవిగా నేను ఎంచుకుంటున్నాను." (హితసూచని 1862.)

సంగ్రహము

వ్యాసములను సంగ్రహము లను పేర తెలుగున వెలయించినది భారతదేశ ప్రథమ మహామహోపాధ్యాయ కరవస్తు వేంకటరంగాచార్యులుగారు. వారింకిని సంగ్రహవ్యాసములను రచియించి ప్రకటించిరి. ప్రాచీన భారతీయమత సాహిత్యసంస్కృతి విశేషములను సర్వజన సులభగ్రాహ్యమైన శైలిలో సప్రామాణికముగ తెలుగులో వ్యాసరూపమునఁ బ్రకటించినవారిలో రంగాచార్యులవారు ప్రథములు. ఆయా విశేషములుగల వ్యాసముల నిక్రింద పేర్కొనుచున్నాను.

1. అలంకార సంగ్రహము; 2. వర్ణనిర్ణయము; 3. అద్వైతమత సంగ్రహము; 4. ఆత్మసంగ్రహము; 5. శాఖాసంగ్రహము; 6. శ్రుతి సంగ్రహము; 7. స్మృతిసంగ్రహము; 8. వర్ణసంగ్రహము; 9. వేద సంగ్రహము; 10. వివాహసంగ్రహము; 11. దేవతాసంగ్రహము; 12. ధర్మజన్యసంగ్రహము; 13. గుణసంగ్రహము; 14 అవతార సంగ్రహము; 15. కలాసంగ్రహము; 16. కర్మసంగ్రహము; 17. ముక్తసంగ్రహము; 18. ముక్తిమార్గసంగ్రహము; 19 ప్రమాణ సంగ్రహము; 20. ప్రాయశ్చిత్త సంగ్రహము; 21. పునర్వివాహ సంగ్రహము; 22. రహస్యసంగ్రహము; 23. హిందూశాస్త్ర సంగ్రహము.

ఉపన్యాసము

వచ్యసాహిత్యరంగమున 'ఉపన్యాసము' అను రచనకు నొక ప్రత్యేకస్థానమున్నది. నేటి వ్యవహారములో, సాధారణముగ ప్రత్యేక సమావేశములయందు, సభలయందు, లిఖితరూపముగా గాక వాగ్రూపముగా చెప్పినవాటికే, ఉపన్యాసములు అను వాడుక యున్నను, నొకప్పుడది 'వ్యాసము' అనుపదమునకు పర్యాయపదముగా నుండెడిది. ఈపరిస్థితి క్రీ. శ. 1870 ప్రాంతమునుండి వాఙ్మయమున నేర్పడినది. దానికి కారణ మానాటి సంఘకాలపరిస్థితులే. వ్యాసములైనను, ఉపన్యాసములైనను మనకు పాశ్చాత్య నాగరికత, సంస్కృతి, సంపర్కమువలన వచ్చినవియే యని వాఙ్మయచరిత్రకారులకు, విమర్శకులకు నిరుపకవిదితమైయున్నది. ఈ సంస్కారకాలముననే మన తెలుగు కోశమున వ్యాసరూపమునఁ 2 యుపన్యాస

1. గద్యచింతామణి. గిదుమంతెరులు గారిచే సమకూర్పఁబడింది. ఇందలి గ్రంథము 'వ్యాసము'గానే పరిగణితమైనది. మాండు విషయసూచిక పుట 25: వ్యాసము. హితసూచని—స్వామినేని ముద్దునరసింహనాయుడు.

2 ఈ యుపన్యాస శాఖాచరిత్రవివరము లెఱుఁగఁగోరువారు నేను రచించిన ఆంధ్రవచన వాఙ్మయము 145,147, 148 పుటలు చూడవలెను.

పద్ధతి ప్రారంభమై వ్యాప్తిలోనికి వచ్చినది. దీనిని ప్రారంభించిన వారు, ఆధునికాంధ్ర వాఙ్మయమున యుగపురుషులు వీరేశలింగము పంతులు. వారు మొదట యుపన్యసింపఁబోవు విషయమును వ్యాసములవలె సుప్రసిద్ధ సంహారాదిలక్షణముల ననుసరించి దిద్ది తీర్చి వానిని, సభాసమావేశములయం దుపన్యసించి, అపై వానిని గ్రంథ రూపమునఁ బ్రకటించువారు. వారా యుపన్యాసములు చేసిన స్థలములు రాజమహేంద్రవరమున ప్రార్థనసమాజము, విజయనగరమహారాజావారి బాలికాపాఠశాల. ఇవి[3] ప్రథమమున ముద్రితములై ప్రకటితములైనప్పుడు, వాని ముఖపత్రమున నిట్లుండెను: "ఐకమత్యము-తే 15-8-1875 దిని రాజమహేంద్రవరమున, విజయనగరము మహారాజావారి బాలికాపాఠశాలయందు కందుకూరి వీరేశలింగముచే నియ్యఁబడిన యుపన్యాసము."

వీరేశలింగకవివ్యాసములను నాలుగువిధములుగా విభాగింపవచ్చును. (1) మతము (2) స్త్రీ పునర్వివాహవిషయము (3) సాంఘికప్రవృత్తి (4) రాజకీయములు.

1. మతము: హిందూమతములు - వర్ణములు, జన్మాంతరము, విగ్రహారాధనము—ప్రార్థన, వైరాగ్యము, దానములు, ఈశ్వరదత్త పుస్తకములు, ఈశ్వరోపాసనము.

(2) స్త్రీ పునర్వివాహవిషయము: అతిబాల్యవివాహములు, స్త్రీ పునర్వివాహవిషయకోపన్యాసము, ప్రథమ విజ్ఞాపనము, ప్రవర్తక సమాజవిజ్ఞాపనము. (ప్రథమ ద్వితీయములు), స్త్రీ పునర్వివాహ విషయశాస్త్ర సంగ్రహము.

(3) సాంఘికప్రవృత్తి: ఐకమత్యము, విద్యాధికారుల యర్హకృత్యములు విద్యార్థుల ధర్మములు, సకాయకమకర్మలు, స్వయంకృషి, జీవిత పరమార్థము—దానిని పొందు లాభములు.

(4) రాజకీయములు: దేశీయ మహాజనసభ దాని యుద్దేశములు, సంఘ సంస్కరణ, మహాసభాధ్యక్షోపన్యాసము, గోదావరీ మండల సాంఘిక సభాప్రసంగము.

[4]వీరేశలింగకవి వ్యాసముల యందు (1) సులభగ్రాహ్యశైలి (2) వైవిధ్యము (3) సమత (4) జీవము ముఖ్యలక్షణములు. మరియు నీ వ్యాసారంభమున నేను వివరించిన లక్షణము లన్నియు వీరేశలింగకవి రచనలయందు పొందుపడియుండుటచే, నీతని "వ్యాస రచనావ్యాసుఁడు" అని యీశాఖాచరిత్రమున పేర్కొనవచ్చును.

కందుకూరి వారికాలముననే వెలువడిన యుపన్యాసములును, వ్యాసములును రెండుపేర్లతోను వ్యవహరింపబడుచున్నట్లుగా నీ ప్రచురణములనుబట్టి గ్రహింపవచ్చును. కర్మోపన్యాసము - దుర్భాక వెంకటాచలశాస్త్రి - 1892. ఇది కర్మను గూర్చిన వ్యాసము. బేకనుపన్యాసములు - ఇంగ్లీషు భాషలో ప్రసిద్ధవచన రచయిత తాత్త్వికుఁడును నగు బేకను మహాశయుడు వ్రాసిన వ్యాసముల కాభాషలో Bacon's Essays అని పేరు. కాని తెలుగులో తొలుత దీనిని భాషాంతరీకరించిన శ్రీ శిరాంబి రామానుజాచార్యులుగారు దీనికి 'బేకనుపన్యాసములు' అని పేరు పెట్టియున్నారు. రెండవ భాషాంతరీకర్తయగు సువర్ణ అనంతరావుగారు "బేకనువ్యాసములు" అని వ్యాసమునకు పర్యాయపదముగా వాడియున్నారు.

ఉపన్యాస పయోనిధి—కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు: 'కావ్య విమర్శనమునందు [illegible] విద్ఘ్రణుడని' గిడుగువారిచే కీర్తితుఁడైన కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు ప్రసిద్ధ వ్యాసరచయితలు. వారు వీరేశలింగముగారికి ప్రతిస్పర్థులై, ఆర్యమతబోధిని పత్రిక ద్వారమున మత సాంఘిక విషయములపై పెక్కు వ్యాసములు వ్రాసిరి. సాహిత్యమునందును పరిశ్రమములుగా వ్యాస వ్యాసంగము చేసిరి. అయినను క్రీ. శ. 1910 లో వారి వ్యాసములొక సంపుటముగా ప్రకటింపబడినప్పు డా గ్రంథమునకు "ఉపన్యాస పయోనిధి" అను పేరే యుండుట గమనింపదగినది.

ఇట్లే, వల్లూరి జగన్నాథరావుగారి ఉదకమును గూర్చిన ఉపన్యాసము (క్రీ. శ. 1881), మన్నవ బుచ్చయ్య పంతులుగారి కామినీ గర్హణ దూషణము అను నుపన్యాసము (1891) వ్యాసములే. పైవానిలో ఉదకమునుగూర్చిన వ్యాసము శాస్త్రీయ పద్ధతిని, శ్రుతి స్మృతి ప్రమాణ పూర్వకముగ రచితమైనది. తిరిగి ముద్రణము కాదగిన ప్రశస్తరచన.

పత్రికా వ్యాసము

వార్తా పత్రికల స్వరూపమును మార్చి, ప్రత్యేక సంచికా రూపమున వెలువరించిన ప్రథమ పత్రిక తత్త్వబోధిని. ఇది క్రీ. శ. 1865 లో ప్రారంభమై మాసమున కొకతూరి సంచికారూపమున వెలువడుచుండెడిది. నేడు మనము "వ్యాసము" అని పరిగణించుచున్నను పత్రికయందు ప్రకటించి పెట్టినది పత్రికయే. క్రీ. శ. 1868 సంవత్సరమున ప్రకటింపబడిన యీ క్రింది వ్యాసము లెంత సమకాలీనములో వివరించుచున్నాను.

సారస్వతము :—శతావధాన వివరణము 5 ఇందు శతావధానము నెట్లు చేయునట్టి పద్ధతులు సంపూర్ణముగ వివరింపబడినవి. అవి

1.	కవిత్వ భేదములు.	65
2.	ఖండ పత్రికా భేదములు.	12
3.	చతురంగ భేదములు.	13
4.	గణిత భేదములు.	4
5.	ప్రకీర్ణక భేదములు.	4
6.	నిర్బంధ భేదములు.	6=104 భేదములు

3. ఇట్టి ప్రథమముద్రణమునందలి విషయములన్నింటిని సంగ్రహించి పై గ్రంథమున వివరించితిని. వీరేశలింగముగారే తాము సంపుటములుగా ప్రకటించునప్పుడు వీనిని విడిచివేయుటచేత, తరువాతి ముద్రణములలో నివి చేరలేదు.

4. వీరేశలింగముగారి వ్యాసములను క్రీ. శ. 1879 మొదలు క్రీ. శ. 1897 వఱకును రచించియున్నారు. వారి చివరవ్యాసము, వారు చనిపోవుటకుముందు క్రీ. శ. 1918 లో వ్రాసినది, "బమ్మెర పోతనామాత్యుడు" అనునది. ఇది యా సంవత్సరముననే, ఆంధ్ర పత్రిక సంవత్సరాది సంచికయందు ప్రకటితమైనది.

5. శ్రీ వేలూరి శివరామశాస్త్రి మహోదయులు ఆంధ్ర వారపత్రిక స్వర్ణోత్సవ సంచికయందు వ్యాసమునుగూర్చి సూచించిరి.

నేటి 'శబ్దభావముల కొన్నిపద్ధతులకు' ద్యాతిమే వనమెయుం గునము – కాని తక్కినవి మున్నిటియు విన్యస్తములు. ఈ వ్యాసములు నా విభాగములన్నియు గలవు. ఈ విషయమును పూర్వ ప్రత్యేకముగ దెలుపు వ్యాసము నేటివఱకు వెలువడలేదు.

సాంఘికము :— 1. స్త్రీ పునర్వివాహ విషయము. 2. బాలికా విద్యావశ్యకము.

మతము :— ఈ పత్రిక బ్రాహ్మమత సంబంధమైనది యగుట చే మతమునకు సంబంధించిన వ్యాసములు వెలువడినవి. 1. పరిశుద్ధాత్మ నిత్యస్వరూపము, 2. పరమాత్మ స్వరూపము. 3. జీవాత్మ స్వరూపము. పరమాత్మ తత్త్వము.

వైజ్ఞానికములు :— 1. సూర్యగ్రహణము, 2. వైద్యము, 3. వాకమత్త్వము.

ఈ పత్రికలో ప్రకటితమైన "స్త్రీ పునర్వివాహ విషయము" అను వ్యాసము వితంతు వివాహముల నారంభించిన వీరేశలింగము పంతులు గారికి నాయకత్వమున చేయూత నిచ్చినది. ఇది వారి స్వీయ చరిత్ర చదివినవారికి తెలియగలదు. మఱియు వారు బ్రహ్మ సమాజికులగుటకును ఈ పత్రికయే కారణము. పైని పేర్కొన్న వ్యాసములలోని సులభశైలియే వీరేశలింగముగారి శైలికి వరవడివంటి మూలమైనది.

"తత్త్వబోధిని" తరువాత, బెంగుళూరున 'పురుషార్థప్రదాయిని', రాజమహేంద్రవరమున "వివేకవర్ధని" (వీరేశలింగము పంతులు గారిది) సంచికారూపమున వెలువడు చుండెడివి. ఆ పత్రికలలో వివేకవర్ధనిలో మాత్రము వీరేశలింగము పంతులుగారి వ్యాసములు కొన్ని ప్రకటితములైనవి. కాని యీ నాటి పత్రికలలో భాషాసాహిత్య వివాదములు కొన్ని చిన్న కృతులుగూడ ప్రచురము లగు చుండెడివి. అవి నాటికిని నేటికిని విప్రతిపత్తిప్రాయములు. ఉదాహరణము— వివేకవర్ధనిలో వీరేశలింగము పంతులుగారు, శ్రీ పప్పూరి సీతారామ బ్రహ్మశాస్త్రి (వీరు వీరేశలింగముగారి ఆంధ్రభాషా గురువులు) రచితమైన 'శ్రీ బాలపుస్తక' శతకమును ప్రచురించిరి. ఈ శాస్త్రిగారు గాని, వీరేశలింగముగాని ఇట్టివానికి కవుల గర్రితి లెక్క లేదు.

క్రీ. శ. 1870 ప్రాంతమునుండి. సంచికారూపమున నిట్టి మాసపత్రికలను, వలవార్తలను, విశేషములను ప్రకటించు పత్రికలను వేఱు వేఱుగా బయలుదేరినవి.

ప్రతి వారమును, కేవలము పత్రికారూపమున వెలువడు వానికంటె, ప్రతి మాసమును నొక గ్రంథరూపమున వెలువడు సంచికలయందు "వ్యాసములు" ప్రకటించుటకు నవకాశములెక్కువ యున్నను, అప్పటి దేశకాల భాషాపరిస్థితుల ననుసరించి, వానియందు ముద్రిత ప్రాచీనాంధ్ర కావ్యప్రచురణము ప్రధానస్థాన మాక్రమించెను. అముద్రిత గ్రంథ చింతామణి, సరస్వతి, మంజువాణి మొదలగు పత్రికలు ఆంధ్ర ప్రబంధముల కెన్నింటికో వెలుగు నొసంగినవి. వానిలో సరస్వతి. మంజువాణి పత్రికలు కేవలము గ్రంథప్రకాశమునకే నిర్ణీతమైనవి. అముద్రిత గ్రంథ చింతామణి పత్రిక మాత్రము, ప్రాచీన ప్రబంధములతోపాటు "వ్యాసము"లను ప్రకటించినది. అది కేవలము ఛందోవ్యాకరణ

ములను సంబంధించినవి. ఆ వ్యాసములు నేటి వ్యాసలక్షణముల ననుసరించినవియే.

శాబ్దికములు : 1. పరిభాషా పరిభాషాద్వయ విచారము 2 రేఫ ద్వయవిచారము 3. క్ష. క్ష. కారవిచారము 4. ఊకారాకార విచారము 5. బిందుపూర్వక టవర్గయతి 6. గసడదవాదేశవిచారము ఏవిధిలు మొదలగువాని చర్చ శ్రీ వేదమువారి 7. శబ్దమంజరి, శబ్దమంజరికర్త విచారణ 8. సమాసవిశేష విచారణ 9 యతి ప్రాసకలాప వ్యాసము.

ఛందస్సు : కన్నడ ఛందోంబుధి కవిత్వమునందలి ఛందో విశేషములు.

ఆ కాలమునందలి పత్రికలలో సాహిత్యవిషయమే ప్రధానము. అప్పటికింకను సాహిత్యేతర వైజ్ఞానిక విషయములు తెలుగులో విశదముగా చెప్పి చూపువారు లేరు. విషయములు తెలిసియు తెలుగు భాషలో వానిని తెలుపగా రచయితలు సంఖ్యాక అలవడ లేదు. సారస్వత విషయములే ప్రధానములైనవి.

వైజ్ఞానిక, శాస్త్ర విషయములను వ్యాసరూపమున చెప్పిన తొలిపత్రిక ఆచంట వేంకటరాయ సాంఖ్యాయనశర్మగారి 'కల్పలత.' ఇది సామాన్య మాసపత్రికయే యైనను, ప్రప్రథమున శాస్త్ర విషయముల ప్రపంచించినది.

1. భూమితత్త్వము. 2. ఖనిజములు, 3. అన్యగ్రహము. 4. వాయువిమానములు, 5. విద్యుచ్ఛక్తి మున్నగు వ్యాసములందు ప్రకటితములైనవి.

'కల్పలత' పత్రికా ప్రకటనకుపూర్వమే అనగా క్రీ. శ. 1894 లో సాంఖ్యాయనులు 'రహస్యదర్పణము' అను పేర, తొలుత వైజ్ఞానిక శాస్త్రగ్రంథమును వ్యాసరూపమున ప్రకటించిరి. అందు 1. సృష్టి ప్రపంచ రహస్యములు, 2. క్రిమికీటక రహస్యములు, 3. పక్షిరహస్యములు, 4. జంతుజాల రహస్యములు అను వ్యాసశీర్షికలు గలవు.

శాస్త్రీయములైన సాంకేతికపదముల వాడకుండ, సర్వజన గ్రాహ్యముగ తేటతెలుగు మాటలలో వైజ్ఞానిక విషయముల వివరించు పద్ధతికి సాంఖ్యాయనశర్మగారే ప్రథములని చెప్పవచ్చును.

'భారతి కళానిధి' యనునొక పత్రిక క్రీ. శ. 1916 లో బెంగుళూరినుండి వెలువడుచుండెడిది. ఆ పత్రిక ప్రథమ సంచిక యందు "ఆంధ్రభాష"నుగూర్చి యుత్తరాపత్యము విషయమును దెల్పు నొక వ్యాసముగలదు. అందు "ప్రపంచదర్శిని" యను గ్రంథము భాషాధికారము 18వ ప్రకరణమున కృతియోగమునుండి కవియోగములకు చేర్చిన యీ క్రింది యాంధ్ర భాషా భేదము లీయబడినవి. 1 ఆంధ్రము, 2 ఆంధ్రీభూతము, 3 కోసలాంధ్రము, 4.

5. ఈ వారు, భాషాతత్త్వమునుగూర్చి, తెలుగు వ్యాకరణము మనుగూర్చి, ఛందస్సునుగూర్చి వ్రాయబడి, వ్రాయబడుచున్న వ్యాసములలోని యంశము లెప్పటికి వెలువడియున్న క్రిందటి వ్యాసములలో నుదాహరించబడిన నేటి భాషాసాహిత్య పరిశోధకుల తెలియుగుదురు గాక.

భోరంబకాంధ్రము, 5. కళింగాంధ్రము, 6. మల్లకాంధ్రము, 7. ద్రవిళాంధ్రము. 8 సహ్యకాంధ్రము 9 గాంగకాంధ్రము, 10. సహాకాంధ్రము, 11 క్రౌంచకాంధ్రము, 12. పిఠకాంధ్రము. ఇవి రాజవంశముల చేత నేలబడు రాజ్యముల ప్రవర్తితమైనవి యుండు మూల గ్రంథ కొల్ప్రార్థములలో వివరింపబడినవి. నేటి భాషా చారిత్రక ఇతిహాసిక సంస్కృతి పరిశోధకు లిట్టివానిని విధిగా పరిశీలింపదగిన విషయము. ఈ పత్రిక సంపాదకుడు పండిత టి. సుబ్బారాయశాస్త్రి

పూర్వపు పత్రికలయందు దిట్టి గొప్ప విషయములు ప్రకటింపబడుచుండెడివో తెలుపుటకు పై విషయము లుదాహరించితిని.

ఒకప్పుడు తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురమునుండి 'ముద్దుల మూట' అను పత్రిక వెలువడుచుండెడిది అప్పత్రికలో, తెలుగు దేశస్త్రీల [illegible] సౌభాగ్యమునుగూర్చి వాఙ్మయమునందలి కవి వర్ణనల నాధారము చేసికొని, శ్రీ శేషము [illegible] బ్రహ్మయ్య శాస్త్రిగారొక ప్రశస్తమైన వ్యాసమును వ్రాసిరి. నేడా విమర్శ ప్రాయమైనది. మన ప్రాత పత్రికలు పరిశోధించిన నిట్టి యమూల్య వ్యాసరత్నము లెన్నో లభింపగలవు.

పానుగంటి - సాక్షి వ్యాసములు

సాక్షి వ్యాసముల మూలమున సారస్వత జగత్తును చైతన్యవంతముగ నొనరించి తన రచనయందు ప్రత్యేక ప్రతిభా వ్యుత్పత్తులను ప్రదర్శించినవాడు పానుగంటి. వస్తు సంగ్రహణమున, వాక్య నిర్మాణమున, శబ్ద ప్రయోగమున, సన్నివేశ సంవిధానమున, పానుగంటి వలన తెలుగు వచనమున కొక క్రొత్త సొగసు, తెలుగు రచనమున కొక క్రొత్త స్ఫూర్తి లభించినవి. పానుగంటి వ్యాసరచన పాఠకుని త్రొక్కుచు, ఇహ భంగిమముల ప్రదర్శించుచు పాఠకులను తన్మయత్వమును జెందించును. పాత్రపోషణ విన్యాసములతో, యమకగమకములతో, అపారధారా ధారావాహినితో, అఖండ లోకజ్ఞాన సంపత్తితో, అనుపమాన హాస్య ధోరణితో, అద్భుతమగు వాగ్ధోరణితో, పానుగంటి రచన లాంధ్రవాఙ్మయము నలంకరించినవి. ఉపజ్ఞా సహితమగు నిట్టి యుక్తిమత్శైలి యాతని వ్యక్తిత్వ శక్తికి నిదర్శనము. అతని రచనములో నెచటనైన కొన్ని వాక్యములు మచ్చునకు దీసి చదివినను "ఇది పానుగంటివారిది" అని పట్టియిచ్చునంతటి ప్రత్యేక వ్యక్తిత్వ మున్నది. నేటి తెలుగు రచయితలలో నిట్టి వ్యక్తివిశిష్టత గలవారు వ్రేళ్ళపై లెక్కింపదగినవారే కలరు—అతని రచన లనుకరించుట కలవి గానివి.

సాక్షి యుపన్యాసములు ముఖమున జాతికి విమర్శింపని సమాజము లేదు; ఖండింపని యనర్థాచారము లేదు; వెక్కిరింపని కుటిలవృత్తి లేదు; త్రొక్కని నాతిన ఫక్కి లేదు; ఎగతాళింపని మతప్రవృత్తి లేదు; తిట్టని జీవితము లేదు; పొగడని సాంఘిక వ్యవస్థ లేదు; చూపని వాక్యరచనా వైచిత్రి లేదు; పదిపల్లని ప్రగల్భత భావము లేదు. పలుకులను మువ్వపుంగు దల్లి వ్యాధివము చేసికొనుటలో "అతని కతండె సాటి." అతని పాత్రసృష్టియు జీవత్పాత్రములు. కవ్వము కుంపటి జంఘాల సాక్షి సంఘము జంఘాలశాస్త్రి వ్యాఖ్య సాంఘికనిత్యము సంపాదించినది.

పానుగంటి వ్యాసరచన యందలి లక్షణములు: 1. పద్యము వంటి గద్యమును రచనయందు కల్పించుట, 2. పాత్రపోషణను నిపుణముగా వారి మనస్తత్త్వము గాంచుట... ఉదా: (పిఠాపుర వర్ణనమున) 'మానవత్వము కలచే ధర్మకీర్తి. మహావిలాసముచే రక్తి, మహారాజా స్థానముచే భుక్తి నిపుణ కాపురము. 3. హాస్యరస యంగుగు సమాజము యతిప్రాస లప్రయత్నముగ రచనయందు భావింపజేయుట. 4. సంస్కృత సమాసముల నుచితస్థలములలో నుపయోగించి శైలికి యుదాత్తత కల్పించుట. సమాసము లెంతదీర్ఘముగనున్నను సులభముగా వర్ణనస్ఫూర్తి కల్పించుట 5. సమాసబంధుర శైలియైనను దుర్గమముకాక విశదత్వము కల్పించుట 6 విశేషణముల నొకదానివలె కూర్చి వర్ణ్యవస్తు విశేషమును ప్రస్ఫుటము చేయుట. ఉదా: నీ చేయుచున్న, గలిబిలి తిక్కతన, నిర్భాగ్యపు బల్లరచిలక యవతితన అసమ్మ [illegible] తోరిక చొప్ప చాలంపు వృద్ధకవిత్వమువ జెప్పలేక మానివేయుచున్నాను. 7. ఉపమలను మాలికవలె నుపయోగించి యర్థము హత్తుకొనునట్లు చేయుట. ఉదా: వాణీదాసుడును, జంఘాల శాస్త్రియును, కోడి పుంజులవలె కాలు దువ్వుచు, గొర్రె పొట్టేళ్ళవలె తలలూపించి, బుసలుకొట్టుచు అబోతులవలె రంకెలు వేయుచు, మల్లురవలె తొడలు చఱచుచు సంజాఫీ మైదాను పనివాస్యపు గమనికలలో చేయు చేయి కలుపుకొన సిద్ధమై... 8. అతి స్వల్ప వస్తువులను అత్యంత దీర్ఘ సమాసములతో వర్ణించి, విలక్షణత్వమునేర్పరచి హాస్యము గూర్చుట. ఉదా: శ్రీమాన్ మహామండలేశ్వర రాజాధిరాజ గండర గండాది బిరుదాంకితులైన శ్రీ కృష్ణదేవరాయల యాస్థాన మండలి నిరతిశయ పటిమ దంతిసారధి శార్దూల జగద్విఖ్యాత యశోవర్ణనము లైన కిష్కింధ దొరులు—ఇది ఏకాంగ్రదేశ మశక, మత్కుణ, యూకా మహాసభ లోనిది. 9. రేఖాసూత్రములైన శాస్త్ర వర్ణనలచేత సంపూర్ణ రూపచిత్రమును మనోవీధిని మెరయునట్లు చేయుట. ఉదా: సరస్వతి సంపుటములను చేతబట్టుకొని కంటి జోడుతో ముందునకు వంగి యున్న ఆ భావార్థక తేజోమూర్తి వ్యాఖ్యాప్రభునితో పరిశీలించిరి—ఇది సరస్వతీ పత్రికాధిపతి యగు కొచ్చెర్లకోట రామచంద్ర వేంకటకృష్ణారావుగారి వర్ణన.

సాహిత్య వ్యాసములు: మానవల్లివారు

సాహిత్యవ్యాసములను గూర్చి చెప్పునప్పుడు మతిలోనికి త్రాగలై, మహావిద్వాంసులైన మానవల్లి రామకృష్ణ కవిగారిని గూర్చియే తొలుత చెప్పవలెను. ఆంధ్ర పత్రిక ప్రథమ సంవత్సరాది సంచిక మొదలుగ, పదిపదునైదేండ్లును, భారతి పత్రిక ప్రారంభమువను, నా వెనుక వచ్చినవారును, తమ యమూల్య వ్యుత్పత్తి మేధా సాహితీ విజ్ఞానమును ప్రదర్శించు వ్యాసరాజముల వాని నలంకరించిరి. భారతి పుట్టుటకు పూర్వమే ఆంధ్ర పత్రిక సారస్వతానుబంధమున వారు మహాకవి దండి, కాళిదాసు మున్నగు వ్యాసములు ప్రకటించిరి. అవి యీనాటి ప్రాచ్యవిద్యా పరిశోధకులు తెన్నుగా కన్నులు దెఱచని కాలమున గావింపబడినవి. 'శ్రీ కృష్ణకర్ణామృతము లీలాశుక కవి', అను వ్యాసము సాహిత్య వ్యాసములలో కెల్ల మకుటాయమానమైనది.

కవిగారి శైలి, సంస్కృతాంధ్ర పదబంధ పటుత్వము గలిగి, ప్రసన్న గంభీరమై నడయును. అట్టి శైలి యితరులకు నసాధ్యమై, దుర్లభమైనది. వారి వ్యాసము లన్నియు నింతవఱకు నొక సంపుటముగ వెలువడకపోవుట సాహిత్యోపాసకుల దురదృష్టము.

వారి రచన కొక యుదాహృతి: "మయూరకవి వాగ్బంధము మిక్కిలి ప్రౌఢమై, అర్థము గంభీరమై పాండిత్య వైదగ్ధ్యములకుఁ దావలమై, శబ్దరచన యతిశ్లిష్ట బంధమై, యుక్తిపరమై, ప్రతి పదరసగ్రాహి అయి యుండును. ఈతని కవిత కుండు రచనాపాటవముతో పాటు సందర్భశుద్ధియు. అర్థగాంభీర్యముతో పాటు శ్లేషవాద వైదుష్యమును గావు. పదగుంఫనము లలిత మధురమై, యర్థము ప్రసన్న గంభీరమై యనువాద మే మూలగ్రంథమని భ్రమింప జేయుట ప్రథమ క్లేశము. రెండవది మూలానుసారము మూలచ్ఛందస్సునకు సాజాత్యముగా లేక పద్యాన పరిమితముగా త్వరితజాతుల నేర్పరచుట. మూడవ క్లేశము. మూలపద్యములలోఁ గల ధ్వని విశేషములకు శాస్త్రాంతర రహస్యములును, చరిత్రాంశసంఘటనలును, శైవభక్తుల నేకకళాత్మకతనిందాగమక విధానములును ననువాదమునకు దుర్భరము. ఈ మూడును నమకరణములలో సాధారణలక్షణములు."

విమర్శాదర్శక పదకుసుమ వీరరాజు గారి సాహిత్యవ్యాసములు విశేషముగ గలవు. ఇవి విమర్శకులంగీకరింపదగిన యంత పేర ముద్రితములై యున్నవి. విగ్రహమగు రచన, భావవైశద్యము వీరి వ్యాసములలో ప్రామాణికములై యుండును

శ్రీ వేలూరి శివరామశాస్త్రి: విశ్వతోముఖప్రజ్ఞతో, మహావిద్వాంసులుగా, విఖ్యాత శతావధానులుగా, పేరుమిగిలిన కవి కథకులుగా, విరాజిల్లి, తమ పేరులోనే, హరిహరాద్వైతసిద్ధిని సంపాదించిన భాషాసాహితీ వియంతలు శ్రీ వేలూరి శివరామశాస్త్రి గారు. వీరి వ్యాసరచన లాంధ్రభారతికి వెలలేని భూషణములు.

అతినిగూఢమును గంభీరమును నగు నద్వైత వేదాంతమును ఆంధ్రభాషలో నతిసులభముగ నరటిపండొలిచి చేతికిచ్చిన రీతిని వివరింపగల సిద్ధహస్తులు శ్రీ శాస్త్రిగారొక్కరే. మాయావాదము, అరవిందదర్శనము మున్నగు వ్యాసములు వారి రచనకు దర్పణప్రాయములు. ప్రాచీన ఖగోళము మున్నగునవి వారి వైజ్ఞానిక ప్రతిభకు తార్కాణములు. ఉదాహృతి:

"కార్యము భవిష్యత్తు. కారణము భూతము, తిరిగి కార్యము వర్తమానము. కారణము భూతము. కావున కార్యకారణములే సమస్త భూత భవిష్య ద్వర్తమానములు. కుమ్మరి ఒక కుండ చేయబోవుచున్నా డనుకొందము. అతడు మొదట నేమి చేయును? మన్ను, నీరు, బూడిద సారెకోల మొదలగువానిని చేతికిందనుంచుకొనును. కుండకివి యన్నియు కారణములే. ఆరంభవాదు లీ కారణములలో పుట్టినది మాత్రము సమవాయి కారణమని యందురు.

"ఈ సృష్టికి పూర్వము ప్రత్యక్షముగా కానుపించు వస్తువేదియు లేదు. నిత్యములగు గాలి నిప్పు నీరు మన్నుల పరమాణువులును ఆకాశ కాలములును ఈశ్వరుడును లెక్కలేని జీవాత్మలును ఈ సృష్టికి పూర్వమున్నవి."

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ: శర్మగారి వ్యాసశైలి సజీవమైనది. మనసుమీఁద ముద్ర పడునట్లు చెప్పఁగల శక్తి దానికి గలదు. వాక్యములు చిన్నవియై పటుత్వము గలవి. భావబంధురమైనవి. పదములు హాస్యముతో జాతీయతను ప్రకటించునవి. సారస్వతాలోకమున ప్రకాశితమైన వీరి వ్యాసములలో ననుకరణమునకు నలవి యని "రచనాశిల్పము" కలదు. కావుననే శ్రీ శర్మగారు వ్యాసరచయితలలో ప్రత్యేక వ్యక్తిత్వము గల మనిషి.

చారిత్రక వ్యాసము

చారిత్రక వ్యాసరచనమున కోవిదగ్రామణులు కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావుగారు. పరిశోధనపరులు. సంస్కృతాంధ్ర మహారాష్ట్ర భాషలయందు విద్వాంసులు. వీరి వ్యాసశైలియందు సరళత, సౌలభ్యములు సమానముగ నుండుటయేగాక ఎట్టి నిగూఢ, క్లిష్ట, గహన విషయము నైన నిస్సందేహముగ, తేటముగ విప్పగలరు. వీరి శైలియందు నూతనత్వము నాపాదించు వైశద్యము గలదు.

చరిత్ర, శాసనములు, భాషాశాస్త్రము, కళ మొదలుకొని విజ్ఞానసర్వస్వము వఱకును వీరి వ్యాసరచన విస్తరిల్లినది. వివిధ విషయగుంఫితములగు వీరి వ్యాసములు సంపుటముగా ప్రకటితములు.

చరిత్ర రచయితలు చిలుకూరి వీరభద్రరావుగారి వ్యాసరచన వాద ప్రతివాదములయందు నూతనత్వమున వెలుగొందుచుండును. పటుత్వము గలిగి పఠనీయమగు రచన.

మల్లంపల్లి వారు: ఆంధ్రదేశ చారిత్రక పరిశోధనాచార్యులగు మల్లంపల్లి సోమశేఖరశర్మగారు చారిత్రక వ్యాసరచనయందు సిద్ధహస్తులు. శర్మగారు తొలుత దక్కని గ్రాంథికభాషలో వ్యాసరచన సాగించిరి. వీరి రచన భావోద్రేకము గల్గించి, పాఠకులకు మన చరిత్రయెడల పరమాభిమానము గల్గించును. అజంతా శిల్పములు, చారిత్రక వ్యాసములు, బౌద్ధయుగము చాల ప్రసిద్ధమైనవి.

కుందూరి ఈశ్వరదత్తు: సరసమును, వైశిష్ట్యమునుగల శైలిలో చారిత్రక వ్యాసములు వ్రాయుటయందు కుందూరి ఈశ్వరదత్తుగారు ప్రత్యేక ప్రతిష్ఠ బడసినవారు. వీరి వ్యాసములన్నియు సంపుటముగా ప్రకటితము కాలేదు.

నేలటూరివారు: "కవిష్వ కాధిష్వ కాళిదాసః" అన్నట్లు చారిత్రక వ్యాసరచనలలో డాక్టర్ నేలటూరి వేంకట రమణయ్యగారు నిర్ణిద్రులు. నిర్దుష్టమగు గ్రాంథిక రచనతో, నిండైన విషయసంపదతో నిశితమైన పరిశోధన దృష్టితో వీరి వ్యాసములు విరాజిల్లుచుండును.

సాహిత్యరంగము నందువలెగాక, ఒక యుగమునకు సంబంధించిన చారిత్రక వ్యాసములు లోకసంపుటముగ వెలువడు నవకాశము ఆంధ్రదేశచరిత్రకు, రాజమహేంద్రవరము ఆంధ్రేతిహాసమండలి వారివలన చేకూడినది. వారి క్రిందిసంచికా సంపుటములు వెలయించిరి. ఆ సంచికల సంపాదకులు చారిత్రక వ్యాసరచనయం దందెవేసిన చేతులే గాని, సామాన్యులు గారు. ప్రతిభాశాలురు—సుప్రసిద్ధ చారిత్రకులు.

1. రాజరాజనరేంద్ర పట్టాభిషేకసంచిక: సంపాదకులు కీర్తిశేషులు శ్రీ భావరాజు వేంకటకృష్ణారావు గారు. ఇదియే యొక విశేష

వంగీయసంచికగా ముద్రితమైనది. 2. కళింగసంచిక : సంపాదకులు శ్రీ గాల్లి బసవరాజు రావుగారు. 3 కాకతీయసంచిక : సంపాదకుడు డాక్టరు మారేమండ రామారావుగారు. 4. రెడ్డిసంచిక : సంపాదకులు శ్రీ వద్దాది అప్పారావుగారు 5. కాలవాహన సంచిక : డాక్టరు మారేమండ రామారావుగారు సంపాదకత్వము వహించిరి.

వ్యాసరచన—అచ్చతెలుగు

నవ్యాంధ్ర వాఙ్మయమున నచ్చ తెనుగున కూడ వ్యాసములు లేకపోలేదు. 'ప్రాఁదెనుఁగుఁ గమ్మ' అను పేరితో శ్రీ శేషులు గిరుగు పంతులుగారు అచ్చ తెనుఁగున నొక వ్యాసమును వ్రాసియున్నారు. అది యొక లేఖ రూపమున, సంబోధనతో నున్నను, దానిని యుపవ్యాసముని, వ్యాసముని చెప్పవచ్చును దీనిని తొలుత ప్రకటించిన యాంధ్ర సాహిత్య పరిషత్పత్రిక వ్యాసముగానే పరిగణించినది. (మూడ. సంపుటము—2 పుట 274 1918)

"ఈ వ్యాసము పలుకుబడి నాంధ్ర భాష పైఁ గత్తిగట్టి పోరుచున్న దావు పాహీలు గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారిచే రచియింపఁబడినది. పలుకుబడి భాష గుణగ్రాహ్యమని స్థాపించుటకే యీ భాషను మాదిరిగ నీ వ్యాసమును పంతులుగారు రచించినట్లు తోఁచు చున్నది." ఇందలి రచనకు కొన్ని పంక్తు లుదాహరింతును.

"అలుగక యుండు వానొడ్డ కలరూపు నేను విన్నవింతును. వినుడు చెవియొగ్గి మీరు. తొంటి పెద్దల బాస పాఱంపుబాస. సొంపుమై వింపు మెఱుగుల నొందదు. పారలఁబడి దరిలి, ... పొందిక ... ... మిక్కిలి చక్కని కృతుల ... గా చిక్కు బాటులు పడిన, పెక్కు ... కవుల పలికిన మాటల కౌఁగి ... బోవు ... మాగాణి ... మిసికి ... ... పంతులు ... మిక్కిలి ... ... నెలను తిమ్మ ... ... పదిలముగ ... ... కాని ... ... పలుకులు ... ... గరుకు ... ... బలముగ ... ... పంతులుదారు ... ... మనములుండవు.

"విన్నియు కట్టిన కట్లు తెంపి పెనఁ జెరువు సాగిని బోడి గాలించి ... ... పెద్దయుం బోదోయు గొప్ప బోదలు లేమి తెలిసెదము. ఇది కొన్ని వెక్కుటకై ... ... పెద్దల యేమి చెప్పకే ప్రాఁగొండ వారాట్లుఁ బాటింపవలెను.

"కట్టుబొట్టులు నూడి వ్రాసిన బాస యెంత మీటేయైన నేమియొక్కయ్యా? ఆలపుతో వాతికెన్, చెలిక్ రాదు. కొనకి నా పెరిగి మీడి చెప్పవలెను మన్నకట నిల్లులేని పాటబుని, దప్పిరోఁ ద్రావంగఁ జసుని యెల్లరకు?"

"మంచి బరువు" - అచ్చ తెనుఁగు వ్యాసము: ఇదిరిట వారా యణదాసు. (ప్రమాదూచి సంవత్సరాది సంచిక 291-297 పుటలు) మచ్చునకుఁ గొన్ని వాక్యములు.

"పిన్న పిల్లముద్దులు, పెంగిన పెద్దలు, తను యాలుమగలు, తమ కన్నపిల్లలు మట్టపక్కము, లిగుతుపాలుకు ... మూల్లవాగా తమ పాటివారలుం బిట్టవాతల ... ... వేందియు పెద్దరైన వానితనుకుఁ జేసిన మేలు మఱువఁబో. మటుకంటె మంచి వారి యెడల మిక్కిలి యడరుతో పెల్లప్పుడుంట తగువారలకు గుణము. తాఁగూర్చిన సొమ్ము తన పుట్టిన యూరిలోనే వచ్చించుట తన కెంతో మేలు చేకూర్చును."

"నా యెఱుక" - నారాయణదాసు. (శ్రీముఖ సంవత్సరాది సంచిక 289-292 పుటలు.)

"నన్నే నేఁ దలిచికొనఁ జాలనప్పుడు నాకు వేరైన యీగుంటి మింటదిమ్ముల గుట్టు విప్పి చెప్ప నా తరమా? ... నా తెల్విడి మఱియు నా నడతకు పరిపడకుండునట్టే యెప్పుడున్న పెద్ద గిక్కు గదా! ఇట్టి చిక్కు దవ్వులోని పెనుదారువుల బదుకునకు యిలు దలతో నేను చేయదగిన పనులే రెండు. మొదటిది: నిన్న తెలుపులఁగూర్చి బాసమీద తలంపుల నించుకొనుట. రెండవది: నా తలిదండ్రులు మొదలుగు పెద్దలు చెప్పిన మంచినడవడి నెప్పుడు విడవక, యెట్టి యిడుములందునైన నా తోటివారల కెన్నడును నైన కీడు ఎంచకుండుట. ఈ రెండు తెరువులే యిడ్డనికి నెప్పుడైన యెడక్కడ తెరువులని నా నమ్మకము. నా యెన్ని కొన్న గొప్పవాల కోరిక్కై నే నిట్లు పల్లడించిన వ్రాఁత తప్పులు నా యిలు వేల్పు ప్రోదు మన్నించి నా యెరుక పలరించుఁగాత."

'మాటకారి లకుకొండు.' అనియును నచ్చతెనుఁగు వ్యాసము, ప్రజోత్పత్తి సంవత్సరాది సంచికలో ప్రకటితము.

వ్యాసములు - చిత్ర రచన

శ్రీ మున్నంగి శర్మ: వ్యాసరచనలో చిత్రకాలను నిర్మించి, తెలుఁగు పలుకుబడికి భావబలిమి చేకూర్చిన మనిషి మున్నంగి. చిత్రకాలలో, వేదము, విరేశలింగము, పానుగంటి, కాశీనాథుని మొదలగువారిని తన ప్రత్యేక రచనాపాటవముతో 'భారతి' నిధిని ప్రదర్శించినాడు. వ్యాసుని కూర్పు, తిక్కన తీర్పు, కలిమికి యి కొనుట, తెలుఁగు నాముల. పదమటకైన కవులు మున్నగు వ్యాసములు మున్నంగి యెన్నికయైన రచనావిన్యాసమునకు దిక్కులు. ఈతని రచనలో వాక్యములు చిన్నవి. అల్పాక్షరముల నల్పార్థ స్ఫూర్తి కలది. గద్యశైలికి పద్యపు నడకతో, పద్యస్ఫూర్తినిమిం తెలుఁగు పలుకుబడికి చైతన్యము కూర్చినాడు. మాదుఁ దిగువ యుదాహృతులు:

'శ్రీ వేదము వెంకటరాయశాస్త్రి: దర్పణకు భయంకరుఁడు; దాపునకు అభయంకరుడు విమతులకు ...; విద్యాపరాభవములకు ...; మాట పెద్ద, మనసు మెత్తన. దనుకడ విడిచిన పంక్తియుండదు, దరిని గలిపించిన యుత్తరముండదు."

'శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు: జన్మమున ఆరామ ద్రావిడుఁడు; కర్మమున వైశ్యుఁడు; బ్రాహ్మణ హృదయము; క్షత్రియ ...; స్వభావమున సర్వజ్ఞుఁడు; ... ...;

"అడిగిన వానికి లేదనలేదు; అదరించినవానిని బొమ్మన లేదు"

"గ్రాస్ని కోటనుకోని తెల్లబడి గా-నా-చీటికి గలిగినది.

"లౌకికుడు అలౌకికుడు; కార్యసాధనలో కాముకుడు; భక్తినుభోగించిన విరక్తుడు; లాలసత్వమున వ్యష్టప్రాయుండైన విశిష్టుడు.

"భోగియై, త్యాగియై, యోగియై వాడు.

"నేడు అమృతాంజనము తెలియని యతనిరామ్యుడు లేడు."

సంపాదకీయములు

పత్రికా సంపాదకత్వమున ప్రత్యేక ప్రతిభను ప్రదర్శించిన వారిలో శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు, శ్రీ గిడుగు వెంకట సీతాపతిగారు, శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ప్రత్యేకముగ గణింపదగినవారు. 7 నాగేశ్వరరావు పంతులుగారి యుదాత్త గంభీరశైలి, ఆంధ్రపత్రిక సంపాదకీయములు, సంవత్సరాది సంచికల ప్రస్తావనల మూలమున ప్రస్ఫుటమైనది. వారు సంపాదకీయవ్యాస పరమేశ్వరులు.

సీతాపతి "ఆంధ్ర సచిత్ర వారపత్రిక"లో లలితముగ, భావస్ఫోరకముగ, తెలుగునవ మురిపెమునట్టుగా రేఖామాత్రముగ, సంపాదకీయములు ప్రదర్శింపబడెను, తెలుగువెలుగులను దిద్ది తీర్చగల "తెలుగు వెలుగులు" శీర్షిక ప్రత్యేకముగా పేర్కొనదగినది. మచ్చుకు ముచ్చటగూర్చు నొక తునక:

"రాజాజీ రచించినాలను చూచి ముగ్ధుడై వారి సమావేశముగు సాగించారు. ఆ యుదంతిని పేకించి పలకించా లనుకున్నారు. అది ప్రమాదించింది. ఆయన కవి గాక కవి. సాహిత్యమునందలి దారితారి దాక్షిణ్యతి. నాయకుడుగాని నాయకుడు. రాజకీయాల్లో ఒక మాదిరి చమక్కు భయం. బుద్ధి రెడ్డి రేపుల రెక్క. పోయినదాన్ని గూర్చి విచారించక ఉన్నదాంతో సుఖించి ఆనందించేవ్యక్తి వేదాంతి."

శ్రీ ముట్నూరి కృష్ణారావు: శ్రీ కృష్ణారావు-కృష్ణా పత్రిక అవినాభావ సంబంధముగలవి. సంపాదకీయ వ్యాసములలో ముట్నూరి వారి దొక ప్రత్యేక స్థానము. తంగేటి పు సంపర్క ప్రతిభావము, వారి రచనలలో గోచరించినను శైలి విదాత్తము. భావబంధురమై నాటి దినము గలిగి నూతనత్వము ప్రదర్శించును. విరచిగూర్చి పత్రిక లిట్లు వ్రాసినవి.

"సర్వ విషయాలలోను సర్వ శాస్త్రాలలోను సామాన్య జ్ఞానంతో కాక, కూలంకష పరిజ్ఞానంతో విమర్శించేవారు. రసావ్యాసనిను తెక్కలు విప్పి విలాసవిహారంగను కృష్ణారావుగారు. రససిద్ధి పసెయడానికి విసుగు లేకుండా అందవాలు వేసిన శిల్పమూర్తి."

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు: ఇటు కందుకూరివారి గ్రాంథిక శైలికి, అటు గిడుగువారి వ్యావహారిక భాషా శైలికి సంగమస్థాన నవనవత్వము మైనది, నవ్య విజ్ఞాన ప్రసార సాధనమైనది అయిన శైలి నార్లగారిది అది వారి సంపాదకీయములలో, వారి వ్యాసములలో ప్రస్ఫుటమగుచుండును. కొండ రాళ్లలో చే కొప్పుచుర్తిము చూర్పగలరు. చూర్పు తీర్పుతో కొవిదుల మనము అలరింపగలరు.

వ్యాసములు - వ్యావహారిక భాషోద్యమము

వాడుకభాషలో వ్యాసములు రచించి, వ్యాకరణ నొక కొలికిగా దిద్ది తీర్చిన మనిషి గురజాడ అప్పారావు. వ్యావహారిక భాషలో సాహిత్య విమర్శనాత్మకరూపములైన వ్యాసములను రచించుటలో గురజాడ గురజాడయే!

గురజాడ రచనకొక యుదాహరణ: "చిన్నతనంలో తొమ్మిలాట నేర్చుకుంటిమి. సేతి లోకమునే రంగం... చిలకలకొట్టి రీతులను ఆటాడే మనుషుల పాత్రముల సొగసు కనిపెట్టనము ఆ అలవాటైనది—సొగసులేని మనిషే ఉండడు. స్నానము, ప్రేమా, అనాది అయినప్పటికి పరిగ్రహంగా వుంటే రెండు విలువలు ఈ నాటి నిమాదికి తిప్పి కొంచితే దింతసొగసులు బయలుదేరుతవి—అయినాయి అవి అంతకాలంలో అంతా ఎకసెక్కాలే."

గిడుగువారు: వ్యావహారిక భాషను స్థిరస్థాయిని గానొనర్చి, యుభివ వాగను శాసనులైన రామమూర్తి పంతులుగారు వ్యావహారిక రచనలో నే వ్యాసములు వ్రాసి యావచ్చనకు మార్గదర్శకులైనారు. వారి "తెలుగు" పత్రికలో మొదట వ్యాసరూపములుగా వెలువడిన—ఆంధ్ర పండిత భిషక్కుల భాషా భేషజము—అను శీర్షిక తర్వాతి గ్రంథరూపమును దాల్చినది. వారు సూర్యరాయాంధ్ర నిఘంటు ప్రథమ సంపుటముపై వ్రాసిన సమీక్షా వ్యాసము చాలా గొప్పది. అందలి రచన మనోహరముగా చమత్కారముగా నుండును. చూడుడు: "వర్తమాన వ్యావహారిక భాషా నిఘంటువులు, జనాభా పట్టీలవలెను గెజటీర్లు రాశాకోశల ప్రకటనలవలెను, కొలిపనముగలేను పుష్పాలు కాయలు పండూ పంటకములు వానికి తగినట్టుగా ఉంచవలెను. పంతులవారు విద్యామాత్ర గోత్రులైనా సంస్కృతమాత్రాన మురేగరి యింగ్లీషు నిఘంటువువంటి ఆంధ్ర నిఘంటువు పుట్టించగలరా?"

శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి: అవ్యవధానకవులుగురువులగు చెళ్లపిళ్ల వారు—'గిడుగు వారి మీరిగా' అను వ్యాసముతో మొదలు పెట్టి, కీర్తిశేషులయ్యె గడియల పర్యంతము, వర్తమాన వ్యావహారిక భాషలో పరిశ్రతముగా వ్యాసములు వ్రాసియున్నారు. ఆ శైలి సరళమైన వ్యావహారిక శైలికి ఉదాత్తముగా నుండును. వెంకట శాస్త్రిగారి మూలమునే, వ్యావహారికభాష వ్యాప్తి చెందినదనుట అత్యుక్తి కాదు. 9

కవి పరమేష్ఠియగు చెళ్లపిళ్లవారి పద్యకవితాధార యెంత యుజ్జ్వలముగ నాంధ్రావనిని ప్రవహించినదో అదేరీతిని వారి గద్య

---

7. క్రీ. శ. 1929 వ సంవత్సరమున, ఆంధ్రపత్రిక, కృష్ణా పత్రికలను పర్యాలోచనము చేసిన సందర్భమున శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు, తమ సంపాదకీయవర్గమున సహాయధూరులైన, శ్రీ అవసరాల నారాయణరావు గారిచె వారిపత్రికావిరంతమును, విల్లా శివగిరి వుగార్లను ప్రత్యేకముగా ప్రశంసించినారు.

8. గురజాడ వ్యాసరచనను విశాలాంధ్ర వారు ప్రకటించిరి.

9. వెంకటశాస్త్రిగారు వ్రాసిన వ్యాసములు అన్నిలో ప్రతి నాల్గు సంపుటముల వారి సరిగా ముద్రించినారు. (చూ. వారంగ్ - ఫిబ్రవరి సంచిక)

శాస్త్రప్రమాణమును, భారతి పత్రికాముఖమున, సువర్ణమయముగ పాలి వాఙ్మయ ప్రపంచమును పావనము చేసినది. వారి కంత మాహాత్మ్యము. సర్వ మంగళమాహాత్మ్యము, లోకోత్తర విజ్ఞానము, కంచి గుర్విలితి సౌలభ్యము వారి కలయికకు విధేయములై, వారి వ్యాసములయందు, వారి మూర్తిని సజీవముగా మనకు ప్రదర్శింపజేయుచున్నవి. గ్రంథవిస్తరభీతి నుదాహరణముల నీయజాలకైతిని. వారి తుదిరచన 'భారతి' యే ప్రకటించినది.

శ్రీ ప్రభాకరశాస్త్రి: తొలుత వ్యాసములు గ్రాంథిక భాషలోనే వ్రాసినను, పద లాలిత్యమునకు జిగిబిగి గలిగి తెలుగు నుడికారముతో నొప్పుచుండెడివి. కాని తరువాతి పాండిత్య ప్రకర్షచేత, నిశిత ప్రజ్ఞ చేత గిడుగువారి వాదము నామోదించి వ్యావహారిక రచన సాగించినారు. వారి వ్యాసములలో కొన్ని మాత్రము ముద్రితములైనవి. అవి మూడు సంపుటములైనవి: (1) తెలుగు మెరుగులు (2) మీగడ తరకలు (3) సింహావలోకనము.

శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి: వ్యావహారిక భాషలో వ్యాసములు వ్రాసినవారిలో పంచాగ్నులవారు ప్రథమగణ్యులు. వారే నవ్యసాహితీ సమితి ప్రథమవార్షికోత్సవమునకు అధ్యక్షత వహించి, అధ్యక్షోపన్యాసము వ్యావహారిక భాషలోనే కావించినారు. వారు గిడుగు పంతులుగారి యభినందన సంపుటమున వ్రాసిన "ప్రాకృత గ్రంథకర్తలూ-ప్రజాసేవానూ" అను వ్యాసము వారి వైదుష్యానికి భాషాశైలికి ప్రశస్తమైన యుదాహరణము.

మల్లంపల్లి సోమశేఖరశర్మ: సుప్రసిద్ధ చారిత్రకపరిశోధకులు మల్లంపల్లివారు తొలుత గ్రాంథికభాషలో వ్యాసములు వ్రాసినను, నా రావడనకు వ్యావహారిక భాషావాదమును చేపట్టి, ఆ భాషలోనే వ్రాయుచున్నారు. నిడదవోలు శ్రీ వెంకటరావుగారి అభిప్రాయము నిట పొందుపరచుచున్నాను: "శర్మగారి రచన రచనమనోహరమైనది............ కాని వ్యావహారిక భాషావాదు; లందరు వారి రచనలోని పొందు గాకముచో, వీరి రచనల నీ వ్యావహారిక భాష కళంకితము చేయుచున్నది."—(భారతి రజతోత్సవ సంచిక 16 పుట.)

పత్రికా ప్రాంగణమున నే, జీవితచరిత్రములను ప్రదిష్ఠమున్న ఆగాపురి వ్యావహారిక వ్యాసరచనను నిరంతర్ఘమున ప్రకటింపుచుట భావము. విరివాపులలో నొకరు, 'సాహితీ సుగతుని స్వగతము'తోను, రెండవవారు, "అవీ ఇవీ"తో అను దినములు పాఠకులకు దర్శన మిచ్చుచున్నారు. చక్కని చిక్కని వ్యావహారిక భాషలో చమత్కారము, జీవము, తెలుగుదనము ఉట్టిపడునట్లుగా, భావవ్యక్తీకరణ సామర్థ్యముతో వీరి రచన భాసిల్లును. విరివాపురి రచనలు రెండు దశాబ్దులుగా పత్రికాప్రపంచము ప్రశస్తికెక్కినవి. "సాహితీ సుగతుని స్వగతము"నుండి ఒక ఉదాహరణ: "మాలికలను మదింపు చేయుటం కష్టం. మదింపు చేయుదానికి సూక్ష్మతర పరిశీలన, శ్రద్ధగా ఔదార్యం ముఖ్యమైన అర్హతలు. అప్పుడే మాలికత ఏ రూపంలో, ఎంత మోతాదులో ఉందో గ్రహించి గానించడం సాధ్యమౌతుంది.

"ఈ అనుశీలనను సాహిత్యరంగానికి-అందులోనూ ఈ శతాబ్దానికి మాత్రమే అన్వయించి కొన్ని నేటిపాత్రలను పరికిస్తే వాటిలో ప్రాచీనపాత్రల పోలికలు - నాలుగేళ్లు కనిపిస్తాయి. అంతేగాక, తాను అది మాలికాలు కోకపావు గిరీశంలో కొకొగాను గిరీశాలు కొడుతూ వుంటారు మనుసు వాణిలో వసంతసేనవాణి వినిపిస్తుంది. ప్రతాపరుద్రీయ యౌగంధరాయణులో భాసుని యౌగంధరాయణుడు భాసిస్తాడు. అంతేగాక, అవి వాటికి నకళ్లుగానైనా కి?"

"అవీ ఇవీ" శీర్షికలో దర్శనమిచ్చే విద్వాన్ విశ్వం గారి రచనకు ఒక్క ఉదాహృతి:

"అయనలోని మానవత్వం అన్నిటికన్నా నన్ను ఆకర్షించి వేసింది. రాజర్షిలాంటి ఆయన ఆధ్యాత్మిక జీవితం నాకు తెలుసు. కులపతిలాంటి ఆయన పాండిత్య ప్రశస్తి నేనెరుగుదును. ధీరుని లాంటి ఆయన రసప్రపత్తి నాకు తెలిసినదే. శాపవాలు మొదలు చాటువులదాకా వీకరించి వ్యాకరించి వ్యక్తీకరించిన ఆయన చరిత్రాది పరిశోధనల లోతులు నాకు పరిచితమైనవే. కాని ఈ అన్నింటికన్న ఆయన ఆర్ద్రహృదయం నన్ను విస్మయుని చేసింది."

సాహిత్యవ్యాసములు—పత్రికలు

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, ప్రత్యేకము సాహిత్య వ్యాసంగమునకే జన్మించినది. అది యొక యేడాది తక్కువగ నేబదేండ్ల నడుచున్నగలది. అందు ప్రథమార్ధమున ప్రకటితములైన వ్యాసములన్నియు నమూల్యములు. ఈనాటివారికి పరిచితములు- చూడుడు

1 శైవకవిత్వము—కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారిది. ఇది సంస్కృతాంధ్ర భాషలలోనే కాక, ఇంగ్లీషు ఉర్దూ భాషలలో శైవమున్నదని నిరూపించిన ప్రశస్తవ్యాసము.

2. భారతీకవులు – నన్నెచోడుడు – తంజనగరము దేవరాజసుధీ తెలుగువ్యాసరచయితలలో దేవరాజసుధీమణి కొక ప్రత్యేకశైలి యలవడినది. తెలుగు పలుకుల పొంకము, నుడికారము సొంపు, సమతయును గొనిన(?)గును. కవిపద సంస్కృతపదముల సమ్మేళనము జిగిబిగితో నుండును.

"ఇతని రచనయందు, శృంగారరసము పొంగారినను ఇతరరసము పారమందినది. కావ్యము ముద్రకించి దీర్ఘములైన సంస్కృత సమాసధారలు గంగాఝరులవలె మించి యుంచుకొని పారవు. తెక్కని తేటనచ్చు తెలుగు వాణింపుచు యుండే, యచ్చ తెలుగు పదరంచుల యందే యతిని గన్ను. రసము భంకమువందు గన్నవిపెను. నుడికారపు బింకమున యెటువలెను."

3 తెలుగునందలి దేశ్యాన్యదేశ్యపదజాలము: తి. కు. సుబ్బ గోరంపల్లె. ఆన్నమునే తిమ్మలయ్య సంస్కృతముచేత తెలుగు సాహితీ వైతియొనాడు శ్రీవిశ్వ ద్రావిడభాషా తత్త్వమును పలుగదేంచ్లి క్రింద చేయుండు చక్కగా నిరూపితమైనది.

4. ఆంధ్రచ్ఛందస్సు, వరుపుల సీతారామస్వామిశాస్త్రి గారు.

5. ఆంధ్ర - తద్వికవత - 6. తెలుగు సొగపు 7. పాశ్చాత్య విజ్ఞాన సూత్రముల విమర్శన పథకము. ఇవి యన్నియు, సాంద్రభాషా విమర్శ తత్త్వమును విశదీకరించు నుతను విమర్శక వ్యాసములు. మహాకవి శ్రీ కాశీభట్ల కృష్ణరాయశాస్త్రి రచితములు.

8. పరిషత్తువారు 1938లో రజతోత్సవ సంచిక ప్రకటించిరి. అందు—సామగంటి పార్థసారథిరాయణంగారి ఆంధ్రాంకముల అవనది శాస్త్రము వ్యాసము.

9. కంబమహాకవి జీవితము—ప్రసిద్ధ తమిళ రామాయణకర్త కంబమహాకవి చరిత్ర. తి. కు. ముగగోరంపల్లె రచితము. కంబని చరిత్ర తెనుగునకు తప్పుట కిదియే ప్రథమము.

ఇక సాహిత్య వ్యాసము లీక్రింది విశేషించిన సన్మాన సంపుటములలో చాల గలవు.

1. వ్యాస సహస్రము—శ్రీగిడుగు రామమూర్తి పంతులుగారి సప్తతిపూర్తి సమయమున సమర్పింపబడినది. ఇది యొక భాగము తెలుగు.

2. మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి సన్మాన సంపుటము.

3. అయ్యంకి వేంకటరమణయ్యగారి సన్మాన సంపుటము.

4. కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారి సన్మానసంపుటి.

5. త్రిలింగ రజతోత్సవ సంపుటము.

6. భారతి రజతోత్సవ సంపుటము.

7. శ్రీ వావిళ్ళ వేంకటేశ్వరశాస్త్రిగారి షష్టిపూర్తి మహోత్సవ సంచిక.

8. శ్రీ మాడపాటి హనుమంతరావు సన్మానసంచిక.

9. శ్రీ కల్లూరి సుబ్బరాయ సన్మాన సంచిక.

వ్యాసరచన కల్పకమున కఖండమైన ప్రోత్సాహము గల్పించినది ఆంధ్ర పత్రిక సంవత్సరాది సంచికలు. 'భారతి' అనుదానిని రెంటిని వనుటా సత్యోక్తియే. వీనియందు ప్రకటితములైన వ్యాసములు కొన్ని గ్రంథరూపము ముద్రితమైన వాటివలెను యుంకను వినుతింపదగు నిట్టి వానిలో కొన్ని యైనవి:

శ్రీ పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారి వ్యాసములు. సంవత్సరాది సంచికలలో – అప స్తంబుడు – భరతిలో వేదకాలపు సూత్రకాలపు పురాణకాలపు వ్యవసాయచరిత్ర – మన ప్రాచీన వైదిక సంస్కృతిని వివరించినవి.

శ్రీ ఒంగోలు వెంకట రంగయ్యగారి వ్యాసములు మన ప్రాచీన సంప్రదాయములు, సంస్కృతికి సంబంధించిన వివిధ వైజ్ఞానిక విషయము లెన్నియో యీ వ్యాసముల గాన వచ్చును.

శ్రీ కొబ్బూరి వేంకటానంద రాఘవరావుగారి వ్యాసములు: నక్షత్రమండలము అనుపేర వెలసిన హైందవశాస్త్ర గ్రంథములు మున్నగు వైజ్ఞానిక వ్యాసముల నెన్నియో, రాఘవరావుగారు భారతి నలంకరించిరి. వీరి వ్యాసముల యందలి విశేష మేమనగా ఖగోళ శాస్త్ర, జ్యోతిష సంప్రదాయములను, మన యాంధ్రసాహిత్యముతో సమన్వయించి చెప్పుట. సాధారణముగ మన ప్రబంధము నుండియే యుదాహరణ లీయబడుచుండును. భారతి రజతోత్సవ సంచర్భమున, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు రాఘవరావుగారిని గూర్చి ప్రశంసించుటయే వీరి వ్యాసవిశిష్టతకు తార్కాణము.

విశ్వనాథవారనగనే మనకు, 'వన్నయ ప్రసన్నకథాకలితార్థ యుక్తి' జ్ఞప్తికి రాకమానదు. మహోత్తమ సాహిత్య విమర్శకునిలో గన్పట్టు తమహించిన యీ వ్యాసమాలిక, భారతిలోని ప్రకటితమై యీ వెనుక గ్రంథరూపమున వెలువడినది.

పూర్వపు సంవత్సరాది సంచికలలో కొన్ని కొన్ని వ్యాసము లాయా కవుల విశిష్టతను ప్రప్రథమమున లోకమున కెఱుకపఱచుటకు బాగుగా దోహదపడినవి. దుందుభి సంవత్సరాది సంచికయందు ప్రకటితమైన శ్రీ బండారు తమ్మయ్యగారి "పాల్కురికి సోమనాథ మహాకవి" యను వ్యాసము, ఆంధ్రగ్రంథముల యందు వసతపుంగావ పండితారాధ్య చరిత్ర ప్రకటనలకు హేతువై సోమనాథుని ప్రతిభా విశేషముల నాంధ్రదేశీయులకు వ్యక్తపఱచినది.

మఱియు నా యీ సంవత్సరాదిసంచికలలో ప్రకటితములైన దువ్వూరి రామిరెడ్డి సాహిత్య వ్యాసములు కవికోకిల సారస్వత వ్యాససంపుటముగను, బసవరాజు అప్పారావు వ్యాసములు ఆంధ్ర విద్యా చరిత్రముగను రూపొందినవి. ప్రసిద్ధ నాట్యకారు లగు కీ.శే. మల్లవరపు అచ్యుతరావుగారి వ్యాసములు భారతిలో తొలుత ప్రకటితమై, ఆ వెనుక విజయనగరసామ్రాజ్యాంధ్రనాట్యగ్రంథముగా రూపొందినవి.

చిరకాలము నిలువక, కొన్ని సంవత్సరములు మాత్రమే నిలచిన పత్రికలలోని కొన్ని వ్యాసము లెంతో విస్తృతప్రాచుర్యమైనవి.

సారస్వత సర్వస్వము : తెనుగు. వెలూరుపాటి రామభద్రరావు గారలు దీని సంపాదకులు. అమితవ్యయముతో నీపత్రిక గొంతేండ్లు నడచినది. ఇందు శ్రీ ఆదంట సాంఖ్యాయనశర్మగారి ఆంధ్ర సాహిత్యపరిషద్యాత్రోపన్యాసము (ఇది పరిషత్పత్రికలో ప్రకటితము కాలేదు. (పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి రాజశేఖర మహాకవి కావ్యమీమాంస, కాళిదాసుని నిరంకుశత్వము, జంధ్యాల శివన్న శాస్త్రిగారివి.) ఇట్టి యపూర్వవ్యాసములు గలవు. మఱియు భారతము లక్ష్మీపతిగారి సభాపర్వవ్యాఖ్యయు నిందు ప్రకటితము.

విభూతి : ఇదే శ్రీ ఉదరగమునను వీరభద్రశర్మగారు ప్రకటించిన విభూతి పత్రికలో శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారి రామాయణ వ్యాసము మున్నగు నమూల్యవ్యాసరచనలు వెలుగడినవి.

కృత్తివెంటి శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారి త్రిలిఙ్గ పత్రికలో (37 సంపుటములు) సాహిత్య వ్యాసములు చాల గలవు.

'ప్రతిభ' 'కిన్నెర' 'సుజనోధన' పత్రికలయందు ప్రాచీన, నవీన సాహిత్యకి సంబంధించిన వ్యాసములు పెక్కు గలవు. ఇట్లు పత్రికలే గాక కట్టమంచి వారి వ్యాసమంజరి, విస్సావారి వ్యాసావళి, శ్రీ నండూరి బంగారయ్యగారి శాకుంతల విమర్శన వ్యాసావళి, బూర్గులవారి వ్యాసముక్తావళి మన కందుబాటులో నుండుట ముదావహము.

ఇట్లే మానవల్లి, పంచాగ్నుల, పెండ్యాల మొదలగు మహనీయుల వ్యాసరచనలను నా వ్యాసములను వారసులైన, ఆంధ్ర పత్రిక సంస్థవారు త్వరలోనే ప్రకటించుదురు గాక!

ఇంతను నా దృష్టిపథమున బడినివానినిం దెలిపిన కృతిజ్ఞతతో నిందుచేర్చితిను.

10 ప్రధానముగా సాహిత్య వ్యాసముల గూర్చిన చరిత్రయే గలదు. కాలక్రమమున స్థలాంతరమున. భాషా శాస్త్ర చిత్రలేఖన, శిల్ప సంప్రదాయములను గూర్చిన వ్యాసములను, ప్రాచ్య పాశ్చాత్య వైజ్ఞానిక, వేదాంత, దర్శనాది విషయిక వ్యాసములను గూర్చి తెలిపితిని.

ఇట్లు వ్యాసములనుగూర్చి చెప్పబూనిన అది వ్యాస భారతమంత గ్రంథ మగును. మొదట నే నాంధ్రపత్రిక భారతి మఱికొన్ని యితర పత్రికలలోని వ్యాసములు వర్గీకరణము చేసి వ్రాయుటకు నుద్యమించితిని. కాని యిప్పటికే వ్యాసము పెద్దదియైనందున దానిని విరమించుకొనవలసిన యావశ్యకత యేర్పడినది.10 'శతరూపం భవతి' అనునట్లు నూరేండ్ల కమనీయ తెలుగు వ్యాసరచన సమగ్ర చరిత్రమును నాంధ్రలోకమున కందింపగలను.

ఇట్టి మహాకార్యమునకు బూనుకొనుటకు నాకీ వ్యాసరచన యూలమున నవకాశము గల్పించిన శ్రీ ఆంధ్రపత్రికా సంపాదకులకు నా మనఃపూర్వక కృతజ్ఞతా వందనము లర్పించుచున్నాను.

10. వైకొనముచేత యీ నాటి సుప్రసిద్ధ వ్యాసరచయితలను పేర్కొనలేక పోయితిని. విజ్ఞులు మన్నింతురు గాక.

ఊరి చివర యిల్లు

శ్రీ బాలగంగాధర తిలక్

హఠాత్తుగా వర్షం కురిసింది. ఆకాశమంతా తెల్లమైన [illegible] మబ్బులతో నిండివుంది ఊరికి చివరగావున్న ఆ పెద్ద పెంకుటిల్లు వర్షంలో మరి ఒంటరిగా నిస్సహాయంగా నిల్చున్నట్టుంది. [illegible] గా ఒరిగిపోయింది. గోడలనుండి పెద్ద పెద్ద పెళ్లలు విరిగిపడి పోయాయి. కాలంతో శ్రమించిపోయిన కాలానికి. [illegible] నుండి [illegible] జరుగుతూన్న [illegible] యుద్ధానికి చిహ్నంగా నిలిచినట్టుంది ఆ యిల్లు

ఊరికంత దూరంగా ఆ యిల్లెందుకు వుందో ఎవరికీ తెలియదు. కొత్తగా ఆ వూరు వచ్చినవాళ్లు ఆ యింట్లో ఎవరూ నివాసం వుండరేం అనుకుంటారు. కాని [illegible] మూసి వున్న తలుపులకి కిటికీలకి తలుపులూ, తెరలూ వేసివుంటాయి ఇటూ అటూ [illegible] గడ్డి పొలాలు పరుచుకుని వున్నాయి అక్కడక్కడ పెద్ద పెద్ద చింతచెట్లూ గుబురుగాటూ కూడా భారంగా భూమిమీదకు వంగి వున్నాయి. వారంరోజులనుంచి వర్షం అవిరామంగా ఏకధారగా కురుస్తోన్నందువలన ఆ ప్రదేశమంతా జలమయమైపోయింది. పొలాలన్నీ నీటిలో మునిగిపోయివున్నాయి. గడ్డిమొక్కల చివర్లు మాత్రం కొన్నిచోట్ల నీటిపైకి కనబడుతున్నాయి.

సాయంత్రం నాలుగుగంటలయినా నల్లని మబ్బుల మూలాన్ని చీకటిపడిపోయినట్టు వుంది. ఇంట్లో చీకటి మరీ చిక్కబడుతోంది. ముందు హాల్లో ముక్కాలిపీటమీద ఒక యువతి కూర్చుని కిటికీలోంచి ఎదురుగా వున్న రోడ్డుకేసి చూస్తూ వుంది. ఆమె అలాగ చాలాసేపటి నుంచి చూస్తోంది. [illegible] రెండు — మూడు [illegible] ఏళ్ళ [illegible] టుంది. తెల్లనిచీర కట్టుకునివుంది ఆమె చూపుల్లో ఒక [illegible] ఒక విధమైన [illegible] లేదు. శూన్యంగా నిర్లిప్తంగా ఉన్నాయి ఆ చూపులు. ఎదురుగా వున్న వర్షదృశ్యం ఆమెలోని దిగులుని మరింత ఎక్కువ చేస్తోంది. రోడ్డంతా [illegible] లతో గోతులతో అసహ్యంగావుంది. గోతులన్నీ బురదనీటితో నిండివున్నాయి. రోడ్డుకీ యింటికీ మధ్యనున్న పల్లపు నేలలో వర్షపు నీరు చేరుకుని చిన్న [illegible] లాగ తయారయింది.

ఆమె అలాగ చాలాసేపటినుండి చూస్తూ కూర్చునివుంది— గంటనుండి రెండుగంటలనుండి—బహుశా [illegible] దీనంగా దిగులుగా—[illegible] మీద [illegible] వర్షంపడి [illegible] మెల్లగా [illegible]. [illegible] వర్షం ధారలు [illegible] గా [illegible] నేలమీదకి పడుతోంది. మెల్ల మెల్లగా వర్షపు జోరు తగ్గుతోంది. కాని అంతలోనే హెచ్చుతోంది వర్షం హెచ్చుతో గాలికూడా పెరిగిపోతోంది...విసురుగా వీచే గాలికి [illegible] ఆమె వొంటిమీదకి [illegible] లాక్కుంటోంది. మొహాన పడి ముంగురుల్ని [illegible] తో [illegible] కొట్టుతోంది.

ఇంటిలో నుంచి [illegible] ఓ ముసలి [illegible] వచ్చింది. ఆమె దేహంలో ఎక్కడా రక్తమూ మాంసమూ వున్నట్టు లేదు. చర్మం ఎండి ముడుచుకుపోయి ఎముకలకి కట్టి లాగినట్టుగా వుంది. మొహం వికృతంగావుంది. నోరు పెద్దదిగా అసహ్యంగావుంది. [illegible] లాంటి కళ్లు ముడతలుపడిన రెప్పలసందుల్లోంచి [illegible] తెల్లని పురుగుల్లాగ కదులుతున్నాయి

ముసలిది యువతివైపు [illegible] చూసింది. నాలుగడుగులు వేసి ఆమె [illegible] గా వచ్చింది [illegible] గా దగ్గిరగా. యువతి ఆమె రాకని గమనించలేదు ముసలిది ఆమె భుజంమీద చెయ్యివేసి 'ఏం పిల్లా పద లోపలికి పోయి పడుకో ఏమిటి చూస్తావిలాగ?' అంది. యువతి మాట్లాడలేదు.

'నీకు చెప్తున్నాను ఈ చలిగాలికి [illegible] జ్వరమో వచ్చిందంటే [illegible] అవుతుంది. లే, లోపలికెళ్లి పడుకో.'

యువతి కిటికీలోంచి నిశ్చలంగా [illegible] చూస్తూ వుంది.

'నా మాట వినవే. ఎందుకు [illegible] [illegible] కదా. [illegible] నా [illegible]' అంటూ ముసలిది లోపలికి [illegible] తూ 'తాగు [illegible] తీసుకురానా పిల్లా?' అని అడిగింది.

'వద్దు' అంది యువతి. ఆమె గొంతులో కూడా అదే శూన్యత్వం, అదే [illegible].

ముసలిది గొణుక్కుంటూ లోపలికి వెళ్లింది. మళ్లీ [illegible] తిరిగి వచ్చింది.

'[illegible] పిల్లా కొంచెం టీ చేసి తీసుకురానా' అంది.

'వద్దు' అంది యువతి ముక్తసరిగా.

'[illegible]' అంటూ ముసలిది లోపలికి వెళ్లిపోయింది. వాన ఎక్కువయింది. వానతో పాటు గాలి [illegible] గా [illegible]. కుర్చీలు కిటికీలు తలుపులు [illegible] కొట్టుకుంటున్నాయి. దూరంగా ఉరుములు మెరుపులు.

పది నిముషాలలో ముసలిది చేత్తో టీ కప్పు పట్టుకుని వచ్చింది. యువతికి ఎదురుగా వున్న కిటికీలో పెట్టి 'తాగు పిల్లా తాగు. [illegible] వేడి టీ నీళ్లు చాలా మంచివి.' అంది. యువతి విసుగ్గా ఆమెకేసి చూసి తల పక్కకి తిప్పుకుంది

'వచ్చినవాడికోసం ఏడిసి ఏమొస్తుందే పిల్లా. [illegible] మనసు [illegible] వాడికోసం బెంగెట్టుకుని ఏడ్చేదాన్ని ఎప్పుడూ చూడలేదు.' అంది ముసల్ది.

ముసలిది ఆగి ఆగి నిలిచి నిలిచి మాట్లాడుతుంది మాటల్ని [illegible] లాగ [illegible] తున్నట్టు అనిపిస్తుంది. [illegible] గొంతు వొంటిమీదపడి [illegible]

'నాన్న బతికివున్నప్పటిలా సెలవులో ఇక్కడికి వస్తాయి. కొత్తల్లోన వాళ్ళకోసం దగ్గరవాళ్ళకోసం మనస్సుపోతుంది. వానలో తడిస్తూ ఉండటం ఏమిటి పిల్లా ఉండలేం—నాకు తెలుసు. అయితే అటువంటి ఆలోచనలవల్ల లాభం వుండదు పిల్లా. వానంటే భయం నాకు. వెనక్కి వెనక్కి...' అంటూ ముసలిది ఆగింది. ఆమె కళ్ళల్లో కోపం నుంచి భాగ్యంగా కుండపోయి మాడిపోయింది. 'ఎందుకే యీ విచారం చచ్చినవాడికోసం. అసలు నీకు పిల్లలెందుకే తెలివితక్కువదానివి కానీ. అనుమానం కల్గానే ఏం చెప్పాను నీకు. ఎరుకలదానిదగ్గర బలేమందులున్నాయి తీసుకొస్తానంటే విన్నావా? మన్నెందుకు వింటావులే నా మాట? అలాగ పుట్టాడు అర్థాయుష్షువెధవ—ఇలాగ మూడు నెలలకే చచ్చాడు.'

యువతి కళ్ళల్లో బాధ ఆకాశంమీద మబ్బులాగా క్రమ్మింది. ముసల్ది పూర్తికాలేదు.

'నీ వయస్సులో పిల్లలు పుడితే సుఖపడి ఎవరు చూస్తారే యీ కాలంలో. కొంతకి పెరుగుపోతూ ఏడిపించి చచ్చాడు అంతే.' అసహ్యంగా నవ్వింది ముసలిది.

'నోర్ముయ్యి' అంది యువతి కోపంగా.

'మూస్తాను మూస్తానులే. నిన్ను చూసుకుంటే నవ్వొస్తోంది నాకు అనుకున్నట్టు తలపోసిందిగా. ముసలిముండనైనా నీవు నాకు బుర్రలో తెలివిచ్చావే పిల్లా.'

ఓ నిముషం ఆగి ముసలిది. 'ఇదిగో పిల్లా నీకొక్కదానికు పుట్టగానే పోరా కళ్ళు అడిగాను. ఆ యింటి వాళ్ళ పిల్లలు బతుకరని తెలిసి చెప్పింది పోడి. ఒక తండ్రీ ఒక తల్లీయూ లేని ముదనష్టపు పిల్లలకి దేవు శాపం వుంది, శాపం. నీకొక్కదానికే కాదు. ఈ యింట్లో ఎప్పుడూ ఏ పిల్లాడూ పుట్టి బతికి బట్టకట్టలేదు.' అంది.

యువతి భయంతో ఆశ్చర్యంగా చూసింది 'నిజంగానా? నిజంగా అవ్వా?' అని అడిగింది.

'ఆ భయమే వద్దన్నాను. నీ తమ్ముళ్ళని అందరూ వుంటే భయపడిన ఆ సిద్ధాన్ని చెప్పాక. ఇప్పుడు వాళ్ళు రాత్రి చేసు పోతే యింకెప్పుడే పిల్లా. నచ్చిన ప్రతివాణ్ణి పెళ్ళిచేసుకొంటావు. ఎవర్నో ఒక జమీందారుకాని నీకు వస్తే నచ్చుగా. ఆనాదిగా వుంటూ ఇది నమ్ము నమ్ముకొని కలుసుకున్నాను. నా మాటా, నీమా కూడా నీకు చేదయ్యిందే.' ముసలిదానికి తిరిగి వచ్చింది తొందర. చేతులు వూపుతూ యింకొ యిలాగ అంది. 'వచ్చిన వాళ్ళకోసం బాధ ఏం పిల్లా, నవ్వుతూ మాట్లాడు. నా మాటలకేం అని చూస్తుంటే ఆగిన్ని మాడి చస్తా. నీకేం కొరవా యిలాగ బుర్ర చెడి. అప్పుడు నే నాగలో నానే నీకు వినమన్నా. వాళ్ళు వాణ్ణి తిలవకుంటే మానెక్కడు. మూడు నెలల ముండవెధవ. చచ్చాడు పీడా వదిలింది.'

యువతి కోపంతో బాధతో జేవురించిన మొహంతో కటికీలా ఉన్న కప్పుతీసి ముసలిదానిమీద విసిరింది 'హా ముసలి ముండా! హా దిగ్భ్రమముండా! నా ఎదుట నిలబడకు...' అంటూ పిచ్చిగా అరిచింది. ముసలి ఒక వుడుకు దెబ్బ తగలకుండా తప్పుకుని, 'పోతను పోతాన్లే. నే బ్రతికినన్నాళ్ళే నీ కష్టం సుఖం చూసేది.

తిన్నావని నీ బ్రాణం ఎవడో పట్టించుకుంటాడో చూస్తాను!' అంటూ కిటికా ఏడుస్తూ లోపలికి వెళ్ళిపోయింది.

యువతి మొహం కోపంతో ముడిపడింది. కంటిచివరల రెండు నీటిచుక్కలు దిగిబోయాయి. గుండె బరువెక్కింది. ఇనుప తెర మన్న ఎవరో తిన్న పెద్ద కొక్కుర్లాన్నట్లు. చాలాసేపు 'అమ్మా!' అంది.

చీకటి పడింది. పొలాలన్నీ అస్పష్టంగా కల్లరంలో కలిసి పోతున్నాయి. మిణుగుర్ల ప్రకాశంతో నిర్మానుష్యంగా భయంకరంగా వుంది. యువతి అక్కడే అలాగే కూర్చుని కిటికీలో నుంచి చూస్తోంది.

ముసలి మావదాలోకి వచ్చింది. 'అప్పంలోకి ఏం వండ మన్నావే పిల్లా?' అంది.

'ఏమో ఒకటి.'

'ఇప్పుడే నా చెప్పినకాలం నిన్ను. చలిగాలి ఎక్కువయింది. కొంటెకి మంచిది కాదు. పద్ను. లోపలికి పద్ను.'

'వెళ్ళు.'

'చీకటికూడా వంటచేసి పిలుస్తాను. వేడివేడిగా కూడు తిన్నావంటే బలం వస్తుంది. లోపలికి పోయి కాలు చాపుకో.' అంటూ ముసలిది వెళ్ళిపోయింది.

యువతి బరువుగా నిట్టూర్చింది. కాని అక్కడనుంచి కదల లేదు అలాగ కిటికీలోంచి నానాకుతూవుంది. కొండచిలువలాగ మెలికలు తిరిగి తిరిగి చీకట్లో కలిసిపోయిన రోడ్డుపైపు కొంత సేపటికి దూరంగా రోడ్డుమీద ఏదో ఆకారం అస్పష్టంగా కనిపించింది. దగ్గరౌతున్న కొద్దీ చేతిలో లాంటేనూ, మరో చేతిలో గొడుగుతో గోనె బురదలో కాళ్ళీడ్చుకుంటూ వస్తున్న వ్యక్తి కనిపించాడు. గాలికి గొడుగు తిరగబడి పోతూంది అతి ప్రయత్నంమీద గొడుగుని అతనెంతో గట్టిగా పట్టుకొంటూ వున్నాడు. ఇంత వర్షంలో యీ ప్రయాణం దేనికని ఆశ్చర్యం కలిగింది యువతికి. ఆ రోడ్డు కొండంత గోతులు పడివుంది. చీకటి పడ్డాక యీ దారిని వెళ్ళడం ప్రమాదకరం. ఆ వ్యక్తి తన యిల్లుకూడా దాటిపోగూడదు. యువతి తప్పక లేచి మండువాలో నుంచి సిద్ధ అరుగు మీదికి వచ్చింది. తప్పట్లు కొట్టింది. 'ఏమయ్యోయ్. మిమ్మల్నే ఇలా రండి.' అని పిలిచింది గట్టిగా.

ప్రయాణీకుడు కొంచెంసేపు తటపటాయించాడు. మెల్లగా యింటివైపు తిరిగి వస్తున్నాడు. యింటిముందు పల్లంలో మోకాలి బంటి నీరు వుంది. ప్రయాణీకుడు గొడుగుమడిచి లంకవ పెట్టుకుని మోకాళ్ళపైకి పంచె ఎగ్గట్టి భయం భయంగా అడుగుమీద అడుగు వేసుకుంటూ కొంచెం నడుచుకుంటూ అరుగుమీదికి వచ్చి తడిసిన గొడుగుని కిందికి దించి 'హమ్మయ్యా!' అన్నాడు. ఆ వ్యక్తి ఆజానుబాహువు. తెల్లని అతని కాళ్ళమీద బురద చింది అసహ్యంగా హాస్యాస్పదంగా ఉంది. అతని మొహం సరిగా కనిపించ లేదు యువతికి.

'వర్షం తగ్గిందా?' అన్నాడు పరకా అంటిన గొంతుతో.

'అవును ఎక్కడికి వస్తున్నారు మీరు?' అంది యువతి.

'రైలు స్టేషన్‌కి.'

'అక్కడికి స్టేషన్ యింకా చాలాదూరం వుంది.' అంది యువతి.

'అయినా వెళ్ళక తప్పదుగా.' తడిసిన బట్టల్ని పిండుకుంటున్నాడతను.

'ఈ చీకట్లో యీ రోడ్డుమీద వెళ్ళడం ప్రమాదకరం. రోడ్డంతా గోతులు. పైగా పైన ఎక్కడో గండి కూడా పడిందట. ఈ మాట చెబుదామనే పిలిచాను.'

'కృతజ్ఞుణ్ణి. కాని నేను వెళ్ళక చేయగలిగిందేముంది చెప్పండి. ఈ రోజు బయలుదేరడమే బుద్ధి పొరపాటు. మధ్యాహ్నం కొంచెం తెరిపియిస్తే ఫరవాలేదుకదా అని బయల్దేరాను. ఎక్కడపడితే అక్కడ కాలువలు వేస్తే స్టేషన్ వస్తుందని చెప్పారే! ఏం మనుషులండీ వీళ్ళు! అబ్బ! చేతులు నొప్పి పెడుతున్నాయి.' అంటూ వేళ్ళు సాచి ముడుచుకున్నాడు కళ్ళు పడిలేందుకు.

'మీకు దూరమని తెలియదా?'

'తెలియదు. నేను యీ దారిని రాలేదుగా ఇప్పటివరకు. అసలు నేనీ ప్రాంతాలకి కొత్తవాణ్ణి. అందులో ఈ వర్షాకాలంలో పల్లెటూళ్ళకి వెళ్ళడం తెలివితక్కువ.'

యువతి చిన్నగా నవ్వింది. 'అయితే యిప్పుడేం చేస్తారు మీరు?' అంది.

'ఏం చెయ్యను! ఎలాగో అలాగ తంటాలుపడి స్టేషన్ చేరుకుంటాను.'

'మీ గొంతు విన్నట్టుగా ఉంది ఎప్పుడో ఎక్కడో!' అంది విస్మయాన్ని సూచిస్తూ.

'కంఠ ధ్వనిలో పోలిక లుంటాయిలెండి. కాని మీరు నన్ను కాని, నేను మిమ్మల్ని కాని కలుసుకోలేదని నిక్కచ్చిగా చెప్పగలను.' అన్నాడా వ్యక్తి.

'ఎలాగ చెప్పగలరు?' అంది యువతి కుతూహలంతో.

'ఈ ప్రాంతాలకి నేనెప్పుడూ రాలేదని చెప్పాను కదా. అదీగాక చాలాకాలంగా యీ దేశంలో కూడా లేను.' అంటూ ఆ వ్యక్తి తిరిగి పెట్టెని గొడుగుని చేతి పట్టుకున్నాడు. 'నమస్కారం. నేను వెళ్తాను. రోడ్డు విషయమై మీరు చేసిన హెచ్చరికను మరచిపోను.' అన్నాడు.

'మీరు నా మాట అర్థం చేసుకోలేదు. మీరింక ప్రయాణం సాగించడం శ్రేయస్కరం కాదు. ఈ రాత్రికి యిక్కడ వుండి పొద్దుటే వెడితే మంచిది, మీ కభ్యంతరం ఏమీ లేకపోతే.' అంది యువతి.

నూతనవ్యక్తి ఆలోచించాడు. 'అంతే నంటారా?' అన్నాడు.

'అవును. ఉదయం ఆరుగంటలకి రైలు వుంది. అప్పటికి వర్షం కూడా చాలామటుకు తగ్గొచ్చును.'

వర్షం మళ్ళీ హెచ్చింది. వానజల్లు వరండాలోకి వచ్చి పడుతోంది. నూతనవ్యక్తి కాతరుడై 'సరే. మీరు సూచించిన

మూర్తీ ఉత్తముంగా కనపడుతోంది. తెల్లవారాక మ్యునిసిపాలిటీ వాళ్లు, ఏ గోతిలోంచో వరదలో కొట్టుకుపోయిన నా శవాన్ని పైకి తీయడం అంతగా ఆశించదగినదిగా లేదు. మీ దయకు కృతజ్ఞుణ్ణి' అంటూ సంకోచంగా నవ్వుతూ అన్నాడు.

ఇంతలో ముసలిది దీపం పట్టుకుని వచ్చింది. దీపు వెలుగులో అతని ఆకారం మరింత స్పష్టంగా కనపడింది. మనిషి ఒడ్డూ పొడుగూ వున్నాడు. జుట్టు కొంచెం చిక్కబట్టి వున్నా ముఖం అందంగా వుంది. చామనఛాయ. ముత్తింమీద విగ్రహంలో గాంభీర్యం స్ఫురిస్తోంది. బట్టలంతా బురదతో నిండివుంది. ముసలిది దీపం పైకెత్తి దగ్గరగా పట్టుకుని పరీక్షగా చూస్తూ 'ఏ వూరు బాబూ మీది?' అంది. దీపకాంతిలో మెరిసిన అతని వదనాన్ని చూసి యువతి ఉలిక్కిపడింది. తెల్లబోయి రెండుక్షణాలు అప్పగించి అలాగ చూస్తూ నిలబడింది. ముసలిది మోచెయ్యితో యువతిని పొడిచి 'దయ్యం పట్టినట్టు ఏవిటే ఆ చూపు పిల్లా?' అంది.

యువతి ఇంకా తేరిచూస్తూ 'మీ పేరు?' అంది.

'జగన్నాథం' అన్నాడతను.

యువతి కళ్ళల్లో ఆశ్చర్యం అద్దంలా కనపడింది. అది గమనించిన అతనికి సంకోచం ఎక్కువయింది. 'మీరు నన్నాహ్వానించడంలో ఏదో పొరపాటు జరిగిందనుకుంటాను. మీ ధోరణిచూస్తే. ఈ వర్షపు తీవ్రత తగ్గగానే వెళ్లిపోతాను. నేనేమీ అనుకునేవాణ్ణి కాను.' అన్నాడు.

యువతి తనలో కలిగిన ఉద్రేకాన్ని అణచుకుని సహజ స్వరంతో 'కాదు కాదు. మీరు నేనెరిగిన ఒక వ్యక్తిలాగ వున్నారు. అంతే. మీరు అపార్థం చేసుకుని వెళ్ళిపోతే నేను చాలా బాధపడతాను.' అంది. యువకుడు నిట్టూర్చి పెట్టెని కింద పెట్టాడు. ముసలిది తేలికగా పెట్టెని ఎత్తి లోపలికి తీసుకువెళ్ళింది.

యువతి జగన్నాథాన్ని ఒక గదిదగ్గరకు తీసుకువెళ్ళి 'అక్కడ ఆ గదిలో మీ పెట్టెని పెట్టండి. మీరు బట్టలు మార్చుకుని విశ్రాంతి తీసుకోండి. మీకు భోజనం ఏర్పాటుచేసి వస్తాను' అని వెళ్ళిపోయింది. జగన్నాథం గదిని కలయజూసి పరీక్షగా చూశాడు. పాతకాలపు పందిరిమంచం ఒకటుంది. దానిమీద తెల్లని పక్క వేసి వుంది. మంచానికి పక్కగా ఒక ఎత్తయిన ముక్కాలిపీట వుంది. పేముతో అల్లిన కుర్చీ కూడా వుంది. ఒక మూలగా హరికేన్ లాంతరు వెలిగించివుంది. అతను తొందర తొందరగా దుస్తులు మార్చుకున్నాడు. అతని ఆకలి ఎక్కువగా వుంది. వొళ్ళంతా చలితో తేమతో ముద్దైపోయినట్టుంది.

ముసలిది వచ్చి భోజనానికి రమ్మని పిలిచింది. అరిటాకులో అన్నమూ పదార్థాలూ వడ్డించివున్నాయి. ముసలిది విశ్వాసంగా వడ్డిస్తూవుంది. ఏదో చెప్పాలని నోరు తెరుస్తుంది. కాని తలుపు చాటుకి చూసి మానివేస్తుంది. ఆకలితో వున్న అతనికి భోజనం రుచిగా వుంది. ముసలిది మాట్లాడబోయి మానివేయడం గమనించి తలుపు చాటుకు చూశాడు. తలుపుచాటుగా యువతి కూర్చునివుంది. అతని కిదో విచిత్రమైన అనుభూతి కలిగింది. తనలో తాను నవ్వుకున్నాడు.

భోంచేసి గదిలోకి వెళ్ళగానే ముక్కాలిపీటమీద తమలపాకులూ, వక్క అమర్చబడిన వెండిపళ్ళెం కనపడింది. అతని బట్టలు ఆరవేయబడి గోడకున్న ఒక చిన్న చిలకకు తగిలించబడి వున్నాయి. తలవనితలంపుగా లభించిన యీ ఆతిథ్యానికి ఆదరానికి అతనికి విస్మయానందాలు రెండూ కలిగాయి. కాసేపట్లో సున్నితంగా గాజుల చప్పుడు విన్నాడు. తలపైకెత్తి 'రండి. జన్మలో మీరు చూపిన ఆదరాన్ని మరచిపోలేను. రైళ్లలో, రైలుస్టేషన్లలో తిండీ తిప్పలులేక పడిఉండవలసిన విధినుండి తప్పించారు మీరు.' అన్నాడు.

ఆమె సిగ్గుపడుతూ వచ్చి కుర్చీలో కూర్చుంది. జరీఅంచు తెల్లనిచీర ధరించింది. జుట్టుని వదులువదులుగా జడవేసి చివరలు వదిలివేసింది. నొసట సన్నని ఎర్రని తిలకం ఆమెవదనానికి ఆకర్షణతోపాటు ఉదాత్తత కూడా ఆపాదిస్తోంది. ఆమెకళ్లు పెద్దవిగా, జాలిగా, మంచులో తడిసిన పద్మాల్లా వున్నాయి.

'మీరు నామాట మన్నించి ఆగినందుకు నాకు చాలా ఆనందంగా వుంది.' అందామె తలవంచుకుని.

'అరెరె. ఆనందించవలసింది నేనుకాని మీరుకాదు. శ్రమంతా మీది. చివరికి మీరు పడుకునే మంచంకూడా నాకిచ్చివేసినట్లు కనపడుతోంది. నిజానికి ఓ చాపా దిండూ యిస్తే వసారాలో పడుకుని నిద్రపోతాను. అనవసరంగా నన్ను చాలా గౌరవిస్తున్నారు.' అని అతను నిర్మలంగా నవ్వాడు.

'కాదు. కాదు. నేనూ అమ్మా యింకోగదిలో పడుకుంటాం. మీరు చాల దూరంనుంచి వచ్చినట్టున్నారు.' అందామె.

'అవును అయిదారు మైళ్ళపైన నడిచాను. ఉదయం అంతా నడిచి '—' పల్లెటూరికి వెళ్ళాను. తొందరయినా ఏమీ లాభంలేదు. ఈ పెట్టెని గొడుగునీ మోసుకుంటూ యింతవర్షంలో —జంగా చాలా అలసిపోయాను. మీకు నిజం చెప్పమన్నారా?' అని ఆగాడు జగన్నాథం.

'చెప్పండి.' అందామె ఓరగా చూస్తూ.

'ఈ రోజంతా నాకు భోజనం లేదు. నేను పల్లెకివెళ్లిన పని జరగలేదు.' అన్నాడతను విచారంగా.

'ఏం జరిగింది?'

'నా మిత్రుడొకడు కష్టాలలో వున్నాడు. నా అన్నవాళ్ళెవరూ లేరతనికి. జబ్బుతో తీసుకుంటున్నాననీ, ఒకవెయ్యి రూపాయలు పంపించమని ప్రాధేయపడుతూ ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరం నాకు చాలా ఆలస్యంగా అందింది. నేను ఒక్కొక్క ఊరు తిరుగుతూంటే ఆ ఉత్తరం నావెనకాలే వచ్చింది. చివరికి మొన్ననే ఉత్తరం చేరింది. నేను సొమ్ము తీసుకుని యాకాయకని బయలుదేరి ఈ రోజే పల్లెకి వెళ్లాను. కాని...'

'కాని...?'

'నా మిత్రుడు నాలుగురోజుల క్రితమే పోయాడట. ఈ పూటకి నన్నాగమన్నారు ఊళ్ళోవాళ్ళు. కాని నాకు మనస్కరించలేదు. బయలుదేరి వచ్చేశాను.'

ఇద్దరూ కొంచెంసేపు మౌనంగా ఉన్నారు. ఆ విషాదకర వాతావరణం కూడా కొంచెం తగ్గినట్లనిపించింది వారికి. ఆమె కంగారుగా పైట సర్దుకుని లేచిపోయి కూర్చుంది.

'ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం నాయనా. ఆ పెట్టెలో బట్టలన్నీ అలాగే వున్నాయి. కాని అతనుమాత్రం యిక్కడ లేడు.' అన్నాడతను నిట్టూరుస్తూ.

గది తలుపు చప్పుడయింది 'ఎవరూ?' అంటూ యువతి గుమ్మం వద్దకు వెళ్ళింది. పక్కగా ముసలిది వుంది. 'ఏం?' అంది కోపంగా యువతి

'పాలు కావాలన్నారా పిల్లా?' అడిగింది ముసలిది.

'ఇందాకే చెప్పాను కదూ కావాలని.' అంటూ యువతి తిరిగి కుర్చీలో కూర్చుంది.

అతను దీనంగా చేరగిలబడి కూర్చున్నాడు. ఒకసారి యింటి కప్పుకేసి చూసి 'ఊరికి దూరంగా ఈ యిల్లు వుండటం ఏకాంతంగా వుంది.' అన్నాడు. అతను వచ్చే ఆవులింత ఆపుచేసుకుని 'మీకు వివాహమయిందా?' అని అడిగాడు.

హఠాత్తుగా వేసిన యీ ప్రశ్నకి ఆమె ఉలిక్కిపడి 'ఏమిటీ?' అంది.

'మీకు వివాహమయిందా?'

ఆమె జవాబు చెప్పలేదు. తలవంచుకుంది.

'తెలిసింది. తెలిసింది లెండి. వివాహమైతే యింటి యజమాని ఉంచేవాడా! మీకు పెళ్ళికాలేదు. అంతేనా?'

ఆమె కలవరపాటుతో తలని వూపింది.

'మీరు చాలా సిగ్గుపడిపోతున్నారే' అంటూ అతను ఆవలింత ఆపుచేసుకోబోయాడు. కాని ఆవలింత అతని ప్రయత్నం జయించి శబ్దం చేసుకుంటూ వచ్చింది. అతను చిటికవేస్తూ 'ఇంకా మీరు పెళ్ళి చేసుకోలేదేం?' అని అడిగాడు.

యువతి కుర్చీలోంచి సంభ్రమంగా లేచి 'మీకు నిద్ర వస్తున్నట్టుంది. కప్పుడు పాలు కాచి తీసుకువస్తాను' అంటూ తొందరగా గదిలోంచి వెళ్ళిపోయింది. తృప్తియిన భోజనమూ, మెత్తని పరుపూ అందిన అతని ఎగాదిగా కళ్ళని లాలిస్తుంటే, నిద్ర ముంచుకు వచ్చింది. వర్షం కురుస్తోంది. ఒంటరిగా ఉన్న యీ యిల్లూ, యీ రాత్రి, యీ ఆతిథ్యమూ గురించి వింతగా తలచుకుంటూనే నిద్రలోకి జారిపోయాడు. చలిగాలి మాగాని జంఝామారుత శబ్దం చేస్తూ కొట్టుకుంటోంది. ఇంటిముందు మురుగులో కప్పలు బెకబెకమని చప్పుడు చేస్తున్నాయి. వర్షం మాగాణిమీద పున్నకేళ మీద పడి పెలపెలా ధ్వనిచేస్తోంది అయినా వీటన్నింటిని మించిన నిశ్శబ్దం ఆ ప్రదేశాన్ని ఆవరించుకుంది.

కొద్దిగా ఒకంటికి అతనికి మెలకువ వచ్చింది. గది తలుపులు తెరచిన చప్పుడయి ఒక కన్ను కొంచెం తెరచిచూశాడు. యువతి అడుగులో అడుగు వేసుకుంటూ చప్పుడు కాకుండా వచ్చింది. ఆమె చేతిలో పాలగ్లాసు వుంది. మెల్లగా 'ఏమండీ!' అంది. జగన్నాథం నిద్రనటించాడు. ఆమె మళ్ళీ 'ఏమండీ పాలుతీసుకుంటారా?' అంది. అతనికి మెలకువ రాకపోవడంతో పాలగ్లాసు ముక్కాలిపీటమీద పెట్టి అంతవరకూ ఉన్న పైట కొంగుతీసి మూత పెట్టింది. అడుగులో అడుగువేస్తూ గుమ్మం వరకూ వెళ్ళింది. ఆమె కేసి పూర్తిగా తిరిగి ఆగిపోయింది. సంకోచంతో ముందుకు వెళ్ళి చూసింది. అతనింకా కళ్ళుమూసుకునే ఉన్నాడు. ఆమె చూస్తున్న దీపం తీసుకుని వత్తి పెద్దదిచేసి మంచం దగ్గరకు వచ్చి దీపాన్ని అతని ముఖానికి దాపుగా ఎత్తిపట్టుకుని పరీక్షగా చూస్తూ నిలుచుంది. అతని కుతూహలం ఎక్కువయింది కాని అనుకోకుండా చటుక్కున కదిలాడు. ఆమె కంగారుగా దీపం కిందపెట్టి వెళ్ళిపోబోయింది. అతను కళ్ళుతెరచి ఏమీ ఎరగనట్టు 'ఎవరదీ?' అన్నాడు. ఆమె ఆగింది. అతను లేచి కూర్చుని కళ్ళు నులుముకుని 'ఓహో-మీరా?' అన్నాడు. తన చేష్టల్ని పరికించాలేమో అన్న శంకతో తడబడుతూ 'మీకు పాలుతీసుకు వచ్చాను.' అంది ఆమె.

పాలు తాగుతూ 'మీరెందుకింత దయచూపిస్తున్నారో అర్థం కావటం లేదు.' అన్నాడు.

ఆమె నవ్వి 'మీరు గోరంతలు కొండంతలు చేస్తున్నారు. మీకేం సేవించేదముంది చెప్పండి. ఇంత భోజనం పెట్టి పడుకోవడానికింత జాగా చూపించడం కూడా ఘనకార్యమంటారా?' అంది.

అతను నిట్టూర్చి 'నిజంగా ఘనకార్యమే. నా జీవితంలో ఎన్నో రాత్రులు భోజనమూ వసతి లేక గడిపినవి ఉన్నాయి' అన్నాడు.

నిద్రవల్ల చిక్కిన స్వస్థతతో బాటు అతనిలో ఉత్సాహం ప్రబలింది. ఈ అపరిచిత యువతిపై తను నిముష నిముషానికీ ఆకర్షింపబడుతున్నట్టు తెలుసుకున్నాడు. ఆమెను పరీక్షగా చూశాడు.

నొసట ముంగురులు చెదిరిపడివున్నాయి. ఇందాకటి దిగులుగా ఉన్న ముఖం ఇప్పుడు వింతగా మెట్టింది. ఆమె దేహంలో సౌకుమార్యము, యౌవన సౌలభ్యమూ రెండూ గోచరిస్తున్నాయి. లేత నీలంచీరలో ఆమె సొంపుసొంపులు బాగా అమర్చుకున్నాయి. అన్నిటికన్నా ఆమె కళ్ళు ఎక్కువగా అతన్ని ఆకర్షించాయి. ఆ కళ్ళలో అపారమైన జాలి దాగి ఉన్నట్లు స్ఫురిస్తున్నాయి. ఏ స్వర్గలోకంలోనో, స్వప్నలోకంలోనో విహరించి ఆకస్మాత్తుగా భూమిమీద ప్రవాహ వేగంతో అవతరిస్తూ ఏదో పోగొట్టుకున్నట్టుగా ఆదరాగా వెతుకుతున్నట్టు అనిపిస్తోంది. జాలిగా మెత్తగా మనసు కరిగించే తోటపువ్వులాంటి గొంతుతో పిలుస్తున్నట్టు ఉంటాయి. నవ్వైన జగన్నాథం పరీక్షగా చూస్తున్నట్టు గుర్తించిన ఆమె బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి. తెల్లని ఎర్రబడిన పెదవుల మధ్య చిరునవ్వు తెల్లని ముత్యంలా మెరిసింది.

'అన్నట్టు మీ పేరు ఇంతవరకూ తెలియనే లేదు.' అన్నాడు జగన్నాథం.

'రమ.'

'మీరు చదువుకున్నవారిలా కనిపిస్తున్నారు.'

'ఏం చెప్పమంటారు. హైస్కూలులో ఆంగ్లభాషలో నాలుగో ఫారం వరకూ చదివాను. అదికూడా చదువేనంటారా?' అని ఆమె అతన్ని

దూకి 'సరే. కబుర్లు పెట్టి మీకు నిద్రాభంగం కలిగించాను. వెళ్లి పోతాను.' అని లేవబోయింది.

'నిద్ర లేచినా యింది లెండి. అదీగాక కబుర్లు మొదలు పెట్టిన వాణ్ణి నేను. నా దోషాన్ని మీరు నెత్తిమీద వేసుకుంటున్నారు.' అన్నాడతను.

ఆమె నవ్వి 'భలేవారే!' అంది.

'మీ గొంతు హాయిగా వుంది. మీరు పాడగలరా?'

'అనాథాశ్రమంలో పిల్లలతో ప్రార్థనగీతాలతో బాగా పాడమనేవారు. చెట్టులేనిచోట ఆముదం చెట్టుని మరి.'

'అనాథాశ్రమమా?' ఆశ్చర్యంగా అడిగాడతను.

'అవును.'

'తల్లీ తండ్రీ చిన్నతనంనుండీ మీకు లేరా?'

'లేరు' ఆమె తలవంచుకుంది.

అనుచిత ప్రసక్తి తీసుకువచ్చానేమో అన్న సంశయంతో మాట మార్చాలని ఏమీతోచక 'చాలా చలిగావుంది' అన్నాడు.

'అవును.' అందామె.

అతను ఫక్కున నవ్వాడు.

'ఎందుకలా నవ్వుతారు?' అందామె తెల్లబోయి.

'మరేమీ లేదు. ఏ ప్రశ్న అడిగినా నేనే అడుగుతున్నాను. మీరు అవును, కాదు అని ముక్తసరిగా సమాధానం ఇచ్చి వూరుకుంటున్నారు. నా వివరాలేమిటో తెలుసుకోవాలనే స్త్రీ సహజమైన కుతూహలంకూడా లేదా మీకు?'

ఆమె అతనికేసి వింతగా చూసి వూరుకుంది.

'నిజం చెప్పండి. ఇందాకే నా పేరడిగి తెలుసుకున్నప్పుడు మీలో కలిగిన ఆశాభంగం స్పష్టంగా కనిపించింది. ఎందుకని?' జగన్నాథం అడిగాడు.

'మీరు విజయుడిలాగా వున్నారు.'—ఆమె పైటచెరగు వేలికి చుట్టుతోంది.

'విజయుడెవరు?'—ఆమె సమాధానం చెప్పేలోగానే మళ్ళీ ఇలా అన్నాడు: 'మీలో నాకేదో విచిత్రమైన అందం కనబడుతోంది. మీరంటే నాకు...నాకు...' మాటకోసం జగన్నాథం తడబడ్డాడు.

ఆమె జాలిగా అందంగా చిన్నగా నవ్వింది. అతను మళ్ళీ అడిగాడు 'మీకు పెళ్ళికాలేదు కదూ!'

లేదని ఆమె తల వూపింది.

'మరి ఎందుకు చేసుకోలేదు మీరు రమా?'

ఆమె మౌనంగానే వుండిపోయింది.

'ఇలాగ వ్యక్తిగతమైన ప్రశ్నలు వేయడం సభ్యత కాదను కుంటున్నారు కదూ! అవును. చూడండి రమా. ఈ రాత్రి యీ వర్షమూ. యీ విచిత్ర సంభాషణమూ—యివన్నీ మామూలు మర్యాదల్ని పక్కకు నెట్టి స్వేచ్ఛగా స్వచ్ఛంగా హృదయాలు విప్పి మాట్లాడుకోవాలనే వాంఛను ప్రేరేపించడం లేదూ?' అన్నాడతను.

'మీతో మాటాడుతూ కూర్చుంటే కాలం హాయిగా వుంది.' అందామె.

అతను దూరంగా చూస్తూ అంతకన్న దూరంగా ఆలోచిస్తూ 'నిజానికి నేను లౌక్యజ్ఞుణ్ణి కాను. ఎప్పుడెలా ప్రవర్తించాలో నాకు తెలియదు. అందుకే జీవితంలో ఏమీ కూడబెట్టలేకపోయా ననుకుంటాను.' అన్నాడు.

'అంటే?' ఆసక్తిగా అడిగిందామె.

'జీవితంలో నేను పరాజయంమీద పరాజయం పొందాను. డబ్బుగాని, పదవిగాని. భార్యాపిల్లల్నిగాని ఏమీ సంపాదించుకో లేదు. అందుకే విసుగెత్తి సైన్యంలో చేరాను.'

'సైన్యమా! విజయుడుకూడా సైన్యంలోకే చేరాడు.' అందామె సంభ్రమంగా కుర్చీనుండి లేచి.

అతను వినలేదు. తన ధోరణిలో చెప్పుకుపోతున్నాడు. 'బర్మా, సింగపూర్, ఇంఫాల్ రంగాలలో పనిచేశాను. కాని అక్కడా నాకు సుఖం లేదు. తుపాకిమందు వాసనా, చావులూ యూనిఫారమూ. అంతా. అసహ్యం కలిగింది. ఎలాగో అలాగ బయట పడి ఇదివరకు ఆపుచేసిన చదువుని మళ్ళీ మొదలుపెట్టాను. యం. యస్. సి. చివరికంటా చదివి చదివి పరీక్షలకు కూర్చోలేదు.'

'అరె! అలా చేశారేం?'

'ఆఖరి పరీక్షలనగా నే నద్దెకున్న గది తాలూకు యింటా విడ అటకమీదనుంచి పడింది. తలమీద బలమైన గాయంతగిలి స్పృహతప్పి పడిపోయింది. ఆమెకు అయిదేళ్ళపిల్ల ఒకర్తె వుంది. ఆ పసిదీ నా గదిలోకి వచ్చి [illegible] ఆడుకునేది. పాపం ఆ పిల్ల ఒకటే ఏడుపు. ఇంటావిడని ఆస్పత్రిలో చేర్పాను. డాక్టరు బతుకుతుందో లేదో చెప్పలేమన్నారు. ఆ పిల్ల సంరక్షణ నా మీద పడింది. రెండుపూటలా ఆస్పత్రికెళ్ళి ఆమె బాగోగులు విచారించడమూ, అమ్మ అమ్మ అంటూ ఏడ్చే యీ పిల్లని సముదాయించడమూతో నా చదువూ, పరీక్షలూ కొండెక్కాయి.'

'ఆవిడ బతికిందా?'

'బతికింది. నేనంటే ఆమెకి చాలా గురి కలిగింది. ఆమె విధవరాలు, పెద్ద వయస్సుదికూడా. నన్ను అక్కడే ఉండిపోయి మళ్ళీ చదవమనీ, తన తమ్ముడిలా చూసుకుంటాననీ ఎన్నోవిధాల చెప్పింది. కాని నేను వినలేదు.'

'ఇప్పుడు మీరేం చేస్తున్నారు?'

'నన్నుగురించి మీ రడిగిన మొదటి ప్రశ్నయిది.' అంటూ అతను నవ్వాడు. ఆమెకూడా నవ్వి 'సరె చెప్పండి.' అంది.

'ఒక మందులు తయారుచేసే కంపెనీలో వుంటున్నాను. కాని ఆ ఉద్యోగమూ చెయ్యాలని లేదు. ఒకచోటికి స్థిరంగా అంటిపెట్టుకుని వుండడం నా స్వభావంలో లేదనుకుంటాను. జిప్సీలని వున్నారు చూడండి వాళ్ళు వూరూరా తిరుగుతూంటారు. అటువంటి ప్రవృత్తి ఏదో నాలో వుందనుకుంటాను. ఎందుకో చెప్పలేను. ఈ దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని వుంది—బర్మాకో, సింగపూర్ కో.'

'వస్తా లెండి.' అని ఆవేశంలో అందామె. చటుక్కున విస్గపడి పోయింది. అతను తెల్లబోయి చూశాడు. ఆమె అర్థం లేకుండా గబ గబా వెళ్లి కిటికీ తలుపులు తెరిచింది. చలిగాలి కొరడా ఝుళిపించి నట్టుగా లోపలికి వచ్చి తగిలింది.

'అబ్బ! చలి! తలుపులు వేసెయ్యండి.' అన్నాడు జగన్నాథం.

'వాన చాలామట్టుకు తగ్గింది' అంటూ తలుపులు వేసి ఆమె వచ్చి కుర్చీలో కూర్చుంది.

అతను నవ్వుతూ యిలా అన్నాడు. 'ఇందాకట్నుంచీ మీరు నా ప్రశ్నకు జవాబు చెప్పకుండా దాటవేస్తున్నారు. చెప్పండి, మీరు పెళ్ళి చేసుకోరా?'

'నన్నెవరు చేసుకుంటారు?' ఆమె నీరసంగా అంది.

'ఏం. మీకేం తక్కువ?' అన్నాడతను.

ఆమె పెదవులు వణకుతున్నాయి. అతను గమనించలేదు. అతను మళ్ళీ అంటున్నాడు 'ఇంతకాలం మీరు అవివాహితులుగా ఉండటానికి ఏదైనా ప్రత్యేక కారణం ఉందంటారా! లేక మీరు అవివాహితగానే ఉండదలచారా?' అన్నాడు.

ఆమె తన ముఖాన్ని రెండు చేతులతో కప్పుకుని 'మీకు తెలీదు, మీకు తెలియదు. మీకు తెలీను కూడదు.' అంటూ గబగబా గదిలోంచి వెళ్లిపోయింది.

ఆమె వెళ్ళినవైపే నిశ్చేష్టుడై చూస్తూ వుండిపోయాడు జగన్నాథం. ఏం కోరి పెళ్ళి చేసుకుంటారని అడిగితే బావుంటుందను కున్నాడు. కాని ఆమె వింటపడదంకూడా పొరపాటేమో అని సందేహించాడు. ఏమీ తోచక కిటికీ తలుపులు తెరిచాడు. వెన్నెగా వానపడుతోంది. దట్టంగా భయంకరంగా ఉంది అంతా చీకటి. ఆకాశాన ఒక నక్షత్రంకూడా లేదు. కప్పల అరుపులుమాత్రం ఘోరంగా అసహ్యంగా వినిపిస్తున్నాయి.

తలుపులు వేసి మంచంమీద మేను వాల్చాడు. ఊరికి దూరంగా ఉన్న యీ కొంప దెయ్యాలకొంప కాదుకదా అన్న ఆలోచన అతన్ని ఒక నిమేషమాత్రం భయావహుణ్ణి చేసింది. అతనికి చనిపోయిన మిత్రుడు జ్ఞాపకం వచ్చాడు. ఎందుకంత తొందరపడి, యీ ప్రపంచాన్ని అనుభవించకుండానే చచ్చిపోయాడు? అతని ఆత్మలాంటిది యింకా ఏదైనా భూమిమీద వుండి అతృప్తంగా తిరుగుతూంటుందా? ఇంత మిన్నగా మోహంగా ఉన్న బతుకులో నిజానికి ఎవరి కెవరు! ఈ బాంధవ్యాల అనుబంధం అర్థం ఏమిటి? ఎందుకు తను అలాగ భయపడుతూ లి పరుగెత్తుకుపోయింది? ఎందుకు తాను శ్రమపడి ఆర్జించిన వెయ్యి రూపాయలూ చనిపోయే ఒక మిత్రునికి దానం చేయాలని స్వప్నంలో గాలిలో బయలుదేరి వచ్చాడు? ఏమయి పోతాడు? ఆ నిశాలికలు తనలో ఎందుకుండాలి? ప్రతి బ్రతుకునీ ఏదో రహస్యంలో చుట్టబెట్టి అగోచరమూ ఐతిహాసమూ అయిన విధి నిరంకుశంగా ఎక్కడికో తెలీని చోటికి నడిపిస్తున్నట్లు అనిపించింది అతనికి.

అతనికి గుండెలో ఏదో వెలితిగా తోచింది. తనలోని యీ అస్థిరత్వానికి అశాంతికి కారణం ఏమిటి? ఇలా వృథాగా దేశాలు తిరుగుతూ జీవితాంతం దాకా గడపవలసిందేనా? తనకో యిల్లు, తనకోసమై ఎదురుచూచే, ప్రేమించే ప్రాణి—అతడు తనలో తను నవ్వుకున్నాడు. ఎప్పటికీ తను ఒకచోట స్థిరంగా ఉండలేడు. ఎప్పుడో ఎక్కడో గాలిపటానికి అను తెగిపోయింది. ఇలాగ శూన్యంలో ఏ బాధ్యతా లేకుండా గాలికి కొట్టుకుపోతూంటేనే బావుంటుందేమో!

ఆలోచిస్తున్న అతనికి కునుకుపట్టింది. అప్పుడుకూడా అతని మనస్సు అస్పష్టంగా ఆమెకోసమే గాలిస్తోంది. ఒక గంటలో అతనికి మెలకువ వచ్చింది. గుమ్మం తలుపులు బార్లా తీసివున్నాయి. వులిక్కిపడి చూశాడు. ఆమె మళ్ళీ కనిపించలేదు. గోడమీద గడియారంలో పన్నెండు దాటింది. అతనికేమీ తోచలేదు. ఆ గదిలో ఒక్కడూ అలాగ వుండడం దుస్సహమనిపించింది. మంచం దిగి మెల్లగా అడుగులు వేసుకుంటూ ముందువాలోకి వచ్చాడు. ఒక మూలగా కొడిగట్టిన దీపం మినుకు మినుకుమంటూ వుంది. ఆ తక్కువ కాంతిలో ముందువాలోని వస్తుజాలం అస్పష్టంగా అసంబద్ధాకారాలతో కనపడుతోంది. కిటికీకి ఎదురుగా నల్లగా ఒక ఆకారం కనపడింది. ఏమిటా అని దగ్గరకు వెళ్ళేసరికి స్త్రీరూపం ప్రస్ఫుటమైంది. తను కిటికీకి ఎదురుగా కూర్చునివుంది. విడిపోయిన పొడుగాటి ఆమె కేశపాశం బుజాల్ని వీపుని పూర్తిగా కప్పేసింది. అతను దగ్గరగా వెళ్ళి 'రమా' అని పిలిచాడు. ఆమె వెనక్కు తిరిగి అతనివైపు చూసింది. దీపకాంతిలో ఆమె కన్నులు జలమయం అయి వుండడం చూశాడు. ఆమె కపోలాలమీద అశ్రుధారలు ప్రవహిస్తున్నాయి.

'ఇంకోరేంటి రమా ఏడుస్తున్నారా?' అన్నాడు జగన్నాథం వ్యథతో, సానుభూతితో. ఆమె చీర చెరగుతో కన్నీరు తుడుచుకుని లేచి నుంచుంది. అతి ప్రయత్నంమీద ఆమె ఏడుపు ఆపుకుంటున్నట్టు అతను గ్రహించాడు. ఆమె చెయ్యిపట్టుకుని 'లోపలికి రండి. ఈ చలిగాలిలో కూర్చుంటే ఉదయానికి ఏ న్యుమోనియానో కూడా రావచ్చును.' అంటూ గదిలోకి తీసుకువెళ్ళాడు. 'ఇలాగ మంచంమీద కూర్చోండి. ఈ క్షణంలో మిమ్మల్ని చూస్తే ప్రపంచంలోని బాధఅంతా మీలోనే ముద్దకట్టుకుందా అనిపిస్తోంది.' అంటూ ఆమె వద్దువద్దంటూన్నా ఆమెను మంచంమీద కూర్చోపెట్టి ఆమెకి కొంచెం దూరంగా కూర్చున్నాడు.

"ఇప్పుడెవరైనా వచ్చి మన యిద్దర్నీ చూస్తే నేను మిమ్మల్ని హింసిస్తోన్నట్టుగా వూహించుకుని నన్ను జైల్లో పడేయించాలని చూస్తారు. అవునా?" అన్నాడతను నవ్వుతూ.

ఆమె కన్నీళ్ళలోంచి నవ్వింది.

"అయితే ఇప్పుడు చెప్పండి. విజయుడెవరు?' అని అడిగాడతను. ఆమెని మాటల్లో పెట్టి, హృదయభారాన్ని వెళ్ళబోయించి నట్లయితే కొంత ఉపశమనం కలుగుతుందని అతను ఉద్దేశించాడు.

'నా బాల్యస్నేహితుడు.' అందామె.

'ఊఁ!'

'నేను చదువుకునే రోజుల్లో అతని పరిచయం కలిగింది. ఎప్పుడు చూసినా ఎంతో ధైర్యంగా, ఉత్సాహంగా వుండేవాడు. తల్లితండ్రీ లేని నన్ను చూసి జాలిపడేవాడు. ఇంట్లోనుంచి డబ్బు దొంగిలించి తీసుకొచ్చి నాకెన్నో కొనిపెట్టేవాడు.'

ఆమె కళ్లు స్మృతిపూర్వకమైన గర్వంతో మెరిశాయి.

'తర్వాత!' అన్నాడతను.

'కాని ఆ దొంగతనాలకి అతను విపరీతంగా కఠినమైన శిక్షలని అనుభవించేవాడు పాపం. అతనికి సవతితల్లి వుంది. ఆమె చాలా క్రూరురాలు. తండ్రి ఆమెకి దాసుడు. నాకోసమై అతను దెబ్బలు తినడమూ, తిండిలేక మాడడమూ సహించలేకపోయేదాన్ని. అతన్ని బతిమాలాడుకునేదాన్ని యిటువంటి పనులు చెయ్యొద్దని. అతను వినేవాడు కాదు. 'నీకోసం ఏమైనా చేస్తాను. నీకొక్క నిముషం ఆనందం కలిగించడానికి వెయ్యేళ్ళ నరకాన్నైనా అవలీలగా అనుభవించగలను.' అనేవాడు.

'స్కూలు వదలగానే ఒక నిర్ణీత స్థలంలో కలుసుకునేవాళ్లం. ఇద్దరమూ అలా తోటలలోకి పొలాలలోకి వెళ్ళేవాళ్ళం. ఆటలాడేవాళ్ళం. పాటలు పాడేవాళ్ళం. జామికాయలు కోసుకుని తింటూ గంటలు నిముషాల్లాగా గడిపేవాళ్ళం. స్వచ్ఛమైన అనంతమైన నీలాకాశంకింద పచ్చని పచ్చని మెత్తని భూమిమీద ఎన్నో స్వప్నాలు కనేవాళ్ళం. నన్నే పెళ్ళిచేసుకుంటాననేవాడు. నన్నే ప్రేమించాననేవాడు.

'చీకటిపడగానే అనాథశరణాలయానికి చిక్కుచిక్కుమంటూ వెళ్లేదాన్ని. అక్కడ వార్డెన్ పెద్దపులిలాగ నాకోసం కనిపెట్టుకుంటేది. భోజనం లేకుండా చీకటికొట్లో నన్ను తోయించి తాళం వేసేది. రాత్రింతా ఏడుస్తూ బాధతో భయంతో గడిపేదాన్ని. కాని తెల్లవారగానే, ఎప్పుడు సాయంత్రమవుతుంది, ఎప్పుడు విజయుణ్ణి కలుసుకుంటాను అని నిరీక్షిస్తూ ఉండేదాన్ని. అతనొకడే నా ఆశ, నేను బతకడానికిగల అర్థం.

'కాని మనం వూహించినట్టుగా, కోరుకున్నట్టుగా ఎక్కడేనా జరుగుతుందా చెప్పండి. రోజంతా సవ్యంగా చదునుగా వున్నట్టే వుంటుంది. కాని మలుపుతిరిగే టప్పటికి ప్రచండమైన అగాధం నోరు తెరచుకుని అప్రమత్తులైన పాంథుల్ని అమాంతం మింగివేస్తుంది. అక్కడ ఎర్రని అక్షరాలతో 'అపాయం' అని బోర్డుకూడా వుండదు. ఇంటా బయటాకూడా విజయుడికి పరిస్థితులు గంభీరమయ్యాయి. బి. ఎ. చదువుతూండగా అతనికి వివాహం చెయ్యడానికి సవతితల్లి దీక్షవహించింది. అన్నీ స్థిరపరిచింది. విజయుడు ఎదురుతిరిగాడు. బెదిరించాడు. ఒకరాత్రి సంభవించిన పెద్ద దెబ్బలాటలో యినుప కమ్మీతో సవతితల్లి తలమీద బలంగా కొట్టాడు. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా వుంది. రాత్రికిరాత్రి విజయుడు పరారీ అయిపోయాడు. తండ్రి పోలీసులకు రిపోర్టు యిచ్చాడు. అతని ఆచోకీ దొరకలేదు. మూడు నెలల అనంతరం నాకో ఉత్తరం వచ్చింది. అందులో రెండేరెండు వాక్యాలున్నాయి. తాను సైన్యంలో చేరినట్టూ, బతికి వుంటే ఎప్పుడో ఒకప్పుడు కలుసుకుంటాననీమాత్రం రాశాడు. అంతే. యుద్ధం ముగిసింది. ఎన్నో ఏళ్లు గడచిపోయాయి. కాని యీనాటివరకూ అతని జాడలేదు.'

ఆమెగొంతు క్రమక్రమంగా క్షీణమూ, గాద్గదికమూ అయిపోయింది. ఆమె కాసేపాగి మళ్ళీ యిలా చెప్పింది. 'ఓసారి చెట్టుమీద నుంచి పడినప్పుడు విజయుడికి నుదురుకణతపక్కగా గాయం తగిలింది. క్రమేణా అది మచ్చగా మారింది.' ఆమె జగన్నాథంకేసి తీక్ష్ణంగా చూసింది. 'అదిగో అక్కడ మీకు ఏదో మచ్చవుంది. మీరు విజయుడు కాదా? చెప్పండి. నిజం చెప్పండి. నన్ను మోసగించకండి. నన్ను బాధపెట్టకండి.' ఆమె ఉద్రేకంతో దీనంగా ప్రాధేయపడుతూ అడిగింది.

జగన్నాథం ఆమెని, పరిస్థితిని అర్థంచేసుకున్నాడు. శాంతంగా 'నేను నీ విజయుణ్ణికాను. రమా. అలా చిన్నపిల్లలాగ ఉద్రేకపడిపోవడం మంచిదికాదు.' అన్నాడు.

గదిగుమ్మం దగ్గర ఎవరో నడిచినట్టు చప్పుడయింది. ఇద్దరూ అటువైపు చూశారు ఎవరూ లేరు. అతను తిరిగి ఆమెని ప్రశ్నించాడు. 'అనాథాశ్రమంలో మిమ్మల్ని ఎవరు చేర్పించారు?'

'నాన్న.' అందామె.

'మీ తండ్రి నెరుగుదురా?'

'ఎరుగను.'

'తాయన వుండగా—ఆయనే స్వయంగా మిమ్మల్ని శరణాలయంలో చేర్పించవలసిన అవసరం ఏముంది?'

'అదంతా ఒక గాథ.' ఆమె బరువుగా నిట్టూర్చింది.

'అంటే...?'

'నాన్న చాలా దుఃఖజీవి, సంస్కారవాదీ, విప్లవవాదికూడా.

దిక్కు లేని కులసాలికి ఉపాధ్యాయుడిగా బంధువుగ్గానూ, సలహా దా కొన్నాళ్లు అతన్ని వదిలేరాగా నాన్న ఆ రోజుల్లో ఒక రహస్య విప్లవ సంఘంలో సభ్యుడుగా ఉండేవాడు. ఎన్నో సార్లు జైలు శిక్ష తప్పించుకుని వచ్చాడు. ఒకసారి పోలీసులకీ ఆ సంఘానికీ పోరాటం జరిగింది. అందులో నాన్న ప్రాణాలు దక్కినప్పటికీ గాయపడటం గాయపడినంగా ఒక కొంపలో రహస్యంగా చికిత్స చేసి తీసుకెళ్లాగా. కుంటివాడూ అనారోగ్యవంతుడూ అయిన తండ్రి అమ్మనూ నన్నూ పోషించలేకపోయాడు. అమ్మ దిగులుతో వ్యాధితో మరణించింది. నాన్న చేసిన త్యాగాన్ని, దేశం ఎవరూ గుర్తించలేదు కొంత సహాయమైనా చెయ్యలేదు. కర్ర సాధారంగా చేసుకొని పాటలు పాడుకొని యాచనచేసి నన్ను పోషించేవాడు. క్రమేణా నాన్నకి జీవితం మీద విరక్తి కలిగింది. బతకడమే పెద్దబరువై పోయింది.

"ఒకనాటి అర్ధరాత్రి నిద్రపోతూన్న నన్ను లేపి తనతో రమ్మన్నాడు. నాకు అప్పుడు ఏడెనిమిదేళ్ళ వయస్సు. తనతో కూడా చీకట్లో నడిపించుకు వచ్చాడు. ఎత్తైన ప్రహారీగోడలు చుట్టూ వున్న ఒక పెద్దయింటికి తీసుకు వచ్చాడు. అది అనాథ బాలికాలయం. శరణాలయాలు నిర్వహించేవాళ్ళు మా నాన్న బాగా ఎరుగుదురట. అందుకే అప్పగించాడు. ఆమె చేతికి ఉత్తరం ఇచ్చి పెద్దనాన్నగారికి నాకిమ్మన్నాడు. ఒక చేత్తో కర్రసాయాన్ని ఒక చేత్తో నా ముఖం పట్టుకుని కన్నీళ్ళతో "అమ్మడూ ఇవాళ్టి నుంచీ యీవిడే నీకు అమ్మ, నాన్న, గతిగా ఉంటుందమ్మా." అని తలమీద ముద్దు పెట్టుకుని కర్రని టకటకమని చప్పుడు చేస్తూ వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు. నేను భయంతో "నాన్నా! నాన్నా!" అని గట్టిగా అరిచాను. ఆ ఆక్రోశం చీకట్లో కలిసిపోయింది. ఉదయానికి నాన్న ఆత్మహత్య చేసుకున్నట్టు ఊరంతా చెప్పుకున్నారు' ఆమె గొంతు కంపించి పోతూంది. మంచంపట్టెని గట్టిగా నొక్కి పట్టుకుంది. ఇంకా ఇలా చెప్పుకుపోయింది.

'ఇప్పటికీ ఆనాటి చీకటివేళల హృదయవిదారకంగా ప్రతిధ్వనిస్తూన్న కేక వినిపిస్తుంటుంది నాకు. ఆశ్రమ నిర్వాహకురాలు చాలా దయాహృదయురాలు మహిళ. ఆవిడే వుండకపోతే నా బ్రతుకేలాగ అయిపోయివుండేదో కాని రెండుసంవత్సరాల అనంతరం ఆమె కూడా చనిపోయింది.'

'ఆ ఉత్తరంలో ఏముంది రాశారు మీ నాన్నగారు?' అని అడిగాడు జగన్నాథం.

'నేను జీవితసమరంలో చిత్తుగా ఓడిపోయినవాణ్ణి. అందుకే నిన్ను దిక్కులేనిదానిగా ఒంటరిదానిగా చేసి పోతున్నాను. కాని ఒక్కటిమాత్రం గుర్తించాలి. నీ తండ్రి ఎంతేసినా ఒక్క అధర్మం కానీ, ఒక విశ్వాసఘాతకం గానీ చేయలేదు. అంతేకాని నీకు మోసమైన పని చెయ్యలేదు. ఏ లోకంలో వున్నా, నీ సుఖాన్నీ, అభివృద్ధిని కాంక్షిస్తూంటాను." అని రాసి వుంది' అందామె.

దుఃఖపూరితమైన యీ గాథతో గాలి అంతా బరువెక్కినట్టనిపించింది అతనికి. ఇద్దరూ కొన్ని నిముషాలు మౌనంగా వున్నారు. అతనే మళ్ళీ ప్రశ్నించాడు. 'మరి యీ వూరు ఎలా వొచ్చావు రమా? ఈ అక్క ఎవరూ?'

ఆమె ఎంతో దైన్యంతో [illegible] చూసింది. 'చెప్పు రమా. నా దగ్గర ఏం చెప్పడానికీ నీకు సంకోచం అనవసరం. ఈ విషాదయాత్రలో నేనూ ఒక సహగామినే కదా' అన్నాడు జగన్నాథం.

'విజయ అక్క — ఆ విజయ అంటే ఎవరో — తల్లి పోయాక నాకు బతుకంతా శూన్యమైపోయింది. చాలాకాలం అన్న కోసం వెతికివున్నాను. కొన్నాళ్ళు అతను యుద్ధంలో చనిపోయాడని విన్నాను. అతన్ని తలుచుకుని నాకు ఏమన్నా దిగులుగా వుండేది. ఆశ్రమం అప్పుడు వ్యాపకాలు నేనిల్లో వుండేది. [illegible] బ్రతుకు దుర్భరమైపోయింది. అప్పుడు...' ఆగిందామె.

'అప్పుడు?'

'ఒక పెద్దమనిషి తీయనిమాటలు చెప్పి నమ్మించి నన్నీ వూరికు తీసుకు వచ్చాడు. ఇక్కడ హోటల్లో [illegible] ఉద్యోగం లేదని [illegible] అతిగాడు [illegible] మాయమయ్యాడు. కష్టాలలో ఉన్న నన్ను [illegible]. అభిమానంతో ఆదరించి [illegible] నన్ను అక్క చూసింది. అప్పట్నుంచీ యిక్కడ అక్కతో ఉంటున్నాను.'

'అక్క నీకేమీ కాదన్నమాట!'

'కాదు.'

'అయ్యో నేను వ్యక్తిని...' అని అతను ఏదో అనబోతూండగానే ఆమె చేతులతో తన ముఖాన్ని కప్పుకుని 'వద్దు నన్నేమీ అడగకండి. నన్ను చంపకండి' అని వెర్రిగా కేకలు వేసింది.

జగన్నాధం తెల్లబోయాడు. ఆమె మంచంమీద బోర్లా పడి వెక్కి వెక్కి యేడుస్తోంది. ఆమెకి ఉపశమనం బదులు తీవ్రమైన దుఃఖాన్ని కలిగించానే అని బాధపడ్డాడు జగన్నాధం. తెల్లని పక్కమీద ఆమె జుట్టు విప్పిన సెమలిపూరీలా వుంది. వేటగాడి బాణం దెబ్బతిన్న కపోతంలాగా విలవిలలాడుతోంది ఆమె. అతనికేం చెయ్యాలో తోచలేదు. ఇబ్బందిగా దిక్కులు చూశాడు. అతని మనస్సు సానుభూతితో, జాలితో నిండిపోయింది. అనుకోకుండా అతని కళ్లు రెండూ తడి అయ్యాయి.

ఎన్నాళ్ళనుంచో దాచుకున్న యీ అపరిమిత దుఃఖాన్ని పిడుగులాగ కనపడే తనవల్లనే ఒక ఆత్మానుభూతి ననుభవించి బహిర్గతం [illegible] చేసుకున్నాడు. సుకుమారంగా పుష్పంలాగా ఉన్న యీ మెత్తని బలవంతమైన వెక్కి వెక్కి [illegible] [illegible] అని ఆశ్చర్యపడ్డాడు. ఎన్ని సుఖాలూ [illegible] [illegible] మనస్సులోని ఒంటరితనం ఎంత భయంకరంగా [illegible] అతనికి తెలియవచ్చింది. అది పెద్ద పగోడాయెడారిలా వ్యాపించివుంటుంది. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] యిసుకమాత్రం అనంతంగా [illegible] వుంటుంది. ఎక్కడా [illegible] [illegible] [illegible] [illegible]. [illegible], రమలో ఇతరులకి [illegible] కూడా ఎడారి. ఆ యిసుకలో కాళ్లుమూడతూ బ్రతుకునీడ్చుకుంటూ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఒయాసిస్సులకోసం [illegible] కూడా [illegible] [illegible] ఉంటారు.

ఈ ఆలోచనతో క్షణమాత్రం అతని పర్యాంగాలూ [illegible] [illegible]. అతను నిలదొక్కుకుని, ఏడుస్తున్న రమకేసి చూశాడు. ఆమె [illegible] చెయ్యివేసి 'రమా' అని మృదువుగా పిలిచాడు. ఆమె మాట్లాడలేదు.

'రమా ఒక్కమాట చెప్పనా—' అన్నాడు మళ్లీ.

'ఏమిటో చెప్పండి.' అంది అలాగే బోర్లాపడుకుని.

'ఇక్కడకు వచ్చి నిన్ను చూసినప్పటినుండీ నాలో ఒక అశాంతి రేగింది. ఇంతవరకూ ఏ సందేహాలూ లేకుండా సులాసాగా [illegible] జీవితాన్ని గడిపేస్తున్నాను బుద్ధిపూర్వకంగా మనస్సుని ఉద్యాన్ని మొద్దుబారిపోయేట్టు చేసుకుంటున్నాను. నిన్ను చూశాక ఎన్నాళ్లనుంచో నీకోసమే వెతుకుతూన్నట్టనిపించింది. ఇప్పుడు నేను తెలుసుకున్నాను రమా. నాకు నువ్వుకావాలి.' అన్నాడు జగన్నాథం.

రమ ఏడుపు ఆపింది. లేచి కళ్లుతుడుచుకుంటూ ఆశ్చర్యంగా అతనికేసి చూసింది.

'చీకటో వెళ్ళేబాంధుడికి దీపంకన్న మరోపాటి [illegible] ఎక్కువ ధైర్యాన్నీ విశ్వాసాన్నీ యివ్వగలదు రమా. మన యిద్దరి జీవితాల్ని ఏకం చేసుకున్నట్టయితే, మనకోక ప్రశాంతి, ధ్యేయమూ కలుగుతాయని ఆశగా ఉంది. నేను నిన్ను ప్రేమిస్తున్నాను రమా.'

'నిజంగానా!' నమ్మలేని కళ్ళతో అడిగింది రమ.

'నిజం తెలిపోయిన దారాల్ని [illegible] చేర్చి ముడేట్టు కొంతేగాని జీవితాలు [illegible] [illegible] యిలాగే [illegible] [illegible] [illegible] లేకుండా వరించినాయి. నన్నునమ్ము రమా. నిన్ను పెళ్ళిచేసుకుంటాను నీకిష్టమేనా?'

'మరి బర్మా, సింగపూర్—ఎక్కడికీ వెళ్ళరా?'

'వెళ్ళను, నువ్వు నా భార్యవైతే'

ఆమె అతని కళ్ళలోని నిజాయితీనీ, నిశ్చయాన్నీ గమనించింది. ఆకాశం ఎక్కడనుంచో సంగ్రహించుకునివచ్చి ఆమె ముఖాన్ని, [illegible] ఆమె లేత నవ్వుతో నింపింది. ఆమెకళ్ళు [illegible] ప్రకాశించాయి. ఒక్కసారి విలవిలాడిగా [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. అతని [illegible], [illegible], [illegible] [illegible] [illegible]. అతని కూపింపిన [illegible] [illegible] [illegible] [illegible]!' అన్నాడు. ఆమె [illegible] [illegible] [illegible] మెరుపులా వస్తానంటూ గదిముందరి గదిలోకి వెళ్లిపోయింది.

గది దాటగానే మువలిని కంగారుగా అక్కడనుంచి వెళ్లిపోవటం చూసింది. దగ్గరవెళ్లి కోపంతో 'అమ్మా, నువ్వు చాటుగా నిల్చుని మామాటలు వింటున్నావా?' అని అడిగింది.

'లేదు పిల్లా. లేదు లేదు' తడబడుతూ అంది ముసలిది.

'నువ్వుం దగ్గర ఏం చేస్తున్నావ్ ఇంత రాత్రివేళ.'

'నిజం పిల్లా. నే నొక్కమాట వినలేదు. తాళం చెవుల కోసం వెతుక్కుంటూ వచ్చా నలాగ.' అంది ముసలిది.

'నిజమైనా రమ మువలివలుగా.' అంటూ విసురుగా యింట్లోకి వెళ్లిపోయింది రమ.

జగన్నాథం ఒక్కడూ గదిలో మంచంమీద దిండ్లో మునుగుని కూర్చుని ఆమెకోసం నిరీక్షిస్తున్నాడు. అతని మనస్సంతో [illegible] [illegible]. [illegible] ఎక్కువయింది. [illegible] [illegible] [illegible] కూడా ఎక్కువయింది. కొంతసేపటికి రమ గదిలోకి వచ్చింది. రమ కన్నుముందుగా కుంకుమరపు [illegible] సువాసన గదిలోకి వ్యాపించింది. ఆమె ముఖానికి పౌడర్, పౌడరూ ఉపయోగించింది. ఇంతాకట్టి కన్నట్టి చారలూ, బొట్టు యొక్క నీడలూ లేవు తెల్లని పట్టుచీర కట్టుకుంది. జాలు దువ్వుకుని సిగగా ముడుచుకుంది. నవ్వుతూ, సిగ్గుతో హొయిలతో రాజహంసలా వచ్చే ఆమెని చూడగానే అతని హృదయం ఆనందంతో నిండింది.

అతను లేచి ఆమెను మంచంమీద పడుకోబెట్టి పక్కనే కూర్చున్నాడు. ఆమె కళ్ళల్లోకి చూస్తూ 'నువ్వు అమాయకురాలివి రమా. ఇంక నిన్నెప్పుడూ ఏడవనివ్వను. ఏడుపు [illegible] లోకి రానివ్వను.' అన్నాడు.

ఆమె తన చేతివేళ్లు అతని చేతి వేళ్లలోంచి పోనిచ్చి 'మీరు నన్ను తప్పక పెళ్ళిచేసుకుంటారు కదూ. ఇక్కడనుంచి వెళ్లిపోతాం కదూ.' అంది.

'తప్పకుండా. ఈ వర్షం తగ్గగానే బయలుదేరి వెళ్లి అన్నీ ఏర్పాటూ చేసి ఒక వారం రోజుల్లో నిన్ను తీసుకు వెళ్లడానికి వస్తాను.'

'మీరు రాకపోతే—' భయంగా అడిగింది రమ. ఆమె కళ్లల్లో భయం సుళ్లుతిరగడం చూశాడు జగన్నాథం.

'ఎందుకు రాను రమా. నీకిటువంటి అనుమానం ఎందుకు కలగాలి?' అన్నాడు.

'అయితే వెళ్లొచ్చుగాక.' అంది ఆమె.

అతను నవ్వుతూ ఒట్టు వేశాడు. ఆమె నిట్టూర్చి కన్నులు మూసుకుంది: మనస్సులోని అగాధపు చీకటిలోనుంచి కాంతి మార్గం తెరచుకుంటూన్నట్లనిపించింది. ఎర్రని ఆమె పెదవులు వణికిపోతూ ఏదో అనుకుంటూన్నట్లు కదిలాయి. ఆమె ముఖంలో తృప్తి వెయ్యి రేకుల పద్మంలా విరిసింది.

'నువ్వు చాలా అలసిపోయావు. కొంచెం నిద్రపో రమా.' అన్నాడు జగన్నాథం.

'మీరు...?' అడిగింది రమ.

'ఇలాగే కూర్చుని ఆలోచిస్తుంటాను.'

'నాకు కాపలా కాస్తుంటారా!' అని నవ్వింది రమ కన్నులు మూసుకునే.

'అవును. ఎవరి సొత్తుని వాళ్లు భద్రంగా చూసుకోవాలి కదా!' అన్నాడు జగన్నాథం.

పెంకితనంలో వికసించడానికి ఉవ్విళ్లూరే ఎర్రని మొగ్గల్లాగ వున్నాయి ఆమె పెదవులు. జగన్నాథం వంగి పెదవుల్ని మెల్లగా మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు. రమ అతని చేతిని తీసుకుని తన గుండెమీద పెట్టుకుంది. అతని చేతిమీద తన చేయి ఉంచింది.

'ఈ చేయి నిలాగే ఉంచండి. ఇంక నాకు భయం లేదు. హాయిగా నిద్రపోతాను.' అంది రమ. అతనేవో కబుర్లు చెబుతూంటే వింటూ నిద్రలో లీనమయిపోయింది.

ఈ విచిత్ర సంఘటన గూర్చి, తన హఠాన్నిర్ణయాన్ని గూర్చి యింకా విస్మయంగా ఆలోచిస్తున్నాడు జగన్నాథం. అతని చెయ్యి ఆమె గుండెలమీదనే వుంది. ఆ చేతిమీద ఆమె చెయ్యి వుంది. అలాగ ఎంతసేపు కూర్చుని ఆలోచించాడో అతనికే తెలియదు. గది గుమ్మం దగ్గర ఎవరో తచ్చాడుతూన్నట్లుగా అనిపించి నిదానించి చూశాడు. ముసలిది! సైగ చేస్తోంది. రమ్మని చేయి ఊపుతోంది. తనకి నిద్రాభంగం కాకుండా మెల్లగా తన చేయి విడిపించుకుని చప్పుడు కాకుండా గది దాటి వెళ్లాడు.

'ఎందుకవ్వా పిలిచావు?' అన్నాడు. ముసలిది అతన్ని మండువాలో మూలకు తీసుకు వెళ్లింది.

'అమ్మాయి బాగా నచ్చిందా బాబూ?' అంది.

'నచ్చింది' అన్నాడు జగన్నాథం నవ్వుతూ.

ముసలిదాని కళ్లు కుత్సితపు వూహతో సన్నగా మెరుస్తున్నాయి. వెకిలిగా నవ్వి 'మారాజులు బాబూ. గొప్ప ప్రభువులు.' అంది.

జగన్నాథం రమ లేస్తుందేమోనని 'త్వరగా చెప్పు అవ్వా!' అన్నాడు. ఆమె నమ్ముకున్న హస్తాన్ని ఆమె గుండెలనుండి తీయడం కూడా ఏదో ద్రోహంలాగా అనిపిస్తోంది అతనికి.

'నువ్వే కాదు బాబూ ఏ అయ్య చూసినా నచ్చిందన్నవాడే కాని వేరే మాట పలికినవాడు లేడు. ఒక రాత్రికి రెండొందలు, మూడొందలు యిచ్చిన మారాజులే అందరూ. అందరిలాంటిది కాదు బాబూ నా పిల్ల. వజ్రం, వైదూర్యం. దాని వొళ్లూ దాని రుచీ మీలాంటి ప్రభువులకి తెలుస్తుంది. అందుకే అయిన వాళ్లే కానివాళ్లే గుమ్మం ఎక్కనివ్వను. ఎంచుకోడంలో దానికున్న తెలివి గొప్పది బాబూ. మనసు కాకపోతే ఎంత గొప్పవాడైనా పొమ్మంటుంది.' అంది ముసలిది.

'ఇంతకీ నువ్వు చెప్పేదేమిటి?' అన్నాడు జగన్నాథం విసుగ్గా.

'మరేం లేదు బాబూ. నీకెన్నాళ్లు ఇష్టమైతే అన్నాళ్లూ అనుభవించు. నువ్వు లోటుచేస్తావా బాబూ మారాజు బిడ్డవి. ఒక రాత్రికి రెండొందలు తక్కువ కాకుండా యిస్తావు. నాకు తెలుసును. ఏదీ నీ మాటే చాలు బాబూ, నీలోతు తెలుసుకోడానికి. ఏదో లేనివాళ్లం. మీలాంటివాళ్లు దయదలిస్తే నాలుగు రోజులు మీ పేరు చెప్పుకుతింటాం.'

జగన్నాథానికి ఆ మాటా యీ తీరూ అసహ్యం అనిపించింది. 'ఇదుగో అవ్వా. రమని నేను పెళ్లి చేసుకోబోతున్నాను.' అన్నాడు.

ముసలిది ఫక్కున నవ్వింది. ఆ నవ్వు కొన్ని వందల కప్పల్ని బుట్టలో చుట్టపెట్టి ఊపిరాడకుండా నొక్కుతూంటే వచ్చిన ధ్వనిలాగ వుంది.

'మీకు పెళ్లేమిటి బాబూ!' అంది.

'చూడవ్వా, రమ చాలా కష్టాలు పడింది. రమ చింతతో కృశించిపోతోంది. రమని నేను ప్రేమించాను. పెళ్లి చేసుకుంటానని వాగ్దానమిచ్చాను.' అన్నాడు జగన్నాథం.

'వెర్రోడా!' అంటూ మళ్లీ విరగబడి నవ్వింది ముసలిది.

'ఏం?' అర్థంకాలేదామెనవ్వు జగన్నాథానికి.

'నువ్వుకూడా నమ్మేశావా బాబూ. అదంతా నటన బాబూ. నటన. ఎప్పుడూ ప్రతివాళ్లదగ్గరా యిలాగే కల్పించి చెప్తుంది. వాళ్లు జాలేసి యింకో వంద ఎక్కువిచ్చేరని. నీ సుఖం తక్కువ. లేతమనిషివి. ఇట్టే నమ్మేశావ్.' అంది ముసలిది అతన్ని కనిపెడుతూ.

జగన్నాథానికి కోపం వచ్చింది; సంశయమూ కలిగింది.

'రమ మోసం చెయ్యదు.' అన్నాడు సందేహంగా.

'తాను దిక్కులేనిదానివని చెప్పిందికదూ. నువ్వు తన చిన్నప్పుడు ప్రేమించిన బుల్లోడివిలా ఉన్నావందికదూ. తండ్రి ఉరిపోసుకు చచ్చిపోయాడంది కదూ. వెక్కి వెక్కి ఏడ్చింది కదూ.' గబగబా అడిగింది ముసలిది, జగన్నాథం స్తంభించిపోయాడు.

'అంతా నటనే బాబూ నటన. ఇలాంటి తప్పుడువేషాలెయ్యద్దని ఎన్నోసార్లు చెప్పాను. వినదు కదా బాబూ. నా కిలాంటి అబద్ధాలూ వేషాలూ నచ్చవు బాబూ. మనమూలాలు మనకి చాలక

అటువంటి మాటలు చెప్పారు. ఎప్పటికీ నా ప్రమాదం అని చెప్పాను. ఇదిగో ధర్మప్రభువు కాబట్టి నీతో చెప్పాను. ఎక్కడా అనకు బాబూ. మా కూడు పోతుంది.' అంది ముసలిది, ఉత్సాహంగా.

జగన్నాథానికి నోట్లో ఏదో అడ్డుపడి పుట్టినట్లయింది. వెగటుగా అసహ్యంగా అనిపించింది. కోపంతో అతని కళ్లు జ్వలించాయి. 'అయితే ఈ రోజు రాత్రి మీరు పిలిచి ఉండమన్నందుకు డబ్బివ్వాలి. అంతేనా.' అన్నాడు.

'అంతే బాబూ. ఓరి మ్లేచ్ఛుని ఇంటికే వాళ్లం. మా కింకం కావాలి బాబూ. ఇందాకా నా దగ్గరకొచ్చి 'ఇబ్బు మాట మన్నాడు నాకు సిగ్గేస్తుంది' అని మరీ మరీ చెప్పింది. 'అప్పుడే బజారా అయినా ... తీసుకో అన్నా' అని పీక్కు తింది. 'మా రాజా అన్యాయం చెయ్యడు పిల్లా వుత్తినంగానూ నవ్వా' అని కూకలేశాను బాబూ' అంది ముసలిది వినయంగా.

'సరే అయితే' అన్నాడు జగన్నాథం. గబగబా గదిలోకి వెళ్ళాడు. బయటకు వస్తోంటే అగ్నిపర్వతంలా వుంది, అతని మనస్సు. మంచం మీద విశ్రాంతిగా పడుకున్న రమ ... రీతిమైన ... లాగా కనపడింది. మెత్త పిసికి చంపేయ్యాలన్నంత కోపంతో ... అప్రయత్నంగా అతని చేతుల కండరాలు ఉబ్బి ... పెట్టిన ...లాగ బిగుసుకుపోయాయి. పళ్ళు కొరికాడు. ఇంతలో మళ్ళీ ఏమనుకున్నాడో ఏమో ...

పళ్ళుతీసి మంచం మీదకు విసిరాడు. ... చేత్తో పట్టుకుని పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ సందులోకి వచ్చాడు. చీకటి. వర్షం కురుస్తూనే వుంది. 'వెళ్ళిపోతున్నావా బాబూ.' అంది ముసలిది. సమాధానం చెప్పకుండా ... దిగి సందు దాటి నడిచి ... చీకట్లోకి వెళ్లిపోయాడు. ముసలిది ... గా, ... గా ధ్వనించింది.

రమకి మెలకువ వచ్చేటప్పటికి ... దాటింది. చీకటి పలచబడుతోంది. ... కాంతి ... కనిపించింది రమకి. ఆమె కళ్లు తెరు... చిరునవ్వు నవ్వింది. ... ఆకాశం ... ఆమెలో ఏకాంత... తెల్లని కిరణాలు ప్రసరించాయి.

బద్ధకంగా ఒళ్ళువిరిచి పక్కకు చూసింది రమ. అక్కడ జగన్నాథం లేడు. లేచి ... గది అంతా చూసింది.

జగన్నాథం ఏ కోశానా కనపడలేదు. కంగారుగా మంచం దిగి మండువాలోకి వచ్చింది. ... ముసలిది ... తో 'అయ్యగారు ఎక్కడ?' అని అడిగింది.

'ఇంటికెళ్ళారు ...'

రమకి ఒంటి అరికాలువరకి అయింది. 'ఉహూఁ వెళ్లాడు. నాతో చెప్పకుండా వెళ్లాడు.' అని ఉద్రేకంతో అంది. ముసలిది మాట్లాడలేదు.

'ఎక్కడికి వెళ్ళాడు?' అంది రమ.

'ఏమో నాకేం తెలుసు. పెట్టె సర్దుకుపోయాడు.' అంది ముసలిది.

'ఎందుకు వెళ్లనిచ్చావ్ అవ్వా? నేను లేచేవరకైనా ఉండలేకపోయావా?' అంది ఏడుపు నాపుకుంటూ రమ.

'ఏరిసేటి ఆడంగాయి పిల్లా నేనంత తెలివితక్కువదాన్ననుకున్నావా? అదిగో చూసుకో నీ మంచంమీద పర్సు వదిలేసి మరీ వెళ్ళాడు.'

'డబ్బా!'

'అవును.'

రమకి ఆశ్చర్యం కలిగింది. తీవ్రంగా 'నువ్వు మావయ్యని చెప్పావా?' అంది

'ఇంకో ఐజాయించి చెప్పాను. నాకేం భయమా సిగ్గా. నాలుగురాళ్ళు రాలేచోట వెంటబడుతూ ముందెందుకు నా చేతకాదుపిల్లా.' అంది గర్వంగా ముసలిది.

పెదవులునొక్కిపట్టి 'ఏం చెప్పావు ఆయనతో?' అంది రమ.

'పెద్దింటివాళ్లవాడు. నువ్వు ప్రేమించావని నిన్నే పెళ్లి చేసుకుంటానని అన్నాడు. మరి నాకేంకావాలు పిల్లా. నాకు మాత్రం ఎవరున్నారు పిల్లా నువ్వుతప్ప. వాణ్ణి తీసుకుని దగ్గరగా పోదామని చూస్తున్నావా? నీ ఆటలు కాను సాగనిస్తానుటే పిల్లా. ముసలిదాన్ని దిక్కులేక దీనినీకేం? చెప్పాల్సింది చెప్పింది మసిచేసిపోయి మాయ చేస్తావా?' అంది ముసల్ది చేతులు ఊపుతూ.

'ఏంచెప్పావ్?' అంది రమ.

'నీదంతా నటన అని చెప్పాను. నువ్వు ప్రతివాడిదగ్గరా యిలాగే వేషం వేస్తుందన్నాను. అంతదాంతో వాడిపోయింది అబ్బాయి మొహం.' అంది ముసలిది కసి కసిగా నవ్వుతూ.

రమకి కాళ్లకింద భూమి బద్దలయిపోతూన్నట్లు అనిపించింది. ఆమెకి దేవుడిమీదా మనిషిమీదా విశ్వాసం ఒక్కసారిగా తుడిచి పెట్టుకుపోయినట్లుంది. కళ్లు తిరిగి పడిపోతూన్న ఆమె గోడ పట్టుకుని నిలబడింది.

ముసలిది అనునయంగా, 'మగవాళ్ళమాటలు నమ్మి చెడిపోకు పిల్లా. అప్పుడు నేను నిన్నాగకపోతే నీగతి ఏమయ్యేది, ఎక్కడికీ కూడా పనికొచ్చేదానివి కావు. ఈ వయస్సులో నాలుగురాళ్లు కూడబెట్టక పోతే యింకెప్పుడే పిల్లా. పోయిమాసుకో. నీ మంచంమీదకి పర్సు గిరవాటేసిపోయాడు. ఎంత సొమ్ముందో చూడు.' అంది.

'నువ్వే తీసుకో. దొంగముండా. పిశాచంముండా.' అంటూ రమ ఉద్రేకంతో ముసలిదానిమీద పడి దబాదబా తలమీదా వొంటిమీదా మొత్తేసింది. ముసలిది తప్పించుకుని పారిపోయింది. 'నా కొడుకుని నువ్వే చంపావ్. నా బతుకుని నాశనం చేశావ్.' అని బిగ్గరగా అరుస్తూ అక్కడున్న ముక్కాలిపీటని ముసలిదానిమీదకి విసిరింది 'అబ్బా' అని ముసలిది నిలువునా అక్కడే కూలబడిపోయింది. ఆమె తలమీదనుండి నెత్తురు ప్రవాహంలా కారుతోంది. బలమైన దెబ్బతో ముసలిది స్పృహతప్పిపడిపోయింది. రమ తిన్నగా గది లోకి వెళ్లింది. మంచంమీద పర్సుని తీసి చూసింది. ఒక అరడజను నోట్లు మిగిలున్నాయి. ఒక అరలో జగన్నాథం ఫోటోవుంది. ఆ పర్సు పట్టుకుని పిచ్చిదానిలాగ అలాగే నిల్చునిపోయింది. ఆమె చేతులు వణుకుతున్నాయి. కనుకొలకుల అశ్రువులు ఏకధారగా ప్రవహిస్తున్నాయి. జీవితంలో మొదటిసారిగా నిర్ధారించిన దైవంలాగ నిలబడిన ఆమెకు పరిపరిజ్ఞానం కలిగింది. ఒక్కసారిగా పరుగెత్తుకుని వీధిలోకి వచ్చింది. చేత్తో పర్సుని గట్టిగా పట్టుకుంది. మెట్లుదిగి వేగంగా నడిచి రోడ్డుమీదకి వచ్చింది. వర్షం సన్నగా పడుతోంది. ఆమె పరుగు సాగించింది. ముందుకుపోతున్న కొద్దీ వడగళ్ళు చిందుతున్నాయి. ఆమె గోతుల్ని గుంటల్ని చూడలేదు. గోతులలో కాలుపడి కిందపడుతోంది. మళ్లీ లేచి, పరుగెత్తుతోంది. బట్టలన్నీ బురదతో దట్టంగా అసహ్యంగా తయారయాయి. ఆమెముఖాన కూడా బురద చిమ్మింది. జుట్టు ముడివీడిపోయింది వానకి వొళ్లంతా తడిసిపోయింది. బట్టల చివరలనుంచి నీళ్ళు కారుతున్నాయి

తూర్పున వెలుతురు వచ్చేస్తోంది. తూర్పున మబ్బులు కొంచెం కొంచెం తెల్లబడుతున్నాయి. ఆమె పరుగు వేగం హెచ్చించింది. ఆమె రొప్పుతోంది. ఆయాసపడుతోంది. కనుచూపు మేరలో స్టేషన్ కనపడుతోంది. స్టేషన్‌కి రైలు వచ్చేసింది. ఇక్కడినుంచి కొంచెం ఉపయోగించి ఒక్కపరుగులో స్టేషన్ చేరింది. జనం గుంపులు గుంపులుగా దిగుతున్నారు. గేటుదగ్గర జనం క్రిక్కిరిసి ఉన్నారు. ఆ క్యూని తోసుకుని లోపలికిపోయింది. చెయ్యి అడ్డంగా 'టికెట్' అంటూన్న టికెట్ కలెక్టర్ని కూడా బురదచేతులతో తోసి వేసింది. ప్లాట్‌ఫారంమీదకు వచ్చింది. విడిపోయిన జుట్టుతో వొళ్ళంతా మొహమంతా బురదతో గుర్తుపట్టరానంతగా, వింతగా చూస్తున్నారు జనం. ఆమె ఒక్కొక్క రైలుపెట్టె ఆత్రంగా వెతుకుతోంది. 'బాబుగారూ' అని అరుస్తోంది. పెట్టెలలోని ప్రయాణికులు అర్థంకాక 'ఏందిటి ఏందిటి' అంటున్నారు. ఆఖరుపెట్టెలో కిటికీ దగ్గర చెంగుచాటంలో ఉన్న జగన్నాథాన్ని చూసింది రమ. రైలు కూత వేసింది. గార్డు విజిలు వేశాడు.

'బాబుగారూ యిదిగో మీ పర్సు' అంటూ పెట్టెలోకి పర్సుని విసిరింది రమ. జగన్నాథం రమని పోల్చుకోలేక పోయాడు మొదట. ఇంతలో రైలు కదలింది. రైలుతోపాటు ఆమెకూడా పరుగెత్తుతూ 'నేను రమని నేను రమని... మళ్లీమా... మీ...' అయాసంతో యింక మాట్లాడలేక పోయింది రమ. చిరుమడతలో కాలు చిక్కుకుంది. ఒక్కసారిగా ముందుకు తూలిపడింది. జగన్నాథం తొంగి చూసి వెళ్లిపోయే రైలుకిటికీలోంచి ప్లాటుఫారంమీదకి చూశాడు. నేలను కరుచుకుని, బురదతో నిండిన బట్టలతో విడిపోయిన జుట్టుతో పడివున్న దీనమైన స్త్రీ మూర్తి ప్లాటుఫారం మీద మిగిలిన జనం వింతగా చూస్తున్నారు. అతని మొహం బాధతో నల్లబడింది. రైలు అప్పటికే చాలాదూరం వెళ్లిపోయింది. జగన్నాథం కిందకి వంగి పర్సు తీసి చూశాడు. పర్సులో డబ్బంతా ఎలా పెట్టినది అలాగేవుంది. కాని ఫోటో మాత్రం లేదు.

అరకులోయభాష: ఆంధ్రంతో సంబంధం

శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి

విశాఖపట్టణానికి వాయవ్యంగా డెబ్భై మైళ్ళ దూరంలో అరకు లోయ ఉంది. ఆ చుట్టుపక్కల కొండల్లో, దూరదూరంగా ఇళ్ళు కట్టుకొని నివసించే ఆదివాసి జాతులెన్నో ఉన్నాయి. బగత, కొండ మొలిగ, పైండి, డోంబు, వాల్మీకి, మూకదొర, కొండదొర, సామంతు — ఇక్కడ కన్పించే ప్రధానమైన కొండ తెగలు. వీటన్నిట్లోనూ పెద్దకులం బగత. 'బగత' భక్త శబ్దభవం. వీళ్ళు, కొట్యాలు, మూకదొరలు, గోమాంసం తినకపోవటంవల్ల మిగిలిన కొండతెగలకన్నా తాము గొప్పవాళ్ళని చెప్పుకుంటారు. కొండదొరలు, సామంతులు తప్ప మిగిలిన తెగలకు ప్రత్యేకమైన భాషలేదు. వాళ్ళ మాతృభాష ఒకరకం ఒడ్డభాషా ప్రభావం కొద్దిగా ఉన్న తెలుగు. అక్కడి అన్ని తెగలవారూ మాట్లాడతారు. కొండదొరలకు, సామంతులకు స్వతంత్రభాష లున్నాయి. సామంతులు తమ్మనివాళ్ళు 'కువి-కువిజి' (బహువచనం) అని పిలుచుకుంటారు. వీళ్ళనే ఒరిస్సా ప్రాంతంలో 'ఖోండ్ పురోజలు, కోంధులు' అని కూడా అంటారు. కాని కోంధులనే పేరు వాళ్ళు సహించరు. ఏ కారణంవల్లనో అది ప్రస్తుతం నిందార్థకమయింది. సామంతు కుల పెద్దను 'సామంత్' అంటారు. ఇది సామంత శబ్దభవం. వీళ్ళు మాట్లాడేది 'కుఇ' లేక 'ఖోండ్' అనే పేరుగల ద్రావిడభాష.

కొండదొరల మొదటిపేరు అసలు అదికాదు. వాళ్ళని వాళ్ళు 'కూబి' లేక 'కూబిర్' (బహువచనం) అని పిలుచుకుంటారు. 'కొండదొర' అన్నది తెలుగువాళ్ళు ఇచ్చిన పేరని చెప్పొచ్చు. వీరిభాషను 'కూబి భాష' అనిగాని, 'కొండభాష' అనిగాని అనవచ్చు. సామాన్యంగా వీరు బగత కొట్య, మూకదొరలకన్నా తక్కువ; మిగిలిన తెగలకన్నా ఎక్కువ. వీళ్ళనే కొండ కాపులు, కొండ పాండవ (?)లు, పాండవకులులు అని కూడా కొన్ని ప్రాంతాల్లో అంటారు. వీళ్ళు మాట్లాడే 'కూబి' భాష, సామంతులు లేక ఖోండ్ పురోజలు మాట్లాడే 'కువి' భాష. ఒరిస్సా గంజాం జిల్లాలో 'ఖోండ్'లు సమూహాలు కొండ తెగ మాట్లాడే 'కూయి' భాష, వీటన్నిటికి సన్నిహిత సంబంధం ఉంది. 'కూ' లేక 'కూ' అంటే పర్వతం, 'కూ—' అంటే పర్వతవాసి. సంధిలో వచ్చిన 'బ'కారంవల్ల 'కూబి' శబ్దాలు. ప్రాచీనభాషా సాదృశ్యంవల్ల 'వ'కారం 'బ'కారంగా మారి 'కూబి' శబ్దం, ఏర్పడాయి. బహువచనాన్ని గుర్తించే రెండు శబ్దాల ప్రాంతాల ఉచ్చారణలు ఒకే భాషకు సంబంధించినవిగా ఉండి ఉంటాయి. ఆ మూలభాష ప్రాచీన ద్రావిడభాషాశాఖలో ఒకటి.

ఒకశతాబ్ది కిందట కాల్డ్వెల్ రాసిన ద్రావిడభాషా వ్యాకరణంలో ద్రావిడభాషలు పన్నెండని ప్రతిపాదించాడు. కాని ఈమధ్య ఏళ్ళలో జరిగిన పరిశోధనల ఫలితంగా ...

ద్రావిడభాషలు మొత్తం పన్నెండు ఇరవైనాలుగు. వాటిని మూడు ప్రాంతీయ వర్గాలుగా విభజించవచ్చు:

1. దక్షిణ ద్రావిడభాషలు (9): తమిళం, మలయాళం, తెలుగు, కన్నడం, తుళు, కొడగు, బడగ, తోడ, కోట;
2. మధ్య ద్రావిడ భాషలు (9): కూయి, కువి, కూబి (కొండ), గోండి, పర్జి, ఒల్లారి, గదబ, కోలామి, నాయకి;
3. ఉత్తర ద్రావిడభాషలు (3): కురుఖ్, మాల్తో, బ్రాహుయీ.

ఇవిగాక ఇంకా గుర్తుపట్టని ఎన్నో ఉండవచ్చు. కొండ (కూ)భాష ప్రత్యేక భాషగా ఇటీవలనే గుర్తించబడింది. 1961-వ సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం ఈ భాష మాట్లాడేవారి సంఖ్య 14,082. అరకులోయ ప్రాంతంలో 900 దాకా కొండదొరల ఇళ్ళున్నాయి. ఇంతకీ సరియైన సంఖ్యను లెక్కించినా, ఆంధ్రప్రాంతంలో వీళ్ళ జనాభా 8000 మిగిలిన పదివేలమందిలోపు ఇక్కడి ఏజెన్సీ ప్రాంతంలోనూ, ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలోనూ ఉండవచ్చు. ఈ భాషా ప్రధాన లక్షణాలను సంగ్రహంగా ప్రదర్శించి, తెలుగుతోనూ, మిగిలిన ముఖ్య ద్రావిడభాషలతోనూ పోల్చి చూపటమే ఈ వ్యాసం ఉద్దేశం.

వర్ణాలు : చరిత్ర

కొండ లేక కూబి భాషలోని వర్ణాలను ఈ కింది పట్టికలో చూపించవచ్చు:

స్పర్శాలు: ', క, గ, ట, డ, త, ద, ప, బ
శిథిల స్పర్శం: డ
అనునాసికాలు: ఙ ణ న మ
ఊష్మాలు: హ ... స ...
రేఫలు, లేక కంపితాలు: ర ఱ, ఱ
పార్శ్వికం: ల
అచ్చులు: అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఒ, ఓ.

హల్వర్ణాల్లో ' క ట త ప స హ లు శ్వాసములు లేక శ్వాస నాదాలు (Voiceless); గ జ డ ద బ ఙ ణ న మ ర ఱ ల వ య లు నాదములు లేక నాదవంతాలు (Voiced).

ఈ భాషకు విలక్షణమైన వర్ణాల్లో (') ఒకటి. దీన్ని ఇంగ్లీషులో 'Glottal Stop' అంటారు. నాదతంత్రులతో స్థానకరణాలుగా జరిగే వాయు ప్రతిరోధ స్ఫోటనంవల్ల ఈ ధ్వని ఏర్పడుతుంది. తెలుగువాళ్లు 'అ-అ, ఆ-ఆ, ఉ-ఊ' అని ఆశ్చర్యాలు ...

లేక వాయు [illegible] ధ్వని [illegible]. కొండభాషలో ఒది అన్న [illegible] ధ్వని కొలట్టే ప్రత్యేక వర్ణంగా గ్రహించాలి. రవర్ణం తెలుగులోని వానికన్నా [illegible] ఈ వర్ణం [illegible]. అర్ధం తెలుగులో ద్విగుణీకృతమైన రకారంలాగా (గొర్రె, బర్రె - శబ్దాలలో లాగా) అభినయించాలి. దీనికి సరియైన వ్యాకరణం [illegible]; వంటి [illegible] రెండుకుర్చులతో రాసినా, [illegible] ఒకేస్వ కిరుదుగా భావించాలి. జవర్ణం తెలుగులోని "జా" గా కాక, ఆంగ్లంలో 'Zoo, Zero' మొదలైన శబ్దాల్లోని 'Z' లాగా ఉంటుంది. వ, [illegible]-లు క్రమంగా [illegible] [illegible]. మిగిలిన వర్ణాల ఉచ్చారణ చాలావరకు తెలుగులోలాగానే ఉంటుంది. ఈ భాషలోని [illegible] వర్ణం మరియు తెలుగులో ప్రత్యేక వర్ణత్వం లేకుండా అచ్చులమధ్య 'కడ్డ, మడ్డి' మొదలైనచోట్ల ఉచ్చరించే డకారంలాగా ఉంటుంది. హిందీలోని 'పూడీ, గాడీ' మొదలైనచోట్ల ఉన్నది ఈ [illegible] డకారమే. కాని తెలుగులోలాగా గాక కొండభాషలో డ, డ-లు ప్రత్యేక వర్ణాలు, ఉదా: కడ = [illegible]) కడ; [illegible] [illegible], కడ్డ

కొండభాషలో మూర్ధన్యాలు [illegible] విస్తృతంగా కనిపిస్తాయి. అరకులోయలో ఉన్న 'కొండ' వ్యవహర్తలు [illegible] [illegible] [illegible] కొండ [illegible] వాళ్ల వ్యవహారం కొంత [illegible]గా ఉంటుంది. ఈ భాషలో [illegible]లోని రెండో అచ్చు [illegible] ఉంటుంది. పదం మొదటిఅచ్చు హ్రస్వమైనప్పుడు, రెండో అచ్చు [illegible] ఈ [illegible] మరింత స్పష్టంగా తెలుస్తుంది. [illegible] రెండోఅచ్చు మొదటిఅచ్చు [illegible] [illegible] [illegible]గానూ, దీర్ఘ గానూ వినిపిస్తుంది. ఉదా: [illegible] = [illegible]; [illegible] = పాము; [illegible] = [illegible]. అనేపదాలు అరకులోయ ప్రాంతంలో [illegible], [illegible], [illegible]-అని వినిపిస్తాయి. [illegible] [illegible] రూపాలు అరకు లోయకు పడమటి [illegible] ఉన్న 'హాన్ప' అనే పరిసర [illegible] గ్రామంలో [illegible], [illegible] [illegible]-అని ఉచ్చరిస్తారు. వీటికి [illegible] తెలుగురూపాలు ప్రాచీనభాషలోని [illegible] [illegible], [illegible] (=[illegible]) అన్నవి [illegible] పూర్వపు తెలుగుశాసనాల్లో [illegible] [illegible] 'వాన్ను మూన్ను' అనే శబ్దాలు, క్రీ. శ. 9 వ శతాబ్దినాటికే 'వాణ్ణు, మూణ్ణు' గా మారి, ఆదికావ్య కాలంనాటికే 'వాఁడు, మూఁడు' [(= [illegible] గా] రూపొంది, ఆ తరువాత [illegible] 'వాడు, మూడు'-లుగా ఏర్పడ్డాయి. కాని కొండభాషలో ఇప్పటికీ మన ప్రాచీన [illegible] దగ్గరైన 'న్న' వర్ణ [illegible] రూపాల ఉచ్చారణలో ఉన్నాయి. [illegible] ప్రాచీనతమిళం లోనూ, ప్రాచీనాంధ్రంలోనూ మాత్రమే ఈ వర్ణసంయోజనం కని పిస్తుంది. (కొం.=కొండ; త.=తమిళం; మ.=మలయాళం; క.=కన్నడం; తె.=తెలుగు; ప్రా.=ప్రాచీన.) ఉదా:—

కొం. [illegible]; త. [illegible]; తె. [illegible]; క. [illegible].

కొం. విన్ను; తె. [illegible].

కొం. [illegible]; త. [illegible]; ప్రా. తె. [illegible], [illegible].

కొం. పన్ని; ప్రా. త. పన్ని; తె. పని; క. పని [illegible].

కొం. మూన్ని; త. మూన్ను; ప్రా. తె. మూన్ను మూణ్ణు, మూఁడు; తె. మూడు; క. మూఱు (కన్నడరూపంలో [illegible] [illegible] అనువాసికం లోపించటం సహజం.)

కొం. [illegible]; ప్రా. తె. [illegible] [illegible] [illegible]; తె. [illegible].

తెలుగులోనూ మిగిలిన ద్రావిడభాషల్లోనూ [illegible] [illegible] ర. ఱ-ల భేదం ఇంకా విల్లి ఉచ్చారణలో ఉంది. [illegible] [illegible] ([illegible] తెలుగులో ప్రవాహార్థకమైన '[illegible]' ఇది [illegible] శబ్దం; ప్రా. త. [illegible]; క. [illegible]); [illegible] = [illegible]; [illegible] [illegible]. [illegible] (ప్రా. తె. [illegible], [illegible]); [illegible] = [illegible] (ప్రా. తె [illegible] [illegible]; త. క. [illegible]); [illegible] = [illegible] (ప్రా. తె [illegible] [illegible]); [illegible] = (ప్రా. తె. [illegible]); [illegible] = [illegible] (ప్రా. తె [illegible], [illegible]); [illegible] = [illegible] (ప్రా. తె. [illegible]).

తమిళ కన్నడాంధ్రాలలో 'ఱ' కారంతో కనిపించని శబ్దాలు కూడా, ఈ భాషలో కొన్ని [illegible] ఉన్నాయి ఉదా: [illegible] [illegible]; [illegible] = [illegible]; [illegible] = [illegible]. ఈ [illegible] [illegible] [illegible] [illegible] కనిపిస్తుంది, ఉదా: [illegible] = ([illegible]) [illegible]; [illegible] = [illegible].

ప్రాచీన ద్రావిడంలో ద్విగుణీకృత [illegible] వర్ణం (=[illegible]) ఈ భాషలో '[illegible]' గా మారిపోయింది. ఉదా: కొం [illegible]; [illegible]. [illegible]; తె. [illegible] (ఈ మాటలో తెలుగు-కొండ రూపాలకు పూర్వస్థితిలో [illegible] అనే రూపం ఉండేకుండాలి)

ప్రాచీనద్రావిడ 'ఴ' వర్ణం తమిళ మలయాళాల్లో కొన్ని మాండలికాల్లో ఈనాటికీ ఉచ్చారణలో ఉంది. అది తెలుగులో క్రీ. శ. 7, 8 శతాబ్దులకే భిన్నపరిసరాల్లో డ, ర-లు గాను. కన్నడంలో ళ, ర-లు గాను మారిపోయింది. ఈ వర్ణం కొండభాషలో అంతటా '[illegible]' ([illegible] [illegible]కారం) వర్ణంగా మారింది. ఉదా: కొం. ఏడు; త. ఏఴు; ప్రా. తె. ఏడు, తె ఏడు (=7), క. [illegible]; కొం [illegible]. త. [illegible] తె. [illegible]; కొం [illegible]; త. [illegible] తె [illegible], క. [illegible]; కొం. [illegible]-([illegible]) త. [illegible], ప్రా. తె. [illegible], తె. [illegible].

ప్రాచీన ద్రావిడ [illegible] వర్ణం కొండభాషలో అరకులోయ మాండలికంలో లవర్ణంగానూ, దానికి పశ్చిమోత్తర మాండలికాలలో [illegible] వర్ణంగానూ, మారుతుంది. ఇది తమిళకన్నడాలలో [illegible] [illegible]; తెలుగులో క్రీ. శ. 8-వ శతాబ్దినాటికే లవర్ణంగా మారి పోయింది, ఉదా: కొం. [illegible], [illegible] (=[illegible]): త. [illegible] తె. [illegible], క. [illegible]; కొం. [illegible], [illegible] త. [illegible], తె. [illegible], [illegible].

తెలుగులో న వర్ణంగా మారిన ప్రాచీనద్రావిడ [illegible] వర్ణం ఈ భాషలో తమిళ కన్నడాల్లోలాగా ఇంకా నిలిచిఉంది. ఉదా: కొం [illegible]; త. [illegible], ప్రా. తె [illegible], తె. పని; కొం. [illegible], [illegible]: త [illegible]. ప్రా. తె. [illegible] (=[illegible], [illegible]గా), తె. [illegible] [illegible], క. [illegible], [illegible]

ఈ భాషలోని '[illegible]' వర్ణం ప్రాచీనద్రావిడ '[illegible]' వర్ణ సంయోజనంవల్ల ఏర్పడ్డది. ఉదా: కొం. [illegible] = [illegible] ప్రా. తె. [illegible], [illegible], [illegible], [illegible]; త. [illegible]; క. [illegible], [illegible]. /[illegible]/ వర్ణం ప్రాచీన '[illegible]' [illegible] [illegible] ప్రాచీనాంధ్రంలో [illegible] [illegible] [illegible] వర్ణం [illegible] భాషలో క్రమంగా [illegible] వర్ణంతో కలిసిపోయింది, ఉదా: [illegible],

దిగు > దిగ్గు, దిగు; దాగు > దాగు; దగలు > దగ్గలు, మొ॥. ఇప్ప టికీ కొండభాషలో దిగ్ (=దిగు), డెక్ (=దించు); దాక్ (=దాగు), దప్ (=దాచు); పెగ్గు(=పెగ్గర), అనే ఉచ్చారణలు వినిపిస్తాయి. పై నిరూపణనబట్టి తేలిన సారాంశం : చారిత్రకంగా కొండభాష లోని వర్ణ నిర్మాణం నేటి తెలుగుకన్నా ప్రాచీనాంధ్ర భాషకు చాలా సన్నిహితంగా కనిపిస్తుంది దీన్నిబట్టి నేటి కూయి, కుయి, కూవి భాషల కూంటె లికొలంగా ఉన్న కూడాభాషలో, కూవి మాండలికానికీ ప్రాచీనాంధ్రానికీ ఎక్కువ ప్రాంతీయ సన్నిహి తత్వం ఉండి ఉండాలి.

వ్యాకరణం :

విశేష్యాలు :

ఈ భాషలోని నామ పదాలను మహత్తులనీ, అమహత్తులనీ విభజించవచ్చు. పురుష వాచక శబ్దాలు మహత్తులు. తదితర శబ్దాలు అమహత్తులు. ఏకవచనంలోనూ, బహువచనంలోనూ, ఇదే పద్ధతి. తెలుగులోవలె గాక స్త్రీవాచక శబ్దాలు రెండు వచనాల్లోనూ అమ హత్తులుగానే ప్రవర్తిస్తాయి. ఉదా : వాన్లు వాతిన్ = వాడు వచ్చాడు; వార్ వాతిర్ = వారు వచ్చారు (పురుషులు మాత్రం); అది వాతెద్ = అది వచ్చింది (స్త్రీలింగ్యర్థకాలు); అవి వాతె = అవి వచ్చాయి (స్త్రీలింగ్యర్థకాలు)

మహద్బహువచన ప్రత్యయాలు 'ర్, రు' వర్ణాలు. అమహ ద్బహువచన ప్రత్యయాలు 'క్/కు, ఞ్/ఞు' వర్ణాలు, ఉదా:

మహత్తులు:

ఏక.		బహు.
అనకి (= అన్న)	:	అనకిర్ (= అన్నలు)
కొడ్డో (= పిల్ల)	:	కొడ్డోర్ (= మొగపిల్లలు) కొడ్డోక్ (= ఆడపిల్లలు)
అయోన్ ఎయోన్ (= ఎవరు)	:	అనోర్ ఎయోర్ (= ఎవరు)

అమహత్తులు :

మరన్ (= చెట్టు)	:	మరక్ (= చెట్లు)
గుఱమ్ (= గుర్రం)	:	గుఱుమ్కు (= గుర్రాలు)
పెరి (= పేను)	:	పెన్కు (= పేలు)
దూకి (= గూడు)	:	దూకిఞ్ (= గూళ్లు)
ఫ్డేను (= ఎముక)	:	ఫ్డేకు (= ఎముకలు; చూ., ప్రా. తె. (పేరులు)

ఈ భాషలో నామవిభక్తులు నాలుగు : షష్ఠి లేక ద్వితీయాది విభక్త్యంగం; ద్వితీయ-చతుర్థి; తృతీయ-పంచమి; సప్తమి. ద్వితీ యాది విభక్త్యంగం ఏకవచనంలో '-తి/-ది', బహువచనంలో 'అ, ఇ' అనే ప్రత్యయాలు చేరటంవల్ల ఏర్పడుతుంది. ఈ రూపం సంబంధార్థ బోధకం (షష్ఠి) కూడా అవుతుంది. ద్వితీయ-చతుర్థి ప్రత్యయం : -ఞ్ ; తృతీయ-పంచమి ప్రత్యయం : -అణ్డ్ ; సప్తమి ప్రత్యయం : -ఉ. అమహత్తుల్లో ప్రథమావిభక్తి రూపాలే ద్వితీయావిభక్త్యర్థంలో కూడా వైకల్పికంగా రావచ్చు. ఉదా:

అమహత్తు : మరన్ = చెట్టు

	ఏక.	బహు.
ప్రథమ	: మరన్ (= చెట్టు)	: మర-క్ (= చెట్లు)
షష్ఠి (ద్వితీయాద్యంగం)	: మర-తి (= చెట్టు యొక్క)	: మర-క్-అ (= చెట్ల యొక్క)
ద్వితీయ-చతుర్థి	మరన్ మరన్-ది-ఞ్ (= చెట్టును, చెట్టుకు)	: మరక్-ఇ-ఞ్ (= చెట్లను, చెట్లకు)
తృతీయ-పంచమి	మర-త్-అణ్ (= చెట్టుచేత, చెట్టునుంచి)	:
సప్తమి	: మర త్-ఉ (= చెట్టులో, చెట్టుపై)	:

మహత్తు :- కొడ్డో = పిల్లవాడు

	ఏక.	బహు.
ప్రథమ :	కొడ్డో	కొడ్డో-ర్
షష్ఠి :	కొడ్డో-ది-	కొడ్డో-ర్-ఇ-
ద్వితీయ-చతుర్థి :	కొడ్డో-ది-ఞ్	కొడ్డోర్-ఇ-ఞ్
తృతీయ-పంచమి :	కొడ్డో-ది-అణ్డ్	:
సప్తమి :	కొడ్డో-ది-ఉ	:

ప్రథమ పురుష సర్వనామాల్లో ద్వితీయాది విభక్త్యంగం '-ఇ' ప్రత్యయంవల్ల ఏర్పడుతుంది. ఉదా:- వాన్లు : వని-, వార్ : వరి- (తె. వాడు: వాని, వారు : వారి). ప్రశ్నార్థకాలున్న చోట సరిగా గూడా వాక్యాలలో ఎక్కడా లేకపోలేదు.

ప్రత్యయాల్లో ఏకవచనంలోని-ఇ,-తి,-ది, వర్ణాలను, బహువచనంలోని-అ,-ఇ, వర్ణాలను, తెలుగులోని షష్ఠీవిభక్తి-ని,-టి; అ.-ఇ; ప్రత్యయాలతో పోల్చవచ్చు. (నూతి, ఇంటి, వారల, వారి). తమిళంలో ద్వితీయాద్యంగమైన మరం-త్-, కన్నడం లోని మర-ది-రూపాలుగూడ వీటితో సమానాలు.

సర్వనామాలు :

ప్రథమావిభక్తిలోను, ప్రథమేతర విభక్తుల్లోను వచ్చే సర్వ నామ ప్రాతిపదికలు :

	ఏక.	: బహు.
ఉత్తమ పురుష :	నాన్ : నా-(= నేను:నా-)	మాక్ (= మేము) మాట్ : మా-(= మనము : మన-)
మధ్యమపురుష :	నీన్: నీ-(=నీవు: నీ-)	మీర్ : మీ-(=మీరు: మీ-)
ప్రథమపురుష :	వాన్లు:వని-(=వాడు:వాని)	వార్ :వరి-(=వారు:వారి)
	వీన్లు:విని-(=వీడు:వీని)	వీర్ :విరి-(=వీరు:వీరి-)
	అది దని-(=అది:దాని-)	అవి:వన్కు-(=అవి:వాని-)
	ఇది దిని-(=ఇది:దీని-)	ఇవి:విన్కు-(=ఇవి:వీని-)

తమిళ మలయాళ కన్నడాల్లో ద్వితీయాది విభక్త్యంగాలు ఉత్తమ పురుషలో ఎన్-/నన్-, ఎమ్-/నమ్-అనీ, మధ్యమ పురు షలో నిన్-,నిమ్-అనీ ఉంటాయి. వీటితో పోలిస్తే కొండభాషలో

పర్యాయాల ద్వితీయ విధి కొన్ని రూపాలు ద్రావిడ భాషల లో, తెలుగు రూపాలకు దగ్గరగా ఉన్నాయి

సంఖ్యా వాచకాలు :

ఈ భాషలో ఒకటినించి నాలుగువరకు వరంగగా వచ్చిన సంఖ్యా వాచకాలు నిలిచి ఉన్నాయి. ఐదుకు పైవన్నీ తెలుగు నించి ప్రాచీన స్థితిలోనే ఎరువు తీసుకొన్నవిగా కనబడతాయి.

కో. ఒక్కి=ఒకటి, ఒకన్=ఒక్కడు (మహత్తు); ఏకార్థకం చేరి వచ్చింది. ఒగ్గె=ఒక్కతె; ఒర్=ఒకరు; త. ఒన్రు; ఒరు వన్=ఒక్కడు; క. ఒందు; ఒబ్బను (పూర్వ రూపాలు: *ఒర్బను.* ఒర్వన్); ప్రా. తె ఒగండు=ఒక్కడు. అన్యుడు (దూ. ఒండ్ రుల=ఒకరి కొకరు).

కో. ఇడ్=రెండు; ఇర్ ఎర్=ఇద్దరు; ఇరేడ్=ఇద్దాలు; త. ఇరణ్డు; ఇరువర్=ఇద్దరు; క. ఎరడు; ఇబ్బరు (పూర్వ రూపాలు: *ఇర్బరు* ఇర్వర్); తె రెండు; ఇద్దఱు (పూర్వరూపం: *ఇరి-దఱు).

కో. మూన్ఱ్=మూడు; ముర్ ఎర్ ముగ్గురు; ముకేడ్=మూడాలు; ప్రా. త. మూన్ఱు; మూవర్; తె మూడు (పూర్వ రూపాలు: మూన్ఱు, మూణ్డు, మూండు); మూవురు, మూగురు, మువ్వురు, ముగురు. క. మూఱు; మూవర్.

కో. నాల్=నాలుగు; నాల్ ఎర్=నలుగురు; త నాల్, నాన్కు; నాల్వర్ (నలుగురు); తె నాల్గు; నలువురు; క. నాల్కు; నాల్వర్=నలుగురు.

మిగిలిన సంఖ్యావాచకాలు: కో. ఐదు, ఆఱు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది. ఇవి తెలుగునించి ఎరువు తెచ్చుకున్నవి.

క్రియలు :

ధాతువులు కొన్ని అజంతాలు; కొన్ని హలంతాలు. సాధారణంగా రెండక్షరాలను (Syllables) మించిన ధాతువులు లేవు. ఏకాక్షర ధాతువుల సంఖ్య ఎక్కువ. ఉదా: అ-=అగు; కి-=చేయు; పూ-=పూయు; అల్=అల్లు; అడి-=అడ్డగించు; తిన్-=తినుకు. స్వార్థ ప్రేరణార్థక ధాతువులు తుదియక్షరంలో వచ్చే పరుష సరళ భేదంతో కొన్నిచోట్ల తమిళపద్ధతితో తుల్యంగా ఉంటాయి. ఉదా: త. అడంగు=అణగు; అడక్కు=అణచు; తిరుమ్బు=తిరుగు; తిరుప్పు=త్రిప్పు. అలాగే కొండభాషలో నిక్=లేచు; నిక్-=లేపు; తెవ-=తెగు; తెప్=తెంచు; నిన్డ్=నిండు; నిప్=నింపు. కొన్నిచోట్ల తెలుగుమార్గాన్ని తలపించే 'పు' వర్ణ కాదకం కనిపిస్తుంది. మా. తె. జరుగు, జరుపు; దిగు, డింపు; తిరుగు: త్రిప్పు; మొ|| లాగే. కో. దాక్=దాగు; దాప్=దాచు; డేక్=దిగు; డెప్=దింపు; నిల్=నిలుచు; నిల్ప్=నిలుపు; మొ||. కొన్నిచోట్ల- ఇపి- పిప ప్రత్యయాలను అగనాలుగా చేర్చటంవల్ల ప్రేరణార్థ ధాతువులు ఏర్పడతాయి. ఉదా: పస్-=పంచు; పసిప్-పస్పిస్=పంపించు; కి-=చేయు; కిపిప్=చేయించు; పెట్=పైకెత్తు; పెట్గిస్-=పైకెత్తించు (బరువులు). ఈ ప్రత్యయాలు తెలుగులోని- ఇంచు- పించు (చేయించు, అనిపించు)లతో, సన్నిహితంలోని ప్రేరణార్థక ప్రత్యయాలైన- ఇసు తో కూడా పోల్చదగ్గవి. తెలుగులో,- ఇస్-పిస్ అనే రూపాంతరాలు వ్యవహార భాషలో ఉన్నాయి (చేయిస్తాను, అనిపిస్తాను, మొ||).

కాలార్థక ప్రత్యయాలు :

భూతం:-త్-/-ఇత్; తద్ధర్మం --న్-; వర్తమానం:- -కిన్-/-క్వేన్-. మిగిలిన సమాపక క్రియా విధులు: వ్యతిరేకం.- -కే-; విధి:- ఏక. -కేఅ, బహు.-గుం; వ్యతిరేక విధి (నిషేధార్థకం); ఏక.-ము, బహు.-మట్. ఉదా: కూక్-=పిలుచు.

భూతం =	ప్ర.	కూక్-త్-అన్	పిలిచాడు
		కూక్-త్-అర్	పిలిచారు
		కూక్-త్-అద్	పిలిచింది
		కూక్-త్-ఎ	పిలిచాయి
	మ.	కూక్-త్-ఇ	పిలిచావు
		కూక్-త్-ఇదర్	పిలిచారు
	ఉ.	కూక్-త్-అ	పిలిచాను
		కూక్-త్-అప్	పిలిచాము (మేము)
		కూక్-త్-అట్	పిలిచాము (మనం)
తద్ధర్మం	ప్ర.	కూక్-న్-అన్	పిలుస్తాడు.
వర్తమానం:	ప్ర.	కూక్-కిన్-అన్	పిలుస్తున్నాడు.
వ్యతిరేకం:	ప్ర.	కూక్-కే-ఎన్	పిలవడు
		కూక్-కే-అర్	పిలవరు
		కూక్-కే-ఎద్	పిలవదు
		కూక్-కే-ఎ	పిలవవు (అవి-)

మిగిలిన రూపాలకు పురుష ప్రత్యయాలు భూతకాలిక క్రియల్లో లాగనే ఉంటాయి.

విధి : మధ్యమ.	ఏక.	కూక్-కే అ	పిలువు
	బహు.	కూక్ గు	పిలవండి
వ్యతిరేక విధి:		కూక్-ము	పిలవకు
		కూక్-మట్	పిలవకండి

అసమాపక క్రియలు :

భావార్థకం:- తెక్ / దక్; క్త్వార్థకం-సి-/-చి-; వ్యతిరేక క్త్వార్థం: కేఇక్; అనంతర్యార్థకం:- ఉక్; చేదర్థకం తే; క్రియాజన్య విశేషణం: ఇ; భూతం: -తి; తద్ధర్మం: -ఎ; వ్యతిరేకం: -కేఇ.

ఉదా:	భావార్థకం:	కూక్-తెక్=పిలవటం
	క్త్వార్థకం:	కూక్-చి = పిలిచి
	వ్యతిరేక క్త్వార్థకం:	కూక్-కేఇక్ = పిలవక, పిలవకుండా
	అనంతర్యం:	కూక్-ఉక్ = పిలవగా
	చేదర్థకం:	కూక్-తెజ = పిలిస్తే

క్రియాజన్య విశేషణాలు :

భూతం:	కూక్-త్-ఇ	పిలిచిన
తద్ధర్మం:	కూక్-న్-ఇ	పిలిచే

కర్తర్థకం: హూక్ సిన్-ఇ పిలుస్తున్న
వ్యతిరేకం: హూక్-ఇ-ఇ పిలవని

భూతార్థక 'త' ప్రత్యయం పరమైనప్పుడు కొన్ని ధాతువుల్లో సంధిగతంగా మార్పులు వస్తాయి. ఉదా: ఉణ్-తిను తాగు; భూతం: ఉటన్ తిన్నాడు (<*ఉణ్-త-అన్), తద్ధర్మం: ఉన్-న్-తింటాడు (ఉణ్-న్-అన్); మన్-ఉండు; విధి: మన్?-ఉండు. మన్నా-ఉండటం. భూతం: మఱ్ఱన్-ఉండెను (మన్-త-అన్; అలాగే, కొల్-కొను; కొటన్-కొన్నాడు; కొన?-(తిను)కొ గణ-కొనండి.

చారిత్రకంగా ఈ భూతార్థక -త-వర్ణం అన్ని భాషల్లోనూ కనిపిస్తుంది. ఉదా: తమిళం సెయ్, సెయ్-త-అన్ (ఉచ్చారణలో శెయ్‌దన్); కన్నడం. గెయ్-ద-ను = చేశాడు; తెలుగులో చేసితిని; అంటేని, మొదలయిన చోట్ల భూతార్థక 'తి, టి', వర్ణాలలా ఉన్నవీ యీ ప్రత్యయమే. క్రియా జన్యవిశేషణ ప్రత్యయమైన '-ఇ' వర్ణం తెలుగు వ్యతిరేక క్రియా విశేషణరూపాల్లో, చేయని, కొట్టని, మొ. చోట్ల కనిపిస్తుంది. కొండ, గోండీ భాషల్లో క్త్వార్థక ప్రత్యయం సి జి ఉదా: గొ డి. కి- = చేయు; కి-సి- = చేసి; కొం. కి- = చేయు; కి-జి = చేసి; వన్- = వచ్చు; వన్-జి- = వచ్చి. చారిత్రకవృషితో మాస్టే తెలుగులో ర, ల, న-లు చివరగల చాలా ధాతువులపై వగన క్త్వార్థక ప్రత్యయం 'సి' గాని, 'షి' కాని. ఉదా. ప్రా. తె. అరి-చి-, విడి-చి-, ఒరి-చి-, పిలి-చి-, నడ-చి- తుంచి-. ఈ 'చ' వర్ణం ధాతుగతం కాక, భూతార్థక ప్రత్యయం కావటంవల్లనే, 'వృత్తులు' సగమైనప్పుడు ఇది లోపించి దినిస్థానంలో సంధిగతంగా 'వ' వస్తున్నది. ఉదా: అర్వన్. అర్వా; ఎర్వా; ఒర్వా; పిలవన్, పిలవ, పిలు. పిలుము, పిలువుము, పిలచు, పిలువుడు; నడవన్, తురవన్. అదీగాక పొంతభాషల్లో ఈ 'చ' వర్ణం ధాతుగతంగా ఎక్కడా లేదు. ఉదా: తమిళంలో అర్-, అఱ్ఱు-, ఒర్-, విల్-, నడ-. తుఱ్ఱు-, అనేవే పొంత రూపాలు. తెలుగులో కటి, విచి-, మొ-చోట్ల క్త్వార్థక ప్రత్యయమైన '-షి' వర్ణ సామ్యంవల్ల, 'చి' లోని 'షి' క్త్వార్థంగాను, 'చ' ధాతుగతంగాను భ్రమించటంవల్లా, ప్రక్రియా సౌలభ్యం కోసమూ - తెలుగు వ్యాకరణాల్లో '-షి' ఒక్కటే క్త్వార్థక ప్రత్యయమన్నారు.

ప ద జా ల ం

ఒకవైపు తెలుగుతోను, రెండోవైపు ఒడ్రంతోను సన్నిహిత సంబంధం ఉండటంవల్ల ఈ భాషలో రెండువైపులనుంచి చేరిన ఎరవుమాటలు ఎన్నో ఉన్నాయి ఉదా:- ఒడ్రంనుంచివచ్చిన కొన్ని:- ఉగుమ్ = వేడి, ఎక్ = ఒక, ఒని = గదిని. కగియ = ఉప్పని, కుప్పిడ్ = తాబేలు, కొమ్మ = కమలాపండు, కొజ్జేగ = ఖర్జూరం. గతిమ్ = ఎగావు, పెండపోతు, గర్జ = ఇల్లరికం, గాట = కొండమీదదారి, గుడ్డ = చీర, గొజ్జయ (ముసు) = ముల్లు (గ్గ), గియర్ = తయారుగా. మొ. తెలుగునుంచివచ్చిన కొన్ని మాత్రం:-అన్ దక్ = అందుకే, అవ = అన్న, అన్సు = అంచు, అయు, అలు ఎన్ను; ఇర = ఇప్పటెట్టు. ఉసుర్, ఉప్పి = ఉసుగు, కొప్పి ఎగ్గు = ఎలుక, ఎడ్డాక్ = ఎడదాది, ఒకో = ఒక, కొన = కొన కోసు = కొమ్ము మొ. ఒడ్రంనుంచివచ్చింది. తెలుగు నుంచి వచ్చింది తెలుసుకోటానికి వీలుకాని పదాలు మూడోరకం. అవి ముఖ్యంగా సంస్కృతసమాలు, అన్యదేశ్యాలు; ఉదా:- అనమ్ = అన్నం. అవమ్ = అవం, అకగ = అఖరు, అగస్ = ఆకాశం ఆసడ్ = ఆషాఢమాసం, సపకగమ్ = పకారం. ఉపయ్ = ఉపాయం, కోపమ్ = కోపం మొదలైనవి.

ఈ మూడు రకాల శబ్దాలుపోగా మిగిలిన దేశ్యశబ్దాలు మూల ద్రావిడభాషాజన్యాలయి పరంపరంగా వస్తున్నవి ఎన్నో ఉన్నాయి. మొద్ముకొన్ని కొండభాషలోని దేశ్యపదాలను వాటికి సరియైన తెలుగులోని సోదర శబ్దాలను ఈ కింది పట్టికలో ఇచ్చాను. తమిళాది సోదర భాషల్లోను నిటువంటి సమాన శబ్దాలు దొరుకుతాయి గాని వ్యాసవిస్తరభీతిచేత అవన్నీ ఇక్కడ ఇవ్వటం లేదు. ఇంతవరకు వ్యాసంలోవచ్చిన కొండభాషాపదాలుకూడా మిగతాయి వదలబడాయి. తెలుగుపదంతో బాటు దూరంగా ఉన్నచోట, తెలుగు మాటకుముందు 'మా.' (= మాండలికం) అనే సంకేతం ఉంటుంది. ప్రాచీనాంధ్రపదమైతే దానికి కూడా పామర్థకరూపాన్ని స్థూలంగా చేసి కొట్టి-అక ఇచ్చాను. కొండభాషా దానికి అర్థం తెలుపకపోవచ్చు. నీ కాలమునకు తెలుస్తుంది. సంగ్రహం ఉన్నచోట్ల నిడరాలు ఇవ్వబడాయి:-

నామపదాలు

కొండ	తెలుగు
అపాసి తండ్రి	అప్ప
అమ్మ (బహు. అవ్వు)	అంబు అమ్మ
అణ్ణా వేణ (స్త్రీ)	అరచు
అట్టా	అటు (అట్టులు)
అగ (శక్తి)	అలది
ఏవి	ఏమి
ఇలుకు	ఇలుకు
ఇట్టా	ఇట్టు (ఇట్టులు)
ఉగ్గ	ఉసుము
ఎయె (ప్రశ్నార్థకం)	ఏ
ఒల్ జా	ఎలుగు (బంటి)
ఒడ్డోల్	ఒడెలు
కపు	కడుపు
కతి (వల్లని)	కత్తి
కలమ్ కష్టమ్	కష్టం
కాకతి	కాగ (కాయ)
కియు (బహు కిసు)	చెయ్యి
కిలిక్	చిలుము
కులు (తోడ)	కలువు
కుప (అకుమూర)	కూర (<*కుకిర)
కూయు	కురుపు

కొకొర (కొనకలి)	చూ. కోయు
కొడియ(కొడలు,తమ్ముని భార్య)	కోడలు
కొలాయ్	కొలను
కొడ్ బలి	కొడవలి
కొడ్డ	కోడె (పశువుల్లో)
గాలు (కాటుక)	చూ. కమిలిం. మగల్
గుర్గ (కంటిగుడ్డు)	గ్రుడ్డు
గాయుడ	గేద
గొలాన	కొండ (శాసన. కొన్ర; చూ. త. కున్రమ్)
గొట్య, గొటె	గొటియు, గొట్టె
గొడ్డి (శిరం)	గోడు
డుము (ఎముక)	దుమ్ము
డోము	దోమ
తన్ని	తండ్రి
తిరుల్	దిగులు
తిర	తీగ, తీగె (ప్రా. తిర)
తుమ్బ	తుమ్మ
తుమ్బిత	తుమ్మెద
తూపి (ఎలుకదూరే బోను)	చూ. తూటు, తూపు.

నమిల్	నెమలి, నమలి
వాక్ సరస్	వాగు (త్రాచు) పాము
వాలు (ఊగు)	కినాడు
నిలి (నిలువైన)	చూ. నిలుము, నిలువు
నియు (నూనె)	నెయ్యి
నిరగ్డ్ (పోయినయేడు)	నిరుడు
నిస్స	నిప్పు
నాకి (మంచి)	నెఱి (గ్రాంథిక భాష)
నొఅెస్ (పులి)	చూ. నోఅు.
నోబు (జ్వరం)	నోవు
పసిత్	పసుపు
పాలు (స్తనం)	చూ. పాలు
పాడ్ విగ. (పాడుబడ్డ)	పాడు -, ప్రా -
పిడ్డియు, ప్డియు (బహు. పిడ్కు)	ప్రువ్వు (పుర్వు, పుగురు)
పుర్జి	పుట్ట
పుర్గు	పుటువు
పురయు (బహు. పూజు)	పువ్వు, పూ.
పుతె (నిరుతాగె సొండిప్ప)	చూ. పుట్టె, బుట్ట
మశన్ (కొడుకు)	చూ. నుఅంద
మొనెల్ (ముందటి యేడు)	చూ. మొన్న (< * మున్ + నాళ్)
ముప్పికి	ముతికి
మెన్ర్ల్	మీను
లిగ	రెమ్మ
లేబ	లేగ
లాగి ఇ(ల్)	లోంగిలి
వప్తి	వటి (వండిన) (ప్రా. వట్టి, వట్టియ)
వలి	వెల్తి
సిపెర్ కుట	చీపురుకట్ట
సిను	చిప్ప
సీస్తెల్ మరన్	ఈంత్రమాను
సీర	సిగ
సెతి	జెత్తి
సెకిఇ (చెవు)	సోగి
సేత్తి	చేట
సోను (తాగినమత్తు)	చూ. సొగయు, చొక్కు

క్రియలు:

కొండ	తెలుగు
అట్ (కొట్టు)	అడుచు
అల్ -	అల్లు
ఆ -	అగు
ఇన్ -	అను, చూ., త. ఎన్ -
ఉన్ద	ఇంపు (ము)
ఉత్కి -	ఉర్వు, విసరు
ఊర్, ఉర్ప్ -	ఉరియు, సరియించు

ఒలి -	ఓలులు (పిలపించు)
కామ్బ కొక్ -	కొంగు, కొంచు
కినజ్ - కిన్ -	చినుగు, చించు
కిన్ -	గిన్ను
కక్స్ - (మాయు. కాలు పుకియు)	చూ. చెలు
కొయ్ -	కోయు
కొల - / కొల్ -	కొను (చే. - కొలుపు)
జాటి -	జాట్లు
డక్ -	దాటు
దూన్ -	దువ్వు, మాయు. దూయు
డక్గ్ -	ప్రమిగు
దూ -	గున్న
తి - / తె -	తెమ్ము - . తే -
తగి (ఆగును)	తగిలు
తీన్ - (ముగియు)	తీరు
తుల్వ -	తులుపు
తొండ్క్ -	తొంగు (నీరు, పొ.), చూ. తి. తుళునాడు.
కల -	తేలు
దూక్ -	దూకు
నత్తి -	నచ్చు
నిగ్డి - (పొగ)	నిగుడు
నూంజ్ -	నూలు
నో -	నొమ్ము, నోయు
పజ్ -	పలుపు
పాజ్ -	పాకు
పూ -	పూయు
పెల్ - (బొ ఫలెక్కు)	చూ. పెలిక (ఎల్లు)
పెడిల్ - / ప్డేల్ -	ప్రేలు (చిల్లు)
ముక్ - (తిరగదిప్పు)	మునుచు, మునుచు
వల్ - (తిరిగివచ్చు)	వలలు
మురిజ - (నేర్పు)	మరుగు
ముడ్గ్ - (మునుగు)	మునుగు / మునుగు
మెత్తి -	మెత్తయు, మెత్తు
రాల్ -	రాలు
వర్కు -	వణకు
వడ్ -	వడియు (నీళ్లు. పొ.)
వజ్ -	ఎండు
వయ్ / వ- (వేడుక్కు. కాలు)	వేగు (= కాగు)
శిల - (వ్యతిరేక క్రియ)	లే - లేదు.
ముడ్	మూడు, మూగు

ఈ వ్యాసాన్ని బట్టి సమగ్రమూ, నిర్దుష్టమూ అయిన ద్రావిడ భాషాచరిత్ర నిర్మాణానికి అనాగరిక భాషాసామగ్రి ఎంత ఆవశ్యకమో స్పష్టమవుతుంది. ఈనాటికీ చాలామంది విజ్ఞులైనవారు కూడా ద్రావిడ భాషలంటే గ్రంథస్థమైనవి నాలుగేనని (మిగిలినవి అన్నీ మాండలికాలు), మిగిలిన అనాగరిక భాషలు ఉన్నా వాటి పరిశోధనలు కూడా అప్రధానమైనవని వాదిస్తుంటారు. అటువంటివారికి ఈ వ్యాసం కనువిప్పుగా ఉండగలదని ఆశిస్తాను. సాహిత్యచరిత్రలో ఈ భాషలకు ప్రాధాన్యం లేకపోయినా, భాషాచరిత్ర పరిశోధనకు వీటిలోగల శబ్దసామగ్రి అమూల్యమైనది. భాష సార్వకాలిక సమాజాల్లో మారినంత వేగంగా ఆదిమ (గిరిజన) సమాజాల్లో మారదు. అన్ని దక్షిణ ద్రావిడ భాషల్లోను జారిపోయిన 'ఒ-ఆ' ఉచ్చారణ భేదం కొండ భాషలో నిల్చి ఉండటం దీనికి తార్కాణం.*

---

*ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి కోరికపై ఇటీవల ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో స్థాపించిన 'ఆదిమజాతి సంస్కృతి పరిశోధన శాఖ' కార్యక్రమం భాగంగా 1958 డిసెంబరు-1959 మార్చి నెలల మధ్య అరకులోయ ప్రాంతంలో పర్యటించి సేకరించిన 'కొండదొర' భాషాసామగ్రిలో స్వల్పభాగం మాత్రమే ఈ వ్యాసానికి వినియోగించాను. అచిరకాలంలో ఈ పరిశోధన ఫలితాలు గ్రంథరూపంలో వెలువడవచ్చు. శ్రీకాకుళం, విశాఖపట్టణం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భాషలు పరిశోధించటానికి అవకాశాలు కల్పించిన మా విశ్వకళాపరిషత్తు అధికారులకు నా కృతజ్ఞత. కొండభాషా పరిశోధనలో కొంతకాలం నాకు సహాయకులుగా పనిచేసిన శ్రీ తూమాటి దోణప్పగారికి నా నతి. కాని ఈ వ్యాససామగ్రిలోను వివరణలోను ఉన్న తప్పులకూ ఒప్పులకూ బాధ్యత ఈ వ్యాసకర్తదే.

1959 అక్టోబరు 'భారతి'లో ప్రచురించిన 'ధ్వని: వర్ణం' అన్న వ్యాసంలో నిరూపించిన అర్థంలోనే ఈ వ్యాసంలో 'వర్ణం' అన్న పదం ప్రయోగింపబడ్డది.

చిన్నయసూరి

శ్రీ అద్దేపల్లి నాగగోపాల రావు

శ్రీ నోముఫల కరుణా శ్రీవిలసిత ధీవిలాస! చిన్నయ సూరీ!
భావించి నిన్ను నా మన గావించెద వందనంబు గద్యవిహారీ!

చిన్నయ భారతంబున గతంబదు పేరి పసిండిపల్కులన్
విన్నతి కెక్కుమార్గమున సత్కృతులన్ సమకూర్చి యొజ్జవై
మున్నన లందికొన్న యనమాన వినూతన శబ్దశాసనా!
చిన్నయసూరి! సూరికులశేఖర! వ్యాకరణ ప్రభాకరా!

నేటికి నూరువర్షములు నీవు గతించి మహానుభావ! నీ
మేటి తెనుంగు శబ్దముల మేల్మిడి జాడం బట్టి పొత్తముల్
తేట తెలుంగుమాటలను తీరిచిదిద్దిన వారలేరి? నీ
పాటవ మింత రాదు, సుగ్రంథం బది కాదు పఠింప పాఠకా.

తప్పులు పట్టవచ్చు, నిక తాళి యొనర్పగవచ్చుగాని నీ,
చెప్పిన చొప్పునన్ రసము చిందును పొంగారించు శబ్దముల్
చెప్పగలారె వారు? మతిసేతురె ధీవరు లిట్టివారి, నీ
గొప్పతనం బసూయమెయి గొందఱు సూడరు సూరిశేఖరా!

వ్యాకరణంబు పాఠకులపాలిటి భాగ్యము, నీతిచంద్రికా
లోకము సాహితీజగతిలో విరజిమ్మెను కౌముదీప్రభల్
ప్రాకటపాండితీవిభవవర్ధకమై భవదీయ శబ్దర
త్నాకర మాంధ్రవాణికి నవాభరణం బగు జూవె చిన్నయా!

నీవు కళాతపస్వివయి నిమ్మ నొవర్చితి వాక్కుచేతిపై
వేవురు నేయు చేరని పవిత్రతరంబగు సేవ సాహితీ
శ్రీరమణీయమూర్తి! రసనిధి! ధీనిధి! నీ ఋణంబు దా
రేవిధి దీర్చనేర్చెద నహీనసుకీర్తిత పండితాగ్రణీ!

పాశ్చాత్య సంస్కృతాంధ్రముల పండితుడై, ద్రవిడాంగ్లభాషలన్
జేకొని కావ్యలక్షణవిశేషము లారసి తర్కశాస్త్రవి
ద్యాకృషి జేసి భూరిమహిమాశ్రయుడై విమలార్థవేదివై
వ్యాకృతి కల్పనంబున శుభం బొనగూర్చితి తెల్గుబాసకున్.

ఈవు వ్రాసినట్టి కృతు లిప్పటికిన్ బది ముద్రితంబులై
దేశములన్ గరంచినవి, శిష్టమయైన యముద్రితాంధ్ర వి

ఖ్యాతిగ కృతి గ్రహోదరిని గైకొని శిష్యకళాలయంబు వి
ద్యోతిము సేయగా వలయు నుత్తమరీతి మహోపకారకృతిన్.

కష్టము క్లిష్టమైన యది కావ్యకళానిధి! సంస్కృతాది భా
షాష్ట లక్ష్యలక్షణసమగ్రవిమర్శకచక్రవర్తి! నీ
సృష్టి యనన్యసాధ్యము విశిష్ట సుదృష్టము స్పష్టయింగ సం
తుష్టులపై ఘటింతుము నతుల్ నుతులున్ గయికొమ్ము నెమ్మిమై.

పద్యము వ్రాయవచ్చు పరిపాటి మెయిన్ ఒకపాటివారలున్
హృద్యము నైన గద్య మది యొకటివారికి దుష్కరంబగున్
చోద్య మనేమియున్న గడుసొంపులు నింపెడు గద్యరీతికిన్
ఆద్యుడ వీ వుపాస్యుడవి యన్నిట మిన్నవు చిన్నయార్యకా!

సెలసెలయేటిపాటి జలజల కలకంఠకలస్వనంబు కిలికిలి గీతంబుల్
పలికిల్లు పదసరిపసం బలరారున లాలితవారి యాంధ్రమునందున్.

అక్షరమాలినట్టి కృషి యందరు మూర్తుగా, దాని కేయిలే
యాక్షర మక్షరంబు నియమావలి కావలి ప్రోవఁజాలక, నీ
వక్షరసింపజాలు ప్రతిభాగరిమం బది మెచ్చువారికిన్
జక్కదు కీర్తి దక్కదని చిత్తము తక్కదు పెక్కులేటికిన్.

తెలుగు పదంపుపొంకములును, తేనియ తేటలు, పాలమీగడల్
గులుకుమిటారి వెల్గాటలు, కోకిలపాటలు, చిల్కపల్కులున్
జెలుగు హోరంగు క్రొమ్మొగులు చిన్నెలు, వన్నెలు, నిండువెన్నెలల్
మలయు జవాజితావియలు మల్లెలు గొల్లలు సూరి కైతలన్.

ఏమిటి తెల్గులోక ముటు లీర్ష్యకు లోనయి తెల్వికోల్పడన్
ఏమియు గౌరవింప దిటు లింతకు నీదగు సూత్రపాళియే
నీమముతోడ బాలురకు నేర్పుచు పెద్దలు సూడ రిద్దియున్
'స్వామి! భవత్ప్రసాద' మని బాలురు గొల్తురుగాక నిన్నికన్.

నిరుపమంబీవాడు భాషా జనయిత్రికి ప్రీతిసేయ జాలినవాడున్
గనుపింప డెందు జూచిన తెనుగుంభువి సంస్కృతాంధ్ర ధీవరులందున్.

జలనళ్ళాకము మనోజ్ఞగాత్రరచ భావ్యనేత్రయుగ్మంబు, మం
జులగంభీరగళస్వనామృతము, నాజాకైన నీ రూపు రే

కల దర్శింపని భాగ్యహీనులకు ముక్తాశ్రీఫలశ్రేణియై
చెలువొప్పారెడు నీదు వ్రాల్గనెడు సుశ్రీగల్గె సూర్యాగ్రణీ!

ప్రతిభావంతులు నిన్నువంటి సుకృతుల్ భాషావికాసార్థమై
శతవర్షంబుల నొక్కరుం డెచటనో జన్మించి సారస్వత
స్థితిసంపన్నత మాతృదేశమునకుం జేకూర్చి, భూరిప్రభా
స్వాతుడై సంస్తుతి పాత్రుడై జనెడు సందేహంబు లేదిందునన్.

తెలుగుం బాస మెసంగునంతవనుకన్ దీపించి వ్యాపించి
డక్కునెల్లం జరియించి వ్యాకృతియు నీకుం బేరు పేరోలగం
బు విద్వజ్జనసత్కవిప్రతతిలో, భూపాలలోకంబులో
గలిగించుం జుమి నిక్కువంబిది మహాగంభీర వాక్సేవధీ!

శతవర్షీయ మహోత్సవంబు జరుపన్ సాహిత్యసమ్రాట్టులున్
మతిమంతుల్ గుణవంతులౌ ధనిమహామాత్యాళి, యొక్కుమ్మడిన్
జతనంబున్ బూనరించి, చిన్నయకృతుల్ సద్రీతి ముద్రించి, వా
క్సతి సంప్రీతి భజింత్రుగాక కవితాకల్యాణి దీపింపగన్.

శతవర్షీయ మహోత్సవ కుతూహల తరంగ మధుర కోలాహల సం
తతసంగతి సంభృతమతి నతులిత సంప్రీతి సూరి నభినుతియింతున్.

జననము: ప్రభవ—1806. నిర్యాణము: దుందుభి—1862

కృతులు ముద్రితములు: 1. చింతామణి వృత్తి 1840. 2. పద్యాంధ్రవ్యాకరణము 1840. 3. సంస్కృత సూత్రాంధ్రవ్యాకరణము 1844. 4 పచ్చయప్ప నృపమౌళిమండనము 1845. 5. ఆదిపర్వ వచనము 1847. 6. శబ్దలక్షణ సంగ్రహము 1853. 7. [illegible] 1853. 8. నీతి సంగ్రహము 1855. 9. బాలవ్యాకరణము 1855. 10. విభక్తిబోధిని 1859.

అముద్రితములు: 1. [illegible] లా చట్టముల భాషాంతరీకరణము. 2. చాటు పద్యములు. 3. రాణిగారి మకుటాభిషేకమునకు రచించిన పద్యములు. 4. [illegible] బాలబోధ. 5. అక్షర గుచ్ఛము. 6. అకారాది నిఘంటువు. 7. దిక్ నిఘంటువు. 8. ఆంధ్ర [illegible] శబ్దశాసనము. 10. బాలవ్యాకరణశేషము. 11. ఆంధ్ర కౌముది. (వచనము) 12. ఆంధ్ర కాదంబరి. (వచనము) 13. [illegible]భ్యుదయము.

ప్రాచీ ప్రతీచీ కవుల ఆదర్శంలో భేదం

శ్రీ వంగల సుబ్రహ్మణ్యశర్మ

జీవితసముద్రం అనేకరకాల అనుభూతిప్రవంతులమయం. దాని లోని నీరు తియ్యగానూ ఉంటుంది, చేదుగానూ ఉంటుంది. అందులో యేభాగం తియ్యనిది. యేభాగం చేదుది అంటే—దాని కా ప్రత్యేకత లేదు. ఒకచోటనుండే ఒక్కొక్కప్పుడు మధు వీచికలు వస్తయి. మరి ఒక్కొక్కప్పుడు అక్కడనుండే తిక్తత వస్తూ ఉంటుంది. మరొక్కొక్కప్పుడు ఒక్కొక్క అల యీ రెంటితోనూ ఉండి, చప్పరిస్తే తియ్యగానూ, పక్కనే చేదుగానూ ఉంటూ ఉండటమూ కద్దు. ఇట్లా జీవితసముద్రం యిది ఫలానా అని నిర్దేశించటానికి వీలులేకుండా మధుతిక్తతల సమ్మిశ్రితమై సర్వదా ఉప్పొంగుతూ ఉంటుంది.

ఈ సముద్రం అనుక్షణమూ మనుష్యహృదయంలో ప్రతిబింబిస్తూంది. దాన్ని బట్టి మన మనస్సు వర్తిస్తూంది. తియ్యని అల మనుష్యహృదయంమీద ప్రతిబింబించినప్పుడు, సముద్రమంతా అటువంటిదే ననుకుంటాడు మనుష్యుడు. కాని మరొక్కప్పుడు ఆ హృదయానికి చేదునీటిఅల తగిలిందా వాడు నివ్వెరపోతాడు. తన పూర్వానుభూతిని గూర్చి పదేపదే స్మరిస్తూ, మళ్ళా దాని కోసమే నిరీక్షిస్తూ ఉంటాడు. ఎందుకీ నిరీక్షణం? అంటే—సముద్రం అనంతం. తియ్యనిఅల యెప్పుడు యేమూలనుండి వస్తుందో తెలియదు. అసలు వస్తుందో రాదో కూడా తెలియదు. పోనీ పోయి వెతుకుదామా అంటే యెక్కడని? యెంతని? అయినా ఒక్కొక్కడు దీని అనంతత్వాన్ని తెలియక వెతుకుదామని బయలుదేరుతాడు. కాని యెంతకూ యీ మధువు తగలకపోయిందా, వెనుక కలిగిన నివ్వెరపాటుతో పాటు నిర్వేదం కూడా కలిగి కూలబడిపోతాడు. అంతేకాని యీ రుచిభేదం యెందువల్లనో విచారించడు. విచారించలేడు. ఎందుకని? ఇతడు సాధారణుడు. సామాన్యుడు. కాని, సమన్వయనిపుణుడు యీ రెంటినీ పోల్చి చూచుకొని యేదో ఒక కొత్తను ఒక మహిమను ఒక దివ్యత్వమును తెలిసికొని, మనస్సులో నిర్ధారించుకుని, జీవితసముద్రాన్ని సుకరంగా తరిస్తాడు. అతడికీ మధుతిక్తతలలోని భేదం భేదంగా తెలిసినా, తద్గ్రహణతో విచారణతో విశ్వాసంతో ఆదరణతో ఉభయంలోనూ ఏకత్వాన్ని చూస్తాడు. అప్పుడతనికి యీ సాగరం ఒక సరస్సు. అనంతం, శాంతం. ఇట్లా చూచే నిపుణత ఒక ఉపకరణం. కాగా అతడు ఉభయాతీత దృష్టితో తరించి ఆనందిస్తాడు. ఈ నిపుణత లేనివాడు తనగ్గోలుచే కలిగిన భావపరంపరనే చూస్తూ ఉంటాడు. అతనికి సముద్రం అంటే భయం. ఆ భయం తీరదాకా అతడికి అవతలి ఒడ్డు లేదు. మధ్యసముద్రంలోనే మునగాలాం తేలాలాం.

భిన్నభిన్నమైన అనుభూతులను సమన్వయించి ఒకదానిగా చూచి, యితరులకు త్రోవచూపి నడిపింపగలవాడే సుకవి. మన ప్రాచ్యకవు లిట్టివారే. రామాయణము రచించిన వాల్మీకి రాముని జీవితంద్వారా లోకానికి యిట్టిదానినే చూపాడు. రాముని జీవితంలో అనేక చేదునీటి అలలు యెగిరి అతణ్ణి నిలువువిస్తారం ముంచి వేసినవయి. అనేక విషమపరిస్థితు లెదుర్కొన్నయి. అయినప్పటికీ రాముడు ధర్మపథుడే. సత్యవ్రతుడే. ఏకపత్నీవ్రతుడే. అతని విశ్వాసం నిశ్చలమే. దానికి తిరుగులేదు. అయితే యిట్టి రామునికి ప్రతికక్షిగా నిలిచిన రాక్షసకులమూ ప్రబలమైనదే. మొక్కవోని శౌర్యంతో, కించిత్తు కూడా తక్కువకాని రాజభక్తితో ప్రజ్వరిల్లిపోయింది. రావణుడు తన సర్వవిధ బలంతోనూ రాముణ్ణి లెక్కచేయలేదు. సోదరుడు చెప్పినా వినలేదు. కేవలం తన భుజబలం చూచుకుని సీతా సౌందర్యపిపాసువై అధర్మపరాకాష్ఠను అధిగమించాడు. పరదారాపహరణం పాపహేతువనే జ్ఞానం నశించిపోయింది. ఇట్లా వాల్మీకి ధర్మ—అధర్మాలకు పోటీ కల్పించాడు. రెండూ ఉన్నతస్థానాలలోనే ఉండిపోయినయి. ఇప్పుడు ధర్మానికి జయమా? అధర్మానికి జయమా? యేది అనే వేగభావంతో పాఠకుడి హృదయం నిలుకడలేని త్రాసువలె అటూయిటూ ఊగిసలాడుతూనే వుంటుంది. కాని చివరకు ధర్మానికే జయం. భగవద్భక్తి ప్రశాంతిలోని తరళ తరంగాలలో లీనమై శ్రీరాముని పక్షమందలి పుణ్యమయమైనరాజ్యము, అయోధ్యనుండి లంకాపురము వరకు సుప్రతిష్ఠితమైనది. దండకారణ్యమున రాక్షసభయం నశించింది.

భారతంలో కూడా "యతో ధర్మస్తతో జయః" అని ముక్తకంఠంతో చెప్పి, అట్లే భగవదాశ్రితపక్షమైన పాండవపక్షానికే జయం కల్పించి వేదవ్యాసుడున్నూ ధర్మధ్వజాన్నే ప్రతిష్ఠించాడు. భారతంలో ధర్మపక్షమే, శ్రీకృష్ణుణ్ణి ఆశ్రయించినవారి పక్షమే ప్రబలెను. కౌరవపక్షరూపమైన దానవుల పాపచిత్రం సువిశదంగా విశదీకరింపబడింది. భగవదాశ్రితపక్షం అంతకన్న యెక్కువగా చిత్రింపబడ్డది. ఈ పక్షంయొక్క ఉజ్జ్వల ప్రభ ముందు కౌరవపక్షమందలి పాపధ్వాంతం పటాపంచలైంది. "వెలుగు ముందర చీకటి నిలువగలదా?" కనుకనే ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో పాపం భస్మమైంది.

కాగా—రామాయణం మహాభారతం వంటి పౌరాణిక గ్రంథాలు కేవలం ధర్మోపదేశంకొరకే ఉద్దేశింపబడినవైనప్పటికీ, వాటియందు రాజనీతి సాంఘికనీతి ధర్మనీతి లోకనీతి కనబడుతాయి. ఇవి కేవలం మహాకావ్యాలే కాదు. యుగయుగముల వాటి సమాదరణీయమైన సామగ్రి వాటిలో ఉన్నది. కనుక వాటిని 'భారతవర్ష ఇతిహాసములు' అనటం మంచిది. మాతాపితలయెడల సంతానమున కుండవలసిన భక్తి, అణకువ—. సోదరుల యెడల చూపతగిన ఆత్మత్యాగము—, ప్రజలపట్ల రాజుకు గల కర్తవ్యమును, విధి—, సోదరుల విరోధం వల్ల సంభవించే దుష్పరిణా

మము—, రాజ్యవగా—, పగవారేమా—, అసాధారణా త్యాగపాయణము—, ఉచిత మార్గానుసరణము మొదలైనవి యెన్నో ప్రస్ఫుటంగా వాటిలో చూపించబడినయి. ఇటువంటి యీ మహోన్నత గ్రంథరాజాల ప్రభావంవల్లనే యెన్ని యుగాలు గడిచినా భారతదేశంలో తపస్సు శాంతి ధర్మం మొదలైనవి యిప్పటికీ మన దేశంలో నిలిచివున్నాయి. కవి మార్గదర్శి కనుక గ్రంథంలో అక్కడక్కడ ధర్మోపదేశాలు కనబడుతున్నా, అంత మాత్రంతో యీ పౌరాణిక క్షేత్రాన్ని యావత్తూ ధర్మోపదేశ పరంగా మాత్రమే ఊహించరాదు. మానవజీవితంలోని మిట్టపల్లాలలో సుఖదుఃఖాలలో మధ్య తర్కాల్లో వ్యక్తికి కర్తవ్యతా మార్గదర్శిత్వం కలిగితే, కవి ద్రష్ట కనుక ధర్మోపదేశం చేస్తాడు. అంతమాత్రంచేత వీటిని కేవలం ధర్మోపదేశానికి మాత్రమే యేర్పడ్డ పుస్తకాలుగా పుట్టిన పురాణాలుగా ఊహించరాదు.

ఇక సాహిత్యక్షేత్రం చూతాం. కాళిదాసు భవభూతి శ్రీహర్షుడు మొదలైనవారు దానికి అధిపతులు. వారున్నూ తమ తమ గ్రంథాలలో ధర్మసూక్ష్మాలనే బోధించారు. కాళిదాసు తన నిగుణను రసనాపాటవంతో కుమార సంభవంలో ధర్మమయమైన చిత్రాన్ని చిత్రించాడు. పార్వతి తపస్సూ హిమవంతుని శివానురాగమూ అసాధ్య సాధనలే. ఇట్టి మహోత్కృష్టములను అలౌకికములను సృష్టించి, కాళిదాసు అలౌకిక సృష్టికర్త అయినాడు. శాకుంతలంలో తపోవన యుష్మాశ్రమంలోని పశుపక్ష్యాదులు సయితము శకుంతల యెడల మహానురాగం చూపించినయి. ఆమెను దుష్యంతునిదగ్గరకు కణ్వుడు సంప్రదాయంగా శకుంతల పెంచిన లేడికూడా వెంటపడ్డది. చెట్టుచేమలు తమ తమ గర్భాలతో దుఃఖభావాన్ని వెలిబుచ్చినయి. మానవునిలో వుండే త్రిగుణప్రవృత్తికి కాళిదాసు విసుగుచెంది, అథవా రజస్తమోగుణవృత్తిని సహించలేక, భగవంతుని సృష్టికి ప్రతిసృష్టిగా కేవలం సత్వమయమైన ఒకానొక పుణ్యాశ్రమాన్ని సృష్టించుకుని, తపోవనములో ప్రతిపాత్రఅయి, యథేష్టంగా విహరిస్తూ యీ లోకప్రపంచాన్ని విస్మరించాడు. ఇటువంటి సత్వమయ సృష్టులు యే ఒక్క సందర్భంలో అనో కాక, రఘువంశంలో కుమారసంభవంలో శాకుంతలంలో తనివితీరా సృష్టించుకుని తన వాంఛ యిదని తెలియచేసూ—, యీశ్వరుడు సృష్టించిన త్రిగుణమయ సృష్టిలోని లోపం తెలియజేస్తూ, ఉండవలసిన సత్వమయ జగత్తును సృష్టించి, 'ఆదర్శవాది' ఐనాడు. ఇట్లా ఇది దేవుడక్కడో కాదు. ఆయనా అంతే. అతడు ఆదర్శవాది. వాస్తవవాది. రస వాది. మార్గదర్శి. ఇంకా యేమున్నా ఉంటే అనీ. ఇక—భవభూతి తన ఉత్తరరామచరితంలో శ్రీరామానుతాపం చిత్రించిన విధం అద్వితీయం. దానిలో ముఖ్యంగా మూడవ అంకంలో శ్రీరాముని ధర్మ ధ్యానయుం ప్రతిబింబిస్తుంది. ఆ చిత్రమవలోకించేవారికి ప్రాచ్య సాహిత్య పఠనంవల్ల కలిగే ధర్మానురాగం యింతింత కాదు. ఇట్లా మానవ స్వభావం ఎంత దూషితమైనప్పటికీ ప్రాచ్య సాహిత్య పఠనంవల్ల యెంతటి ధర్మానురాగం కలుగుతుందో అది విడిగా వ్రాయాలంటే మామూలు కలాలకు సాధ్యం కాదు.

పాశ్చాత్యసాహిత్యం పఠించినందువల్ల వచ్చే ఫలం మాత్రం మన సాహిత్యాలంతటి కేవలం విజాతీయం. విభిన్నం. సాహిత్య భూషణాలు, సర్వాంగసౌందర్యజనకాలు, గౌరవదాయకాలు, ధర్మనైతిక సంప్రదాయాలు అయిన మహారత్నాలు ప్రాచ్యసాహిత్యంలోవలె పాశ్చాత్య సాహిత్యంలో లభించవు. అందులో మానవసంఘముల వ్యక్తుల చిత్రణములు లేకపోలేదు. ఆవున్నవి ప్రాచ్యసాహిత్య చిత్రణములవలె ధర్మగౌరవ పూరితములు కావు. ధర్మం అక్కడక్కడ చిత్రించబడింది గాని వ్యక్తులయొక్క చేష్టల అహంకృతుల అనర్థ ప్రవృత్తుల, అవినీతి సంగతులయందు మాటుమణిగి, బయటకు రాలేకపోతున్నది. అక్కడవున్న ధర్మం దుష్ప్రవర్తనములలోని గంతుకొయ్యలవలె వినబడదు. ఒకవేళ వినబడినా దానికి ప్రాధాన్యం లేదు. ఏమంటే, భయంకరగర్జారావాల విరళ ప్రచారానికివలె దీనికి ప్రచారబాహుళ్యం లేదు కనుక. ఇట్లా అక్కడక్కడ ధర్మలేశాల చిత్రణంవున్నా అది ప్రస్ఫుటం కాక ప్రచ్ఛన్నమై ధర్మజ్యోతిని బయట పెట్టజాలకున్నది.

"ప్రాచ్యసాహిత్యంలో మెచ్చుకోదగ్గ ప్రకృతి చిత్రణం లేదు. మేము మంచి ప్రకృతి చిత్రకారులం" అనే అహంత అప్రాచ్యుల కున్నది. వాస్తవానికి ప్రకృతి చిత్రణం రెండు సాహిత్యాల్లోనూ ఉంది. కాని వాటి రెంటిలోనూ భేదమున్నది. పాశ్చాత్య సాహిత్యంలో ప్రకృతి నగ్నమూర్తి; ఆర్య సాహిత్యంలో సాలంకృత. ఆంగ్ల సాహిత్యంలో మానవ ప్రకృతిలోని పాశవ–ఆసుర ప్రవృత్తులకు గౌరవం; ఆర్యసాహిత్యంలో కేవలం దైవీ ప్రవృత్తులకే గౌరవం. అయితే మన సాహిత్యంలో మాత్రం ఆసుర–పాశవ చిత్రణం లేదా? అంటే—యిక్కడ పాశవప్రవృత్తి మనుష్య విజ్ఞానంలో మునిగి, జయించబడి బయటకు కనబడక అణగిన పడిపోయింది. ఆసురప్రవృత్తి దైవీప్రవృత్తి చిత్రణముందు నిలువలేక పారిపోయి యెక్కడో తలదాచుకున్నది. మన సాహిత్యంలోవున్న ఆసుర–పాశవ ప్రవృత్తులు ధర్మ–దైవీ ప్రవృత్తులచేత పరాభూతాలు. కనుక వెన్నెలలో దివ్వవలె నిస్తేజస్కాలు. ప్రాధాన్యం దైవీప్రవృత్తికే.

ఆంగ్ల సాహిత్యంలో మానవ ప్రకృతిలోని పశు భావాలు, ఇంద్రియలోలత ప్రధాన వర్ణనీయాంశంగా ఉండటంవల్ల దైవ భావాలు దానిలో దాగి ఉన్నాయి. బయటకు రాలేవు. కాగా ఉభయసాహిత్యాలకు రచనోద్దేశాలే వేరు వేరు. ఆంగ్ల సాహిత్య విషయంలో షేక్స్పియరును చూతాం.

షేక్స్పియరు మహాకవి. ఇతని రచనలలోని ఒక్కొక్క వ్యక్తి నిజంగా తిరుగాడుతూన్న చైతన్యయుక్తమైన మనిషి; రచనలోని పాత్రగా తోచదు. ఇట్లా సర్వమూ సజీవంగా సృష్టించి లోకానికి మహోపకారం చేసిన మహానుభావుడు షేక్స్పియరు. ఈకవి విషాదాంత నాటక రచనలో అలౌకికమైన ప్రజ్ఞావంతుడు. అందువల్లని సృష్టికి ప్రత్యేకత ఉన్నది. వినా సంయోగాంత నాటకాలుకూడా కడుసమర్థతతో వ్రాసిన మహామేధావి. ఏమైనా సంయోగ–వియోగాంత ఉభయ రూపమైన తులలో అతని మొగ్గు వియోగాంతాలకే. అవే అతనికి యింతకీర్తి ప్రతిష్ఠలు తెచ్చి అతడు పోయినా చిరంజీవిని చేసినయి.

ఒకరి గొప్పతనం తెలుసుకోవాలంటే ఆ జాతియొక్క సిద్ధాంతాలు పరిశీలిస్తేనాని గొప్పతనం బయటపడుతుంది. ఓ జాతిలోని వ్యక్తి దానిని మినహాయించి విడిగా వుండలేదు. క్రైస్తవమతం "మానవు

నిలో పాపాంశం యెక్కువగా ఉన్నది. మంచి చాలా తక్కువ. రజస్తమః ప్రవృత్తు లెక్కువ. కాబట్టి చాలామంది విముక్తులు కాలేరు. కారు" అని సిద్ధాంతీకరిస్తున్నది. అందుచేత ఆ సమాజంలోని కవి శిల్పులు స్వమతసిద్ధాంతానుసారం రజస్తమోగుణప్రధానంగానే రచన సాగిస్తారు. అట్లా కాక విడిగా స్వసిద్ధాంత భిన్నంగా ఉండే రచన యథార్థం కానేరదు. కాబట్టి ఒక్క షేక్స్పియరే గాక యితర పాశ్చాత్యకవి శిల్పులును తమ తమ రచనలలో రజస్తమోగుణాలకే ప్రాధాన్యం యిచ్చి వాటి వికాసాన్ని ప్రదర్శించారు. వాటినిబట్టి మొత్తంమీద యూరోపియను జనసంఘంలోనూ, దాని చరిత్రలోనూ విశిష్టదోషా లెట్లా వుంటాయో వాటికి అనుగుణంగానే షేక్స్పియరు రచనా సాగింది. కాగా వాటన్నిటికీ యీ రచన ప్రకృతి అన్నమాట. స్వమతసిద్ధాంతం ప్రకారం మానవుడెంత పాపియో అతని సృష్టిలోని పాత్ర కూడా అంత పాపే. అతని మత ప్రకారం రజస్తమోగుణసముజ్జ్వల ప్రవృత్తిని ప్రజ్వలింపజేసి సమృద్ధంగా వాటి ఘోరభయానక దృశ్యాలను చూపించాడు; నరక యాతనలను సృష్టించాడు; అవి నిర్భరములని నిరూపించాడు.

తారతమ్యం:

ఇట్లా ఒకరు నరకాన్ని సృష్టించి దానిలోని యాతన లన్నింటినీ నిరూపిస్తే, యింకొకరు స్వర్గాన్ని సృష్టించి దాని సుఖసౌందర్యాలను వర్ణించి, దాన్ని పొందాలనే భావనలకు జనాన్ని త్రిప్పటానికి చూశారు. ఇద్దరూ తమ తమ విశ్వాసాలతో రచనలు సాగించారు. కాని ఒక్కమాట. ఆంగ్లరచన చాలా కాలం క్రిందట సాగింది. దానికి కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే ఆర్య సాహిత్యం ఉదయభానుని వల్లె బయలుదేరి ప్రపంచానికంతకూ భిక్ష పెట్టింది. అప్పటికే ఆర్యకవులు వాక్కు - దాని ప్రాధాన్యము, దాని పుట్టుక, దాని సార్థక్యమూ మొదలైన శాస్త్రవిషయాలు అమూలాగ్రం తమ ఘనతపస్సుతో సాధించి, సరస్వతీదేవి ఉగ్రమూర్తిని, ఆమె అధికశోభను తనివితీరా చూశారు; ఒళ్ళంతా కన్ను చేసుకుని చూచారు. చూడటమే కాదు. ఆ మధువును తృప్తిగా ఆస్వాదించారు. ధన్యం చేసుకున్నారు. కాని నేటికి కూడా పాశ్చాత్యవిద్వాంసులు వాగ్దేవి చీర కొంగు కూడా చూడ లేకపోయినారు. మనవా రేవాడో దాని లోగుట్టులో లేరు. ఇప్పటికి యింకా ఆమెను దర్శిస్తూనే ఉన్నారు. ఆ దేవితో తమ ఆనందం చెప్పుకున్నారు. చివరకు ఆ దేవి 'వీళ్ళే మనకు శరణ్యం' అని నమ్మింది. ఒకప్పుడు తనను అమ్ముకొంటారేమోనని భయపడ్డది. అల్లాగే సామాన్యకవులు ధనలోభంతో కుక్షింభరులై కొంతమందికి అనేక రస్తే. పాపం ఆ దేవి వచ్చి మన పోతన్నగారితో మొరపెట్టుకున్నది. ఆయన 'కాటుక కంటినీరు...అమ్మ భారతీ!" అని అభయం యిచ్చాడు. మరొక ప్రౌఢకవి యీ దేవిని పవిత్రవాణిని యింకో కళ్ళు తెరకుండా పిచ్చిపిచ్చిగా మాట్లాడకుండా చివరకు మనసా కూడా స్మరించకుండా చేయటానికా అన్నట్లు "వాణి నారాణి" అన్నాడు. అతి ఉద్ధతాశీర్వాదుడైనాడు. ప్రకృతిపురుషులు కలుసుకున్నారు. అంతే. జగదుత్పత్తి ప్రారంభం.

పాశ్చాత్యకవిలోకంలో యిటువంటిదేమీ కనబడదు. ఎంత కాలమూ 'మానవుడు—అతని రజస్తమోమయ ప్రవృత్తి—దాని విలయ

తాండవం—దానివల్ల వచ్చే దుష్ఫలితాలు యివే కనబడేవి. కాగా మన ఆర్యసాహిత్యంలోని సర్వసంపద మీను జిజ్ఞాస దయ దాక్షిణ్యం ధర్మప్రవృత్తి యివేవీ అనార్యసాహిత్యంలో కనబడవు.

మొత్తంమీద షేక్స్పియరు సామగ్రి అతని సృష్టికి అనుకూలంగా ఉన్నది. అతని వియోగాంత నాటకాలు అతని రచనకు ధ్వజాలు. వాటిలో అతను యాతనలు సృష్టించాడు. నరకాలను పోతపోశాడు. వాటి రెంటిలోని దుఃఖాగ్నులను కళ్ళకు కట్టినట్టుగా చేశాడు. కాగా అసురసృష్టికి ఆ నాటకాలు ఉపకరించేటంతగా దైవసృష్టికి కావు. సామాన్యంగా లోకంలో మామూలు మానవజీవనంలో వుండే పశుప్రవృత్తుల ప్రబలరూపం యీ నాటకాల్లో కనబడుతుంది. వాటి అంత్యపరిణామం రక్తపాతం. ఒథెల్లో నాటకంలో యిల్లాగే జరిగింది. రక్తపాతం అన్యాయమనుకోకుండా కారణాన్ని ఒథెల్లో గంచే యుక్తి చూపుతాడు. ఏమీ యెరుగని అమాయకురాలు డెస్డిమోనాను వ్యభిచరించిందని అనుమానించి ఒథెల్లో చంపటానికి వస్తే,

"Des:—O! banish me my Lord! but kill me not.

Othe.—Down, Strumpet.

Des:—Kill me tomorrow. Let me live to-night.

Othe:—Nay, if you strive.

Des:—But, half an hour.

Othe:—Being done, there is no pause.

Des:—But while I say one prayer.

Othe:—It is too late"

అని నులిమి చంపుతాడు. ఇల్లా వాళ్ళిద్దరికీ సంభాషణ జరిగి చివరకు పశుబలం జయించింది. మొదట ఒథెల్లోలో పశుప్రవృత్తి ప్రబలంగా చెలరేగి చివరకు రక్తపాతం చేయించి తీరింది. అయితే యీ రక్తపాతానికి యింకో అనేక కారణాలుండవచ్చు. లోభమో ద్వేషమో స్త్రీ యెడల సంశయజనిత క్రోధమో యింకా దేనికైనా యిట్లాగే యింకేమైనానో. అందులో యిక్కడ స్త్రీ యెడల సంశయం. ఇది బజారు మనుష్యుల్లో సాధారణంగా జరుగుతుండే ఒకానొక సామాన్యమైన లౌకికావస్థ. ఇట్టి అవస్థను చూపే కవి విషాదాంత నాటకాలూ—, ఒథెల్లో - మేక్ బెత్ - ఇయాగో-రోమియో మొదలైన అమానుష పాత్రలూ సృజించాడు. వీటిలో అనగా యీపాత్రలలో వున్న విశేషమేమంటే, వంచకత, హంతకత, ఆతతాయిత, వీటివల్ల కలిగే యమనరకం, దుఃఖాగ్ని కాగా - యీరచనలలో సృష్టించింది మామూలు మానవులనే అయినా, వారికి అంతశ్శత్రు ప్రాబల్యం మామూలు జనులకంటె వేయిరెట్లెక్కువై, మనుష్యత్వ సీమను దాటి అసురలోకంలో ప్రవేశించినాయి. వారి ప్రకృతికి హద్దు లేదు. లోభము మొదలైనవి సామాన్యజనుల్లో కొంచెం యెక్కువే అయినా, అక్కడవి వాటికి కొంతవరకైనా హద్దుంటుంది. ఇక్కడది లేదు. పాశవిభావం మొలకెత్తి పెరిగి, పెద్దదై, నానా చింకరబింకర జరిగి, రాజపత్నియైన స్త్రీరత్నకు ఒకానొక మహాయోధుడు పాల్పడ్డాడంటే యిక నా పాత్రను గూర్చి విచారించటం సమయం పాడుచేసుకోవటమే.

ఇటువంటి స్త్రీవధే కాదు గాని, స్త్రీ మానభంగ ప్రయత్నమే భారతంలోనూ జరిగింది. రథులు, అతిరథులు, మహారథులు, యోధులు, మహాయోధులు మొదలైన భారతప్రభృతులతో నిండివున్న నిండుసభలో తమ్ముడు అన్న ఆజ్ఞతో ద్రౌపదికి మానభంగం చేయటానికి పూనుకున్నాడు. సభలో ఒక్కరూ 'యిది తప్పు' అని అనరు. అనలేదు. అనలేరు. అయినా ద్రౌపది త్రికరణశుద్ధిగా శ్రీకృష్ణభగవానుని ప్రార్థించగా ఆయన వస్త్రదానంచేసి భారత వనితా మానసంరక్షకుడైనాడు. అనర్థం తలయెత్తింది. కాని దాన్ని ధర్మం జయించింది. ధర్మప్రతాపం ముందు అనర్థం దూదిపలె యెగిరిపోయింది. ఆర్యులకు అనార్యులకు యింత తేడా ఉన్నది.

ఇక మేక్ బెత్ రాణిని ఒక జర్మను విమర్శకుడు (శ్లెగల్) 'రంకులాడి' అన్నాడు. దానిలో ఉన్న కృతఘ్నత సాహసము నిర్దయ యిత్యాదివి రాక్షసులకు చెల్లునుగాని మానవులకు కావు. చూడండి. "అవసరమైతే నేను పాలిచ్చి పెంచిన పసిపాపనైనా ముక్కలు ముక్కలుగా చెక్కగలను" అని ఒకచోట మేక్ బెత్ అన్నది.

అయితే, మనకూ భాగవతంలో పూతన ఉన్నది. వీరిద్దరిలో కృతఘ్నత నిర్దయ ధర్మద్రోహమూ సమానాలే. ఇయాగో సామాన్యకారణప్రేరితుడై తనకు అన్నదాత, ప్రభువు అయిన ఒథెల్లో చేత స్త్రీహత్య చేయించి, మానుష సీమనుండి భ్రష్టుడై రాక్షస సీమల్లో కాపురమున్నంతపని చేశాడు. ఇటువంటివే మిగిలిన పాత్రలూనూ.

అయితే, మన భారతంలోనూ గదమునెరించి అసురప్రకృతి దుర్యోధనరూపంగా తాండవించింది. తన ఆవేశంతో మహాత్ములయిన ద్రోణాదులనుకూడా సూదంటురాయి యినుమునల్లే ఆకర్షించి, వారి నీతిని ప్రతాపాన్ని యుద్ధంలో నాశనం చేసింది. తల్లిగాని తండ్రిగాని భీష్ముడుగాని హితం బోధిస్తే దాన్ని పెడచెవిని పెట్టింది. తనకు తోచినంత చేస సాగుతున్నది. దానితో దేవద్రోహం గురుద్రోహం బంధుద్రోహం జరిగింది. ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలోనే మహాభీషణ సంగ్రామం సంకల్పించి, భూమండలాన్ని యావత్తూ గజగజలాడించింది. అయితే చివరకు వంశనాశనమైంది. మళ్లా ధర్మభానుడు ఉదయించేసరికి అధర్మాంధకారం యెక్కడికక్కడే పారిపోయి, తలదాచుకునేందుకుకూడా చోటులేక సర్వాత్మనా నశించింది. ఇటువంటి దీనికి ప్రతిగా ఆంగ్లసాహిత్యంలోనూ "పారడైజ్ లాస్ట్" ఉన్నది. ఈ రెంటిలోని విషయాలకు తౌల్యమూ ఉన్నది.

అడ్డదారి

శ్రీ "కందిల"

జనతా ఎక్స్‌ప్రెస్ పిఠాపురం స్టేషన్ వదిలిపెట్టేసరికి వేకువ జామున అయిదుగంట లయ్యింది. తెల్లగా వెలుగు రావడానికి ఇంకా ఒకగంట పడుతుంది. రైలుదిగి అంజనేయం టి అలవాటుగా దిగినవాడు అవతారంగారే. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ పిఠాపురం చేరువన కుమారపురంవైపు పోతున్నారు. కుమారపురానికి రోడ్డునబడి వెళ్లాలంటే రెండు మైళ్లు నడవాలి. అడ్డ త్రోవవుందికూడ; అవతారంగారికి ఆ దారి సుపరిచితమైనదే. రెండుతోపులు దాటి సుళ్లగట్టు పట్టుకొంటే అరగంటలోపలికి ఇల్లు చేరుకుంటారు. ఆ తోపులలోను ఒకటి తెల్లజామితోట. రెండవ దానిలో సమపాళంలో ఏపుగా పెంచబడ్డ మావుళ్లు, నారింజలు, పనాసలు ఉంటాయి. మావుళ్లు పూతమీద వున్నాయి. పనాసలు పసుపుపోసుకున్నాయి — ఎటొచ్చీ నారింజలే పుష్కలంగా ఫలించి ఆకుపచ్చ గానికి దక్కని ఫలాల్ని అక్కడక్కడ రాల్చి భూదేవి ఉపాసిలా నిక్షేపిస్తున్నాయి.

అవతారంగారు తోటలో అడుగు పెట్టేసరికి ఇంకా చీకటి వుంది. ఆ చీకటిలో క్రిందబడిన నారింజపండ్లు స్పష్టంగా కనబడుతున్నాయి. తోటను గంధాకందర చేస్తూ కొన్ని కోతులు అటూ ఇటూ కొమ్మలు దిగి గంతులు వేస్తూ కిచకిచలాడుతున్నాయి. ఎన్నడూ లేనిది అవతారంగారు అక్కడ కొంచెం నిదానించి ఆగారు. ఒకటి రెండుపండ్లు తీసుకొని చేతిసంచిలో వేసుకొందా మనిపించింది. చుట్టూ కలయజూచి వ్యక్తి లేరు గదా అని తనకు తానే గుణించుకొని రెండుపళ్లు పైకితీశారు. చిక్కని రంగుతో చిక చికలాడుతూ ఆ నారింజలు ఆయన్ని ముగ్ధపరుస్తూ లోలోపల అతని కొంచెం లోతుగానే రగిల్చాయి. అనుకోకుండా నవిపించి ఒకపండును ఒలవడం ప్రారంభించారు. గోటిని చొనిపి చొనపగానే మెత్తగా దాని తోలు విడిపోతోంది. ఇంతలో వెనుకనుంచి మనుష్యుల నవ్వులికి డయ్యింది. అప్పటివరకు ఆ ధ్యాసలో లేని అవతారంగారు తలఎత్తి అటు చూశారు. ఇద్దరు వ్యక్తులు ఆయనవైపే తీక్షణంగా ఆయన్ను ఒక దొంగను చూస్తున్నట్లు పరికించుకొంటూ రావడం పసిగట్టారు. తక్షణం ఆయన కోపం తన్నింది. ఏమీ ఎరగనివానికిమల్లె ఆ రెండు నారింజపండ్లు క్రిందికి జారవిడిచారు.

"అగలాగ! ఎవరు నువ్వు? తెల్లవారిందా దొంగతనానికి?" అంటూ అవతారంగార్ని ఎదురొస్తున్న ఇద్దరిలో ఒకాయన ఉరిమి నట్లు గర్జించాడు. ఆయన ప్రక్క నేవున్న వాడొకడు — బహుశా ఆయన తాబేదారు కావచ్చు—పొడుగాటిది అయినా అయనకు మదుపు ఇచ్చాడు. అవతారంగారు అదోరకమైన తీక్షణతలో—చేతియుక్తి ప్రయోగించారు. కాని ఆ పాచిక పారుతుందా పారదా అని నిశితంగా ఆయన మీదనాపటికు ముందుకు వెళ్లలేకపోయింది.

"అరేరేటండీ అలాగంటున్నారు? నేనేమీ దొంగతనం చేయలేద — మా వూరికి ఈ తోపుమీదుగానైతే గొందుపుంతలు అడుగులు కలిసివస్తాయని ఈ దారిన వస్తున్నాను" అంటున్న అవతారంగారిని మిర్రగా చూశాడు యజమాని. ఇంతలోనే ఆయన ఉద్యోగుడు - తుణం క్రితమే - విరగబూచిన అంటుమామిడి గున్నక్రింద అవతారంగారిచే దల్లగా జారవిడిచబడ్డ రెండు నారింజల్ని ముందుకు పట్టుకొచ్చి "అబద్ధా లెందుకు బాబూ? తమరిక్కడ లేకపోతే ఈటిన్ని దల్లగా ఒలిచినవారు? మామంచి-ఒదానికి తోక్కకూడా దీసినవారు—కొంత భోంచేద్దామని గాబోలు" అన్నాడు పళ్ళు ఇకిలిస్తూ.

"ఏమో. అది నాకు తెలీదు. నేనేమీ యెరుగను" నిర్లక్ష్యంగానే దబాయించారు అవతారంగారు.

"పురాగా దొరికికూడా బుకాయిస్తావేమయ్యా. పెద్దమనిషివి. ఎక్కడైనా తీసేసిందా తోడిగిన మామిడిపళ్ళు నారింజల్ని రాల్చి తినా? అందులోనూ పళ్లను ఒలిచి పడేస్తావేమిటి?" తననే పట్టుకు పిని పెట్టాడు ఆసామీ.

మాను అవతారంగారు మళ్ళీ క్రిందపడికూడా పైచేయి నాదే అనే పద్ధతిగా ఇంకా మొరాయించి "అయితే తోట మీదిగదా అని మీమాట చెల్లనిస్తారట. అదేపని కోతులు అంతా నాశనంచేస్తున్నాయి. తెల్లవారుజామున రెండుపళ్ళు కోసుకొచ్చి తినిపిస్తేనే ఇక్కడ వాటికి ఏమైనా ఘనకార్యమా?" అన్నారు.

"ఔనౌను. మనుష్యులుకూడా కోతులే. కోతులు క్రమ క్రమంగా మనుష్యులయ్యాయంటూ మనుష్యులు క్రమక్రమంగా కోతులౌతున్నారు ఎందుకండీ అంత కష్టం? మీ వడిచేయి ఇటు చూపండి. మీ గుట్టు వదే బట్టబయలు చేస్తుంది." అంటూ ఆసామీ, అవతారంగారి చేతిని చివాలున లాక్కొని తన ముక్కు దగ్గర పెట్టుకొన్నాడు. గుమ్మని నారింజకాయ వాసన ఆయన ముక్కుపుటాలకి సోకింది. అవతారంగారి బొటనవ్రేలిమీద దమురు చారికలు ఇంకా ఆరనేలేదు. ఆయన మొగం వెలవెలబోయింది. కత్తివేటుకు నెత్తురుచుక్క లేదు నుదుటిపై. నోటిమాట పెకలడం లేదు. మౌనంగా తల వాల్చేశారు.

"లేచివచ్చేల మంచిదిగాదు బాబూ. పాపిష్ఠి పారకేసా. పెద్ద పెద్ద మారాజులే చిన్నకి చిత్తక్కి కక్కుర్తి పడతావుంటే ఈ నాటి కొచ్చిందా? ఇవన్నీ కోరక్క మా యజమాని మన్నిస్తుమ్ము గుంటపుకుంటాడు." హేళనగా మళ్ళీ పకలిస్తూ వెక్కిరించాడు అవతారంగారి అవస్థను తాబేదారు.

"చాలు పదండి ఈపాటికి. జాగ్రత్తగా మసులుకుని ఇల్లు చేరుకోండి." అని ఆ యజమాని, ఉద్యోగుడు తోటలో తమ మకాం

వైపు మళ్ళిపోయారు. అనంతారం గారికి తను ఎదుట నంతా శూన్యముగా వున్నట్లు, కళ్ళు చీకట్లు గమ్మినట్లు ఏమిటో ఒక బరువుగా అడుగులు ముందుకుపడ్డాయి.

2

తెల్లగా తెల్లవారింది. సూర్యోదయానికి ఇంకా ఒక అర్ధగంటకు పైగా వ్యవధి వుంటుంది. అనంతారంగారు ఇంకా ఆ నారింజ తోటను పూర్తిగా అధిగమించి బయటపడలేదు. అతను ఆయన్ను బయటకు పొమ్మనకపోయినా ఎంత వేగిరపడుతున్నా అక్కడనుంచి తప్పించుకోలేక పోతున్నారు. పదిబారల దూరంలో తోటకు కంచె కనబడుతోంది. అది దాటితే మళ్ళీ ఊళ్లు తిరుగుతుంది. ఇంక అక్కడకు అంది పుచ్చుకున్నట్లు వుంటుంది కుమారపురం. అయితే ఈ కాసేపటిలోను అనంతారంగారికి గొడవ మళ్ళీ ఎక్కువై పట్టుకుంది. చెట్లక్రింద రాలిపడిన నారింజపండ్లు చితికితిలబడుతూ కొట్టవస్తున్నాయి. నిజంగా ఒక్క పండునయినా అంటుకోకుండా వుండడం మనిషితరం గాదు. కాని అనంతారంగారు మళ్ళీ ఆ పళ్ళను ముట్టుకోవలసిన మాట కాదు.

అయితే అనంతారంగారు మనిషి. రక్తమాంసాలు గల మనిషి. ఆశాపాశం చేత బాధింపబడ్డ మనిషి. అసలు కోరిక తీరని అంతే. అది తీరేవరకు నిద్రపోదు. మనను నిద్ర పోనివ్వదు. తప్పనిసరిగా ఎట్టిదయినా తలపెడదానికి మానవ ప్రవృత్తి పూనుకొంటుంది గాని ఇది మహాపాపమని గాని, భ్రాంతి అని గాని వదలిపెట్టదు కదా!

కాలనిలో తామరతూడుకై ఎగబడే ఏనుగు పొంపలి ఉంటుందని తెలిసీ కూడా దాన్ని లక్ష్యపెట్టదు.

ఇక్కడ ఇంకొక వైపరీత్యం సంభవించింది. కోరికకు ప్రక్కదైన ప్రతికారంకూడా జతపడింది. అది కేవలం అవసరం; కాగా మూర్ఖత్వం. అనంతారంగారనుకొంటున్నారు. "ఈ నాలుగురోజుల్లోను ఇంతలోకే ఎవరు వచ్చి వస్తారు? కాకపోయినా మనిమంత మనిషిని పట్టుకొని, వెనకది, రెండు పండ్లు తీసుకొంటేవాళ్ళు తిరం – దానికింత యాగీనా? ఇప్పుడు ఎండో స్తాడో మాస్తాగా? సంచివిండా ఎత్తుకొని కంచె దాటేస్తాను. వాళ్ళు ఒకవేళ ఆ మూలనుంచి చూచినా ఇక్కడకు వచ్చేసరికి నేను నా తలవాకిట్లో వుంటాను. అప్పుడు ఇది తమ పళ్ళని ఎలా గుజాయించేవాడు? వాడుగూరివాడు ఇక్కడికొచ్చి తొటకొన్నాముగదా అని ఇంత వాగడా?"

మనస్సు ఒక నిశ్చయానికి వచ్చేవరకి పనిచెయ్యడానికి శరీరం దానంతటది ఉరకలు పెడుతుంది. మరి కాసేపటికి అనంతారంగారు వంగి చెట్లక్రింద రాలిన చెంతవేసి నారింజపండ్లు అనాటిగను కుపైగా సంచిలో వేసుకొన్నారు. అక్కడితో ఆగారా? చేతలో వీ వున్న ఇ కొమ్మ చెట్టుక్రింది పళ్ళు అయినా మరీ బలంగా లాక్కున్నాయి. అనంతారంగారు ఇప్పుడు భాగ్యపడినా లాభం లేదు. కాని ఇది మన భ్రమ. లేకపోతే చోపగందూరం తిండికంతో కోరికవల్ల ఈడ్వబడ్డ మనం అనే ప్రోసివేసి సుడిగుండంలోంచి బయటపడగలమా? మహామహులు సుడిలో పడినారు. మనము అనంతారంగారూ ఒక లెఖ్కా? అంతే. ఆ సుడి రెండింటచేసుక్రింది

కారణమైనందువల్ల పైపు కంగారుగా లేదా అది భూమికి లేచిరాని పంటగా ఆయన చెయ్యి దానికి అందుకోలేకపోయినట్లు, అప్పలాక్కుని కూడా పట్టించుకోని అంగీవమనిషి లేచి నిలబడి తిరుగుతుండగా దానికి కూడా ఎంతమాత్రమూ ఆస్కారంలేని చిక్కులో ఇరుక్కుపోయారు. బలిష్ఠమైన ఒక మూర్తి హస్తం, ఉక్కు చెయ్యి అనంతరంగారి జబ్బని పొడిచి పట్టుకొని నూనిమీదకు అడుగు వేస్తున్నట్లుంది. తిరుగుతూ చూశారు. గంటకిపైగా సాలిగ్రామం ఆయన చూచిన కోటయజమానిగారి ఉద్దాగాని పంగా అనంతరంగారు బందీకృతులై వున్నారు. ఆ కోటలోని జనవత్వాలు అనంతరంగారిదాటికంటె ఎన్నో రెట్లు హెచ్చు. ఆయన వాడినుంచి విప్పించుకు పోవాలని ఆలోచించినమంత మూర్ఖత్వం మరొకటి వుండదు. ఎంచేతంటే ఆ ప్రయత్నం వృథా. ఒకవేళ ప్రయత్నిద్దామనుకొన్నా ఆ ప్రయత్నం ఉద్దాగాని మరింత దగ్గరగా బిగించి రాముచేలో అవస్థను విపరీతంగా ప్రమాదభరితం చేస్తుంది.

ఉద్దాగాడు పెద్దపెద్ద అంగలేసుకుంటూ అనంతరంగారిని అక్కడ తోటమధ్యనున్న ఆ చీకటి పాకమధ్యలోకి ఎత్తియున మహాదివ్యమైన పంహోపనా గూఢుడైన వ్యాఘ్రుడులాలె ఆ వాయించి కూర్చున్న యజమాని ముందు పొడిచి పెట్టాడు. అనంతరం గారు కొంచెపింపు క్రితమే కేవలం గొంతు పూర్తిగా ప్రాతిమైన హాస్యాత్తో అనను పడిగపుచ్చిన యజమానివివరాలు వెంటుతూ తిలకించుకొని విన్నవించారు ఆయన ఇప్పుడు తెరుస్తూ; కొంచు ఒక ఘూంకారం; పెరుమ పెద్దమనిషి.

"ఏమండి మీను మాటంతో పెట్టిన గడ్డ చాలతీదన్నమాట! లేకపోతే ఇక్కడ తన్ని నాక్కొంత కుడ్డవాకలు, ఆగారనివు లేటలేలిం నాటకానికి వచ్చినట్లు చనా! మీ ధైర్యానికి మాకు ఆశ్చర్యం కలుగుతోంది. తోటకొనకిక్కన్నా కళ్ళ వాగుగూర అపాయాలు గదా అని మీ ధీరుకే బోలు! ప్రాయము కోద మీకు మాకు ఒకటే. తిల్లా అంటే. ఇప్పుడు నిక్కిక్కడ చెట్లకు రెక్కలు విరిచకట్టే తొక్కలాలి సీపవస్తాదు కొండాదానికి! ఇప్పుడైనా కొంచెం లేదని వప్పుకుంటావా? లేక కొంచెం మందివింద వుంపుకొని కూడా బుకాయిస్తావా? ఏమీ — ఈ పంచి వారిగారు. నేను కలగంటున్నాను. అంటావా?" అని ఉరాయుతూ ఉద్దాగాడికి సంజ్ఞ చేశారు. ఆ పంచిలో మన్నవర్ని కలిపెయ్యమని. వాడు మెరుపులో ఇంటి ఖాళీచేశారు. అక్కడ ప్రోగుపడ్డ వాటిలో ఎనిమిదివారంత పండు, రెండు చెక్కలు. రెండుపంచెలు. ఒక పలాత — ఎమోషం పెనివారి పద్మాలవా, ఒకపూలు స్వెటరు, గెంటుమూడు గోగ తల చంమలు ఉన్నాయి. అనంతరంగారు నేరం రుప్పుకొబట్టి పరిపోయింది. లేకపోతే ఆ రాత్రికంలో యజమాని ఆజ్ఞకు బద్ధుడై ఉద్దాగాడు ఆయన వెన్నెవ రిపుపెట్టి వుండేవాడు. "ఏడికి తిగిన వాడి చెయ్యాలి అప్పుడు గాని గోకం నప్పగా వుండదు." అని అనంతరంగారి గానం వాము, స్వెటరును తెలియజేశారు. ఆయన వంటలో ఉద్దాగాడు, యజమాని వాటిని ఎంచుకొన్నారు. ఇంకొంచెం కలిపి ఉద్దాగాని భుజమీద్యదమంచి 'అగ్నికీలలో హోమాలకా పలాత — ఎమోషం పెనివారిది అక్కపత్యరిది — అని అంటూ

మానిని మాచి జారిపడి విచారిస్తున్నట్లుంది. లేక అది అవమానంతో తనకు ప్రాప్తించిన దానిపతనానికే గుఖించిందేమో!

అనంతరంగారు నోప్పు ఎంతో నా పేవటికి మూర్ఖంగా అయ్యింది. వంచికలు రాత్రికుండా ఆ కాల భాగుని ముఖారవిందం చూడలేక వీసుపడుతున్నట్లు, అప్పటేలాకు గవలిమా జరుగుతట్లు చిత్తింపో గ్రామంలో ప్రవేశించి తిరిగులుడుతుం చూడడానికి దిక్ పయాణం చేస్తున్నట్లు అనంతరంగారు కుమారపురం ప్రవేశించారు.

3

ఈ సంఘటన జరిగిన తర్వాత మూడుసంవత్సరాలు కాలవాహినిలో కలిసిపోయాయి. కాలం తనతో బాటు ప్రపంచంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చింది. కొందరు గొప్పవారు కొద్దివారయ్యారు. మరికొందరు చిన్నవారు లేమినుంచి కలిమికి అభ్యర్థులు కలిగించేట్లుగా పెరిగారు. కుమారపురంలో అందరికంటే అనంతరంగారి గురించి ఇప్పుడు గొప్పగానంగా చెప్పుకుంటున్నారు. "వారి పేరిప్పుడు జ్యోతిలాగు వెలుగుతోంది. 'కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే బిడ్డ పుడతాడు' — లేకపోతే కొంచెంమీద ఎంతగుండె నీకు? ఆయన డిగ్రీలేనివాడు ఆయిలు మాటచేసేవి ఏం లేదు. ఎం. బి. బి యస్. డాక్టరా! లేకపోతే ఆయుర్వేద భిషక్వరుడా! ఏదో కాలుగు ఇంగ్లీషు ముక్కలు నేర్చుకునే వుంటాడు. ఎంత మాత్రంలేదు కల్లకొల్లమన్న వైద్యులను మించిపోయారు ఏమిటి!"

"హోమియోపతిలో అద్భుతమైన ఔషధాలున్నాయంటారు. ఆ పంథాలో మందుకు ఆరితేరారు పెంపుకుంటే. అడ్డమొచ్చిన వచ్చిన ఆ మనిషి లక్కి పోయినట్లు నాలుగేళ్ళనుంచి నరకం పడాలా? ఎంత గడ్డి! ఎవరైనా కాచినా గాని పడిపోయింది. తిక్కుఉగాకుండా పడిపోయుంటున్నారు ఆ ఇంటిముంగు. అసలు చిత్రమేమి గాని ఎక్కడెక్కడినుంచో ఎంతో గొప్ప మందులకు కూడా వచ్చి రోగాలు అనుకున్నవి చూచేవరకి తగ్గిపోయి తగ్గి పూర్తిగా పోతుంటున్నాయట."

"అనంతరంగారి హస్తగుణం గొప్పది. ఆయన చేతిలో మాత్రయిస్తే చాలు రోగం సగం మాయం పడుతుంది. ఏ వైద్యమైతే ఏమి. మారింది గుణం."

ఇలాగా సాగూరా నాడునాడులా అనంతరంగారి పేరు మారు మ్రోగింది. అదా మరి వివక్షతలేకుండా ఆయనకు ప్రచారం చేసి పెడుతున్నారు. వైద్యులని పేరు వలువాలల వ్యాపారం చేయనక్కరమైన గొప్పకంటే ఉత్తమమైన ప్రచారసాధనం వేరొకటి ఉంటుందా! జిల్లా పెద్దాసుపత్రిలో, గొప్పలుతిరిగిన ఘన వైద్యులనిలయం, విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పిటల్లో నయంగాని మొండి రోగాలు; ఆయుర్వేద వైద్యుల అసాధారణ ప్రతిభకు అందని బంధించబడ్డ అనంతరంగారి మాచేసరికి మాడిపోతున్నాయి. కుదురులు కుదిరాయి. ముదిరిన ఆపదలు గాయబ్ పోయాయి. కుష్ఠు రోగాలు ఒక్క మోతాదుతో కొట్టుకుపోతున్నాయి. సుఖవ్యాధులతో ఒళ్ళు కుళ్ళి చింపుకు వచ్చిన రోగులు సంతోషంతో ఇళ్ళకు మళ్ళుతున్నారు. అదీ

కాలంలో అమోఘమైన చికిత్సలు చేసి అనంతరంగారు ఆనాటి కింతకు [illegible] తీసుకొండా అన్నుతి వైద్యుడై కూర్చున్నారు.

వర్షఋతువులో చివరి రోజులు. అప్పుడే శీతగాలి ఒకటి రెండుసార్లు తొంగిచూడ్డానికి ఆరంభించింది. ఆ ఎళి ప్రొద్దుటలు పది గంటలౌతోంది. నిర్ణీత సమయప్రకారం అనంతరంగారు ఇంకొక గంట మాత్రమే రోగుల్ని పరీక్షిస్తారు. అయినా ఆయన్ని చూడ వచ్చినవాళ్ళ సంఖ్య సమయానికి మించిన అనుపాతంలో వుంది. ఒకొక్క రోగులు లేచి తమ వంతు కనుక్రమంలో వారిని ప్రత్యేకంగా పరీక్షించేందుకు అనంతరంగారు ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్ళి ఆయన్ని చూచి తమ తమ గాథలు చెప్పి మందులు వ్రాయించుకొని తాళలకు వస్తున్నారు. హాల్లో ఇద్దరు కాంపౌండరు వారికి మందులు పొట్లాలు కట్టి ఇస్తున్నారు.

"డాక్టరుగారు ఏదో అర్జంటు కేసు చూడ్డానికి పోతున్నారు. వెళ్ళాలి. మీరంతా ఇప్పటికి వెళ్ళిపోయి మధ్యాహ్నం రండి." అనంతరంగారి గదిలోంచి హాల్లోకి కబురు వినవచ్చింది స్పష్టంగా. కొందరు రోగులు లేస్తున్నారు. వారి గుంపులో చివరనున్న ఒక ఆసామీ అంటున్నాడు. "అయ్యా! మాది పొరుగూరు. చాలా దూరం. కొడుకు కింద జబ్బు వచ్చింది. రెండు నెలలనుంచి మాపు అన్నంలేదు. ఎందరు చేతనో వైద్యం చేయించుకున్నాము. రోగం ముదిరిపోతోంది గాని తగ్గటంలేదు. బాబుగారు దయదలిచి ఆ అరకాస్త చూస్తే [illegible] వెళిపోతాను ఇంటికి. కడు విపరీతంగా బాధ పడుతున్నాయి. కనికరించాలి." అని దీనాతిదీనంగా ప్రార్థిస్తున్నాడు. వాడిస్వరం కొంచెం బిగ్గరగా రావటం వల్ల, అది క్రమంగా అనంతరంగారి గదికి సోకినందువల్ల "రమ్మను వాడిని లోపలికి - ఆ కేసు ఒకటే చూసి వస్తాను." అన్నారు డాక్టరుగారు. కూడావచ్చినవారు ఆ రోగిని లోపలికి తీసుకువెళ్లారు.

అనంతరంగారిగది అంతా నిర్మలంగా నిండి స్వచ్ఛంగా, శుభ్రంగా వుంది. బయటకూడా రోగులు హాలును ఖాళీ చేసి వెళ్ళటం [illegible] ప్రశాంతత వ్యాపించింది. కిటికీలో చిన్నగుమాసం పడుతూ యాచుగాలి వీస్తోంది. అప్పుడప్పుడు [illegible] ఒకటి, రెండు కదులుతూ [illegible] అప్పటికే [illegible] రేకులు [illegible] వ్యాపిస్తున్నాయి. అనంతరంగారు తమ కుర్చీలోను మరోసారి శుభ్రంగా తుడుచుకొని కులుకుగా [illegible] ఆసనాన్ని [illegible] ఆ ఆసామిని లోపలికి తీసుకువచ్చిన ఇద్దర్ని ఉద్దేశించి "మీరు అవతలకు వెళ్ళి హాల్లో వేచియుండండి. ఈయన్ని పరీక్షించి పూర్తి అయ్యాక మిమ్మల్ని పిలుస్తాను." అని వాళ్లను పొగబంపారు.

రోగి చెయ్యిపట్టుకొని డాక్టరుగారు ప్రక్కగదిలోకి తీసుకు వెళ్ళి బల్లమీద [illegible] పడుకోబెట్టి తలుపు మూసివేసి [illegible] పరీక్ష చేస్తున్నారు. మధ్య మధ్య రోగిపేరు, వయస్సు, వృత్తి ఇత్యాదులను తమ [illegible] లో వ్రాస్తున్నారు. "ఇల్లాపు రామస్వామి... వయస్సు 48... స్థలం... రాజమండ్రి... పురుషుడు... వృత్తి... కిరాణా వ్యాపారం..."

"అంటే ఏం చేస్తూంటావ్?"

"అపరాలు, పళ్ళుదినుసులు కొని లాభానికి అమ్ముతుంటాం."

"మీకు తోటలుకూడా వుంటాయా?" రోగి [illegible] స్వెట్టరులోపలి అంచు [illegible] ఒక మూల ఎర్రదారంతో స్పష్టంగా నగిషీలో కుట్టబడ్డ 'ఓ' అనే హిందీ అక్షరాన్ని [illegible] గోటితో తాకుతూ అనంతరంగారు అడిగే యీ ప్రశ్నకు రోగి తనకు తెలియకుండానే అదిరిపడ్డాడు.

"ఔనండీ - అప్పుడప్పుడు మామిడితోటలు, నారింజ, పళ్ళతోటలు [illegible] కొంటూంటాం."

"ఆ—మీ రెప్పుడైనా ఈవూరికి [illegible] పరిసరాల్లో నారింజతోట కొన్నారా?"

"కొంటే కొనివుండవచ్చు. అది యాభైళ్ళ క్రిందటిమాట."

"ఈ స్వెట్టరు చాలా బాగున్నదండీ. దీనిమీద [illegible] రూపాయలు ఖరీదుంటుంది. ఎక్కడ తీసుకున్నారు?"

"డాక్టరుగారూ! మీరు రోగుల్ని పరీక్షించేతీరు ఇదేనా? కంటిజబ్బు వాళ్లకి [illegible] బట్టలు ఖరీదు అడుగుతారేం!"

"అవ్వే - పరీక్ష చేస్తూ [illegible] కేవలం ఆవిషయంమీద నే నా దృష్టి కేంద్రీకరిస్తే రోగి [illegible] బాధపడతాడని ఏదో ఇలాంటి చిల్లరమల్లర విషయాలు ప్రసావిస్తూంటాం. అదీకాక మేము చేసే రోగనిర్ణయ విధానపద్ధతి అంతా ఫలితాలనుబట్టి గాక [illegible] బట్టి [illegible]."

"సరే—ఇక [illegible] కాగలరు. సరిగా యాభైళ్ళ క్రిందట ఒక దుర్మార్గ ఘరానా [illegible] నారింజ పండు దొంగిలించి [illegible] వాడికి ప్రాయశ్చిత్తం చేయాలని [illegible] ఎంతో మహాఘన కార్యం చేసినట్లు [illegible] అప్పుడప్పుడు [illegible] గొప్ప సమర్థిస్తూంటారు."

ఆ మాటలు వింటూ [illegible] పూర్తిగా మారిపోయిన [illegible] సంస్కారంపొందిన మానవుడుగా [illegible] అనంతరంగారు [illegible] ఆనాటి ఆ దుర్మార్గుని చెప్పుదెబ్బలతో ఆ కంటిరోగి [illegible] ఇవతలకు రాలిపడి ఉండేవి. [illegible] ఆ ప్రవర్తన వైద్యుడు [illegible] సంతోషించి 'ఓహో - అలాగా - నేరస్థుడు చేసిన తప్పిదానికి జాల్యాన్ని విధించిన న్యాయాధిపతి ముద్దాయి చెల్లించిన అప రాధపు సొమ్ముతో [illegible] చెబుతున్నా డన్నమాట." అని మాత్రం అనగలిగారు.

"అనంతా ఎందుకంట! ఇంతకీ మీరు నా రోగానికి మందు ఇచ్చేటట్లా లేనట్లా? ఈ వ్యర్థ ప్రసంగమంతా ఎందుకూ? రెండు నెల్లనుంచి పొత్తుగా అన్నంలేదు. రాత్రీ పగలూ ఒక పొట్టు మనశ్శాంతి లేదు. [illegible] నీళ్లు కారుతూంటాయి—వెన్న [illegible] మా ఇలాగ వేధించి చంపుక తినకుండా ఈ కళ్ళు రెండూపోయినా బాగుండును..." "పరీక్ష అయిపోయింది రెండు. విషయం.

రంగారు వదలండి. మీ రోగం పూర్తిగా నయమౌతుంది. ఏమీ భర్వా లేదు." అని అనంతారంగారు ఆయనకు చేయూతనిచ్చి హాల్లోకి తీసుకువస్తూ దల్లగా మెల్లగా ఇలాగన్నారు. "రామస్వామి గారూ- చూడండి. భగవంతుడు ఎవ్వరికీ ఇవ్వని ఒక గొప్ప గుణం మానవునకు ప్రసాదించాడు. అదే క్షమ. దయ. మనం చేస్తున్న పని మంచిదికాదని సకలమూలలనుంచి మన అంతరాత్మ చెబుతూనే వుంటుంది. కాని మనం వినం. నిజవ్రతమైన ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే అదోషం కేవలం మనదే. మూర్ఖుడైనా సరే, దీన్ని ఆచరణలో పెట్టడానికి అవకాశాలు కల్పించబడుతూంటాయి. అవి అరచేతికి చిక్కినప్పుడు ఆ అపూర్వావకాశం చూస్తూ జారవిడుచుకొన్నప్పుడు వారియందు జాలిపడ్డం మనకు ఇంకేమీ కలగదు. అంతే...."

"డాక్టరుగారూ- మీరు ఆ మాటలు అనుభవంమీద చెబుతున్నట్టుంది. అవి కేవలం నగ్నసత్యాలు. వాటిని వినక నేను తెలుసుకోవాలని కాని తెచ్చుకొన్నాను." అన్నాడు రామస్వామి. ఇద్దరూ హాల్లోకి వచ్చేశారు. అప్పుడే కాంపౌండర్లుకూడా ఇళ్ళకు వెళ్లిపోయారు. డాక్టరుగారే స్వయంగా మూడుపొట్లాలు అతని చేతిలో వుంచి 'వీటిని మూడురోజులు రాత్రి పడుకోబోయేటప్పుడు వేసుకోండి. పదిహేను రోజులలో మీకు చక్కని దృష్టి ప్రసాదించబడుతుంది. కాని ఒక్కటే మర్చిపోవద్దు పది రోజుల పాటు మీ వ్యాధి లక్షణాలు బాగా ఉద్రేకిస్తాయి. అయితే మనసులో ఏదో మూలలనుంచి మీరు కోలుకొంటున్నట్లు మీకు తోచబడుతుంది. మనం తెలిసి చేసినా తెలియక చేసినా పాపానికి శిక్ష అనుభవించకుండా ఎలా అడ్డదారిన తప్పించుకు పోదామని భ్రమించడం పొరబాటు. దానివల్ల రోగం దాచబడుతుంది గాని పూర్తిగా నయం కాదు—"

డాక్టరుగారి వద్ద సెలవు పుచ్చుకొని ఆరోగిని తీసుకువెడుతూ వెంటనున్నా సరేగాని రామస్వామి కండ్ల [illegible] ఆరించి మౌనంగా అనంతారంగారికి నమస్కరించేశారు. "ఆరుమాసాల క్రితం అతిసాహసించి తప్పుదారిలోకి నీతి బాహ్యంగా సంచరించినందుకు అతను ఈ విధంగా శిక్ష అనుభవిస్తున్నాడు. తాను చేసేది తప్పు పని అని అతనికి తెలుసు. ఏనా పాపం కొద్దీ కన్ను గానక చెడుపని చేసినందుకు ఆ కళ్లే బాధపడుతున్నాయి.

4

అనంతారంగారు తన చిన్న వల్లని మందుల పెట్టెతో పాటు గూడూరులో వున్న దలంగారి ముకాం చేరుకొనేసరికి మధ్యాహ్నం మూడు గంటలయ్యింది. దలంగారు నాటపాటి ఎకరాల పైచిలుకు ఏటి క్రింద పల్లం భూమిగల పెద్ద కాపు. తరచు వారింట్లో ఎవరికో స్వాంతి వచ్చిగా వున్నా అనంతారంగార్కి కబురు వస్తుంది. దలంగారికి ఆయన మీద మంచి గౌరవము, భక్తి వున్నాయి. ఈయన కూడా ఆయన మాట తిరస్కారం జరగదు. ఇవాళ దలంగారు బాడవ దగ్గర చెరకు గానుగ మకాంలో వున్నారు. "ప్రొద్దుట మీరు కబురంపగానే వచ్చేవే వాణ్ణి. అయితే ఈ రోజుల్లో చాలా మంది రావడం, విశేషించి ఒక చిత్రమైన కంటి జబ్బుతో బాధపడుతున్న ఒక అబ్బాయిని పరీక్షిస్తూ కొంచెం తర్కంలోకి దిగడమూ కొంచెంగా త్వరగా తెమిలింది గాదు. రెండు గంటలకు భోజనం చేసి ఈ వేళకి ఇక్కడకు చేరుకోగలిగాను" అంటూ తాపీగా ఒక రకమైన సంజాయిషీ వంటిది దలంగారికిచ్చుకున్నారు అనంతారంగారు.

"అఁ—దానికేమిలెండి. మీకు కబురు పెట్టాను ఒక ప్రత్యేకం వలనగలిగి. మా పెద్దపాలేరుకు సుమారు పది రోజులనుంచి విచిత్రమైన వ్యాధి ఒకటి సంప్రాప్తించింది. మొన్నట్లో గొంతున ఏదో పుండు వున్నదనేవాడు. క్రమేపి స్వరపేటిక పూడుకుపోయింది. ఇప్పుడు వాడికి మాటరాదు. అదొక చిత్రమైన లక్షణం. నొప్పి లేదు. బాధలేదు. జ్వరం లేదు. భోజనం సుష్టుగా చేస్తుంటాడు. మరొక విశేషం. ఎప్పుడూ దగ్గరలో బాధపడే వానికిమల్లే గాలుపాగస్పుకొని వుంటాడు. వీడు మా పాలేర్లలో కెల్ల మంచి విశ్వాసమైనవాడు. నిజాయితీపరుడు" దలంగారు ఇంకా చెప్పుకు పోతున్నారు.

డాక్టరుగారు అర్థవంతంగా మందహాసం చేశారు. దానికి కొత్త వ్యాఖ్యానంకూడా చేసుకోవచ్చు. "బాగానేవుంది. ఇది ఒక చక్కని కేసు వైద్యుని మంచితనాన్ని, రోగి తత్వాన్ని ఈ సంఘటన పట్టిచూపుతుంది. పదండి వాణ్ణి చూసివద్దాం." అనంతారంగారు, దలంగారు లేచారు. ఇద్దరూ తోటవైపు నడిచి వస్తున్నారు. ఎన్నడూ లేనిది ఆయన అనేకరకమైన రోగాలలో ప్రవంగిస్తూండడం దలంగార్కి విపరీతమైన ఆలోచన పుట్టిస్తోంది. "మీ మాట కద్దు వచ్చాను. ఏమీ అనుకోనంటే నా నవి చెప్తాను. మీ దృష్టిలో ఆ పాలేరు మంచివాడు కావచ్చు. ఆజన్మాంతం తగిన ఉద్ధారుడు మాత్రం కాదు. అట్టివాళ్ల విషయమై మీవంటి వారు జాగ్రత్తతో మసలడం అవసరం."

"వైద్యమే గాకుండా మీరు జోస్యంకూడా చెప్పగలరా? కాకపోతే మీరు అతని గురించి ఏమిటి? వాణ్ణి చిన్నప్పటినుంచి నే నెరుగుదును." హేళనగా ముడితో అడుగుతున్నారు దలంగారు.

"కొంచెం శాంతించండి యజమాని చేస్తున్న ప్రతిపనికీ తాళం వద్యాసం పీడకవృత్తికి తగినసని అని మీరంటారని నేననుకోను. యజమాని తప్పు చేస్తున్నప్పుడు, సూచనమాత్రంగా సైనా పరిచితుడు గ్రహించినప్పుడు స్వామిని కొంచెం దారికి తీసుకురావాలి. అంతేగాని ఆయనతో బాటు తనకూ వాటా దొరుకుతుంది గదా అని 'సై' అంటే అతని విధి నిర్వహణలో లోపం జరిగినట్లు కాదంటారా?"

"అబ్బెబ్బే—అలాంటివాడు కాదే."

"ఇదివారలకు చెబుతాను మీ గానుగదగ్గర ఒకడు [illegible] చెరకుగడలు దొంగిలించి మీకు దొరికిపోయాడనుకోండి. [illegible] దొంగకు నాలుగు రూపాయలు జుల్మానా విధిస్తారు. ఆ [illegible] తాను వసూలుచేసి మీకు రెండు తీసుకొని వాడ్ని [illegible] తీసుకోమంటే, పట్టుకుపోతే, వాడు చేసినది ఖచ్చితమైన [illegible] ఎలా గాదుంటుంది?"

"ఓ...అదా..." దలంగారు సంభావన ముగించేశారు. ఇంతలో వారి పాలేరు తీసుకువచ్చి దగ్గరకు [illegible] అనంతారంగారు వాడ్ని చూశారు. ఇప్పటివరకు తాము [illegible]

చెప్పుకొన్న కథలోని సేవకుడు వాడే—నూటికి నూరుపాళ్ళు వాడే అని నాకు కష్టకొన్న అవతారంగారి కాలువా వాళ్ళకి నవ్వుతూ చెబుతున్నట్టు కనుల్లో ది. కాలువా కష్టకొన్న పాలికాపు బయలుకు రావడం పాపం చేసినవాడు భగవంతుని చూడలేక గజగజ వణికి దుఃఖాన్ని కురుకు తెస్తున్నాడు. తినకు, ఆ కాలువను, వాడికి తక్క అన్నలకు సహాయంగా వున్న నూరు సంవత్సరాల క్రిందటి కథ అవతారంగారి కళ్ళల్లో మెరుస్తోంది. ఆయన దలంగారి వైపు తిరిగి ధోరణిగా "ఏమండీ—ఈ కాలువా 'లాల్'—ఇదీ కంపెనీవాడి. లేకుంటే ముప్ఫై రూపాయలకు తక్కువ చేయదు. మీరు దీన్ని ఉపయోగించారని గాని, వాడు కొనుక్కున్నాడని గాని ఎవరు తెలుసుకోగలరు?" అన్నారు.

"కొంచెం మిందుమిందు గానే పోయినా అంతకు దగ్గరదే. అది ఓపికగా నాకికి దొరికింది. వెనక వాళ్ళు ఒకతోట పాడేరు. దానిలో ఒక ఘరానా దొంగ నారింజకాయలు ఎత్తుకుపోతూ దొరికిపోయాడు. ఇలాగ్గారూ—ఈ వేషకు తగిన శాస్తి చేయ్యాలని వాడి జాబ్బ ఒకటి కాలువా ఒకటి తీసుకొని విడిచిపుచ్చమని, వాడు పంపుకొన్నారు. ఆ రీత్యా వీడికి ఇది ఎఖులు పడింది." అవతారంగారు నిష్ప్రయోజనమైన చిరునవ్వుతో దీన్ని స్వీకరించి "ఔను. అదీ—నేను ఇందాకటినుంచి చెబుతూంటు ధోరణిని ఎవ్వరికీ ఇవ్వని ఒక గొప్పగుణం మానవులకు ప్రసాదించాడు. అది మన్నింపు. పాపం చేస్తున్న వాని మంచితనాన్ని ఒక మూలనుంచి మన అంతరాత్మ చెబుతూనే వుంటుంది. కాని మనం వినం. దేవత్వమైన ఆ అవకాశాన్ని ఎవ్వరూ వినియోగం చేసుకోకపోతే ఆ దోషం కేవలం మనదే. మానవుడైనా పరిధిని ఆవరణలో పెట్టడానికి అవకాశాలు కల్పించబడుతూంటాయి. అది అరచేతికి చిక్కినప్పుడు ఆ అపూర్వ వరాన్ని జారవిడుచుకొన్నప్పుడు వారి యందు మనకు జాలి ఎక్కువ ఇంకేమీ గలగదు. అంతే."

"ఇంతకు ఈ జబ్బు పేరేమిటి అంటారు?" అవతారంగారి వ్యాఖ్యను విని కూడా అర్థం చేసుకోలేని దలంగారు ప్రశ్నించారు.

"ఏం చెప్పమంటారు—పూర్వాకృత సుకృతం. కర్మ - ఏది. దాని కేంటెండి. జరిగిందేదో జరిగిపోయింది ప్రస్తుతం ఆలోచిద్దాం. ఇప్పుడు రెండు మాత్రలు మంగుస్తాను. ఒక వారంరోజులపాటు వ్యాధి ఉద్రేకిస్తుంది. తర్వాత క్రమంగా తగ్గిపోతుంది. చేజేతులా తప్పుచేసుకొని హాయిగా రోజా పళ్లు ఇచ్చుకుందామంటే ఎలాగ కుదురుతుంది? వీడు సరిగా మాట్లాడడానికి ఒక నెలరోజులు పడుతుంది. వారానికి మూడు మాత్రలు చొప్పున మంగు వాడండి." అని దలంగారితో చెప్పి అవతారంగారు సెలవు తీసుకొంటూంటే పాలేరు అశ్రువుల్ని పిలుకరించే నయనద్వయంతో ఆయన్ని చూచి ఎంతో బాధపడ్డాడు. నాడు తన వైద్యాన్ని కుదుర్చుకోలేకపోయాడు. లేకుంటే ఈ నాటికి ఎప్పుడో ఆ కన్నీళ్లు ఆయన పాదాల్ని అభిషేకించి వుండేవి. దాని యోగమూ నే తెలుసుకోలేకపోయాడు—ఏడాదిగా ఎంతకీ శుద్ధ మూగడు!

5

కుమారపురంలో అవతారంగారి నామధేయం వైద్యాలయం కూడా ఎన్నడు జరిగివుండని ఒక విచిత్రమైన గోడవ ఆనాడు జరుగుతోంది. ఇద్దరు ముగ్గురు ఘరానా పెద్ద మనుష్యులనుండి తెలుకను తున్న నేరారోపణలు సూటిగా డాక్టరుగారివైపే ప్రయోగింపబడుతూండడం చూస్తున్న రోగులు, చుట్టుప్రక్కల మూగిన జనం ఎంతో విస్తుపోతున్నారు. ఒక పెద్దమనిషి అవతారంగారి వైపు కోపంగా తన బలమైన చేతిని జాడిస్తూ "పగబట్టినవాళ్ళను చాలా మందిని చూశాంగాని ఈ వృత్తిలో క్రొత్తకు క్రొత్తే, నీకు నీకే సాటి. దొంగతిరుగుడు వాదాలు, దల్లదలని కల్లబొల్లి కబుర్లు చెబుతూ. కమ్మగా మాట్లాడుతూనే తియ్యని ఆవగింజలంత గోళీ మాత్రలలో కాలకూట విషం రంగరించి కనికట్టుకోవడానికి ఒను కొంటూవని కలస్తైనా అనుకోలేక మావాడి కళ్లు నీకు చూపించాం. కొరవితో తలగోక్కొన్నట్టు, కోతి పుండును బ్రహ్మరాక్షసి చేసు కొన్నాం. ఎక్కడి మాయదారి! ఏమి నాటకంతోటి గొడవ! నువ్వు జాబ్బకోసమై విషం ప్రయోగించి నిలువునా నిండు ప్రాణం తీయడానికి సిద్ధపడ్డావా?" ఇంకా ఏమేమో వదరుతున్నాడు. అవతారంగారు శతమ్యస్తమై నిల్చున్నారు. హిమవత్పర్వతం మీద తపస్సంగ్రామంలో ఉరుస్తున్నట్టు అసహ్యమైన ఆ నిందలు ఆయనపై పడుతున్నాయి. ఈ విపరీతమును చూచి సహించలేని అవతారంగారికి సుపరిచితుడైన ఒక మర్యాదస్తుడు ముందుకు దూసుకువచ్చి తూలనాడుతున్న పెద్దను ఆగమని సంజ్ఞచేసి "మీరు కొంచెం తమాయించండి. అవతారంగారికి జవాబు చెప్పడానికి నా అవకాశం ఇవ్వరేం! అసలు ఆయన ఎందుకు అంతగా మానం దాల్చారనైనా ఊహించారా?" అని ప్రశ్నించాడు. అతిగారు అవతారంగార్ని దగ్గరికి తీసుకువచ్చి ఆయనపై విశ్వాసము పడుతూ "చేసినదంతా కిమ్మనకుండా కొనిచ్చి ఇంకేమి సమాధానం చెబుతాడండీ. సరిగ్గా పదిరోజులయింది ఈయనకు రోగిని చూపించి. మాత్ర వేసినప్పుడే అవాకరమైన వింతధోరణి ప్రారంభించాడు ఈయన. అసలు కథ మావాడు ఇంటికి వచ్చిన తర్వాత వివరంగా చెప్పినప్పుడు గాని మాకూ తెలియలేదు. పాతపగను కడుపులో దాచుకొని వాడి ఎండెల్లో ఈయన నిద్రపోతున్నాడని కొంచెం కూడా కొనలేకపోయాడు. కాకపోయినా వాడు చేసిన తప్పుకు పనికి కర్రి జబ్బు కూడా అలాగే దాపురించింది నిజంగా వాడికేమైనా రక్షింతటమన్న అనుతూంటే ఈయన వల్లో పడేవాడు గాదు. అబ్బో—వాడూ అభంశుభం. దివాంధుడు. కాని కర్మ కూడ వచ్చింది. మందు కొంచెం ఉద్రేకం చేస్తుందంటే మేమూ ఫర్వాలేదు అనుకొన్నాం. కాని ఇంత కొంప మునుగుతుందని అనుకోన్నాం గాదు. ఇప్పుడేమను కుని ఏం ప్రయోజనం? ఎవర్ని తిడితే ఏం లాభం? ఆ పాపం ప్రాణం నిలబడుతుందా? ఇప్పుడు వాడికి వళ్లు ఉబ్బిపోయింది. కళ్ళలో పొల్లు ఎక్కువై పోయాయి. మనిషి కదల్లేకపోతున్నాడు. ఏక దురద. దానికితోడు ఈ ఉదయంనుంచి విరేచనాలు మొదలు, ఇంక వాడు పడే బాధ వర్ణించలేం. ఎక్కడికైనా తీసుకుపోదామా అంటే, మాకు కార్యార్థం లేదు." అతిగారు ఇంకా పరిపరివిధాల ఇల్లాపు రామస్వామి గూరవ స్తను చెప్పుకుపోతున్నాడు. అవతారం కళ్ళు కాంతితో తళతళ మెరిశాయి. అది శుభ్రమైన, నిర్మలమైన, దివ్యమైన తేజస్సు అని ఒక్క సహృదయులకు మాత్రమే అవగతం కాగలదు. తక్కినవాళ్ళు ఆయన ముందహాసాన్ని అపార్థమే చేసుకుంటారు.

ఈ దఫా అవతారంగారిని అడుగుకోవాలని వచ్చిన పెద్ద, పాయిగూరి అసామీ ఇద్దరూ ఏకమైనట్లు ఒకే గొంతులో

"ఇప్పుడేం చెయ్యమంటారో చూడండి? ఏదో దారి మీరే చెప్పండి."

అన్నారు అనంతరంగారు ఎంతో వింతో కి సమాధానం ఇస్తున్నారు. "హేతువిరుద్ధ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రాణాలను హరించి అర్పించడానికి నాకు కొంచెం తీవ్ర శక్తుల అనుభవాల్లో కూడా మా ప్రయత్నిస్తున్నాను. మీ కేమనుకున్నా నా నిశ్చయం ఒకటే. మీరు చెప్పినట్టి గౌరవం తప్పకుండా సమర్పిస్తుందని స్థైర్యంగా ఒక్కాణించడానికి శుభిసూచనలు. బాగుపడేందుకూ నా అతిత్వరలో నే జరుగుతుంది. బహుశా మీరు ఇంటికి చేరుకోనే సరికు నా మాటలలోని యదార్థం అనుభవం ద్వారా గుర్తించగలుగుతారు. ఇంతకు మించి నే నేమీ చెప్పను." మరి కొన్నిపటికి అనుస్మృతిలో క్రమక్రమంగా నిశ్శబ్దం వ్యాపించడం ప్రారంభించింది. తరువాత సాగేవారిగూరి పెద్దలు కడగా గోడకుంటూ వెళ్ళిపోయారు ఇతరులు తనను గురించి ఏమనుకొంటున్నారు? అనే విషయాన్ని ఏ మాత్రం గుర్తుండా స్థితప్రజ్ఞునికి లాగే అనంతరంగారు మామూలు తన లోకి వెళ్ళిపోయారు.

ఆ వేళ సాయంకాలం మరొక విపరీతమైన సంఘటన సంభవించింది అదీ అందరకు అమూల్యమైనది మరొకసారి అనంతరంగారికి మహత్వపూర్ణమైన మందహాసాన్ని పుట్టించింది. చలంగారి నుంచి ప్రత్యేక నౌకరుద్వారా అనంతరంగారికి ఒక లేఖ పంపబడి నది ఆ పైవరిత్యం.

"శ్రీ అనంతరంగారికి...వినయపూర్వక నమస్కారాలతో బరి... నేను తమకిలాగ లేఖ వ్రాస్తున్నానని మీ రేమనకోనన్నా నేను బాధ పడను. కారణం మీరు చేసినపని. ఇందుకు కేవలం మీరు మీ ప్రతీకారేచ్ఛ కి కనబరచుకొన్నారు గాని ఆత్మీయతంగా నా గౌరవమర్యాదల భవిష్యత్తు ఎలాగు టుంటుందైనా యోచించలేదు. నేను ఇప్పటి వరకు మీలో అంతా మంచినే చూచాను. మహానీయ, మీరు సిద్ధుడే కావచ్చు. కాని ఆ కారణంగా మీరు వాణ్ణి చూడానికి దర్శించబడాలన్న ది మీ గంతమాత్రం లక్ష్య పెట లేదు. మీరు మీరు తీర్చుకొన్నారు. నాకు అత్యవసర్యమే మీకూ నాకీ సంధ్య మూడేళ్ళ క్రిందట జరిగిన స్పర్థవిషయమై చూచాయగానైనా తెలిసి వుంటే మీరు వాణ్ణి మాపింట ఉంచేవాణ్ణి గాదు. చేయి జారుదుమకొని నేనూ వాడూ ఇప్పుడు విచారిస్తున్నాం. వాడు మరణశయ్యపై వున్నాడు. పోయిన గొంతుమాట లేవున కేరుః. వాడు వొళ్ళంతా పుండుపట్టి రసిగారుతూ భరింపరాని దుర్వాసనతో వాడు బాధపడుతూ వాంతులు చేసుకొంటూంటే మేం చూడలేకపోతున్నాం. జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడు మేం చేసిన నిందమైన పనికి ఈ జవాను ద్వారా పరిహారం చేయండి. లేకపోతే మాదారి మేమే చూసు కుంటాం...

భవదీయుడు చలం"—

ఆ తర్వాత మళ్ళీ అనంతరంగారు మరొకసారి నవ్వుకుంటూ ఆ పాలేరుతో "నాయనా! నీవు త్వరగా వెళ్ళు. అతనికేమీ భయ్యం లేదు. నీవుకూ తను పాలేరుకు కనబడ్డాడని చలంగారితో చెప్పు."

అన్నారు. అతడు ఆయనకు నమస్కరించి వెళ్ళిపోయాడు.

ఇది జరిగి వారం రోజులు దాటుతుంది. ఇవాడు అనంతరంగారు కొన్ని కేసులు చూడ్డానికి పొరుగూరువెళ్ళి ఇంటికి రావడం చాలా ఆలస్యమయ్యింది. ఇంట్లో కూడా ఆసమయంలో ఎవరు లేనట్లు, ఉన్నా అలికిడి ఎంతమాత్రము కాకుండు నిశ్శబ్దం తాండవిస్తుంది. దబాదబా ఆయన లోనికి అడుగుపెట్టే కాళ్ళోడు దిగవిడుస్తూ హాల్లో వున్న రెండు అందమైన పెద్ద పండ్లతట్టలను చూస్తూ ఆశ్చర్యానంద సాగరంలో సంతోషం పట్టలేక "లోపల ఎవరూ? ... మాట్లాడరేం? ఈ పండ్లు ఎవరు తెచ్చిపెట్టారు?" కూర్చున్న

వింతగా ప్రశ్నించారు. గుండెలకి మూలనుంచి రాకుంగారి శ్రీమతి కిలకిల నవ్వుతూ ముందుకొచ్చి "నా పిచ్చి! ఈ నారింజ పండ్లు ఎంత బాగున్నాయో! చూస్తుంటేనే నోరూరుతున్నాయి. ఇంక తింటే ఎలా వుంటుందో. చేతిలో నింపుగా చెంబెడే కాదు దానికి తొక్కలు-పిండితే ముంతెడు రసముంటుంది." అని ఆ తియ్యని నారింజ పండు సొగసు చూస్తుంటే పకపక నవ్వుతూ అనంతరంగారు శ్రీమతికి చూపిస్తూ "ఔనౌను. తీపి తీపిగా కలిపి తచ్చేటప్పుడు తిని ఆనందం కలుగుతుంది. అవి గాలి తగిలినప్పుడు, రసం కారేటప్పుడు బహుశా యిగానీ మనం ఎక్కడ గాబరా పడకుండా?"

"ఇవి శ్రీవారి చలవ ద్వారానికి సమర్పిత వినయాలు. ఒకరికి కళ్ళు ఇచ్చారట! మరొకరికి కంఠం ప్రసాదించారట! చెరొక సంచెడు పళ్ళూ పంపించారు. పాపం! వారిమనుష్యులు తిప్పటివరకు తమకై నిరీక్షించి వెళ్ళిపోయారు. మరొకసారి బుద్ధిరాగాన ఎగేసుకొస్తూ తమను ప్రత్యక్షంగా దర్శించుకొని ఇంత ధనం తమకు పారితోషికం సమర్పించుకొని తమ పాదాలపై వాలి క్షమార్పణ చెప్పుకొంటామని మరీ మరీ తమతో మనవి చెయ్యమని విన్నవించుకొన్నారట."

"ఏమిటోయ్ భోగభాగ్యాలు! వాళ్ళతరఫున నీవు నాకు సిఫారసు చేయాలనుకొంటున్నావు."

"అబ్బే. వాళ్ళు పడిపడి దణ్ణాలు పెట్టి చెప్పినదాన్ని ఆకాడికి నేను కుదించగలిగాను అంతే."

భార్యాభర్త లిద్దరూ నవ్వుకొని లోపలికి వెళ్ళారు. ఆమె ఆయనకు భోజనం వడ్డించడానికి సిద్ధపడుతోంది— ఈలోగా అనంతరంగారు ఆ సంచులు ఒక్కటొక్కటే ఎత్తి లేక ఎత్తి తన పడకగదిలోకి తీసుకువెళ్ళి ఒకమూలను ఆ సంచులు కుమ్మరించారు. రెండు సంచులనుంచీ రెండు వస్తువులు దొర్లి సుందరమైన కాగితంలో పొట్లంకట్టబడి వుంచబడినవి అనంతరంగారి విపరీతమైన ఆశ్చర్యంలో ముంచి తేల్చడానికి తొందరపడి విఫలమైపోయినట్లు విడిపోయాయి. ఒకే ఒక సమయంలో, ఒకే ఒక స్థలంలో, ఒకే ఒక తావునుంచి వచ్చి విడివడిన—అనంతరంగారి అతిప్రియమైన వస్తువులు ఆయన స్వేచ్ఛగా కాలంగడిపే—ఇరికీ ఒకే సమయంలో వివిధ స్థలాలనుంచి తమ తమ సేవలు చేసుకొన్నాయి. ఒకే కొండమీద కురిసిన వర్షధారలు రెండుపాయలుగా ఏర్పడి, మహోన్నత మార్గంలో విశాలమైన మార్గాన్ని అధిగమించి, తుదకు ఒకే ఒక సుముద్రాన్ని వసంతంలో కలిసిపోతుంటాయి. అరెండింటే ఇప్పుడు శ్రీమతి కన్నడనం వావతమాత్రాంతే ఆయనకు పునర్జీవించిపోయిన ట్లుంది. మూడేళ్లు వావిత్యం వలిగించి తమాయిస్తూనూ చుక్కతం కారణంగా తిరిగి స్వీకరించి సంపాదించిన ఆ రెండు స్వరూపాలు యథాతథంగా తమ మామూలు పెట్టెలో ఇరుక్కుని తృప్తిపొందాయి.

అనంతరంగారు పీటమీద కూర్చున్నారు. అన్నం తినడం మొదలుపెట్టారు. అయితే ఆ భోజనప్రీతి ఆయన భార్యకు ఎంతో ఆశ్చర్యం కలిగించింది. "ఇవ్వు గావురుమంటూ కడుపుకు ఆకలితో కాలుపెట్టారు లోపల. మరికంతేను అన్నం వడ్డిస్తే, ఒక ముద్ద కూడా తినరేం?" అన్న ఆమెకు అనంతరంగారి ప్రత్యుత్తరం "నారింజపండ్లు చూస్తుంటే, అవి మన యింటికి వచ్చిన తీరు తలంచుకొంటూంటే ఎంత సంతోషం కలుగుతోందో! నిజంగా చెబుతున్నాను. నాకు ఇప్పుడు మృష్టాన్నం గా కడుపునిండా భోజనం చేసినంత తృప్తిగా వుంది. ఇంక నా కేమీ అక్కర్లేదు" అని జవాబిచ్చి పీటమీదనుంచి లేచి చెయ్యి కడుక్కొన్నారు. "ఔను—మీ కెవన్నా మాటేమిటి? నాకూ అలాగే అనిపిస్తోంది. ఆకలి ఎంగా అలాగే ఉన్నాయి." అని శ్రీమతి మళ్ళీ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.

వీరరసము: రసగంగాధర మతము

శ్రీ కేతవరపు రామకోటి శాస్త్రి

దానవీర్య యుద్ధములన్న అవాంతర భేదములతో వీరరసమును భరతుడు నాట్యశాస్త్రమున ప్రస్తావించెను. దయావీర మని నాల్గవదిగా నొకటి అర్వాచీన కాలమున కల్పింపబడినది. శ్రీ జగన్నాథ పండితరాయలు పై నాల్గింటితో పాటు సత్య పాండిత్య క్షమా బలవీరములని మరి నాల్గవాంతర భేదములను వీరరసము విషయమున నంగీకరించెను. వీరరసమును నాల్గు విధములుగా మాత్రమే పరిగణించుట అసమగ్రమనియు. ఔచిత్యమును బట్టి ఇతర భేదములను గుర్తించుట యుక్తమనియు ఆయన చెప్పినప్పటికిని, తాను గా కల్పించిన ఆ నాల్గవాంతర భేదములను సిద్ధాంతము చేయుటకుగా చేసిన వాదమును బట్టి చూడగా, అసలు వీరమును నాల్గు విధములుగా పరిగణించుటయే ఆయన కిష్టము గానట్లు తోచుచున్నది. సత్య వీరమును పేర్కొని అది ధర్మవీరమున లీనము కాదా యేమి అన్న పూర్వపక్షమును చూపి. దానదయావీరములు మాత్రము ధర్మవీరమున నంతర్భవింపవా యనికి యని పూర్వపక్షమును పరాసము చేసి సత్యవీరమును సిద్ధాంతమును చేసెను. అనగా దానదయా వీరములు ధర్మమునం దంతర్భవించుటకు యోగ్యములైనవని వేరుగా గ్రహింపవలసినది లేదనియు, అట్లంతర్భవింపజేసికొని వాటిని పృథక్కరించి పై భేదములుగా గ్రహించుట అంగీకరించిరి యుక్తి లేదనియు మరొక ప్రభేదముగా నిరూపించుటకును అంగీకరించుటకును వీలున్నదనియును జగన్నాథుల వాదము. దానదయా వీరములను ధర్మమున నంతర్భవింపజేసి అంగీకరించినపుడు సత్యవీరమును కూడ ధర్మవీరమున లీనము చేయుటకు జగన్నాథుల కభ్యంతరము లేదు. ఉండుటకు వీలు లేదు.

సత్యవీరము విషయమున నొక విధముగా సమాధానపడిన పిదప వారు క్షమా బలవీరములు విషయమున ఆయన నిశ్చయరహితులైరి. పాండిత్య వీరమును యుద్ధవీరమున నంతర్భవింపజేయు నవ్వి పూర్వపక్షము నాయన ఖండింపలేదు. క్షమా బలవీరము లను ధర్మవీరమున నంతర్భవింపజేయుట యే విధముగాను కుదురదని మాత్రమే జగన్నాథులన్నారు. కాని ఏల కుదురదో నిరూపించలేదు. సహృదయ హృదయములలో క్షమా బలవీరములు ప్రత్యేకముగా గోచరించుచున్నందున ధర్మవీరమున నంతర్భవింపజేయుట కుదురదని మాత్రమే ఆయన వాదము. ఇది సహేతుకము కాదు. క్షమా బలవీరముల కొఱకు యిచ్చిన యుదాహరణములను జాగ్రత్తగా పరిశీలించినచో అవి ధర్మవీరమున లీనములగుటను నిరాకరించునవిగా లేవు.

"శత్రువు నా శిరస్సుపై బహులాగ్నికణములను నిరంతరము మండింపజేయుగాక, భర్గధాముని సవనములు, నేను అణుమాత్రమైనా యేమీ తలకను."

ఈ యర్థముగల శ్లోకమును క్షమావీరమునకు పండితరాయలు దాహరించిరి. కోపకారణము కూడ కలిగినప్పటికిని క్షమాపరుడని గదా తాత్పర్యము! విభావానుభావవ్యభిచారులచే నభివ్యక్తమై ఉత్సాహము వ్యక్తమవుతున్నది గదా. వీరగ ప్రసంగములు! శత్రువు విభావము. [illegible] దహనజ్వాలలను శిరస్సుపై మండింపజేయుట, అపకారము చేయుటయు అనుభావ

ములు. కోపమాత్రము కూడ కలుగకున్నది ధృతి. క్షమయు. ధృతి వ్యభిచారిభావము. మరి స్థాయి యేదని ప్రశ్నము కొని యుండు. వ్యభిచారిభావము స్థాయి కానేరదన్న నియమము లేదు కాదా! లేదు. కాని వీరమునకు స్థాయి ఉత్సాహముగాని ధృతి కాదు కదా! భరతుడు ధృతిని వీరమున అనుభావము గా నే పేర్కొనెను. అదియును గాక క్షమకున్న ధృతికిని ఈ భేదమును పండితరాయలవారు భావ (విషయ) ప్రకరణమున అంగీకరించినారు. తాను అంగీకరించుటకు పూనుకొన్న భరతముని సిద్ధాంతమునకు విరుద్ధముగా పేర్కొనిరి. ఆ గుణముల వీరరసమునకు సహాయకములగు భావములలో నొకటైన ధృతిని అనగా క్షమను ప్రధానముగా చేసి క్షమావీర ప్రభేదమును కల్పించిరి కదా. అట్లేల కల్పింపవలయును? అవసరము లేదు. శ్రీ జగన్నాథులిచ్చిన సర్వోదాహరణములను పరిశీలించినచో దానికిని ఈ క్షమావీరమునకును భేదమున్నట్లు తోచుటలేదు. ధర్మవీరోదాహరణమిట్లున్నది.

'సపది విలయమేతు రాజ్యలక్ష్మీః
ఉపరి పతంత్వథవా కృపాణధారాః,
అపహరతుతరాం శిరః కృతాంతో
మమతు మతిర్న మనాగపైతి ధర్మాత్.'

ధర్మమునకు మాయకుని విరామ మేఘములు లెక్కసేయుటకొఱకు కూర్చుకుంచు నొక్కటను శత్రువును జయించుటయే ముఖ్యము — అని ధర్మరాజుతో వెనరగ అనగా అపుడు ధర్మరాజు పైవిధముగా పలికినట్లు మాటాడినాడు. రాజ్యలక్ష్మి విలయము పొందుగాక! కృపాణధారలు నామీదపడవలయుగాక! కృతాంతుడు నాశిరస్సును హరించినవాడగుగాక! నా మనస్సు ధర్మమునుండి అణుమాత్రము తొలగిపోదు. ఇది ధర్మరాజన్న మాటలు ఈ శ్లోకమున ధర్మరాజు సత్త్వమును సత్త్వమున పొందుచున్నదనియు, ఉత్సాహ దశాంగీకారము అనుభావములయు, ధృతి వ్యభిచారిభావమును, నపాతు కనా స్నథితా వ్యాలోభాత సర్వం త్యక్త తిరోహితే. ఉత్సాహ శాస్త్రవాక్యార్థజ్ఞాన ముద్బోధక మనియు రసగంగాధరమున వ్రాయబడియున్నది. క్షమావీర ఉదాహరణ శ్లోకమునకును దీనికిని గల భేదమేమి? అది యూహింపవలయునన్నది. సర్వ విధములైన ధర్మరాజు తన బుద్ధి ధర్మమునుండి తప్పనియుండుటచేత దానికొరకేమి వచ్చినను సహించి నడచును. క్షమావీరుడైన శత్రువు తన కేమి చేసినను తాను కూడ పగ తీర్చనివాడు. ధర్మరాజు ధృతి ధర్మభయమున మైయున్నది. ఆ క్షమావీరుని ధృతి ధృతిగా నున్నది. ధర్మభయమువలన ధృతి యుత్సాహాంగమైనట్లు ధృతి యగుటలేదు. అది కేవలము నిష్ప్రయోజనము. ఇపుడు అతఃపరముగా అతనికి మనకును నడుమ పడతావారు దర్శించిన క్షమగలవి పటమేది! ఏమి యును లేదు. ఇన్నిచో నా శ్లోకమున చెప్పబడిన ధర్మ మైయుండవలయును. అపుడది ధర్మవీరమే యగును మరొకముదాహరణము పరిశీలించినచో నాక్షమావీరము విషయము నిట్లుండును "ఖర... క్రమదానాదిస్మృతి జన్య ఔన్నత్య తత్త్వాః" అని

[illegible]

ప్రతి వ్యభిచారి [illegible]

గాన నంగీకరింపనవసరమే లేదు. మొదట విషయము లేదు. కాగా తొలివిడతలో లేనిదై కుమారవీరమేమియు కానిది కాగలదు.

ఇక బలవీరము. ఇదియును కుమారవీరమువంటిదే. జగన్నాథు డొక శ్లోకమును బలవీరమున కుదాహరించినాడు:

"పరివహతు ధరాం ఫణీశ వీరః
సుఖమయతాం కమఠోపి తాం విహాయ,
అహో మహా పురుహూత! పత్రకోణే
నిఖిలమిదం జగదండకం వహామి."

ఫణిపతియైన ఆదిశేషుడు భూమిని పరివహించుగాక! ఆదికూర్మము కూడ భూమిని వహించుట మాని సుఖించుగాక! ఓ ఇంద్రా! నేను నా పత్రకోణమున నిఖిలమైన యీ జగత్తును వహింతును — గరుత్మంతుడు దేవేంద్రునితో నన్నమాట లివి: ఏ సందర్భమునందీ మాటలన్నాడో వివరము గంగాధరమున లేదు. అయినను ఇట్లూహింప వచ్చును: గరుత్మంతుడు అమృతమును తీసికొని వచ్చుచుండగా, ఇంద్రు డెదుర్కొనినాడు. గరుత్మంతుని చేతిలో నింద్రుడు డెందమును కొంకబోయినాడు. అప్పు డింద్రుడు గరుత్మంతునితో మైత్రి చేసికొన్నాడు. ఆ సందర్భమున దేవేంద్రుడు గరుత్మంతుని యడిగి నాడు నీ బలమెంతయని. అందుకు బదులుగా గరుత్మంతుడు చెప్పిన సమాధాన మీ శ్లోకము. తన పత్రకోణమున నిఖిలమైన యీ జగత్తును వహింతునని గరుత్మంతుడు చెప్పుచున్నాడు. నిజము ఇది వరకును ధరాభారవహనమునుండి వైదొలగినప్పుడు గదా గరుత్మంతుడు తాను తన పత్రకోణమున నీ నిఖిలజగత్తును వహింతునన్నది! ఆ పలు వారే ఈ జగత్తును వహించుచున్నారు! లోక సంగ్రహార్థైక తత్పరమైన బుద్ధిలక్షణముతో వారా విధినియమమును నెరవేర్చు చున్నారు. అట్టి బుద్ధియే గరుత్మంతున కున్నది. పరాక్రమైన యాది శేషుని యొక్కయు ఆదికూర్మము యొక్కయు బలమును స్మరించి నాడున్నంత బలము తనకును నున్నదన్న భావమును గరుత్మంతుడు వ్యక్తీకరించినాడు. వారికంటె తానెక్కువ బలసంపన్నుడనని, తన పత్రకోణమున వహింపగలవాడని — గరుత్మంతుని తాత్పర్యము తనబలమునందున్నదా? లేక దాని వినియోగమునం దున్నదా? కేవలము బలమునందున్నచో ఒక్క క్షణములో నీ సర్వ జగత్తును నాశనము చేయగలననియు చెప్పవచ్చును. పత్ర కోణమున జగత్తును వహింతుననియే అనక్కరలేదు. అప్పుడు బలము నందున్న గరుత్మంతుని తాత్పర్య బుద్ధి స్పష్టపడును కాని గరుత్మం తుడు తనబలముయొక్క వినియోగమునందు బుద్ధి నిష్ఠమైయున్నది. మొదలా ఫణివిభునియొక్కయు, ఆదికూర్మముయొక్కయు ప్రసక్తి తెచ్చుటయేల? వారి ప్రసక్తి లేకుండ కూడ తాను జగత్తును పత్రకోణ మున వహింపగలనని చెప్పవచ్చును గదా! మరి అట్లేల చెప్పలేదు? ఆ వారి ప్రసక్తి తెచ్చుటలోనే గరుత్మంతునకు తనబలము యొక్క వినియోగము నందున్న తాత్పర్యము స్పష్టపడుచున్నది. నిజమునకు శేషకూర్మములు భారవహనమునుండి వైదొలగవు. ప్రళయకాలాంత రమున వైదొలగినచో ఆనాడు వహించుటకు గరుత్మంతునకు అవకాశముండును. మరి గరుత్మంతుని మాటల యర్థమేమి? ఆ వాని మాటల తాత్పర్యమిది. నాకు చాల బలమున్నది. ఆ బలముయొక్క ప్రదర్శనమున కవకాశమే కనిపించుటలేదు. ఈ జగత్తును నేనలవు పత్రకోణమున వహింపగలిగినంత బలమున్నది. ఏమి లాభము! శేషకూర్మములు భూభార వహనమునుండి వైదొలగవు గదా నాకది ఎట్లు కూడునది?—అది యెట్లును జరుగదు కనుక నా బలమును ప్రకటించుటకు తగిన యవకాశమే నాకు లేదు—అని. అనగా గరుత్మంతునకు తనబల మెంతయో తనకు తెలియును.

ఆ తెలియుటతోడి యుత్సాహము లోకసంగ్రహార్థైకలక్షణమైన బుద్ధియొక్క ధర్మలక్షణమునందు నిమిత్తపడి యున్నది. కేవలము బలమునకు గాక దానిని ధర్మకార్యమునందు వినియోగింపవలయునన్న యుత్సాహము గరుత్మంతునియందు స్పష్టముగా నున్నది. కనుక గరుత్మంతు డన్నట్లుగా జగన్నాథు డుదాహరించిన యీ శ్లోకమునందు గరుత్మంతుని బలముయొక్క వినియోగమునందలి యుత్సాహమే గోచరించుచున్నది. ఆ వినియోగము ధర్మబద్ధముగా నున్నది. అందువలన అది బలవీరము గాక ధర్మవీరమే యగుచున్నది. బలవీరమని ప్రత్యేకముగా నంగీకరింప నక్కరలేదు. అక్కరలేదుగూడ. ఉండుటకు వీలు కాదు. అదియును గాక ఈ బలమును గర్వమన్న భావములో చేర్చియే భరతునినుండి ఆలంకారికులు వ్యవహరించుచున్నారు. జగన్నాథులుకూడ అట్లే వ్యవహరించినారు. గర్వమునకు బలమునకు అన్యోన్య సంబంధ మున్నది. గర్వము రౌద్రమునకు ప్రధానముగను, వీరమునకు కించి దప్రధానముగను పోషించు గుణములుగా భరతాదులు నిర్ణయించిరి. ఈ భేదము ఆహార్యములను నాంగికాభినయములను ప్రత్యేకముగా భేదమును బట్టి యున్నది. రౌద్రము వీరమువలె ఉత్తమప్రకృతికము కాదు. అందువలన గర్వమందు ప్రాధాన్యము వహించుచున్నది. గర్వము క్రోధమును పెంచులక్షణము కలది. ఉత్తమప్రకృతులం దుండెడి గర్వము ఉత్సాహమును కలిగించునది. ఉత్తమప్రకృతియైన వీరుని యుత్సాహమును పెంపొందింపజేయు గర్వమన్న భావము పుట్టించు ప్రమాణములలో బలముయొక్క ఔన్నత్యమే. ఇది దివిన్ద్య. ఈ విద్య ఆధారముగా చేసుకొనికూడ జగన్నాథులు పాండిత్య ప్రకర్షను కల్పించినను. ఇదియును నిలువదు. అట్లూరక అవాంతర భేదములను కల్పించుకొనుచు పోయినచో యౌవనవీరము - రూప

వీరము — ఈ మొదలుగా నెన్నియైనను కల్పింపవచ్చును. కాని యీసరము లేదు — బలము సర్వమునకు జన్మస్థానము మటుగానే తన బలమునుగూర్చి చెప్పుకొన్న గాంభీర్యంతో మాటలు గర్వోక్తులా యని శంకింపవచ్చును. కాని అవి గర్వోక్తులు కావు. ఏలనగా గాంభీర్యంతో మూర్తిమత్ప్రకృతి. గర్వోక్తులాడువాడు కాడు. అందుకే గాంభీర్యంతోనున్న తన బలము యొక్క వినియోగమునందలి దృష్టి స్పష్టము చేయబడినది. అందువలన ఆ వాని ధర్మవీరోత్సాహ లక్షణము చూపబడినది. కనుక బలవీరమున్నది ప్రసిద్ధమైన అస్తిత్వము లేనిది యీమావీరమునుగలిచే ధర్మవీరమువంటి అంతర్భవించు చున్నది — ఒకవిధముగా చూచినచో బలవీరములోని బలము మొదలు భావమే కాదు. గవస్థితి పొందుటకు ముందరి చిత్తవృత్తి విశేషము కాదయ్యునుగదా! బలము శరీరమునకు సంబంధించినది అది భావము కాదు. తాను పేర్కొనిన ముప్పదిరెండు భావములలో పండిత రాయలవారు బలమును చెప్పలేదు ఆయనదే కాదు మరియే యితర ఆలంకారికుడును బలమును చిత్తవృత్తి విశేషముగా చెప్పలేదు. చెప్పుటకు వీలుకాదు గనుకనే ఎవరుగాని చెప్పలేదు. దయము — దయ — తను ఈ మొదలైన వోకరకముగా చిత్తవృత్తి విశేషములు. అనగా మనోవ్యాపారములు. బలము మనోవ్యాపారము గాదు. ఈ పులాదా పని చేయగలిగినంత బలము వానుకున్నదన్నచో ఆ శక్తి యొక్క ఆ పనిని చేయగలుగుటవన్న ఇచ్ఛను ప్రతీయమానము చేయును. అప్పుడది చిత్తవృత్తి విశేషము. అట్లుగాము వచ్చినచో పతుకోణమున నిఖిల జగత్తును దహింతునన్న గాండుని చిత్తవృత్తి యేది? జగత్తును దహింపు నిచ్ఛ. ఆ యిచ్ఛ ఆ బలమువల్లగనా కలిగినది? అందుగలవ బలవీర మందచ్చునన్నచో దానవీరుడైన బలి వామనునితో "గరచేలంబులో నీషణో —" ఇత్యాదిగా పల్కంగుత విశ్వైర్యగిరము వ్యక్తమగుచున్నదనవచ్చునా? — అన్న ప్రశ్న పుట్టి తీరును. ఇది అపరాధప్పగు అదియు గాక బలికి తన ఐశ్వర్యమునందుగాని, గయునకు తన బలమునందుగాని తాత్పర్యము లేదు. వినియోగమునందున్నది అనగా బలికి దానమునందు సర్వమునందు బుద్ధి యున్నది. గయునకు భూతహాని ధర్మమునందు బుద్ధి యున్నది. రెండును ధర్మమునందంతర్భవించునవియే. కనుక బలవీరము లేనే లేదు.

పాండిత్యవీరము విషయమును నిట్టికే ఇంకొన్ని గుణము పాండిత్యవీరము సర్వమునకు ఒకటే భిన్నమైన చిత్తవృత్తి విశేష మున్నాదా. సూక్ష్మముగా విచారించినచో భిన్నము కాదు. పాండిత్యవీరము కల్పించియుదాహరించిన శ్లోకమున పండితుడు గిరాంపతి పలికినదా వాగధిదేవత పలికినను హా గూఢవస్త్రాంబోల్లంఘితవాఙ్మయాంబునిధియైన తాను యుండునా వచ్చును. అనగా వారియుపుతోను వాదించి తిటుకొనగలిగిన పాండిత్యము తనకున్నదని పండితుని తాత్పర్యము. పండితరాయల వారు గర్వమున్న భాగమునకిచ్చిన యుదాహరణ శ్లోకమున ఈ మహాత్మమున తనకంటె యుతిమను పండితుడు లేడన్న తాత్పర్యములో నున్నాడు పండితుడు. ఈ శ్లోకమునందలి పండితుడు తిరస్కరించి స్వోత్కర్షను వెల్లడించుకొనుచున్న పండితుని భావము గర్వమే. ఈ శ్లోకమునందలి వారిని వాలి వాగేందాకా పోయిన పండితుని భావము మరొకటి యున్నదనో స్పష్టపడుచున్నది. వాగేశ్వరితో వాదించి నిలువగలనన్న వాని విషయము గర్వమింకొకమెట్టు పైకిపోయినది గాని మరొకటి కాదు. అనగా అది పాండిత్యవీరము గాదు అదియు గర్వమున్న భావమే.

ధనసరముకచ్చి పరశురామునకచ్చి యోతిగిరిని యిచ్చుటకు శాపద్గ్రస ముగ్న్యస్న్నవారి విషయమున ధనగర్వ మెట్లభివ్యక్తమగుచున్నదో, వాగేలవచ్చినను వాదించుటకు సిద్ధముగానున్నాస్న్నవాని విషయమున దాన్యగర్వము లెట్లభివ్యక్తమగుచున్నది. పాండిత్యవీరమున్నచో ధనవీరమునునున్నది. ధనవీరము వీరముగాక గర్వమైనట్లే పాండిత్య వీరమును వీరముగాక గర్వమే యగుచున్నది. పాండిత్య వీరోదాహరణమున గర్వము స్ఫుటముగానుండి ఉత్సాహము ప్రధానముగా ధ్వనించుచున్నదని పండితరాయలవారు రనిరిగాని, ఆమాత్రము నుత్సాహము గర్వోదాహరణ శ్లోకమునందును స్ఫురింపక పోవుట లేదు. మరియు కుబేరునకుగూడ పెట్టుబడి పెట్టగలనన్నవాని విషయమునను నుత్సాహము స్ఫురింపకపోవుటలేదు — ఇవన్నియు వీరములు గావు. గర్వసున్నభావములు. అందువలన పాండిత్య వీరమని చెప్పగాలేదు.

మరియు దయావీరము దానవీరమునందును, దానవీరము ధర్మ వీరమునందును నంతర్భవించు గుణము కలవి. అట్లే సత్యవీరమును. ఈ విషయమున జగన్నాథుల కాక్షేపణలేనట్లు వారి సిద్ధాంత మైపుడి స్ఫురింపజేయుచున్నది. దయావీరమునకు శిబిచక్రవర్తి కపోతసంవాదముల కథ నుదాహరించి దయాదాన వీరముల భేద మొనర్చినట్లు రసగంగాధరమున నున్నది. నిజమున కారెండును ధర్మ స్వరూపములే కదా! అదియును గాక వారెండింటికిని గల భేదమేమి? దాన వీరు డడుగబడును. దయా వీరుడడుగబడడు. అంతే. ఇందేమియు సత్యాతి యుండునది గాదు. దానవీరుడును అడుగబడకయే దానము చేయుటయందు నుత్సాహము చూపుట సంభవము. లోకమునందున్నది. జగన్నాథులు శిబికపోత కథలనుదాహరించినది దయావీరనిరూపణ సందర్భమున. ఆకథలో దాన మున్నది. అనగా దానమునకున్న స్వాతంత్ర్యపూర్ణత దయకు లేదన్నమాట. ఉన్నచో కర్ణపరముగా దాన వీరము నుదాహరించినపుడు దయావీర ప్రసక్తి వచ్చియుండెడిది. అసలు రహస్య మేమనగా దయ దానముగా పర్యవసించు గుణము కలది. ఈ గుణము నాగానందనాటకమున చెప్పగా ప్రపంచింపబడియున్నది. మలయవతీ జీమూతవాహనుల పరిణయరూప ఫలాభిముఖముగా సాగిన నందటి రూపకములు కదలినాటాడుచున్నాను. నాగానందమునదయావీరము రసమని సామాన్యముగా ననుకొనబడుచున్నది. కొందరు శాంతి రసప్రధానమని యనుటయు కలదు. అది వేరు విషయము. నిజము మాటాడినచో నాగానందమున నున్నది దానరూపమున మూర్తీభవించినదయ. జీమూతవాహనుడు శంఖచూడునకు బదులుగా వధ్యశిల నెక్కుట నుత్సహింపనిచో వానికసలు దయపుట్టినదో లేదో గూడ తెలియుటకు వీలుపడదు. దయకు బదులుగా కరుణ యనవచ్చునా? సూక్ష్మముగా విచారించినచో కనరాదు. కరుణనుండి దయ పుట్టును. పరగత కష్టసమరూప దుఃఖమును సహింపలేని ప్రత్యక్షమైన మనో వికారము కరుణము. అయ్యో పాపమనుట కరుణముయొక్క అభివ్యక్తి. ఈ దుఃఖనివారణ మెట్లగును? అందుకు నేనేమి చేయగలను? ఇట్లు చేయుదునా? — అనునీ మొదలైన మనోవ్యాపారము దయారూపము. దయ [illegible] మనోలక్షణము లావాని కన్నులయందు ముఖమునందు వ్యక్తమైనదని యర్థము. జీమూతవాహనునకు దయ కలిగినదనగా [illegible] మైన స్థితి కలిగినదని. ఆ మాత్రము దయపుట్టుట లోకమున సామాన్యము. జీమూతవాహనుని గొప్పదనమందులో లేదు. మరియు స్వశరీరత్యాగమునకు తత్పరుడై యుత్సహించుటలో నున్నది. తదర్థమనగా శంఖచూడుని బ్రతికించుటకొరకు. ఇచట ఇట్లనవచ్చును. జీమూతవాహనుడు శరీరత్యాగ విషయమున నుత్సాహము చూపినవాడు-కాగా, దాన వీరుడు కావలయును గాని దయా వీరుడెట్లు యెట్లు కాగలడు — అని. నిజమే. కర్ణుడు దానవీరుడు. ఇంద్రునిచే యాచింపబడుట కర్ణుడు ఎట్లు దాన వీరుడగుటకు నుపకారకమైనదో, అట్లే జీమూతవాహనుని విషయమున శంఖచూడుని యొక్కయు ఆ వాని తల్లియొక్కయు దైన్య ముపకారకమైనది. అందువలననే అడుగబడుటయు, అడుగబడక పోవుటయు ముఖ్యము కాదనిపించుట. అట్లయినచో శరణాగత త్రాణ పరాయణత్వము మాటయేమి? ఇందులకుదాహరణముగా భారతమున శాంతిపర్వమున చెప్పబడిన కపోత కథలో బోయ "ఇచటి భూతాలింగోలి చెవ నను గాచుటకు" అని అనుట గాలిలో వన్నమాటలు. ఆ మాటనే గ్రహించి కపోతము వానికి విందొసంగినదిగదా! అనగా స్వమముగా నడుగబడకపోయినను శరణమిచ్చుట పరమార్థము. వీటన్నిటికిని సహాయకారి త్యాగభావమే మూలము. ఆ దేవపరమసర్వము. మరియొక విషయము. దానమునకు బలిని నుదాహరింతురు. నిజమునకు బలి దానవీరుడా? సత్యవీరుడా? వామనుని విషయమున బలియొక్క సత్యసంప్రదాయ తత్పరభావము యొక్క యౌన్నత్యము దానరూపమున వ్యక్తమైనది. సత్య వీరునిగా మార్కండేయుడు చెప్పబడియుండును. ఆ వాని సత్యవీరము నకు మూలము దానము. అనగా దానము మూలముగా సత్యము వెలికి వచ్చినది. బలివిషయమున సత్యసంధతకన్నను దానమునకు ప్రాధాన్యము వచ్చినది. ఇంతకును చెప్పవచ్చునదేమనగా సత్యతపో దానదయాగులన్నియు ధర్మ స్వరూపములు. అడుగబడుటయు, అడుగబడకపోవుటయు సాధారణముగా సూక్ష్మదృష్టిని దానదయా వీరములని పృథక్కరించి చూపుట యనవసరము. ధర్మ ప్రపంచము నానా ప్రకారంబుల చిత్రమైనది. దానదయాగులన్నియు ధర్మము నందలి యేక దేశములు. సత్యమునకు ధర్మముతో నభేదము భారతమున శాంతి పర్వమున చెప్పబడెను. సత్యము త్రయోదశలక్షణ

ములు [illegible] చెప్పబడినవి. ఈ దానదయాదు లన్నియు [illegible]వని ధర్మ స్వరూపములైన సత్యాదులు దానదయా[illegible] పృథక్కరించి ధర్మరమ్యమైన వీరరస ప్రభేదములుగా గుర్తింప వలసినవి కావు. మరియు వీలు లేదు. అట్లు పేర్కొనుట ప్రారంభించినచో ప్రేమవీరము, స్తుతివీరము, దమవీరము ఈ మొదలుగా పది పదునైదు భేదములను సునాయాసముగా చెప్పవచ్చును. కాని కూడదు. అందువలన ధర్మవీరమునందే యిముడ్చి గ్రహింపవలయును. కానియెడల ధర్మవీరమునకు అవాంతర భేదములుగా సత్యాదులను దానదయాదులను చెప్పవచ్చునుగాని, ధర్మేతరములుగా మాత్రము చెప్పరాదు.

ఇపుడిట్లు శంకింపవచ్చును. వీరరస ప్రభేదములన్నింటిని ధర్మవీరమున లీనమగునట్లు చెప్పినపుడు యుద్ధవీరమును కూడ అందు లీనము చేయరాదా? యుద్ధము కూడ యోధుని ధర్మము కాంకే జరుగును కదా? అందువలన దీనిని కూడ ధర్మవీరమున సంతర్భావింపజేసిన సరిపోవును కదా? కాని, అట్లు చేయుటకు వీలు లేదు. యుద్ధము కూడ ధర్మము క్రిందికే చేరుబడినను అది విశేషధర్మము. దానదయాదులవలె సామాన్య ధర్మము కాదు. సామాన్యధర్మమును ధర్మమనియు, విశేషధర్మమును ఆ విశేషనామముతోను లోకమున వ్యవహరింతురు. అదియును గాక ప్రతినాయకుని లేనిది యుద్ధవీరము పుట్టదు. ధర్మవీరమునకు ప్రతినాయకుని ప్రసక్తి యుండ నక్కరలేదు. యుద్ధవీరము రజోగుణ ప్రాధాన్యము కలది. ధర్మవీరము సత్త్వగుణము నాశ్రయించినది. యుద్ధవీరమున [illegible] ప్రవృత్తి సాధనముగా బహిర్ముఖముగా నుండును. ధర్మవీరమున [illegible] ప్రవృత్తి అంతర్ముఖముగా నుండును. యుద్ధవీరమునకున్న బాహ్య [illegible] ధర్మవీరమునకు లేదు. ధర్మవీరమున మానస ప్రధానము. యుద్ధవీర[illegible] మునకు శరీర ప్రధానము. ఇత్యాది భేదము లెన్నియో యుండుటయు [illegible] ప్రధాన[illegible]గా ప్రతినాయక ప్రసక్తి యుండకపోవుటయు. లే దాపు [illegible]టయు [illegible]లుగా యుద్ధవీరము—ధర్మవీరము వేర్వేరు అవాంతర భేదములు [illegible] వీరరసము విషయమున సమ జనములే యగుచున్నవి. మరియు [illegible] ప్రభేదము లనివార్యములు. అందువలన యుద్ధవీరమును ధర్మవీరమున సంతర్భావింపజేయుటకు వీలుపడదు— [illegible] చెప్ప[illegible]వచ్చును [illegible] ప్రతినాయకుని నుండి విశేషధర్మమైన యుద్ధమునందు కలవ యుద్ధ[illegible] వీరము పృథక్ప్రసిద్ధి నందుచున్నట్లు చెప్పబడినది గదా! రౌద్రమునకు [illegible] ప్రతినాయకుడుండును. యుద్ధమునందు [illegible] యుద్ధవీరము[illegible] రౌద్రము సంతర్భావింప జేయుట కవకాశమేమని— అత్యంత [illegible] మేమనగా వీర ముత్తమ ప్రకృతికము. రౌద్రము కాదు. [illegible] సత్త్వరజస్సులు వీరమున ప్రవర్తించును. రౌద్రమున తమస్సు [illegible] ప్రవర్తించును. తమః ప్రధానమై రౌద్రము అధమ ప్ర[illegible]కృతికమగుచున్నదని భరతుని నిర్వచనము. వీరము నున్న లోక సం[illegible] [illegible]గాహ్యమైక అత్యంత రౌద్రమున లేదు. సత్త్వరజోగుణ ప్రధాన[illegible] మైనదియు, ఉత్తమ ప్రకృతికమైనదియునైన వీరము రౌద్రమున సంతర్భావింపదు.

సరసగంగాధరమునందలి రసధ్వని ప్రకరణమును జాగ్రత్తగా పరిశీలించినచో శ్రీ జగన్నాథులవారికి రసవిషయమున ప్రభేదముల సంతగా పృథక్కరించి చూపుట యిష్టము కానట్లు స్ఫురించును. శృంగారము విషయమున విప్రలంభమునందలి పంచవిధ భేదముల నంగీకరింపనక్కర లేదనియు, సంయోగవిప్రలంభము లన్నవాలుననియు సిద్ధాంతము చేసెను. హాస్యము విషయమున ప్రాచీనాచార్యులు [illegible] చెప్పుచున్నారని భరతముని చెప్పిన ప్రభేదములు సమస్తము చెప్పను [illegible] కొదనుట లగట లవు. మరియు మహారి కరుణము విషయమున చూపిన మూడు భేదములను, భయానకమునకు చెప్పిన మూడు భేదములను బీభత్సమునకు భయంకు నిరూపించిన రెండు భేదములను పండితరాయలవారసలు పేర్కొనలేదు. పూర్వాచార్యులిట్లు చెప్పినారని కూడ అనలేదు. ఒక్క వీర రసము విషయమునకే కొంత చర్చ చేసినది. అదియునుగాక భరతుడు చెప్పిన దానవీరమును గూర్చియు, తరువాతివారు కల్పించిన దయావీరమును గూర్చియు ఇవి ధర్మవీరమున సంతర్భావింప జేయవచ్చునుగదా! ఏల విడిగా నుంచవలయును?—అని మరియు తాను కొన్నింటిని కల్పించెను. ఆ కల్పించుట [illegible] దనగా ఇట్లవాంతర భేదములను నింకను కల్పింపవచ్చును గా[illegible] మార్గమునకు కొదవ లేదన్నట్లుగా నున్నది. అందువలన రసవిషయమున [illegible] అవాంతర భేదములను సాధ్యమైనంతపరిమితము చేసి పరిష్కరించు [illegible] రాయలవారి యుద్దేశ్యమని తోచుచున్నది. కనుకనే వీరరస ప్ర[illegible]దము లన్నిలేకయు, కేవలము యుద్ధవీరము, ధర్మవీరము అను [illegible] కలవనియు సిద్ధాంతము చేయబడినది. ఇది జగన్నాథుల వ్యాఖ్యా[illegible]మున కనుగుణముగానే చేయబడినది. అనగా ఇది వ్యాఖ్యానము ప్రాచీనము [illegible] విరమింతును.

"సరపరాక్రమ దానాది స్మృతి— " యని సాము భావమైన యుత్సాహమును నిర్వచించుచు రాయలవారు వ్రాసిన తర్వాత వీరరసమును గూర్చి మాట్లాడునపుడు దానమును (దయను కూడ) ధర్మమున సంతర్భావింపజేయుటకు వీలున్నది కదా యని ప్రశ్నించిరి. దానము ధర్మమునందలి యొక విశేషమని ఆయనకు తెలియును. అందువల్లనే దానదయాదికములను ధర్మమున సంతర్భావింప చేయవచ్చుననుట. దానములో ధర్మవీరమును లీనము చేయవచ్చునన లేదు. దానమే ధర్మము కాదు. ధర్మలక్షణములలో దాన మొకటి మాయని నిర్వచించుచూ దానమును గ్రహించుట ధర్మమున నుపలక్షకము. ధర్మశబ్దముచే యేల గ్రహింప లేదన్నచో, పరులయొక్క ధర్మమును స్మరించుట యున్నది పరులయొక్క దానమును స్మరించుట యన్నంత స్పష్టము కాదు. పైగా ధర్మ ప్రపంచము చాల పెద్దది. పరులయొక్క యేధర్మమును స్మరించి— యన్న ప్రశ్న పుట్టును. దానాది యని సమాధానము. నిర్వచనము సంగ్రహముగా నుండవలయును గనుక దానశబ్దము గ్రహింపబడినది. అట్లే పరపరాక్రమ మన్నచో యుద్ధవీరమున కుపలక్షకము. పరపరాక్రమాదికములు యుద్ధమునందెట్లు పర్యవసించునో దానాదికములు ధర్మము నందట్లు పర్యవసించును. మరియు నొక విశేష మేమనగా ధర్మ శబ్దము తన బహువిస్తృతమైన యర్థబోధక శక్తివలన ఒకప్పుడు యుద్ధమును కూడ బోధించి బోధింపగలదు. అపుడు పరాక్రమ శబ్దమునక్కర లేక పోవలసివచ్చును. కాని యుద్ధవీరమునకు పృథగ్వ్యవహార మభీష్టమగుటవలన పరాక్రమశబ్దమును రాయలవారుపయోగించిరి. యుద్ధము రాజధర్మము. దానాదికములు సర్వజన సామాన్య ధర్మములు. అందువలన విశేషధర్మమైన యుద్ధమున కుపలక్షకముగా పరాక్రమ శబ్దమును, సామాన్య ధర్మమున కుపలక్షకముగా దానాదికమును నిర్వచనమున జగన్నాథు లుపయోగించిరి. అందు చేత వీరరసము, యుద్ధవీరము—ధర్మవీరము అని యనుట యే శ్రీ జగన్నాథ పండితరాయలవారి హృదయమున కనుకూలము.


Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S. Radhakrishna
at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street Madras-1
Editor: S. Sambu Prasad

ఏప్రిల్ విడుదల!

పద్మశ్రీ
ఫిలిమ్స్‌వారి

జగన్నాటకం

భక్తిరసప్రధానమైన మహత్తర
పౌరాణిక చిత్రం..



రచన	సంగీతం	కెమేరా	దర్శకుడు
శ్రీరామచంద్.	అశ్వద్ధామ.	బి.యస్.కొండారెడ్డి.	శోభనాద్రిరావు.

CHITRALEKH